GOVERNMENT OF TAMIL NADU



పదకొండవ తరగతి
HIGHER SECONDARY FIRST YEAR

రాజనీతి శాస్త్రము
POLITICAL SCIENCE

TELUGU MEDIUM

Department of School Education

Untouchability is Inhuman and a Crime

11th Std Political Science Telugu Medium Introduction.indd 1 01-02-2023 10:03:36

Government of Tamil Nadu

First Edition - 2022

Revised Edition - 2023

Reprint - 2024

(Published under New Syllabus)

Content Creation

State Council of Educational Research and Training

© SCERT 2022

Printing & Publishing

Tamil NaduTextbook and Educational Services Corporation

www.textbooksonline.tn.nic.in

11th Std Political Science Telugu Medium Introduction.indd 2 01-02-2023 10:03:36



ఈ పుస్తకాన్ని ఎలా ఉపయోగించాలి?

పరిచయం
అధ్యాయం యొక్క సంక్షిప్త సమాహారం

అభ్యసన లక్ష్యాలు
అధ్యాయమును అభ్యసించి ముగించిన విద్యార్థులయెడ ఆశించెడి అభ్యసన అభిఘాతాలు.

మీకు తెలుసా?
విద్యార్థులకు ఆశ్చర్యం కలిగించెడి పాఠ్యసంబంధిత ప్రత్యేకాంశం.

జ్ఞాన పేటికలు
పాఠ్య విషయానికి చెందిన అదనపు సమాచారం.

కృత్యము
పాఠ్య విషయాన్ని మరింత స్పష్టంగా అర్థం చేసుకోవడానికి అనుగుణంగా అందింపబడిన ఆచరణ కృత్యం.

చర్చ
పాఠ్యాంశంలోని ఒక నిర్దిష్ట అంశమును గురించి విద్యార్థులు చేపట్టాల్సిన విశ్లేషణ.

నిదర్శనాధ్యయనం
పాఠ్యాంశానికి సంబంధించి నిజజీవితంలో ఎదురగు అంశాన్ని గురించి చేపట్టు పరిశోధనా ప్రక్రియ.

సంభాషణ
పాఠ్య విషయాన్ని మరింతగా స్పష్టీకరించెడి భావాల పరివర్తన.

నిదర్శన వ్యాఖ్య
విద్యార్థులలో ఉత్తేజాన్ని రేకెత్తించెడి ప్రముఖ తత్వవేత్తల వ్యాఖ్యానాలు.

QR సంకేతం
విషయాన్ని మరింత లోతుగా గ్రహించుటకు విద్యార్థులను ప్రేరేపించెడి అంతర్జాల వేదికల చిరునామా.

చిత్రపటములు
రాజకీయ సిద్ధాంతాలను, ఆచరణ విధానాలను స్పష్టంగా, చిత్ర సహితంగా అందించెడి చిత్రాలు.

పదకోశము
క్రొత్తగా పరిచయం చేయబడిన పదాలు, ప్రత్యేక పదాలు, అరుదైన పదాలకు అర్థం తెల్పును.

మూల్యాంకనము
విద్యార్థుల పాఠ్య అవగాహనను తెలుసుకొనుటకు, అనుగుణ పరిష్కారాలను పొందుటకు తోడ్పడు అభ్యాస కృత్యం.

పరిశీలనా గ్రంథాలు
పాఠ్యాంశాన్ని మరింత క్షుణ్ణంగా అధ్యయనం చేయడానికి తోడ్పడు సంప్రదింపు గ్రంథాలు.

అదనపు అధ్యయనం
పాఠ్యాంశానికి చెందిన విషయ జ్ఞానాన్ని మరింతగా తెలియజేయును.

అంతర్జాల వనరులు
డిజిటల్ పుస్తకాల జాబితా.

అంతర్జాల కృత్యము
విద్యార్థుల అభ్యసన మరియు ఉత్తమ బోధనా విధానాలకు ఉపకరించెడి అంతర్జాల కృత్యము.

కీలక పదకోశము
ముఖ్యమైన, నూతన పదాలకు తెలుగు తర్జుమా/అర్థములు.

11th Std Political Science Telugu Medium Introduction.indd 3 01-02-2023 10:03:38

11th Std Political Science Telugu Medium Introduction.indd 4

Career Opportunities in Political Science

There are plenty of career opportunities available to the students of political science. The options and opportunities can be detailed in two categories of higher education and employment



A. Higher Education Opportunities in Political Science

The students can study the following programmes in colleges and universities after the completion of school educations. There are a number of government universities, colleges and aided colleges that provide these programs in Political Science in our state as well as in our country

- Bachelor of Arts (BA)
- Master of Arts (MA)
- Master of Philosophy (MPhil)
- Doctor of Philosophy (PhD).

A.1) Tamil Nadu Government and Aided Colleges

1. Presidency College, Chennai.
2. Government Arts College, Coimbatore.
3. Thiruvalluvar Government Arts College, Rasipuram, Namakkal District.
4. Loganatha Narayanasamy Government Arts College, Ponneri, Thiruvallur District.
5. Periyar Government Arts College, Cuddalore.
6. Government Arts College, Thiruvarambur, Trichy.
7. Government Arts College, Salem-0
8. Rajeswari Vedachalam Government Government Arts College, Chengalpattu.
9. Madras Christain College, Tambaram, Chennai
10. Pasumpon Muthuramalinga Thevar College, Usilampatti, Madhurai –25
11. Pasumpon Thiru Muthuramalinga Thevar Memorial College, Kamuthi, Ramanathapuram
12. SIET College for Women, Teynampet, Chennai.
13. Anna Adarsh College for Women, Chennai

A.2) State Universities

There are manu universities in our state offering political science degrees.

1. University of Madras, Chennai
2. Annamalai University, Chidamparam
3. Madurai Kamaraj University, Madurai
4. Bharathiyar University, Coimbatore (Only Correspondence Course)
5. Alagappa University, Karaikudi (Correspondence course in Public Administration)
6. Tamil Nadu Open University, Chennai
7. Manonmaniam Sundaranar University, Tirunelveli (Correspondence Course)

A.3) Central Universities

There are number of central universities across India where students can learn political science.

1. The University of Delhi
2. Pondicherry University
3. University of Hyderabad
4. Gandhigram Rural Institute (Deemed to be University), Dindugal and
5. Indira Gandhi Open University, New Delhi
6. Jawaharlal Nehru University(JNU), New Delhi

A.4) Integrated program

The Department of Social Sciences and Humanities in Indian Institute of Technology, Madras offers the five year integrated MA Program in two streams of Development Studies and English Studies

01-02-2023 10:03:39

11th Std Political Science Telugu Medium Introduction.indd 5



A.5) Jawaharlal Nehru University(JNU), New Delhi

- National Institutional Ranking Framework (NIRF) of the Human Resources Development Ministry has ranked JNU as the second best university in the country.
- It offers Post Graduation, Master of Philosophy (MPhil), Doctor of Philosophy degrees in Political Science.
- While the School of Social Sciences (SSS) provides these programs in Political Science the School of International Studies (SIS) conducts these programs in International Politics.
- The candidates should write the national entrance examination to get admission in post graduation and Master of Philosophy programs. The scholars can get through NET exam with top ranks and avail the Junior Research Fellowship (JRF) for two years and Senior Research Fellowship (SRF) for three more years.

It is overwhelmingly a residential university as the twenty odd hostels provide accommodation to most of the students. The union government provides funds to the university and therefore the cost of education and hostel accommodation is affordable. *Merit cum Means scholarship is available for students.*
The university has a well equipped library consisting of nine floors situated in a lush green environment of the Aravali Hills. It is a central university, with a truly national character as students hail from almost all the states of our country.

A.6) Madras Institute of Development Studies (MIDS)

- The institute was founded by Dr.Malcom S Adiseshiah and Mrs. Elizebeth Adiseshiah in Adayar, Chennai.
- It offers in social research programs sciences including Political Science.
- The thrust areas of Political Science for doctorate programs include Political Institutions, Governance and Decentralisation, Poverty, Inequality and Discrimination, Caste, Gender and Sexuality Studies

A.7) Tata Institute of Social Science (TISS)

- TISS is a multi-campus public funded research university creating human service professionals for the nation.
- It offers several Bachelors, Masters and Doctoral programs in inter disciplinary areas from its Mumbai, Hyderabad, Tuljapur and Guwahati campuses.
- The Political Science students can pursue higher studies in different areas like Development Studies, Law, Rights and Constitutional Governance, Social Work, Public Policy and Governance, Human Resources Management, Gender Studies.
- A IIT-campus Public Funded Research University creating Human Service Professionals for the Nation.

B. Employment Opportunities

The students of Political Science have bright career prospects. They can choose their career in

- Administration
- Politics
- Mass media
- Academics (teaching in schools, teaching and researching in colleges, universities and research institutes)
- Social work
- Police administration
- Judicial service
- Other careers through general competitive exams
- NGO management etc.

B.1) Civil Service Exam of Union Public Service Commission (UPSC)

The Union Public Service Commission conducts numerous competitive exams to recruit officers for union government. The civil services exam is meant to recruit officers for *Indian Administrative Service (IAS), Indian Police Service (IPS), Indian Foreign Service (IFS), and Indian Revenue Service (IRS) etc.*

The *IAS officers* administer the country by working as *Sub Collectors, Collectors, Joint Secretaries, Secretaries, Chief Secretary and Cabinet Secretary.*

The *IPS officers* protect law and order by working as *Assistant Superintendant of Police, Superintendent of Police, Inspector General of Police, and Director General of Police.*

The *Indian Foreign Service* officers shape and serve the foreign policy interests of India as *Third secretary, Second Secretary, First Secretary, High Commissioner and Ambassador etc*

The civil services exam popularly known as IAS/IPS exam is conducted in three stages of

- Preliminary Test
- Main exam and
- Personal Interview.

Political Science – a scoring topic

In Preliminary test:

The General Studies paper of the preliminary test contains approximately twenty questions on Indian Politics and International Relations.

01-02-2023 10:03:40

11th Std Political Science Telugu Medium Introduction.indd 6



In Mains Test:

There are seven countable papers in the second stage, Main Exam. The syllabus of the General studies second paper exclusively contains Indian polity and international relations and carries 250 marks. The essay paper normally contains questions from Indian politics and international relations and has 250 marks. The students can choose political science and international relations as their Optional Subject and the two optional subject papers have 250 marks each. Therefore the students with political science optional subject can cover nearly 1000 marks out of the total 1750 marks available in the main test of civil service exam. Even the candidates not choosing political science as optional subject will have to answer around 500 marks (General Studies Second and Essay Paper) in the main exam from political science related topics

In Personality Test:

The final stage of the exam is known as Personality Test or Personal Interview containing 275 marks. As civil servants work in Indian democratic system the interview devotes a greater amount of attention to the topics and issues of political science and international relations.

B.3) TNPSC Exams

The Tamil Nadu Public Service Commission recruits officers and personnel to Tamil Nadu government. It conducts around seventy different exams. The important exams include Group 1 Services Examination, Group 1-A Services Examination, Combined Subordinate Services Examination-1(CSSE-1) and Combined Subordinate Services Examination-2 (CSSE-2) etc. All these exams have a general knowledge paper. Around twenty percent of questions in the question papers will originate from Indian polity and international relations.

The Group One exam is conducted for recruiting officers to the top services in the state like Deputy Collector, Deputy Superintendent of Police, District Employment Officer, District Fire Officer and Assistant Commissioner in Commercial Services. The Deputy Collectors after eight to ten years of service will be promoted as IAS officers. Similarly the Deputy Superintendent of Police will be promoted as IPS officers after eight to ten years of service.

There are three stages in the Group 1 exam. They are preliminary test, main test and personal interview. Indian constitution, politics, international politics and Indian foreign policy are very important in all three stages of the exam and students of political science can attend these questions confidently. The other recruitment tests of TNPSC also contain a certain percent of questions from Political Science

B.4) Teaching Career in Colleges and Universities

There are three kinds of faculty positions in universities available for the aspirants of an academic career in Tamil nadu and India. They are Professor, Associate Professor and Assistant Professor. There are two levels of faculty positions (Assistant Professor and Associate Professor) in the colleges in our state.

The candidates should get through the State Eligibility Test (SET) conducted by the Tamil Nadu government to qualify for these posts in our state. The candidates can become eligible to join as Assistant Professor in any college or university in the country by getting through the National Eligibility Test of the University Grants Commission. The students can write NET and SET exams after completion or in the final semester of the Post Graduation course (M.A in Political Science).

B.5) Teaching Career in Schools

There are two exams for recruiting teachers in the schools of our state. The candidates aspiring to become teachers in primary (class I-V) and upper primary (class VI-VIII) schools should write Tamil Nadu Teachers Eligibility Test (TNTET). The candidates who want to join as the **Postgraduate Assistants** in Government Higher Secondary schools in Tamil Nadu Higher Secondary Educational Service should write the second exam. The Teacher Recruitment Board (TRB) conducts the above mentioned recruitment tests.

B.6) Opportunities in Media

There are plenty of opportunities in mass media for students of Political Science. They can branch into print journalism, television news channels and digital media. The news media preponderantly deals with politics, society, environment, culture and international issues and a good grounding in Political Science and international relations can intellectually empower and enrich a career in media. After graduation in political science the interested students can do a course in media in institutions like

1. Indian Institute of Mass Communication, New Delhi
2. Asian College of Journalism in Chennai and become successful in media.

B.7) Police Service

They can enter police department as Sub Inspectors after getting through the Tamil Nadu Uniformed Services Recruitment Board (TNSURB) exam for the recruitment of Sub Inspectors or as Constables after cracking police constable recruitment exam of TNUSRB.

01-02-2023 10:03:40

11th Std Political Science Telugu Medium Introduction.indd 7



B.7) Career in Law

Political Science and Law are closely related disciplines. The students of Political Science after 12th standard can study *the five year integrated law course Bachelor of Arts and Bachelor of Legislative Law (B.A.LL.B) or after graduation can pursue the three year Bachelor of Legislative Laws (LL.B) degree*. The important entrance exams include Common Law Admission Test (CLAT) and All India Law Entrance Test (AILET). There are a large number of colleges and universities offering law courses in our state. *The Government Law Colleges located in places like Coimbatore, Madurai, Tiruchirapalli, Chengalpattu, Tirunelveli, Vellore and Dr.Ambedkar Government Law College, Chennai are affiliated to Dr.Ambedkar Law University, Chennai.*

1. The National Law School of India University, Bangalore
2. National Law School,, Jodhpur
3. NALSAR University of Law, Hyderabad
4. National Law University, Bhopal
5. Government Law College, Mumbai
6. Faculty of Law in Delhi University, are among the top institutions in the country.

After completing the law degree the candidates can practice as lawyers or become judges in courts. They can aspire to become the judges in the District Courts, High Courts and Supreme Court. There are constitutionally prescribed qualifications for judges of High Courts and Supreme Courts.

B.8) Educational and Employment opportunities in International Domain.

There are a great number of reputed universities all over the world that provide courses in Political Science and International Relations

In United States

1. The Harvard University
2. Princeton University
3. University of California,
4. University of Berkeley
5. Yale University

In United kingdom

1. the University of Oxford
2. London School of Economics and Political Science
3. University of Cambridge

In Australia

1. Australian National University

are among the globally reputed educational institutions in Political Science. The students can pursue international careers in media, academics, research bodies, corporate etc. They can seek a career in the administration *of international organizations like United Nations, World Bank, World Trade Organisation, International Court of Justice, and United Nations Framework Conference on Climate Change.*

Political Science is like the skill set of a swimmer. The person with swimming skills can swim in any water body whether it is a pond or a lake or an ocean. A political science student with apt knowledge, attitude and skills can join any career of general nature.

Websites of Political Science institutions:

National	International
1. http://www.jnu.ac.in	1. http://www.columbia.edu
2. http://www.mids.ac.in	2. http://www.yale.edu
3. http://www.tiss.edu	3. http://anu.edu.au
4. http://www.unom.ac.in	4. http://www.cam.ac.uk

01-02-2023 10:03:42

విషయసూచిక

అధ్యాయము	పాఠ్యశీర్షిక	పుట సంఖ్య	నెల
1	రాజనీతిశాస్త్రము – పరిచయం	01	జూన్
2	రాజ్యము	20	
3	రాజనీతి శాస్త్ర ప్రాథమిక భావనలు – భాగం I	34	
4	రాజనీతి శాస్త్ర ప్రాథమిక భావనలు – భాగం II	54	జూలై
5	ప్రజాస్వామ్యము	72	
6	ప్రభుత్వము యొక్క రూపాలు	94	
7	రాజకీయ ఆలోచన	114	ఆగస్టు
8	రాజకీయ భావజాలములు – భాగం I	144	
9	రాజకీయ భావజాలములు – భాగం II	171	
10	ప్రజాభిప్రాయం మరియు పార్టీ వ్యవస్థ	190	అక్టోబరు
11	ఎన్నికలు మరియు ప్రాతినిధ్యం	205	
12	స్థానిక ప్రభుత్వములు	226	
13	సామాజిక న్యాయం	246	నవంబరు
14	తమిళనాడులో రాజకీయ పరిణామాలు	266	
15	తమిళనాడు రాజకీయ ఆలోచనలు	282	డిసెంబర్

GXLC0

అంతర్జాల పుస్తకము

RHWLX

మూల్యాంకనము

11th Std Political Science Telugu Medium Introduction.indd 8 01-02-2023 10:03:42



THE CONSTITUTION OF INDIA

PREAMBLE

WE, THE PEOPLE OF INDIA, having solemnly resolved to constitute India into a SOVEREIGN SOCIALIST SECULAR DEMOCRATIC REPUBLIC and to secure to all its citizen :

JUSTICE, social, economic and political ;

LIBERTY of thought, expression, belief, faith and worship ;

EQUALITY of status and of opportunity ;

and to promote among them all

FRATERNITY assuring the diginity of the individual and the unity and integrity of the Nation ;

IN OUR CONSTITUENT ASSEMBLY this twenty-sixth day of November, 1949, do HEREBY ADOPT, ENACT AND GIVE TO OURSELVES THIS CONSTITUTION.

11th Std Political Science Telugu Medium Introduction.indd 9 01-02-2023 10:03:42

రాజనీతి శాస్త్రము



పదకొండవ తరగతి

11th Std Political Science Telugu Medium Introduction.indd 10 01-02-2023 10:03:43

అధ్యాయము 1

రాజనీతిశాస్త్రము – పరిచయం
(Introduction of Political Science)



1.1 రాజనీతిశాస్త్ర భావము, నిర్వచనము మరియు ఆవిర్భావము

రాజనీతిశాస్త్రము :

రాజనీతిశాస్త్రమనగానేమి? నా బాల్యదశ నుండి తేనీటి కొట్లు, భోజనశాలలు మరియు బస్సులు, అలాగే నేను వెళ్ళిన ఇతర ప్రదేశాలలో ఈ పదము తరుచుగా వినబడుచుండెను. చాలా మంది రాజకీయం లేదా రాజనీతి అను పదమును విన్నప్పుడల్లా, ఎక్కువ ఉత్కంఠతకు లోనగుదురు. అందువలన నేను కూడా రాజనీతిశాస్త్రము గురించి ఖచ్చితముగా తెలుసుకొనవలయును.



రాజనీతి (రాజకీయము) అను అర్థానిచ్చు "పాలిటిక్స్" అను ఆంగ్ల పదము గ్రీకు పదమైన "Polis" నుండి వచ్చినది. దీని అర్థమేమనగా 'నగరం–రాజ్యము (city-state). రాజనీతిశాస్త్ర అధ్యయనము అనునది క్రీ.పూ. 5వ శతాబ్దము నుండి ప్రాచీన గ్రీకు తత్త్వవేత్తలగు **ప్లాటో** (క్రీ.పూ. 428– 343) మరియు **అరిస్టాటిల్** (క్రీ.పూ. 384–322) యొక్క నిర్విరామ కృషితో ప్రారంభించబడినది. 20వ శతాబ్దమునకు పూర్వము నుండి రాజనీతిశాస్త్ర అధ్యయనము అనునది చరిత్ర మరియు తత్త్వశాస్త్రములతో ఒగ భాగముగా మిళితమైయుండినది.

అభ్యసన లక్ష్యాలు

- రాజనీతిశాస్త్రము యొక్క భావము మరియు ప్రజల జీవితములో ఇది ఎటువంటి ప్రభావమును చూపుచున్నది అని గ్రహించుట.
- రాజనీతిశాస్త్ర నిర్వచనములు మరియు కాలానుక్రమ మార్పులను గురించి తెలుసుకొనుట.
- రాజనీతిశాస్త్ర పరిధిని విశ్లేషించుట.
- రాజనీతిశాస్త్ర పఠనములో ఉన్న అనేక మార్గదర్శకాలను వెలికితీయుట.
- రాజనీతిశాస్త్రమునకు మరియు ఇతర సామాజిక శాస్త్రములకు మధ్య గల సంబంధమును వివరించుట.

రాజనీతిశాస్త్రము నీతిశాస్త్రములో ప్రధాన భాగముగా నుండి రాజనీతిశాస్త్రము యొక్క దృష్టి, రాజనీతి ఆలోచనలు, రాజకీయ సంస్థలు, అవి పనిచేయు విధానముతో రాజ్యములకు మధ్య ఏర్పడిన అభిప్రాయభేదముల చుట్టూ పరిభ్రమించినది. 21వ శతాబ్దములో రాజనీతిశాస్త్రము యొక్క ముఖ్యాంశము "స్వేచ్ఛ" మరియు "సంరక్షణ" మధ్య ఏర్పడిన సంఘర్షణను తెలియజేయు శాస్త్రముగా ఉన్నది. ఇవి రెండు మినహా అభివృద్ధి, పర్యావరణము, పారిశుద్ధ్యము, స్త్రీ పురుష సమానత్వము మరియు అంతర్జాతీయ శాంతి మరియు సహకారములు అంగీకరించబడని ఇతర అంశములుగా మిగిలిపోయినవి.



"రాజనీతి అనునది ప్రతియొక్కరి జీవనాధారమగును."

చరిత్ర మొదటి నుండి రాజనీతిశాస్త్ర నిర్వచనమును గూర్చి రాజనీతి తత్త్వశాస్త్రజ్ఞుల మధ్య భేదాభిప్రాయములు నెలకొనియుండినవి. రాజనీతిశాస్త్ర పితామహుడైన గ్రీకు తత్త్వవేత్త **అరిస్టాటిల్** (Aristotle) రాజనీతిశాస్త్రమును

11th Std Political Science Telugu Medium Chapter 1.indd 1 03-08-2022 15:05:20

గురించిన నిజాలు మరియు ప్రభుత్వమునకు, ప్రజలకు మధ్య ఉన్న సంబంధములను సాంప్రదాయకంగా అధ్యయనము చేసి తెలుసుకొనుటయే ఈ శాస్త్రము యొక్క ముఖ్యవిధి అని తెల్పెను. అంతేగాక ఇతను రాజనీతిశాస్త్ర సిద్ధాంతములను గూర్చి వేరుపరచి, విశ్లేషించిరి. రాజనీతిశాస్త్ర ఆవిర్భావము మరియు పరిణామ అభివృద్ధికి ప్లాటో మరియు అరిస్టాటిల్ ఎంతగానో శ్రమించిరి. అరిస్టాటిల్ గురువైన ప్లాటో రాజనీతి సిద్ధాంతములను చారిత్రకపరంగా విశ్లేషించి వివరించెను. వీరిరువురు అనేక రకాలైన ప్రభుత్వములు ఏ విధముగా పనిచేయుచున్నవి అని ప్రయోగాత్మకముగా తెలియజేసిరి.

కృత్యము

అర్థశాస్త్ర గ్రంథమును గురించిన విషయములను సేకరించి తరగతిలో చర్చించుము.

మధ్యయుగ కాలములో పవిత్ర రోమ్ చక్రవర్తి పరిపాలనా కాలములో రాజ్యాధికారము పూర్తిగా క్రైస్తవ ప్రార్థన మందిరాల ఆధీనములో ఉన్నందువలన, ఆ ప్రార్థనా మందిరాలు రాజనీతిని గురించి ప్రస్తావించే ప్రదేశముగా ఉండినవి. మతగురువైన **అగస్టిన్** రచించిన "దేవుని నగరం" (The City of God) అను గ్రంథములో రాజనీతి తత్త్వము సెయింట్ అనునది మతములో ఒక భాగముగా నిర్ధారించబడెను. మధ్యయుగ కాలములో ఐరోపా తత్త్వశాస్త్రజ్ఞులు మరియు గ్రీకు తత్త్వజ్ఞులందరూ రాజనీతిశాస్త్రమును రాజ్యములో ఒక ముఖ్య అంగముగా అంగీకరించక, మతము భక్తి సంబంధించినదని, సమాజమునకు సంబంధించినదని మాత్రమే వారు గుర్తించారని ఇక్కడ పేర్కొనబడినది.

ఇటలీ పునర్జీవన కాలములో "**నికోలా మాకియవెల్లి** (Niccolo Machiavelli) ప్రయోగపూర్వకముగా మరియు సామ్రాజ్యవాదము ఆధారముగా రాజకీయ సంస్థలు మరియు రాజనీతి సూత్రాలు గురించి తన మత రహిత విధానము ద్వారా నవీన రాజనీతిశాస్త్ర పాఠ్యాంశమునకు పునాది వేసినారని చెప్పవచ్చును. అమెరికా రాజనీతిశాస్త్రజ్ఞుడు **హెరాల్డ్ లాస్‌వెల్** (Harold Lasswell) రాజనీతిశాస్త్రము అనునది "ఎవరు? ఎప్పుడు? దేనిని ఎట్లు పొందుదురు?" అని అభిప్రాయపడెను. "అన్ని మానవ సముదాయాలు వారి యొక్క వ్యతిరేక అభిప్రాయాలను, జిజ్ఞాస పొందుటకు ప్రయత్నించుట. ఈ వేర్వేరు జిజ్ఞాసల ఫలితంగా ఏర్పడు పోరాటములను క్రమబద్ధీకరించుటకు పుట్టినదే రాజనీతిశాస్త్రము" అని తెల్పెను. ప్రస్తుత సమాజములో కనిపించు వనరుల కొరతను పెరిగే అవసరములకు అనుకూలముగా మార్చి పంపిణి చేయుటయే రాజకీయ యంత్రాంగము అని గ్రహించవలసిన అంశమగును. **కారల్ మార్క్స్** "రాజనీతి అనునది రాజ్యాధికారం మరియు వర్గ పోరాటముల గురించినది" అని తెల్పెను. దీనినే **డేవిడ్ ఈస్టన్** (David Easton) "విలువలను అధికార పూర్వకముగా పొందునట్లు చేయుట" అని అభిప్రాయపడెను.

అనేక రాజనీతిశాస్త్రజ్ఞులు రాజనీతిశాస్త్రమనగా, అధికారము, సరియైన నిర్వహణ మరియు న్యాయమును ఆధారము చేసుకొని వివరించిరి. చట్టాలను రూపొందించి వాటిని కార్యరూపములో దాల్చినట్టు చేసి, దాని ద్వారా మానవుల యొక్క కార్యకలాపములను, ప్రవర్తనను శాసించు బలమైన శక్తి ఏదో దానినే అధికారమంటారు. ఆ అధికారములు చట్టబద్ధమైన లేదా చట్టమునకు వ్యతిరేకముగా కూడా ఉండవచ్చును. ఇక్కడ అధికారము మరియు సార్వభౌమత్వము అను రెండు సిద్ధాంతములకు మధ్య నున్న వ్యత్యాసమును మనము గ్రహించుట చాలా ఆవశ్యకమగును. చట్టము యొక్క అంగీకారము లేకుండా కేవలం సమ్మతితో మాత్రమే పొందిన దానిని అధికారము (power) అని; చట్టపూర్వకముగా అనుమతి పొందిన దానిని అధికారము (Authority) అని పేర్కొనవచ్చును. అధికారమనునది అంగీకరించబడిన సంస్థల ద్వారా కార్యాచరణ చేయునపుడు ప్రజలు దానిని అంగీకరింతురు.

రాజనీతిశాస్త్రమనునది రాజ్యాంగ అమరికను నిర్మించు శాసనమండలి విధులు, మార్గదర్శకాలు, క్రియా మార్గాలు మరియు సాంప్రదాయాలను గురించి తెలియజేయును. అధిక సంఖ్యాక ప్రజలు అల్ప సంఖ్యాక వర్గముచే పరిపాలించబడునపుడు అటువంటి ప్రభుత్వ యంత్రాంగము న్యాయమైనదిగా

11th Std Political Science Telugu Medium Chapter 1.indd 2 03-08-2022 15:05:20

సంతోషమును గురించి అరిస్టాటిల్ యొక్క అభిప్రాయము

మీకు తెలుసా?

"సంతోషము అనునది జీవనగమనంలో ఒక ముఖ్యమైన అంశము" అని అరిస్టాటిల్ అభిప్రాయపడెను. ఒక మానవుడు తాత్కాలిక సుఖమును పొందుటలో కాలయాపన చేయుచూ, శాశ్వత సంతోషమును పొందుటయే ఉత్తమము అని అరిస్టాటిల్ అభిప్రాయపడెను. ఒక వ్యక్తి యొక్క సంతోషం వస్తువులను ఆర్జించుటలో లేదు, అతని యొక్క పూర్తి నైపుణ్యం మరియు అతని అంతఃకరణశుద్ధిని గ్రహించుటలో ఉన్నది అని అరిస్టాటిల్ అభిప్రాయపడిరి. నిజమైన సంతోషం ఒకరి యొక్క ఆత్మకు సంబంధించినది. కానీ బాహ్య ప్రపంచములో లేదు అని అతని అభిప్రాయము. "మానవుని జీవిత లక్ష్యము మరియు కర్తవ్యము సంతోషమును అన్వేషించుటయే" అని అరిస్టాటిల్ తెలిపెను.

సంభాషణము



విద్యార్థి: ఆర్యా! మన సంభాషణములో రాజనీతిశాస్త్రమును గురించి చర్చించునపుడు గ్రీకు తత్త్వవేత్తలైన **ప్లాటో, అరిస్టాటిల్** గురించి తెలియజేయుదురు! మన దేశ పరిధిలో ఎవరిని మొట్టమొదటి రాజనీతిశాస్త్రజ్ఞుడుగా పరిగణించవచ్చు?

ఉపాధ్యాయుడు: భారతదేశ పరిధిలో తిరుక్కురళ్ గ్రంథకర్తయైన **తిరువళ్ళువర్‌ను** మన దేశ మొట్టమొదటి రాజనీతితత్త్వవేత్తగా పరిగణించవచ్చును.

విద్యార్థి: ఆర్యా! అతి ప్రాచీన తమిళ కావ్యము ఒకటి భారతదేశములోని మొట్టమొదటి రాజనీతిశాస్త్ర గ్రంథముగా పరిగణించబడుట వినుటకు చాలా ఆశ్చర్యతను కలిగించుచున్నది.

ఉపాధ్యాయుడు: క్రీ.పూ. 300 సంవత్సరమున **కౌటిల్యునిచే** రచింపబడిన 'అర్థశాస్త్రము' అను గ్రంథము చాలా పురాతన గ్రంథముగా పేర్కొనబడిననూ, అది ఆర్థిక రాజనీతిశాస్త్రమునకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినది. కానీ తిరువళ్ళువర్ రచించిన తిరుక్కురళ్ ఎక్కువగా రాజకీయ అంశములు కల్గియున్నదిగా పేర్కొనబడినది.

విద్యార్థి: ఓ! అవునా అయ్యా! కౌటిల్యుని గురించి కాస్త తెలియజేయగలరా!

ఉపాధ్యాయుడు: సంతోషం! క్రీ.పూ. 300లో ఉత్తర భారతదేశమును పరిపాలించిన చంద్రగుప్తమౌర్యుని ప్రధానమంత్రిగా కౌటిల్యుడు ఉండిరి. అతను రచించిన గ్రంథము పేరే "అర్థశాస్త్రము". సంస్కృతములో 'అర్థము' అనగా 'సంపద', శాస్త్రము అనగా జ్ఞానము అని అర్థము. కావున ఇది క్లుప్తముగా ఒక రాజకీయ సంబంధమైన అర్థశాస్త్ర గ్రంథముగా భావించబడెను.



విద్యార్థి: ఆర్యా! అయితే రాజనీతిశాస్త్రమునకు తిరువళ్ళువర్ అందించిన సహకారమును తెల్పుడు.

ఉపాధ్యాయుడు: తిరుక్కురళ్ గ్రంథములో మనం ఒక రాజుకు మరియు ప్రభుత్వమునకు ఉండవలసిన లక్షణాలు, మంత్రులకు ఉండవలసిన అర్హతలు, లక్షణాలు, ప్రభుత్వ ఉద్యోగులను ఎంచుకొనుటలో కావలసిన అర్హతలు, అధికారబదిలీ మొదలగు అనేక అంశాలను గుర్తించవచ్చు. ఈ గ్రంథములో రాజు మరియు ప్రభుత్వము యొక్క లక్షణాలను వివరిస్తూ ఒక అధికారం పూర్తిగా వ్రాయబడినది.

రాజుకు ఉండాల్సిన అర్హతలు (కురళ్/సూక్తి సంఖ్య)

i) ధైర్యసాహసాలు ii) ఉదారగుణం, iii) విశ్వాసం & బలం, iv) జ్ఞానం, v) కఠిన నిర్ణయ గుణము

ఒక రాజ్యంలో ఉండవలసినవి మరియు ఉండకూడనివి

i) సంపూర్ణ వ్యవసాయం i) ఉపవాసం,

ii) ధర్మ గుణం కల్గిన ప్రజలు ii) నయంకాని అంటురోగాలు

iii) అంతులేని సంపద కల్గిన వర్తకులు

iii) విధ్వంసకర శత్రువులు

రాజ్యం యొక్క ప్రధానాంగాలు

i) ప్రజలు ii) సైన్యం iii) వనరులు iv) మంత్రిమండలి v) స్నేహం i) కోట

రాజు యొక్క విధులు:

1. వనరులను గుర్తించుట
2. ఆదాయం / పన్నుల సేకరణ
3. ఆదాయమార్గాల పరిరక్షణ
4. ఆదాయ పంపిణీ

విద్యార్థి: రాజనీతి శాస్త్రమునకు చెందిన ప్రాచీన సాహిత్యాధారాలను గురించి మీ దగ్గర తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది.

11th Std Political Science Telugu Medium Chapter 1.indd 3 03-08-2022 15:05:21

యుండుట చాలా ముఖ్యమైన అంశమగును. కావున అధికారమును చలాయించునపుడు అది న్యాయబద్ధమైన అమరిక మరియు నీతి మొదలగునవి రాజనీతి పాఠ్యాంశములో ప్రాథమిక అంశములగును. 19వ శతాబ్దము నుండి ఈ రాజనీతి పాఠ్యాంశల అధ్యయనమును రాజనీతి శాస్త్రముగా పరిగణించబడినది.



ప్రతి సమాజములోను ఒక నిర్ధిష్టమైన అధికారము యుండును. అది ఒకే సమయములో ఒక వ్యక్తిచేతనో లేదా ఒక సమూహము చేతనో వినియోగించబడును.

- కారల్‌మార్క్స్.



అధికారము అనునది ఒక సంఘము మరియొక సంఘము యొక్క కార్యకలాపములు మరియు కృత్యములను తమ ఇష్టాయిష్టాలకు అనుగుణంగా మార్చుకొను సంబంధము అగును.

- డేవిడ్ ఈస్టన్



అధికారము ఇంకా ఎక్కువ అధికారములను పెంపొందించుకొనుచున్నది. అధికారమే శిష్టజన పాలనా విధానమునకు ఆధారమైన సిద్ధాంతమగును.

- రాబర్ట్ మైకెల్.

రాజనీతి విజ్ఞానము (Political Science):

ప్రస్తుత కాలంలో రాజనీతి/రాజకీయం అనే పాఠ్యాంశము "రాజనీతి విజ్ఞానము" అను పేరుతో ఒక ప్రత్యేక పాఠ్యాంశముగా (పాఠ్యభాగముగా) రూపాంతరము చెందియున్నది. ప్రాచీన గ్రీకులు చిన్న నగర రాజ్యముల పరిపాలనా వ్యవహారాలను గూర్చి తెలుపునది 'రాజనీతి' అనే పదమగును. కానీ ప్రస్తుతము 'రాజకీయము' అను పదము ప్రభుత్వముల యొక్క సమస్యలను గురించినది అని ఆడమ్‌గిల్‌క్రిస్ట్ అను శాస్త్రవేత్త తెల్పెను. ఒకడు తనకు 'రాజకీయము'నందు ఆసక్తి యున్నది అనిన, అతనికి రాజకీయ సమస్యలు, శాసననిర్మాణము, కార్మిక సమస్యలు, రాజకీయపక్ష కార్యకలాపములు మొదలగువాటిపై ఆసక్తి కలదని దీని భావము. కానీ రాజకీయ విద్య అనునది ప్రస్తుత రాజకీయ కార్యకలాపములకు వ్యతిరేకమైనదగును మరియు ఒక దేశ రాజకీయము అనునది ఇంకొక దేశ రాజకీయమునకు విరుద్ధమైనది. భారతదేశ రాజకీయము గూర్చి మనము గ్రహించిన విధముగానే ప్రపంచ దేశాల రాజకీయము వేరేవిధముగా నుండును. అయితే "రాజకీయ విజ్ఞానము" అనునది ప్రపంచం పూర్తిగా ఒకే విధమైన అర్థముతో నుండును. కావున ఈ పాఠ్యాంశమును 'రాజకీయము' అని పిలుచుటకు బదులుగా 'రాజనీతి విజ్ఞానము' అని పిలుచుటయే సముచితమగును. 1945లో ఫ్రాన్స్ దేశ రాజధాని పారిస్‌లో సమావేశమైన రాజనీతి శాస్త్రజ్ఞులు ఈ పాఠ్యభాగమును "రాజనీతిశాస్త్రమ"నే మాత్రమే పిలుచు విషయములో సమ్మతించు అభిప్రాయమును కల్గియుండిరి. కావున ఒకే పాఠ్యపుస్తకమును 'రాజకీయము' మరియు 'రాజనీతిశాస్త్రము' అను రెండు పేర్లతో పిలువక ఇక మీదట "రాజనీతి విజ్ఞానము" అని పిలుచుటయే సరియైనదని నిర్ణయించిరి.

ఈ పాఠ్యాంశమును ఒక ప్రత్యేక పాఠశాఖగా మార్పు చేసిన గొప్పతనం అమెరికా సంయుక్త దేశానికి చెందును. అంతవరకు ఈ పాఠము తత్త్వశాస్త్రము, చరిత్ర, చట్టం, అర్థశాస్త్రము మొదలగు పాఠములలో ఒక చిన్న భాగంగా యుండినది. 1880లో జాన్.డబ్లు. బర్గస్ (John W. Burgess) అనునతడు కొలంబియా విశ్వవిద్యాలయంలో రాజనీతివిజ్ఞాన పాఠ్యాంశమునకుగాను ఒక ప్రత్యేక విద్యాశాఖను ఏర్పాటు చేసిన తరువాతనే ఈ పాఠ్యాంశము ఒక ప్రత్యేక విద్యా పాఠ్యభాగముగా రూపొందినది. ఆ తర్వాత ఒక్కోమెట్టు ఎదిగి 1920లో ప్రపంచంలో ఇంచుమించు అన్ని విశ్వవిద్యాలయాలలో ఈ పాఠ్యాంశానికి ప్రత్యేక విద్యాశాఖ ఏర్పాటుచేయబడినది. తత్వము, తర్కము, చరిత్ర మొదలగు పాఠ్యాంశములలో నిక్షిప్తమైన రాజనీతిశాస్త్ర పాఠ్యాంశము ఒక ప్రత్యేక పాఠ్యాంశముగా రూపొందించిన ఘనత పూర్తిగా అమెరికా శాస్త్రవేత్తలకు చెందును. ఈ పాఠ్యాంశము దీని తర్వాత రెండవ ప్రపంచ యుద్ధము జరుగునంతవరకు చాలా సాంప్రదాయమునకు

11th Std Political Science Telugu Medium Chapter 1.indd 4 03-08-2022 15:05:21

వ్యతిరేకమైనదగును. నిర్వాహక సంబంధమైన అనుకరణలో మాత్రమే యుండినది.

స్థిరమైన ప్రభుత్వ అంగాలకు సంబంధించిన విద్యగా మాత్రమే ఉన్నటువంటి ఈ రాజనీతిశాస్త్రము సామాజిక సమస్యలను గురించి అభ్యసించే పాఠ్యాంశముగా మార్పు చేయుటకు అమెరికా దేశ పూర్వ అధ్యక్షుడైన ఉడ్రోవిల్సన్ (Woodrow Wilson), ఫ్రాంక్ గుడ్నావ్ (Frank Goodnow) అను ఈ ఇద్దరు శాస్త్రవేత్తలు ఎక్కువ ప్రయత్నించిరి. అమెరికా చికాగో విశ్వవిద్యాలయములో అధ్యాపక వృత్తి చేయు ఆర్థర్ బెంట్లీ (Arthur Bentley) అను శాస్త్రవేత్త ఈ శాస్త్రములో నున్న లోపాలను సరిచేసి తటస్థమైన రాజకీయ ప్రయోగాత్మక శాస్త్రముగా మార్పును తీసుకువచ్చెను. ప్రయోగ జ్ఞానమును నిశితంగా మరియు పరిధులను కల్గిన ఒక శాస్త్రముగా మార్పు చెందుటకు చార్లెస్-ఇ-మెరియం (Charles E. Merriam) అను శాస్త్రవేత్త చేసిన కృషి కొనియాడదగినది. తన ప్రయత్నములో చార్లెస్-ఇ-మీరియం "రాజకీయము ఎవరు, ఎప్పుడు, దేనిని, ఎట్లు పొందుదురు? అను గ్రంథమును రచించి రాజనీతిశాస్త్రములో ఒక ప్రధాన అభిప్రాయముగా అధికారమనే అంశమును కల్పించెను. 1920, 1930లలో ఐరోపా మరియు ఆసియా దేశములలో ఉన్నటువంటి సంపూర్ణాధికార ప్రభుత్వములు మరియు రెండవ ప్రపంచ యుద్ధ ఫలితముగా ఈ శాస్త్రము తన యొక్క నిర్మాణము మరియు కార్యాచరణపై పునఃదృష్టిని మార్చి రాజకీయ పార్టీలు, ఒత్తిడి సంఘాలు, వయోజనుల ప్రవర్తన, ఎన్నికల ప్రవర్తనావళి, ఓటు వినియోగదారుల నియమావళి అను ఒక ప్రవర్తనాంశము ఒక పాఠముగా మారినది. దీని ఫలితముగా "ప్రవర్తనా నియమావళి" అను క్రొత్త పాఠము ఆవిర్భవించెను. ప్రవర్తనా వాదము అను ఈ పదము మనోతత్త్వశాస్త్రము నుండి గ్రహించబడినది. ఆ తర్వాత 1960లలో "ప్రవర్తనావాదమునకు తర్వాత" (Post-Behaviouralism) అను మరొక నూతన పాఠము ఉద్భవించెను. ప్రవర్తనా వాదము అనునది పరిధికి మించిన ప్రాచీన ఆచరణ పద్ధతిని రూపొందుటచే ఇది నూతనమైన "ప్రవర్తనావాదమునకు తర్వాత"గా రూపొందినది. దీనిలో ఒక ఆశ్చర్యకర విషయమేమనగా ఈ నూతన అధ్యాయము ప్రకారము ప్రవర్తనావాదము యదార్థము మరియు నిజ నిర్ధారణకు వ్యతిరేకముగా మారిపోయినదని తెల్పెను. కావున, పూర్వ ప్రవర్తనావళి అనునది ఒక పరిశోధన, విశ్లేషణపై మాత్రమే పూర్తిగా ఆధారపడక సమతుల్యముగా ఆధారపడి యుండవలెనని తెల్పెను. ఈ విధముగా రాజనీతి విజ్ఞానములో బుద్ధిపూర్వక విప్లవము అనునది సామాజిక శాస్త్రము, మానవ శాస్త్రము మరియు మనోతత్త్వశాస్త్రము ఉమ్మడిగా ఉన్నది. మరియు ఈ బుద్ధిపూర్వక విప్లవకారులు సంప్రదాయ అభిప్రాయములను సంకుచిత భావాలను కల్గిన ఆచరణ పద్ధతులను తీవ్రముగా వ్యతిరేకించిరి. పూర్వకాల రాజనీతి మేధావులు ప్రభుత్వము, ప్రభుత్వ సంస్థలు మరియు వాటి నిర్మాణము మొదలైనవాటిని అభ్యసించేవారే తప్ప మానవ రాజకీయ ప్రవర్తనావళిని, వారితో నున్న సంబంధముల గురించి అభ్యసించలేదు. అందువలనే నవీన రాజకీయ తత్త్వశాస్త్రజ్ఞులు క్రింది నాలుగు సిద్ధాంతములపై మనస్సు నిలిపిరి.

- బహుముఖ సంగ్రహ విలోచనమును వెదుకుట.
- సత్యాన్వేషణ
- స్థిరత్వము కొరకు అన్వేషణ
- విజ్ఞానపూర్వక సంబంధమైన వరుస క్రమాన్వేషణ

కృత్యము

అరిస్టాటిల్‌ను "ఒక గొప్ప తాత్వికవేత్త" అని పిలుచుటకు గల కారణమేమి? చర్చించుము.

ప్లాటో మరియు అరిస్టాటిల్ గ్రీకు దేశపు సామాజిక, రాజకీయ మరియు ఆర్థిక రంగాలలో ఒక గొప్ప ప్రభావమును ఏర్పరచిరని అభిప్రాయపడుటకు కారణమేమి? చర్చించుము.

చార్లెస్-ఇ-మేరియం, ఉడ్రోవిల్సన్ మరియు ఆర్థర్ బెంట్లీ మొదలగువారిని గూర్చి మరియు వారు రచించిన గ్రంథములను గూర్చి చదివి తెలుసుకొనుము.

రాజనీతి విజ్ఞానము - నిర్వచనం (Definition of Political Science)

రాజనీతిశాస్త్రమును గూర్చి అనేక మేధావులు భిన్నమైన నిర్వచనములను తెల్పిరి. "రాజ్యముతో ప్రారంభమై, రాజ్యముతో ముగింపు పలుకు ఒక

11th Std Political Science Telugu Medium Chapter 1.indd 5 03-08-2022 15:05:21

పాఠము" అని గార్నర్ (***Garner***) నిర్వచించెను. "ఈ పాఠము ప్రభుత్వమును గూర్చి అధ్యయనము చేయు శాస్త్రము" అని లీకాక్ మరియు షిలే (***Leacock*** and ***Seeley***) తెల్పిరి. రాబ్సన్ మరియు లాస్‌వెల్ అను ఇద్దరు శాస్త్రవేత్తలు ఈ పాఠమును "అధికారము మరియు పలుకుబడి గురించిన విద్య"యని తెల్పిరి. కొందరు మేధావులు దీనిని "సమైక్యపరచిన మానవ సమూహ రాజకీయ అంశములను గూర్చి అధ్యయనము చేయు పాఠ్యభాగము" అని తెల్పిరి. ఈ విధముగా ఈ పాఠ్యభాగ పరిధి అనునది పలు కోణాలలో అభివృద్ధి చెందుతూ వస్తున్నది. రాజకీయ విజ్ఞానము అనునది చారిత్రకపరంగా రాజ్యము, దాని అంగములు, శాసనములు నిర్వాహక పద్ధతులను గురించిన విద్యగా గ్రహించబడినది. ప్రవర్తనా సంబంధమైన మార్పుకు తర్వాత ప్రత్యేక వ్యక్తులు మరియు సమూహాల రాజకీయ ప్రవర్తనా నియమావళి కూడా దీనిలో ఒక భాగమయ్యెను. రాజనీతి విజ్ఞానశాస్త్ర పాఠ్యములో 'పరిపాలన' అను భావన నవీన కాలములో చేర్చబడినది.

రాజనీతి విజ్ఞానము అనునది రాజ్య ఆవిర్భావము, అభివృద్ధి లక్ష్యము మరియు దానికి సంబంధించిన అనేక రాజకీయ సమస్యలను గూర్చి తెలియజేయునది. ***- గారిస్ (Garris).***

"రాజనీతి అభ్యసనము అనునది సమైక్యపరచబడిన ఒక రాజ్యముతో ప్రజల జీవితాలకు ఉన్న సంబంధమును గూర్చి అధ్యయనము చేయుట" ***- హెరాల్డ్ లాస్కి (Harold Laski).***

"రాజనీతిశాస్త్రము అనగా ప్రభుత్వము మరియు రాజకీయ అర్థశాస్త్రము అనునవి సంపద, జీవ ప్రాణుల జీవితము, సంఖ్యాశాస్త్రము, రేఖాగణితశాస్త్రము, విశ్వం మరియు శూన్యమును పోల్చి అభ్యసించుట" ***- షిలే (Seeley).***

అధికారమును రూపొందించి విభజింపబడుటను అనుభవపూర్వకముగా విచారణచేయుటయే రాజనీతి విజ్ఞానమందురు. ***- హెరాల్డ్ లాస్‌వెల్(Harold Laswell).***

రాజనీతి విజ్ఞానము అనునది గతించిన కాలమును చారిత్రకపరంగా; వర్తమానకాలమును విశ్లేషించి భవిష్యత్తుకాలమును నైతికపరంగా అభ్యసించుటకు సహాయపడు ఒక పాఠ్యాంశము. ***- గెటెల్ (Gettel).***

ఒక సమాజ సరిహద్దులోపల ఒక నగరమునకో, ఒక రాజ్యమునకో, ఒక దేశమునకో ఆ సమాజములో ఉన్న తక్కువ మానవ సంపద, సహజ సంపద మొదలగువాటిని మానవ అవసరములకు, మానవ ఇష్టాయిష్టములకు తగిన విధముగా క్రమబద్ధీకరించి పంపిణీచేయు కృత్యమునే రాజనీతి అంటారు. ***- డేవిడ్ ఈస్టన్ (David Easton).***

1.2 రాజనీతి శాస్త్ర స్వభావం (Nature of Political Science)

మానవుడు ఒక సంఘజీవి. మానవుడు ఒంటరిగా జీవించుటకన్నా ఇతరులతో కలసిమెలసి జీవించుటకే ఇష్టపడును. మానవుడు తన అవసరముల కొరకు, తృప్తి కొరకు తన తోటి మానవులపై ఆధారపడి జీవించును. కావున, మానవులు ఎల్లప్పుడూ సామూహిక సంఘాలుగా జీవించవలసియున్నది. సమాజములో ఒక అంగముగా ఉన్న మానవుడు తన సమస్యలను పరిష్కరించుకొనుటకు తనను తాను వ్యవస్థాపించుకొని అలా వ్యవస్థాపితమైన జీవన విధానమును "రాజ్యము" అని పిలుతురు. ఈ విధముగా సమైక్యపరచబడిన నియమ నిబంధనలను, సామూహిక కట్టుబాట్లను కలిగియున్నందువలన దానిని అందరూ అంగీకరించుట అందరికీ మంచిదగును. సమైక్యపరచబడిన సమాజము, రాజ్యము, చట్టము, వ్యక్తిగత హక్కులు, సామూహిక హక్కులు మొదలైన వాటి గురించి బాధ్యత

11th Std Political Science Telugu Medium Chapter 1.indd 6 03-08-2022 15:05:21

కలిగియుండవలెను. ఈ విధముగా రాజనీతి విజ్ఞానము మానవజాతికి రాజ్యము మరియు ప్రభుత్వమునకు మధ్య గల సంబంధమును తెలియజేయుచున్నది.

రాజనీతి విజ్ఞానము అనునది సిద్ధాంతము మరియు ప్రయోగముల సమ్మేళనమగును. ఇది రాజనీతి పద్ధతులను ప్రవర్తనానియమావళిని వివరించి విశ్లేషించును. రాజ్యము యొక్క పుట్టుక, అభివృద్ధిని గూర్చిన విషయములను కనుగొనుచున్నది. రాజ్యమునకు దాని ఆధీనములోనున్న సమూహాలు మరియు నిర్వాహక సంస్థలకు ఉన్న సంబంధమును గూర్చి అధ్యయనము చేయుచున్నది. రాజకీయ క్లిష్టపరిస్థితులలో స్త్రీ, పురుషులు ఏమి చేయుచున్నారని వివరించుచున్నది. ప్రారంభకాలములో ఈ పాఠ్యాంశము చరిత్ర మరియు తత్త్వశాస్త్రములతో కలిసియుండెడిది. 1903లో ప్రారంభమైన "అమెరికా రాజనీతి విజ్ఞాన సంఘము" (American Political Science Association) ఈ పాఠ్యాంశము చరిత్ర, అర్థశాస్త్రము, ఇతర సామాజిక, విజ్ఞానశాస్త్రముల పట్టిక నుండి వేరుపరచబడి ఒక ప్రత్యేక పాఠ్యాంశముగా రూపాంతరము చెందుటకు మార్గదర్శకమైనది. ఆ తర్వాత కాలములో ఎక్కువ రాజనీతి విశ్లేషణలు జరిగిన పిదప ఈ పాఠ్యాంశము మనోతత్త్వశాస్త్రము, మానవ శాస్త్రము మొదలగు పాఠ్యాంశములతో సన్నిహిత సంబంధమును కలిగియుండినది. ప్రవర్తనా నియమావళిలో పెను మార్పులు సంభవించిన తర్వాత ఈ పాఠము వ్యక్తిగత సంఘాలు మొదలగు ప్రవర్తనను పరిశోధించినది. ఆ తర్వాత ఏర్పడిన ప్రవర్తనాశాస్త్రములో ఈ సమాజములో నున్న సమస్యలను, రాజకీయ సత్యాలను గురించిన ఒక పాఠ్యాంశముగా మారినది.

కృత్యము

ప్లాటో మరియు అరిస్టాటిల్ మొదలగువారి యొక్క ముఖ్య రచనలను పట్టికగా రూపొందించుము.

1.3. రాజకీయ విజ్ఞానము యొక్క పరిధి (Scope of Political Science)

రాజనీతి విజ్ఞాన పాఠములోని పరిధి అనునది ఈ పాఠము యొక్క హద్దులు (ఎల్లలు) మరియు పాఠ్యభాగాంశములను గూర్చినది. దీని ఆధారముగా రాజ్యము గురించి అధ్యయనము చేయనగును. 'రాజ్యము' అనునది ఒక నిర్దిష్టమైన హద్దులు కల్గిన భూభాగములో తన స్వంత ప్రజలు యొక్క క్రమబద్ధమైన మరియు ఆహ్లాదకరమైన జీవితమునకు మార్గదర్శిగా యుండు ప్రభుత్వయంత్రాంగమును కల్గియుండును. మానవ ప్రవర్తన స్థిరత్వము లేకుండా తరచూ పరిణామము చెందుటచే ఈ పాఠము యొక్క పరిధి క్రమముగా వ్యాప్తి చెందుతూనే ఉన్నది. ఈ పాఠము ప్రతి మానవునికి వానితో ఇతర మానవులకు వున్న సంబంధమును గురించి, శాసనములు చేయుట గురించి అధ్యయనమగును. దీని పరిధి అర్థశాస్త్రము, వాణిజ్యశాస్త్రము, సామాజికశాస్త్రము, చట్టము అను పలుశాఖలుగా విస్తరించుకొంటూ పోతూనేయున్నది. 1948లో జరిగిన అంతర్జాతీయ రాజనీతి విజ్ఞాన మహా సంఘములో ఈ పాఠమునకు క్రింద చెప్పబడిన సరిహద్దులను పేర్కొనినది.

- రాజకీయ సిద్ధాంతము
- రాజకీయ సంస్థలు
- రాజకీయ గతిశీలతలు
- అంతర్జాతీయ సంబంధాలు

రాజనీతి విజ్ఞానము యొక్క సరిహద్దులను పై చెప్పబడిన నాలుగు ఉపశీర్షికలలో నిక్షిప్తము చేయజాలమని తెల్పుటకు క్రింద ఇవ్వబడిన పాఠ్యచిత్ర పటము రాజనీతి విజ్ఞానశాస్త్ర విశాల పరిధిని వివరించును.



11th Std Political Science Telugu Medium Chapter 1.indd 7 03-08-2022 15:05:22

నిదర్శన అధ్యయనం

"భవిష్యత్ కాలాన్ని విశ్వాసముతో ఎదుర్కొందాము"



జవహర్‌లాల్ యొక్క చారిత్రక ప్రసిద్ధి పొందిన ఉపన్యాసమైన "భవిష్యత్ కాలాన్ని విశ్వాసముతో ఎదుర్కొందాం" అను ఈ ప్రసంగమును గురించి 14-08-1947లో హిందూ దినపత్రిక ప్రకటించిన వార్తలు: "అనేక సంవత్సరకాలాలుగా మనం విశ్వాసంతో వేసిచూసిన భవిష్యత్ కాలము ఇప్పుడు మనకు సంపూర్ణముగా లభించకపోగా, ఇంకనూ అధిక హామీలతో వచ్చి ఆశీర్వదించినది" అని ప్రసంగమును ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ శాసనమండలి తీర్మాన సభలో ఆ రోజు అర్ధరాత్రి పదవి ప్రమాణ స్వీకారమును పొందు సభ్యుల కొరకు ప్రతిజ్ఞా తీర్మాన సమయంలో క్రింది విధముగా తెల్పిరి.

ప్రపంచమే నిద్రావస్థలో ఉన్నప్పుడు భారతదేశము ఈ అర్ధరాత్రి మేల్కొనియున్నది. చీకటి అనే భూతకాలము నుండి వెలుగు అనే భవిష్యత్‌ను చేరే మన ప్రయాణమునకు సంసిద్ధముగా యున్నాము. చాలా కాలముగా అణచివేయబడిన దేశము యొక్క ఆత్మ పునర్జీవనమును పొందియున్నది. ఈ సమయములో భారతదేశమునకు, భారతదేశ ప్రజలకు సేవ చేయుటకు మనం త్యాగనిరతితో కొన్ని ప్రతిజ్ఞలను తీసుకోవలసిన స్థితిలో యున్నాము.

స్వతంత్రము, అధికారము మనకు బాధ్యతా భావమును ఎక్కువచేయుటకు తీసుకురాబడియున్నది. ఆ బాధ్యత భావన దైవచింతన యున్న ప్రజలు ప్రతినిదిత్వము వహించు దైవచింతనయున్న ఈ మండలికి ఇవ్వబడినది. ఈ స్వతంత్రము కొరకు బాధలను, కష్టాలను, దుఃఖాలను ఓర్పుతో సహించుకొని, బరువెక్కిన హృదయముతోయున్నాము. వీటితోపాటు అనేక బాధలను ఇంకనూ అనుసరింపవచ్చును. ఎట్లువున్ననూ గడిచిన కాలం ఒక ముగింపుకు వచ్చి భవిష్యత్‌కాలం మన కళ్ళముందు కనబడుచున్నది.

భారతదేశం కొరకు మనం చేయు సేవ కోట్లాది భారత ప్రజలను వారి పేదరికము, అమాయకత్వము, రోగపీడితము, అవకాశములో అసమానత్వము మొదలగు సమస్యల నుండి కాపాడుటకై చేయు మంచి సేవగా రూపొందును. ఈ తరం యొక్క మహోన్నతమైన మానవశక్తిగా మనం జీవించుటకు ఇష్టపడినట్లయితే భారతదేశ ప్రజల ఒక్కొక్కరి కన్నులు నుండి కార్చేటి కన్నీళ్ళు తుడిచేటందుకు మనమందరము నడుంబిగించి ముందుకు రావలయును. అది మనశక్తికి మించినదై కూడా ఉండవచ్చును. కన్నీళ్ళు, కష్టాలు మనలను వెంటాడు వరకు మన కార్యకలాపములకు విశ్రాంతి లేదు. కావున, మన కలలను నిజం చేయుటకు పోనుపోను కఠినంగా శ్రమించవలెను. మీ కలలు మన భారతదేశమునకు మాత్రమే కలలుగా కాక యావత్ ప్రపంచానికి చెందినదిగా యుండవలయును. ప్రపంచములో నున్న అన్ని దేశములు మరియు ప్రజలు ఐక్యమత్యముగా ఉండుట, ఏకాకిగా జీవించుటను ఊహించి కూడా చూచుటకు వీలుకాదు. మనశ్శాంతి అనునది అవిభాజ్యమైనది. స్వతంత్రము కూడా అటువంటిదే, ప్రస్తుతము అభివృద్ధి కూడా విభజింప వీలుకానిది. మహా విపత్తు కూడా అటువంటిదిగా వున్నందువలన, ఈ ఒకే ప్రపంచములో వీటన్నింటిని విడివిడి భాగాలుగా విభజించుటకు వీలుకాదు.

11th Std Political Science Telugu Medium Chapter 1.indd 8 03-08-2022 15:05:22

పై భాగములోయున్న నెహ్రూగారి ఉపన్యాసము నుండి మీరు గ్రహించిన నీతి ఆధారముగా క్రింది ప్రశ్నలకు జవాబులిమ్ము.

1. భవిష్యత్ కాలాన్ని ఆత్మ విశ్వాసముతో ఎదుర్కొందము అను సూక్తి నుండి మీరు ఏమి నేర్చుకొన్నారు?
2. నెహ్రూ కనబరచిన భారతదేశము ఎదుర్కొను సవాళ్ళలో మూడింటిని తెలుపుము.
3. మన నిత్యజీవితంలో స్వతంత్రము, అధికారము, రక్షణ, శాంతి మొదలగునవి ముఖ్యమైన ప్రాథమిక అంశములుగా భావించబడుటను గురించి చర్చించుము.

రాజనీతి విజ్ఞానము అనునది రాజ్యము మరియు ప్రభుత్వముల యొక్క సమస్యలను గురించి ముఖ్యముగా తెలియజేయును. తన పౌరులను పరిపాలన చేయుటకు అవసరమైన శాసనములను రూపొందించు అధికారమును రాజ్యము పొందియున్నది. రాజ్యము తన అధికారములను ప్రభుత్వాంగముల ద్వారా పనిచేయునట్లు చేయును. ప్రభుత్వము అనునది రాజ్యము యొక్క సేవకుడు అగును. రాజ్యము అనునది ప్రభుత్వాంగములను తనలో ఒక భాగముగా కల్గియుండుటచే బ్లుంట్స్లీ (***Bluntschli***) మొదలగు రాజనీతి సిద్ధాంతవాదులు రాజనీతి విజ్ఞానశాస్త్రము యొక్క పరిధిని చాలా వరకు తగ్గించి, అది "రాజ్యము" అనుదాని గురించి మాత్రమే అధ్యయనము చేయునని పేర్కొనెను. ప్రభుత్వము అనునది రాజ్యములో ఒక భాగముగా మాత్రమే యుండును. శాస్త్రవేత్త కారల్ డ్యూటాష్ (***Karl Deutsch***) రాజనీతి విజ్ఞానము అనునది ప్రభుత్వాలను గురించి మాత్రమే అధ్యయనము చేయునని తెల్పెను. హెరాల్డ్ లస్కి అను శాస్త్రవేత్త "రాజనీతి శాస్త్రమనునది రాజ్యాలు మరియు ప్రభుత్వములు మొదలగు రెండింటినీ అధ్యయనము చేయునది" అని వాదించెను. రాజ్యము మరియు రాజ్యాంగము రెండింటికి ఆధారపూరితమైన భేదములు యున్నప్పటికీ, వాటి పరిధిని పరిశీలించగా, ఒకదానిని విడిచి మరొకదానిని విడిగా అధ్యయనము చేయవీలుకాదు. రాజనీతి శాస్త్ర పరిధి రాజ్యపు గతించిన కాలము, వర్తమాన కాలము మరియు భవిష్యత్ అభివృద్ధిని, రాజ్యము యొక్క పురోగతిని గురించి అధ్యయనము చేయునని పేర్కొనవచ్చును.

రాజనీతి సిద్ధాంతము అనునది రాజనీతి శాస్త్రము యొక్క ఒక ముఖ్యమైన అంగము. రాజనీతి సిద్ధాంతము అనునది రాజకీయ ఆలోచనలు మరియు రాజకీయ తత్వములు మిళితమైయున్న రాజనీతి విజ్ఞానము యొక్క ముఖ్యమైన అభిప్రాయములను వివరించు ఒక అధ్యాయము. రాజనీతి శాస్త్రము రాజ్యాంగముల స్వభావము, అమరిక మరియు పనితీరు మున్నగువాటిని గురించి తెలియజేయును. ఈ శాస్త్రము పలు రకాలైన రాజ్యాంగ శాసనములను మరియు ఇతర రాజ్యాంగములను పోల్చు కార్యమును కూడా చేయును. ఈ శాస్త్రము యొక్క పరిధి ప్రస్తుత రాజకీయ మరియు ప్రభుత్వాంగముల సామర్థ్యములను మిళితమైనదిగా ఉన్నది. ఇది రాజకీయ పార్టీలు, స్వయం సహాయ సంఘాలు మరియు ఒత్తిడి సంఘాలను గూర్చి తెలియజేయును. రాజనీతి గతిశీలత గురించిన పరిశోధనా అధ్యయనము ప్రత్యేక వ్యక్తులు, సంఘాలు మరియు సంస్థలు మొదలగు ప్రవర్తనలను గురించి పరిశోధించును. ముఖ్యముగా రాజనీతి శాస్త్రము ప్రత్యేక వ్యక్తులకు రాజ్యమునకు మధ్యనున్న సత్సంబంధాలపై కూడా తన దృష్టి సారించెను. దీని ఫలితముగా ప్రస్తుత రాజనీతి కోవిదులు రాజనీతి శాస్త్రము యొక్క ప్రవర్తనా శాస్త్రము మరియు విశ్లేషణా పూర్వకముగా రాజనీతిశాస్త్ర పరిధిని ఎక్కువగా వ్యాప్తి చేసియున్నారు. కావున రాజకీయ, సామాజికత, రాజకీయ సంస్కృతి, రాజకీయాభివృద్ధి మరియు గుర్తింపు పొందని ఒత్తిడి సంఘాలు మొదలగువన్నియూ రాజనీతిశాస్త్ర పాఠ్య పరిధిలోనికి వచ్చును.

రాజనీతి విజ్ఞానశాస్త్ర పరిధిలోనున్న రాయబారము (Diplomacy), అంతర్జాతీయ చట్టాలు, అంతర్జాతీయ సంస్థలు మొదలగువన్నియు సంక్లిష్టమైనవి. ప్రభుత్వ సంబంధమైన మరియు ప్రభుత్వ సంబంధంలేని సంస్థలు రాజకీయ సమస్యలపైనున్న ప్రజా విధానములను సమీక్షించుటయూ రాజనీతి విజ్ఞానశాస్త్ర పరిధిలోనికి వచ్చును.

11th Std Political Science Telugu Medium Chapter 1.indd 9 03-08-2022 15:05:22

1.4. రాజనీతి విజ్ఞానము ఒక విజ్ఞానశాస్త్రమా? లేదా కళయా?

రాజనీతి శాస్త్రమనగానేమి?

రాజనీతి శాస్త్రమనగానేమి?

రాజ్యము మరియు ప్రభుత్వము మరియు రాజకీయ స్థితులను గురించి విజ్ఞానపూర్వకముగా అభ్యసించు విద్యనే రాజనీతి శాస్త్రమని పిలుతురు.

రాజనీతి శాస్త్రము ఏ శాస్త్రముగాలేదు?

రాజనీతిశాస్త్రము అన్ని శాస్త్రములకు సమాధానములు కలిగియున్న శాస్త్రము విజ్ఞానశాస్త్రముగా లేదు.

రాజనీతి శాస్త్రము ఒక విజ్ఞానశాస్త్రమా? అట్లయితే ఇది ఏవిధముగా విజ్ఞానశాస్త్ర స్వభావ లక్షణాలను పొందియున్నది?



'రాజనీతి' అను ఈ శాస్త్రము అమెరికా రాజనీతి తత్వవేత్తల విజ్ఞానపూర్వమైన విశ్లేషణలకు తర్వాతనే 'రాజనీతి విజ్ఞానము' అని నామకరణము చేయబడిన తర్వాత రాజనీతి విజ్ఞానశాస్త్రముగా పిలువబడినది. అయిననూ నిజమైన విజ్ఞానశాస్త్రములో భౌతికశాస్త్రము, రసాయనశాస్త్రము, జీవశాస్త్రము మొదలైన పాఠ్యభాగములకు సమానముగా ఈ రాజనీతి శాస్త్రమును అంగీకరించలేము. కావున మానవ ప్రవర్తనా శాస్త్రముగా ఉన్నందువలన మరొక వైపు రాజనీతి శాస్త్రమనునది రాజ్యము మరియు ప్రభుత్వములను గురించిన శాస్త్రమగుటచే దీనిని రాజనీతిశాస్త్రమని వాదించిరి. రాజనీతి శాస్త్రమును సామాజిక శాస్త్రముగా పిలువబడుటయే సరిగా యుండును.

రాజనీతి విజ్ఞానము ఒక విజ్ఞానశాస్త్ర పాఠమా లేదా కళాశాస్త్ర పాఠమా? అనుదానిని గురించి ఒక పెద్ద వాదము రాజనీతి శాస్త్రవేత్తల నడుమ కలదు. కొందరు శాస్త్రవేత్తలు ఈ శాస్త్రము రాజ్యము మరియు ప్రభుత్వము గూర్చి తెలియజేయు విజ్ఞానశాస్త్రమని అభిప్రాయపడిరి. మరికొందరు ఈ శాస్త్రమును చాలా బలహీనమైన మరియు అభివృద్ధి చెందని స్థితిలోనున్న ఒక కళాశాస్త్రమని వాదించిరి. ఈ శాస్త్రము యొక్క స్వభావము, సిద్ధాంతము, విధివిధానాలు, అనుకరణ మొదలగువాటి ఆధారముగా విజ్ఞానశాస్త్ర స్వభావము చాలా తక్కువగా కనిపించుట వలన అగస్టో కోమ్టే మరియు మైట్ల్యాండ్ అను శాస్త్రవేత్తలు దీనిని కళాశాస్త్రముగా పరిగణించుచున్నారు. ఎందుకనగా ఈ శాస్త్రములో ప్రారంభము, అభివృద్ధి ప్రాథమిక సూత్రాలు మొదలగునవి ప్రపంచం మొత్తం అంగీకరించు సిద్ధాంతములు. విజ్ఞానపూర్వక విధివిధానాలు, ప్రయోగ పద్ధతులు చాలా తక్కువగానే ఉన్నాయని వారి వాదన మరియు నిజ నిర్ధారణ సరిచేయు పద్ధతి, స్వచ్ఛత, సరియైన మొదలగు స్వేచ్ఛ విజ్ఞానశాస్త్ర భాగములైన భౌతికశాస్త్రము, రసాయనశాస్త్రము మొదలగు పాఠ్యాంశములలోనున్న విధముగా కారణములు మరియు ఫలితములు కలిపి నిర్మించు సామాన్య సిద్ధాంతాలు ప్రపంచం పూర్తిగా ఈ శాస్త్రములో ఒక విధముగా లేనందువలన దీనిని ఒక కళాశాస్త్రముగానే చూడడం భావ్యమని అనేక శాస్త్రవేత్తల అభిప్రాయము.

ఈ శాస్త్రమును ఒక కళాశాస్త్రముగా వాదించువారి మధ్యలో అరిస్టాటిల్ దీనిని శ్రేష్ఠమైన విజ్ఞానశాస్త్రమని మొట్టమొదటగా పలికిరి. బ్లూన్టిస్ల్లి, మాంటెస్క్యూ, బోడిన్, హాబ్స్ మొదలగు శాస్త్రవేత్తలు ఈ అభిప్రాయమును అంగీకరించి ఈ శాస్త్రము ఒక విజ్ఞానశాస్త్రమే అని తెల్పిరి. తత్వవేత్త కార్నర్ ఈ శాస్త్రములోను సంపూర్ణమైన విధివిధానాలు, పరిశోధనలు మొదలగునవి గలవని పేర్కొనెను. స్వచ్ఛమైన విజ్ఞానశాస్త్రములో ఉన్నట్లుగా ప్రపంచం పూర్తిగా అంగీకరించబడిన విధివిధానాలు రాజనీతిశాస్త్రములో పూర్తిగా లేకున్నా కూడా, ఈ రాజనీతి శాస్త్రములో కొన్ని భావాలను పోల్చి నిరూపించవచ్చునని, వేర్వేరు భావాలను కల్గిన సమాజమునకు ప్రజాస్వామ్యము ఒక విశిష్టమైన పరిపాలన విధానము అను భావము అందరికి ఇష్టమైనదని నిరూపించబడినది.

11th Std Political Science Telugu Medium Chapter 1.indd 10 03-08-2022 15:05:22

ఈ భావన ప్రాచీనయుగకాలం, మధ్యయుగ కాలం మరియు నవీనయుగ కాలంలో అనేక రకాలైన పరిపాలనా పద్ధతులను పరిశోధనలకు లోనైన పిదపనే రూపొందెను. కానీ అదేసమయములో ఈ శాస్త్రము యొక్క స్వభావము, మార్గదర్శకాలు, సిద్ధాంతాలు మొదలగువాటి గురించి ఒకవిధమైన అభిప్రాయమును రూపొందించుటకు వీలుకాలేదు. ఎందువలననగా ఈ శాస్త్రములో రాజకీయ సంస్థలన్నింటిలోను మానవ సంబంధములు కలిగియున్నవి. మానవునితో సంబంధమున్న ఏ ఒక కార్యమైనా స్థిరమైనది కాకుండా మార్పు చెందుతూ యుండును. ఈ కారణముచేతనే ఈ శాస్త్రమునకు పూర్తి విజ్ఞానశాస్త్రమనే అర్హతను ఇచ్చుటకు సాధ్యపడలేదు. ఎట్లైననూ సామ్రాజ్యోద్యమము, వలసవాదము, అసమానత్వము, నిరక్షరాస్యత, క్షామము మొదలగునవి సమాజమునకు ఎక్కువగా బాధించు కారణములు అని సకల రాజనీతి శాస్త్రవేత్తలు ఏకాభిప్రాయముతో అంగీకరించిరి.

అదేవిధముగా "కారణములు దాని ఫలితములు గురించిన స్వచ్ఛ విజ్ఞానశాస్త్ర సిద్ధాంతము రాజనీతి శాస్త్రములకు అన్వయించదని పేర్కొనిననూ క్షామము, నిరుద్యోగము మొదలగు కారణములు వలన విప్లవములు ఏర్పడును" అనునది రాజనీతి విజ్ఞానము. కారణము మరియు ఫలిత సిద్ధాంతము సత్యమును తెలియజేయుచున్నది. అందుచేతనే కొందరు రాజనీతిశాస్త్రజ్ఞులు ఈ శాస్త్రమును ఒక విజ్ఞానశాస్త్రమని తరచుగా వాదించుచున్నారు.

రాజనీతిశాస్త్రమును సహజ విజ్ఞానశాస్త్రముతో సరిపోల్చుటకు వీలుకాకున్ననూ అది రాజ్యము మరియు ప్రభుత్వమునకు సంబంధమున్న మానవ సంబంధములను గూర్చిన ఒక సామాజికశాస్త్రమగును. రాజనీతి విజ్ఞానము అనునది అభ్యసించుటకు తీసుకోబడిన అంశము మరియు దానిని అభ్యసించుటకు ఉపయోగించబడు సిద్ధాంతము అగును.

నిదర్శన వ్యాఖ్య

నీవు ఎవరైనా లేదా ఏమవ్వాలనుకున్నా నీకు రాజకీయాలలో ఇష్టము లేకుండా యుండినా రాజకీయము నిన్ను ఎప్పుడూ ఇష్టపడును.

- మార్షల్ బెర్మెన్

1.5 రాజనీతిశాస్త్రమును అభ్యసించుటకు అవసరమగు ధృక్పథాలు (Approaches to the Study of Political Science)

ఒక రాజకీయ సంఘటనను గుర్తించి తర్వాత దానిని వివరించుట కొరకు ఏర్పాటుచేయబడిన దానిని ధృక్పథం అంటారు. రాజనీతి శాస్త్రమును గురించి తెలుసుకొనుటకు అనేక ధృక్పథాలు మరియు పద్ధతులు గలవు. వాటిని సాంప్రదాయక మరియు ఆధునిక ధృక్పథాలు అని రెండు శాఖలుగా విభజించవచ్చును. సాంప్రదాయ ధృక్పథాలు అనునవి సిద్ధాంత పూర్వక మరియు ప్రామాణిక పూర్వమైనవి. ఆధునిక ధృక్పథాలు అనుభవపూర్వకముగా మరియు విజ్ఞానపూర్వకముగా యుండును.

I. సాంప్రదాయ ధృక్పథాలు (Traditional Approaches)

అ. తాత్విక ధృక్పథము (Philosophical Approach)

ఇది రాజనీతిశాస్త్రమును అభ్యసించుటకు అతి ప్రాచీనమైన ధృక్పథం. వ్యూహాత్మక మరియు మనో వైజ్ఞాన లేదా నైతికపరమైన ధృక్పథం ద్వారా రాజ్యము, ప్రభుత్వము మరియు మానవ రాజకీయ ప్రవర్తనను గురించిన అధ్యయనమనునది కొన్ని లక్ష్యాలు, సిద్ధాంతాలు మరియు వాస్తవాలు మొదలగు వాటిని పొందుటలో చాలా సన్నిహిత సంబంధమును కలిగియున్నది. ఈ ధృక్పథం ద్వారా ఈ రాజనీతిశాస్త్రము వాస్తవ ప్రపంచముతో సన్నిహితముగా తీసుకొనిపోవును. అయితే, ఈ ధృక్పథం చాలా బాహ్యపరమైనది మరియు చాలా అమూర్తికరణము (abstraction) వున్నదని కొందరు విమర్శకుల అభిప్రాయము.

11th Std Political Science Telugu Medium Chapter 1.indd 11 03-08-2022 15:05:22



ఆ. చారిత్రక దృక్పథం (Historical Approach)

పూర్వకాలములో రాజ్యాలు, ప్రభుత్వాలు, రాజకీయ సంస్థలు ఏ విధముగా అవతరించి మెల్లమెల్లగా అభివృద్ధిచెందినాయని తెలుసుకొనుట నుండి ఈ దృక్పథం ప్రారంభమైనది. ఒంటరిగా నున్న మానవులు వారి యొక్క ప్రత్యేకమైన అభిరుచులు ఏవిధముగా రాజకీయ సంస్థలలో జయాపజయాలకు కారణముగా యుండినవనియూ, దాని ద్వారా నేర్చుకొనిన నీతి ఏవిధముగా భవిష్యత్ రాజకీయ సంస్థలకు సహాయపడెను అను దానికి ఈ దృక్పథం ద్వారా మనం పొందు కొన్ని వార్తావిశేషములగును. తాత్కాలిక రాజకీయ సమస్యలను తెలుసుకొనుటకు అదే విధమైన చారిత్రక సంఘటనలు కనుగొనబడినవి. ప్రాచీన కాలమునాటి కొన్ని వార్తావిశేషాలు చాలాప్రకాశవంతముగా జనించినను వాటిలో కొన్ని బాహ్యపరమైన పోలికలను చూప్పించుట వలన కొన్ని సమయములలో అవి మనలను తప్పుదారి పట్టించును అని కొందరు విమర్శకుల వాదన.

ఇ. న్యాయ (చట్ట) సంబంధ దృక్పథము (Legal Approach)

రాజనీతి శాస్త్రమును అభ్యసించుట అనునది రాజ్యము కొన్ని చట్టసంస్థలను నిర్వహించుటకు నిర్మించబడిన సామాజిక సంస్థలతో అనుబంధము కలిగినదగును. రాజ్యము అనునది చట్టము మరియు క్రమశిక్షణలను తెలియజేయుట వలన రాజకీయ శాస్త్రవేత్తలు న్యాయశాఖా సంస్థలపై అధిక దృష్టిని యుంచారు. ఈ విధానమనునది చట్టమును రూపొందించి దానిని కార్యరూపము దాల్చు ఒక సంస్థగా రాజ్యమును గుర్తించుచున్నది. కొందరు రాజకీయ విమర్శకులు ఈ విధానమును చాలా అసంపూర్ణమైనదిగాను, చట్టము మరియు క్రమశిక్షణను

11th Std Political Science Telugu Medium Chapter 1.indd 12 03-08-2022 15:05:22

అమలుపరుచుట తప్ప రాజ్యమునకు అనేక కార్యములువున్నవని, చట్టము అనునది ఒక వ్యక్తి జీవితములో ఒక భాగమని, ఈ చట్టమును ఆధారము చేసుకొని మానవుని రాజకీయ ప్రవర్తనను పూర్తిగా అర్థము చేసుకొనుటకు వీలుకాదని తెల్పిరి.

ఈ. సంస్థాపన ధృక్పథం (Institutional Approach)

రాజ్యము యొక్క క్రమబద్ధమైన సంస్థలైన శాసనమండలి, న్యాయమండలి మరియు కార్యనిర్వాహక మండలి మొదలగు శాఖల కార్యాచరణ ఆధారముగా రాజనీతి శాస్త్రమును సంస్థాపన ధృక్పథము అంటారు. ఈ ధృక్పథమును నిర్మాణాత్మక ధృక్పథం అని కూడా కొందరు పేర్కొనుచున్నారు.

II. ఆధునిక ధృక్పథాలు (Modern Approaches)

i. సామాజిక ధృక్పథం (Sociological Approach)

ఒక సమాజమునందలి వ్యక్తుల రాజకీయ ప్రవర్తనను తెలియజేయు సాంఘిక దృక్కోణమును అవగాహన చేసుకోవడానికి సామాజిక ధృక్పథం తోడ్పడును. రాజ్యము ఒక సంఘజీవిగా భావింపబడి, సామాజిక అంశాల ప్రాతిపదికగా రాజకీయాలు అర్థం చేసుకోబడును. అయితే, సామాజిక అంశాలపై ఎక్కువగా దృష్టిసారించుట వలన, క్రమశిక్షణ కల్గిన స్వతంత్ర పాలనపై పెనుప్రభావముండుననెడి విమర్శలు కలవు.

ii. మనోవైజ్ఞానిక ధృక్పథం (Psychological Approach)

రాజకీయాలు మరియు రాజకీయ సంస్థలను గూర్చి మనోవైజ్ఞానిక సూత్రాల ఆధారంగా అధ్యయనం చేయుటకు మరియు వివరణ అందించుటకు ఈ ధృక్పథం తోడ్పడును. రాజకీయ నాయకులను మనోతత్వరీతిగా పరిశీలించుట వలన రాజకీయాలను గూర్చిన విశిష్ట జ్ఞానం పొందగలమని తెల్పుచున్నది. అయితే, రాజకీయశాస్త్రమందలి సామాజిక, ఆర్థిక మరియు న్యాయ సంబంధకారకాలను ఈ ధృక్పథం విస్మరించుచున్నది.

iii. ఆర్థిక ధృక్పథం (Economic Approach)

సరకుల ఉత్పత్తి (వస్తూత్పత్తి) మరియు వస్తువుల సరఫరా వంటి ఆర్థిక అంశాలపై రాజ్యాలకు నియంత్రికాధికారాలు ఉండుటవలన, రాజనీతి సిద్ధాంతాల్లో ఆర్థిక ధృక్పథం చేర్చడమైనది. ఆర్థిక విషయాలపై రాజ్యముల నియంత్రణ మరియు ఆర్థిక అంశాలు రాజ్యపాలనతో ప్రత్యక్ష సంబంధాలను కల్గియుండుట వంటి అంశాలను ఆర్థిక ధృక్పథం చర్చించును. వైయక్తిక వ్యక్తుల ఆర్థిక మరియు రాజకీయ బంధాల అవగాహనకు తోడ్పడును. ఇది ఆర్థిక అంశాలను మాత్రమే పరిగణనలోనికి తీసుకోవడం వలన, సామాజిక మరియు మనోవైజ్ఞానిక అంశాలను విస్మరించుచున్నది.

iv. ప్రవర్తనా ధృక్పథం (Behavioural Approach)

ఇది రాజకీయ ప్రవర్తనపై దృష్టిసారించును. రాజకీయంగా మానవుల ప్రాధాన్యతలు మరియు వైఖరులను అధ్యయనం చేయును. తద్వారా రాజకీయ ప్రవర్తననో నియతవాదం (formalism) నుండి (normativism) వరకు ఎక్కువ దృష్టిని కేంద్రీకరించుచున్నది. అయితే, ఈ ధృక్పథం శాస్త్రీయ అంశాలపై రూపుదిద్దుకున్న అభూతకల్పనా పద్ధతిగా విమర్శలు ఎదుర్కొన్నది.

ఉ) మార్క్సిస్టు ధృక్పథం (Marxist Approach)

ఇది ప్రస్తుత ఆధునిక ధృక్పథాలకు పూర్తిగా భిన్నమైనది. ఇది వర్గపోరాటాలలో రాజ్యము అనునది ఒక అనివార్యమైన పరిస్థితుల వలన ఏర్పడిన ఒక సంస్థయని పేర్కొనినది. రాజకీయ మరియు ఆర్థిక శక్తులు ఒకదానితో ఒకటి సంబంధమును కలిగియుండుటచే ఈ రెండింటిని వేరుపరచి చూడడానికి వీలుకాదు అని తెలుపుచున్నది. ఈ పద్ధతి ఆర్థిక కారకములకు ఎక్కువ ముఖ్యత్వము ఇచ్చునందువలన, ఇతర ముఖ్యమైన కారకములపై దృష్టిసారించలేదని కొందరు విమర్శకుల అభిప్రాయము.

11th Std Political Science Telugu Medium Chapter 1.indd 13 03-08-2022 15:05:22

పైన పేర్కొనిన పలు ధృక్పథాలను విశ్లేషించి చూసిన, ఒక్కొక్క ధృక్పథములోను కొన్ని లోపాలు ఉన్ననూ, ఒక్కో విధముగా అవి ముఖ్యత్వమును కలిగియున్నందువలన రాజనీతిశాస్త్రమును అర్థం చేసుకొనుటకు ఈ ధృక్పథాలన్నియూ ఉపయోగపడుచున్నవి అనుటలో ఎటువంటి సందేహము లేదు.

III. రాజనీతి విజ్ఞాన శాస్త్రమునకు ఇతర సామాజిక విజ్ఞాన శాస్త్రములకు మధ్యనున్న సంబంధము

అ. రాజనీతిశాస్త్రము మరియు చరిత్ర (Political Science and History)

రాజ్యము, దాని సంస్థలు చరిత్రలో ఒక్కొక్క మెట్టుగా అభివృద్ధి చెందినవి. రాజ్యము తనకు గల సాధారణ చట్టాలు, సూత్రాలు, చారిత్రక ఆధారాలపై అభివృద్ధి చెందినదని చెప్పవచ్చును. రాజనీతి చరిత్ర అనునది రాజకీయ సంఘటనలను మరియు విప్లవాలను వివరించు ఒక శాస్త్రమగును. ఫ్రిమెన్ నిర్వచనము ప్రకారము "చరిత్ర అనునది గతించిన రాజకీయము; రాజకీయము అనునది ప్రస్తుత చరిత్ర". జాల్ షిలే తన నిర్వచనములో "రాజనీతివిజ్ఞానములేని చరిత్ర ఫలములులేని వృక్షమని, అదేవిధముగా చరిత్రలేని రాజనీతిశాస్త్రము అనునది వేర్లులేని వృక్షమని" సంబోధించెను. ఈ ఉదాహరణ ఈ రెండు శాస్త్రములకు మధ్య గల అవినాభావ సంబంధమును స్పష్టంగా తెల్పుచున్నది.

ఆ. రాజనీతిశాస్త్రము మరియు అర్థశాస్త్రము (Political Science and Economics)

అర్థశాస్త్రమనునది రాజనీతిశాస్త్రము అను వృక్షములోని ఒక శాఖ అని ప్రాచీన గ్రీకులు పేర్కొనిరి. వారు రాజనీతి విజ్ఞానశాస్త్రమును రాజకీయ అర్థశాస్త్రమని పిలిచిరి. రాజకీయ అర్థశాస్త్రమను ఈ పాఠ్యాంశము రాజకీయ సంస్థలు, రాజకీయ పరిస్థితులు ఆర్థికశాస్త్రముతోనున్న దగ్గరి సంబంధమును గూర్చి వివరించుచున్నది. దేశములో గల ప్రతి సంఘము తమ ఆర్థిక అవసరాలను పూర్తిచేసుకొనుటకు రాజకీయ కార్యకలాపములను, రాజకీయ పరిస్థితులను వారికి అనుకూలముగా మార్చుకొని ఉపయోగించుకొనుచున్నవి. ఈ రెండు శాస్త్రములను కలుపు చాలా అభిప్రాయములు ఈ పాఠ్యాంశములో ఉన్నవి. ఇవి ఒకవిధమైన ఉద్దేశమును కలిగియుండి ప్రజలకు విశిష్టమైన ఒక మంచి జీవితమును అందించు లక్షణమును కలిగియున్నది.

ఇ. రాజనీతిశాస్త్రము మరియు నీతిశాస్త్రము (Political Science and Ethics)

నీతిశాస్త్రమనునది రాజనీతిశాస్త్రముతో చాలా సన్నిహిత సంబంధమున్న సమాజములో ఒంటరి మానవుని యొక్క ప్రవర్తనను నియంత్రించు నియమాలు మరియు క్రమశిక్షణా పద్ధతులను రూపొందించుటతోపాటు నైతిక సూత్రాలతో సంబంధమున్న శాస్త్రమగును. అదేవిధముగా రాజనీతిశాస్త్రమనునది రాజకీయ నైతికాంశమగును. ఈ రెండు శాస్త్రములు కూడా మానవ సమాజము సక్రమమైన మరియు ధర్మము తప్పని జీవితమును చేరుటకు మార్గదర్శకములగును.

ఈ. రాజనీతిశాస్త్రము మరియు సామాజిక శాస్త్రము (Political Science and Sociology)

రాజనీతిశాస్త్రము, సామాజిక శాస్త్రము ఒకదానితోఒకటి దగ్గర సంబంధమున్న పాఠ్యాంశములగును. రాజ్యము మరియు ఇతర రాజకీయ సంస్థలన్నియు ఏవిధముగా ఆవిర్భవించి, అభివృద్ధి చెందెను అను ఆధారభూతమైన విషయములను సామాజికశాస్త్రమే మనకు అందించగలదు. రాజనీతిశాస్త్రమును లక్ష్య శాస్త్రమనియు (Policy Science) పిలుతురు. రాజ్యము యొక్క సాధారణ సిద్ధాంతాలను రూపొందించుటకు ప్రజల యొక్క సాంఘిక అవసరములను గురించిన జ్ఞానము చాలా కావలసియున్నది. సామాజిక జ్ఞానము లేకుండా ఒకదేశ రాజకీయమును మంచిగా నడుపుటకు వీలుకాదు. అదేవిధముగా సామాజిక శాస్త్రమునకు రాజనీతిశాస్త్రమనునది రాజ్యము యొక్క అమరిక మరియు ప్రభుత్వ కార్యకలాపములు, ప్రభుత్వ ప్రజా పథకములు మరియు విధానాలు సమాజమును ఎక్కువ భాగం ఏవిధముగా బాధించుచున్నాయి అనుదాని గురించిన వార్తలను తెలియజేయును.

11th Std Political Science Telugu Medium Chapter 1.indd 14 03-08-2022 15:05:22

ఉ. రాజనీతిశాస్త్రము మరియు మనోవైజ్ఞానిక శాస్త్రము

మనోవైజ్ఞానిక శాస్త్రమనునది మానవ ప్రవర్తనలోని అన్ని అంశములను గూర్చి అధ్యయనము చేయు ఒక శాస్త్రమగును. రాజనీతి శాస్త్రమనునది మానవుని యొక్క రాజకీయ ప్రవర్తన గురించిన శాస్త్రమగును. మనోవైజ్ఞానిక శాస్త్రము అనునది వ్యక్తిగత మానవుల మరియు సంఘాల ముఖ్యమైన ప్రవర్తనా అంశమునకు ముఖ్యత్వమును ఇచ్చును. మనోవైజ్ఞానిక శాస్త్రము రాజకీయ పార్టీల యొక్క ప్రవర్తనను మరియు రాజ్యములోనున్న కొన్ని సంఘాల కార్యకలాపములను అర్థము చేసుకొనుటకు రాజనీతిశాస్త్రమునకు సహాయపడుతుంది. బార్కర్ అను శాస్త్రవేత్త ప్రకారము "మానవుల యొక్క పలు నూతన ప్రవర్తనలను బట్టి తెలుసుకొను ఒక జవాబుగా ఈ శాస్త్రము ఉన్నది". మన పూర్వీకులు జీవశాస్త్రమాధారముగా ఆలోచించగా మనం మనోవైజ్ఞానిక పద్ధతిలో చింతించుచున్నాము అని తెల్పిరి.

ఊ) రాజనీతిశాస్త్రము మరియు ప్రజాపాలన

రాజనీతిశాస్త్రము ప్రజానిర్వహణ ఒకదానితోఒకటి చాలా దగ్గర సంబంధమును కల్గియున్న శాస్త్రములగును. ప్రజానిర్వహణ పాఠములో 'ప్రజ' అను పదము ప్రభుత్వమును గూర్చి తెల్పును. ప్రజాపాలన అనునది రాజ్యానికి సంబంధములేని సంస్థలు కూడా దీని పరిధిలోనికి వచ్చును. ప్రజాపాలన అనునది ప్రభుత్వము యొక్క సిద్ధాంతములను అమలుపరుచుటగును. రాజనీతి విజ్ఞానము అనునది ప్రజా సిద్ధాంతములను రూపొందించు విధానమగును. రాజనీతి విజ్ఞానము మరియు ప్రజాపాలన మొదలగు రెండు శాఖల లక్ష్యములు ఒకే విధముగా ఉండును. ఈ రెండును వనరులను తగిన పద్ధతిలో ఉపయోగించుతూ సమాజ సంక్షేమాన్ని పెంపొందించుచున్నవి.

ఈ విధముగా రాజనీతి విజ్ఞానశాస్త్రము అనునది 'పరిపాలన' (governance) అనుదానిని క్రమబద్ధంగా అభ్యసించుటకు సహాయపడు ఒక శాస్త్రమగును. రాజనీతి విజ్ఞానశాస్త్రములో విజ్ఞాన పూర్వమైన పద్ధతులు, ప్రయోగపరమైన పరిజ్ఞానము కార్యరూపము దాల్చుచున్నది. దానిలో ప్రయోగపూర్వకమైన విచారణలు ఉన్నను, స్వచ్ఛమైన గణాంకాలు చాలా తక్కువగా యున్నవి. రాజనీతి విజ్ఞానశాస్త్రమనునది రాజ్యము, దాని అంగాలు మరియు నిర్వాహక సంస్థలను పరిశోధించును. రాజనీతిశాస్త్రములో సమాజము, సంప్రదాయము, ఆర్థిక విధానములు మరియు మనోవైజ్ఞానిక కారకములు అధికముగా కలిసియున్నవి. కొన్ని సామాజికశాస్త్ర పాఠాలు అన్నింటి నుండి రాజనీతిశాస్త్ర పాఠాలు ఎక్కువ సిద్ధాంతములను, వార్తా విశేషములను కలిగియున్నను, అధికారముపైనున్న దాని ప్రత్యేక శ్రద్ధ వలన ఇతర శాస్త్రముల నుండి వేరుచేయబడుచున్నది. అధికారము సరిపోల్చు రాజకీయము, అంతర్జాతీయ సంబంధాలు, రాజకీయ సిద్ధాంతాలు, సామూహిక శాసనాలు, సామూహిక విధానాలు మొదలగునవి రాజనీతిశాస్త్రములో దృష్టిసారించబడుచున్నవి. కావున, రాజనీతిశాస్త్రమును అభ్యసించుట ద్వారా రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ విధానాలు మరియు పౌరుల యొక్క జీవితములో ఇది గొప్ప ప్రభావమును ఏర్పరచుననుటలో దీని ప్రాథమిక అంశాలను అర్థము చేసుకొనవచ్చును.

కృత్యము

రాజకీయము ఏవిధముగా మీ రోజువారి జీవితములో ప్రభావమును ఏర్పరచుచున్నది, అనుదానిని గూర్చి ఒక జ్ఞాపికను వ్రాయుము.

కృత్యము

మీకు చాలా ఇష్టమైన రాజనీతిశాస్త్రవేత్త యొక్క జీవితము మరియు గ్రంథముల గూర్చిన చిత్రపటాలను సేకరించుము. రాజనీతిశాస్త్రమునకు తన సేవలను గురించి తరగతిగదిలో అందరికి వివరించుము.

11th Std Political Science Telugu Medium Chapter 1.indd 15 03-08-2022 15:05:22

పదకోశము



రాజకీయ పద్ధతులు (Political Systems): వివిధ ప్రభుత్వ రకాలు మరియు వివిధ రకాలైన రాజ్యాంగములు

అర్థశాస్త్రము (Arthashastra): క్రీ.పూ. 3వ శతాబ్దములో కౌటిల్యునిచే రచించబడిన రాజకీయ ఆర్థిక మరియు పరిపాలనా విధానము గురించిన గ్రంథము.

నగర రాజ్యము (City-State): ఒక నగరములో జీవించు తక్కువ జన సమూహము కలిగియున్న చిన్న రాజ్యము.

రాజకీయ ప్రవర్తనావళి (Political Behaviour): రాజకీయ ప్రవర్తనావళి అనునది సాధారణముగా అధికార సంబంధమైన కార్యాచరణయగును. దానిలో ముఖ్యముగా ప్రభుత్వ సంబంధమైనదని చెప్పవచ్చును.

అధికారత్వము (Authority): ఒక ఒంటరి వ్యక్తి లేదా సంస్థచే చట్టపరంగా ఉపయోగించబడు 'శక్తి'. దీనిని చట్టపరమైన అధికారము అని కూడా పిలువవచ్చును.

విశ్వాసం (Tryst): కొన్ని సమయాలలో లేదా కొన్ని ప్రదేశాలలో రాబోవు కాలమును సామర్థ్యముగా ఎదుర్కొనుటకు చేయు ఏర్పాటు.

విధి / భవితవ్యం (Destiny): భవిష్యత్తులో సంభవించెడి సంఘటనలు.

రాజకీయ గతిశీలత (Political Dynamics): రాజకీయ సంస్థలు ఒక స్థితి నుండి వేరొక స్థితికి తరచుగా మారుచూనుండు స్థితి.

రాజకీయము (Politics): ప్రభుత్వ నిర్వహణ మరియు దాని స్వదేశీ, విదేశీ సంబంధాలను గురించియు, ప్రభుత్వము మరియు పరిపాలన గురించియు అభ్యసించుటకు ఉపయోగపడు ఒక కళ లేక ప్రభుత్వము గురించిన విజ్ఞానసంబంధమైన పాఠము అని పిలువవచ్చును.

రాజనీతి శాస్త్రము (Political Science): రాజ్యము మరియు ప్రభుత్వపు పద్ధతులను గురించి, రాజకీయ కార్యకలాపములను గురించి విజ్ఞానపూర్వకముగా అధ్యయనము చేయు ఒక శాస్త్రము.

ప్రవర్తనావాదము (Behaviouralism): రాజనీతి ప్రవర్తనను నిర్వచించుటకు మరియు వివరించుటకు తోడ్పడు లక్ష్యాత్మక మరియు పరిణామాత్మక ఉపాగమము.

ఉత్తర ప్రవర్తనావాదం (Post-Behaviouralism): ప్రవర్తనావళిలో సాంప్రదాయ వాదమునకు వ్యతిరేకముగా రూపాంతరము చెందిన సంబంధము మరియు ఖచ్చితత్వమును బలపరచి రూపొందినదగును.

ప్రజాస్వామ్యము (Democracy): ప్రజల యొక్క కోర్కెలను పూర్తిచేయు ప్రజలే వారికోసం నిర్మించుకొన్న ఒక పరిపాలనా పద్ధతి.

నిరంకుశవాదం (Totalitarianism): మానవుని సకల ప్రక్రియలన్నింటిని ఆధీనపరచుకొని సంపూర్ణ అధికారములను కలసియున్న రాజ్యము యొక్క అంతఃపరిపాలనా పద్ధతి.

అల్పసంఖ్యాకుల ప్రభుత్వం (Oligarchy): ఒక చిన్న వర్గము అన్ని అధికారములను పొంది లంచగొండితనము మరియు స్వార్థపూరితముగా పరిపాలించు ప్రభుత్వ పద్ధతి.

సామ్రాజ్యవాదము (Imperialism): ఒక సామ్రాజ్యము లేదా రాజ్యము తన ఆధికత్యతో కూడిన అధికారమును హద్దుమీరి ఇంకొక దేశము (రాజ్యము)పై అధికారము లేదా పెత్తనం చెలాయించి, ఆ రాజ్యమును తన ఆధీనములో ఉంచుకొనుట లేదా వలసరాజ్యముగా మార్చుకొనుట.

వలసవాదము (Colonialism): ఒక దేశము తన ఆధీనములో నున్న మరొక దేశముపై లేక దాని భూభాగముపై లేదా ఆ దేశ ప్రజలపైనో ఆధిపత్యము చలాయించి పరిపాలన చేయుట.

11th Std Political Science Telugu Medium Chapter 1.indd 16 03-08-2022 15:05:22

మూల్యాంకనము

I. సరియైన జవాబును ఎంచుకొనుము.

1. పాలిటిక్స్ అను పదము 'పాలిస్' (Polis) అను పదమునుండి వచ్చినది. 'పాలిస్' అనగా _____

అ) నగర రాజ్యము ఆ) రక్షణ సేవలు
ఇ) రాజకీయము ఈ) పోలిస్ రాజ్యము

2. "రాజకీయము అనునది ఎవరు, దేనికి, ఎప్పుడు, ఎట్లు పొందుదురు అనుటయే" అను ముఖ్య రాజనీతి సిద్ధాంతమును పేర్కొనవారు _____

అ) హెరాల్డ్ లాస్కి ఆ) హెరాల్డ్ లాస్‌వెల్
ఇ) చార్లెస్-ఇ-మేరియమ్ ఈ) ఫ్రాంక్ గుడ్‌నవ్

3. డేవిడ్ ఈస్టన్ అభిప్రాయము ప్రకారము రాజనీతి అనునది

అ) విలువలను అధికారపూర్వకముగా విభజింపచేయుట
ఆ) ప్రకృతి వనరులను అధికారపూర్వకముగా విభజింపచేయుట
ఇ) అధికారత్వమును అధికారపూర్వకముగా విభజింపచేయుట
ఈ) అధికారమును అధికారపూర్వకముగా విభజింపచేయుట

4. భారతదేశ పరిధిలో చాలా ప్రాచీనమైన రాజనీతిశాస్త్రజ్ఞుడు అని ఎవరిని పేర్కొనవచ్చు?

అ) కౌటిల్యుడు మరియు తిరువళ్ళువర్ ఆ) వాల్మీకి మరియు వరాహమిహురుడు
ఇ) చరకుడు మరియు శుశ్రూతుడు ఈ) వ్యాసుడు మరియు ఆర్యభట్ట

5. "శాసన అధికారము" అను పదము ఏ భావనతో సంబంధము కలిగియున్నది?

అ) చట్టసంబంధమైన విద్య ఆ) రాజ్యము మరియు ప్రభుత్వము
ఇ) చట్టపరమైన ఆస్తిహక్కు ఈ) శక్తి మరియు అధికారము

6. "అధికారము అధికారమును కని, పెంచును; అధికారమే శిష్ఠజన పాలనా విధానములో ముఖ్యమైన సిద్ధాంతముగా అభివృద్ధి చెందెను." అని పేర్కొనినవారు

అ) రాబర్ట్‌మిట్‌సెల్స్ ఆ) హెరాల్డ్ లాస్కి
ఇ) డేవిడ్ ఈస్టర్ ఈ) చార్లెస్-ఈ-మెర్సియమ్

7. రాజనీతి శాస్త్ర పితామహుడని పిలువబడువారు _____

అ) అరిస్టాటిల్ ఆ) సోక్రటీసు
ఇ) ప్లాటో ఈ) మ్యేక్స్‌వెల్

8. "మానవుడు ప్రకృతిలో ఒక రాజకీయ జంతువు" అని పేర్కొన్నదెవరు?

అ) ప్లాటో ఆ) జీన్‌బోడిన్
ఇ) అరిస్టాటిల్ ఈ) మ్యేక్స్‌వెల్లి

11th Std Political Science Telugu Medium Chapter 1.indd 17 03-08-2022 15:05:22

9. రాజనీతి శాస్త్రమును మతపరమైన అనుకరణ నుండి ప్రయోగపూర్వకమైన సిద్ధాంత విధానాలతో కూడిన మతరహిత దృష్టికి మార్చినదెవరు?

అ) థామస్ హబ్స్ ఆ) నికోలో మ్యాక్‌వల్లి

ఇ) జాన్ లాక్ ఈ) జే.జే.రూసో

10. "చరిత్ర అనునది గతించిన రాజకీయము అనియు, రాజకీయము అనునది వర్తమానకాల చరిత్ర" అని పేర్కొనినవారు _____

అ) హెరాల్డ్ లాస్‌వెల్ ఆ) ఫ్రిమెన్

ఇ) చార్లెస్-ఇ-మేరియమ్ ఈ) జాన్ మార్షెల్

II. క్రింది ప్రశ్నలకు చాలా క్లుప్తముగా సమాధానములిమ్ము.

1. "రాజకీయము" అను పదము ఆవిర్భవించిన విధానమును నిర్వచింపుము.
2. "భవిష్యత్తును ఆత్మ విశ్వాసముతో ఎదుర్కొనెదము" అను వార్త ద్వారా మీరు గ్రహించినదేమి?
3. "అధికారము"ను గూర్చి కార్ల్‌మార్క్స్ అభిప్రాయమును వివరింపుము.
4. "సంతోషము"ను గూర్చి అరిస్టాటిల్ యొక్క అభిప్రాయములను తెల్పుము.
5. నెహ్రూచే పేర్కొనబడిన ఏవేని మూడు సవాళ్ళను పట్టికపరచుము.
6. "మతరహితము" అను సిద్ధాంతమును గూర్చి వ్రాయుము.
7. తర్వాత ఆవిర్భవించిన ప్రవర్తనావళికి ఆధారభూతమైన సిద్ధాంతమును వివరింపుము.

III. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా జవాబులిమ్ము.

1. రాజనీతిశాస్త్ర స్వభావమును వివరింపుము.
2. "అధికారము" అను భావనను నిర్వచింపుము.
3. అరిస్టాటిల్‌కు, ప్లాటోకు వున్న సంబంధమును పేర్కొనుము.
4. రాజనీతిశాస్త్రము యొక్క తాత్విక ధృక్పథమును వివరింపుము.
5. రాజనీతి శాస్త్రములేని చరిత్ర ఫలములేని వృక్షము; చరిత్రలేని రాజనీతి శాస్త్రము వేర్లులేని వృక్షము" అను జాన్ షిలే యొక్క సిద్ధాంతమును వివరింపుము.
6. రాజనీతిశాస్త్రములో న్యాయ/చట్ట సంబంధమైన ధృక్పథాలను వివరింపుము.

IV. క్రింది ప్రశ్నలకు విపులముగా జవాబులిమ్ము.

1. రాజనీతిశాస్త్రమనునది కళయా లేదా విజ్ఞానశాస్త్రమా అనుదానిని నిరూపించుము.
2. రాజనీతి శాస్త్రమునకు ఇతర సామాజిక విజ్ఞానశాస్త్రములకు గల సంబంధమును వివరింపుము.
3. రాజనీతి శాస్త్రము యొక్క సాంప్రదాయ ధృక్పథాలను గూర్చి వ్రాయుము.
4. తర్వాత ఆవిర్భావము చెందిన ప్రవర్తనావళి యొక్క ప్రాథమిక సిద్ధాంతములను వివరింపుము.
5. రాజకీయ పాఠము మతపరమైన సంకెళ్ళ నుండి విడుదల చేయబడిన పరిస్థితులను గూర్చి వ్రాయుము.

11th Std Political Science Telugu Medium Chapter 1.indd 18 03-08-2022 15:05:22

పరిశీలనా గ్రంథములు

1. Robert Garner, Peter Ferdinand, Stephen Lawson, Introduction to Politics, Oxford University Press, New York, 2009.
2. O.P. Gauba, An Introduction to Political Theory, Macmillan Publishers India Ltd, New Delhi, 2009.

అంతర్జాల పనరులు



1. Plato, The Republic.
2. Aristotle, Politics.
3. Laski, Harold J. A.Grammar of Politics. London: George Allen & Unwin, 1925.
4. International Encyclopedia of Political Science.

11th Std Political Science Telugu Medium Chapter 1.indd 19 03-08-2022 15:05:22

అధ్యాయము 2

రాజ్యము (State)



ప్రియమైన విద్యార్థులారా, ముందు పాఠములో రాజనీతిశాస్త్రమును గూర్చి పరిచయము పొందియుందురు. రాజనీతి శాస్త్రము ఏ శాస్త్రములతో సంబంధమును కలిగియున్నదని కొంచెం ఆలోచించారా? మనం వృక్షశాస్త్రము ద్వారా వృక్షములను గూర్చియు, సామాజిక శాస్త్రము ద్వారా సమాజమును గురించి తెలుసుకొన్నప్పుడు, రాజనీతి శాస్త్రము ద్వారా దేనిని గురించి మనము తెలుసుకుంటాము? ముఖ్యముగా రాజనీతిశాస్త్రము దేనిని గురించి తెలియజేయును?



పరిచయం

రాజనీతి శాస్త్రమనునది రాజ్యమును గురించిన విద్యయగును. మనమందరము ఒక రాజ్యము లోపల నివసించుచున్నాము. ఈ ప్రపంచము అనునది అనేక రాజ్యముల కలయిక. "రాజ్యము" అనే భావన లేక సిద్ధాంతమనునది చరిత్ర పరంగా చూచినట్లయితే వేరువేరు ప్రదేశములలో దాని రాజకీయ, సాంప్రదాయ, మతపరమైన మరియు ఆర్థిక సంబంధమైన పరిస్థితులలో జనించినది. నేడు "రాజ్యము" అనే పదము నవీన రాజ్యమునే సూచించుచున్నది. నవీన రాజ్యమయినది పాలకులు మరియు పాలించబడువారు మాత్రమే కలిగియున్న నవీన కాలమునకు ముందున్న రాజ్యముల కన్నా పూర్తిగా భిన్నమైనదిగా ఉన్నది. కావున ఏది రాజ్యము? ఏది రాజ్యము కాదు? అను దానిని గురించి ఒక సరైన భావము రాజనీతి శాస్త్ర విద్యార్థులకు చాలా అవసరమగును.

అభ్యసన లక్ష్యాలు

- రాజ్యమును గురించి సంపూర్ణమైన జ్ఞానము కలిగించు ఈ పాఠ్యాంశం, క్రింది అంశములను కలిగియున్నది. రాజనీతిశాస్త్ర పరిశోధనలలోని ముఖ్య భావము, ప్రత్యేకముగా "రాజ్యము" మరియు దాని విధులు ఏమిటి అని గ్రహించుట.
- రాజ్యమును గురించిన అనేక శాస్త్రవేత్తల అభిప్రాయములను తెలుసుకొనుట.
- రాజ్యం, దాని అంగాలను గురించి మీకు పరిచయం చేయుట.
- సమాజము, రాజ్యము మరియు ప్రభుత్వము మొదలగు వీటి మధ్య ఉన్న సంబంధమును గురించి చూచుట.
- ఆధునిక రాజ్యము, ప్రజా సంక్షేమ రాజ్యము మరియు సున్నితమైన రాజ్యమును గురించిన భావములను గ్రహించుట.

2.1. రాజ్యము: అర్థము మరియు నిర్వచనం (Meaning and Definition of State)

రాజ్యము అనునది ప్రపంచవ్యాప్తంగా ఇతర సామాజిక వ్యవస్థల కన్నా చాలా శక్తివంతమైనది. మానవుడు (మానవులు) ఒక సంఘ జీవి మాత్రమే కాక, మానవులు రాజ్యముతో కలిసి జీవించుట వారి యొక్క సహజ గుణమని అరిస్టాటిల్ పేర్కొనెను. ఒక మానవుడు "రాజ్యము అను నిర్మాణము లోపల జీవించుట మరియు అతను మానవత్వంతో జీవించుట ఈ రెండూను ఒకటే" అని అరిస్టాటిల్ అభిప్రాయపడెను. ఆధునిక పదమైన రాజ్యము (state) అనునది స్టేటస్ (status) అను పదము నుంచి పుట్టినది. నికోలస్ మాకీయవెల్లి

11th Std Political Science Telugu Medium Chapter 2.indd 20 27-07-2022 16:06:01

(1469–1527) అను శాస్త్రవేత్త మొట్టమొదట రాజ్యము (state) అను పదమును తన గ్రంథములలో ప్రయోగించినాడు.



జీవించుట కొరకు ఆధారభూతమైన అంశములను కలిగి యున్నందువలననే రాజ్యము ఒక సాటిలేని మహోన్నత వ్యవస్థగా భావించబడుచున్నది.

రాజ్యము అనునది మానవ సమూహమునకు మంచి జీవితమును ఏర్పాటు చేసి ఇచ్చుట కొరకు కొనసాగుచున్నది. మానవుల యొక్క కోర్కెలు, అభిరుచులు మరియు లక్ష్యాలు మొదలగునవి రాజ్యమనే వ్యవస్థ ద్వారా కార్యరూపమును దాల్చుచున్నవి. మానవులకు ఒక అత్యవసరమైన సంస్థగా రాజ్యము భావించబడిననూ, రాజ్యము అనుదానికి నిర్వచనము ఇదియే అని ఇద్దరు భిన్న శాస్త్రవేత్తల సిద్ధాంతాల ఆధారంగా సర్దుకుపోవుటకు వీలుకాదు.

ఈ భిన్నాభిప్రాయములు రాజ్యమును గురించిన పరిశోధనలను చాలా సారూప్యమైనదిగాను మరియు ఆలోచనను రేకెత్తించేదిగాను చేరినది. ఉదాహరణకు రాజనీతిశాస్త్రంలో సాంఘిక ఒడంబడిక సిద్ధాంతము ఉన్నది. థామస్ హబ్స్, జాన్ లాక్ మరియు జీన్ జాక్వస్ రూసో అను ఈ ముగ్గురు సాంఘిక ఒడంబడిక సిద్ధాంతవాదులుగా గుర్తించబడియున్నారు. "మానవులను రాజ్యము తన ఆధీనంలో ఉంచుకొనవలెను" అనునది వీరి వాదము. అయితే ఆ అధీన పరిధిని గురించి ఈ ముగ్గురు శాస్త్రవేత్తలకు మధ్య ఏకాభిప్రాయం అనునది కనిపించలేదు.

రాజకీయ శాస్త్రవేత్త	మానవ స్వభావము	రాజ్య స్వభావము	సాంఘిక ఒడంబడిక
హబ్స్	మానవులు ఇతరుల దగ్గర తోడేళ్ళ వలె శత్రుత్వంతో ఉండవలసిన వారు.	యుద్ధ రాజ్యము	లెవియతాన్ ఏకచ్ఛత్రాధిపత్యము
లాక్	మానవునికి సంపూర్ణ స్వతంత్రం వున్నది.	వైయక్తిక మానవుని ఆస్తులకు రక్షణ లేదు.	సాంఘిక సంక్షేమ సంఘము
రూసో	మానవుడు సంపూర్ణ స్వతంత్రమును కలిగిన వాడు. అయితే, అవిధేయుడు లేక క్రమశిక్షణ లేనివాడు.	భద్రత మరియు న్యాయము లేదు.	రాజ్యము ప్రజా అభిప్రాయము ద్వారా పాలించబడును.

కృత్యము

మేమెవరో గుర్తించుము



రాజ్యము యొక్క సాంఘిక ఒడంబడిక సిద్ధాంతమును ముగ్గురు ముఖ్య యోచనాకారులు రూపొందించినారు. ఆ ముగ్గురు, "మానవులు రాజ్యము యొక్క ఆధీనంలో ఉండుట తప్పనిసరి" అనుదానిని అంగీకరించిరి. అయితే ఆ 'ఆధీనము' లేక 'కట్టుబాటు' ఎంత పరిధిలో ఉండవలెను అని ఆ ముగ్గురు వారి యొక్క మార్గంలో నిర్ణయించిరి. ఆ ముగ్గురు ఎవరు?

2.2 రాజ్యము యొక్క ముఖ్య అంగములు (Essential Elements of State)

రాజ్యము అనునది ప్రజలపై అమితమైన ఆధిపత్యమును చలాయించు అధికారమును కలిగిన అనేక వ్యవస్థల యొక్క కూటమి. కావున, సకల నవీన రాజ్యములన్నియు ఒకవైపు రాజ్యము యొక్క హద్దులు లేని ప్రశ్నలకు సంబంధము లేని అధికారమును మరోవైపు దేశ పౌరుల యొక్క స్వతంత్రము మరియు విశేషాధికారములను తమ రాజ్యాంగ శాసనము

11th Std Political Science Telugu Medium Chapter 2.indd 21 27-07-2022 16:06:02

ద్వారా నెరవేర్చుటను చూడవచ్చును. కావున, రాజ్యాంగ శాసనము అనునది రాజ్యము యొక్క అపరిమితమైన అధికారత్వమును చలాయించు స్వభావమును కట్టుదిట్టము చేయు ఒక ప్రతినిధిగా భావించబడుచున్నది.

మాంటివిడియో మహాసభలో 1933లో రాజ్యముల హక్కులు మరియు బాధ్యతలపై జరిగిన మాంటివిడియో మహాసభలో "రాజ్యము"ను గురించిన ఒక ప్రాథమిక అర్థమును అందించెను. రాజ్యము అనునది ఒక శాశ్వతమైన జనసాంద్రత, ఒక నిర్దిష్టమైన భూభాగము మరియు ఆ భూభాగమును పాలన చేయు ప్రభుత్వము మొదలగు వాటిని కలిగియుండవలెను. రాజ్యము, దాని ప్రజలను నియంత్రించునది; ఇతర దేశములతో అంతర్జాతీయ సంబంధములను పెంపొందించు శక్తిని కలిగినది. దీని ఫలితంగా ఒక రాజ్యము, ఇతర రాజ్యములచే గుర్తింపు పొందుట అనునది ఒక రాజ్యం యొక్క చట్టపరమైన స్వభావమునకు చాలా ముఖ్యమగును.

జనాభా (Population)

ప్రజలే రాజ్యమును రూపొందించుచున్నారు. రాజ్యమునకు జనాభా చాలా అవసరము. తత్వజ్ఞాని ప్లాటో ప్రకారం ఒక లక్ష్యసిద్ధి కలిగిన రాజ్యము 5040 పౌరులను కలిగియుండవలెనని తెలిపెను. అరిస్టాటిల్ జనాభా సంఖ్యను స్పష్టముగా తెలుపక చాలా తక్కువగానో లేక చాలా అధికముగానో ఉండకూడదని మాత్రమే అభిప్రాయపడెను. అనగా ఒక రాజ్యమునకు తనకు కావలసినంత వరకు, అదే సమయంలో బాగా పరిపాలించుటకు తగిన విధముగా జనాభా అవసరమని అరిస్టాటిల్ తెలిపెను. రూసో ఒక లక్ష్యసాధన రాజ్యము అనునది 10,000 జనాభాను కలిగి ఉండవలెనని పేర్కొనెను. ప్లాటో, అరిస్టాటిల్ మొదలగు పూర్వకాల తత్వశాస్త్రజ్ఞులు చిన్న గ్రీకు పట్టణ రాజ్యములైన ఏథేన్స్ మరియు స్పార్టాను మనసులో తలచుకొని జనాభా మొత్తం సంఖ్యను తీర్మానించిరి. ఆధునిక రాజ్యాలు జనాభా లెక్కలలో వేరే విధానమును అవలంబించుచున్నవి. భారతదేశము 2011వ సంవత్సర జనాభా లెక్కల ప్రకారం 121.02 కోట్ల జనాభాను కలిగియున్నది.

రాజ్యం– నిర్వచనం

- రాజ్యము అనునది "కుటుంబము మరియు గ్రామాలు కలిసి ఏకమై వాటి యొక్క లక్ష్య సాధన కోసం వాటి యొక్క సంతోషమైన, గౌరవప్రదమైన జీవితం మరియు పరిపూర్ణమైన స్వీయాభివృద్ధి కలిగిన జీవన విధానములతో జీవించుటకు సహాయపడే ఒక సంస్థ". – అరిస్టాటిల్
- రాజ్యము అనునది "సాధారణముగా ఒక నిర్దిష్టమైన భూభాగమును ఆక్రమించుకుని జీవించు చాలా పెద్ద సంఖ్యలో ఉన్న మానవుల సమూహము, తమకంటే సంఖ్యలో తక్కువ కలిగిన మానవులపై ఆధిక్యమును చలాయించుటను న్యాయమని వాదించు సంస్థ". – హాలేండ్
- "మానవ సముదాయములో ఒక ప్రత్యేక వర్గం ఒక సంస్థగా ఏర్పడి పాలించునదే రాజ్యము". – బర్జెస్
- "రాజ్యము అనునది ఒక ప్రజా కూటమి నిర్దిష్ట భూభాగంలో నివసిస్తూ వాళ్ళు ఇతర దేశాలకు లొంగకుండా ఒక ప్రణాళికాబద్ధమైన ప్రభుత్వమును కలిగి, వారిలో ఏర్పడిన సహజ విధేయతను రాజ్యమునకు ఒసంగుట". – గార్నర్
- రాజ్యము అనునది ఒక నిర్ణీత భూభాగంలో స్థాపించబడిన సమాజమగును. అది ప్రభుత్వము మరియు పౌరులు అని విభజింపబడియున్నది. వీటికి మధ్యలో ఉన్న సంబంధములు సరళమైన అధికారమును బలవంతముగా వినియోగించుట ద్వారా నిర్ణయించబడుతుంది". – లాస్కి

11th Std Political Science Telugu Medium Chapter 2.indd 22 27-07-2022 16:06:02



2011 జనాభా లెక్కలు

1872వ సంవత్సరములో ప్రారంభమై ప్రస్తుతం 15వ జనాభా లెక్కల సేకరణ

మొత్తం ఖర్చు	రూ. 2.200 కోట్లు
ఒక్కొక్క వ్యక్తికి అయిన ఖర్చు	రూ. 18.19

మొత్తం జనాభా లెక్కలు సేకరించిన వారు: 0.27 కోట్లు

విషయ పట్టిక తయారు చేయబడిన మొత్తం భాషలు-16

శిక్షణా పుస్తకములు తయారు చేయబడిన భాషలు-18

ఉపయోగించబడిన కాగితములు-8000 మెట్రిక్ టన్నులు

వినియోగించబడిన ఉపకరణాలు-10,500 మెట్రిక్ టన్నులు

2001 గణాంక వివరాలు

లింగ నిష్పత్తి: 933



2011 గణాంక వివరాలు

లింగ నిష్పత్తి: 940



భారతదేశపు మొత్తం జనాభా 121.02. కోట్లు అని లెక్కించబడినది. ఇది అమెరికా, ఇండోనేషియా, బ్రెజిల్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ మరియు జపాన్ దేశముల జనసంఖ్య మొత్తమునకు సమానమగును.

2001-2011 సం॥ జనాభా గణాంకాలను 10 సంవత్సరాల. పూర్వపు సేకరణతో (19911-1921) పోల్చితే 2001-2011 సం॥ జనాభా పెరుగుదల చాలా తక్కువ. ఇది గత పది సంవత్సరముల గణాంకాలకంటే తక్కువ పెరుగుదలను నమోదు చేసిన మొదటి జనాభా లెక్కల గణాంక సేకరణ అగును.

2001-2011 సంవత్సరం యొక్క జనాభా లెక్కల కంటే 18.1 కోట్ల జనాభా పెరిగి ఉన్నారని ఈ గణాంకములు చూపుతున్నవి.

స్త్రీ, పురుషుల లింగ నిష్పత్తి 2001వ సంవత్సరము నుండి 2011వ సంవత్సరము వరకు గల పది సంవత్సరములలో 7 పాయింట్లు వృద్ధి చెంది 940 పాయింట్లకు చేరుకున్నది.



2011వ సంవత్సరం జనాభా గణాంకాలు: మొత్తం జనాభా: 121.02 కోట్లు

మీకు తెలుసా?

ప్లాటో అభిప్రాయము ప్రకారం ఒక ఆదర్శ రాజ్యమునకు జనాభా అనునది 5040 కావలెను. ఈ 5040 అను సంఖ్యను అతను ఎందుకు ఎంపిక చేసుకున్నారో మీకు తెలుసునా? దీనికి ముఖ్య కారణము ఈ 5040 సంఖ్యను 1 నుండి 12 వరకు ఏ సంఖ్యతోనైనా భాగించవచ్చును. ఉదాహరణకు ఈ సంఖ్యను 1తో భాగించిన మిగులు శేషము 2 మాత్రమే. అత్యవసర కాలాలలో ప్రజలను చిన్న చిన్న సంఘాలుగా విభజించి వారికి తగిన రహస్య వార్తలను అందించుటకు సౌకర్యంగా ఉండునని 5040 అను ఈ జనాభా సంఖ్యను ప్లాటో ఎంచుకొనిరి.

భూభాగము (Territory)

ప్రజలు నివసించుటకు నివాసము అనగా భూభాగము అవసరమగుచున్నది. ఇంకనూ ప్రజలు తమను సామాజిక మరియు రాజకీయపరంగా సంసిద్ధ పరచుకొనుటకు భూభాగము అవసరమగుచున్నది. భూభాగము అనునది ఆ దేశం యొక్క భూమి, నీరు, ఆకాశము మొదలగువాటిని కలిగినదగును. ఆధునిక రాజ్యములు వాటి యొక్క భూభాగ విస్తీర్ణములో వ్యత్యాసమును కలిగియున్నవి. పౌరసత్వమునకు భూభాగము ముఖ్యమైన అంశము. జనాభా అను భావము వలె భూభాగము అన్నదానికి గుర్తించబడిన కొలత అనునది లేదు. చిన్న లేక విశాల భూభాగమును కలిగిన రాజ్యములు ఉన్నవి. భూభాగముపై సార్వభౌమాధికారం లేక రాజ్యం

11th Std Political Science Telugu Medium Chapter 2.indd 23 27-07-2022 16:06:03

యొక్క ఔన్నత్యము అనునది ఆయా రాజ్యము యొక్క సరిహద్దులలో స్వతంత్రముగాను, వెలుపల నుంచి ఎటువంటి నిర్బంధమున లేనటువంటిది. ఇదే ఆధునిక రాజ్యపు జీవితము యొక్క ప్రాథమిక లక్ష్యమగును అని ఎలియట్ ఆచార్యుడు తెల్పెను. భారతదేశము యొక్క భూభాగ విస్తీర్ణము 32,87,263 చ.కి.మీటర్లు. ఇది ప్రపంచ విస్తీర్ణంలో ఇంచుమించు 2.4% భూభాగమగును. భారత రాజ్యాంగములోని మొదటి ఆర్టికల్‌లో భారతదేశము యొక్క విస్తీర్ణం గురించి చెప్పబడినది.

భూభాగము మీదున్న సార్వభౌమాధికారము పేరుతో ప్రజలు ఒక రాజ్య భూభాగము నుండి ఇంకొక రాజ్య భూభాగంలోనికి ప్రవేశించుటను నిషేధించబడినది. అయితే, ఒక దేశములో ఉంటూనే మీరు ఇంటర్‌నెట్‌ను ఉపయోగించి వేరొక దేశములోనున్న ఇంకొక వ్యక్తితో మాట్లాడవచ్చును. రాజ్యము యొక్క ప్రధాన అంగమైన సార్వభౌమాధికారం యొక్క దృష్టిలో దీనిని నీవు ఎట్లు చూచుచున్నావు? ఫేస్‌బుక్, ట్విట్టర్ మరియు యూట్యూబ్ మొదలగు ఈ సామాజిక మాధ్యమములను కొన్ని దేశములు నిషేధించినవని తెలుసుకొనుము.

ప్రభుత్వము (Government)

ప్రభుత్వము అనునది రాజ్యమును నడిపించు ఒక ప్రతినిధి అగును. ప్రభుత్వము అనునది రాజ్యము యొక్క రాజకీయ ఆధారిత వ్యవస్థ. మహోధ్యాపకులు అప్పాదురై "రాజ్యము యొక్క ఇష్టాలను రూపొందించి, వాటిని తెలియచేసి, తర్వాత పూర్తి చేయు ఒక ప్రతినిధి వలే ప్రభుత్వం పని చేయుచున్నది. సి.ఎఫ్. స్ట్రాంగ్ అనునతడు "చట్టమును రూపొందించి దానిని అమలు చేయుటకు రాజ్యమునకు ఎక్కువ అధికారం కావలసియున్నది" అని పేర్కొనెను.

సార్వభౌమాధికారము (Sovereignty)

ఇది రాజ్యం యొక్క నాలుగవ ప్రధాన అంగము. సార్వభౌమాధికారం అను పదము యొక్క అర్థము ఉన్నతమైన మరియు అంతిమ శాసనాధికారము అగును. ఏ చట్ట అధికారము సార్వభౌమాధికారం కన్నా ఉన్నతమైనదిగా ఉండుటకు వీలు కాదు. రాజ్యములు ఆవిర్భవించునప్పుడు దానితోపాటు సార్వభౌమాధికారం అను భావన కూడా రూపొందించబడును. సార్వభౌమాధికారం అను పదం లాటిన్ భాషా పదమైన 'సూపరానస్' అను పదమునుంచి పుట్టినది. దానికి మహోన్నతాధికారము అని అర్థము. సాంప్రదాయ పూర్వకముగా సార్వభౌమాధికారం అనునది సంపూర్ణమైనది, శాశ్వతమైనది, అందరికీ చెందినది, అవిచ్ఛిన్నమైనది, ప్రత్యేకతను సంతరించుకొన్నది మరియు మార్పు చేయుటకు వీలుకానిది మొదలగు విశిష్టమైన గుణములను కలిగినది.

ఫ్రాన్స్ దేశమునకు చెందిన జీన్ బోడీన్ (1530-1597) అనునతడు నవీన సార్వభౌమాధికార సిద్ధాంతమునకు పితామహుడు. హెరాల్డ్ లాస్కీ అభిప్రాయము ప్రకారం "రాజ్యము సార్వభౌమాధికారమును కలిగియున్నందుచే ఇతర మానవ సమూహాల నుండి వ్యత్యాసపడుచున్నది". మానవ సమూహములు అనగా కుటుంబము, సమాజము మరియు ఇతర వ్యవస్థలు మానవ సంబంధమైనవన్నియును మానవ సమూహములకు లోబడియుండును.

మీకు తెలుసా?

- ఒక ప్రజాస్వామ్య దేశానికి శాశ్వత ముఖ్యమంత్రి లేదా శాశ్వత ప్రధానమంత్రి ఉంటారా?
- అమెరికా సంయుక్త రాష్ట్రాలకు అధ్యక్షుడుగా ఎన్నుకొనబడిన వ్యక్తి యొక్క పదవీకాలము ఎన్నేండ్లు? ఎందుకు?



11th Std Political Science Telugu Medium Chapter 2.indd 24 27-07-2022 16:06:03

కృత్యము

భారత ప్రభుత్వముచే ఇవ్వబడియున్న వార్తాపత్రిక ప్రకటనలను చూసి క్రింది ప్రశ్నలకు జవాబులిమ్ము

- "రాజ్యము" అను పదమును నీవు ఏ విధముగా అర్థం చేసుకొందువు?
- మీ రోజువారి జీవితంలో ప్రభుత్వముచే ఏర్పడు ఏవైనా ఐదు ప్రభావములను జాబితా పరచుము.
- ఒక్కొక్కరికి కావలసిన నిబంధనలను/ విధులను ప్రభుత్వమనునది చట్టం రూపములో రూపొందించవలసిన అవసరమేమిటని నీవు అభిప్రాయపడెదవు?

2.3 సమాజము, రాజ్యము మరియు ప్రభుత్వము (Society, state and Government)

సమాజము, రాజ్యము మరియు ప్రభుత్వము ఏ విధముగా ఒకదానితో ఒకటి సంబంధం కలిగి ఉన్నవి?

మానవులు వేటాడి జీవించిన చారిత్రకపరమైన పురాతన కాలము నుండి పరిణామాభివృద్ధి చెంది, ఒక ప్రాంతంలో స్థిరనివాసం ఏర్పరచుకొని మిగతావారితో సామూహిక జీవనమును సాగించిన తరువాత ప్రతిఒక్కరు వస్తువులను ఉత్పత్తి చేయుటకు ప్రారంభించిరి. అనేక కుటుంబముల ఐక్యత సమూహంగాను అనేక సమూహాల ఐక్యత ప్రస్తుతము మనము చూచు సమాజముగా మారినది. ఒక వ్యక్తి తనకు అవసరమైన ఆహారము కొరకు ఇతరులపై ఆధారపడుటచే కుటుంబము అను ఒక అంగములో మానవుడు జీవించుచుండెను.



కుటుంబములు వాటి రక్షణ కోసం సమూహమను నిర్మాణములోనికి వచ్చినవి. ఈ విధముగా ఏర్పడిన సమూహములు వాటి యొక్క ఉన్నతి మరియు రక్షణ కొరకు సమాజము అను వ్యవస్థను రూపొందించినవి.

సమాజము క్షీణించిపోవునప్పుడు దాని ప్రభావము సమూహములపై పడును. సమూహములు క్షీణించిపోయినచో కుటుంబముల క్షీణత కూడా ప్రారంభమగును. ఆ విధముగా కుటుంబములు క్షీణించిపోయినప్పుడు ఒక్కొక్క మానవుడు కష్టములపాలగును. ఈ విధముగా ఒక సరిచెయ్యలేని క్షీణతను నిరోధించే లక్ష్యంతో మానవులు ఏకమై విచక్షణా జ్ఞానముతో రాజ్యము అను విధివిధానాలను కలిగి, బలమైనదిగా ఉండు ఒక సంస్థ యొక్క ఆవశ్యకతను గ్రహించారు.

మానవులు తమను ఒకరినొకరు నాశనము చేసుకొనే స్థితి నుంచి వాళ్లను రక్షించుకొను లక్ష్యంతో అధికారాలను ఒకటిగా చేర్చి, ఆ అధికారాలను నిర్బంధించు అధికారం కలిగిన 'రాజ్యము' అను వ్యవస్థ ప్రారంభించబడినది. నవీన రాజ్యములో మానవులపై ఈ విధివిధానాలు చట్టపూర్వకముగా కొన్ని ప్రత్యేక నిబంధనల ద్వారా అమలు చేయబడుచున్నవి. ప్రజాస్వామ్యంలో ఈ చట్టాలు శాసనమండలి ద్వారా రూపొందించబడును.

అలా రూపొందించబడిన చట్టాలు కార్యవర్గశాఖ ద్వారా అమలు చేయబడి న్యాయస్థానములచే ఈ చట్టాలు శాశ్వతత్వమును మరియు నీతి పరిపాలనాతత్వమును పరిశోధించబడుచున్నవి. ఈ చట్టాలను రూపొందించుట, రూపొందించిన చట్టాలను అమలుచేయుట మరియు దానికి జవాబుదారీతనం కల్గియుండుట మొదలగునవి ప్రభుత్వము యొక్క కార్యములగును.

రాజ్యము మరియు సమూహము సమాజం యొక్క భాగముగా మారు నిర్ధారణ ఒక్కటే. అయితే అవి రెండును వాటి హేతువులలో / లక్ష్యాలలో వ్యత్యాసపడుచున్నవి. రాజ్యము సమాజం బ్రహ్మాండమైనది. కానీ, ఒకే ఒక లక్ష్యం కోసం ఉన్నది. అయితే పరిమితమైనది లెక్కలేనన్ని లక్ష్యాలను కలిగినదగును. వాటిలో కొన్ని పెద్ద లక్ష్యాలు మరియు చిన్న లక్ష్యాలు ఉండును. సమాజము యొక్క లక్ష్యాలు లోతైనవిగాను, విశాలమైనవిగాను కనిపించుచున్నవి.

11th Std Political Science Telugu Medium Chapter 2.indd 25 27-07-2022 16:06:03

రాజ్యము అనునది చట్టపరమైన రహస్య వ్యవస్థ అగును. అయితే, సమాజము అనునది అనేక అంశములను కలిగినదగును. రాజ్యము ప్రజలపై తన అధికార బలమును ప్రయోగించి, వారిని తలవంచునట్లు చేయుచున్నది. అయితే, సమాజమే ప్రజల యొక్క మనసులో కార్యమును పురికొల్పుచున్నది. సమాజం యొక్క అనేక అవసరములలోనే అది అహింసామార్గంలో పని చేయు పద్ధతిని అవసరమగునట్లు చేయుచున్నది. సమాజములో పలు రకాల వ్యవస్థలు ఉండుటవలన, ఒక వ్యక్తి తనను ఎవరో నిర్బంధించుచున్నారని తలచినచో, ఆ సంస్థ నుండి వైదొలగి వేరొక వ్యవస్థలో తను చేరుటకు వీలుండును. నిర్బంధము ద్వారా సంస్థలు పని చేయలేవు. దీని ఫలితముగా నిర్బంధము చేయు అధికార రాజ్యము, ప్రజలను వారి యొక్క స్వీయ సమ్మతితో పనిచేయని రాజ్యము క్షీణించుట సత్యము.

రాజ్యము	సమాజము
సమాజము ఆవిర్భవించిన తర్వాతనే "రాజ్యము" అను వ్యవస్థ ఏర్పడినది.	రాజ్యము ఆవిర్భావమునకు ముందు ఏర్పడినది సమాజము.
రాజ్యము యొక్క పరిధి పరిమితమైనది.	సమాజము యొక్క పరిధి పరిమితమైనది.
రాజ్యమునకు ఒక స్థిరమైన భూభాగము ఉన్నది.	సమాజమునకు స్థిరమైన ఒక భూభాగము లేదు.
రాజ్యము అనునది రాజకీయ సంబంధమైన వ్యవస్థ.	సమాజము అనునది ఒక సామూహిక వ్యవస్థ.
రాజ్యమునకు శాసనములను అమలు చేయు అధికారము కలదు.	సమాజమునకు అటువంటి అధికారములు ఏమియు లేవు.

రాజ్యము	ప్రభుత్వము
రాజ్యము అనునది జనాభా, భూభాగము, ప్రభుత్వము మరియు సార్వభౌమాధికారం అను నాలుగు అంగములను కలిగినది.	ప్రభుత్వము రాజ్యము యొక్క నాలుగు అంగములలో ఒకటి.
రాజ్యము స్వతహాగా అధికారములను కలిగియుండును.	ప్రభుత్వమునకు రాజ్యము ద్వారా అధికారములు సంక్రమించును.
రాజ్యము శాశ్వతమైనది మరియు ఎల్లప్పుడూ ఉనిలో ఉండును.	ప్రభుత్వము అశాశ్వతమైనది. ప్రభుత్వములు ప్రజల అభిరుచులకు తగినట్లు మారుచూ ఉండును.
రాజ్యము కంటికి కనిపించదు.	ప్రభుత్వము రూపు కలిగి కంటికి కనిపించును.

రాజ్యము మరియు ప్రభుత్వము (State and Government)

ప్రభుత్వము తరచుగా రాజ్యము యొక్క పర్యాయపదముగా ఉపయోగించబడుతున్నది. అయితే, ప్రభుత్వము మరియు రాజ్యము రెండును వ్యత్యాసమయినవి. రాజ్యమునకు మరియు ప్రభుత్వమునకు మధ్య అనేక తారతమ్యములు ఉన్నవి. అవి క్రింద ఇవ్వబడిన పట్టికలో వివరించబడినవి:

11th Std Political Science Telugu Medium Chapter 2.indd 26 27-07-2022 16:06:03

ఆధునిక రాజ్యము (Modern State)

ఆధునిక రాజ్యము యొక్క విధులను పరిశీలించే ముందు, మీకు ఆధునికతను గురించిన అవగాహన అవసరము. ఆధునికత అనగా అర్థమేమి? ఆధునిక రాజ్యము అనగానేమి?

చారిత్రక ఆధారముగా చూచినట్లయితే సాంప్రదాయములను ప్రశ్నలకు లోనగున్నట్లు చేసి, దానిద్వారా మూఢనమ్మకాలు, ఆచారాలు మరియు సామాజిక సాంప్రదాయ విధానాలను తిరస్కరించిన కాలమును ఆధునికత్వము అందురు. వ్యక్తిత్వమునకు ప్రాధాన్యత, సమానత్వము, స్వతంత్రము, రోజువారీ జీవితంలో విజ్ఞాన సంబంధమైన ఆలోచనలను పెంపొందించుట మొదలగు వాటికి ఆధునికత్వము ఆధారమైనది. ఆధునికత్వము ప్రజలను వ్యవసాయము చేయు స్థితి నుండి పారిశ్రామికీకరణము, పట్టణాభివృద్ధి మరియు మతరాహిత్యమువైపు పయనించునట్లు చేసినది. ఈ విజ్ఞానపూర్వకమైన ప్రయాణము సమాజము, రాజ్యము మరియు ప్రభుత్వము మొదలగు వాటిని గురించి తెలుసుకొనుటకు కఠినమైన ఉత్సాహమును ఏర్పరచినది. ఉదాహరణకు భారతీయ సమాజమును సంస్కరించుటకు రాజా రామ్మోహన్ రాయ్ చేసిన ప్రయత్నము భారతీయ తత్త్వవేత్తలపై పాశ్చాత్య ఆధునికత్వం ప్రభావము ప్రత్యక్షముగా ఉన్నందుకు సాక్ష్యము.

రాజనీతి శాస్త్రంలో ఆధునికత్వము అనునది రాజ్యము, స్వేచ్ఛ, సమానత్వము, న్యాయము మొదలగు సిద్ధాంతాలపై ప్రభావమును ఏర్పరచినది. ఆధునిక రాజ్యము యొక్క విజ్ఞానపరమైన ఆధారము రమారమి 1648వ సంవత్సరంలో సంతకము చేయబడిన "వెస్ట్ పాలియా ఒడంబడిక" (Treaty of Westphalia) యొక్క ఫలితము అని చెప్పబడుచున్నది.

ఆధునిక రాజ్యమను ఆలోచన 19వ శతాబ్దంలో ఐరోపా వలసవాదము ద్వారా ప్రపంచము యొక్క అనేక భాగములకు వ్యాపించినది. రెండవ ప్రపంచ యుద్ధమునకు పిమ్మట స్వాతంత్ర్యము పొందిన వలస రాజ్యములు ఇప్పటికీ కాలనీ ఆధిక్య కాలమునకు తర్వాతి (Post Colonial States) రాజ్యములని గుర్తించబడుచున్నవి. ఈ విధముగా స్వతంత్రమును పొందిన పశ్చిమ ఆసియా దేశాలు, కాలనీ ఆధిక్య రాజ్యముల కాలానికి పూర్వపు రాజ్యాలనే గొడుగు క్రిందికి వచ్చును. ఈ విధముగా ప్రపంచమంతా ఉన్న వలసవాద రాజ్యముల కాలమునకు పూర్వపు రాజ్యములతో ఒకదానితో ఒకటి సరిపోల్చి చూడవచ్చును. ఈ విధమైన సరిపోల్చుట, ఆ రాజ్యముల యొక్క పాలనా విధానములో సాధకబాధకాలను గ్రహించుటకు సహాయపడును. దాని ద్వారా ఆ రాజ్యము యొక్క పాలన పద్ధతులను అభివృద్ధి చేయవచ్చు.

2.4 ఆధునిక రాజ్యముల యొక్క విధులు (Functions of Modern State)

ఆధునిక రాజ్యము అనునది అభివృద్ధి చెందిన రాజ్యము. అది తన ప్రజలకు రక్షణ మరియు భద్రతను కల్పించవలెను. రాజ్యము తన యొక్క సరిహద్దులను జాగ్రత్తగా కాపాడవలయును. తన రాజ్యపు సరిహద్దులలోనికి విదేశీయులు ఎవరిని ప్రవేశించకుండా తగు భద్రతా చర్యలు గైకొనవలెను. సంత యొక్క అవసరములన్నింటిని వ్యవస్థీకృతమైన ఆర్థిక వ్యవస్థల ద్వారా సమాజముతో ఏకీభవించునట్లు చేయవలెను. "మొదట ప్రజాశ్రేయస్సు" అనునది రాజ్యము యొక్క తారకమంత్రముగా ఉండవలెను.



11th Std Political Science Telugu Medium Chapter 2.indd 27 27-07-2022 16:06:03

నవీన రాజ్యము యొక్క పరిపాలనా లక్ష్యము, దాని కార్యకలాపములు ప్రజల యొక్క సంక్షేమం పెంపొందించుచున్న విధముగా ఉన్నవా అని చూడవలెను. ఈ విధముగా అత్యవసర సేవలను అందింటు వ్యవస్థగా ఆధునిక రాజ్యము పని చేయుచున్నది. ఆధునిక రాజ్యము క్రింద ఇవ్వబడిన మూడు ముఖ్యమైన విధులను ఆధారముగా చేసుకుని పాలించును.

భద్రత మరియు రక్షణ విధులు (Security and Defence)

రాజ్యములు ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో 'రక్షణ' అనుదానికి అనేక కోణములో అర్థమును తెలుపుచున్నవి. మానవ భద్రత మొదలగు పదములు దేశ పౌరుల యొక్క సంక్షేమమే ప్రధానమైనదని సూచించుచున్నది. తత్వవేత్త ఇమ్మానువేల్ కాంట్ యొక్క "శాశ్వత శాంతి" అనే భావన ప్రకారం ప్రపంచ దేశములు ఒకటిగా చేరి నానాజాతి సమితిగా ఏర్పడి తర్వాత ఐక్యరాజ్యసమితిగా నిర్మితమై భద్రత మరియు రక్షణ మొదలగు అంశములపై చర్చించి ప్రపంచ శాంతిని నెలకొల్పుచున్నాయి.

ఆర్థిక విధులు (Economic functions)

రాజకీయ సంబంధమైన ఆర్థిక కార్యకలాపములలో జోక్యము కలిగించుకోవలసిన బాధ్యతలో ఆధునిక రాజ్యములు ఉన్నవి. ప్రజలు తమ యొక్క సామర్థ్యమును గుర్తించి వాటిని అభివృద్ధి పరచుకొనుటకు హేతువుగా రాజ్యము వారికి సహాయము అందించవలెను. బలహీన వర్గాలు మరియు వినియోగదారుల క్షేమమును కాపాడుట, లాభము లేని కొన్ని శాఖలలో పెట్టుబడులు పెట్టుట మొదలగునవి ఆధునిక రాజ్యం యొక్క ఆర్థిక కార్యకలాపముగా పేర్కొనబడుచున్నవి.

అత్యవసర సేవలను అందించుట (Provision of Essential Services)

ఆధునిక రాజ్యాలు వాటి పౌరులను 'గర్భం నుంచి సమాధి వరకు' జాగ్రత్తగా కాపాడుకొనవలెను. ఆహారము, పరిశుభ్రమైన త్రాగునీరు, విద్య, ఆరోగ్యము మరియు సామాజిక భద్రత మొదలగునవి రాజ్యము యొక్క ప్రధాన విధులు. భారతదేశ రాజ్యాంగము మరియు ప్రాంతీయ / రాష్ట్ర ప్రభుత్వాల యొక్క అనేక సంక్షేమ పథకాలు ఈ విధముగా ఉండుట మనము చూడవచ్చును. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం యొక్క మధ్యాహ్న భోజన పథకం మరియు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పోషకాహార పథకం మొదలగునవి దేశములో పలు ప్రాంతములలో ఆచరించబడుట దీనికి ఒక మంచి ఉదాహరణమగును. ఆధునిక రాజ్యము ప్రజల యొక్క సంక్షేమమును కాపాడుటచే "ప్రజా సంక్షేమ ప్రభుత్వము" అని ఇంకొక సిద్ధాంతం కూడా ఆవిర్భవించినది.

కృత్యము





- మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకము, విద్యా హక్కు చట్టము, జాతీయ ఆహార భద్రతా చట్టము మొదలగువాటి ఆవశ్యకతను గుర్తించుటకు ఈ పథకములలో అంగీకరించబడిన హక్కులు, చట్టపరమైన హక్కులా? లేక ప్రాథమిక హక్కులా?
- ప్రజాసంక్షేమ రాజ్యము అను భావమునకు జి.ఎన్. మిల్ మరియు హెచ్.జే.లాస్కి చేసిన సహకారమును గూర్చి తెలుపుము.

11th Std Political Science Telugu Medium Chapter 2.indd 28 27-07-2022 16:06:03

2.5. ప్రజా సంక్షేమ రాజ్యము అను భావన (Concept of Welfare State)

భారత రాజ్యాంగంలోని "ఆదేశ సూత్రాలు" పశ్చిమ ఐరోపా దేశాలలోని "ప్రజా సంక్షేమ రాజ్యము"ను గురించిన భావనలను ప్రతిబింబించుట మీరు గమనించారా? వీరి హక్కులు మరియు రాజకీయ హక్కులు గురించిన అంశాలు రాజ్యాంగములో ప్రాథమిక హక్కులుగా చేర్చియుండగా, సామాజిక మరియు ఆర్థిక పురోభివృద్ధిని బలపరచు అంశములు రాజ్యాంగములోని నాలుగవ భాగములో ఎందుకు చేర్చబడినవి? దీనికి కారణమేమి? రాజ్యాంగములో ఉన్న ప్రాథమిక హక్కుల జాబితాలో ఈ ఆర్థిక సంబంధమైన అంశములను ఎందుకు చేర్చలేదు?

తక్కువ జనాభా మరియు ఎక్కువ సహజవనరులను కలిగియుండటం ప్రజా సంక్షేమ మాదిరి రాజ్యము (Welfare State model) యొక్క విజయమును నిర్ణయించు ఒక ముఖ్య కారణమగును. స్కాండినేవియా దేశములు ప్రజా సంక్షేమ రాజ్యములకు ఒక మంచి ఉదాహరణగా చెప్పవచ్చును. భారత రాజ్యాంగము ఒక సంక్షేమ రాజ్యమును స్థాపించుటకు ప్రయత్నించిననూ కావలసినంత వనరులు లేకుండుట, అదే సమయంలో జనాభా పెరుగుదల మొదలగునవి ప్రజా సంక్షేమ రాజ్యం యొక్క లక్ష్యమును సాధించుటకు ఆటంకములుగా ఉన్నవి.

"ప్రజాసంక్షేమ రాజ్యము" అను భావన రెండవ ప్రపంచ యుద్ధమునకు తర్వాత పశ్చిమ ఐరోపాలో ఏర్పడినది. ప్రజా సంక్షేమ ప్రభుత్వము యొక్క ప్రథమ ఆలోచన అనునది మానవ అభివృద్ధిలో ఒక ముఖ్య భాగముగా ఉండవలెను. పౌరుల సంక్షేమమునకుగాను రక్షణ మరియు పురోభివృద్ధిని ఏర్పరచడం సంక్షేమ రాజ్యం యొక్క ముఖ్యమైన పని. దేశపౌరుల ఆర్థిక మరియు సామాజిక సంక్షేమములు ఈ క్రింది ఆంశములపై ఆధారపడియుండును.

1. అవకాశములను కల్పించుటలో సమానత్వము అను సిద్ధాంతము.

2. ఆర్థిక వనరులను సమానముగా విభజించు సిద్ధాంతము.

3. కనీస జీవన ప్రమాణమును ఏర్పాటు చేసుకొనలేని స్థితిలో ఉన్న వారికి, కనీస జీవిత ప్రమాణమును ఏర్పాటుచేసి ఇచ్చుట.

స్వాతంత్రమునకు పూర్వము భారతదేశము ఆంగ్లేయుల పాలన క్రింద ఒక వలసవాద రాజ్యముగా ఉండినది. భారతీయులు ఆంగ్లేయుల రాజ్యపాలన క్రిందయుండిరి. మన దేశము స్వతంత్రం పొందిన తర్వాత మనము మన రాజ్యాంగమును రూపొందించుకొన్నాము. మన రాజ్యాంగమనునది ఐరోపా ప్రజా సంక్షేమ రాజ్యము యొక్క సిద్ధాంతములను అవలంబించినది.

2.6 సున్నిత/అసమర్థ రాజ్యము యొక్క భావన (Concept of Soft State)

నోబెల్ బహుమతి పొందిన ఆర్థిక శాస్త్రవేత్త గున్నర్ మిర్డాల్ (Gunnar Myrdal) దక్షిణాసియా దేశములతో ఆసియా దేశములను పోల్చిచూసినప్పుడు ఆసియా దేశములలో ఉన్న సామాజిక దుస్థితి ఆసియా దేశములను సున్నిత దేశములుగా అభివృద్ధి చేయుటను గుర్తించిరి. సామాజిక దుస్థితి, లంచగొండితనము మరియు చట్టాలను అమలు చేయుటలో అశ్రద్ధ మొదలగునవి అసమర్థ రాజ్యము యొక్క ముఖ్యమైన గుణములగును.

పరిపూర్ణ అభివృద్ధి చెందని పరిపాలనా విధానములను కలిగిన వలసవాద కాలమునకు తర్వాతి రాజ్యములు "సున్నిత రాజ్యములుగా" వర్గీకరించబడినవి. భూ విధానములను అనుసరించకపోవుట, క్రమశిక్షణను నెలకొల్పుటలోని లోపాలు, చట్టములను పగడ్బందీగా అమలుచేయుటకు వీలుకాని పరిస్థితులు మొదలగునవి మన దేశమును సున్నిత దేశముగా మార్పు చెందునట్లు చేయుచున్నవి. ఒక అసమర్థ రాజ్యముచే తమ ప్రజా పాలనా పద్ధతులను మెరుగుపరచుకొనుటకు వీలుకానే కాదు.

ఒక విద్యార్థిగా నీవు చూచు సామాజిక లోటుపాట్లను, వాటిని సంస్కరించుటకు నీవు అవలంబించు పద్ధతులను పట్టికగా తయారు చేయుము.

11th Std Political Science Telugu Medium Chapter 2.indd 29 27-07-2022 16:06:03

- గర్భములోనుండు శిశువు లింగత్వమేదో తెలుసుకొనుటయనునది పాశ్చాత్య వైద్య శాఖ పద్ధతులలో ఒక భాగముగా ఉన్నది. గర్భము ధరించిన తల్లులు జన్మించబోవు శిశువు యొక్క లింగమును ముందుగానే తెలుసుకొనుట సాధారణ విషయముగా ఉన్నది.
- అయితే, మన భారతదేశములో శిశువు జన్మించుటకు ముందే ఆ శిశువు లింగమును తెలియచేయుటయో, తెలుసుకొనుటకు చేయు ప్రయత్నమో చట్టపరంగా నేరము. గర్భములోనుండు శిశువుల లింగమును తెలుసుకొను నిషేధ చట్టము (Pre-Natal Diagnostic Techniques (PCPNDT)) ద్వారా గర్భంలో ఉన్న శిశువు యొక్క లింగమును గర్భము దాల్చిన తల్లికిగాని, ఆమె యొక్క బంధువులకో తెలుపుటకు చేయు ఏ కార్యమైనా చట్టపరమైన నేరముగా ప్రకటించబడియున్నది. ఎందుకు?

కృత్యము

సున్నిత రాజ్యము మరియు సున్నిత అధికారముల మధ్యగల వ్యత్యాసాలను కనుగొనుము. ఈ భావనలను స్వాతంత్ర్య భారతదేశానికి పోల్చి చూడుము.

2.7. గొప్పగా అభివృద్ధి చెందిన రాజ్యము అను భావము (Concept of Over Developed State)

దక్షిణాసియా రాజ్యములు ఇంచుమించు ఆధునిక ప్రజాస్వామ్య సిద్ధాంతము ప్రకారం పాలించు రాజ్యములగును. అయితే అవి అభివృద్ధిలో పాశ్చాత్య దేశముల కంటే వెనకబడియుండుటకు కారణమేమి? ఈ రాజ్యముల యొక్క పరిపాలనా వ్యవస్థలైన శాసనమండలి, అధికార వర్గం, ప్రణాళికా సంఘాలు మొదలగునవి ఇతర దేశముల నుండి దిగుమతి చేసుకుని భూభాగ పరిస్థితులకు తగిన విధముగా కాలనీ ఆధిక్య కాలములోనే మార్పు చెంది, పరిపాలించబడినను అక్కడ అభివృద్ధి అనునది చాలా మందకొడిగా ఉండుట మనము చూచుచున్నాము. అభివృద్ధి వేగం చాలా నెమ్మదిగా ఈ దేశములలో ఉండుటకు కారణములేవి? ఈ స్థితికి ఉదాహరణగా 'హమ్‌జా అలావి' (Hamza Alawi) అనునతడు పాకిస్తాన్ మరియు బంగ్లాదేశ్ మొదలైన దేశాలు పరిపాలనా విధానముల క్లిష్ట పరిస్థితిని వివరించెను. కాలనీ ఆధిక్యవాద కాలమునకు తరువాతి రాజ్యముల యొక్క అసక్రమ పాలనను తెలుపు ఉద్దేశ్యంతో తీవ్ర అభివృద్ధి చెందిన రాజ్యములు అను అభిప్రాయము ఉపయోగపడుచున్నది. కాలనీ ఆధిక్యకాలము నందు, దానికి తర్వాత వచ్చిన అధికార వర్గ పరిపాలనా పద్ధతి ద్వారా "అతి పురోభివృద్ధి గాంచిన రాజ్యము" అర్థ చేసుకొనబడుతుంది.

కాలనీ ఆధిక్యకాల బానిసత్వం నుంచి ఈ రాజ్యములు/దేశాలు స్వతంత్రము పొందిననూ, క్రొత్తగా పొందిన రాజకీయ స్వేచ్ఛ యొక్క ఫలితాన్ని ఆ దేశములలో ఉన్న పాలనా వ్యవస్థలు ఏ విధముగాను ఆస్వాదించలేదు. ఐరోపా ఆధిక్యశక్తుల ద్వంద వైఖరి వలన వారి రాజ్యాలలోని ఆరోగ్యకరమైన రాజకీయమును వారి పాలన క్రింద ఉన్న కాలనీ ఆధిక్య దేశములకు ఇవ్వలేదు. వారి దేశాలలో ప్రభుత్వాలు అనునవి పౌరుల యొక్క రాజకీయ జీవనము, స్వతంత్రము మరియు ఆర్థిక స్వేచ్ఛ మొదలగు హక్కుల కొరకు పోరాటం చేసి, ప్రజలకు అతీతమైన స్వేచ్ఛను ఒసంగిన వ్యవస్థగా భావించబడెను. ప్రజలు ప్రభుత్వము/రాజ్యమును తమ యొక్క "పెంపుడు జంతువు" (Pet Animal)గా భావించిరి. అయితే, అదే ఐరోపావారు దీనికి పూర్తి వ్యతిరేకంగా తమ యొక్క వలస రాజ్యముల పాలనా విధానములు చాలా కఠినముగా ఉండునట్లు రూపొందించిరి. అధికారచేర్పిడి అనునది చాలా పెద్ద మొత్తంలో కాలనీ ఆధిక్య రాజ్యము యొక్క వైపు ఉండినది. దానివలన కాలనీ ఆధిక్య రాజ్యముల నుంచి చాలా సులభముగా వనరులను కొల్లగొట్టి /దోచుకొని, వారి దేశాలకు ఆ కొల్లగొట్టిన వనరులను తీసుకు వెళ్ళుటకు వీలుపడినది. కాలనీ ఆధిక్య రాజ్యములలో వాళ్ళు రూపొందించిన అధికార వర్గము దీనికి చాలా చక్కగా సహాయపడింది. రాజ్యమును కొల్లగొట్టుటకు సహాయపడిన ఇటువంటి వ్యవస్థలను

11th Std Political Science Telugu Medium Chapter 2.indd 30 27-07-2022 16:06:03

దేశము స్వతంత్రం పొందిన పిమ్మట కూడా గొప్ప వారసత్వముగా తలచి తర్వాతి పరిపాలకులు పాలించుచుండిరి. అధికార వర్గం కూడా తమను గొప్పగా రూపాంతరము చేసుకొనలేదు.

సమాజము మరియు దాని ఆర్థిక స్థితి ఆధునీకరణము చెందక, వాటిని నిర్బంధము చేయు అధికారమును పొందిన రాజ్యము మాత్రమే ఆధునీకరణము చెందినట్లయితే అది ప్రభుత్వమును, దాని అంగములైన సమాజమును ఒకదానితో ఒకటి సంబంధం లేని రెండు వేర్వేరు కుప్పలుగా మార్చును. ఇది ప్రభుత్వ యంత్రాంగమునకు, ప్రజలకు మధ్య ఒక పెద్ద అంతరాన్ని ఏర్పరుచును. ఈ విధమయిన ప్రజాస్వామ్య రాజ్యములో ప్రజలకు ఏది మంచి చేకూరును అను విషయం ప్రజలచే తీర్మానించబడదు. దానికి బదులుగా బలమైన కొందరిచే మాత్రమే తీర్మానించబడును. బంగ్లాదేశము మరియు పాకిస్తాన్ మొదలగు దేశములలో నెలకొనియున్న ఇటువంటి పరిస్థితులను "సైన్యాధికార వర్గ పాలన" అను పద్ధతి ద్వారా "హమ్‌జా అలావి" విశదీకరించెను. సైన్య అధికార వర్గము పాలన అనునది (License Raj) కాలనీ ఆధిక్య కాలము నుంచి భారతదేశంలో ఉన్నటువంటి "అధికార సేకరణ" గురించిన కష్టాలు కేంద్ర ప్రభుత్వ దృష్టికి ఎల్లప్పుడూ వచ్చుటను గమనించుచున్నాము.

2.8. వలసాధిక్య కాలమునకు తర్వాత రాజ్యము అను భావన (Concept of post-colonial State)

రెండవ ప్రపంచ యుద్ధమునకు తరువాత వలసవాద పిడికిలి నుంచి విడిపించబడి హమ్‌జా నూతన దేశీయ రాజ్యములుగా రూపాంతరం చెందిన వాటిని 'వలసవాద ఆధిక్యమునకు తర్వాతి రాజ్యములు' అని పిలవబడినవి. 'అభివృద్ధి చెందిన రాజ్యాలు' అని కూడా ఇవి పిలవబడినాయి. రాజ్యము యొక్క నిర్మాణము సంబంధించినంతవరకు వలసవాద ఆధిక్యమునకు తరవాత రాజ్యములలో కూడా వలసవాద కాలముల రాజ్యముల యొక్క వివాదాలు అట్లే ఉండినవి. అయితే ప్రస్తుతము నాటి లక్ష్యములు కాలమునకు తగిన విధముగా మార్పు చెందియుండుట మనము చూస్తున్నాము. సాధారణముగా వలసవాదమునకు తర్వాతి రాజ్యములలో ఎక్కువ మొత్తములో క్షామం, కరువు కాటకాలు, రాజకీయ అస్థిరత్వము మరియు పరిపాలనా దక్షత లేకుండుట మొదలగునవి కనబడుచున్నవి. ఆధునిక రాజ్యమునకు, ప్రత్యక్ష అధికారమును తన వద్ద కలిగిన సమాజమునకు మధ్య ఉన్న భేదాభిప్రాయములు దీనికి కారణమని చెప్పవచ్చును.

ప్రపంచమునందలి నూతన ప్రాంతములలోనికి ప్రవేశించిన వలసవాద శక్తులు అక్కడే నివసించుచున్న ప్రజలు ప్రాచీన పద్ధతులు మరియు సాంప్రదాయములను నాశనము చేయుటయేగాక తమ సాంప్రదాయాలను, పద్ధతులను వారిపై రుద్దుటకు ప్రయత్నించినవి. ఈ విధముగా దిగుమతి చేయబడిన పద్ధతులు మరియు సాంప్రదాయాలతో మార్పునకు గురైన ప్రజలు వారి దేశ స్వాతంత్రం పొందిన పిదప వలసవాద గుర్తులను విడిచిపెట్టి, వారికోసం స్వీయ గుర్తులను ఏర్పాటు చేసుకొనే తక్షణ ప్రయత్నము చేయుటకు సిద్ధముగా ఉండిరి. దానివలన ఏర్పడిన భిన్న వైఖరులను త్యజించి, వారు ఆత్మవిశ్వాసముతో తమ యొక్క ఆధునిక రాజ్యపు గుర్తులను ఏర్పరచుకొనవలసిన ఒక పరిస్థితి ఏర్పడింది.

ఈ స్థితి వలసవాదమునకు తర్వాతి రాజ్యములను పాలించువారు మరియు పాలించబడువారి మధ్య అంతరం ఏర్పడుటకు ఒక ముఖ్య కారణమైనది. ఇప్పటికిని వలసవాదమునకు తర్వాత రాజ్యములలో పరిపాలకులదే పైచేయిగా ఉండుటను మనము చూడవచ్చును.

పదకోశము

రాజ్యము (State): రాజ్యము అనునది నిర్దిష్టమైన భూభాగమును, దానిలో జీవించు ప్రజలను తెలుపునది.

ప్రభుత్వము (Government): ఒక దేశమును, అధికారము పొందిన ప్రజా సంస్థచే అధికారపూర్వకంగా నిర్బంధము చేయు యంత్రాంగమును ప్రభుత్వము అని అందురు.

11th Std Political Science Telugu Medium Chapter 2.indd 31 27-07-2022 16:06:03

సాంఘిక ఒడంబడిక సిద్ధాంతము (Social Contract Theory): మానవులు ప్రకృతి స్థితిలో లేక సమాజ స్థితిలో తమలోతాము ఏర్పాటు చేసుకొన్న ఒడంబడికయే సామాజిక ఒడంబడిక అగును.

సమాజము (Society): ప్రజలు అందరూ ఒక్కటిగా సమైక్యమై ఒక పెద్ద సమూహముగా చేరి, పనులను ఏ విధముగా విభజించుకొనుట, ఏ తీర్మానములను ఎట్లు చేయవలయును మొదలగువాటిని వారి మధ్యలోనే నిర్ణయించుకొను గుణమును కలిగిన ఒక వ్యవస్థను సమాజము అని అందురు.

మానవ వ్యక్తిగతం (Individualism): రాజ్యము యొక్క నిర్బంధములకు అనంతరమయిన ఒక ఒంటరి వ్యక్తి యొక్క స్వతంత్రమైన కార్యకలాపమును నిర్ణయించు ఒక సూత్రము.

స్కాండినేవియా (Scandinavia): ఇది ఉత్తర ఐరోపాలో ఉన్న డెన్మార్క్, నార్వే, స్వీడన్ మొదలైన మూడు దేశములను ఒకటిగా చేర్చి పిలవబడు ప్రాంతము.

సహజ స్థితి (Sate of Nature): సమాజములో ఎటువంటి విధివిధానములు లేకుండా రాజ్యాంగ అమరికయు లేక ఉన్నది ఉన్నట్లుగా ఉండు స్థితిలో కనిపించిన దానిని సహజ స్థితి అందురు.

మూల్యాంకనము

5WG98

I. సరియైన జవాబును ఎంపిక చేయుము

1. 'రాజ్యము' అను పదమును మొట్టమొదటగా ఉపయోగించిన రాజనీతిశాస్త్రజ్ఞుడు ఎవరు?

అ) నికోలో మాకియవెల్లి ఆ) ప్లాటో ఇ) అరిస్టాటిల్ ఈ) లాక్

2. లెవియతన్ (Leviathan) అను గ్రంథమును రచించినదెవరు?

అ) హబ్స్ ఆ) లాక్ ఇ) రూసో ఈ) మార్ గీంతో

3. క్రింది వానిలో పౌరసత్వమును నిర్ణయించు రాజ్యంలోని ఒక ముఖ్యమైన అంగమేది?

అ) భూభాగము ఆ) ప్రభుత్వము ఇ) సార్వభౌమాధికారం ఈ) ప్రజలు

4. రాజ్యము యొక్క అధికారమును నిర్బంధము చేయు అధికారము ఈ క్రింది వానిలో దేనికి గలదు?

అ) రాజ్యాంగము ఆ) మతము ఇ) తీర్పు ఈ) ప్రజలు

5. "భూభాగముపై సార్వభౌమాధికారము లేదా రాజ్యము యొక్క సార్వభౌమాధికారం అనునది దాని సరిహద్దులకు లోబడిన ప్రాంతమంతటికినీ, విదేశముల నిర్బంధము నుంచి సంపూర్ణమైన స్వతంత్రము పొందుట అనునదియే ఆధునిక రాజ్యములలోని జీవితము యొక్క ప్రాథమిక సిద్ధాంతమగును" అని పేర్కొనినవారు?

అ) ఎలియట్ ఆ) బోడిన్ ఇ) ఆస్టిన్ ఈ) మాకీయవెల్లి

6. క్రింది వారిలో ఆధునిక సార్వభౌమాధికార సిద్ధాంతమునకు పితామహుడు వంటివాడు.

అ) జీన్ బోడిన్ ఆ) హ్యుగో గ్రొసియస్ ఇ) ఆస్టిన్ ఈ) మాకియవెల్లి

7. క్రింది వానిలో ఆధునిక రాజ్యము యొక్క విధులు కానివి ఏవి?

అ) భద్రత మరియు రక్షణ ఆ) ఆర్థిక సంబంధమైన విధులు

ఇ) అత్యవసర సేవలను అందించుట ఈ) మతపరమైన విధులు

11th Std Political Science Telugu Medium Chapter 2.indd 32 27-07-2022 16:06:03

8. తమిళనాడు ప్రభుత్వము యొక్క ఏ ముఖ్యమైన పథకము భారతదేశ ఇతర రాష్ట్రాలలో అమలు చేయబడుచున్నది?

అ) మధ్యాహ్న భోజన పథకం ఆ) వర్షపు నీటి సేకరణ

ఇ) వివాహమునకు బంగారు తాళి ఈ) విద్యార్థులకు సైకిల్

9. భారత రాజ్యాంగంలో "ప్రజా సంక్షేమ రాజ్యము" అను భావనను కలిగియున్న భాగము ----

అ) భాగము IV ఆ) భాగము III ఇ) భాగము I ఈ) భాగము II

II. క్రింది ప్రశ్నలకు చాలా సంక్షిప్తముగా జవాబులిమ్ము

1. రాజనీతి శాస్త్ర లక్ష్యమును తెలుపుము.
2. ఆధునిక రాజ్యము యొక్క ఒక విశిష్ట లక్షణమును తెలుపుము.
3. ఒడంబడిక సిద్ధాంతముతో సంబంధమున్న శాస్త్రవేత్తల పేర్లను తెలుపుము.
4. రాజ్యము యొక్క ప్రధాన అంగములేవి?
5. సార్వభౌమాధికారం యొక్క గుణాలను తెలుపుము.
6. ఆధునిక ప్రజాస్వామ్యములో శాసన, కార్యనిర్వాహక మరియు న్యాయశాఖల యొక్క విధులను తెలుపుము.
7. వలసవాద ఆధిక్యత కాలమునకు తరువాతి రాజ్యములు ఏవి?
8. సున్నిత/అసమర్థ రాజ్యము ఏర్పడుటకు బాధ్యత వహించు కారకములేవి?

III. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా జవాబులిమ్ము

1. హబ్స్, లాక్ మరియు అరిస్టాటిల్ సిద్ధాంతములను పోల్చి మరియు వ్యత్యాసము చేసి చూపుము.
2. రాజ్యావిర్భావమునకు తోడ్పడు కారకములు ఏవి?
3. రాజ్యము మరియు సమాజము మధ్య గల వ్యత్యాసాలను తెలుపుము.
4. రాజ్యము మరియు ప్రభుత్వమునకు మధ్య గల వ్యత్యాసములను తెలుపుము.
5. ఆధునీకరణమును గురించి ఒక టిప్పణమును వ్రాయుము.

IV. క్రింది ప్రశ్నలకు విపులముగా జవాబులిమ్ము:

1. ఆధునిక రాజ్యము యొక్క విధులను తెలుపుము.
2. "సంక్షేమ రాజ్యము" అను భావనను వివరింపుము.
3. అత్యంత అభివృద్ధి చెందిన రాజ్యము రూపొందుటకు అవసరమైన కారకములను తెలుపుము.

పరిశీలనా గ్రంథాలు

1. **Introduction to Political Science**, R. G Gettel, Ginn and Company, New York.
2. **Political Theory: An Introduction**, Rajesh Bhargava & Ashok Acharya, Pearson, New Delhi .
3. **Political Science: An Introduction**, Michael G. Roskin et al, Pearson, New Delhi.

11th Std Political Science Telugu Medium Chapter 2.indd 33 27-07-2022 16:06:03

అధ్యాయము 3

రాజనీతి శాస్త్ర ప్రాథమిక భావనలు భాగం-I
(Basic Concepts of Political Science Part-I)



3.1 సార్వభౌమాధికారము

పరిచయము

3.1.1. సార్వభౌమాధికారము గురించి మనము చర్చించెదం

ఒక దేశము స్వతంత్రముగా తన ప్రజలను నియంత్రించి, రక్షించునపుడు అది సార్వభౌమాధికారమును కలిగియుండుగాను అని భావించబడుచున్నది. ఆ విధంగా పనిచేయునపుడు ఆ దేశమును అధికారమును కలిగి యుండునట్లుగాను, స్వతంత్రమైనదిగాను ఇతర దేశములు అంగీకరించుచున్నవి. సార్వభౌమాధికారం అనునది 'సుప్రానస్' (Superanus) అను లాటిన్ పదము నుండి ఆవిర్భవించినది. ఆంగ్లములో దీనికి "చాలా గొప్పదైన" లేక "మేలైన" అని అర్థం.

రోము న్యాయాధిపతులు మరియు ప్రజలు మధ్యయుగ కాలములో సార్వభౌమాధికారమును 'సమ్మా పెడెస్టస్' (Summa potestas) అనియు 'ప్లెనిట్యూ పోటస్‌టాస్' (Plenitude potestas) అను పదములను ఉపయోగించి రాజ్యము యొక్క ఉన్నతమైన గొప్పతనమును పేరుపెట్టి పిలిచిరి. రాజనీతి శాస్త్రములో "సార్వభౌమాధికారము" అను పదము బోడిన్ అను తత్వవేత్తచే 1576 లో వెలువడిన రిపబ్లిక్ (Republic) గ్రంథము లో మొట్టమొదటగా ఉపయోగించబడినది. ఒక దేశము యొక్క దృఢత్వం, ఆ దేశం యొక్క సార్వభౌమాధికారం ఆధారంగా నిర్ణయించబడును.

రాజ్యాంగం అనునది రాజ్య సంబంధమైన శాసనాలు మరియు విధివిధానాలను తెలియజేయును. ఇంకనూ రాజ్యాంగం అనునది రాజ్యము యొక్క సార్వభౌమాధికారమును, ప్రతినిధిత్వమును తెలియజేయునదిగా ఉండును. భారతదేశ రాజ్యాంగంలోని ప్రవేశికలో తెలియజేసిన విధముగా సార్వభౌమాధికారం అనగా రాజ్యము ఏ శాఖకు సంబంధించిన చట్టములను రూపొందించిననూ అది రాజ్యాంగమునకు లోబడినటువంటిదేయగును.

CNIPF

అభ్యసన లక్ష్యాలు

- సార్వభౌమాధికార అర్థమును మరియు దాని లక్షణములను తెలుసుకొనుట.
- సార్వభౌమాధికారం యొక్క అంశములు మరియు రకాలను గ్రహించుట.
- బహుత్వ వాదము యొక్క అర్థము మరియు ఆవిర్భావమును గురించి తెలుసుకొనుట.

3.1.2 సార్వభౌమాధికార లక్షణాలు

అ. శాశ్వతత్వం (Permanence)

సార్వభౌమాధికారం యొక్క ముఖ్య లక్షణం దాని శాశ్వతత్వం. రాజ్యమున్నంతకాలం సార్వభౌమాధికారం ఉంటుంది. రాజు మరణించినను, ప్రభుత్వం రద్దు అయినా సార్వభౌమాధికారమునకు ఎటువంటి ఆటంకము ఏర్పడదు. దీని ప్రతిబింబముగానే "రాజు మరణించిననూ, రాజ్య సింహాసనము దీర్ఘాయుష్మాన్‌భవా" అని ఇంగ్లాండ్ దేశ పౌరులు అంటుంటారు.

ఆ. ప్రత్యేకమైనది (Exclusiveness)

ఒక స్వతంత్ర రాజ్యములో రెండు సార్వభౌమాధికారములు ఉండుటకు వీలుకాదు. అట్లుకాకుండా రెండు సార్వభౌమాధికారములు ఉన్నట్లయితే అక్కడ రాజ్యము యొక్క ఐకమత్యము క్షీణించిపోవును.

ఇ. సర్వమును పూర్తిగా తనలో ఇముడ్చుకొని యున్నటువంటిది (All comprehensiveness)

ఒక్కొక్క వ్యక్తి మరియు మానవ సమూహము సార్వభౌమాధికారమునకు లోబడినదియే. మానవ సమూహాలు మరియు సంస్థలు చాలా బలమైనవిగాను, ఆర్థికపరంగా శక్తివంతమైనవిగా

11th Std Political Science Telugu Medium Chapter 3.indd 34 30-03-2023 19:04:45

వున్ననూ, సార్వభౌమాధికారం యొక్క ఆధిక్యమును ఆటంకపరచుటకో లేక దానిని ఎదిరించుటకో వీలుకాదు.

ఈ. మార్పు చేయుటకు వీలుకానిది

సార్వభౌమాధికారం రాజ్యము యొక్క ప్రాణం మరియు ఆత్మగా వుంటున్నది. ఇది రాజ్యం ఉన్నంతవరకు వుండి, రాజ్యము పతనమైతే గాని దీనికి మరణం లేదు.

ఈ. ఐక్యమత్యము మరియు చిరకాలం ఉనికిలో వుండునది (Unity and Everlasting)

సార్వభౌమాధికారం యొక్క ప్రాణం దాని యొక్క ఐకమత్యంలో వుంది. ఇది ఏదో కొంత కాలానికి మాత్రమే నిర్ణీతమైనది కాదు. రాజ్యము ఉన్నంతవరకు ఇది నిలిచియుండును. నాశనం చేయుటకు వీలుకానిది.

ఊ. అవిభాజ్యమైనది (Indivisibility)

ఇది విభజించుటకు వీలుకాని లక్షణమును కలిగినది. ఈ లక్షణమే సార్వభౌమాధికారం యొక్క జీవనాధారంగా వున్నది.

ఎ. నిరపేక్షత (Absoluteness)

ఇది నిబంధన రహితమైనది మరియు బానిసత్వమునకు అతీతమైనది. తను అనుకున్నది ఏదైనను సాధించే శక్తి కలిగినదిగా ఉన్నది.

ఏ. సహజత్వము

తను స్వతహాగా అధికారమును హక్కును కేంద్రముగా కలిగియున్నటువంటిది. ఏ ఒక్కరి దయ అవసరము లేనిది.

3.1.3. సార్వభౌమాధికారంలోని రెండు అంశాలు

అ) అంతర్గత సార్వభౌమాధికారం

అంతరంగిక వ్యవహారములకు సంబంధించిన అత్యున్నత రాజ్యాధికారాన్ని అంతర్గత సార్వభౌమాధికారమని చెప్పవచ్చు. వ్యక్తులు వారి సంస్థలకు సంబంధించిన శాసనములు చేసి అమలు చేసే అధికారం అంతర్గత సార్వభౌమాధికారమని చెప్పవచ్చును.

3.1.4. సార్వభౌమాధికారం రకాలు



సార్వభౌమాధికార రకాలు – భేదాలు

నామమాత్రపు మరియు నిజమైన సార్వభౌమాధికారం	న్యాయబద్ధమైన సార్వభౌమాధికారం	రాజకీయ సార్వభౌమాధికారం	ప్రజా సార్వభౌమాధికారం
అ. ప్రాచీన కాలంలో అనేక రాజ్యాలలో రాచరిక ప్రభుత్వము ఉండినది. రాజులు నిజమైన సార్వభౌమాధికారమును పొంది రాజ్య పాలన చేయుచుండిరి.	అ. రాజ్యము యొక్క అధికారత్వము అనునది తుది ఆజ్ఞలను జారీచేయుటకు చట్టపూర్వమైన అధికారము కలిగియుండును.	అ. ప్రాతినిధ్య ప్రజాస్వామ్యములో రాజకీయ సార్వభౌమాధికారం అనునది ప్రజలందరిని తెలియజేయునదగును.	అ. ప్రజా సార్వభౌమాధికారం అనునది ప్రజలను మహోన్నత శక్తిగా భావించుచున్నది.

11th Std Political Science Telugu Medium Chapter 3.indd 35 30-03-2023 19:04:45

ఆ. ఫ్రాన్స్ విప్లవము (1789) రాచరిక ప్రభుత్వమును రూపురేఖలు లేకుండా చేసిన ఒక చారిత్రక సంఘటన అగును.	ఆ. చట్ట అధికారత్వమును రూపొందించిన వారి ద్వారా చట్టాలను నెరవేర్చి అమలుచేయుట ద్వారా ఇది చట్టబద్ధమైన సార్వభౌమాధికారమగును.	ఆ. రాజకీయ సార్వభౌమాధికారం అనునది ప్రజలను నియంత్రించదగిన అధికారం పొందిన వర్గమును తెలియజేయును.	ఆ. ప్రాచీన కాలంలో ప్రజా సార్వభౌమాధికారం అనునది రాచరిక ప్రభుత్వం యొక్క యదేచ్ఛమైనా అధికారమును వ్యతిరేకించు ఆయుధముగా వర్ధిల్లినది.
ఇ. రాజు నామమాత్రపు పాలకుడు. మంత్రివర్గము నిజమైన సార్వభౌమాధికారమును పొందియుండినది.	ఇ. చట్టబద్ధమైన సార్వభౌమాధికారం ఎల్లప్పుడూ దృఢమైనదిగాను, సంపూర్ణముగా సార్వభౌమాధికారి యొక్క అధికారమును పొందినదిగాను ఉన్నది.		

ఆ) బాహ్య సార్వభౌమాధికారము (External sovereignty)

సూక్ష్మంగా చెప్పాలంటే బాహ్య సార్వభౌమాధికారము అనగా ఒక దేశ జాతీయ స్వతంత్రము. ప్రతి ఒక్క రాజ్యముకు తన విదేశీయ విధానమును నిర్ణయించుకొను సంపూర్ణమైన స్వేచ్ఛ ఆ దేశమునకు కలదు. దీనిని బాహ్య సార్వభౌమాధికారమందురు. ఈ అధికారం వలన రాజ్యం విదేశీ వ్యవహారాలలో ఇతర రాజ్యాల జోక్యం ఉండదు.

వాస్తవ సార్వభౌమాధికారం (De-facto sovereignty)

ఇది చట్టబద్ధమైనది కాదు. వాస్తవంలో అధికారాన్ని చేజిక్కించుకొని చట్టములను కార్యరూపం దాల్చే సార్వభౌమాధికారం.

చట్టబద్ధమైన సార్వభౌమాధికారం (De-jure sovereignty)

ఈ సార్వభౌమాధికారము వాస్తవముగా కార్యరూపములో ఉండక, చట్టబద్ధంగా మాత్రమే కనిపించునదగును.

సార్వభౌమాధికారము

"సార్వభౌమాధికారము అనునది సంపూర్ణమైన మరియు ఆటంకములేని రాజ్యం యొక్క అధికారమగును. మరియు మహోన్నత నియంత్రణాధికారమును కలిగినదగును".

– జీన్ బోడిన్

ఇక్కడ ఒక ఆసక్తికరమైన విషయం మీ కోసం

డైరెక్టరేట్ ప్రభుత్వ పద్ధతిని బలవంతంగా తొలగించిన తర్వాత నెపోలియన్ నిజమైన సార్వభౌమాధికారము (De-facto) పొందెను. స్పెయిన్ దేశములో చట్టబద్ధమైన సార్వభౌమాధికారమును వేర్లతో పెకలించివేసి ఫ్రాన్కో (Franco) నిజమైన సార్వభౌమాధికారమును కైవశపరచుకొనెను. అక్టోబర్ 28, 1922లో సంభవించిన నల్ల చొక్కాల విప్లవమునకు తర్వాత ముస్సోలిని చట్టబద్ధమైన ప్రధానమంత్రిగా అధికారమును చేజిక్కించుకొనెను. ఇతను పార్లమెంటును కైవశపరచుకొని, దానిద్వారా ఇటలీని పాలించెను. పార్లమెంట్ (శాసనశాఖ) చట్టబద్ధమైన సార్వభౌమాధికారముతోను ముస్సోలిని యొక్క నిజమైన సార్వభౌమాధికారముతోను ప్రభుత్వ పాలన జరిగినది. మరియు హిట్లర్ జర్మనీలో ఈ విధానమునే అనుసరించెను. ఇతను చట్టబద్ధమైన సార్వభౌమాధికారము చేపట్టిన తర్వాత వాస్తవ సార్వభౌమాధికారమును కూడా పొంది పాలించెను.

11th Std Political Science Telugu Medium Chapter 3.indd 36 30-03-2023 19:04:45

నిదర్శన వ్యాఖ్య

"ప్రజా సార్వభౌమాధికారము అనునది వయోజనులు/ ఓటరుల యొక్క అధికారము ఇటువంటి అధికారమనునది ఓటు హక్కును పొందిన దేశములో ఓటర్లు అనేక విధమైన మార్గముల ద్వారా సమ్మతము తెలియజేయు విధానము" – డా॥ గార్నర్

మీకు తెలుసా?

ఒక చెట్టుకు తాను మొలకెత్తు ప్రక్రియను మార్చుకొనుటకు వీలుకాని. విధముగా, ఒక మానవుడు తనను తాను నాశనం చేసుకోకుండా తన ప్రాణాన్నో లేక తన మూర్తిమత్వమును మార్చుకొనుటకు వీలుకాదు. ఆ విధముగానే సార్వభౌమాధికారం కూడా మార్చుకునేందుకు వీలుకాని ఒకటి. - లైబర్

3.1.5. బహుతావాద సిద్ధాంతము అనగానేమి?

బహుతావాద సిద్ధాంతము చట్ట సమ్మతమైన నిరపేక్ష ఏకత్వ సార్వభౌమాధికార సిద్ధాంతానికి వ్యతిరేకంగా రూపొందిన ఒక బలమైన సిద్ధాంతము.

రాజ్యమునకు పూర్వమే అనేక సామాజిక, రాజకీయ, సాంస్కృతిక మరియు ఆర్థిక సంబంధమైన సంస్థలు సమాజములో ఒక భాగముగా ఉండినవి. ఉదా:- కుటుంబము మరియు దేవాలయాలు రాజ్యము ఆవిర్భవించక మునుపే ఉనికిలో ఉండును.

బహుతావాద సిద్ధాంతమును ఆదరించిన ఆలోచనాపరులు

- హెరాల్డ్.జె. లాస్కి (Harold J. Laski)
- జె.ఎన్.పిగ్గిస్ (J.N. Figgis)
- ఎర్నెస్ట్ బార్కర్ (Ernest Barker)
- జి.హెచ్.కోల్ (G.H Cole)
- మేక్ఐవర్ (Maciver)

బహుతావాద సిద్ధాంతము



ఒక దేశములో గల వివిధ సమూహముల మధ్య ఏర్పడు వివాదములను వారందరి అభిరుచి మేరకు పరిష్కరించుటకు ప్రయత్నించడం ఒక రాజ్యము యొక్క ముఖ్య లక్షణం.

బహుతావాద సిద్ధాంతము యొక్క ఆవిర్భావము

ప్రజాసంక్షేమ రాజ్యమనునది ప్రజల యొక్క అవసరములను తీర్చలేనప్పుడు తిరుగుబాట్లు వ్యతిరేక ఉద్యమాలను అనుభవించియున్నది. ఇటువంటి వ్యతిరేకత అనునది బలమైన మరియు సార్వభౌమాధికారము కలిగిన రాజ్యమునకు వ్యతిరేకముగా ప్రారంభమైనప్పుడు విప్లవము / తిరుగుబాటు ఏర్పడి దాని ఫలితముగా ఈ బహుతావాద సిద్ధాంతం జన్మించినది.

జాన్ ఆస్టిన్ (John Austin)
(1780-1859)



ఇంగ్లాండ్ దేశమునకు చెందిన చట్ట మేధావియైన ఇతను చట్టబద్ధమైన సార్వభౌమాధికారమునకు గురించి 1832లో తాను రచించిన గ్రంథము "చట్ట పరిపాలన ఉపన్యాసములు" (Lectures on Jurisprudence) వివరణను తెలిపియున్నారు. ఇతను ఏకత్వ సార్వభౌమాధికార సిద్ధాంతము యొక్క గొప్ప సహాయ కర్త.

బహుతావాదము యొక్క ముఖ్యత్వము

- బహుత్వ వాదమనునది వివిధ సంఘాల యొక్క ప్రాముఖ్యతను వాని స్వతంత్ర కోర్కెలను భరించుచున్నది.
- ప్రజాస్వామ్యము వికసించవలెనన్న సార్వభౌమాధికారము కలిగిన రాజ్యమైనది శాసన అధికారమునకు లోబడక యుండుట చాలా ఆవశ్యకము.
- సార్వభౌమాధికారములో సంభవించు విభాగములు అనునది దాని నాశనమునకు

11th Std Political Science Telugu Medium Chapter 3.indd 37 30-03-2023 19:04:45

మార్గదర్శకమగుచున్నది. సార్వభౌమాధికారంలేని పక్షంలో సమాజంలో అరాచకవాద వాతావరణము ఏర్పడును.

బహుతావాద సిద్ధాంతంపైనున్న అభియోగాలు లేక కోరికలు ఏవి?

- సార్వభౌమాధికారము కలిగిన ఒక రాజ్యము ఐక్యమత్యమును ఏర్పరిచి సమాజంలో నిర్వహించబడుచున్నటువంటి వివిధ సంస్థలను ఐక్యపరచి క్రమబద్ధీకరించుచున్నది.
- బహుతావాద సిద్ధాంతమునకు వత్తాసుగా రాజ్యమే శాసనములను రూపొందించును.
- వివిధ సంఘాల / సంస్థల యొక్క సంఖ్య కనిష్టంగా పెరిగే సమయములో ప్రజలను రక్షించుటకు రాజ్యం యొక్క అవసరము అసమానమైనదిగా ఉండును.

భారత రాజ్యాంగము మరియు సార్వభౌమాధికారము: –

ఇందిరాగాంధీ Vs రాజ్ నారాయణ్ 1975 వ్యాజ్యములో (కేసు) "భారతదేశము సార్వభౌమాధికార, ప్రజాస్వామ్య, గణతంత్రము"గాను, ఇదే రాజ్యాంగ నిర్మాణములో ప్రాథమిక విభాగముగా అమరియున్నదని తెలియజేయబడినది. పైన పేర్కొన్న దానినిబట్టి భారత రాజ్యాంగము ప్రకారము సార్వభౌమాధికారం అనునది రాజ్యాంగములో ముఖ్యాంశముగా ఉండి, రాజ్యాంగ ప్రవేశిక ద్వారా ప్రజలే సంపూర్ణ సార్వభౌమాధికారులని తెలుపుచున్నది. సంక్లిష్టంగా సార్వభౌమాధికారము అనునది రాజ్యాంగముననుసరించి యున్నది. ప్రజలే అటువంటి రాజ్యాంగము యొక్క చివరి ఆధారముగా విరాజిల్లుచున్నారు.

3.2. సమానత్వము (EQUALITY)

పరిచయం



మానవులందరూ సమానము అను భావన ఇప్పటివరకు "ఛేదించలేని ప్రశ్న" గానే మిగిలిపోయిఉన్నది. సమానత్వము ఇష్టపడ్డ రాజ్యము / దేశమనునది సామాజిక మార్పును తీసుకురావటానికి శాసనాలను రూపొందించును. అభివృద్ధి చెందిన దేశమైన అభివృద్ధి చెందని దేశమైనా, అభివృద్ధి చెందుతున్న దేశమైనా సమానత్వమునకు సంబంధించిన శాసనము కావలసిన మేరకు లేదు. బహుతావాద సమాజము స్థాపించబడియుండుటచే సమానత్వ చట్టము ఎక్కువగా వ్యతిరేకించబడుచున్నది. రాజకీయ సిద్ధాంతములో ఉన్నటువంటి స్వతంత్రము మరియు హక్కులు అను సూత్రాలు సమానత్వము అను మూడవ సూత్రం ఏర్పడుటకు కారణముగా ఉన్నవి. హక్కులు అనునవి దేశ పౌరులకు, ప్రజా సంఘాలకు రాజ్యము వినియోగము చేయబడుటను సమానత్వ సూత్రమే నిర్ణయించుచున్నది.

3.2.1. సమానత్వము యొక్క అర్థము:

సమానత్వము అనునది ఇక్వాలిస్ (Aequalis) అను పదము నుండి వచ్చినది. ఇది 'న్యాయమైన' అని అర్థమును ఇచ్చుచున్నది. ఒకే విధమైన హక్కులు, అంతస్థులు, స్థితిగతులు, అవకాశములు మరియు ఆచరణ పద్ధతులు మొదలగునవి సమాజములో ప్రజలకు సమానమైన హక్కులు లభించుట మొదలగునవి సమానత్వమును తెలియజేయును. పైగా సమానత్వము విభజన సిద్ధాంతముగా భావించబడి, హక్కులు, అవకాశములు, ఆచరణ పద్ధతులు మొదలగునవి లబ్ధి పొందిన వారికి న్యాయమైన పద్ధతిలో పంపిణీ చేయుటను తెలుపును.

పైగా విభజన సిద్ధాంతం అనునది అందరిని అన్ని పరిస్థితులలోనూ ఒకే విధముగా ఆదరించుట లేదు, బదులుగా సమానముగాలేని వారిని సరిసమానంగా చూచుట అనునది సమానత్వ సిద్ధాంతములో ఒక అంశమగును. కావున సమానత్వము అనునది సమన్యాయమును ఆధారము చేసుకొనినదిగా ఉన్నది.

11th Std Political Science Telugu Medium Chapter 3.indd 38 30-03-2023 19:04:46

క్రింది దృశ్యములను గూర్చి చర్చించుము











3.2.2. సమానత్వము దాని ప్రాముఖ్యత

సమానత్వము ఎందుకు ప్రాముఖ్యత పొందినదిగా భావించబడుచున్నది?

సమానత్వ సిద్ధాంతము అనునది మానవులను, రంగు, లింగ, జాతి, జాతీయత మొదలగువాటిలో వివక్షత చూపకుండా సమానమైన గౌరవంతో ఆదరించు రాజకీయ లక్ష్యముగా ఉన్నది. మానవతావాదము ఏ విధముగా అందరికీ సొంతమైనదో, అదేవిధముగా సహమానవులను గౌరవముగాను, దయార్ద్ర హృదయముతోను చూచుట చాలా అవసరమని స్వతంత్రము ఉద్ఘాటించుచున్నది. ఈ మానవతావాద విశ్వాసమే అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటన రూపొందించుటకు కారణంగా ఉండినది.

సామాజిక సంఘాలను రాజ్యాలను ఎదురించి పోరాడుటకు సమానత్వపు సూక్తి చాలా ఉపయోగకరంగానున్నది. ఎట్లనగా నవీన కాలములో శ్రేణి, సంపద, పదవి మరియు అంతస్థు ఆధారముగా "నేటికీ కూడా వివక్ష చూపబడుచున్నది.

సమానత్వం అనునది ప్రస్తుతం ప్రపంచముచే పూర్తిగా అంగీకరించబడిన ఒక గొప్ప లక్ష్యవాదముగా ప్రపంచ పరిధిలో శాసనములలోను, రాజ్యాంగములోను అంగీకరించబడియున్నది. ఇటువంటి ఉద్యమాలు, విప్లవాలు అక్కడక్కడ ఏర్పడినను అసమానత్వము అనునది ప్రపంచ సమాజములో ఇప్పటికిని ఉన్నది అనునది జగమెరిగిన సత్యము అగును. అన్ని దేశాలలోనూ ఒక ప్రక్క విలాసవంతమైన గృహాల మధ్యలో కనీస సదుపాయాలు లేని మరుగుదొడ్లు, మురికివాడలు త్రాగునీటి కొరత కలిగిన పాఠశాలలు ఉన్నవి. ఆహారమును వృధా చేయు కొందరు ఉన్న ఈ స్థితి అనేక సందేహములను ఏర్పరుచుచున్నది. చట్టపరమైన ఉత్తరవాదమునకు ప్రస్తుతం జరుగుతున్నటువంటి దానికి మనము చూసేదానికి మధ్య చాలా వ్యత్యాసము కనిపించుచున్నది.

భారతదేశము, తన రాజ్యాంగము ద్వారా ధనిక వర్గమునకు, పేద వర్గమునకు మధ్య విరామమును వీలైనంతవరకు తగ్గించుటకు ప్రయత్నించుచున్నది.

11th Std Political Science Telugu Medium Chapter 3.indd 39 30-03-2023 19:04:46

విస్తరిత న్యాయము అనగానేమి?

విస్తరిత న్యాయము సమానత్వ సూత్రం అవసరం. ఇందులో సమానత్వ సూత్రాన్ని దృఢపరచుటకు అసమాన పంపిణీ అమలుచేయబడుతుంది. ఉదాహరణకు రాజ్యము, పేద మరియు ధనికులకు ఒకేవిధముగా పన్నులు విధించరాదు.

3.2.3. సమానత్వము యొక్క పరిమాణములు

సమానత్వము అనగానేమి?

మానవ జీవితమనునది అనేక భిన్నత్వములకు మధ్యలో ఉన్నటువంటిది. మానవుల మధ్యలో రంగు, జాతి మొదలగు వ్యత్యాసములు ఉండుట మనచే అంగీకరించబడదు. మనస్సాక్షి ఆధారముగా అది తప్పని తెలిసినా సహ మానవుల మధ్య మర్యాదయు, అంగీకారము, తిరస్కరించబడుట ఆవేదన కలిగించు ఒక అంశమగును. ఏ ఒక సమాజము కూడా ప్రజలందరిని సరిసమానముగా చూచుట లేదు. మానవుల మధ్యలో అవసరములు, ప్రజ్ఞ, నైపుణ్యములలో వ్యత్యాసము కనిపించునపుడు అందరూ ప్రజలను సరిసమానముగా చూచుట, భావించుట అసాధ్యముగా భావించబడుచున్నది. సమముగా ఉన్నవాళ్ళు అసమానముగా చూడబడుట, అసమానముగా వున్నవారిని సమముగా చూచుట అవినీతికి దారితీయుచున్నది. ప్రకృతి పరముగా తారతమ్యములకు అతీతముగా సామాజిక నీతి పుట్టుక, సంపద, జ్ఞానము, మతము మొదలగు వానిలో అసమానత్వము కనిపించుచున్నది.

ఏ ఒక్క చారిత్రక ఉద్యమము సమానత్వం వైపు పయనించుటలేదు. ఎందువలననగా ఒక హెచ్చుతగ్గుల స్థితి సరి చేయబడునపుడు, వేరొక హెచ్చుతగ్గుల స్థితి ఏర్పరచునటువంటి పరిస్థితులు ఏర్పడుచున్నవి. దీని ఫలితముగా తెలుసుకోవలసినది ఏమిటనగా నిర్మూలించబడుచున్న హెచ్చుతగ్గుల స్థితి న్యాయము లేనటువంటిదిగాను, క్రొత్తగా రూపొందించబడు స్థితి న్యాయమైనదిగాను భావించబడుచున్నది. ఇందుచే రాజకీయ, సామాజిక మరియు విద్యా సమానత్వమును బలపరచుటకు, మరియు అనుసంధానపరచుటకు రాబోవు సంతతి బాధ్యులైయున్నారు. స్వతంత్రము వలె సమానత్వము కూడా సమాన దిశ మరియు వ్యతిరేక దిశ కోణాలను కలిగియున్నది. వ్యతిరేక సమానత్వము అనునది ఎవ్వరికిని ఎటువంటి అంతస్థును చూపించని సామాజిక స్థితి; సమతౌల్య సమానత్వము అనునది అందరికీ సమానమైన అవకాశములు ఉన్న సామాజిక స్థితిని తెలియజేయును.



ఎక్కువ శాతములో ఉన్న పేద వర్గము మరియు తక్కువ శాతములో జీవించు ధనిక వర్గమున్న రాజ్యములో, ప్రభుత్వము యొక్క కార్యకలాపములు ధనిక వర్గం యొక్క హక్కులను రక్షించు విధముగానే ఉండును.

- హెరాల్డ్ లాస్కి

లాస్కి ప్రకారము సమానత్వము యొక్క వివరణ (According to Laski equality means)

- ఇది ఎటువంటి మినహాయింపులేని స్థితి. ఇది సమాజములో జీవించు ఒక మానవుని యొక్క అభిరుచులు ఇతరుల యొక్క అభిరుచులకు సమానముగా భావించబడు వాతావరణమగును. సమాజంలో జీవించు ప్రతి ఒక్కరికి హక్కులు సమానముగా ఇవ్వబడును. దీనినే సమానత్వపు హక్కు అని పిలిచెదరు.
- కావలసినంత అవకాశములు ప్రజలందరికీ ఒసంగుట. ఒక్కొక్క మానవునికి తన సామర్థ్యమును గ్రహించేందుకు అవకాశములు కల్పించాలి.
- సమాజము యొక్క ప్రతిఫలములు ప్రతి ఒక్కరికి సమానమైన పరిమాణములో లభించునట్లుగాను, ఎటువంటి విధముగాను ఎవరికి ఇవి లభ్యము కాకుండునట్లు ఆటంకపరచకూడదు. ఒక మానవుని యొక్క జననమును ఆధారముగా చేసుకొని చూపబడు తారతమ్యములు,

11th Std Political Science Telugu Medium Chapter 3.indd 40 30-03-2023 19:04:46

పారంపర్యము మరియు వంశావళి కారణముల ఆధారముగా చూపబడు తారతమ్యములు అర్థరహితమైనవి.

❖ ఆర్థిక మరియు సామాజిక దోపిడి లేనటువంటి సమాజముగా విరాజిల్లుట.

బార్కర్ ప్రకారం సమానత్వము యొక్క వివరణ (According to *Barker*, the concept of equality means)

❖ అందరికీ ప్రాథమిక సమానత్వము

❖ సమానమైన అవకాశములు

❖ జీవన ఒడంబడికను రూపొందించు సమానమైన పరిస్థితులు

❖ పరిణామముల ఆధారముగా సమానత్వమును ఏర్పరచుట

అవకాశములలో సమానత్వము (Equality of opportunities)

సమానత్వము అనునది ప్రజలందరికి సమాన హక్కులను, అవకాశములను కల్పించి వారి యొక్క లక్ష్యములను మరియు ఉద్దేశములను పొందుటకు కావలసిన ప్రజ్ఞను, నైపుణ్యమును పెంపొందించు ప్రక్రియ అగును.

సహజ అసమానత్వం మరియు సామాజిక పరమైన అసమానత్వము (Natural inequality and social inequality)

సహజ అసమానత్వం అనునది ప్రజల మధ్యలో ప్రజ్ఞ మరియు నైపుణ్యములకు మధ్య గల అసమానతలచే రూపొందును. ఇటువంటి సామాజిక అసమానత్వము, ప్రజలకు ఒసంగబడు అసమాన అవకాశములు మరియు కొన్ని సామాజిక సంఘముల మధ్య ఏర్పడు దోపిడీల ద్వారా రూపొందించబడును. సహజ అసమానత్వమనునది పుట్టుక నుంచి ప్రారంభమైన అనేక అంశములు మరియు నైపుణ్యముల యొక్క ప్రతిబింబమగును.



కానీ సామాజిక అసమానత్వమనునది సమాజముచే అసమాన ధోరణి ఆచరించబడుట వలన రూపొందించబడు స్థితిని తెలియజేయుచున్నది. పైగా ఈ రకమైన అసమానవత్వమనునది తెగలు, జాతి, మతము, లింగము, వర్ణము మొదలగు వాటి ఆధారంగా సమాజములో ప్రజలను వ్యత్యాసపరచుట వలన రూపొందినది. కొన్ని శతాబ్దాలుగా స్త్రీలకు సమానమైన హక్కులు నిరాకరించబడినది. అదే విధముగా బానిసత్వమును ప్రశ్నించువరకు నల్లజాతి ప్రజలు బానిసలుగా చూడబడిరి. పైగా జననములోనే అంగవైకల్యంతో జన్మించు కొందరు నవీన సాంకేతిక నైపుణ్యాభివృద్ధి సాధారణ ప్రజలకు సమానంగా సమాజములో వారి యొక్క భాగస్వామ్యాన్ని చేయుచున్నారు. సహాయముతో మరణించిన స్టీఫన్ హాకిన్స్ భౌతికశాస్త్రమునకు సంబంధించిన తోడ్పాటు అతని యొక్క అంగవైకల్యమునకు అతీతముగా గుర్తింపుపొందినది. అనేకులు రాజనీతితత్వ శాస్త్రజ్ఞులు వారి యొక్క సిద్ధాంతములు, తాత్విక చింతనల ద్వారా సమాజ మరియు న్యాయమైన సమాజమును రూపొందించు మార్గదర్శకాలు గురించి వ్రాసిరి.



11th Std Political Science Telugu Medium Chapter 3.indd 41 30-03-2023 19:04:46



పై వ్యంగ్య చిత్రమును నిశితంగా గమనించి, దానిలో కనిపించు అసమానత్వ రకములను వివరింపుము.

(అ) సామాజిక సమానత్వము (Social Equality)

సామాజిక సమానత్వము అనునది పుట్టుక, జాతి, మతము, తెగ, రంగు, లింగ భేదము, మరియు సాంఘిక అంతస్థు ఆధారముగా హక్కులు, అవకాశములు ఒసంగుట మరియు పక్షపాతము లేని సాంఘిక వ్యవస్థ మొదలగువాటిని సూచించును. ఒక్కొక్కరికి వారి స్వీయ పురోభివృద్ధికై సమాన అవకాశాలు కల్పించబడవలెను. సామాజిక సమానత్వము అనునది కొన్ని ముఖ్య అంశములను కలిగియున్నది. అవి: సాంఘిక అంతస్థు ఆధారముగా పక్షపాతమును తొలగించుట, కొందరికి మాత్రమే లభించు ప్రత్యేక మినహాయింపులను తొలగించుట మరియు అందరికీ సమానమైన విద్యావకాశముల ఏర్పాటు మొదలగునవి.

అహింస ఆధారిత అమెరికా పౌరసత్వ హక్కుల ఉద్యమము యొక్క ప్రఖ్యాతిగాంచిన అధ్యక్షుడుగా మార్టిన్ లూథర్‌కింగ్ జూనియర్ భావించబడిరి. 1950 మరియు 1960లలో సామాజిక న్యాయం కొరకు నల్లజాతివారు అమెరికాలో సమాన హక్కులను పొందుటకుగాను జరిపిన విప్లవమే పౌరసత్వ ఉద్యమమగును. డా॥బి.ఆర్.అంబేద్కర్ కోట్లాది బలహీన వర్గాల కోసం ప్రారంభించిన ఉద్యమమైనది చారిత్రక ప్రత్యేకతగా భారతదేశంలో భావించబడుచున్నది. పైగా ఈ ఉద్యమము సామాజిక సమానత్వమునకు వేయబడిన బీజమగును.

ఫ్రాన్స్ దేశము యొక్క "ప్రజలు మరియు పౌరుల యొక్క హక్కుల ప్రకటనము" ప్రకారము ప్రజలు స్వతంత్రముగా జన్మించిన పిదప ఎప్పటికైనా స్వతంత్రమైన మరియు సమానమైన హక్కులను పొందియున్నారు అని చెప్పబడినది. 1948, డిసెంబర్ 10వ రోజున ప్రకటింపబడిన ఐక్యరాజ్య సమితి కూటమి సభలో మానవహక్కుల ప్రకటన ప్రపంచ ప్రజల సామాజిక సమానత్వమును నిర్ధారించినది.

(ఆ) పౌర సమానత్వము (CIVIL Equality)

సివిల్ (civil) అను పదము సివిలిస్ (civilis) లేక సివిస్ (civis) అను లాటిన్ భాషా పదము నుండి రూపొందించబడి ఆంగ్లములో "పౌరులు" అనే పేరు పొందెను. పౌర సమానత్వము అని పిలువబడునది సమానమైన పౌర హక్కులు మరియు ఇతర స్వేచ్ఛ ఒక పౌరునికి ఇవ్వబడునటువంటిది అగును. పౌర సమానత్వము అనునది ప్రతి ఒక్క పౌరునికి ఒకేవిధమైన పౌర స్వేచ్ఛ, స్వతంత్రము మరియు పౌరసత్వ హక్కులు కలిగినటువంటిదగును. సమాజములో పెద్దవారు, చిన్నవారు, ధనికులు, పేదలు, జాతి, తెగ, మతము ఆధారముగా భేదములను చూపించకూడదు.

'చట్టపరమైన పాలన' ఏ విధముగా పౌర సమానత్వముతో సంబంధమును కలిగియున్నది?

నిదర్శనా వ్యాఖ్య

ఆకలితో అలమటించు ఒక మనిషికి స్వతంత్రము ఎటువంటి ప్రయోజనమును ఇవ్వగలదు? అతను ఆ స్వతంత్రమును తినుటనో లేక త్రాగుటనో చేయలేడు.

– థామస్ హాబ్స్

11th Std Political Science Telugu Medium Chapter 3.indd 42 30-03-2023 19:04:47

నిదర్శన అధ్యయనం

ఆర్థిక అసమానత్వము మరియు అరబ్బు దేశాలలోని ఉద్యమాలు

ఒక దేశము యొక్క స్థిరత్వమునకు పేదరికం వీడరాని సమస్యగా ఉంటున్నది. ఉదాహరణకు తునిషియాలో నియంతృత్వ పాలనకు వ్యతిరేఖముగా సంభవించిన "మల్లెపువ్వుల ఉద్యమము" అరబ్ దేశమును మరియు ప్రపంచమునే ఆశ్చర్యపడునట్లు చేసినది. 29 రోజులు జరిగిన విప్లవములో ఆ దేశంలో 23 సంవత్సరములు పరిపాలన చేసిన "బెన్ ఆలీ" అను వ్యక్తి యొక్క నియంతృత్వ పాలనకు చరమగీతం పాడింది. మహమ్మద్‌పువన్స్ అను నిరుద్యోద వ్యక్తిని రక్షకభటులు చిత్ర హింసకు గురిచేయుటచే అతను డిసెంబర్ 17, 2017వ రోజున సిడిపున్త్ అను టునీషియా నగరములో తన శరీరమును అగ్నికి ఆహుతి చేసుకొని ఆత్మహత్య చేసుకునెను. ఈ సంఘటన, ఉద్యమ తీవ్రతకు బీజము వేసినది. దీని ఫలితంగా ప్రజలు "మల్లెపువ్వుల" ఉద్యమమును ప్రారంభించిరి. (మల్లెపువ్వు, టునీషియా దేశపు జాతీయ పుష్పము.) ఆర్థిక కార్యకలాపములో అవకాశములు లేకుండుట మరియు నిరంతరం పోలీసుల దౌరన్యాలతో బాధించబడిన ఆ నగర ప్రజలు "ఒక చేతిలో మొబైల్ ఫోను ఇంకొక చేతిలో బండరాయి" ఉద్యమమును ప్రారంభించిరి.

కోపము,విరక్తి, కనికరములేని పరిస్థితులు మరియు ప్రజాస్వామ్య విన్నపము కొరకు ఏకమైన ఈ ప్రజా ఉప్పెన, అరబ్బు దేశములన్నింటిని కంపించునట్లు చేసినది. అరబ్బు దేశాలలో పెల్లుబికిన ఈ ఉద్యమము ప్రజాస్వామ్యమునకు నియంతృత్వమునకు మధ్య జరిగిన పోరాటం మాత్రమేగాక న్యాయ రహిత ఆర్థిక విధానమునకు వ్యతిరేకముగా ఏర్పడిన ఒక మహా వ్యతిరేక ఉద్యమమగును.

సౌజన్యం (ఆధారం) : ఫ్రంట్‌లైన్, ఫిబ్రవరి 26, 2011

(ఇ) రాజకీయ సమానత్వము (Political Equality)

రాజ్య కార్యకలాపాలలో పాలుపంచుకొనుటకు ఎటువంటి తారతమ్యములు లేకుండా ప్రజలందరికీ సమానమైన హక్కులు ఇవ్వబడుటను రాజకీయ సమానత్వము అని పిలుస్తారు. 18 సంవత్సరములు నిండిన వారందరికీ ఓటు హక్కు ద్వారా ఈ రాజకీయ స్వేచ్ఛ నిర్ధారించబడుచున్నది. పౌరుల రాజకీయ హక్కులను నిర్ధారణ చేయు కొన్ని కారకములు:

- ఓటు హక్కు
- ఎన్నికలలో పోటీ చేయు హక్కు.
- ప్రభుత్వ పదవులను అలంకరించు హక్కు
- ప్రభుత్వము యొక్క చర్యలకు వ్యతిరేకంగా వ్యాఖ్యం చేపట్టుట మరియు సాధారణ విధివిధానాలపైన విమర్శన చేయు హక్కు.

రాజకీయ సమానత్వం అనునది వాస్తవంగా ప్రజాస్వామ్య ప్రభుత్వ పరిశోధనకుగాను నిర్ణయించబడిన పరీక్ష. రాజకీయ అధికారమును ప్రజల మధ్యలో వ్యాప్తి చేయుటకు రాజకీయ సమానత్వం మాత్రమే సరిపోదు. పైగా సామాజిక, ఆర్థిక సమానత్వము అనునది రాజకీయ సమానత్వమును పొందుటకు అవసరమగుచున్నది.

నిదర్శనా వ్యాఖ్య

సంపద వనరులలో ఉన్న వ్యత్యాసములను నిర్మూలించి ఒక్కొక్క పురుషునికి, స్త్రీకి దేశ వనరులలో సమ భాగస్వామ్యమును ఒసంగుట ఆర్థిక సమానత్వమగును.

– ఫ్రాన్స్ ప్రభువు.

(ఇ) ఆర్థిక సమానత్వము (Economic Equality)

ప్రజలందరికి తమను సంపూర్ణముగా అభివృద్ధి పరచుకొనుటకు న్యాయమైన అవకాశములు వున్నట్లయితేనే ఆర్థిక సమానత్వము అను భావనకు న్యాయము చేకూర్చవచ్చును. తగిన ఉద్యోగ అవకాశములు, పనికి తగిన కూలీ, కావలసినంత విశ్రాంతి మరియు ఆర్థిక అభివృద్ధిలో సమాన

11th Std Political Science Telugu Medium Chapter 3.indd 43 30-03-2023 19:04:47

భాగస్వామ్యం మొదలగునవన్నియు ఆర్థిక సమానత్వమును అర్థవంతం చేయుచున్నవి. ప్రొఫెసర్ లాస్కి ఆర్థిక సమానత్వమును గురించి ఈ విధముగా తెలిపెను "రాజకీయ సమానత్వము అనునది ఆర్థిక స్వతంత్రం లేకుండా పూర్ణత్వము పొందదు. అట్లులేని పక్షములో ఇవ్వబడు రాజకీయ అధికారము అనునది ఆర్థిక సంబంధమైన అధికారమునకు కీలుబొమ్మగా మారిపోవునని" పేర్కొనెను.

ఇచ్చట ఆర్థిక సమానత్వము అనునది సమానమైన అవకాశములను ప్రజలందరికి ఇచ్చినప్పుడు ఆర్థిక రంగము పురోభివృద్ధి చెందును అని అర్థము. పైన పేర్కొన్న పద్ధతి సామ్యవాదంలో సుసాధ్యమే కాని లక్ష్యసిద్ధి ఆధారిత పెట్టుబడిదారీ విధానంలో జరగదు అని చెప్పవచ్చును.

(ఊ) అవకాశము మరియు విద్యలో సమానత్వము (Equality of opportunity and education)

అవకాశములు మరియు విద్యలో సమానత్వము యొక్క భావము ఏమనగా రాజ్యము అనునది సకల ప్రజలకు సమానమైన మరియు ఒకే విధమైన అవకాశములను ఇవ్వవలయునని అర్థము. పౌరులందరికి తమ వ్యక్తిత్వమును అభివృద్ధిపరచుటకైన అవకాశములు ప్రభుత్వముచే సమానముగా అందించబడవలెను. జాతి, కులం, మతం, భాష, పేద, ధనిక మరియు లింగ ఆధారిత వివక్షలను తొలగించవలెను. భారత రాజ్యాంగం తన పౌరులందరికీ సమాన అవకాశములు మరియు సమాన విద్యను అందించుచున్నది.

3.2.4 స్వతంత్రమునకు సమానత్వమునకు మధ్య సంబంధాలు (Relation between Liberty and Equality)

సమానత్వము లేనటువంటి స్వాతంత్ర్యమునకు ఎటువంటి విలువ లేదు. వీటిని అనేక దృక్పథాలలో అర్థము చేసుకొని రాజనీతి శాస్త్రజ్ఞులు లార్డ్ ఆక్టన్, డిట్యాక్ విల్లి మరియు హెరాల్డ్ లాస్కి, లార్డ్ ఆక్టన్ మరియు ఆలెక్సెస్ ట్యాకీవిల్లీ స్వాతంత్ర సిద్ధాంతమును ఆదరించినవారు.

పైగా హెరాల్డ్ లాస్కి ప్రకారము "ఎక్కడ ధనికవర్గము – పేద వర్గము, విద్యావంతులు–నిరక్షరాస్యులు అను భేదం ఉన్నదో అక్కడ ఖచ్చితముగా యజమాని – సేవకుడు అను వర్గ విభజన స్థితిని చూచుటకు వీలగును" అని తెలిపెను.

> పెట్టుబడిదారుల వర్తక వాణిజ్యములలో ప్రభుత్వ జోక్యమును నిషేధించి, కట్టుబాట్లు, మినహాయింపులు, పన్ను, ప్రత్యేక సదుపాయాలు మొదలగునవి లేకుండా స్వతంత్రముగా జరుగు ఆర్థికపరమైన పరివర్తననే స్వేచ్ఛా ఆర్థిక విధానమందురు.

ఆర్థికశాస్త్ర నిపుణుడైన ఆడమ్ స్మిత్ "యజమానులకు, శ్రామిక సంఘ నాయకులకు మధ్య స్వతంత్రమైన పోటీ ఉండవలెను" అను నిర్వచనమును ఆదరించిరి. ఆర్థిక సంబంధమైన వ్యవహారములలో ప్రభుత్వ జోక్యమును వారు ఇష్టపడలేదు. కాని డిమాండ్ మరియు సప్లై సూత్రము అంగీకరించబడినది ప్రభుత్వమునకు అవసరములను తీర్చు స్వతంత్రం అంగీకరించబడినది. ఆర్థిక సంబంధమైన సమస్యలు దీని ద్వారా తొలగిపోవును అని భావించబడుచున్నది. కానీ ఐరోపాలో దీని ద్వారా అపాయకరమైన పరిణామాలను ఎదుర్కొనవలసి వచ్చెను. పెట్టుబడిదారులు అవకాశములన్నింటినీ అధికముగా కొల్లగొట్టిన ఫలితముగా పేద–ధనిక వర్గముల మధ్య మరింత వ్యత్యాసం ఏర్పడినది. తద్వారా శ్రామిక వర్గం అధికంగా మోసపోయిన ఫలితంగా సామ్యవాదం ఉదయమైనది. ఈవిధంగా ప్రారంభమైన సామ్యవాదం పెట్టుబడిదారి విధాన లక్ష్యములను ప్రశ్నించినది. ఈ మార్పు "ఆర్థిక సమానత్వములేని స్వాతంత్ర్యము అర్థరహితము" అను స్థితి ఏర్పడుటకు కారణమైనది.

రాజకీయ స్వాతంత్ర్యమును ఏర్పరచుటకు ఆర్థిక సమానత్వము చాలా అత్యవసరమగుచున్నది. ఇది సాధ్యముకానప్పుడు ప్రభుత్వ విధానమయినది పెట్టుబడిదారీ విధాన ప్రజాస్వామ్యముగా మరి దాని ఫలితముగా శ్రామిక వర్గము ఓటు హక్కు మాత్రమే పొంది దాని ద్వారా వారికి ఎటువంటి ఉపయోగం

11th Std Political Science Telugu Medium Chapter 3.indd 44 30-03-2023 19:04:47

లేకుండా పోవు పరిస్థితి ఏర్పడును. స్వేచ్ఛ, సమానత్వము, సామ్యవాద ప్రజాస్వామ్యములో మాత్రమే ఒక దానికొకటి కలసి ప్రయాణము చేయుటకు వీలగును. స్వేచ్ఛకు ఒకే ఒక పరిష్కారము కలదు, అది ఏమనగా సమానత్వము మాత్రమే. దీనినే "స్వేచ్ఛ, సమానత్వము ఒకదానితో ఒకటి అవినాభావ సంబంధమును కలిగియుండును" అని హెరాల్డ్ తెల్పెను.

సమానత్వమును ఏ విధముగా ప్రోత్సహించవచ్చును?

సమానత్వమును ప్రోత్సహించు కొన్ని పద్ధతులు ఏవనగా

- అధికారిక సమానత్వమును ఏర్పరచుట.
- వ్యత్యాసపరచుట ద్వారా సమానత్వమును ఏర్పరచుట.
- క్రమబద్ధమైన కార్యక్రమాల ద్వారా సమానత్వము.

ఆండ్రూ హ్యూడ్ పేర్కొనిన పలు విధాలైన సమానత్వ లక్షణములను గురించిన ఒక దృక్పథము

స్వేచ్ఛా వాదులు నమ్మునది ఏమనగా పుట్టుకతో అందరూ సమానులే. వీరు నీతిశాస్త్రము ప్రకారము సమానులుగా భావించబడుదురు. ఇది క్రమబద్ధమైన సమానత్వమును తెలియజేయునదగును. ప్రత్యేకముగా చట్టము మరియు రాజకీయ సమాన అవకాశ స్వేచ్ఛలోను సామాజిక సమానత్వము అనునది స్వతంత్రమును త్యాగము చేసి పొందునది అగును.

సాంప్రదాయవాదులు సమాజము సహజంగా క్రమానుగత అమరికను కలిగినటువంటిదని, సమానత్వము అనునది ఎప్పటికి సాధించలేని ఒక మహా లక్ష్యముగా భావించిరి.

సామాజిక వాదులు సామ్యవాద సిద్ధాంతకర్తలు సమానత్వమును ప్రాథమిక విలువగాను, అందులో ప్రత్యేకముగా సామాజిక సమానత్వమును ప్రధానముగా అంగీకరించుచున్నారు. సామాజిక ప్రజాస్వామ్య సంబంధమైన అభిప్రాయము అనేక కోణాలు కలిగియున్నను ఈ రకమైన సమానత్వము ఖచ్చితంగా సామాజిక అనుసంధానములోను, సౌభ్రాతృత్వములోను తన ఉనికిని చాటును.

అరాచకవాదులు సిద్ధాంతవాదులు రాజకీయ సమానత్వమును కేంద్రముగా చేసుకొని, వారి యొక్క అభిప్రాయములను బలపరచుకొనుచున్నారు. రాజకీయ సమానత్వము ఒక ప్రత్యేక వ్యక్తికి స్వేచ్ఛను ఒసంగునని, సకల రాజకీయ అసమానత్వమును ఎదిరించవలయునని తెలియజేయుచున్నారు. ఉపయోగకరమైన వనరులన్నింటినీ ఉమ్మడి యాజమాన్యం ద్వారా సామాజిక సమానత్వమును సాధించవచ్చును అనునది అరాచకవాదుల యొక్క విశ్వాసమగును.

ఫాసిస్టు వాదులు మానవ జాతియంతయూ తెగల ఆధారముగా అసమానత్వముగానే ఉన్నది. ఈ ప్రపంచంలో ఈ పక్షపాతము, నాయకులు, కార్యకర్తలు, దేశాలు మరియు అనేక తెగలకు మధ్య కనిపించుచున్నది. ఒక దేశమో లేక తెగనో ఏదైనను దానిలో భాగము పంచుకొను వ్యక్తులు సమానముగా భావించబడుతున్నా వారి ప్రత్యేక గుర్తింపు వారిని గుర్తించుటకు ఉపయోగపడుతున్నది.

స్త్రీ ఆదర్శవాదులు లింగ సమానత్వమే ఈ సిద్ధాంతవాదుల యొక్క లక్ష్యము అగును. పురుషులకు సమానంగా స్త్రీలకు సమాన హక్కులు, సమ అవకాశములు ఇచ్చుట సామాజిక, ఆర్థిక పరిస్థితులలోను సమానమైన అధికారము పొందుటను వీరు ఆదరించుచున్నారు.

3.2.5 భారత రాజ్యాంగమునందలి సమానత్వము

భారత రాజ్యాంగము యొక్క సమానత్వ అభిప్రాయాలు:

భారత రాజ్యాంగములోని అధికరణ-14 ప్రకారము చట్టము ముందు అందరూ సమానం అనియు జన్మస్థలము, జాతి, మతము, భాష, తెగ, లింగము, రంగు మొదలగువాటి ఆధారముగా వివక్ష చూపించకూడదని తెలియజేయుచున్నది. అదేవిధముగా అధికరణ -15, అధికరణ-14ను నిర్ధారించు లక్ష్యముతో ఇటువంటి వివక్ష ధోరణిని నిషేధించినది. "చట్టము ముందు అందరూ

11th Std Political Science Telugu Medium Chapter 3.indd 45 30-03-2023 19:04:47

సమానత్వపు హక్కు (అధికరణలు - 14-18)

- చట్టం ముందు అందరూ సమానులు (అధికరణ –14)
- మతపరమైన తారతమ్యములకు నిషేధము (అధికరణ –15)
- ఉద్యోగ అవకాశములలో సమాన హక్కు (అధికరణ –16)
- అంటరానితనంపై నిషేధము (అధికరణ –17)
- పట్టముల నిషేధం (అధికరణ –18)

సమానము" మరియు సమానమైన చట్ట రక్షణ మొదలగునవి భారతదేశ రాజ్యాంగ నిర్మాణము యొక్క అధికరణ–21ల ద్వారా బలోపేతము చేయబడినది. దీని ప్రకారము ఏ ఒక్క వ్యక్తి చట్టమునకు వ్యతిరేకముగా అతని యొక్క జీవితము లేక వ్యక్తిగత స్వతంత్రమును కోల్పోవుటకు వీలు లేదు అని తెలుపుచున్నది. ఒక వ్యక్తిని శిక్షించవలెనన్న దానిని చట్టపరమైన పద్ధతి ద్వారా మాత్రమే కార్యరూపము చేయ వీలగును. ఈ విధముగా పక్షపాతమును, లేక అసమాన పద్ధతిలో వివిధ మానవుల పట్ల వివక్ష చూపుట తప్పు.



ప్రత్యేక హక్కుల ద్వారా సమానత్వాన్ని ఎలా సాధించవచ్చు?

సమానత్వాన్ని సాధించుటకుగాను కొన్నిసార్లు ప్రజల మధ్య భేదములను చూపుట అవసరమగును. తద్వారా వారు సమాన హక్కులను పొందెదురు.

అదేవిధముగా సమానత్వమును బలోపేతం చేయుటకు కొన్ని పథకములు ప్రభుత్వమునకు అవసరమగుచున్నవి. ఉదా॥ భారతదేశము రిజర్వేషన్ పద్ధతిని అనుసరించుచున్నది. ఇతర దేశములు క్రియాత్మక కార్యచరణలను అనుసరించుచున్నవి.

3.3 స్వేచ్ఛ (LIBERTY)

అభ్యసనా లక్ష్యాలు

- స్వేచ్ఛ యొక్క భావము మరియు ముఖ్యత్వమును అనేక తత్వవేత్తల భావములను వివరించుట ద్వారా విద్యార్థులకు అనేక విధాలైన స్వేచ్ఛలను, రాజ్యము యొక్క అభిప్రాయములను వివరించుట.
- ఒక సమాజములో ఒక పౌరునికి స్వేచ్ఛ యొక్క విలువను అర్థం చేసుకొనునట్లు చేయడం ద్వారా రాజ్యము మరియు రాజ్యాంగ నిర్మాణ అధికారమును గురించి వివరించి "స్వేచ్ఛ" అను భావము యొక్క విలువను గ్రహించునట్లు చేయుట.
- చట్టపరమైన కట్టడి కూడా ఒక విధమైన స్వాతంత్రమే అను విషయమును విద్యార్థులకు తెలియజేయడం.
- ప్రజాస్వామ్యము మరియు స్వతంత్రమైన న్యాయశాఖను, స్వేచ్ఛ యొక్క ప్రమాణమును పురికొల్పుటకు అవసరమైన కారణములని స్వేచ్ఛ యొక్క సంరక్షకులనియు తెలియజేయుట.

స్వేచ్ఛ - పరిచయం

మానవుల యొక్క అభివృద్ధికి, రాజ్యము యొక్క పురోభివృద్ధికి స్వేచ్ఛ ఒక ముఖ్యమైన ప్రాథమిక అంగమగును. ప్రాచీన కాలములోను, మధ్య కాలములోను, ఇంగ్లాండు రాచరిక ప్రభుత్వము ప్రజలకు అవసరమైన స్వేచ్ఛను రద్దుపరచినది ఒక చారిత్రక సంఘటనగా నమోదైనది. ప్రజల యొక్క

11th Std Political Science Telugu Medium Chapter 3.indd 46 30-03-2023 19:04:47

ఓర్పును శోధించిన సంపూర్ణ రాచరిక ప్రభుత్వము ఉద్యమమును ఎదుర్కొనెను. ఇంగ్లాండు చక్రవర్తి జాన్ లొంగిపోయిన పిదప దేశ పౌరులకు స్వేచ్ఛను కల్పించి పదవి నుండి వైదొలగిన తర్వాతే ఈ ఉద్యమము పరిసమాప్తమయ్యెను.

ట్యూడర్ మరియు స్టూవర్ట్స్ చక్రవర్తులకు తరువాత వచ్చినవారు సంపూర్ణ రాచరిక ప్రభుత్వమును అనుసరించినందువలన దేశములో అంతర్యుద్ధము ఏర్పడినది. ఈ పోరాటములో స్వేచ్ఛ ప్రోత్సాహకముతో పురికొల్పబడి, పౌరులందరూ పాల్గొనిరి. చార్లెస్ చక్రవర్తి శిరచ్ఛేదము చేయబడి, తరువాత క్రోమ్‌వెల్ (Cromwell) పరిపాలనలో ఉన్నప్పుడు కూడా ప్రజలకు అవసరమైన ప్రాథమిక స్వేచ్ఛ లభించలేదు అనునది ఒక చారిత్రక సంఘటనగును.

ఈ యుద్ధముల ఫలితముగా ఇంగ్లాండులో 1688లో గ్లోరియస్ విప్లవము రాచరిక ప్రభుత్వమును ఎదురించి విజయాన్ని సాధించినది. ఈ పోరాటములో ప్రజలకు మహోత్తరమైన విజయముతో పాటు కొంతకాలము వరకు సంపూర్ణముగా రాచరిక ప్రభుత్వము నిర్బంధము చేయబడినది. దీని తర్వాత ఏర్పడిన "ఫ్రెంచి విప్లవము" 1789లో ఏర్పడినది.

ఈ విప్లవము అనేక మార్పులను లేక పరిణామాలను ఏర్పరిచినప్పటికిని యుద్ధము ఆశించిన ఫలితం ఇవ్వలేదు. తగిన పరిమాణంలో తీర్పును ఏర్పరచినది. ఎందువలననగా నెపోలియన్‌కు తరువాత ప్రభుత్వ పాలన చేసిన వారు కూడా రాచరిక ప్రభుత్వమునే అనుసరించిరి. మూడవ నెపోలియన్ పతనమునకు తర్వాత మూడవ ఫ్రెంచ్ గణతంత్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబడినది. 1940లో దీని పతనమునకు తర్వాత వరుసగా నాల్గవ గణతంత్రము, 1958లో దీని పతనమునకు తర్వాత 5వ గణతంత్రము నిర్వహించబడినది. ఈ మధ్యకాలములో వలసవాదమునకు లోబడిన దేశములు స్వాతంత్ర్యం కొరకు సుదీర్ఘ పోరాట ఉద్యమమునకు తర్వాత స్వతంత్ర్యమును పొందినవి. 19వ శతాబ్దంలో ఇటలీ, 20వ శతాబ్దంలో భారతదేశ మహోన్నత త్యాగములకు తర్వాతనే జాతీయ స్వతంత్ర్యమును పొందెను.

స్వతంత్రం యొక్క అర్థము

స్వతంత్రము అనునది "లిబర్" (Liber) అను లాటిన్ పదము నుండి ఉద్భవించినది. ఇది ఆంగ్లములో "నిర్బంధము లేనిది" అను అర్థమును తెలుపుచున్నది.

నిదర్శనా వ్యాఖ్య

"మానవులను అభివృద్ధిపరచు అవకాశములకు సంబంధమైన పరిస్థితులను నిర్వహించునదే స్వేచ్ఛయగును".

- హెరాల్డ్ లాస్కి

స్వేచ్ఛకు సంబంధమైన తత్వవేత్తల భావనలు (Exponents views on Liberty)

- "స్వేచ్ఛా అనునది ఆనందమును మరియు ఉపయోగకర కార్యకలాపములను చేయుటకుగల అనువైన సానుకూల శక్తి" గెట్టల్
- "స్వేచ్ఛ అనునది మానవుడు, తన వ్యక్తిత్వమునకు ఎటువంటి బాధింపు లేకుండా తనను బహిర్గతపరచుకొనుటను సూచించును". జీ.డి. హెచ్.కోల్ (G.D.H. Cole)
- "స్వేచ్ఛ అనుదాని అర్థము ఆటంకములేని పరిస్థితి కాదు. అది స్వేచ్ఛను అభివృద్ధిచేయుటలో ఉన్నది". – మహాత్మాగాంధీ
- "హక్కులు లేనిచో స్వేచ్ఛ సాధ్యం కాదు. ఎందుకనగా హక్కులు లేనిచో మానవులు తమ అవసరములకు సంబంధములేని వారుగా ఉండెదరు". హారాల్డ్ J. లాస్కి.

- స్వేచ్ఛ అనునది అణచివేత మరియు కట్టుబాట్ల నుండి బయటపడు విడుదల స్థితి యగును.
- ఎజుస్‌డెమ్ (లాటిన్ పదము) అను చట్టసంబంధమైన పరిభాషలో తెలియునది ఏమనగా స్వేచ్ఛ అను పదము ఆర్టికల్ 19లో ఉన్న ఒక సాధారణ పదం. ఆర్టికల్ 21లో స్వేచ్ఛ అను పదమునకు ముందుగా "ప్రత్యేకమైన" అనే పదము మాత్రమే ఉపయోగించబడినది.

11th Std Political Science Telugu Medium Chapter 3.indd 47 30-03-2023 19:04:47

స్వేచ్ఛ యొక్క రెండు దశలు

అనుకూల స్వేచ్ఛ: అనుకూల స్వేచ్ఛ అనునది కొన్ని కార్యములను చేయుట కొరకు ఇవ్వబడినదగును. ఇది మానవుడు హక్కుల ద్వారా తన వ్యక్తిత్వమును పెంపొందించుకొనుటకు అవకాశమును కల్పించుచున్నది.

ప్రతికూల స్వేచ్ఛ జె.ఎస్.మిల్ అభిప్రాయము ప్రకారం స్వేచ్ఛ అనునది వ్యతిరేకమైనది. ఇతను మానవునిపై ఎటువంటి నిర్బంధము విధించబడకూడదు అని తెలిపెను. ఇంకనూ మానవుని మార్గంలో ఎటువంటి ఆటంకములు ఉండకూడదు అని నొక్కి వక్కాణించెను.



i. సహజ స్వేచ్ఛ (Natural Liberty)

ఒక వ్యక్తి తాను తలచిన కార్యమును ఎటువంటి ఆటంకములు లేకుండా, తన కార్యమును పూర్తి చేయుటకైన స్వాతంత్ర్యమే సహజ స్వేచ్ఛ అగును. సంపూర్ణముగా ఎటువంటి ఆటంకములులేనటువంటి, నియమ నిబంధనలులేని మరియు ఒకరు తలచిన కార్యములు చేయుటకైన స్వేచ్ఛనే సహజ స్వేచ్ఛ అంటారు.



ii. పౌర స్వేచ్ఛ (Civil Liberty)

శాసన సంబంధమైన పరిపాలనను ప్రతిబింబించునది పౌర స్వేచ్ఛ అగును. ఇది పౌర సమాజం అనుభవించు స్వేచ్ఛ, ప్రభుత్వం చేతుల్లో ఉన్నది అనుదానిని తెలియజేయును. చట్ట సంబంధమైన నియమ నిబంధనలకు లోబడి ఆ స్వేచ్ఛ అనుభవించబడుచున్నది. పౌర స్వేచ్ఛను కాపాడుటకు కావలసిన నిర్మాణాన్ని ప్రభుత్వ చట్టాలు రూపొందించుచున్నవి.

iii. రాజకీయ స్వేచ్ఛ (Political Liberty)

రాజకీయ స్వేచ్ఛ అనునది ఆ దేశ పౌరుల రాజకీయ జీవిత భాగస్వామ్యం మరియు ప్రభుత్వము యొక్క ప్రణాళికలో పాల్గొనుటయగును. అవి: ఓటు హక్కు, ఎన్నికల్లో పోటీ చేయు హక్కు, ప్రజాహిత హక్కు, ప్రభుత్వం యొక్క దోషాలను (తప్పులను) ఎత్తిచూపు హక్కు, విన్నవించు హక్కు.

iv. వ్యక్తిగత స్వేచ్ఛ (Personal Liberty)

మానవులు, తాము చేయదలచిన కార్యములను కార్యచరణం గావించు స్థితులను ఈ స్వేచ్ఛ తెలియజేయుచున్నది. పైగా ఏ ఒక్క వ్యక్తి యొక్క వ్యక్తిగత జీవితంలో ఇతరులు జోక్యం చేసుకోకుండా వుండు హక్కు. ఇది ప్రతి వ్యక్తికి దుస్తులు, ఆహారము జీవన ప్రమాణమును మెరుగుపరుచుకొనుట, వివాహము మరియు పిల్లలు విద్య మొదలగువానిలో ప్రత్యేకమైన హక్కులు ఇవ్వబడినవి. ప్రభుత్వమునకు ప్రత్యేక వ్యక్తుల వ్యవహారములలో జోక్యం చేసుకొనుట తగదు.

11th Std Political Science Telugu Medium Chapter 3.indd 48 30-03-2023 19:04:48



ఉ. ఆర్థిక సంబంధమైన స్వేచ్ఛ (Economic Liberty)

ఒకరి యొక్క రోజువారి జీవనాధారమైన ఆహారమును పొందుటకైన వ్యక్తిగత స్వేచ్ఛయే ఆర్థిక స్వేచ్ఛ అని పిలువబడును. జాతి, రంగు, తెగ మరియు లింగం మొదలగువాటికి అతీతముగా, స్వతంత్రముగా ఆదాయమును పొందుటనే ఆర్థిక స్వేచ్ఛ అంటారు.



ఒక గొర్రె మెడను కబళించి ఉన్న తోడేలును ఆ గొర్రెల కాపరి కొట్టి తరిమివేయును. దాని కొరకు ఆ గొర్రె అతనిని స్వేచ్ఛావాదిగా తలచి తన విశ్వాసమును తెలియజేయును.

అయితే ఆ తోడేలు అతనిని తన స్వేచ్ఛను భంగం కావించినవాడని అతనిపై చెడు అభిప్రాయమును పొందును. ఎందుకనగా ఆ తోడేలు మరియు గొర్రెకు స్వేచ్ఛకు సంబంధమైన ఒకే భావన కలిగియుండుట లేదు. ఈ విధముగానే ప్రస్తుతం మానవజాతికి మధ్యలో స్వేచ్ఛను గురించిన భిన్నాభిప్రాయములు కలవు.

– అబ్రహం లింకన్.

ఊ. విత్త స్వేచ్ఛ (Fiscal Liberty)

ప్రాతినిధ్య రహితమైన పన్ను విధింపు చేయరాదు. తమ పన్ను ద్వారా వచ్చు ఆదాయము ఏ విధముగా ఖర్చు చేయబడాలి? ఎవరికి ఆ ఆదాయం? అనుటలో స్పష్టత కావలెను అనునది మధ్యతరగతి వర్గం యొక్క విన్నపము.

ఎ. కుటుంబ సంబంధమైన స్వేచ్ఛ (Domestic Liberty)

స్త్రీలకు పిల్లలకు విద్యా హక్కును కల్పించుటయే కుటుంబ స్వేచ్ఛ యొక్క ప్రత్యేక అంశమగును. క్రూరముగా ప్రవర్తించుట మరియు దోచుకొనుట మొదలగు అనాగరికమైన కార్యములకు వ్యతిరేకంగా ప్రజలు రక్షించబడవలెను.

viii. జాతీయ స్వేచ్ఛ (National Liberty):



"స్వల్ప తాత్కాలిక భద్రతకుగాను, అత్యవసర స్వేచ్ఛను వదులుకొనువారు స్వేచ్ఛకుగాని భద్రతకుగాని అర్హులుకారు".

– బెంజమిన్ ఫ్రాంక్లిన్

ఒక దేశములో నెలకొనియున్న స్వేచ్ఛాయుతమైన పరిస్థితులను జాతీయ స్వేచ్ఛ అంటారు. ఒక దేశము సార్వభౌమాధికార స్థితిని పొందు సమయములో జాతీయ స్వేచ్ఛ ఉన్నది అనుకొనవచ్చును.

"స్వేచ్ఛ అనునది మానవులను ఉద్దేశించి వారివైపు వచ్చునది కాదు బదులుగా మానవులే స్వేచ్ఛను వెతుకుతూ ఉద్యమించవలయును. సంతోషముగా జీవించుటకు శ్రమించి పొందినటువంటి స్వేచ్ఛ ఒక ఆశీర్వాదమగును". – న్యూఢిల్లీ కేంద్ర సచివాలయ భవనముపై లిఖించబడినది.

ఐ. అంతర్జాతీయ స్వేచ్ఛ (International Liberty)

ప్రపంచ దేశాల మధ్య సమైక్య పాలన, అంతర్జాతీయ సహకార సంబంధాలు మరియు అంతర్జాతీయ శాంతి పెంపొందించుటయే అంతర్జాతీయ స్వేచ్ఛ అగును.

సంకేత చిహ్నము



స్వేచ్ఛా ప్రతిమకు ఒక ముఖ్య ఉద్దేశం ఉన్నది. ఇది విడుదలను గురించిన ప్రపంచ వ్యాప్త చిహ్నమగును. అమెరికా దేశ పౌరులకు విశ్వాసమును పెంపొందించునట్లును నిర్మించబడియున్నది.

11th Std Political Science Telugu Medium Chapter 3.indd 49 30-03-2023 19:04:49

స్వేచ్ఛ, సార్వభౌమాధికారం మరియు చట్టము మొదలగునవి ఏవిధముగా ఒకదానితో ఒకటి అవినాభావ సంబంధమును కలిగియున్నవి?

రాజ్యము సక్రమ పద్ధతిలో పనిచేసినపుడు మాత్రమే స్వేచ్ఛ కార్యరూపం దాల్చును. రాజ్యం శాసనములను చేయుచున్నది. సార్వభౌమాధికారముతో కూడుకొన్న రాజ్య పాలన, శాసనముల ద్వారానే వీలగును. స్వేచ్ఛ, సార్వభౌమాధికారం మరియు చట్టము మొదలగువాటికి మధ్య అవినాభావ సంబంధం కనిపించుచున్నది.

నిదర్శనా వ్యాఖ్య

"చట్టములేనిదే స్వాతంత్ర్యములేదు".

- జాన్ లాక్

చట్టము ఏ విధముగా స్వేచ్ఛను కాపాడుచున్నది?

i. చట్టము నేరస్తులను దండించి పౌరుల యొక్క హక్కులను కాపాడుచున్నది.

ii. ప్రత్యేక మానవ హక్కులను మరియు బాధ్యతలకు చట్టము హామీ కల్పించుచు, వాటిని రక్షించుచున్నది. సహ మానవులకు ఒకరు హాని కల్గించునపుడు వారి విషయంలో జోక్యం చేసుకొని విధ్వంసం చేయునపుడు ప్రభుత్వం వారిని దండించుచున్నది.

iii. స్వేచ్ఛ యొక్క రక్షకుడుగా రాజ్యాంగం ఉంటున్నది. ఇది రాజ్యము యొక్క అధికారమును నిర్దేశించుచూ ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడుతున్నది.

స్వేచ్ఛ ఏ విధముగా రక్షింపబడుచున్నది?

అ. ప్రజాస్వామ్యము (Democracy)

స్వేచ్ఛ అనునది ప్రజాస్వామ్యములో సురక్షితముగా ఉన్నది. ప్రజల యొక్క ప్రభుత్వములో ప్రజాస్వామ్యము పని చేయుచున్నది.

ఆ. రాజ్యాంగము (Constitution)

ఒక దేశము యొక్క రాజ్యాంగం నుండి మాత్రమే ప్రభుత్వం అధికారము / శాసనాధికారమును పొందుచున్నది.

ప్రజాస్వామ్యం గురించిన కవితగా భారత రాజ్యాంగ ప్రవేశిక విరాజిల్లుచున్నది. ఇది భారతదేశ సంపూర్ణ రాజ్యాంగ నిర్మాణం యొక్క ప్రాథమిక తత్వమును తనలో ఇముడ్చుకొని యున్నది. ప్రభుత్వంచే రూపొందించబడు శాసనములు, దానిచే కార్యనిర్వాహకము చేయబడు ప్రజా సంక్షేమ కార్యకలాపములు ప్రజల సంక్షేమమునకు అనువైనదా లేదా అనుదానిని పరిశీలించు గుణమును రాజ్యాంగ ప్రవేశిక కలిగియున్నది. భారత రాజ్యాంగ ఆత్మగా కూడా ఈ ప్రవేశిక భావింపపడుచున్నది.

ఈ. ప్రాథమిక హక్కులు (Fundamental Rights)

రాజ్యము యొక్క అధికారమును తెలియజేయునవి ప్రాథమిక హక్కులు. ఒక మానవుని యొక్క స్వంత వ్యవహారములలో ప్రభుత్వం యొక్క జోక్య రహిత స్థితిని ఈ హక్కులు ధృవీకరించుచున్నవి.

ప్రాథమిక హక్కులు

- i) సమానత్వపు హక్కు (14-18)
- ii) స్వేచ్ఛా హక్కు (19-22)
- iii) దోపిడి నిరోధక హక్కు (23-24)
- iv) మతపరమైన స్వేచ్ఛా హక్కు (25-28)
- v) సంస్కృతి మరియు విద్యా హక్కు (29-30)
- vi) రాజ్యాంగ పరిహారపు హక్కు (32-35)



iv. అధికార వికేంద్రీకరణ (Decentralization of powers)

స్వేచ్ఛను రక్షించుట కొరకు అధికార వికేంద్రీకరణ ఆవశ్యకము అగుచున్నది. అధికారంలో కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాంగముల మధ్య

11th Std Political Science Telugu Medium Chapter 3.indd 50 30-03-2023 19:04:49

అధికార వికేంద్రీకరణ జరుగు పక్షములో పరిపాలనా నిర్వహణ చాకచక్యముగా పని చేయుటకు వీలగును.

v. స్వతంత్రమైన న్యాయశాఖ (Independent Judiciary)

న్యాయశాఖపైనే స్వేచ్ఛా సంరక్షణ ఆధారపడియున్నది. ఇది కార్యనిర్వహక శాఖ యొక్క జోక్యరహితముగా ఉండవలెను. కమ్యూనిజం మరియు నియంతృత్వం ఆచరణలో గల దేశాలలోని ప్రజలకు ప్రాథమిక హక్కులు ఇవ్వబడినప్పటికీ అచ్చటి న్యాయశాఖ స్వతంత్రముగా ఉండదు. దానిపై కార్యనిర్వాహక శాఖ ప్రభావము ఉండును. ఇటువంటి దేశములలో ప్రాథమిక హక్కుల సంరక్షణ, స్వేచ్ఛ మరియు రాజ్యాంగ పాలన అసాధ్యముగా ఉండును.

స్వతంత్రమైన న్యాయశాఖ (INDEPENDENT JUDICIARY)

భారత రాజ్యాంగం, న్యాయశాఖ స్వతంత్రముగా పని చేయుటకు కావలసిన ముఖ్యమైన రాజ్యాంగ లక్షణములను ఏర్పరిచియున్నది. ఎందువలననగా స్వతంత్రముగా పని చేయు న్యాయశాఖయే ప్రజల యొక్క హక్కులను, స్వేచ్ఛను, రాజ్యాంగంపైయున్న నమ్మకమును కాపాడుచున్నది.

i. న్యాయాధిపతుల నియామకమునకు నిష్పక్షపాత ధోరణి అనుసరించబడుచున్నది.

ii. న్యాయాధిపతులకు, ఉన్నత అర్హతలను నిర్ణయించబడినది.

iii. సర్వోన్నత న్యాయస్థాన న్యాయాధిపతుల పదవీ విరమణ వయస్సు 65 సంవత్సరములుగా నిర్ణయింపబడియున్నది. ఉన్నత న్యాయస్థాన న్యాయాధిపతుల పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరములుగా నిర్ణయింపబడియున్నది.

ఉ. ఆర్థికపరమైన భద్రత (Economic Security)

స్వేచ్ఛ యొక్క నిబంధనగా ఆర్థికపరమైన స్వేచ్ఛ యున్నది. "పేద మరియు ధనవంతులు, విద్యావంతులు మరియు నిరక్షరాస్యులు అను భేదము సమాజములో ఉన్నంతవరకు యజమాని మరియు శ్రామికుడు అను సంబంధము కొనసాగును".

- లాస్కి

ఊ. చట్టము యొక్క పాలన (Rule of Law)

చట్టము యొక్క పాలన అనునది ఇంగ్లాండు, అమెరికా, ఇండియా మొదలగు దేశములలో ఆచరణలో ఉన్నది. జాతి, మత, రంగు మరియు విశ్వాసము మొదలగువానిలో భేదము లేనటువంటి సమానమైన ప్రభుత్వమే చట్టము యొక్క పాలన అగును. చట్టం దృష్టిలో అందరూ సమానమే. నేర కృత్యాలలో పాల్గొన్నప్పుడు దండనకు (శిక్ష) అర్హులుగా ఉన్నటువంటి స్థితి అందరికీ ఏర్పడుతున్నది.

ఎ. రాజకీయ పరిజ్ఞానం మరియు శాశ్వత పర్యవేక్షణ (Political education and eternal vigilance)

స్వేచ్ఛను శాశ్వతముగా రక్షించుటకు వీలగును. విద్యా జ్ఞానము పొందిన వారు సంపూర్ణముగా తమ హక్కులను మరియు బాధ్యతలను గురించి తెలుసుకొందురు. శాశ్వత పర్యవేక్షణ ఉన్నప్పుడు మాత్రమే ప్రజల నేరములను గమనించుటకు, కనుగొనుటకు వీలగును. ప్రభుత్వము తన అధికార హద్దును అతిక్రమించి ప్రజల యొక్క వ్యక్తిగత జీవితంలో జోక్యము చేసుకొనునప్పుడు ప్రభుత్వమునకు వ్యతిరేకముగా ప్రజలు పోరాటము చేయుదురు.

11th Std Political Science Telugu Medium Chapter 3.indd 51 30-03-2023 19:04:49

పదకోశము



సార్వభౌమాధికారం (Sovereignty): ఇది సర్వోన్నత శక్తి మరియు విభజింపబడలేనిది.

సార్వత్రిక ఓటుహక్కు:: లింగం, కులం, రంగు, మతం, ఆస్తి, మరియు ఇతర విభజన కారకాలలో మార్పులేకుండా ఇవ్వబడు ఓటు హక్కు.

శాసనాలు (Statutes): ఒక దేశం యొక్క శాసనసభలో ఆమోదించబడిన వ్రాతపూర్వక చట్టం. తగిన చర్చ జరిగిన తరువాత పార్లమెంటరీ చట్టాల్లో కూడా చేర్చబడును.

న్యాయం (Justice): అన్ని రకాల వివక్షలతో సంబంధం లేకుండా నిర్వహించాల్సిన ప్రధాన దృగ్విషయం న్యాయం.

ప్రాకృతిక వ్యవస్థ: ప్రభుత్వం మరియు సమాజం యొక్క వ్యవస్థీకృత రూపంలేని పురాతన దశ.

డి- జ్యూర్: చట్టం ప్రకారం

డి-ఫాక్టో: నిజంగా మరియు నిర్దిష్టంగా పాలించే వ్యక్తి.

మూల్యాంకనము



ZL4B1

I సరియైన సమాధానము ఎన్నుకొనుము

1. సార్వభౌమాధికారము యొక్క పితామహుడని ఎవరిని పిలుస్తారు?

అ) బోడిన్ ఆ) ఆస్టిన్ ఇ) ప్లాటో ఈ) అరిస్టాటిల్

2. ఏకరూప సార్వభౌమ సిద్ధాంతము ఇతనిచే రూపొందించబడెను.

అ) ఆస్టిన్ ఆ) హెగెల్ ఇ) మెరియమ్ ఈ) విలోకలై

3. ప్రజాస్వామ్యంలో సార్వభౌమాధికారం వీరి చేతిలోయుండును.

అ) రాజ్యము ఆ) ప్రభుత్వము ఇ) ప్రజలు ఈ) ప్రసార మాధ్యమాలు

4. ద్వంద్వ పౌరసత్వం ఏ దేశంలో కలదు?

అ) అమెరికా ఆ) చైనా ఇ) జపాన్ ఈ) ఆస్ట్రేలియా

5. "సార్వభౌమాధికారం అనునది ప్రజాభిప్రాయ పుట్టినిల్లు". అని పేర్కొనినవారు ఎవరు?

అ) రూసో ఆ) T.H. గ్రీన్ ఇ) ఆస్టిన్ ఈ) బోడిన్

6. స్వతంత్రము (On Liberty) అను గ్రంథమును రచించినదెవరు?

అ) J.S.మిల్ ఆ) లాక్ ఇ) రూసో ఈ) బోడిన్

7. చట్టపరమైన పాలన అనుదాని ముఖ్య ఉద్దేశం నిర్ధారించునది ఏది?

అ) పత్రికా స్వేచ్ఛ ఆ) పౌర స్వేచ్ఛ ఇ) స్వతంత్ర న్యాయశాఖ ఈ) ఇవన్నియు

8. భారతదేశ రాజ్యాంగంలో ఉన్న ప్రాథమిక హక్కులు ఏ దేశం నుంచి తీసుకోబడినవి?

అ) అమెరికా ఆ) ఫ్రాన్స్ ఇ) బ్రిటన్ ఈ) రష్యా

9. "దాస్ కాపిటల్" పుస్తక రచయిత ఎవరు?

అ) మార్క్స్ ఆ) క్రోపోట్కిన్ ఇ) ఒవెన్ ఈ) నేతాజి

11th Std Political Science Telugu Medium Chapter 3.indd 52 30-03-2023 19:04:49

II క్రింది ప్రశ్నలకు చాలా క్లుప్తంగా జవాబులిమ్ము.

1. సార్వభౌమాధికారమును నిర్వచించుము.
2. సార్వభౌమాధికారములోని రకాలు ఏవి?
3. జాతి వివక్షత గురించి ఒక జ్ఞాపిక వ్రాయుము.

III క్రింది ప్రశ్నలకు సంక్షిప్తముగా సమాధానములిమ్ము

1. నిషేధాత్మక స్వేచ్ఛను గురించి ఒక జ్ఞాపికను వ్రాయుము.
2. అరాజకత్వము అనగానేమి?
3. కుల వివక్షతను వివరించుము.
4. మానవ హక్కులు అనగానేమి?

IV క్రింది ప్రశ్నలకు విపులంగా జవాబులిమ్ము

1. సార్వభౌమాధికార లక్షణములు మరియు ప్రత్యేకాంశములను వివరించుము.
2. స్వేచ్ఛా ఉల్లంఘనకు కారణములను వివరించుము.
3. భారత రాజ్యాంగంలోని సమానత్వం గురించి వివరించుము.

పరిశీలనా గ్రంథాలు :-

1. Agarwal .R.C, Political theory (Principles of Political science), Chand & company, New Delhi, 2005.
2. Rajeev Bhargava & Ashok Acharya (Ed), Political theory: An Introduction , Thomson press, New Delhi, 2016.

అదనపు అధ్యయన గ్రంథములు

1. Heywood, Andrew: Political I dealogies: An Introduction, London, Macmillan, New York 2003.
2. Bakshi, P. Constitution of India, New Delhi, 1990.
3. Basu,Durga.Das: Introduction to the constitution of India, New Delhi, 1997.

11th Std Political Science Telugu Medium Chapter 3.indd 53 30-03-2023 19:04:49

అధ్యాయము 4

రాజనీతి శాస్త్ర ప్రాథమిక భావనలు భాగం-II
(Basic Concepts of Political Science Part-II)



E4L23

4.1 చట్టం

4.1.1 పరిచయం

ఒక రాజ్యానికి సార్వభౌమత్వం ద్వారా అందించబడిన శాసనాలు మరియు నియమ నిబంధనల యొక్క చిరానుభవ హక్కులే చట్టం. 'చట్టం అనునది సార్వభౌమత్వం యొక్క ఆదేశం' అని బోడిన్ పేర్కొనెను. అదేవిధంగా 'చట్టం లేకపోతే మనిషి ఒక మృగంలా ప్రవర్తిస్తాడు' అని అరిస్టాటిల్ పేర్కొనెను. సాంఘిక పరిరక్షణకు మరియు దేశ ప్రగతిని కాపాడుటకు ప్రపంచవ్యాప్తంగా చట్టం ఒక అంతర్గత అంగంగా పనిచేస్తున్నది. అధికారాలతోపాటు కొన్ని పరిమితులు ఉండుట వలన, చట్టం యొక్క అతీత అధికారంతోనే సమాజాన్ని క్రమబద్ధీకరించుటకు వీలుకాదు. చట్టం నేరస్థులకు క్రూరపాలకుడు మరియు పౌరులకు ఒక సంరక్షకుడు.

ప్రపంచంలో కొన్ని ప్రాంతాలలో చట్టం ఎందుకు సరళంగా మరికొన్ని ప్రాంతాలలో అతి కఠినంగా ఉంటుందనే దానిపై ఎడతెగని చర్చ జరుగుతూనే ఉంటుంది. సరళత్వం మరియు కఠినత్వం అనెడి చట్టం యొక్క ప్రశ్న దాని విధుల ద్వారా నిర్ధారించబడును. ప్రత్యేకించి ఇందులో శిక్ష ఉంటుంది. ఉదాహరణకు ప్రజాస్వామ్య దేశంలో చట్టం ఒక నిరంకుశ రాజ్య చట్టం కంటే చాలా భిన్నంగా ఉంటుంది మరియు చట్టం దాని పౌరుల స్వేచ్ఛను ఎలా ఒసగుచున్నది అనేది ఆందోళన కలిగిస్తుంది. చట్టాన్ని అమలు చేయుట చాలా కష్టతరమైనది. చట్టం గురించి అజ్ఞానం ప్రపంచంలో ఎక్కడా క్షమార్హం కాదు. అందువల్ల మన రాజ్యాంగం ద్వారా మంజూరు చేయబడిన ప్రాథమిక నియమాలు మరియు నిబంధనలను అర్థం చేసుకోవడానికి యువ మనస్సులకు చట్టం అనే భావనను పరిచయం చేయడం సముచితం.

అభ్యసన లక్ష్యాలు

- చట్టము యొక్క సారాంశాన్ని అర్థం చేసుకోవడం ద్వారా విద్యార్థులను న్యాయ సంబంధమైన ఆలోచనలకు దగ్గర చేస్తుంది.
- చట్టం యొక్క వర్గీకరణ విద్యార్థులకు వివిధ రకాల చట్టాలు మరియు వాటి సాంఘిక ప్రయోజనాలను తెలుసుకోవడానికి సహాయపడుతుంది.
- చట్టం యొక్క మూలంపై విస్తృత అవగాహనను ఇస్తుంది.
- రాజ్యం, చట్టం మరియు నైతికత మధ్య పరస్పర సంబంధమును గొప్పగా వివరిస్తుంది. అవి రాజ్యాంగ చట్టము ద్వారా సమాజానికి ఎంత బాగా దగ్గరయ్యాయో అర్థం చేసుకోవడానికి అవకాశం కల్పిస్తుంది.

4.1.2 చట్టం యొక్క అర్థం (Meaning of Law)

'లా' అనే ఆంగ్ల పదము పాత ట్యూటోనిక్ రూట్ 'లాగ్' అనే పదము నుండి ఉద్భవించింది. 'లాగ్' అంటే స్థిరంగా లేదా సమానంగా ఉండే విషయం. చట్టం లేని జీవితం గందరగోళంగా మరియు అస్తవ్యస్తంగా ఉంటుంది. ఇది వాస్తవానికి జీవితాన్ని నియంత్రిస్తుంది. చట్టం అనే పదం 'ఏకరీతి'ని సూచించడానికి ఉపయోగపడుతుంది. చట్టాలు రెండు రకాలు ఉన్నాయి. అవి: భౌతికచట్టం మరియు మానవ చట్టం. భౌతిక చట్టం ప్రకృతిని నియంత్రిస్తుంది. మానవ చట్టం మానవ జీవితాన్ని నియంత్రిస్తుంది. రాజకీయ శాస్త్రంలో చట్టం

11th Std Political Science Telugu Medium Chapter 4.indd 54 27-07-2022 16:15:53

అనే పదం మానవ చర్యకు మార్గనిర్దేశం చేసెడి నియమాలను సూచిస్తుంది. రాజ్య పనితీరు చట్టం ద్వారా జరుగుతుంది. ప్రభుత్వం చట్టం ద్వారా రాజ్య సంకల్పాన్ని వివరిస్తుంది.

❖ **న్యాయానికి సంబంధించిన చట్టం**

- సమాజంలో న్యాయం సాధించడమే లక్ష్యం.
- న్యాయం? ఇది ఒప్పు మరియు తప్పు, నిష్పక్షపాతం మరియు సమానత్వం మొదలగువాటిని నిర్ధారించెడి అమూర్త భావన.
- నిర్ధిష్ట పరిస్థితులలో సరైనది, సరికానిది అనుటను నిర్ధారించునది.

చట్టంపై వీక్షణలు

- జాన్ ఆస్టిన్ ప్రకారం 'చట్టం సార్వభౌమ ఆదేశం'.
- సాల్మండ్ ప్రకారం 'న్యాయ పరిపాలనలో రాజ్యం గుర్తించి, అన్వయింపజేయు నియమనిబంధనల సమాహారమే చట్టం'.

చట్టము యొక్క ప్రయోజనాలు ఏమిటి?

- ప్రాథమిక మానవ హక్కులను రక్షించడం.
- నిష్పాక్షికతను ప్రోత్సహించడం.
- వివాదాలను పరిష్కరించడంలో సహాయపడటం.
- న్యాయాన్ని ప్రోత్సహించడం.
- క్రమాన్ని మరియు స్థిరత్వాన్ని ప్రోత్సహించడం.
- కావాల్సిన సామాజిక మరియు ఆర్థిక ప్రవర్తనను ప్రోత్సహించడం.
- మెజారిటీ అభీష్టానికి ప్రాతినిధ్యం వహించడం.
- అల్పసంఖ్యాకుల హక్కులను పరిరక్షించడం.

4.1.3 చట్టాల వర్గీకరణ

i. వ్యక్తిగత చట్టాలు (Private laws)

పౌరుల సంబంధాలు మరియు పరస్పర సంబంధాల నిబద్ధత (క్రమబద్ధీకరణ) వ్యక్తిగత చట్టాల ద్వారా నిర్ణయించబడతాయి.

నిదర్శన వ్యాఖ్య

వ్యక్తిగత చట్టాలలో సంబంధిత పార్టీలు పైన వ్యక్తిగత వ్యక్తులు మరియు రాజ్యపాలకుల మధ్య నిష్పక్షపాత మధ్యవర్తిత్వం ఉంటుంది. - **హోలండ్**

ii. ప్రజా చట్టాలు (Public laws)

రాజ్యముతో పౌరుల సంబంధాన్ని నిర్ణయించే చట్టాలు ప్రజా చట్టాలు. ప్రజా చట్టం రాజ్యాన్ని మధ్యవర్తిగా పరిగణిస్తుంది. అలాగే దానిపై ఆసక్తి ఉన్న పార్టీలలో ఒకటిగా గుర్తిస్తుంది.

iii. రాజ్యాంగ చట్టాలు (Constitutional laws)

ఒక రాజ్యం స్వయంగా నిర్వర్తించాల్సిన ప్రాథమిక నియమాలను రాజ్యాంగ చట్టాలు అందిస్తాయి. ప్రభుత్వ విధులను వివరించే మరియు నియంత్రించే చట్టాలను రాజ్యాంగ చట్టాలుగా పిలుస్తారు. ఉదాహరణకు రాష్ట్రపతి ఎన్నిక, సుప్రీంకోర్టు అధికారాలు మరియు విధులు, గవర్నర్ నియామక పద్ధతి మరియు రాజ్యాంగ వ్యవహారాలు మొదలగునవి.

iv. శాసన చట్టాలు (Statute Laws)

శాసన చట్టాలు శాసనసభ లేదా పార్లమెంటు ద్వారా రూపొందించబడిన చట్టాలు. చాలా దేశాలలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ప్రజాదరణ పొందింది. ప్రజాస్వామ్య ప్రభుత్వ చట్టాలు ఆయా దేశాలలోని పార్లమెంటు ద్వారా రూపొందించబడ్డాయి.

v. శాసనాలు (Ordinances)

శాసనాలు సాధారణంగా రాష్ట్ర చట్టం ప్రకారం ప్రభుత్వ కార్యనిర్వాహక శాఖ ద్వారా జారీ చేయబడతాయి. శాసనాలు స్వాభావికంగా తాత్కాలికమైనవి. మరియు శాసన నిర్మాణశాఖ లేనప్పుడు రాష్ట్రపతి శాసనాలను జారీ చేస్తారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు.

vi. సాధారణ చట్టాలు (Common Laws)

సాధారణ చట్టాలు ఆచారాలపై ఆధారపడి ఉంటాయి. కానీ, శాసన (విధాన) చట్టాలవలే వంటివి న్యాయస్థానాలచే అమలు చేయబడతాయి. సాధారణ చట్టాలు ఇంగ్లాండులో ప్రాచుర్యం పొందాయి.

11th Std Political Science Telugu Medium Chapter 4.indd 55 27-07-2022 16:15:54

vii. పరిపాలనా చట్టాలు (Administrative Laws)

ప్రభుత్వ ఉద్యోగుల విధులు మరియు బాధ్యతలు పరిపాలనా చట్టం ద్వారా వివరించబడుతాయి మరియు నిర్వహించబడుతాయి. ఇది వ్యక్తిగత వ్యక్తుల నుండి చట్టం మరియు పాలనా ప్రక్రియలను వేరుచేయడానికి ప్రభుత్వ అధికారులను అనుమతిస్తాయి. ఈ చట్టాలు ప్రభుత్వ అధికారుల ప్రత్యేక అధికారాలను అర్థం చేసుకొనే ప్రయత్నం చేస్తాయి. పౌరుడు మరియు ప్రభుత్వ ఉద్యోగి మధ్య ఏదైనా వివాదం తలెత్తినప్పుడు పరిపాలనా న్యాయస్థానం పరిపాలన చట్టాలతో సమస్యను పరిష్కరిస్తుంది.



viii. అంతర్జాతీయ చట్టాలు (International Laws)

అంతర్జాతీయంగా నాగరికత కల్గిన దేశాలు ఇతర దేశాలతో వ్యవహరించాల్సిన తీరు, సంబంధాలను వివరించెడి, నియంత్రించెడి నియమాలను "అంతర్జాతీయ చట్టాలు" అంటారు. అంతర్జాతీయ సంబంధాలను నియంత్రించే చట్టబద్ధమైన చట్టాలు ఏవీ లేవు. అయితే, ప్రజాభిప్రాయం మరియు ఐక్యరాజ్యసమితి నియమాల ద్వారా ఏ దేశమైనా సార్వభౌమ హోదాను ఆస్వాదించడానికి అవకాశాలున్నాయి. అదేవిధంగా సముద్ర చట్టంలో అంతర్జాతీయ సరిహద్దులు ఉన్నాయి. ఇతర దేశాల విమానాలను సంబంధిత దేశాల అనుమతితో ప్రయాణించాలని ఆదేశం చేసే వాయు చట్టం కూడా ఉంది.

4.1.4 చట్టం యొక్క మూలాలు (The sources of Law)

i. ఆచారాలు (Customs)

చట్టాలను రూపొందించడంలో ఆచార సాంప్రదాయాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. సాంప్రదాయాల నుండి వచ్చిన చాలా చట్టాలు తర్వాత రాజ్యంచే గుర్తించబడతాయి. దేశం నిజంగా దేశ ఆచారాలను విస్మరించదు. ఉదాహరణకు ఇంగ్లాండు యొక్క సాధారణ చట్టం ప్రధానంగా ఆచారాల నుండి ఉద్భవించింది.



ఉదాహరణకు భారతదేశములోని తమిళులు కోడెగిత్తలను లొంగదీసెడి క్రీడా సంస్కృతి ఫలితంగా 2017లో జల్లికట్టు చట్టం రూపొందించబడింది. (2017 జల్లికట్టు చట్టం గురించి మరింత సమాచారం కోసం బాక్స్ చూడండి.)

కృత్యము

అలంగానల్లూరు కోడెగిత్తల లొంగదీత క్రీడలు

ఈ చిత్రం మధురై జిల్లాలోని అలంగానల్లూరులో ప్రసిద్ధి చెందిన 'జల్లికట్టు' అని పిలవబడే తమిళ సంస్కృతికి చెందిన కోడెగిత్తల లొంగదీత క్రీడలోనిది. సాధారణంగా తమిళనాడులో సంక్రాంతి పండుగతో పాటు జనవరి నెలలో నిర్వహించే కోడెగిత్తల

11th Std Political Science Telugu Medium Chapter 4.indd 56 27-07-2022 16:15:54

లొంగదీత క్రీడకు అలంగానల్లూరు పర్యాయపదంగా ఉంటుంది. మనదేశంలో ప్రతి సమాజానికి స్వేచ్ఛ మరియు స్వతంత్రంగా జీవించే హక్కు, వారి సంస్కృతిసాంప్రదాయాలను కొనసాగించే హక్కు ఉంది. కానీ, ఈ జల్లికట్టు విషయంలో సాంస్కృతిక హక్కులు మరియు జంతువుల హక్కుల మధ్య గొడవ జరుగుతుంది.



భారత రాజ్యాంగం ప్రకరణ 29(1) ప్రకారం విద్య మరియు సాంస్కృతిక హక్కులను పరిరక్షించే భాగము III కింద హామీ ఇవ్వబడిన ప్రాథమిక హక్కు.

2014 వ సం॥ అత్యున్నత న్యాయస్థానం యొక్క తీర్పు ప్రకారం జంతువులు జీవించే ప్రాథమిక హక్కును కలిగి ఉంటాయి. (రాజ్యాంగంలోని ప్రకరణ 21 ప్రకారం) ఈ వైరుధ్యాలు ఈ క్రీడను అధికారీకరించడంలో అనేక చర్చోపచర్చలకు దారితీశాయి.

ii. మతం (Religion)

ఆదిమ సమాజాలు ఆచరించిన మతం కొంతకాలం తరువాత రాజ్య చట్టాలను అభివృద్ధి చేయడంలో నిర్ణయాత్మక పాత్ర పోషించింది. పలు దేశాలలోని చట్టానికి మతం ఆధారం. హిందూ చట్ట మూలాలు మనుస్మృతిలో గుర్తించబడినది. మహమ్మదీయ చట్టం యొక్క మూలం షరియత్ చట్టంలో కనుగొనబడింది. దైవిక చట్టం అనేది దేవుని నుండి మనిషి ద్వారా వెలువడిన చట్టం. దైవిక చట్టానికి దేవుడు అంతిమ మూలం. పది ఆజ్ఞలు అనునవి సర్వశక్తివంతుడైన ప్రభువు తన ప్రజలకు ఇచ్చిన మొదటి చట్టం మరియు క్రైస్తవుల చట్టానికి ఆధారంగా పరిగణించబడుతుంది.

iii. న్యాయనిర్ణయాలు (Judicial decisions)

చట్టాన్ని అర్థం చేసుకోవడం మరియు న్యాయం ప్రకటించడం న్యాయవ్యవస్థ యొక్క విధి. దీని ప్రధాన విధి కొత్త చట్టాలను సృష్టించడం. ఈ చట్టాలు రాజ్యం ద్వారా గుర్తించబడతాయి. న్యాయనిర్ణయాలు చట్టానికి మరొక మూలం అయినాయి. కొన్ని సందర్భాలలో హైకోర్టు మరియు సుప్రీంకోర్టు తీర్పులు చట్టాలుగా పరిగణింపబడుతాయి.

iv. సమత్వం (Equity)

చట్టాలు అస్పష్టంగా ఉన్నప్పుడు మరియు సరిపడకపోతే సమత్వ సూత్రాలు వర్తిస్తాయి. విచక్షణా జ్ఞానం మరియు నిజాయితీ ప్రకారం కేసులు నిర్ణయించబడుతాయి. ఆంగ్ల చట్టంలో సమత్వం అంటే వాస్తవానికి న్యాయస్థానం ద్వారా మాత్రమే అమలు చేయబడిన నియమాలు.

v. శాస్త్రీయ వ్యాఖ్యానాలు (Scientific commentaries)

చట్టానికి మరొక మూలంగా శాస్త్రీయ వ్యాఖ్యానాలు పరిగణించబడును. ఈ వ్యాఖ్యానాలు మొదటగా వాదనగా మాత్రమే స్వీకరించబడును. తరువాత దాని అధికారం న్యాయనిర్ణయం కంటే అధికమైనదిగా గుర్తించబడింది.

"నిపుణుల అభిప్రాయాలు తరచుగా సరైన చట్టంగా అంగీకరించబడినవి. ఉదాహరణకు ఇంగ్లాండులో కోక్ మరియు బ్లాక్‌స్టోన్ అభిప్రాయాలు, అమెరికాలో స్టోరీ మరియు కెంట్ అభిప్రాయాలు, భారతదేశంలో విజ్ఞేశ్వర మరియు అపారార్క మొదలగువారి వ్యాఖ్యానాలను పేర్కొనవచ్చును".

- ఎ. అప్పాదురై

vi. శాసనసభ (Legislature)

ఆధునిక కాలంలో చాలా చట్టాలు శాసనసభ ద్వారా రూపొందించబడ్డాయి మరియు ఇది చట్టానికి అత్యంత ముఖ్యమైన మూలం. ఇతర రాజ్యాంగాలలోని అత్యుత్తమ నిబంధనలు అనుకరించి తెచ్చుకొని, వాటిని మన దేశంలో అత్యుత్తమముగా అందుబాటులో ఉండేలా చేయడానికి భారత రాజ్యాంగం ఒక ఉత్తమమైన ఉదాహరణ.

11th Std Political Science Telugu Medium Chapter 4.indd 57 27-07-2022 16:15:54

భారత రాజ్యాంగం యొక్క ఆధారాలు (Sources Of The Indian Constitution)

i) **భారత ప్రభుత్వ చట్టం 1935**

ii) **ఇంగ్లాండు రాజ్యాంగం**

iii) **అమెరికా రాజ్యాంగం**

4.1.5 చట్టం రాజ్యానికి మరియు నైతికతకు ఎలా సంబంధం కలిగి ఉంది?

చట్టం మరియు నైతికత ఒకదానికొకటి సమానంగా పరిగణించబడును. నైతికత తన పౌరులకు నియమనిబంధనలను బోధించును. అదేవిధంగా రాజ్యం రూపొందించిన చట్టాలు కూడా అదే లక్ష్యాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

> వైయక్తిక క్రమశిక్షణకు సమానంగా కొనసాగు ప్రభుత్వం ఉత్తమ ప్రభుత్వం. రాజకీయ అంగములలో ఏదైనా భాగం రాజకీయంగా బాధపడుతుంటే మొత్తం శరీరం బాధపడుతుంది.
>
> -ప్లేటో

చెడ్డ రాజ్యంలో చెడ్డ పౌరులు ఉంటారు. మరియు మంచి రాజ్యంలో మంచి పౌరులు ఉంటారు. కాబట్టి నైతికంగా ఉత్తమ ప్రమాణాలు పాటించడం రాజ్యం యొక్క ఏకైక విధి.

నిదర్శన వ్యాఖ్య

నైతికత నైతిక విధులకు సంబంధించినది అయితే, రాజ్య చట్టాలు చట్టపరమైన విధులకు సంబంధించినవి.

చట్టం మరియు నైతికత మధ్య వ్యత్యాసం (Distinction between Law and Morality)

- చట్టాలు ప్రభుత్వం ద్వారా అమలు చేయబడతాయి. చట్ట ఆదేశాలను పాటించని వారిని ఆ ప్రభుత్వం శిక్షించే అవకాశం వుంది.
- నైతిక సూత్రాలను పాటించని ఒక వ్యక్తికి ఇవ్వాల్సిన తీవ్రమైన శిక్ష సామాజిక బహిష్కరణ.
- నైతికత మనిషి యొక్క అంతర్గత మరియు బాహ్య వ్యవహారాలకు సంబంధించినది. అయితే చట్టం మనిషి యొక్క బాహ్య వ్యవహారాలకు మాత్రమే సంబంధించినది. అందువల్ల బాహ్య చర్యల ద్వారా చట్టాలను ఉల్లంఘించిన వ్యక్తులను మాత్రమే చట్టం శిక్షిస్తుంది.

ప్రజాభిప్రాయం: ప్రజా సంక్షేమం కొరకైన ప్రజల అభిప్రాయం.

నైతిక చట్టం అంటే ఏమిటి? (What is Moral law?)

మద్యపానం మత్తుమందు సేవించుట, జూదం, దొంగతనం, దౌర్జన్యం మరియు హత్య వంటి అమానుష చర్యలను నిరోధించెడి ఉద్దేశంతో రూపొందించిన చట్టాలు నైతిక చట్టాలు. నైతికతపై ఆధారపడిన చట్టాలు శాశ్వతంగా ఉంటాయి.

4.1.6 చట్టం మరియు ప్రజాభిప్రాయం ఒకదానితో ఒకటి ఎలా సంబంధం కలిగి ఉన్నాయి?

ప్రజాస్వామ్య పాలనలో, ప్రజాస్వామ్య శక్తి అనునది ప్రజా ప్రతినిధులను ఎన్నుకొనే సాధనలో పాల్గొనడంలో ఉంది. చట్టాల రూపకల్పనలో ప్రజలు ప్రత్యక్షంగా పాల్గొనలేరు. అయినప్పటికీ వారు తమ ప్రతినిధులను శాసనసభకు ఎన్నుకోవచ్చు. ఎన్నికైన సంఘం ప్రజా సంకల్పానికి ప్రాతినిధ్యం వహిస్తుందని భావిస్తున్నారు.

> ఆధునిక రాజ్యం అనునది నైతికత, మతం మరియు సహజ చట్టపు సైద్ధాంతికం ఆధారంగా తన ఉనికిని చాటుకొనును. అదే సమయములో స్వీయసంరక్షణ కొరకు ప్రభుత్వము వీటిలో ఏదైనా ఒకటి లేదా అన్నింటినీ ఉల్లంఘించడానికి సిద్ధంగా ఉంటుంది.
>
> 
>
> జే.ఎం. కోయిజి

ప్రజాస్వామ్యంలో చట్టాలు ప్రజాభిప్రాయ మద్దతు ఆధారంగా మాత్రమే రూపొందించబడ్డాయి. ప్రజలు తమ అభిప్రాయం లేదా ఆగ్రహం వ్యక్తం

11th Std Political Science Telugu Medium Chapter 4.indd 58 27-07-2022 16:15:54

చేయడానికి శాంతియుత ప్రదర్శనలు చేస్తారు. ప్రజా సంక్షేమం మరియు సామాజిక పురోగతి అనునవి ప్రజాభిప్రాయం యొక్క ప్రాథమిక పరిగణనలు.

నిదర్శన వ్యాఖ్య



శాంతి భద్రతలు, న్యాయమును చాటుటకు చట్టాలు ఉనికిలో ఉన్నవి. ఇవి విఫలమైనప్పుడు సామాజిక పురోగతిని నిరోధించే అవరోధాలుగా మారును.

మార్టిన్ లూథర్ కింగ్, జూనియర్

4.2 పౌరసత్వము (CITIZENSHIP)

4.2.1 పరిచయం

రాజకీయ సిద్ధాంతంలో పౌరసత్వం అంటే చట్టపరమైన హోదా మాత్రమే కాదు, పాలకులు రాజకీయ ప్రక్రియలో పూర్తి మరియు సమాన భాగస్వామ్యాన్ని ప్రజలందరికి అందించడమే. ప్రజాస్వామ్యం మరియు పౌరసత్వం ఎల్లప్పుడు ఒకే దిశగా పయనించును. పౌరసత్వం వ్యక్తి యొక్క లక్షణాలపై దృష్టి పెడుతుంది. పౌరులు ఒక దేశం నుండి మరొక దేశానికి భిన్నమైన హక్కులను కలిగి ఉంటారు.

పౌరులు ఒక దేశంలో జన్మించడం ద్వారా సహజంగా పౌరసత్వం పొందుతారు.

పుట్టిన ప్రదేశం, కుటుంబ వంశం మరియు సంస్కృతి ఆధారంగా పౌరసత్వం లభించునని అరిస్టాటిల్ పౌరసత్వాన్ని నిర్వచించాడు.

4.2.2 పౌరసత్వం మరియు నగర రాజ్యం (Citizenship and the City-state):

ప్రాచీన గ్రీకు మరియు రోమన్ గణతంత్ర దేశాలలో పౌరసత్వం ఒక ముఖ్యమైన అంశం. కానీ, ఈ అంశాలు భూస్వామ్య వ్యవస్థ కాలం నుండి అదృశ్యమయ్యాయి. తర్వాత పునరుజ్జీవనోద్యమ సమయంలో మానవవాదం యొక్క ఆశించదగిన అంశంగా పౌరసత్వం పునరుద్ధరించబడింది. పురాతన ఏథేన్స్ సమయములో మాత్రమే పౌరసత్వం విధుల భాగస్వామ్యంగా పరిగణించబడింది.

4.2.3 మార్షల్ విశ్లేషణ (*Marshall's* Analysis)

మార్షల్ ప్రకారం, ఒక ఉదార: సామాజిక ప్రజాస్వామ్యవాది పెట్టుబడిదారీ సందర్భంలో పౌరసత్వాన్ని సామాజిక తరగతికి అనుసంధానిస్తారు. పౌరసత్వం మూడు ముఖ్యమైన విభాగాలను కలిగి

మీకు తెలుసా?

తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల సంరక్షణ మరియు సంక్షేమ చట్టం 2007లో వృద్ధులైన తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల నిర్వహణకుగాను ఆమోదించబడింది.

ఈ చట్టం ప్రకారం

- ఈ చట్టం త్వరితగతిన మరియు సమర్థవంతంగా సహాయం అందించడానికి నిర్వహణ న్యాయస్థానాన్ని వృద్ధులకు ఏర్పాటు చేసింది.
- ఈ చట్టం ప్రకారం పరామర్శ అనునది "ఆహారం, దుస్తులు, నివాసం మరియు వైద్య సహాయం మరియు చికిత్స అందించుటను" సూచించును.
- ఈ చట్టం కింద సహాయం పొందగోరు వ్యక్తులు తమ సొంత సంపాదన మరియు ఆస్తి ద్వారా తమను తాము కాపాడుకోలేని వారిగా ఉండవలెను.
- గరిష్టంగా 10,000/- నిర్వహణ భత్యం చెల్లించాలని చట్టం నిర్దేశిస్తుంది. నిర్వహణ మొత్తం హక్కుదారు యొక్క అవసరాల ద్వారా నిర్ణయించబడుతుంది.
- నిర్వాహక ఖర్చులు పొందగోరు తల్లిదండ్రులు లేదా వయోవృద్ధులు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నిర్వహణాధికారి ద్వారా ఈ సేవలను పొందవచ్చు. చట్టం ప్రకారం న్యాయవాదులు ఈ న్యాయస్థానంలో వాదించడానికి అనుమతి లేదు.
- వయోవృద్ధుల సంరక్షణకు బాధ్యత వహించినవారు ఉద్దేశపూర్వకంగా వీరిని వదిలివేసినచో వారికి 5,000/- జరిమానా లేదా మూడు నెలలు లేదా రెండు నెలల జైలు శిక్ష విధించవచ్చు.

11th Std Political Science Telugu Medium Chapter 4.indd 59 27-07-2022 16:15:55

ఉంది. అవి: పౌర, రాజకీయ మరియు సామాజిక విభాగాలు. ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ కోసం హక్కు అవసరం అదియే పౌరవిభాగం. ఒక పౌరుడిగా రాజకీయ నిర్ణయం తీసుకునే ప్రక్రియలో పాల్గొనే హక్కు మనకు ఉంది.

అరిస్టాటిల్

"ఏదైనా రాజ్యం యొక్క ఉద్దేశపూర్వక లేదా న్యాయ పరిపాలనలో పాల్గొనడానికి ఒక వ్యక్తికి ఉన్న అధికారమే పౌరసత్వం" అని అరిస్టాటిల్ నిర్వచించెను.

గ్రీకులు ప్రజాస్వామ్య పరిపాలనను ఆస్వాదించారు. వారి ప్రభుత్వం సామాన్యులతో రూపొందించబడింది. బహిరంగంగా మాట్లాడే హక్కుల ద్వారా వారికి చాలావరకు వాక్ స్వాతంత్ర్యం అనుమతించబడింది. జీవన ప్రమాణాలు మరియు దీని ఫలాలను ఆస్వాదించడానికి వారికి అన్ని హక్కులు ఉన్నాయి. అందువల్ల మార్షల్ సామాజిక సేవలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చెను.

4.2.4 భారతదేశంలో పౌరసత్వం

ఒక మంచి పౌరుడి గుణ లక్షణాలను చార్ట్ ద్వారా సిద్ధం చేసి, దానిని మీ ఉపాధ్యాయులు మరియు స్నేహితులతో కలిసి పంచుకోండి.

పౌరసత్వం గురించి నిబంధనలు రాజ్యాంగంలోని భాగం II లో మరియు సంబంధిత పార్లమెంటు చట్టాలలో ఉన్నవి. భారతదేశంలో పౌరసత్వం పుట్టుక, వంశావలి, నమోదు, సహజత్వం లేదా భూభాగఅనుసంధానం ద్వారా పొందవచ్చు. రాజ్యాంగం ప్రకారం ఒక ప్రభుత్వం తమ పౌరులలో తెగ, కులం, లింగం, జన్మస్థలం వంటి పరిధిలలో వివక్ష చూపరాదు. అంతేగాక మత మరియు భాషా అల్పసంఖ్యాకుల హక్కులు పరిరక్షించబడుచున్నవి.

4.2.5 ప్రపంచ పౌరసత్వం మరియు జాతీయ పౌరసత్వం

మనం జీవించడానికి అవసరమైన రక్షణ మరియు హక్కులను మన ప్రభుత్వం అందించగలదని జాతీయ పౌరసత్వం భావించింది. ఏదేమైనా నేడు రాజ్యాలు చాలా సమస్యలను పరిష్కరించాల్సి ఉంది. అందువలన ప్రజల భద్రతను కాపాడటానికి వ్యక్తిగత హక్కులు హామీ ఇవ్వబడ్డాయి. మరోవైపున ప్రపంచ పౌరసత్వం, జాతీయ సరిహద్దుల్లో పౌరసత్వం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ఇక్కడ ప్రజలు మరియు అనేక రాష్ట్రాల ప్రభుత్వాల సహకార చర్య అవసరం కావచ్చును.

కావున, అందరికీ పౌరసత్వం అనేకముగా సామాజిక, ఆర్థిక అసమానతలను పరిష్కరించగలదు. అంతేకాకుండా ప్రపంచ పౌరసత్వం మన రాజ్యాలు ఒకదానితోఒకటి అనుసంధానించబడిన ప్రపంచంలో నివసిస్తున్నామని మరియు సంబంధాలను బలోపేతం చేయడం చాలా ముఖ్యమని గుర్తుచేస్తున్నది.

4.3 హక్కులు మరియు విధులు

4.3.1 పరిచయం

మన ప్రపంచంలో హక్కులు చాలా సాధారణం. అవి మానవ హక్కుల జాబితాలో చోటు (స్థానం) కలిగియున్నది అని మనం అనుకోవచ్చు. ఆధునిక యుగములో హక్కుల యొక్క ప్రాముఖ్యత రాజ్యాంగాలలో వారి ప్రవేశానికి మరియు అంతర్జాతీయ ప్రకటనలలో వారి ప్రకటనకు మాత్రమే పరిమితం కాదు. మానవులందరూ కేవలం మనుషులుగా ఉండటానికి హక్కులు కలిగి ఉంటే, అప్పుడు మనుషులందరూ కేవలం మానవునిగా మాత్రమే హక్కులు కలిగి ఉంటారు. అప్పుడు మానవులు అందరూ ఒక నిర్దిష్ట నైతిక స్థితికి సమానత్వం కలిగి ఉంటారు. ఇది వర్గం, కులం, జాతి, మత వ్యత్యాసాలను తగ్గిస్తుంది.

అభ్యసన లక్ష్యాలు

- హక్కుల నిర్వచనం మరియు దాని లక్షణాలు
- హక్కులు మరియు బాధ్యతలకు మధ్య తేడాలు
- వివిధ రకాల హక్కులు
- రాజ్య విధాన నిర్దేశక సూత్రాలు
- పౌరుల రాజకీయ బాధ్యతలు
- పౌరసత్వం
- ఆస్తిని గూర్చిన సిద్ధాంతపరమైన అంశాలు.

11th Std Political Science Telugu Medium Chapter 4.indd 60 27-07-2022 16:15:55

"హక్కులు అనేవి నైతిక జీవిగా మనిషి యొక్క వ్యక్తిగత ఆకాంక్షలను నెరవేర్చడానికి తోడ్పడు అధికారాలు."

T.H. గ్రీన్

హక్కుల గురించి మీకు తెలుసా?

హక్కులు సామాన్య ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపాలు. వాటిని విభిన్న సంస్కృతులను కలిగిన సమాజం వారి అభివృద్ధికి అవసరమైన చట్టాలుగా గుర్తిస్తుంది. వాటిని రాజ్యం అమలు చేస్తుంది.

లక్షణాలు (Features)

- సమాజాభివృద్ధికి హక్కులు ముఖ్యమైనవి.
- కులం, మతం, జాతి లేదా లింగ పక్షపాతంతో సంబంధం లేకుండా ప్రజలందరికీ హక్కులు లభించును.
- హక్కులు, విధులు ఒకదానితో ఒకటి పరస్పర సంబంధం కలిగి ఉంటాయి. "విధులు లేకుంటే హక్కులు లేవు".
- హక్కులు న్యాయబద్ధమైనవి.
- ప్రజల హక్కులను కాపాడటం ఒక ప్రభుత్వపు విధి.

వివిధ రకాల హక్కులు



1. సహజ హక్కులు (Natural Rights)

ఈ హక్కులు మానవ స్వభావం మరియు తార్కికవాదం యొక్క భాగాలు. ఒక వ్యక్తికి కొన్ని ప్రాథమిక హక్కులు ఉన్నాయని మరియు ప్రభుత్వం ఈ హక్కులను తిరస్కరించలేదని రాజకీయ సిద్ధాంతం వివరిస్తుంది.

2. నైతిక హక్కులు (Moral Rights)

నైతిక హక్కులలో మంచి ప్రవర్తన, మర్యాద మరియు నైతిక ప్రవర్తన నియమాలు ఉంటాయి. ప్రజల నైతిక పరిపూర్ణత కోసం నిలబడతాయి.

3. చట్టపరమైన హక్కులు (Legal Rights)

చట్టపరమైన హక్కులు దేశంలోని పౌరులందరికీ ఎటువంటి వివక్ష లేకుండా సమానంగా లభిస్తాయి. చట్టపరమైన హక్కులు రాజ్యంచే ఆమోదించబడి అమలు చేయబడును. చట్టపరమైన హక్కులు మూడు రకాలుగా ఉన్నాయి.

- **పౌర హక్కులు:** ఇవి ప్రతి మానవునికి నాగరిక సామాజిక జీవితాన్ని గడపడానికి అవకాశం కల్పించబడి ప్రభుత్వంచే రక్షించబడే హక్కులు. జీవించే హక్కు, స్వేచ్ఛ మరియు సమానత్వం అనునవి పౌరహక్కులు.
- **రాజకీయ హక్కులు:** ఇవి రాజకీయ ప్రక్రియలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించే హక్కులు. ఈ హక్కులలో ఓటు హక్కు, ఎన్నికయ్యే హక్కు, ప్రభుత్వ పదవి బాధ్యతలు నిర్వహించే హక్కు మొదలైనవి కలవు.
- **ఆర్థిక హక్కులు:** ఇవి ప్రజలకు ఆర్థిక భద్రతను అందించే హక్కులు.

చట్టబద్ధమైన హక్కులు చట్టం అమలులో ఉన్నంత వరకు వర్తిస్తాయి. ఇవి చట్టబద్ధమైన అధికారం ద్వారా చేయబడిన శాసనం లేదా చట్టముల ద్వారా ప్రాముఖ్యతను పొందుతాయి.

4. ఒప్పంద హక్కులు (Contractual Rights)

ఈ హక్కులు ఒప్పంద వాగ్దానాలు చేసిన నిర్దిష్ట వ్యక్తుల ద్వారా ఏర్పాటగును.

5. మానవ హక్కులు (Human Rights)

మానవ హక్కులు అత్యున్నత స్థాయి హక్కులు. ఇవి అంతర్జాతీయ మరియు జాతీయ చట్టాలు మరియు ఒప్పందములచే పరిరక్షింపబడును.

మీరు ప్రాథమిక హక్కులు మరియు హక్కుల బిల్లు గురించి విన్నారా?

అమెరికాలో హక్కుల బిల్లు డిసెంబర్ 15, 1791న ఒకే యూనిట్‌గా ఆమోదించబడింది. ఇవి సమాఖ్య మరియు రాష్ట్ర ప్రభుత్వాలపై వ్యక్తిగత హక్కులు మరియు పరిమితుల యొక్క పరస్పరం బలపరిచే హామీల సమాహారాన్ని ఏర్పరుస్తాయి.

11th Std Political Science Telugu Medium Chapter 4.indd 61 27-07-2022 16:15:55



జేమ్స్ మాడిసన్ హక్కుల బిల్లును ప్రతిపాదించారు. ఈ బిల్లు జార్జ్ మాసన్ యొక్క 1776 వర్జీనియా హక్కుల ప్రకటన మరియు 1689 ఆంగ్ల బిల్లు హక్కుల ఆధారంగా ఏర్పడింది. ఈ హక్కుల బిల్లు ఇంగ్లాండు మహాశాసనం (మాగ్నాకార్టా) (1215), ఇంగ్లీష్ బిల్ ఆఫ్ రైట్స్ (1689) నుండి తీసుకోబడింది.

- జేమ్స్ మాడిసన్

ప్రాథమిక హక్కులు (FUNDAMENTAL RIGHTS)

భావప్రకటన స్వేచ్ఛ మరియు అంతర్జాల సవాళ్ళు

I. క్రింది వాటిలో ఉల్లంఘించబడిన/ మద్దతు ఇచ్చే ప్రాథమిక హక్కులను పేర్కొనండి.

వ.సం	విషయాంశం	మద్దతు/ హక్కుల ఉల్లంఘన
1.	ఒక మహిళా ప్రేక్షకురాలికి లలితకళామందిర సందర్శన లింగ వివక్ష పేరిట నిరాకరింపబడుట.	
2.	మైనారిటీలు (అల్పసంఖ్యాకులు) తమకు నచ్చిన విద్యాసంస్థలు స్థాపించవచ్చు మరియు నిర్వహించుకోవచ్చు.	
3.	ఢిల్లీకి చెందిన 21 ఏళ్ళ శ్రేయాసింఘాల్ అనే యువతి ఐటీ చట్టంలోని 66 ఏ సెక్షన్‌ను సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో ప్రజా ప్రయోజన పిటిషన్‌ను దాఖలు చేసింది.	
4.	కార్టూనిస్ట్ అసీమ్ త్రివేది అంతర్జాలంలో ప్రదర్శించిన వ్యంగ్య చిత్రాల కారణంగా, మహారాష్ట్ర ప్రభుత్వం అతనిపై దేశద్రోహ అభియోగం మోపింది.	
5.	ఈశాన్య భారతదేశానికి చెందిన అమ్మాయికి చెన్నైలో స్థిర నివాసం ఏర్పరచుకొనుటకు అనుమతి నిరాకరించబడుట.	
6.	వివాదాస్పద చట్టపరమైన నిబంధనల ద్వారా సోషల్ మీడియాలో పెరుగుతున్న నిబద్ధతలు పౌర సమాజానికి తీవ్రమైన సవాలుగా మారాయి.	
7.	గత అక్టోబర్ 2012లో బాలికా విద్యను సమర్థించినందుకుగాను పాకిస్థానీ కార్యకర్త మలాలా యూసఫ్‌జాయ్ తలపై తాలిబన్లు తుపాకీతో కాల్చారు.	

ప్రాథమిక హక్కులు (Fundamental Rights)

భారత రాజ్యాంగంలోని భాగము III లో ప్రాథమిక హక్కులు పొందుపరచబడినవి.

మీకు తెలుసా?

రాజ్యాంగాన్ని రూపొందించడానికి రాజ్యాంగ కమిటీకి 2 సంవత్సరాల 11 నెలల 20 రోజులు పట్టింది.



11th Std Political Science Telugu Medium Chapter 4.indd 62 27-07-2022 16:15:55

సమానత్వ హక్కు

సమానత్వపు హక్కు ప్రజలందరికీ వారి కులం, మతం, లింగం మరియు జాతి మొదలైనవాటితో సంబంధం లేకుండా చట్టం ముందు సమానత్వానికి హామీ ఇస్తుంది.

ఇవ్వబడిన వ్యంగ్య చిత్రమును చూచి మీరు ఏమి ఊహించారు? (ది హిందూ పత్రిక 5-12-2012)



సమాచార సాంకేతిక చట్టంలోని భాగం 66లోని ప్రధానాంశం. _____

_____

స్వేచ్ఛా హక్కు

ఈ హక్కు వాక్ స్వాతంత్ర్యం మరియు భావప్రకటన, శాంతియుతంగా మరియు ఆయుధాలు లేకుండా సమావేశమయ్యే స్వేచ్ఛ మరియు సంఘాలు ఏర్పాటు చేసుకోవడానికి మరియు భారతదేశంలో స్వేచ్ఛగా తిరగడానికి హామీ ఇస్తుంది.

జీవించే హక్కు మరియు వ్యక్తిగత స్వేచ్ఛ

ఏ పౌరునికి వ్యక్తిగత స్వేచ్ఛ తిరస్కరించబడరాదు. దీని అర్థం ఒక వ్యక్తిని ఖైదు చేసిననూ కారణాలను తెలియజేయకుండా అతనిని చెరసాలలో నిర్బంధించలేము. ఖైదు అయిన వ్యక్తికి తనకు నచ్చిన న్యాయవాదిని సంప్రదించి తన తరపున వాదించే స్వేచ్ఛ ఇవ్వబడవలెను. ఇది కాకుండా అతనిని ఖైదు చేసిన 24 గంటలలోపు మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచాలి.

నివారణ నిర్బంధం (Preventive Detention)

నివారణ నిర్బంధం అనేది దుర్మార్గుల చర్యలకు అవరోధంగా పరిగణించబడుతుంది. ఇది వాస్తవానికి అత్యంత తీవ్రమైన అవసరం. ఒక వ్యక్తి దేశ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తారని ప్రభుత్వం భావిస్తే, ఆ వ్యక్తిని ఖైదు చేయవచ్చు లేదా నిర్బంధించవచ్చు.

దోపిడి వ్యతిరేక హక్కు
(Right against Exploitation)

రాజ్యాంగం దోపిడీకి వ్యతిరేకంగా హక్కును కల్పించింది. మనుషుల అక్రమ రవాణా మరియు బలవంతపు యాచకత్వం, బలవంతపు శ్రమ అనునవి ఇందులోని పలు రూపాలు. 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు ఏదైనా కర్మాగారంలో, గనులలో లేదా ప్రమాదకరమైన ప్రదేశాలలో పనిచేయడం ఈ చట్టం ద్వారా అడ్డగించబడును.

మతస్వేచ్ఛ హక్కు
(Right to Freedom of Religion)

భారతదేశంలో ప్రజలందరికీ వారి సొంత మతాన్ని మరియు విశ్వాసాన్ని ఎంచుకునే హక్కు ఉంది. మతపరమైన వ్యవహారాలు మరియు ధార్మిక ప్రయోజనాలకు సంబంధించిన సంస్థలను కూడా నిర్వహించుటకు ఆర్టికల్ 26 అనుమతిస్తుంది. మీరు స్థిర లేదా చర ఆస్తిని కలిగి ఉండవచ్చు. చట్టానికి అనుగుణంగా ఆస్తిని నిర్వహించవచ్చు.

ప్రజాస్వామ్యం మరియు మహిళా సాధికారత అంగీకారం మరియు అసమ్మతి

క్రింది కథనాలను మీరు భావించే విధంగా రెండు శీర్షికలలో అమర్చండి. (నేను అంగీకరిస్తున్నాను మరియు నేను అంగీకరించలేదు.)

1. చదువుకున్న మహిళలు మరియు బాలికలు వారి కుటుంబాలు మరియు సమాజాలలో అభివృద్ధిని వేగవంతం చేస్తారు.
2. మహిళలు ఎల్లప్పుడూ తండ్రి, భర్త ,సోదరుడు మరియు కుమారుడు వంటి వారిపై ఆధారపడతారు.
3. మహిళలు మరియు బాలికలకు విద్యావకాశం కల్పిస్తే మన ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందును. ఆరోగ్యం మెరుగుపడుతుంది. దేశం అభివృద్ధికి వస్తుంది.

11th Std Political Science Telugu Medium Chapter 4.indd 63 27-07-2022 16:15:55

4. మహిళలు ఇంటి నిర్వహణ మరియు వంట ప్రయోజనాలకు మాత్రం ఉపయోగపడుతారు.
5. బాలికలు మరియు మహిళలు నృత్యంలో, రంగులు వేయడంలో, వంట చేయడంలో నిష్ణాతులు.
6. విద్య జీవితాలను నిర్మించడానికి, శాంతిని రక్షించడానికి మరియు మహిళలకు అధికారం ఇవ్వడానికి మార్గం కల్పిస్తుంది.
7. మలాలా యూసఫ్ జాయ్ అనే 17 ఏళ్ళ పాకిస్తానీ ముస్లిం అమ్మాయి బాలికల విద్యకు మద్దతు ఇస్తుంది.

అంగీకరిస్తున్నాను _____

_____

అంగీకరించను _____

_____

సాంస్కృతిక మరియు విద్యా హక్కులు (Cultural and Educational Rights)

మత, సాంస్కృతిక మరియు భాషాపరమైన అల్పసంఖ్యాకులకు, సమూహాలు లేదా వ్యక్తుల విభాగాలకు కొన్ని రాజకీయేతర హక్కులు ఉన్నాయి. రాజ్యాంగం వారికి హక్కులను హామీ ఇస్తుంది. కులం, మతం, లింగం మొదలైన కారణాల వల్ల ఏ పౌరుడికి రాజ్యం లేదా రాష్ట్ర (ప్రభుత్వ) సహాయంతో కూడిన విద్యా సంస్థల్లో ప్రవేశం నిరాకరించబడదు. పౌరులు తమకు నచ్చిన పాఠశాలలు లేదా కళాశాలల్లో చదువుకునే హక్కును కలిగి ఉంటారు. ఒకవేళ సంస్థలు వివక్షను పాటిస్తున్నట్లు గుర్తించినట్లయితే అటువంటి సంస్థలకు ప్రభుత్వం సహాయం అందించదు. అంతేకాకుండా ఈ సంస్థలకు కూడా రాజ్యం విద్యా విధానాన్ని నిర్దేశించకూడదు. విద్యార్థులు తమ సంస్కృతిని కాపాడుకోవడానికి అనుమతించాలి.

కృత్యము

1. భారతదేశంలో ఎన్ని భాషలు, లిపులు మరియు మాండలికాలు ఉన్నాయో తెలుసుకోండి?
2. భారతదేశంలోని అధికారిక భాషలు ఏవి?

రాజ్యాంగ పరిహార హక్కు (Right to Constitutional Remedies)

రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం సర్వోన్నత న్యాయస్థానం పౌరులకు నివారణలను అందిస్తుంది. ఆర్టికల్ 226 ప్రకారం ఉన్నత న్యాయస్థానం నివారణ అందిస్తుంది. కోర్టులు హేబియస్ కార్బస్, మాండమస్, సెర్టియోరారి, కోవారెంటో మరియు ప్రొహిబిషన్ రూపంలో రిట్‌లను జారీ చేయవచ్చు.

కొత్త హక్కులు

సమాచార హక్కు (Right to Information)

సమాచార హక్కు చట్టం 2005 ప్రభుత్వ కార్యకలాపాలను గూర్చిన సమాచారాన్ని ప్రశ్నించే అధికారమును ఇచ్చుచున్నది. ఈ చట్టం ప్రభుత్వాలను పారదర్శకంగాను, పౌరులను బాధ్యతావంతులుగాను మార్చును. సమాచారం ఉన్న పౌరుడు ప్రభుత్వ విధులపై మరింత అప్రమత్తంగా ఉంటాడు. తద్వారా ప్రభుత్వం వారికి జవాబుదారీగా ఉంటుంది.

గోప్యత హక్కు (Right to Privacy)

గోప్యత హక్కు అనేది మానవ గౌరవం యొక్క అంతర్భాగం. ప్రకరణ 21 ప్రకారం మరియు రాజ్యాంగంలోని భాగము III ద్వారా హామీ ఇవ్వబడిన స్వేచ్ఛ జీవించే హక్కు మరియు వ్యక్తి స్వేచ్ఛ యొక్క అంతర్గత భాగంగా గోప్యతా హక్కు రక్షించబడింది.

లింగమార్పిడి వ్యక్తుల హక్కులు (Rights of Transgenders)

లింగ మార్పిడి వ్యక్తులు పురుషులు మరియు మహిళలకు భిన్నంగా ఉంటారు. నేడు వారిని 'థర్డ్ జెండర్' అని సంబోధిస్తారు. వారి లింగ గుర్తింపునకు చట్టపరమైన గుర్తింపు ఇవ్వాలని సంఘాలు మరియు రాష్ట్ర ప్రభుత్వాలను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.

4.4 రాజకీయ నిబద్ధత (Political Obligation)

రాజకీయ నిబద్ధత (రాజకీయ బాధ్యత) రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా ఒక వ్యక్తిని విధుల నిర్వహణకు కట్టుబడి ఉండేలా చేస్తుంది. ఒక వ్యక్తి తమ సంక్షేమం మరియు సమాజ శ్రేయస్సు కోసం సమాజములోని నియమాలు మరియు నిబంధనలను

11th Std Political Science Telugu Medium Chapter 4.indd 64 27-07-2022 16:15:55

పాటించాలి. పౌరులపట్ల రాజ్యం బాధ్యత వహించినప్పుడు పౌరులు కూడా ప్రభుత్వానికి ప్రతిస్పందించాలి.

4.4.1 రాజకీయ నిబద్ధత మరియు రాజకీయ అధికారము (Political Obligation and Political Authority)

రాజ్యానికి రాజకీయాధికారం ఉన్నప్పుడు ప్రభుత్వ నిర్ణయాలను పాటించని వారిని బలవంతం చేసే హక్కు ఉంది. ఉదాహరణకు ప్రభుత్వంచే పన్నులు విధించబడినచో అప్పుడు పన్నులు చెల్లించని వారిని బలవంతం చేయడానికి రాష్ట్రానికి అన్ని హక్కులు ఉన్నాయి. ఏదేమైనా రాజ్యం తన అధికారాన్ని అమలు చేయకపోయినా, చట్టాలను పాటించడం పౌరుల నైతిక విధి.

అందువల్ల ఆధునిక జాతీయ ప్రభుత్వ సర్వవ్యాప్తి కారణంగా ప్రతి మానవుడు రాజకీయ బాధ్యతకు లోబడి ఉంటాడు. రాజకీయ బాధ్యత మూడు ప్రధాన అంశాలను కలిగి ఉంటుంది.

గుర్తించదగిన ఏ అధికారం వద్ద రాజకీయ నిబద్ధత ఉంటుంది.

రాజకీయ బాధ్యతను ఏ మేరకు అమలు చేయవచ్చు.

రాజకీయ నిబద్ధతకు ఆధారం ఏది

రాజకీయ నిబద్ధత యొక్క లక్షణాలు

- రాజకీయ స్ఫూర్తి మరియు సామాజిక సేవ యొక్క మూలాన్ని కలిగి ఉన్నాయి.
- ప్రజా కర్తవ్య నిర్వహణ విషయానికి వస్తే నిజాయితీ మరియు చిత్తశుద్ధి అవసరమైన అంశాలుగా ఉన్నాయి.
- రాజకీయ చట్టబద్ధత మరియు ప్రభావం తప్పనిసరిగా ఉండాలి.
- పౌరులకు కూడా వారి సంరక్షకులను కాపాడుకునే బాధ్యత ఉంటుంది.

ప్రాథమిక హక్కులు



11th Std Political Science Telugu Medium Chapter 4.indd 65 27-07-2022 16:15:56



రాజకీయ నిబద్ధత రకాలు

రాజకీయ నిబద్ధతలు నాలుగు రకాలు

i) నైతిక బాధ్యత: మీ ఇంటికి వచ్చిన అతిథులకు మీరు ఆతిథ్యమిస్తున్నారా? మీరు పేదలకు సహాయం చేస్తారా? వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను మీరు చూసుకోలేరా? అవి మీ నైతిక బాధ్యతలు. ఈ బాధ్యతలు వైయక్తిక వ్యక్తులను మరియు సమాజాన్ని తప్పుదోవ పట్టించుట లేదు. మీరు నైతిక బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినచో మీకు శిక్ష విధింపబడుటలేదు.

ii) చట్టపరమైన బాధ్యత: మనదేశం సంక్షేమ రాజ్యం. ఇక్కడ ప్రభుత్వం మౌలిక సదుపాయాలను కల్పించడంపై దృష్టి పెడుతుంది. రోడ్డు, ఆరోగ్యం, కేంద్రాలు, వైద్యశాలలు, విద్య మొదలైన సదుపాయాలను అందించడం ప్రభుత్వపు బాధ్యత.

iii) సానుకూల బాధ్యత: రాజ్యం నిర్దేశించిన కొన్ని చట్టాలను మనం ఉల్లంఘించరాదు. అందువల్ల అవి సానుకూల బాధ్యతగా పరిగణించబడతాయి. ఉదాహరణకు పన్ను చెల్లించడం మరియు దేశ రక్షణలో పాలుపంచుకోవడం.

ప్రభుత్వం పట్ల మీ బాధ్యతలు ఏమిటి?

- మీ స్నేహితులతో ఆడుకోవడం.
- ఎన్నికల సమయంలో ఓటు వేయడం.
- మీ సోదరికి బోధించడం.
- ప్రభుత్వానికి పన్నులు చెల్లించడం.
- అత్యవసర సమయంలో సైన్యానికి సేవ చేయడం.
- ప్రజాసేవలో పాల్గొనడం.

iv) ప్రతికూల బాధ్యత: ఇవి సానుకూల బాధ్యతకు పూర్తిగా వ్యతిరేకం. ఒక వ్యక్తి ఇలాంటి వాటిని చేయకుండా ప్రభుత్వం అతనిని నిరోధిస్తుంది. నేరం చేయడం కూడా చట్టాలు కూడా ప్రతికూల బాధ్యతే.

రాజ్యాంగం మరియు ముఖ్యమైన నిబద్ధతలు

కొన్ని పరిస్థితులలో కొన్ని చట్టములను ప్రభుత్వము ఏర్పరచునపుడు అవి ప్రజలకు హాని కలిగించే విధంగా ఉన్నప్పటికీ వాటికి మద్దతు లభిస్తుంది. దీనిని స్టీమ్ రోలర్ చట్టబద్ధత అని పిలుస్తారు. అలాంటి చట్టాలను కూడా ప్రతిఘటించడం పౌరుడి విధి. అందువల్ల ప్రభుత్వ నియమాలను పాటించమని ప్రజలకు తెలియజేయడమే కాదు, ప్రభుత్వం తీసుకొచ్చిన కొన్ని చట్టాలు సమాజానికి మంచిది కాదని తేలితే ప్రతిఘటించమని కూడా రాజకీయ నిబద్ధతలు తెలియజేస్తుంది.

రాజకీయ నిబద్ధత సిద్ధాంతాలు (Theories of Political Obligation)

మనందరికీ కొన్ని సిద్ధాంతాలు, విలువలు ఉన్నాయి. అదేవిధంగా రాజకీయ నిబద్ధతకు కూడా సిద్ధాంతాలు వర్తిస్తాయి. రాజకీయ నిబద్ధత యొక్క వివిధ రకాల సిద్ధాంతాలను పరిశీలిద్దాం.

i. దైవ సిద్ధాంతము (The Divine theory)

పాతరోజుల్లో దేవుడు రాజ్యాన్ని సృష్టించాడని మరియు రాజు అతని ప్రతినిధి అని ప్రజలు భావించారు. కానీ, ఈ సిద్ధాంతం ప్రాచీన మరియు మధ్య యుగంలో మాత్రమే ప్రాచుర్యం పొందింది. కానీ, ఆధునికకాలంలో ఈ సిద్ధాంతం ప్రాచుర్యం పొందలేదు.

ii. సమ్మతి సిద్ధాంతం (The Consent Theory)

ఈ సిద్ధాంతం రాజ్యాధికారం ప్రజల సమ్మతిపై ఆధారపడి ఉంటుందని ప్రతిపాదించింది. హాబ్స్, లాక్ మరియు రూసో ఈ సిద్ధాంతాన్ని సమర్థించారు. అధికారం ప్రజలు సమ్మతిపై ఆధారపడి ఉంటుంది కానీ, తరువాతి కాలంలో ఈ సిద్ధాంతం అంగీకరించబడలేదు, ఇది రాజ్యాన్ని కృత్రిమ సంస్థగా పరిగణించింది.

11th Std Political Science Telugu Medium Chapter 4.indd 66 27-07-2022 16:15:56

iii. నిర్దేశించబడిన సిద్ధాంతము (The Prescriptive Theory)

ఈ సిద్ధాంతం రాజకీయ సంస్థలు గతం నుండి నిరంతరంగా కొనసాగి ఉన్నవని పేర్కొనినది. ఈ ఆలోచనకు "ఎడ్మండ్ బర్కే" మద్దతు ఇచ్చారు. కానీ, కొంత కాలానికి అది ప్రాచుర్యం కోల్పోయింది. దీనికి బాగా స్థిరపడిన పద్ధతుల పట్ల గౌరవం, అధిక ప్రాధాన్యత కారణంగా ఉన్నది.

iv. ఆదర్శవాద సిద్ధాంతం (The Idealistic Theory)



ఈ సిద్ధాంతం మనిషిని మరియు రాజ్యాన్ని రెండు అస్తిత్వాలుగా పరిగణిస్తుంది. 'మనిషి' ఒక రాజకీయ మరియు హేతుబద్ధమైన జీవిగా పరిగణించబడును. అయితే 'రాజ్యం' ఒక స్వయంసమృద్ధి గల సమాజంగా పరిగణించబడుతుంది. ఈ ఆదర్శవాద సిద్ధాంతం వ్యక్తి తన హక్కులను ప్రభుత్వం నుండి పొందినప్పుడు ప్రభుత్వాన్ని ఎదురించే హక్కు మనిషికి లేదని ప్రతిపాదిస్తుంది. రాజ్యములో ఉండి రాజ్యమును విభేదించే హక్కులు అతనికి ఉండవు. ఏదేమైనా, ఈ సిద్ధాంతం చాలా ముఖ్యమైనది మరియు ఈ సిద్ధాంతాలు మనిషికి అర్థం కానంత స్థాయిలో ఊహాత్మకంగా ఉన్నవి.

v. మార్క్సియన్ సిద్ధాంతము (The Marxian Theory)

మార్క్సియస్ సిద్ధాంతము మూడు దశలుగా వర్గీకరించబడింది.

విప్లవానికి ముందు దశ – ఈ దశ రాజకీయ బాధ్యతా రాహిత్యాన్ని వివరిస్తుంది.

విప్లవాత్మక దశ – ఇది రాజకీయ నిబద్ధతలేని నుండి అభివృద్ధి చెంది పూర్తి రాజకీయ నిబద్ధత గల దశకు మారుటను సూచించును.

విప్లవానంతర దశ – ఈ దశ పూర్తి రాజకీయ నిబద్ధత నుండి పూర్తి మార్పు సామాజిక అభివృద్ధికి మారు దశను సూచించును.

మార్క్సియన్ రాజకీయ సిద్ధాంతం అధికారాన్ని శ్రామికుల చేతిలోని సాధనంగా వివరిస్తుంది. సోషలిస్టు క్రమాన్ని ఏకీకృతం చేయడానికి, విప్లవం విజయవంతం కావడానికి ఇది రాజ్యం యొక్క 'వీడిపోవడం' అనే విధానానికి దారితీస్తుంది. ఏదేమైనా ఈ సిద్ధాంతం అశాస్త్రీయంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే ఇది మనిషిని రాజ్యానికి లోబడి ఉండేలా చేసింది.

మనం ప్రభుత్వానికి ఎందుకు కట్టుబడి ఉండాలి? ఆ ఆవశ్యకత ఏమిటి?

ఈ సిద్ధాంతాలు రాజకీయ నిబద్ధత గురించి ప్రస్తావించినప్పటికీ, కొన్ని వియుక్తమైనవిగా కనిపిస్తాయి. కొన్ని అశాస్త్రీయంగా కూడా ఉన్నాయి. ఒక వ్యక్తి ప్రభుత్వానికి విధేయత చూపడానికి కారణాలు ఏమిటి?

i శిక్షను గురించిన భయం: మీరు అసంపూర్తి హోంవర్క్‌తో పాఠశాలకు వెళితే మీ ఉపాధ్యాయుడు విధించే శిక్షతో భయపడుతారా? తండ్రి శిక్షాభయంతో ట్రాఫిక్ సిగ్నల్స్ (రోడ్డు దాటునప్పుడు) సరిగ్గా విధులు పాటిస్తున్నారా? అవును, మన పనులను సక్రమంగా నిర్వర్తించనిచో భయం ఎప్పుడూ ఉంటుంది. అదేవిధంగా వ్యక్తులు శిక్షలకు భయపడి తమ విధులను నిర్వర్తిస్తారు. వాస్తవానికి ప్రభుత్వపు నిర్బంధ అధికారమే మనిషిని నిబంధనలు వ్యవస్థకు అనుకూలంగా (అనుగుణంగా) ఉండేలా చేస్తుంది.

ii. దేశభక్తి: జాతీయ గీతం ఆలాపించే సమయంలో మనం ఎందుకు నిలబడతాము? దానికి కారణం దేశభక్తి. మనము మన దేశాన్ని ప్రేమిస్తున్నాము కాబట్టి. దేశ సభ్యులు తాము నివసించే స్థితి ఎరిగి ఉన్నారు. ప్రభుత్వం లేకుండా వారు నాగరిక మానవులుగా జీవించలేరు. ఆ దేశ పౌరులు రాజ్యం పట్ల బంధాన్ని పెంచుకుంటారు.

11th Std Political Science Telugu Medium Chapter 4.indd 67 27-07-2022 16:15:57

iii. క్రమరాహిత్యం మరియు అరాజకత్వ భయం: మానవులు ఎల్లప్పుడూ శాంతి మరియు భద్రతలను కోరుకోవడం సాధారణం. వారు చట్టాన్ని పాటించడమే కాకుండా పాటించని వారిని కూడా గమనిస్తారు.

iv. అలవాట్లు మరియు సంప్రదాయాలు: మనమందరం మర్యాద, నిజాయితీ, క్రమశిక్షణ మరియు విధేయత వంటి మంచి అలవాట్లను అనుసరించడానికి పెంచబడెదము. ఇది మన సంప్రదాయాల పట్ల విలువలను కలిగించింది. అందువల్ల ఒక దేశంలో పౌరులు కూడా మంచి సంప్రదాయాలను మరియు రాజ్యానికి విధేయతను కలిగి ఉండాలని కోరుకుంటారు. అది క్రమేణా అలవాటుగా మారుతుంది.

అందువల్ల దేశవ్యాప్తంగా మంచి వ్యవస్థను నిర్వహించడానికి పౌరుడికి రాజకీయ నిబద్ధత అవసరమని మనం అర్థం చేసుకుందాం. అందువల్ల ప్రతి వ్యక్తి కూడా రాజ్యం నుండి మంచి ప్రతిస్పందన కోసం చట్టాలకు కట్టుబడి ఉండాలి.

చర్చ



ఆస్తి అసమానతలపై విమర్శనాత్మక చర్చ

మన దేశంలోని చాలా ప్రాంతాలలో కుమారునికి పుట్టుకతోనే తండ్రికి సమానమైన అవిభక్త కుటుంబ ఆస్తిలో వాటా పొందే హక్కు ఉంది. అయితే, కుమార్తెకు అలాంటి హక్కు లేదు. 1956 యొక్క హిందూ వారసత్వ చట్టం, అవిభక్త కుటుంబ ఆస్తిలో తమ తండ్రి వాటాలో వారసత్వ హక్కులను కుమారులతో సమానంగా కుమార్తెలకు కూడా ఇచ్చింది.

విమర్శనాత్మక చర్చ: ఉపాధ్యాయుడు రెండు సమూహాలను ఏర్పాటు చేయవచ్చు. ప్రతి సమూహంలో ముగ్గురు సభ్యులు మరియు ఒక మోడరేటర్ ఉంటారు. బృందం A 1956 యొక్క హిందూ వారసత్వ చట్టానికి మద్దతు ఇస్తుంది మరియు బృందం B ఆ చట్టాన్ని వ్యతిరేకిస్తుంది.

4.5 ఆస్తి (Property)

ఆస్తి అనేది సహజమైన హక్కుగా పరిగణించబడుతుంది. ఇది మానవ గౌరవం, స్వేచ్ఛ మరియు జీవిత గౌరవం కోసం అవసరం. ఆస్తి అనేది నిర్దిష్ట విషయాలకు సంబంధించి వ్యక్తుల మధ్య చట్టపరమైన సంబంధాలను సూచిస్తుంది. ఇది వస్తు రూపమునగాని, కంటికి కనిపించని విధంగా గాని ఉండవచ్చు.

4.5.1 లాక్ మరియు ప్రయోజనార్థక సమర్థన (*Locke* and the Utilitarian Justification)

లాక్ ప్రకారం పౌరుడు వారి వ్యక్తిగత హక్కుల రక్షణ మరియు వారి ఆస్తులను శాంతియుతంగా ఆస్వాదించడానికి సురక్షితమైన పరిస్థితులు కల్పించడం, ప్రతి పనికి హామీ ఇవ్వడం ప్రభుత్వం యొక్క ప్రధాన విధి. ఆస్తి జీవితానికి అవసరమైన సాధనం అని ఇతను తెలియజేసెను.

అందువల్ల ప్రయోజనకారి రాజ్యం యొక్క ఆస్తి హక్కుల వ్యవస్థలో వ్యక్తులు ఒక భావాన్ని సాధించాలి. ఒకవేళ ప్రభుత్వాలు ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రభుత్వం ఆశిస్తే, ప్రజల వ్యక్తిగత ఆస్తి హక్కులను పరిరక్షించుట ద్వారా వారి జీవన సంతోషాన్ని పెంపొందించాలి.

4.5.2 స్త్రీవాద దృక్కోణాలు (దృష్టికోణాలు) (Feminist Perspectives)

21వ శతాబ్దంలో మహిళా సాధికారత, మహిళలను సమాన హోదా కోరునట్లు చేసినది. భూమి వంటి వనరులలో మహిళా ప్రాముఖ్యతను తిరస్కరించడం ద్వారా స్త్రీలను లొంగదీసుకోవడానికి ఒక ముఖ్యమైన పరిస్థితి ఏర్పడినదని స్త్రీవాదులు పేర్కొన్నారు. ఇది కొనసాగుతున్న నమూనాలు కారణంగా ఉంది. మృదువైన పురుష యాజమాన్యంపై ఆధారపడటం మరియు అటువంటి వనరులు నిబద్ధత కారణంగా మహిళలు స్థితి పురుషులపై ఆధారపడి ఉంటుంది. ఈ స్థితి మహిళలను ఆస్తిని కలిగి ఉండటానికి మరియు దావా చేయడానికి దారితీస్తుంది.

భారత రాజ్యాంగం ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించలేదు. 1978 సంవత్సరంలో 44వ

11th Std Political Science Telugu Medium Chapter 4.indd 68 27-07-2022 16:15:57

సవరణ ఆ స్థితిని కలిగి ఉండటం మరియు పారవేసే హక్కును ప్రాథమిక హక్కు నుండి తొలగించింది. అయితే, ప్రకరణ 300 (A) రాజ్యాంగంలో మరొక భాగంలో చేర్చబడింది. దీని ప్రకారం రాజ్యాంగ చట్టం ద్వారా పొందిన ఆస్తి హక్కును ఇది నిర్ధారిస్తుంది. అందువల్ల ఇది ప్రస్తుతం చట్టబద్ధంగా మారింది.

పదకోశము

న్యాయబద్ధమైనది (Justiciable): చట్టం న్యాయస్థానం విచారణకు లోబడి ఉంటుంది.

స్వేచ్ఛ (Liberty): ఒక వ్యక్తి అణచివేత పరిమితులు నుండి సమాజంలో స్వేచ్ఛగా ఉండే స్థితి.

ప్రజాస్వామ్యం (Democracy): ప్రజల కొరకైన సామాజిక సమానత్వమును ఏర్పరచు పాలనా పద్ధతి.

బాధ్యత (Obligation): విధి లేదా నిబద్ధత

దేశభక్తి (Patriotism): ఒకరు తమ దేశమునకు అందించు తీవ్ర ఆదర్శం.

స్వాధీనం (Acquisition): ఆస్తులను కొనుగోలు చేయడం లేదా పొందడం.

మూల్యాంకనము

I సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. క్రింది వానిలో ఏ హక్కు ఒకరు తన యొక్క అభిప్రాయము బహిరంగంగా తెలుపుటకు మార్గదర్శమగుచున్నది?
   అ) స్వేచ్ఛా హక్కు ఆ) భావ ప్రకటన హక్కు
   ఇ) విద్యా హక్కు ఈ) మత హక్కు

2. జీవన హక్కు మరియు సమానత్వ హక్కు మొదలగునవి ఏ విధముగా పిలువబడుచున్నవి?
   అ) రాజకీయ హక్కులు ఆ) పౌర హక్కులు
   ఇ) చట్టపరమైన హక్కులు ఈ) సహజ హక్కులు

3. హక్కులను సంరక్షించి ఆదరించుటకైన అంతర్జాతీయ మరియు జాతీయ చట్టం మరియు ఒడంబడికలు అనునవి _____
   అ) ప్రాథమిక హక్కులు ఆ) పౌరహక్కు ముసాయిదా
   ఇ) సహజ హక్కులు ఈ) మానవ హక్కులు

4. రాజ్యాంగ పరిషత్ యొక్క ముసాయిదా కమిటీ ఎవరి అధ్యక్షతన ఏర్పాటు చేయబడినది?
   అ) డా॥ బి.ఆర్. అంబేద్కర్ ఆ) పండిత్ జవహర్ లాల్ నెహ్రూ
   ఇ) సర్దార్ వల్లభాయ్ పటేల్ ఈ) రాజేంద్రప్రసాద్

5. స్వేచ్ఛ మరియు సమానత్వం అను రెండు హక్కులు ఖచ్చితంగా ఉండవలసిన ప్రభుత్వ విధానము.
   అ) కమ్యూనిజం ఆ) ప్రజాస్వామ్యం
   ఇ) రాచరికం ఈ) మతతత్వం

11th Std Political Science Telugu Medium Chapter 4.indd 69 27-07-2022 16:15:57

6. దేశభద్రతను కాపాడుటకుగాను ఒకరిని నిర్బంధించు చట్టం _____

అ) హెబియస్ కార్పస్ ఆ) మాండమస్

ఇ) నివారణ నిర్బంధం ఈ) ప్రొహిబిసన్

7. సర్వోన్నత న్యాయస్థానం ద్వారా పౌరులకు రాజ్యాంగ పరిహార హక్కు పొందుటకు ఏ ప్రకరణ మార్గదర్శకమగును?

అ) ప్రకరణ 21 ఆ) ప్రకరణ 32

ఇ) ప్రకరణ 15 ఈ) ప్రకరణ 18

8. ఏకరీతి పౌర చట్టమును దేని ద్వారా పొందవచ్చును?

అ) ప్రాథమిక విధులు ఆ) ప్రాథమిక హక్కులు

ఇ) నిర్దేశిక సూత్రాలు ఈ) మానవ హక్కులు

II క్రింది ప్రశ్నలకు చాలా క్లుప్తంగా సమాధానాలు రాయండి

1. సహజ చట్టం అనగానేమి?
2. సహజ పౌరసత్వం అనగానేమి?
3. మనకు అందుబాటులో ఉన్న ప్రాథమిక హక్కులు ఏవి?
4. భారతదేశ పౌరులకు అందుబాటులో ఉన్న రాజ్యాంగ పరిహార హక్కులు ఏవి?

III క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా సమాధానం రాయండి

1. రాజకీయ నిబద్ధత యొక్క దైవదత్త సిద్ధాంతమును వివరించుము.
2. రాజకీయ సిద్ధాంతంలో పౌరసత్వం అనగానేమి?
3. భారతదేశంలో పౌరసత్వం పొందడానికైన వివిధ మార్గాలు ఏవి?
4. ప్రయోజనాత్మక సమర్థనపై లాక్ నిర్వచనాన్ని వివరించుము.

IV క్రింది ప్రశ్నలకు వివరముగా సమాధానం రాయండి

1. హక్కులు బిల్లు మరియు ప్రాథమిక హక్కుల మధ్య వ్యత్యాసాన్ని వివరించుము.
2. వివిధ రకాల చట్టములు ఏవి? వాటిని వివరించుము.
3. రాజకీయ నిబద్ధత గురించి నీకేమి తెలియును? మరియు రాజకీయ నిబద్ధత లక్షణాలను వివరించుము.

పరిశీలనా గ్రంథాలు

1. Rajeev Bhargava, Ashok Acharya, “Political Theory- An Introduction”, Pearson India Education Services Pvt.Ltd., Uttar Pradesh, 2017.
2. Biswaranjan Mohanty, “Dynamics of Political Theory- The Current Analysis” Atlantic Publishers and Distributors (P) Ltd., New Delhi, 2010.
3. Sushila Ramaswamy, “ Political Theory – Ideas and Concepts”, Macmillan India Ltd., Chennai, 2009.

11th Std Political Science Telugu Medium Chapter 4.indd 70 27-07-2022 16:15:57

అంతర్జాల కృత్యం

రాజనీతి శాస్త్రంలోని ప్రాథమిక అంశాలు – భాగము -II

ఈ కృత్యం ద్వారా మీరు "పౌరసత్వం" గురించి తెలుసుకొనవచ్చును.



2GIZ0

పౌరసత్వం – కృత్యాచరణ

సోపానం 1 – 'సిటిజన్‌షిప్' కృత్యాచరణ పేజీకి వెళ్ళడానికి ఇవ్వబడిన URL లేదా QR కోడ్‌ను ఉపయోగించుము.

సోపానం 2 – ప్రత్యక్షమైన తెరపై క్రిందివైపు గల 'ఎక్స్‌ప్లోర్' బటన్‌ను క్లిక్ చేయుము.

సోపానం 3 – పౌరసత్వ లక్షణాలను తెలుసుకొనుటకు 'నేవిగేషన్ కీ' ఉపయోగించుము.

సోపానం 4 – 'నేవిగేషన్ కీ'ని ముందుకు, వెనుకకు జరుపుతూ మరిన్ని అంశాలను తెలుసుకొనవచ్చును.

CITIZENSHIP URL:
http://mocomi.com/what-is-citizenship/

అంతర్జాల కృత్యం

రాజనీతి శాస్త్రంలోని ప్రాథమిక అంశాలు – భాగము -II

ఈ కృత్యం ద్వారా మీరు ప్రాథమిక విధులను గురించి తెలుసుకొనవచ్చును.



V2PIN

భారత పౌరుల ప్రాథమిక విధులు – కృత్యాచరణ

సోపానం 1 – ఇవ్వబడిన URL లేదా QR కోడ్‌ను ఉపయోగించి 'ప్రాథమిక విధులు' కృత్యాచరణ పేజీని చూడవచ్చును.

సోపానం 2 – తెరపై కుడివైపున గల నేవిగేషన్ కీ సాయంతో కృత్యాన్ని క్లిక్ చేయుము.

సోపానం 3 – ఒక చిన్న కథతో పరిచయం ముగిసిన పిదప, ప్రాథమిక విధులను గురించి వివరణ ప్రారంభమగును.

సోపానం 4 – 'పార్వార్ట్ నేవిగేషన్ కీ'ని క్లిక్ చేసి ప్రాథమిక విధుల యొక్క విభిన్న అంశాలను తెలుసుకోవచ్చును.

FUNDAMENTAL DUTIES URL:
http://mocomi.com/indian-fundamental-duties/

* చిత్రాలు సూచనకు మాత్రమే.

11th Std Political Science Telugu Medium Chapter 4.indd 71 27-07-2022 16:15:58

అధ్యాయము 5

ప్రజాస్వామ్యము (Democracy)



5.1 ప్రజాస్వామ్యము: నిర్వచనం మరియు రకాలు

ప్రజాస్వామ్యము (Democracy) అను అర్థమునిచ్చెడి 'డెమోక్రసి' అను ఆంగ్లపదము గ్రీకు భాషలోని 'డెమోస్' మరియు 'క్రెటోస్' అను రెండు పదాల నుండి జనించినది. గ్రీకు భాషలో 'డెమోస్' అనగా ప్రజలు అని, 'క్రెటోస్' అనగా పాలన లేక అధికారం అని అర్థం. ఈ రెండు పదాల సమ్మేళనముగా ప్రజాస్వామ్యము అను పదము రూపొందినది. దీనికి ప్రజాపాలన లేక ప్రజల చేత పాలింపబడిన పాలన అని అర్థం.



20వ శతాబ్దం ప్రారంభం నుండి ప్రజాస్వామ్యం అనునది ఎక్కువ వివాదాస్పదమైన ఒక ముఖ్య అంశంగా భావించబడుతున్నది.

21వ శతాబ్దంలో దీని యొక్క ప్రాముఖ్యత పైపైకి అభివృద్ధి చెందుచున్నది. ప్రజాస్వామ్య జననము ప్రాచీన గ్రీకు దేశం నుండి ప్రారంభమైనను, ప్రస్తుత ఆధునిక ప్రజాస్వామ్య పద్ధతి ఇంగ్లాండ్ దేశం నుండి ప్రారంభమైనది. ప్రస్తుత కాలంలో ప్రజాస్వామ్యము ప్రజలచే ఎక్కువగా ఇష్టపడే ఒక ప్రభుత్వ విధానంగా ఉన్నది. పైగా ప్రపంచ ప్రజల చేత ఉన్నతమైన ఒక రాజకీయ భావనగాను ఇది రూపొందియున్నది.

ప్రజాస్వామ్యము యొక్క లక్షణాలు

అ) వ్యక్తిగత హక్కులు మరియు అల్పసంఖ్యాకుల హక్కులు కలిగిన అత్యధిక వర్గం యొక్క పరిపాలన అను ప్రభుత్వ విధాన ముఖ్యత్వముతో ప్రజాస్వామ్యము ఏర్పరచుట.

ఆ) ప్రజాస్వామ్యం యొక్క ముఖ్య అంశము, ప్రజలకు వారు ఎన్నుకొను ప్రభుత్వముపై ప్రశ్నించే హక్కు ఉన్నందువలన మరియు ప్రజల యొక్క అవసరములను మరియు కోర్కెలకు ప్రజలు



సులభముగా అనుసరించదగిన పద్ధతిలో వారి యొక్క కోర్కెలను మన్నించుట ప్రభుత్వ బాధ్యత అగుట.

ఇ) ప్రజాస్వామ్యం యొక్క ప్రాథమిక విధులు:
1) చట్టం ముందు అందరూ సమానం. 2) ప్రతి ఒక్కరికి సమానమైన చట్ట భద్రత కల్పించుట. 3) వాక్ స్వాతంత్ర్యము

తత్వజ్ఞానులచే తెలుపబడిన ప్రజాస్వామ్యము యొక్క నిర్వచనములు



ప్రజాస్వామ్యము అనునది ఒక ఆహ్లాదకరమైన ప్రభుత్వ విధానమగును. ఈ రకమైన ప్రభుత్వంలో ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ ఎటువంటి పక్షపాతం లేకుండా అందరూ సమానంగా పరిపాలించబడుట ద్వారా సమానమైన సమాజమును నిర్మించుటకు మార్గదర్శకమగును.

– సోక్రటీస్



ఒక ప్రభుత్వము యొక్క గొప్పతనం దాని ప్రజా ప్రభుత్వంలో ఉన్న స్వతంత్రమగును. కనుక ప్రజాస్వామ్యం అనునది సహజంగానే రాజకీయ స్వతంత్రము ఉండునట్లుగా రూపొందించబడినది.

– ప్లాటో



ఒక ప్రజాస్వామ్య ప్రభుత్వం యొక్క పునాది స్వాతంత్ర్యమగును. ప్రజలు దీనిని ఇష్టపడుటకు కారణము ఈ విధానంలోనే ప్రజలందరికీ సమానమైన పరిధిలో స్వతంత్రము ఇవ్వబడును.

– అరిస్టాటిల్

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 72 30-03-2023 19:19:12

4) మతస్వాతంత్ర్యము 5) రాజకీయ, ఆర్థిక మరియు సాంస్కృతిక కార్యకలాపంలో పాలుపంచుకొని, వాటిని సమాజంలో స్థిరపరచు హక్కు మరియు మానవుని యొక్క ప్రాథమిక హక్కులను రక్షించుటయగును.

ఈ) ప్రజాస్వామ్యంలో మాత్రమే స్వతంత్రమైన మరియు న్యాయమైన పౌరులందరూ పాల్గొను విధంగా ఎన్నికలు నిర్వహించబడును.

ఉ) ప్రజా ప్రభుత్వము అనునది దేశ పౌరులందరూ చట్టం ముందు సమానంగా పరిగణించబడుట, వారి యొక్క హక్కులు రాజ్యాంగ చట్టములలో సంరక్షించబడినట్లు హామీపరచుట.

ఊ) ప్రజాస్వామ్య విధానం అనునది ఒక్కొక్క దేశంలో రాజకీయ, సామాజిక మరియు సాంస్కృతిక జీవితాంశములను ప్రతిబింబించే రీతిలో రూపొందించబడుట.

ఎ) రాజ్యాంగంలో దేశపౌరుల భాగస్వామ్యమును ప్రజా ప్రభుత్వం నిర్ధారణ చేయుట.

ఏ) ప్రజాస్వామ్య పద్ధతి ప్రభుత్వంలో అధికార మరియు పౌరసత్వ బాధ్యతలు ప్రత్యక్షముగానో లేక పరోక్షముగానో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధుల దగ్గర ఉన్నది.

ప్రజాస్వామ్యము యొక్క రకాలు (Types of Democracy)

ప్రజాస్వామ్యమును దాని యొక్క కార్యాచరణ లక్షణాలను, లక్ష్యాలను అనుసరించి అనేక విధములుగా విభజించవచ్చును.

అ) రాజకీయ ప్రజాస్వామ్యము

ఆ) సామాజిక ప్రజాస్వామ్యము

ఇ) పారిశ్రామిక ప్రజాస్వామ్యము

ఈ) ఆర్థిక ప్రజాస్వామ్యము

ఉ) పూర్ణాధికార ప్రజాస్వామ్యము

ఊ) అతివాద ప్రజాస్వామ్యము

ఎ) ప్రజా నిర్ణయ ప్రజాస్వామ్యము

అ) రాజకీయ ప్రజాస్వామ్యము

రాజకీయ ప్రజాస్వామ్యంలో ప్రభుత్వంలో దేశ పౌరులు వారి యొక్క భాగస్వామ్యం ద్వారా ప్రతినిధులను శాసనసభకు ఎన్నుకొందురు. ఆ విధముగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ప్రజలకు జవాబుదారీగా ఉండుట వారి యొక్క బాధ్యత అగును. ప్రజల యొక్క ప్రత్యక్ష భాగస్వామ్యం ద్వారా లేక వారిచే ఎన్నుకోబడిన ప్రతినిధులచే శాసనసభలో రూపొందించబడు చట్టముల ద్వారా ప్రజాస్వామ్యము నిర్వహించబడుచున్నది. ఇది ప్రజల యొక్క ప్రారంభ విధానము (Popular Initiative) అని పేర్కొనబడినది. ఈ విధముగానే ఒక శాసన నిర్మాణము ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులచే రూపొందింపబడునపుడు దానికి ప్రజలు వారి యొక్క ఓటు హక్కు ద్వారా సమ్మతిని తెలియజేయుదురు. ఇది ప్రజాభిప్రాయ సేకరణ (Referendum) అని పేర్కొనబడును.

దీనిలో రెండవ ప్రజాస్వామ్య పద్ధతి ప్రాతినిధ్య ప్రజాస్వామ్య విధానమని పిలువబడును. ఈ విధానములో ప్రజలు తమ యొక్క ప్రతినిధులను నిర్దేశించబడిన కొంతకాలం వరకు ఎన్నుకొందురు. ఈ ప్రతినిధులు ప్రజల మూలముగా సిద్ధాంతములను తీర్మానించుదురు. ఈ ప్రాతినిధ్య ప్రజాస్వామ్య పద్ధతి ప్రపంచంలో గల ప్రధాన ప్రజాస్వామ్య విధానముగా అనేక దేశములలో ఆచరణలో ఉన్నది. అదేసమయంలో ప్రత్యక్ష ప్రజాస్వామ్య పద్ధతి అనునది సమాఖ్య రాజ్యమైన స్విట్జర్లాండ్ దేశంలో మాత్రమే ఆచరణలో ఉన్నది.

ఆ) సామాజిక ప్రజాస్వామ్యము

ఈ ప్రజాస్వామ్య పద్ధతి ఆర్థిక వ్యవస్థను, సామాజిక న్యాయమును, సామాజిక సమానత్వమును పెంపొందించును. సామాజిక ప్రజాస్వామ్యము అయినది లింగ, సంస్కృతి, విశ్వాసములు మరియు ఇతర అంశములలో సామాజిక సమానత్వ స్థితిని నెలకొల్పుటను ప్రాథమిక లక్ష్యంగా కలిగియున్నది. అందరికీ సమానమైన స్వతంత్రము మరియు సమానమైన అవకాశములే మానవ హక్కులతో కూడిన జీవితమునకు ప్రధానమైనదని సామాజిక

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 73 30-03-2023 19:19:12

ప్రజాస్వామ్యము నొక్కివక్కాణించుచున్నది. పైగా ప్రతి వ్యక్తి యొక్క కష్ట ఫలితం ద్వారా తమ జీవితములో విజయమును సాధించుటకు దోహదపడుచున్నది.

సమత్వాభివృద్ధి స్వతంత్రమునకు, స్వతంత్రం యొక్క అభివృద్ధి ఒక దేశం యొక్క విశిష్టమైన ప్రజాస్వామ్య ప్రభుత్వమునకు ఆధారమని సామాజిక ప్రజాస్వామ్యము తెలియజేయుచున్నది.

ఇ) పారిశ్రామిక ప్రజాస్వామ్యము

పారిశ్రామిక ప్రజాస్వామ్యం అనునది పరిశ్రమలలో ప్రజాస్వామ్య సిద్ధాంతం ఆధారంగా శ్రామికుల రక్షణ మరియు వారి అభివృద్ధి చేసి వారిని బాధ్యతగా తమ కర్తవ్యమును నిర్వహింపజేయు ఒక పద్ధతిగా ఉన్నది.

తీర్మానములను చేయుటలో నిర్వాహకం, శ్రామికులు కలిసి పనిచేయుటను ఈ ప్రజాస్వామ్య పద్ధతి ప్రోత్సహించుచున్నది. ఇది శ్రామికులను పరిశ్రమల యొక్క భాగస్వాములుగా చేయుట ద్వారా వారిని ప్రోత్సహించుచున్నది. పరిపాలన మరియు శ్రామికుల ఐక్యమత్య కార్యాచరణ ద్వారా సామాజికాభివృద్ధి మరియు దేశాభివృద్ధి సాధ్యమగును మరియు ఉత్పత్తి పెరుగును అని ఈ విధానము తెలియజేయుచున్నది.

ఈ) ఆర్థిక ప్రజాస్వామ్యము

ఆర్థిక ప్రజాస్వామ్యం అనునది అనేక తరగతులకు మధ్య సమానత్వం నెలకొల్పుటను సూచించును. అందరికీ కావలసిన ఆర్థికాభివృద్ధిని ఏర్పరచి సామాజిక మరియు ఆర్థిక తారతమ్యాలను, పేద-ధనిక వ్యత్యాసమును తొలగించి ఆర్థిక అభివృద్ధికి ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన కాల పరిస్థితులను ఏర్పాటు చేయట ఆర్థిక ప్రజాస్వామ్యం యొక్క ప్రధాన లక్ష్యమగును.

ఉ) సంపూర్ణాధికార ప్రజాస్వామ్యము

సంపూర్ణాధికార ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలు వారి యొక్క ప్రతినిధులను ఎన్నుకొనిన తర్వాత వేరే ఎటువంటి తీర్మానములను తీసుకునే అధికారం లేనివారిగా భావించబడుదురు. ప్రజాప్రతినిధులే దేశం యొక్క సకల తీర్మానములను చేయుదురు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల ద్వారా పరిపాలనా అధికారమునకు వచ్చినను వారు వారికి ఓటు హక్కును వినియోగించిన ప్రజల కన్నా మేలైనవారుగా ఉందురు. ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలనాధికారమును కైవసం చేసుకొన్నప్పటికీ సర్వాధికార పద్ధతిలోనే పాలన చేయుచున్నారు. ప్రజల కోరికల కన్నా పాలకుల యొక్క సిద్ధాంతములో వారి రాజకీయ పార్టీ యొక్క సిద్ధాంతములే మేలైనవిగా ఈ ప్రజాస్వామ్య పద్ధతిలో కనిపించుచున్నది. ప్రజా సంక్షేమమనే ముసుగులో ప్రజలలో ఒక ప్రత్యేక వర్గమునకు వ్యతిరేకముగా హింసను పురికొల్పుచూ వాక్ స్వాతంత్ర్యం మరియు లిఖిత స్వాతంత్రమును లేకుండా చేసి ప్రజలందరిని సంపూర్ణంగా నియంత్రించి ఉంచుట దీని యొక్క లక్ష్యములగును. సంపూర్ణాధికార ప్రజాస్వామ్యం అనునది దేశం యొక్క ఆర్థిక రంగంపై పూర్తి ఆధీనమును కలిగియున్నది. పైగా దీని ద్వారా ప్రజలను కూడా నియంత్రించుచున్నది.

ఊ) అతివాద ప్రజాస్వామ్యము

ఈ ప్రజాస్వామ్య పద్ధతిని ప్రఖ్యాగాంచిన భారత రాజకీయ విమర్శకులు M.N. రాయ్ గొప్ప ప్రజాస్వామ్య పద్ధతి అని సిఫారసు చేశారు. ఈ పద్ధతిలో మాత్రమే నిజమైన ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందునని ఇతను విశ్వసించెను. ఈ ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజా ప్రతినిధులు మరియు ప్రజా పాలకులు ప్రజలకు ప్రత్యక్ష జవాబుదారీగా ఉందురు. తీవ్రవాద ప్రజాస్వామ్యము అనునది మానవత్వం మీద అమితమైన విశ్వాసమును కలిగియున్నది. ఎన్నుకోబడిన శాసనసభ ప్రతినిధులు కన్నా ప్రజలే రాజకీయ అధికారం యొక్క నిజమైన నాయకులు అని ఈ విధానం తెలియజేయుచున్నది.

ప్రజల భాగస్వామ్యంతో కూడిన నిజమైన ప్రజాపాలనయే అతివాద ప్రజాస్వామ్యమును స్థాపించినది. దీనిలో ఎన్నుకోబడినవారు, అధికారులు ప్రజలకు బాధ్యులుగా ఉందురు. అవసరమైతే ప్రభుత్వమును మార్చు అధికారము ప్రజల దగ్గర ఉన్నది.

ఎ) ప్రజా నిర్ణయ ప్రజాస్వామ్యము

ప్రజా ఎన్నికల పద్ధతి ప్రజాస్వామ్య ప్రభుత్వములో ప్రజలు వారి ప్రతినిధులను లేక

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 74 30-03-2023 19:19:12

పార్టీని ఎన్నుకొనుటలోను, సాధారణ సమస్యలలో ముఖ్య నిర్ణయాలను చేయుటలోను, నూతన రాజకీయ వ్యవస్థను ఎన్నుకొనుటలోను మరియు మాగాణ స్వతంత్ర నిర్ణయం మొదలగువాటిలో సాధారణ ఎన్నికల ద్వారా వారి యొక్క స్థిరత్వమును తెలియజేయుదురు. ప్రజలు కోరినట్లయితే ఒక శాసనం తీసుకొని రావటానికి పార్టీ సిద్ధాంతమును రూపొందించు హక్కు ఈ ప్రజాస్వామ్య పద్ధతిలో ఉన్నది. ఒక నిర్ణీత పరిధిలో ప్రజలు వారి యొక్క సమ్మతిని సంతకం చేసిన విన్నపం ద్వారా తెలియపరచి వారు ఇష్టపడిన మార్పులను చేయుటకు ప్రభుత్వమునకు సిఫారసు చేయుదురు.

పైగా ఒక ఎన్నుకోబడిన ప్రతినిధి సక్రమంగా పని చేయనియెడల లేక ప్రజాసమ్మతికి వ్యతిరేకంగా పని చేయునపుడు ప్రజలు ఒక నిర్ణీత పరిధిలో తమ సంతకాలను అతనికి వ్యతిరేకంగా సేకరించి దాని ద్వారా అతనిని పదవి నుండి తొలగించవచ్చు. (ఈ పద్ధతికి ఉపసంహరణ పద్ధతి అని పేరు).

కృత్యము

క్రింది వాక్యములలో ఏది ఒప్పు లేక తప్పు?

1. రాచరిక పరిపాలనా పద్ధతి ప్రస్తుతం ఆచరణలో లేదు. **జవాబు:** _____
2. మునుపు ఎన్నడూ లేనంతగా దేశములకు మధ్య గల సంబంధములలో ప్రజాస్వామ్య పద్ధతి మరింతగా అవలంబించబడుచున్నది. **జవాబు:** _____
3. ప్రస్తుతం దాదాపుగా అన్ని దేశములలోని పాలకులు ప్రజలచే ఎన్నుకోబడుచున్నారు. **జవాబు:** _____
4. ప్రస్తుత ప్రపంచంలో సైనిక నియంతలు ఎవరూ లేరు. **జవాబు:** _____
5. ప్రజాస్వామ్య ప్రభుత్వం కన్నా ఏది స్వచ్ఛమైన రాజకీయ పాలనా ప్రభుత్వం?
6. ప్రజల అజ్ఞానం (అమాయకత్వం) ఎక్కువగా ఉన్న దేశములలో ప్రజాస్వామ్య పద్ధతి అపజయం పాలగుచున్నది.
7. ప్రజల యొక్క హక్కులు హరించబడినపుడు ప్రజాస్వామ్యము అపజయం పాలగును.

ప్రజాస్వామ్యం గురించి మేధావుల అభిప్రాయము



ప్రజాస్వామ్యం అనునది సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ పరిధిలో ఉండు ఒక నిదర్శనము లేక సత్యం.

– జార్జ్ డగ్లస్, హోవార్డ్ కోల్



1. ప్రజాస్వామ్యము అనునది అత్యధిక ప్రజలచే నడపబడు ప్రభుత్వము.

2. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఉన్నతాధికారము ప్రజల వద్ద ఉండును. ఈ అధికారమును ప్రజలు ప్రత్యక్షంగాను లేక పరోక్షంగాను వారి యొక్క ప్రతినిధులను ఎన్నుకొనుటకు ఉపయోగింతురు. ఇక్కడ ఎన్నికలు క్రమానుగతంగా మరియు స్వేచ్ఛగా నిర్వహించబడును.

– థామస్ జెఫెర్సన్

5.2 ప్రజాస్వామ్య సిద్ధాంతములు

ప్రజాస్వామ్యమను సిద్ధాంతం అనేక చారిత్రక కాలఘట్టములలో పలు వేర్వేరు నాగరికతలలో అనేక విధములుగా ఉపయోగించబడినది. ప్రజాస్వామ్యం యొక్క ప్రాచీన సిద్ధాంతము పురాతన గ్రీకు దేశంలో జనించినది. గ్రీకు దేశంలో ప్రఖ్యాతిగాంచిన నగర రాజ్యములన్నీ ప్రత్యక్ష ఎన్నికలు, ప్రజా సిద్ధాంతాలపై వివాదములు మరియు ప్రజా నిర్ణయమును గైకొను పద్ధతి మొదలగు ప్రజాస్వామ్య సిద్ధాంతములను కలిగియుండినవి. గ్రీకుల నాగరికత, సాంప్రదాయములు మరియు భాష మొదలైనవి ఐరోపా, ఉత్తర మరియు దక్షిణ అమెరికా దేశములలో నెమ్మదిగా వ్యాప్తి చెందుచున్నప్పుడు ప్రజాస్వామ్యం ఒక పాలనా విధానముగా ఆ ప్రాంతములందు వ్యాపించెను.

గ్రీకు ప్రజాస్వామ్య పద్ధతి ప్రాతినిధ్య ప్రజాస్వామ్యంగా అభివృద్ధి చెందుటకు ప్రారంభమైనప్పటి నుండి దాని ముఖ్యత్వం మరియు దాని ప్రస్తుత పొంతన పురోగమించెను. తరువాత

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 75 30-03-2023 19:19:12

ప్రాతినిధ్య ప్రజాస్వామ్య పద్ధతి జ్ఞానోదయ కాల ఘట్టములలో ఒక ప్రధాన పరిపాలనా పద్ధతిగా అనేక ఐరోపా దేశములలో వ్యాప్తి చెందెను. అమెరికా విప్లవం (1775–1783) మరియు ఫ్రెంచ్ విప్లవము (1789–1799) కాలంలో ప్రజాస్వామ్యం అన్ని వర్గాల ప్రజల యొక్క గొప్ప కోరికగా రూపాంతరం చెందినది. ప్రస్తుతము ప్రజాస్వామ్యం అనునది వివిధ ప్రజలచే, నాగరికత, దేశము మరియు భాష మొదలగువాటికి అతీతంగా అందరిచే అంగీకరించబడిన ఒక పరిపాలనా పద్ధతిగా మార్పు చెందినది. ప్రజాస్వామ్య సిద్ధాంతములు వాటి లక్ష్యములు మరియు పరిణామాల ఆధారంగా అనేక రకములుగా విభజింపబడినవి.



5.2.1 సాంప్రదాయ ప్రజాస్వామ్య సిద్ధాంతము:

ప్రాచీన గ్రీకు దేశములో ప్రత్యక్ష ప్రజాస్వామ్య పద్ధతిగా సాంప్రదాయ ప్రజాస్వామ్య పద్ధతి రూపొందినది. ఈ ప్రజాస్వామ్య పద్ధతి ఏథెన్స్ నగరంలో మొట్టమొదటిగా క్రీ.పూ. 800–500 మధ్యకాలంలో రూపొందినది. ఏథేన్స్ నగరం యొక్క ప్రత్యక్ష ప్రజాస్వామ్య పద్ధతిలో నగర రాజ్యములో (city-state) పౌరులు అందరూ శాసనసభ సభ్యులగుదురు. వీరు శాసనములను రూపొందించుట, నిర్ణయములను గైకొనుట మొదలగు కార్యములలో ప్రత్యక్షముగా పాల్గొనిరి. పౌరసత్వం పొందిన పౌరులు తక్కువ సంఖ్యలో ఉన్నందువలన వీరు నగరం యొక్క ప్రధాన ప్రాంతములో గుమికూడి వివాదించుటకు సరళంగా ఉండినది. పౌరులందరూ వారి యొక్క అభిప్రాయములను స్వతంత్రముగా తెలియజేయుటకు, వివాదించుటకు మరియు ఓటు వేయుటకు సంపూర్ణమైన హక్కును కలిగియుండిరి. దీనినే సాంప్రదాయ ప్రజాస్వామ్యమని పిలిచెదరు. సాంప్రదాయ ప్రజాస్వామ్యము విజయవంతముగా పనిచేయుటకు రెండు నిబంధనలు ఉన్నవి. అవి: అ) పౌరుల జన సంఖ్య తక్కువగా ఉండవలెను. అప్పుడే వారు వివాదములలో పాలు పంచుకొని ముఖ్యమైన వివాదములపై ఓటు వేయుటకు వీలగును. ఆ) పౌరులందరూ ప్రభుత్వములో పాలుపంచుకొను విధంగా సాంప్రదాయ ప్రజాస్వామ్యము యొక్క ఆర్థిక విధానము ఉండవలెను.

ప్రాచీన ప్రజాస్వామ్యం యొక్క సూత్రములు దిగువ ఇవ్వబడినవి.

అ) రాజకీయం యొక్క ప్రధాన భావములుగా ప్రజల మధ్యలో సమానత్వము, స్వతంత్రము, చట్టం మరియు న్యాయమునకు గల గౌరవము మొదలగునవి ఉండవలెను.

ఆ) ప్రజలందరికీ వర్తించు మరియు అందరిని సమానంగా చూచుకొను న్యాయ వ్యవస్థ సమాజము యొక్క సకల ప్రదేశములలో ఉండవలెను సరళమైన మరియు అందరికీ స్వతంత్ర రాజకీయ జీవిత విధానము ఉండవలెను.

ప్రభుత్వము యొక్క యంత్రాంగములోనూ, ప్రజల యొక్క భాగస్వామ్యము కలిగియుండుట ప్రాచీన ప్రజాస్వామ్యం యొక్క ప్రత్యేకత.

రక్షణాత్మక ప్రజాస్వామ్యము:

హక్కులను రక్షించు ప్రజాస్వామ్య పాలనగా ఇది ఉండుటచే ఈ ప్రజాస్వామ్య పద్ధతి రక్షణాత్మక ప్రజాస్వామ్యముగా పిలవబడుచున్నది. ఈ పద్ధతి ద్వారా మానవులు వారి యొక్క హక్కులను, స్వతంత్రమును కాపాడుకొనుచున్నారు. 17 మరియు 18వ శతాబ్దములో ప్రారంభమైన ఈ రక్షణాత్మక ప్రజాస్వామ్యము హక్కులను ఆధారంగా చేసుకుని ఉండినది. ఇది దేశ ప్రజల యొక్క మానవ హక్కులు మరియు స్వతంత్ర్యమును కాపాడుటకు మార్గదర్శకాలను కలిగియున్నది. బ్రిటన్ యొక్క ప్రఖ్యాతిగాంచిన రాజకీయ మేధావియైన జాన్ లాక్ (1631– 1704) ఈ ప్రజాస్వామ్య పద్ధతిని సమర్థించిన వారిలో ప్రథములు. సహజ హక్కులైన జీవన హక్కు, స్వతంత్ర హక్కు మరియు ఆస్తి హక్కు ఎంత వరకు ఒక్కొక్క మానవునికి లభ్యమగునో అంతవరకు వారి యొక్క స్వతంత్రము ఓటు హక్కు ఉండునని లాక్ పేర్కొనెను. జెర్మీబెంతమ్ (1748–1832), జేమ్స్ మిల్ (1773–1836)

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 76 30-03-2023 19:19:13

మరియు జాన్ స్టూవర్ట్ మిల్ (1806-1873) మొదలగు ఆదర్శవాద మేధావులు రక్షణాత్మక ప్రజాస్వామ్య పద్ధతిని ఆదరించుచున్నారు.

రక్షణాత్మక ప్రజాస్వామ్యం యొక్క ప్రాథమికాంశాలు

- రక్షణాపరమైన ప్రజాస్వామ్యం ప్రజల సార్వభౌమాధికారంపై విశ్వాసమును కలిగియున్నది.
- ప్రజా సార్వభౌమాధికారం మరియు ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం రెండునూ చట్టపరమైనవిగా అంగీకరించబడెను.
- పౌరుల స్వాతంత్రము మరియు హక్కులను రక్షించుట ఒక ప్రభుత్వము యొక్క ప్రాథమిక బాధ్యత.
- అధికార వర్గం ప్రజలకు జవాబుదారిగా ఉండును. దీనిని స్థిరపరచుటకు అప్పుడప్పుడు ఎన్నికలు జరుపబడును.
- న్యాయవ్యవస్థ, నిర్వాహణ మరియు శాసన సభాధికారములను అధికార భాగములుగా విభజించుట ద్వారా హక్కులు, స్వతంత్రం మొదలగువాటిని రక్షించుటకు విశేషాధికారములు అందరికీ సమానముగా ఒసంగుటకు సాధ్యమగును.
- హక్కులను ఆధారము చేసుకొని రక్షించు ప్రజాస్వామ్య, రాజకీయ వ్యవస్థను కలిగి ఏర్పాటు చేయబడినది. రాజ్యాంగ వాదనతో పరిపాలకుడు మరియు పరిపాలించబడువారు అందరూ రాజ్యాంగం నిర్ణయించిన నియమనిబంధనలకు కట్టుబడినవారై ఉందురు. రాజ్యాంగం మాత్రమే అధికారం యొక్క హామీదారుడిగా భావించబడును. ఇదే హక్కులకు మరియు స్వతంత్రమునకు హామీ చేకూర్చును.

5.2.2 ప్రజాస్వామ్యం యొక్క మార్క్సిస్టు సిద్ధాంతము

మార్క్సిస్టు సిద్ధాంతమనునది ప్రజాస్వామ్యమును సమాజంలో ఉన్న వర్గ విభజన భాగంగా పరిగణించుచున్నది. ఈ వర్గ విభజన పారిశ్రామిక విప్లవ కాలములో ప్రారంభమైనది. ఈ కాలములో సమాజము రెండు వర్గములుగా విభజింపబడియుండినది. అవి యజమానులు లేక హక్కుదారుల వర్గము అనియు, శ్రామికులు లేక భాగస్వామ్య వర్గమ. మార్క్సిస్ట్ ప్రజాస్వామ్య సిద్ధాంతము అనునది ఎల్లప్పుడు యాజమాన్య ఆధిపత్యమున సవాలు చేయు విధముగా ఉండినది. మార్క్సిస్ట్ సిద్ధాంతం ఎన్నికల సంబంధమైన హక్కులను బలపరచలేదు. బదులుగా ఆర్థిక హక్కులనే బలపరిచి సమధర్మ ప్రజాస్వామ్యము రూపొందుటకు పాటుపడినది.

మార్క్సిస్ట్ ప్రజాస్వామ్యము యజమాని వర్గం యొక్క క్షీణతను, దాని తర్వాత విప్లవము ద్వారా సామాజిక మార్పునకు అంకురార్పణము చేయుటను సమర్థించినది. సమధర్మ సిద్ధాంతం ద్వారా రాజకీయాధికారం సాధ్యమని ఇది దేశం యొక్క అభివృద్ధియని, ఉత్పత్తి హక్కును సరిసమానంగా ప్రజలకు విభజించే సూత్రం ఆధారంగా మాత్రమే వీలగునని తెలుపుచున్నది. వర్గభేదములు ప్రత్యేక వెసులుబాటు మొదలగువాటిని తొలగించుట ద్వారా స్వతంత్రము, సాంఘిక స్థితి మరియు ప్రజాస్వామ్యము మొదలైనవి సాధ్యమగును అని మార్క్సిస్ట్ ప్రజాస్వామ్యవాదులు వాదించుచున్నారు.

సమధర్మ మేధావులందరికీ విద్యా సౌకర్యములు అందించుట ద్వారా ప్రజలు వారినివారే పరిపాలించుకొందురని తెలిపిరి. మార్క్సిస్ట్ సిద్ధాంతం స్వేచ్ఛావాద ప్రజాస్వామ్యమును నకిలీయైనదని విమర్శించినది. ఇది పాలించు వర్గమునకు సహాయముగా ఉన్నదని ఈ సిద్ధాంతం విమర్శించబడినవి. ఆర్థిక అసమానత్వం వర్గ విభజనకు ప్రధాన కారణమని ఉత్పత్తి మరియు దాని వినియోగంను హక్కు వర్గవిభజనను ఏర్పరుచుచున్నదని క్రింది మార్పులను చేయుట ద్వారా ప్రజాస్వామ్యంలో సమధర్మము అభివృద్ధి చెందునని మార్క్సిస్ట్ సిద్ధాంతము తెల్పుచున్నది. అ) మార్క్సిస్టు ప్రజాస్వామ్యవాదులు ప్రభుత్వమును ప్రజలకు వ్యతిరేకంగా నేరములు మోపు ఒక వ్యవస్థగా చూసిరి. వీరు దేశము యొక్క సైన్యమునకు బదులుగా పౌరులతో కూడుకొన్న పౌర సైన్యము ఏర్పాటు చేయదలచిరి. ఆ) ప్రభుత్వమును

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 77 30-03-2023 19:19:13

నడుపువారిని ఎన్నుకొనుట మరియు వారు సక్రమంగా నిర్వాహకముచేయని స్థితిలో వారిని పదవి నుండి తొలగించుట ఇ) రాజకీయ రంగులోని రక్షణదళమును పూర్తిగా తొలగించుట. ఈ) రాచరిక ప్రభుత్వమును లేకుండా చేయుట.

ప్రజాస్వామ్యం గూర్చి రాజకీయ నాయకుల భావనలు



ప్రజాస్వామ్యమే సమధర్మమునకు మార్గదర్శకమగును. – కారల్ మార్క్స్



ప్రజాస్వామ్యం అనునది ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలచే ఏర్పడిన ప్రభుత్వమగును. – అబ్రహం లింకన్



బలహీనులకు, బలవంతులకు సమానమైన అవకాశం కల్పించుట ప్రజాస్వామ్యంలో మాత్రమే జరుగును అనునది నా అభిప్రాయం. ఇది అహింసాత్మకమైన మార్గములో మాత్రమే సాధ్యపడును. – మహాత్మా గాంధీ

5.2.3 ప్రజాస్వామ్యంలో ఉన్నత వర్గవాద సిద్ధాంతము

ప్రజాస్వామ్యంలో సాంఘిక మరియు ఆర్థిక రంగములలో పై శ్రేణిలో ఉన్నటువంటి వారి పాత్రను నివారించుటకు వీలుకాదు. అనేక శతాబ్దాలుగా ఉన్నత శ్రేణి వర్గము ముఖ్యమైన వనరులను వారి యొక్క ఆధీనంలో ఉంచుకున్నారు. ఈ వర్గములో ఉన్నత శ్రేణిలో ఉన్నవారు భూస్వాములుగాను, పరిశ్రమల యజమానులుగా వుండిరి. తరువాత వీరు ప్రభుత్వాధికారమును గైకొని పాలించుటకు ప్రారంభించిరి. ఉన్నత వర్గం ప్రజాస్వామ్య సిద్ధాంతకర్తలలో విల్ప్రాడో పెరాటో (***Vilfredo Pareto***) (1848–1923), గ్వాటనోమాస్కో (***Gaetano Mosca***) (1857–1941) మరియు రాబర్ట్ మైకల్స్ (1876–1936) మొదలగు ముగ్గురు ముఖ్యమైనవారు. బ్రాటో, ప్రజలను పాలించు ఉన్నత వర్గం మరియు పాలించని ఉన్నత వర్గం అని రెండు వర్గములుగా విభజించిరి. పాలించు ఉన్నత వర్గము వద్ద ప్రభుత్వ అధికారం ఉండినది. వీరు తమ యొక్క అధికారమును విద్య, సాంఘిక స్థితి, రాజకీయ సంబంధములు మరియు సంపద ద్వారా పొందిరి. పెరాటో వీరి లక్షణములను మానసికశాస్త్రం ప్రకారం రెండుగా విభజించిరి. ఆ) నక్కలు – తాంత్రిక ఉపాయం ద్వారా ప్రజలను మోసగించి పరిపాలించుదురు. తంత్రము ద్వారా ప్రజల యొక్క మద్దతును పొందుదురు. ఆ) సింహాలు – ఆధిక్యం చెలాయించి బలప్రయోగం ద్వారా మరియు హింసా మార్గము ద్వారా ప్రభుత్వమును పరిపాలించెదరు.

ప్రజాస్వామ్యము మరియు సమధర్మం మొదలైన సమాన భావములను విమర్శించి దానికి వ్యతిరేకంగా ఉన్నతవాదము అభివృద్ధి చెందినది. అయితే రాబర్ట్ మైకెల్ ప్రజాస్వామ్యము గురించి వేరే విధమైన అభిప్రాయమును కలిగియుండెను. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు అధికారం ఇవ్వబడి పరిపాలనలో ప్రజల యొక్క లేక ప్రజాప్రతినిధుల యొక్క పాత్ర ఉండునట్లు కన్పించిననూ వారిలో స్వల్ప వర్గం మాత్రం అందరి తరపున తీర్మానములను నెరవేర్చి లక్ష్యములను రూపొందించి నిర్వహణలో ఆధిక్యతను చెలాయింతురు. దీనిని అల్పజనాధిపత్య వర్గ పాలన యొక్క కఠిన శాసనం (iron law of oligarchy) అని ఇతను పేర్కొనెను.

5.2.4 ప్రజాస్వామ్యము యొక్క బహుత్వ సిద్ధాంతము

ఇది అల్ప సంఖ్యాక వర్గం యొక్క కోర్కెలు మరియు హక్కులు కొరకు పోరాడునది కావున దీనిని ఉదారవాద ప్రజాస్వామ్యము యొక్క ప్రాథమిక సిద్ధాంతములను కలిగియున్నదిగా చెప్పవచ్చు. ఇది ప్రజాస్వామ్య పరిపాలన కొరకు కొన్ని సంఘములు ఏర్పాటు చేయబడవలెనని తెలుపుచున్నది. ముఖ్యముగా శాసనశాఖలో రెండు సభలు పరిపాలించుటకు సమాఖ్య పద్ధతి విధానమును కొన్ని ఈ సిద్ధాంతము సిఫారసు చేయబడినది. బహుత్వ ప్రజాస్వామ్యములో సమాజం యొక్క అనేక విధములైన సంఘములు పాల్గొని వారి యొక్క హక్కులను రక్షించుకొనుటకు వీలగును. ఈ విధమైన ప్రజాస్వామ్యములో సమాజం యొక్క అనేక

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 78 30-03-2023 19:19:14

రకములైన సంఘముల చెంత అధికారము విభజించి ఇవ్వబడుచున్నది.

దీని ద్వారా సమాజం యొక్క అన్ని వర్గములు లాభమును పొందుచున్నవి. ప్రజాస్వామ్యములో సరైన కాల విరామములో ఎన్నికలు నిర్వహించబడవలయును. దీనిలో రాజకీయ పార్టీలు, సంఘాలు మరియు వ్యక్తుల మధ్య రాజకీయ పోటీని బహుళత్వం ప్రజాస్వామ్య పద్ధతి ఆధారించుచున్నది. జేమ్స్ మాడిసన్ (***James Madison***), జాన్ స్టువర్ట్ మిల్ (***John Stuart Mill***) మరియు టాక్విల్ (T***ocqueville***) వంటి ఆదర్శవాద సిద్ధాంతకర్తలు ఎన్నికల ద్వారా మాత్రమే విభిన్న ప్రజల కోరికలు బహిర్గతమగునని తెలిపిరి. రాబర్ట్ డాల్ (***Robert Dahl***) అను మేధావేత్త ప్రభుత్వ అధికారం మరియు అధికార పరిధిలో సాపేక్ష స్వయంప్రతిపత్తిని ఆస్వాదించుటకు పెద్ద సంఖ్యలోని విభిన్న సమూహాలు, సంఘాలు, సంస్థల ద్వారా బహుస్వామ్యం అవసరమని తెలిపెను.

మీకు తెలుసా?

రాబర్ట్ డాల్ సిద్ధాంతంలో తరువాత ఒక మార్పు చేయబడినది. అమెరికాలో ప్రజాస్వామ్యం పని చేయు పద్ధతిని విశేషంగాను వివరించుటకు కూలిపోయిన బహు సంఖ్యా పాలన అను సిద్ధాంతమును ఆదరించుటకు ఆ యొక్క మార్పును రాబర్ట్ డాల్ చేసిరి.

5.2.5 ప్రజాస్వామ్యము యొక్క చర్చనీయాంశ సిద్ధాంతము

సామూహిక చర్చలు, వివాదములు మరియు ఉపన్యాసములు మరియు వాదప్రతివాదనల ద్వారా ప్రజల యొక్క సంక్షేమము రక్షించుట ప్రజాస్వామ్యం యొక్క ఉద్దేశం. దీనినే ప్రజాస్వామ్య పద్ధతి బలపరచుచున్నది. ప్రజల భాగస్వామ్యం మరియు వివాదములు మొదలగునవి గ్రామ పరిధిలో చాలాకాలంగా సుస్థిరంగా ఉన్నవి. ప్రభుత్వము యొక్క కార్యాచరణను క్రింది స్థాయి పంచాయతీల కార్యాలయాలు బలపరచుచున్నవి. జేమ్స్ మిల్లర్ అభిప్రాయం ప్రకారం లోతైన వివాద సిద్ధాంతమనునది భాగస్వాముల యొక్క

కృత్యము

అ) ప్రజాస్వామ్య పరిపాలన కొనసాగు సమాజములో మతమును మరియు రాజ్యమును విభజించుట యొక్క ముఖ్యత్వమేమి?

ఆ) ప్రభుత్వ పాఠశాలలు ఏ మతమును కూడా ఎందుకు ప్రోత్సహించకూడదు?

ఇ) భారతదేశము ఒక లౌకికవాద దేశమని పిలువబడుటకు ఏవైనా రెండు కారణములను తెలుపుము.

ఈ) భారతదేశము ఒక లౌకిక రాజ్యముగా తన ఉనికిని చాటుకొనుటలో భయాందోళనలు కలిగించు మూడు కారణములను తెలుపుము.

ఉ) నీవు పత్రికలలో పంచాయతీ లేక నగరపాలక శాసనసభ, రాష్ట్ర శాసనసభ అను ప్రజాస్వామ్య సంస్థలలో ఎన్నుకోబడిన సభ్యులు యొక్క పదవీకాలం ఐదు సంవత్సరములుగా నిర్దేశించబడినది అని చదివియుండెదవు. అందులకు గల కారణములను తెలుపుము.

ఊ) దినపత్రికలో నీవు కనుగొన్న ఏవైనా మూడు రకములైన పోరాటములను జాబితా పరచి దానిని ఒక చార్టులో అతికించి మీ యొక్క తరగతి గదిలో ప్రదర్శించుము.

ఎ) తరగతి గదిలో ఉన్న అందరు విద్యార్థులు విడతల పద్ధతిలో పాల్గొనుట: ప్రజాస్వామ్యం యొక్క లోపాలను గూర్చి మొదటి విద్యార్థి నుంచి ప్రారంభించి ఒక్కొక్క విద్యార్థిగా అందరూ ఉపన్యసించవలెను.

ప్రస్తుత కాలంలో ప్రజాస్వామ్య పద్ధతి ఒక విశిష్ట ప్రభుత్వ పద్ధతిగా రూపొందియున్నది. అయినను దానిలో లోపాలు లేకుండా లేదు. ఈ వాక్యము సరైనదని నిరూపించుటకు ఏవైనా ఐదు లోపములను వ్రాయుము.

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 79 30-03-2023 19:19:14

ప్రజా వివాదము మరియు దానిద్వారా అందరి యొక్క అభిప్రాయమును వెలువరుచు అంతర్గత తీర్మానములు అను అంశములను కలిగియున్నది. దీని ప్రత్యేకాంశము ప్రజలు ఓర్పుతో (సహనముతో) వేరే అభిప్రాయమును అడుగుట దాని ఆధారంగా వారి యొక్క భావనలో మార్పులను తీసుకు వచ్చుటయగును. ప్రజా వైఖరులు మరియు ప్రజాభిప్రాయమే దీర్ఘవాద సిద్ధాంతమును ఆధారంగా కలిగిన ప్రజాస్వామ్యం యొక్క ముఖ్యమైన లక్షణమగును.



ఈ ప్రజాస్వామ్య పద్ధతి ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం మరియు ప్రత్యక్ష ప్రజాపాలనతో అనుసంధానం చేయబడింది. న్యాయ సంబంధమైన సిద్ధాంతాలలో ప్రఖ్యాతిగాంచిన శాస్త్రవేత్తలైన రాల్స్ (Rawls) మరియు హెబర్‌మాస్ (Habermas) అను ఇరువురు రాజకీయ పరీక్ష అనునది పద్ధతిగా చట్టరీత్యా ఉండవలెనని, ఒక స్పష్టమైన లక్ష్యం వైపు గల స్వతంత్రమైన వివాదము, సమానమైన మరియు వివిధ సభ్యుల మధ్య జరిగి దాని ఆధారముగా రాజకీయ ఎన్నికలు ఉండవలెనని తెలిపిరి.

నిదర్శన అధ్యయనం

రెండు వ్యంగ్య చిత్రాల కథ



ఆధారం: ది హిందూ: 31-12-2007,
చిత్రకారుడు: సురేంద్ర

నేపాల్‌లో జరిగిన ఏప్రిల్ విప్లవము మరియు ప్రజాస్వామ్యము

ఏప్రిల్ నెల 2006 సంవత్సరం ఏడు పార్టీల కూటమి (SPA) అను ప్రజాస్వామ్యమును ఆదరించు నాయకులు నేపాల్ రాజధానియైన ఖాట్మండును ముట్టడించి 7 ప్రాంతములలో వ్యతిరేక ఉద్యమములు జరుపుటకు ప్రజలకు ఆహ్వానము పంపిరి. దానిని అంగీకరించి అక్కడ గుమికూడిన లక్షలాది నేపాల్ దేశ ప్రజలు నియంతృత్వ రాచరిక పరిపాలనకు అంతిమగీతం పాడిరి. వీరు సంపూర్ణమైన ప్రజాస్వామ్యమును ఏర్పాటు చేయుటకు నేపాల్ దేశ రాజుతో పోరాటం చేసిరి. ముందు ఎన్నడూలేని ఈ పోరాటం రాజైన జ్ఞానేంద్రను పదవీ భ్రష్టుని చేసి ప్రజాస్వామ్య ప్రభుత్వ స్థాపనకు దారి తీసింది.

నిదర్శన అధ్యయనం

భూటాన్‌లో ఒక చారిత్రాత్మక ప్రత్యేక పరిణామము



ఆధారం: ది హిందూ – 3-11-2008,
చిత్రకారుడు: కేశవ్

భూటాన్ యొక్క నాలుగవ రాజైన జిగ్‌మే సింగ్‌యో వాన్‌చక్ (Jigme Singye Wangchuck) భూటాన్‌లోని 20 జిల్లాలను సందర్శించిరి. ఒక చారిత్రక ప్రత్యేక మార్పును వివరించుటకే అతని యొక్క ఈ ప్రయాణము జరిగినది. భూటాన్ రాజు ఆ దేశ వంశపారంపర్య రాచరిక ప్రభుత్వము నుండి శాసనసభ ప్రజాస్వామ్య పాలనకు మారుటకైన ఆవశ్యకతను తమ ప్రయాణంలో ప్రజలకు తెలియజేసిరి. ఇతను 2006 సంవత్సరం తను 34 సంవత్సరములుగా అధిష్టించి యుండిన సింహాసనమును త్యజించిరి. భూటాన్ దేశపు శాసనశాఖ ప్రజారాజ్య పద్ధతికి మార్పు చెందినది. ప్రభుత్వం యొక్క

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 80 30-03-2023 19:19:15

నాయకుడిగా భూటాన్ రాజు యొక్క కుమారుడు, జిగ్‌మే కేసర్ నమ్‌కెయిల్ వాంగ్‌చక్ (Jigme Khesar Namgyel Wangchuck) బాధ్యత వహించెను. ప్రస్తుతం భూటాన్ శాసనసభ ప్రజా ప్రభుత్వమును కలిగియున్నది మరియు రాజైన జిగ్‌మే కేసర్ నమ్‌కెయిల్ వాంగ్‌చక్ (Jigme) ఒక రాజ్యాంగబద్ధమైన రాజు అయ్యెను.

ఆధునిక మరియు సమకాలీన ప్రజాస్వామ్యము (Modern and Contemporary Democracy)

ఆధునిక మరియు సమకాల ప్రజాస్వామ్యం 18వ శతాబ్దపు అంతిమదశలో పశ్చిమ ఐరోపాలో పారిశ్రామిక విప్లవ ఫలితంగా రూపొందినది. దానితో సహా కార్మికుల ఉద్యమాలు, సాంఘిక ఉద్యమాలు మరియు సాంఘిక మార్పులు ఉద్భవించెను. ఆధునిక మరియు సమకాలీన ప్రజాస్వామ్యం యొక్క ప్రత్యేకాంశములు

- లిఖిత రాజ్యాంగం ప్రజల యొక్క రోజువారీ జీవితంలోని అవసరాలకు అనుగుణంగా రాజకీయ నేతలు అధికారులు దీనిని కలిగి ఉండవలెను.
- వ్యక్తిగత మానవునికి, సామాజిక వర్గములకు ప్రత్యేకముగా బలహీనులు మరియు మతపరమైన అల్పసంఖ్యాకుల వర్గ ప్రజలకు రాజ్యాంగం ద్వారా హామీ ఇవ్వబడిన ప్రాథమిక హక్కులు మరియు మానవ హక్కులు.
- రాజ్యము యొక్క వేర్వేరు శాఖల మధ్య అధికార విభజన
- ప్రభుత్వము (కార్యనిర్వహక అధికారం) శాసనమండలి శాసనాధికారం మరియు న్యాయ వ్యవస్థ (న్యాయాధికారము)
- అభిప్రాయ, వాక్కు, వ్రాత మరియు పత్రికా స్వేచ్ఛ
- మత స్వాతంత్ర్యము
- అందరికీ సమానమైన మరియు సాధారణ ఓటు స్వాతంత్ర్యము (ఒకరికి ఒక ఓటు.) మరియు 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు.

ప్రజాస్వామ్యములోని ముఖ్య అంశముగా అధిక మెజారిటి పరిపాలన భావించబడినను, ఈ పరిపాలనా విధానము న్యాయబద్ధమైన మరియు స్వతంత్రమైన ఎన్నికల ద్వారా సాధ్యమగును. పైగా హక్కులకు ఇవ్వబడు ముఖ్యత్వం, రాజకీయ అభిప్రాయములను బహిర్గతపరచు స్వతంత్రము, వాక్ స్వాతంత్రం మరియు పత్రికా స్వాతంత్ర్యము మొదలైనని ప్రాతినిధ్య ప్రజాస్వామ్యంలో చెప్పుకోదగినవి. పైగా ప్రజలు రాజకీయ సమావేశంలో ఎన్నికల ప్రచారాల ద్వారా అభ్యర్థి ఎవరైనదని గ్రహింతురు. దాని ఆధారంగా వారి యొక్క ఓటును నిర్ణయించెదరు.

ప్రజాస్వామ్య విధానమైనది ఒక పార్టీ పరిపాలన విధానము నుండి బహుళ పార్టీల పరిపాలన పద్ధతి వరకు అనేక దేశములలో అనుసరించబడుచున్నది. పలు దేశములలో అందరికీ సమానమైన ఓటు హక్కు అను సిద్ధాంతం ఆధారంగా ప్రజాస్వామ్యము పనిచేయుచున్నది. ఆసియా మరియు ఐరోపా దేశములలో ప్రజాస్వామ్యమను పదమును ప్రజలు ఉదారవాద ప్రజాస్వామ్యముగా భావించుచున్నారు. దీని యొక్క ప్రత్యేకాంశములు రాజకీయ బహుముఖతత్వము, చట్టానికి ముందు అందరూ సమానం అను సిద్ధాంతం, జీవన హక్కు మరియు మానవహక్కులు మొదలైనవి. వాక్ స్వాతంత్ర్యమే ఆధునిక ప్రజాపాలన యొక్క ప్రాథమిక అవసరమగును.

ప్రజలచే ఎన్నుకోబడిన అన్ని ప్రభుత్వములు ప్రజల యొక్క వాక్ స్వాతంత్రం ద్వారా బాధ్యతాయుతమైనవిగా భావించబడుతున్నవి. ప్రస్తుతం సులభంగా లభ్యమగు సమాచారముల ద్వారా ప్రభుత్వమునకు ముఖ్యమైన తీర్మానాలను తీసుకొనుటకు సాధ్యపడుచున్నది. ప్రజాస్వామ్యము క్రింది విధంగా నిర్వచించబడినది.

అ) అధికార పోటీతో నిండిన రాజకీయ విధానము

ఆ) ప్రజా సేవలో పాల్గొనే హక్కు

ఇ) చట్టపరమైన పాలన

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 81 30-03-2023 19:19:15

ఆధునిక ప్రజాస్వామ్యము యొక్క రకములు

ప్రాతినిధ్య ప్రజాస్వామ్యము (Representative Democracy)



ప్రతినిధ్య ప్రజాస్వామ్యంలో అర్హత కలిగిన పౌరులందరూ ఓటు వేయడం ద్వారా తమ ప్రతినిధులను ఎన్నుకొనుచున్నారు. ప్రతి నియోజకవర్గమునకు ప్రతినిధులను ఆ నియోజకవర్గ ప్రజలు ఎన్నుకొనుచున్నారు. ప్రతి నియోజకవర్గం జనాభా ఆధారంగా విభజింపబడును. సాంఘిక, రాజకీయ మరియు ఆర్థిక అభివృద్ధికి ప్రతి రాజకీయ పార్టీ విడివిడిగా సిద్ధాంతములను, సూత్రములను మరియు ప్రణాళికను కలిగియుండును. వీటిని నిశ్చితంగా పరిశీలించి ప్రజలు వారి యొక్క ప్రతినిధులను ఎన్నుకొనుచున్నారు. విజయావకాశము, ప్రజల దగ్గర ఉన్న పేరు ప్రతిష్టలు మొదలగువాని ఆధారంగా పార్టీలు వారి యొక్క అభ్యర్థులను ఎంపిక చేయుచున్నవి.

ఎన్నికల సమయంలో పార్టీలు వాటి యొక్క ప్రణాళికలు మరియు సిద్ధాంతములను ఎన్నికల ప్రకటనలో ప్రజలకు తెలియజేయుదురు. భారతదేశము వంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశములో జాతీయ మరియు ప్రాంతీయ పార్టీలు వారి యొక్క భవిష్యత్ ప్రణాళికలను, దానిని సాధించు మార్గాలను ఎన్నికల ప్రకటనగా తయారుచేసి దాని ద్వారా ప్రజల యొక్క విశ్వాసమును గెలుపొందుటకు ప్రయత్నించును.

ఒక పౌరుడు, పార్టీ తరఫునకాక స్వతంత్రంగా ఎన్నికలలో పోటీ చేయుటకు ఇష్టపడినప్పుడు అతను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయుటకు అనుమతించబడును. ప్రాతినిధ్య ప్రజాస్వామ్య విధానములో రాజకీయ పార్టీలు పోషించు పాత్ర ముఖ్యమైనది. రాజకీయ పార్టీలు అప్పుడప్పుడు జరుగు ప్రజా కూటములలో ప్రభుత్వం యొక్క సిద్ధాంతములను విమర్శించి లేక ఆదరించి వెలువరించు ప్రకటనల ద్వారా ప్రజలను మేల్కొల్పుచున్నారు. కావున దీని ద్వారా రాజకీయ పార్టీలు, ప్రజలను తమ అవసరములను గ్రహించునట్లు చేయుచున్నవి. పైగా దానితో సహా ముఖ్య సమస్యలలో ఒక సమైక్య అభిప్రాయమును రూపొందించుచున్నవి. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ విధానముచే అంగీకరించబడిన వారగుదురు. ఈ ప్రతినిధులు ప్రజల సంక్షేమంకు గాను, వారి యొక్క బాధ్యతలను విధులను నిర్వర్తించుటకు రాజ్యాంగం అధికారం ఇవ్వబడుచున్నది.

ప్రాతినిధ్య ప్రజాస్వామ్య పద్ధతి ఉదార ప్రజాస్వామ్య పద్ధతితో సన్నిహిత సంబంధము కలిగియున్నది. ఉదారవాద ప్రజాస్వామ్యం పద్ధతి, అమెరికా మరియు పశ్చిమ ఐరోపాలో జన్మించి తరువాత అనేక మూడో ప్రపంచ దేశములలో వ్యాపించి ప్రస్తుతం పూర్వపు సోవియట్ రష్యా దేశములోనూ, తూర్పు ఐరోపా దేశములలోనూ తన పాదమును మోపియున్నది. ఉదారవాద ప్రజాస్వామ్య ప్రభుత్వమైనది అధ్యక్ష తరహా ప్రజాస్వామ్య మరియు శాసనసభ విధాన ప్రజాస్వామ్యమను రెండు పెద్ద విభాగాలుగా విభజింపబడినప్పటికిని, వాటిలో కొన్ని బేధములు ఉన్నవి. ప్రాతినిధ్య ప్రజాస్వామ్యమైనది ఒకదానితో ఒకటి సంబంధం కలిగి అనేక సూత్రములచే రూపొందించబడినది.

వాటిలో కొన్ని:

- ఒకే క్రమమైన విరామములలో స్వతంత్రముగాను, న్యాయముగాను జరుగు ఎన్నికలు. వయోజన ఓటు హక్కు మరియు ఓటు వేయునప్పుడు రహస్యము కాపాడబడుట ఆధారముగా ఎన్నికలను నిర్వహించుటకు ఎన్నికల సంఘం అను ఒక స్వతంత్రమైన సంస్థను కలిగియుందురు.

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 82 30-03-2023 19:19:15

- ప్రజలు ఎన్నుకొనుటకు సౌకర్యముగా అనేక పార్టీలు పోటీ చేయు ఎన్నికలు.
- స్వతంత్రమైన న్యాయస్థానం పర్యవేక్షణలో నిర్దేశించబడు ఎన్నికల చట్టాల ఉనికి.
- వాక్ స్వాతంత్ర్యము మరియు ప్రజా కూటములు కూడుటకు అవసరమైన స్వతంత్రము.
- ఎన్నికలలో ఒక అభ్యర్థిగా పోటీ చేయు (పాల్గొను) స్వతంత్రము.

కృత్యము

అ) దూరదర్శినిలో మన శాసనసభ సభ్యులు మరియు లోక్‌సభ సభ్యులు వారి నియోజకవర్గ సంబంధిత సమస్యలను గూర్చి వివాదించుటను గమనించుము.

ఆ) తరగతిగదిలోని విద్యార్థులు తమ తరగతి నాయకుడిని రహస్య ఓటింగ్ ద్వారా ఎన్నుకొనవలెను.

ఇ) లోక్‌సభ విధివిధానములను అనుసరించి తరగతిగదిలో విద్యార్థుల పార్లమెంటును ఏర్పాటు చేసి వివాదములు జరిపించుము.

భాగస్వామ్య ప్రజాస్వామ్యము

భాగస్వామ్య ప్రజాస్వామ్యము అనునది సమానత్వము అను స్థితి నుండి సమనీతి ఆధారమైన భాగస్వామ్యం అను స్థితికి ప్రోత్సహించుచున్నది. సమీపకాలంలో భాగస్వామ్య ప్రజాస్వామ్యంలో ప్రజల యొక్క పాత్ర ఎక్కువగుచున్నది. సాంప్రదాయ ప్రాతినిధ్య ప్రజాస్వామ్యము కన్నా ప్రజలే ప్రత్యక్షంగా పాల్గొనే ప్రజాస్వామ్యంలోనే ప్రజాస్వామ్యం యొక్క గొప్పతనం ఎక్కువగా ఉండును. ఇది పౌర సమాజంలో ప్రధానమైనది. అందరికీ కావలసిన అవకాశములను ఏర్పరచి, ఆ అవకాశములను అందరికీ ఉపయోగించుటకు హేతువైన పరిస్థితులను తీర్మానము చేయుటలో అందరి భాగస్వామ్యమును ఇది ధృవీకరించును. సామాజిక అనుబంధములే, రాజకీయ నడవడికలకు పునాది అగును. భాగస్వామ్య ప్రజాస్వామ్యమైనది ప్రజల యొక్క పాత్రను పెంచించి రాజకీయ సమానత్వము ఏర్పరచి, దాని ద్వారా సమాజమును ప్రజాస్వామ్యీకరణము చేయుచున్నది.

భాగస్వామ్య ప్రజాస్వామ్యం యొక్క ఉద్దేశ్యమే ఉత్సుకత కలిగిన ప్రజలను రాజకీయ, ఆర్థిక మరియు న్యాయ పద్ధతులలో పాలుపంచుకొనునట్లు చేయుట మరియు ప్రజలను ప్రభుత్వం యొక్క తీర్మానమునకు బాధ్యత వహించువారుగా మార్పు చేయుట అగును. భాగస్వామ్య ప్రజాస్వామ్యం యొక్క ప్రత్యేకాంశమే ప్రభుత్వము యొక్క కార్యాచరణ మరియు తీర్మానములు చేయుటలో ప్రజలకు ప్రత్యక్షంగా పాల్గొను అవకాశమును ఏర్పరచుటగును. ఈ ప్రజాస్వామ్యం పద్ధతిలో అధికారం ప్రత్యక్షముగా ప్రజలు దగ్గర మాత్రమే ఉండును, తప్ప వేరే ఎటువంటి సంస్థలలోకానీ, ప్రైవేటు వ్యక్తుల దగ్గరగానీ ఉండదు. ప్రస్తుత ఆర్థికాభివృద్ధి కాలంలో ప్రజల మధ్య తారతమ్యములను తొలగించి సమానత్వమును సుస్థిరపరచుటకు ప్రజలు తమ భాగస్వామ్యమును అందించు రీతిలో, భాగస్వామ్య ప్రజాస్వామ్యమైనది రూపొందించబడినది. రాజకీయ సమానత్వం ఉన్నటువంటి ఒక ప్రజాస్వామ్య పద్ధతిగా ఉండుట దీని చాలా ముఖ్యమైన అంశము. దీనిలో ప్రజలందరికీ సమానమైన ప్రాథమిక హక్కులు మరియు స్వతంత్రము నిర్ధారించబడుచున్నవి.

5.3 ప్రజాస్వామ్యము యొక్క పరిధిని కొలుచుట మరియు మూల్యాంకనము చేయుట

ప్రజాస్వామ్యం అనునది ప్రజలు వారి యొక్క అంగీకారమును లేక తిరస్కారమును తెలియజేయుటకైన ఒక వ్యవస్థీకృత మార్గము. భారతదేశ రాజ్యాంగ రచనా సంఘం అధ్యక్షుడైన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దీనిని నొక్కి వక్కాణించెను. "రాజకీయంలో మనకు సమానత్వము ఉండును. అయితే సామాజిక మరియు ఆర్థిక జీవనంలో అసమాన పరిస్థితియే ఉన్నది" అని పేర్కొనెను. రాజకీయంలో ఒక్కొక్కరికి ఒక్క ఓటు, ఒక్కొక్క ఓటుకు ఒకే విలువ అను సూత్రమును అంగీకరించుచున్నాము. అయితే మన సాంఘిక మరియు ఆర్థిక నిర్మాణం కారణంగా మన యొక్క సాంఘిక, ఆర్థిక జీవితంలో ప్రతి మానవునికి ఒకే గౌరవము అను పద్ధతిని క్రమముగా తిరస్కరించుచున్నాము. ప్రజాస్వామ్యమును కొలుచుట

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 83 30-03-2023 19:19:15

కృత్యము



భారత స్వాతంత్ర్య దినోత్సవము మరియు గణతంత్ర దినమున జరుగు గ్రామ సభలలో పాల్గొనండి. అచ్చట ఆ గ్రామ ప్రజలు తమ కోరికలను చర్చించి ఆ తీర్మానములు నెరవేర్చుటకు చర్చించెదెరు.

మరియు మూల్యాంకనము చేయుట అనునది దాని యొక్క నాణ్యత మరియు దాని యొక్క ఉనికి ఆధారముగా సంభవించును. ప్రాథమిక పరిశీలన చేయుట ద్వారా సాంకేతిక పరిణామము యొక్క మూల్యాంకనమును తెలుసుకొనుటకు హేతువుగా ఉన్నది. అదే సమయంలో ఉనికిని మూల్యాంకనం చేయుట ద్వారా ఉన్నతమైన ప్రజాస్వామ్య పద్ధతికి మార్పు ఏ విధముగా ఉన్నదని గ్రహించవచ్చును.



ప్రజాస్వామ్యము యొక్క మూల్యాంకనమును ప్రజలు తాము పాల్గొను పోరాటములు, నిరసన కూటములు, ప్రచారములు, ప్రజల యొక్క ఓటు స్వాతంత్రం ఉపయోగించు విధానం మరియు రాజ్యాంగము ద్వారా ప్రజలకు ఇవ్వబడునటువంటి హక్కులు మొదలగువాటి వాటి ద్వారా తెలుసుకోవచ్చును. సమాజంలో జరుగుతున్న సంఘటనలు సామాజిక మార్పునకు ముఖ్యముగా జాతి, మత, లింగ మరియు సాంస్కృతిక అంశాలలో పురోభివృద్ధిని సాధించుటను బలపరచుచున్నది. అభివృద్ధి కొరకైన ఆర్థిక విధానమైనది మార్పు చెందుతూనే ఉన్నది. దీనిలో సిద్ధాంతములు చేర్చుట ద్వారా అసమానత్వములను తొలగించుటకు ప్రజాస్వామ్యం ఈ మార్పు చెందు ఆర్థిక పద్ధతులతో ప్రత్యక్ష సంబంధమును కలిగియున్నది. మానవ జాతి పురోభివృద్ధి సూచిక మరియు తలసరి ఆదాయం ద్వారా ప్రజాస్వామ్యమైనది మూల్యాంకనము చేయబడుచున్నది. క్రింది ప్రాథమిక కారకములు ప్రజాస్వామ్యమును మూల్యాంకనం చేయుటకు ఉపయోగపడుచున్నవి.

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 84 30-03-2023 19:19:16

1. **సార్వభౌమాధికారం:** ఒక ప్రభుత్వం ఎంత వరకు ఇతర దేశముల యొక్క జోక్యంలేకుండా తన దేశం యొక్క అంతర్గత వ్యవహారములలో మరియు విదేశీ విధానంలో పనిచేయుచున్నదో అదే దేశం యొక్క సార్వభౌమత్వమని పిలువబడును.
2. **పరిపాలనాధికారము:** దేశం యొక్క సరిహద్దులలో ఎంత వరకు కేంద్ర ప్రభుత్వం యొక్క అధికారము చలామణి అగునో ఆ హద్దులు పరిపాలన అధికారమునకులోబడి ఉన్నవని అర్థం.
3. **ఎన్నుకొనబడిన ప్రభుత్వము:** రహస్య ఓటింగ్ పద్ధతి ద్వారా ఎన్నుకోబడిన ప్రతినిధుల చేతిలో ప్రభుత్వాధికారము కలిగియుండుటను ఇది తెలియజేయును.
4. **వయోజన ఓటు హక్కు:** ఎన్నికలలో ఒక నిర్ణీత వయసు వచ్చిన పౌరులందరికీ ఎటువంటి వివక్షత లేకుండా ఓటు వేయుటకు ఇవ్వబడునటువంటి హక్కు.
5. **మొత్తం నమోదైన ఓట్లు:** ఎన్నికల రోజు ఓటు వేసిన ప్రజల యొక్క ఓటు శాతమును తెలియజేయును.
6. **క్రమబద్ధీకరించబడిన ఎన్నికలు:** ఎన్నికలు ఒక క్రమమైన విరామములో (5 సంవత్సరాలకు ఒకసారి) నిర్ధిష్ట కాలక్రమంలో రాజ్యాంగంలో చెప్పబడిన విధముగా జరుపబడును.
7. **స్వతంత్రమైన మరియు న్యాయమైన ఎన్నికలు:** రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు ఓటు లెక్కింపును పర్యవేక్షించుటకు న్యాయమైన అవకాశమును కల్పించుట . పైగా ఓటర్లు ఎటువంటి భయం పక్షపాతం లేక వారి యొక్క ఓటును వినియోగించుకొనుట.
8. **సాంఘిక మాధ్యమాలను వినియోగించి ప్రచారము గైకొనుట:** అన్ని రాజకీయ పార్టీలు అన్నియు మరియు అభ్యర్థులందరూ సాంఘిక మాధ్యమాలు మరియు బహిరంగ సభల ద్వారా ప్రచారం చేయుటకు వారి యొక్క ఓటు శాతమునకు తగిన విధముగా అవకాశమును కల్పించుట.
9. **చట్టపరమైన పాలనను నిర్ధారణ చేయుట:** రాజ్యాంగంలో చెప్పబడినట్లు, న్యాయస్థానముల తీర్పులు మరియు మార్గదర్శకాల ద్వారా చట్టాలను పరిపాలకులు అమలు చేయుట.
10. **శాసనసభాధికారము:** శాసనసభ నిర్మాణం ద్వారా శాసనశాఖ అయినది కార్యనిర్వాహక శాఖ మీద విధించు నిర్బంధము శాసనసభ అధికారమని పిలువబడును.
11. **స్వతంత్రమైన న్యాయశాఖ:** న్యాయశాఖ అనునది కార్యనిర్వాహక శాఖ మరియు ఏ ఒక బాహ్య జోక్యంలేకుండా స్వతంత్రముగా తన విధులను నిర్వర్తించుటను తెలుపును.
12. **ప్రతిపక్ష పార్టీల పాత్ర:** ప్రతిపక్ష పార్టీలు పరిపాలన పార్టీ కార్యకలాపాలను ఎల్లప్పుడూ గమనించుచుండుట, తప్పులను విమర్శించుచూ మరియు రాజ్యాంగము నిర్దేశించిన మార్గమును వదలక పరిపాలన చేయునట్లు శాసనసభ ప్రజాప్రభుత్వమును కాపాడుటను ఇది తెలియజేయును.
13. **న్యాయ సమీక్ష:** శాసనసభ చేసిన శాసనములను ప్రభుత్వం యొక్క కార్యకలాపాలను రాజ్యాంగం యొక్క ప్రాథమిక లక్షణముల ఆధారముగా సమీక్షించుటకు అవి ఇతర శాఖలలో ఎంతవరకు అంగీకరించదుచున్నవని గమనించుటకు న్యాయశాఖకు గల అధికారము.
14. **పార్టీ బలము:** పార్టీలు స్థాపించబడిన తరువాత వాటి యొక్క అధికారము మరియు విధులను వ్యాప్తి చేసి అవి ప్రజలందరికైన పార్టీలుగా ఉండుటయే వాటి యొక్క బలమును తీర్మానించుచున్నది.
15. **పార్టీ సిద్ధాంతములు:** రాజకీయ పార్టీలు బాగా వ్యవస్థీకృతమైన, స్థిరమైన మరియు నిర్దిష్టమైన పార్టీ సిద్ధాంతములను తయారుచేయును.
16. **పార్టీ విధానము:** శాసనసభలో పాలుపంచుకొను రాజకీయ పార్టీల యొక్క సంఖ్య.
17. **పత్రికా స్వేచ్ఛ:** పత్రికలకు స్వతంత్రముగాను, నిర్భయముగాను తమ యొక్క పలువిధములైన రాజకీయ అభిప్రాయములను, విమర్శలను ప్రజల చెంతకు చేర్చుటకు ఎంతవరకు వీలగునో దానినే పత్రికాస్వేచ్ఛ అంటారు.
18. **పౌర సమాజ స్వేచ్ఛ:** పౌర సమాజము అనునది ప్రభుత్వమునకు వ్యతిరేకముగా

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 85 30-03-2023 19:19:16

రాజకీయ నాయకులకు వ్యతిరేకంగా తమ యొక్క అభిప్రాయాలను మరియు విమర్శలను నిర్భయముగా తెలియపరచు పరిస్థితి.

19. పౌర స్వేచ్ఛ: రాజ్యాంగంలో పేర్కొనబడిన ప్రాథమిక మరియు మానవ హక్కులు అన్నియు పౌరులకు ఒసంగుట.

20. ఆస్తి హక్కు: రాజ్యాంగంచే రక్షణ కల్పించబడిన ఆస్తి హక్కులు.

21. మతస్వాతంత్ర్యము: అనేక మతములకు మధ్య సత్సంబంధాలను నెలకొల్పుటకుగాను, ప్రభుత్వ విధానాలు మరియు ప్రణాళికలలో మతసామరస్యమును నెలకొల్పుటకుగాను మత స్వాతంత్ర్యము రాజ్యాంగంచే ఒక్కొక్క భారతీయ పౌరునికి హామీ ఇవ్వబడినది.

22. వనరుల సమాన లభ్యత: వనరులను సరిసమానంగా అందరికీ విభజించి ఆర్థిక సమతుల్యతను ఆదాయం, విద్య మరియు ఆరోగ్యము ద్వారా ఏర్పాటు చేయుట. ఇది రాజకీయాలలో అందరూ పాల్గొనుటకైన ఒక విశిష్ట యుక్తి.

23. సహజ వనరులు మరియు ప్రభుత్వ ఆస్తులపై అందరికీ సమాన అవకాశము: సహజ వనరులు మరియు ప్రజా ఆస్తులపై అందరికీ సమానమైన అవకాశము మరియు దానిని సులభముగా ఉపయోగించుకొను అవకాశములు ఉన్నచో అది అందరి యొక్క జీవన స్థాయిని అభివృద్ధి చేయుటకు మరియు సామాజిక విడుదలకు బీజము వేయును.

24. లింగ సమానత్వము: శాసనసభ, సాంఘిక సంస్థలు మరియు అనేక ప్రభుత్వ పదవులలో స్త్రీ, పురుషులకు సమానమైన ప్రాతినిధ్యము మరియు వారిని గౌరవముగా చూచుట.

25. పేద, బడుగు వర్గాల సామాజిక ఆర్థిక స్థితి పురోభివృద్ధికి రాజకీయ సమానత్వము: జాతి, తెగ, వర్గ మరియు మత అల్పసంఖ్యాకులకు రాజ్యాంగంలో సమానమైన హక్కులు ఒసంగబడినవి. దాని ద్వారా వారు తమ సమస్యలకు పరిష్కార మార్గం కనుగొనుటకు ప్రభుత్వము యొక్క నిర్వాహక అధికారంలో పాల్గొనుటకు హేతువగును. పైగా శాసనసభలో వారికి ఇవ్వబడిన ప్రాతినిధ్యమును, పరిపాలనాధికారములో పాలుపంచుకొనుటకు వారు తమ రాజకీయ ప్రవేశము ద్వారా పొందుచున్నారు.

5.4 భారతదేశ ప్రజాస్వామ్యం సాధనలు

భారతదేశమును, భారత రాజ్యాంగమును రూపొందించిన మన పూర్వీకులు ఒక బలమైన ప్రజాస్వామ్యమునకు పునాది వేసిరి. ఇది మన భారతదేశమును ఒక గొప్ప దేశంగా మార్చుచున్నది. మన ప్రజాస్వామ్య రాజ్యాంగ పునాదులు సాంఘిక, రాజకీయ మరియు ఆర్థిక మార్పునకు బలం చేకూర్చే విధంగా అమరియున్నవి. మన రాజ్యాంగ ప్రవేశిక అనునది ప్రాథమిక హక్కులు, బాధ్యతలు, మార్గదర్శక నిర్దేశాలు, శాసనసభ, ప్రజాస్వామ్య పద్ధతి, శాసన సవరణలు, న్యాయ పునఃశ్చరణ మరియు రాజ్యాంగం యొక్క ప్రాథమిక విధివిధానాలు మొదలగు ప్రభుత్వ విధివిధానాలను తెలియజేయు మార్గదర్శిగా ఉన్నది.

రాజకీయ వేదిక:

- స్వతంత్ర భారతదేశము యొక్క మొదటి సాధారణ ఎన్నికలు 1951-52వ సంవత్సరం జరిగినపుడు పోటీలో 54 రాజకీయ పార్టీలు పాల్గొనెను. సమీపకాలంలో జరిగిన 2014 సంవత్సరం సాధారణ ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల సంఖ్య 264గా పెరిగెను. దీని ద్వారా రాజకీయ పద్ధతి వ్యాప్తి చెంది, చాలా లోతుగా పాతుకుపోయినట్లు తెలియుచున్నది.
- స్వతంత్ర భారతదేశంలో 1951లో జరిగిన మొదటి సాధారణ ఎన్నికలలో 17.30 కోట్ల భారతీయ ప్రజలు ఓటు హక్కును పొందియుండిరి. వీరిలో 44.87 శాతం వారే ఓటు హక్కును వినియోగించుకున్నారు. దేశము యొక్క 16వ సాధారణ ఎన్నికలు 2014 సంవత్సరం జరిగినపుడు ఓటు హక్కు వినియోగించుకొన్నవారి సంఖ్య 81.40 కోట్లుగా పెరిగినది. దీనిలో 66.4 శాతం ప్రజలే ఓటు హక్కు వినియోగించుకొన్నారు. వీరిలో 67.9 శాతం పురుషులు మరియు 65.6 స్త్రీలు ఈ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల సంఖ్య 8251గా పెరిగినది.

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 86 30-03-2023 19:19:16

- 2004వ సంవత్సరం నుండి ఓట్లు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రము ద్వారా నమోదు చేయబడుచున్నవి. ఈ యంత్రములు భారతదేశంలోనే తయారు చేయబడుచున్నవి. వీటి యొక్క నిర్దేశికత మరియు రహస్యము కాపాడు తత్వము మొదలగునవి విజయవంతంగా పరిశోధించబడినవి.
- మన ఎన్నికల పద్ధతి మెజారిటి ఓట్ల ఆధారంగా, ఎవరు ఎక్కువ పొందుదురో వారు గెలిచిన అభ్యర్థిగా రాజ్యాంగంలో తెల్పబడియున్నది. ఒక్కొక్క నియోజకవర్గమునకు ఒక్కొక్క ప్రతినిధి మెజారిటీ ఓట్ల ఆధారంగా తీర్మానించబడుచున్నారు. శాసనసభ మరియు శాసనశాఖ ఎన్నికలలో ఒక ఓటరుకు ఒక ఓటు అను ప్రాతిపదికన ఎన్నికలు జరుగును. దీని ద్వారా ఓటర్లు తమ యొక్క ప్రతినిధులను శాసనసభకు మరియు శాసనమండలికి ఎన్నుకొనుచున్నారు.
- మనదేశంలో 1989 సంవత్సరం నుండి 18 సంవత్సరాలు పూర్తయిన పౌరులందరికీ ఓటు హక్కు ఇవ్వబడినది. ఇది ప్రజాస్వామ్యమనే కిరీటంలో ఇంకొక కలికితురాయిగా ఉన్నది.
- ప్రపంచంలో చాలా పెద్దదయిన ప్రజాస్వామ్యదేశం భారతదేశమగును. ఇది తన అన్ని వర్గాల ప్రజలను ఆదరించి రాష్ట్రముల అనేక విధములైన కోర్కెలను మన్నించి సమైక్య పాలన తత్వముతో ఒక విజయవంతమైన ప్రభుత్వముగా విరాజిల్లుచున్నది.
- భారతదేశ రాజ్యాంగంలోని 73వ మరియు 74వ చట్ట సవరణ ద్వారా అట్టడుగు మరియు బడుగు వర్గాలకు, స్త్రీలకు స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీలు, నగర మరియు మహానగర పాలనలో అభ్యర్థులుగా నాయకులు పోటీ చేయుటకు రిజర్వేషన్‌లు ప్రవేశపెట్టబడినవి.
- భారతదేశ ప్రజాస్వామ్య విధానమైనది నవ యవ్వనంతో ఉన్న ఉద్వేగమైన ఒక ప్రజాప్రభుత్వమగును. భారతదేశ సైన్యం కూడా రాజకీయ మరియు పరిపాలనాధికారముపై ఎటువంటి అజమాయిషీ చేయుటకు వీలు కాదు. అదే సమయంలో సైనిక సంఘమునకు పూర్తి అధికారం మరియు తగిన గౌరవము ఇవ్వబడుచున్నది.

సాంఘిక వేదిక (Social Front): ప్రజాస్వామ్య పద్ధతి అయినది ప్రభుత్వ అధికారంలో చాలా ముఖ్యమైన మార్పును తీసుకువచ్చినది. ప్రజాస్వామ్య పద్ధతి ద్వారా రాజకీయ అధికారమైనది కేంద్ర మరియు ఉన్నత వర్గము మరియు నగర సమాజము నుండి మెల్లగా తొలగి, ప్రస్తుతం సమాజంలో వెనుకబడిన ప్రజల దగ్గర ఉన్నది. స్వతంత్రమునకు తరువాత రాజ్యాంగం మూలంగా బడుగు, వెనుకబడిన వర్గాలకు ఇవ్వబడిన రిజర్వేషన్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగములు మరియు శాసనసభలలో వారు రిజర్వేషన్‌ను పొందియున్నారు.

భారతదేశపు పత్రికా స్వతంత్ర్యము మరియు స్వతంత్రమైన న్యాయశాఖ అయినది భారతీయ సమాజము క్రమముగా చట్టము యొక్క పాలన ప్రకారం పని చేయుటకు మార్గదర్శకమైయున్నది.

భారతీయుల సరాసరి ఆయుష్కాలము 1951 సంవత్సరములో 36 సంవత్సరములుగా ఉండినది. ఇది 2014వ సంవత్సరం ఇంచుమించు రెట్టింపు అయి 66 సంవత్సరాలుగా పెరిగియున్నది. దీనికి కారణముగా వైద్యశాఖలో భారతదేశం యొక్క అభివృద్ధి, అందరికీ లభించు ప్రభుత్వ ఆరోగ్య పథకములు, అంటువ్యాధులు మరియు ప్రాణాంతక వ్యాధుల నిర్మూలన కొరకైన మందులు మరియు దానికైన ప్రణాళికలు మొదలగువాటిని పేర్కొనవచ్చును.

ఇదే విధముగా మసూచికము మరియు పోలియో మొదలగు వ్యాధులు పూర్తిగా నిర్మూలించబడినవి. విద్యాశాఖలో కూడా భారతదేశము గొప్ప అభివృద్ధి సాధించినది. 1950-51లో కేవలం 27 విశ్వవిద్యాలయములు, 578 కళాశాలలు ఉండిన భారతదేశంలో 2014వ సంవత్సరం లెక్కల ప్రకారం సుమారు 712 విశ్వవిద్యాలయములు, 36,671 కళాశాలలుగా అభివృద్ధి చెందియున్నవి. ఇదేవిధంగా అక్షరాస్యత శాతంలో 1951లో 18.3 శాతం నుండి 2011లో 73 శాతమునకు ఇంచుమించు నాలుగు రెట్లు ఎక్కువగా అభివృద్ధి చెందియున్నది.

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 87 30-03-2023 19:19:16

ఆర్థిక వేదిక:

ఇది రక్షణ వ్యవహారములు, రాజ్యాంగపు శాసనపరమైన ప్రజాస్వామ్య పాలన సమాజము మరియు దేశం యొక్క ఆర్థిక స్థితి మొదలగువాటిని కలిగియున్నది.

- భారతదేశం తన ఆర్థిక రంగం, సైన్యము మరియు అణు శక్తి కారణంగా ఆసియాలో ఒక గొప్ప ప్రాంతీయ శక్తిగాను దక్షిణాసియాలో ఒక బలమైన సామ్రాజ్యముగా మారియున్నది.
- దీని ప్రకారం 1991వ సంవత్సరం వరకు దేశం యొక్క అభివృద్ధికి నిర్మాణాత్మక సంబంధమైన ప్రణాళికలు, ఉద్యోగావకాశాలకు పెద్ద సంఖ్యలో ప్రభుత్వ రంగములను ఏర్పరచుట యువకులకు సాంకేతిక విద్యను అందించు స్థితి నుండి 1991వ సంవత్సరం సరళీకరణం మరియు మార్కెటుకు సంబంధమైన ప్రపంచీకరణ అను ఆర్థిక విధానములలో మార్పు తీసుకురాబడింది. ఇది నిర్మాణరంగ సంస్కరణ ప్రణాళికగా పిలువబడినది. దీనికి తరువాత దేశము యొక్క ఆర్థిక రంగంలో ప్రైవేటు మరియు విదేశీ రంగాల భాగస్వామ్యము ఎక్కువైనది. దీని ద్వారా నూతన పారిశ్రామిక రంగం మరియు మధ్యతరగతి అను ఒక వర్గము రూపొందినది. విద్య, ఆరోగ్యము మరియు రవాణా రంగములలో సాంకేతిక మార్పులు గొప్ప అభివృద్ధిని తీసుకువచ్చినవి. పైగా పట్టణములలో, గ్రామాలలోనూ మౌలిక మరియు 45 వీధుల వసతులు పురోభివృద్ధి చేయబడినవి. దీని ద్వారా ఎలక్ట్రానిక్ సాంకేతిక విద్య అభివృద్ధి చెందిన దిశవైపు భారతదేశము తన ప్రయాణమును సాగించుచున్నది. బ్యాంకింగ్ రంగంలో ఏర్పడిన సంస్కరణలు గొప్ప సాంఘిక మార్పులను సాధ్యమగునట్లు చేసియున్నవి.
- భారతదేశపు మొత్తం జాతీయ ఆదాయమనునది 1950-51లో 2.92 లక్షల కోట్లు రూపాయలుగా ఉండినది. ఇది 2014-15లో ఇంచుమించు 35 రెట్లు అభివృద్ధి చెంది 105.23 లక్షల కోట్ల రూపాయలుగా పెరిగియున్నది. అదేవిధముగా తలసరి ఆదాయం 1950-51లో 274 రూపాయలుగా ఉండినది. 2014-15వ సంవత్సరంలో 85,533 రూపాయలుగా పెరిగియున్నది.
- భారతదేశం యొక్క ఆహార ధాన్యాల ఉత్పత్తి 1950-51 సంవత్సరములలో 50.8 కోట్ల టన్నులుగా ఉండినది. అది 2014-15 సంవత్సరములలో 264.77 కోట్ల టన్నులుగా ఇంచుమించు ఐదు రెట్లు పెరిగి యున్నది. ఆహార ఉత్పత్తిలో భారతదేశము స్వయంసమృద్ధి పొందియున్నది. భారతదేశ వ్యవసాయ రంగంలో ఏర్పడిన సాంకేతికాభివృద్ధి దీనికి ముఖ్య కారణమగును.

5.5 భారతదేశ ప్రజాస్వామ్యం ఎదుర్కొను సవాళ్ళు

భారతదేశ ప్రజాస్వామ్యంలో ప్రతి మనిషికి మరియు పూర్తి సంఘానికి అనేక సవాళ్ళు ఉన్నవి. ప్రత్యేకంగా అందరికీ విద్య పథకం సక్రమంగా కార్యాచరణ లేనందువలన ఇప్పుడు భారతదేశంలో ఒక ముఖ్యమైన సమస్యగా నిరక్షరాస్యత ఉన్నది. పేదరికము, మతవాదము, అవినీతి, కుల వాదము, తీవ్ర మతవాదము, లింగ భేదము, స్త్రీలకు వ్యతిరేకముగా దౌర్జన్యాలు, రాజకీయ దౌర్జన్యాలు సంస్కరణలే చేపట్టకుండా వ్యవహరించు న్యాయశాఖ మరియు కార్యనిర్వాహక శాఖ, పౌర సంఘం యొక్క పరిమితమైన భాగస్వామ్యము, ప్రభుత్వంలో రెట్టింపు అగుచున్న నేరస్థుల సంఖ్య ఎక్కువగా పెరుగుతున్న ఆర్థిక నేరాలు, అభివృద్ధి ప్రణాళికలలో రాష్ట్రముల పట్ల పక్షపాతము చూపించు కేంద్ర ప్రభుత్వము మరియు అందరికీ సమానంగా చేరని అభివృద్ధి పథకాలు మొదలగు సమస్యలు భారతదేశంలో ముఖ్యమైన సమస్యలుగా ఉన్నవి. పైగా నిర్వాహకంలో స్పష్టత లేకుండుట, పని చేయుటకు అవసరమైన స్వతంత్రము లేకుండుట మరియు కట్టుబాట్లు, సమాన స్థితిగతులు మొదలగు భారతదేశ ప్రజాస్వామ్యములోని ప్రధానమైన అంశములే ప్రస్తుత మరియు భవిష్యత్తు సవాళ్ళుగా ఉన్నవి.

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 88 30-03-2023 19:19:16

మీకు తెలుసా? రాజ్యాంగంలోని 73వ మరియు 74వ శాసన సవరణకు తరువాత కూడా భారతదేశంలో కొన్ని గ్రామాలలో స్థానిక ఎన్నికలు అనేక సంవత్సరాలుగా జరగలేదని నీకు ఏమైనా తెలియునా?

పదకోశము



అధికారము (Authority) : అందరి చేత అనుమతించబడి బాగా తెలిసిన మార్గము ద్వారా అధికారమును కార్యరూపము దాల్చు హక్కు మరియు ఒక ప్రత్యేక పదవి యొక్క పలుకుబడి.

పౌర సమాజము (Civil society): పౌర సమాజము అనునది స్వతంత్రమైన సమూహాలు మరియు సంఘాలు తమకంటూ ఒక ప్రత్యేక పరిధిలో పరిపాలన అధికారం నుండి దూరముగా సూచించును.

పౌర-సైనిక సంబంధం (Civil-Military relationship): ఒక సంపూర్ణ పౌర సమాజం మరియు సైనిక వ్యవస్థ మధ్య గల సంబంధమును గురించి అధ్యయనం చేయు ఒక పాఠ్య విభాగం.

మతతత్వము (Communalism): ఇది ఒక రాజకీయ సిద్ధాంతం. వేర్వేరు మతములు, తెగలు మరియు భాషలు మధ్యలో ఏర్పడు తారతమ్యములు, అలజడులు మరియు దాని ఫలితముగా సంభవించు హింసాత్మక సంఘటనలతో సంబంధమున్నది.

అవినీతి (Corruption): అవినీతి అనునది చట్టమునకు వ్యతిరేకముగా ప్రత్యేకించి ఒకరికి అభిమానము చూపుట. పైగా వ్యక్తిగత లాభము కొరకు బాధ్యతలను సక్రమంగా నిర్వహించక ఉండు స్థితి.

ఉద్దేశపూర్వక ప్రజాస్వామ్యము (Deliberative democracy): లోతైన వివాదాంశముల అవసరమును కోరుకొనెడి ఒక ప్రజాస్వామ్య పద్ధతి. ఇది వివాదముల ద్వారా ప్రజాభిప్రాయమును పొందుచున్నది.

ఉన్నత వర్గము (Elite): అధికారము, సంపద మరియు గౌరవము మొదలగువాటిని కలిగియుండు అల్పసంఖ్యాక వర్గం.

లింగ భేదము (Gender discrimination): స్త్రీలు పురుషులకు మధ్య వారిలో ప్రత్యేకించి సాంఘిక స్థితి మరియు సమాజంలో వారి యొక్క భాగస్వామ్య ప్రాతిపదికపై పక్షపాతము చూపించుట.

అట్టడుగు ప్రజాస్వామ్యము (Grass-root democracy): అట్టడుగు ప్రజాస్వామ్యము అనునది అట్టడుగు స్థితిలోని ప్రజల సామాజిక, ఆర్థిక అవసరాలను పూర్తి చేయుటకు కావలసిన నిర్ణయములను ప్రజల యొక్క భాగస్వామ్యంతో స్వతంత్ర, ప్రభుత్వ రంగము ద్వారా తీసుకోబడుటను సూచించుచున్నది.

బహుస్వామ్యం (Polyarchy): ఒక సంఘము (సమూహము)చే పరిపాలించబడు ప్రభుత్వము. విద్వేషముతో రూపొందిన ఒక పరిధి లోపల ఇష్టముగాను లేక అయిష్టముగాను ఉన్నటువంటి సభ్యులు వారి మధ్యలో ఎటువంటి ఘర్షణలు లేకుండా ఒకరిపైన ఒకరికి అజమాయిషీ చేయకుండా పరిపాలన చేయుట.

గణతంత్రము (Republic): ఇది రాజకీయ అధికారమనునది ప్రజల యొక్క అభిప్రాయముల నుండి జనించుచున్న సూత్రం ప్రకారం ఏర్పడినదని తెలియజేయును. రాచరికము మరియు వంశపారంపర్య పాలన విధులను ఇది నిర్లక్ష్యము చేసినది.

హక్కు (Right): హక్కు అను భావన ఒక ఒంటరి మనిషి అధికారము, వ్యక్తిగతము, స్వతంత్రము మరియు మానవులకు మధ్య సమానత్వము మొదలగు భావనలను అంగీకరించుచున్నది. పైగా తగిన కారణములు లేనట్లయితే మానవులకు మధ్య పక్షపాతము చూపించకూడదని తెలుపుచున్నది.

స్వతంత్రము (Freedom): 1. ఒక మనిషి తన అభిప్రాయం (కోరిక) ప్రకారం ఆలోచించుటకు, పని చేయుటకు అవసరమైన స్ఫూర్తి. స్వతంత్రమనునది ఆటంకం లేకుండుట లేక ఒంటరి మానవుని స్వయాభివృద్ధి. 2. నియంతృత్వ రాజు యొక్క

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 89 30-03-2023 19:19:17

సర్వాధికారము నుండి స్వాతంత్ర్యం పొంది దేశ పౌరులు ప్రభుత్వం యొక్క కార్యకలాపాలలో పాల్గొని తమనుతామే పరిపాలించుకొను ప్రజల హక్కు.

స్వేచ్ఛ (Liberty) : ఒక ప్రత్యేక పద్ధతిలో పని చేయుటకు అధికార అమరికను ఇచ్చు హక్కు.

సమానత్వము (Equality): ఒకే విధముగా కాకుండా అందరికీ సరైన పద్ధతిలో విభజించి ఇచ్చుట. సమానత్వం అనునది హక్కులు, అవకాశములు మరియు పరిణామములు అన్నింటిలోనూ సమానత్వం కలిగి ఉండుటను సూచించును.

సోదరభావము (Fraternity) : సోదరభావం అనునది మానవుల మధ్యలో ఒకరికొకరు పశ్చాత్తాపము మరియు ఐకమత్యంతో పని చేయుటను సూచించును.

సార్వభౌమాధికారం (Sovereignty): పూర్తి మరియు స్థిరమైన అధికారం. సార్వభౌమాధికారం అనునది ప్రభుత్వం దగ్గర ఉన్న ఉన్నత శాసనాధికారం లేక వ్యతిరేకించుటకు వీలుకాని రాజకీయాధికారము.

సామ్యవాదం (Socialism) : సామ్యవాదం అనునది ఒక సిద్ధాంతము. దీని ప్రకారం ఆస్తి ఒక వ్యక్తి యొక్క భాగముగా లేకుండా ప్రజా ఆస్తిగా ఉండును. ఒక ఆర్థిక సంబంధమైన సమూహంలో సమానత్వమును నెలకొల్పుటకు ఇది రూపొందినది. దీనిలో ప్రభుత్వమునకు సమాజమునకు అయిన సంబంధమును తీర్మానించునది రాజ్యము యొక్క స్థితిగతులే అగును.

లౌకికవాదము (Secularism): ప్రభుత్వము అనునది ఏ ఒక్క మతమునకు ముఖ్యత్వము తెలియజేయును మరియు తన ఆదరణను తెలుపకుండుట అన్ని మతములను సమానంగా భావించు స్థితి.

రాజ్యము (state) : భూమి, ప్రజలు, ప్రభుత్వము మరియు సార్వభౌమాధికారం మొదలగు నాలుగింటిని ఒకటిగా చేర్చబడిన ఒక రాజకీయ నిర్వాహకము.

మూల్యాంకనము

I సరియైన సమాధానమును ఎన్నుకొనుము

1. ప్రజాస్వామ్యము అను పదము యొక్క అర్థము _____

అ) ప్రజల యొక్క పాలన
ఆ) విప్లవము
ఇ) ప్రజాధికారము
ఈ) బహుస్వామ్యము

2. ప్రజాస్వామ్యం అనునది _____

అ) ప్రభుత్వ విధానము
ఆ) పరిపాలన చట్టము
ఇ) రాజకీయ సిద్ధాంతము
ఈ) ప్రజల యొక్క అధికారము

3. ప్రజాస్వామ్యము ఈ సూత్రమును నొక్కి వక్కాణించుచున్నది.

అ) ప్రజల పాలన
ఆ) రాజ్యాంగం యొక్క పాలన
ఇ) ఎన్నికలు
ఈ) పరిపాలన సూత్రము

4. సామాజిక ప్రజాస్వామ్యము దీనిపై బలమైన నమ్మకమును కలిగియున్నది.

అ) అందరికీ సమానమైన అవకాశము మరియు స్వతంత్రము
ఆ) మానవ హక్కులు
ఇ) సామ్యవాదము
ఈ) స్వేచ్ఛ

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 90 30-03-2023 19:19:17

5. ప్రత్యక్ష ప్రజాస్వామ్యం ఈ దేశంలో అనుసరించబడుచున్నది.

అ) సమాఖ్య గణతంత్ర స్విట్జర్లాండ్ ఆ) రష్యా

ఇ) అమెరికా ఈ) చైనా

6. ఆర్థిక ప్రజాస్వామ్యము దీనికి ప్రాముఖ్యతను ఇచ్చుచున్నది.

అ) ఆర్థిక హక్కులు మరియు సామాజిక సమానత్వము

ఆ) కార్మిక హక్కులు

ఇ) ప్రజాస్వామ్యము యొక్క పని ప్రదేశము

ఈ) ఉద్యోగ హామీ

7. అతివాద ప్రజాస్వామ్యమును ప్రతిపాదించిన భారతదేశ ప్రఖ్యాత రాజకీయ పండితుడు.

అ) M.N. రాయ్ ఆ) నెహ్రూ

ఇ) గాంధీ ఈ) అంబేద్కర్

8. అతివాద ప్రజాస్వామ్యము దీనిపై ప్రగాఢ విశ్వాసము కలిగియున్నది.

అ) ప్రజాధికారం ఆ) స్థానిక సామూహిక పాలన

ఇ) పాలనా చట్టం ఈ) భాగస్వామ్య ప్రజాస్వామ్యం

9. రక్షిత ప్రజాస్వామ్యము దీనిపై ఆధారపడియున్నది.

అ) సమానత్వము ఆ) స్వేచ్ఛ

ఇ) హక్కులు ఈ) సామాజిక భద్రత

10) మార్క్సిస్ట్ సిద్ధాంతము ఎన్నుకొను ప్రజాస్వామ్యమును ఈ సామాజిక ఉనికిలో చూచుచున్నది.

అ) సమూహము ఆ) సామాజిక వర్గం

ఇ) వర్గ విశ్లేషణ ఈ) పెట్టుబడిదారీ వర్గము

11. ప్రజాస్వామ్యంలో ఏ సిద్ధాంతము యజమానిత్వ క్షీణతను ఆదరించి సమాజంలో విప్లవ మార్పులకు దారి చూపును?

అ) ప్రాచీన సిద్ధాంతము ఆ) ఆర్థిక సమతుల్య సిద్ధాంతము

ఇ) మార్క్సిస్టు సిద్ధాంతము ఈ) ఉన్నత వర్గ సిద్ధాంతము

12) బహుళవాద ప్రభుత్వము ద్వారా దేనిని ఏర్పాటు చేసి ప్రత్యేకించి ప్రజాసంక్షేమమును రక్షించుచున్నది?

అ) సామాజిక సమానత్వము ఆ) ఆర్థిక సమానత్వము

ఇ) పోటీ సమానత్వము ఈ) రాజకీయ సమానత్వము

13. భారతదేశ ప్రజాస్వామ్యములో ఒక ముఖ్యమైన అంశము.

అ) పౌరుల భాగస్వామ్యము ఆ) రహస్య ఓటింగ్ విధానము

ఇ) శాసనసభ ప్రజాస్వామ్యము ఈ) వయోజన ఓటింగ్ పద్ధతి

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 91 30-03-2023 19:19:17

II క్రింది ప్రశ్నలకు సంక్షిప్తముగా జవాబులిమ్ము.

1. ప్రఖ్యాతిగాంచిన ఏదైనా ఒక ప్రజాస్వామ్య నిర్వచనమును తెలుపుము.
2. పెరోటో యొక్క ప్రజాస్వామ్య అత్యున్నత వర్గ రకాలను గూర్చి వివరించుము.
3. తీవ్రవాద (అతివాద) ప్రజాస్వామ్యం యొక్క ఆవశ్యకతలు మరియు అత్యవసర అంశాలు ఏవి?
4. మార్క్సిస్టు వర్గ విభజనను గురించి వివరించుము.
5. బహుసామ్యవాద అను పదము యొక్క భావనను తెలుపుము.
6. ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం యొక్క కొన్ని సూత్రములను తెలుపుము.
7. ఉన్నత ప్రజాస్వామ్యమునకు కావలసిన కారకములు ఏవి?

III ఈ క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా సమాధానములిమ్ము.

1. అతివాద ప్రజాస్వామ్యములో MN రాయ్ యొక్క స్థానిక గణతంత్రము గూర్చి ఒక శీర్షికను వ్రాయుము.
2. పెరొటో యొక్క ఉన్నత వర్గ సిద్ధాంతములో ఉన్నత వర్గం యొక్క లక్షణములను వివరింపుము.
3. బహుసామ్యమును గురించిన రాబర్ట్ డాల్ అభిప్రాయములను వివరించుము.
4. బహుసామ్యము యొక్క లాభాలను తెలుపుము.
5. B.R. అంబేద్కర్ యొక్క ప్రజాస్వామ్యమును గురించిన అభిప్రాయమును వ్రాయుము.

IV క్రింది ప్రశ్నలకు విపులముగా సమాధానములిమ్ము.

1. ప్రజాస్వామ్యమును గురించిన ఉన్నత వర్గ సమూహము యొక్క సిద్ధాంతమును వివరించుము.
2. రాజకీయ దళములో భారతదేశ ప్రజాస్వామ్యము సాధించిన విజయాలను ఒక వ్యాసముగా వ్రాయుము.
3. ఆర్థిక దళములో భారతదేశ ప్రజాస్వామ్యం యొక్క సాధనలను గూర్చి ఒక వ్యాసము వ్రాయుము.

పరిశీలనా గ్రంథాలు

1. Iain McLean and Alistart McMillan (2006),Oxford Concise Dictionary of Politics (Indian Edition), Oxford University Press, New Delhi.
2. SushilaRamaswamy(2005),Political Theory: Ideas and Concepts, MacMillan India Limited, New Delhi.
3. Andrew Heywood (2002), Politics (Second Edition), Palgrave Foundations, New York.
4. Joseph A. Schumpeter (1980), Capitalism, Socialism and Democracy,S.Chand and Company, New Delhi. (with introductory note by Tom Bottomore).
5. C.B.Macpherson (1977), Democratic Theory: Essays in Retrieval, Clarendon Press, Oxford, London.

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 92 30-03-2023 19:19:17



అంతర్జాల కృత్యము

ప్రజాస్వామ్యము

క్రింది కృత్యము ద్వారా గణతంత్ర ప్రభుత్వమును కలిగిన దేశములను మీరు తెలుసుకొనవచ్చును.



ప్రజాస్వామ్య భూపటము

సోపానములు

సోపానము 1: URL లేదా QR సంకేతమును ఉపయోగించి ప్రజాస్వామ్య భూపటమును తెరువుము.

సోపానము 2: కృత్యమును ప్రారంభించుటకు DEMOCRACY MAP బటన్‌ను క్లిక్ చేయుము.

సోపానము 3: ప్రజాస్వామ్య పరిపాలన జరుగు దేశములను వివిధ వర్ణ సంకేతముల ద్వారా గుర్తించుము.

ప్రజాస్వామ్య భూపటము URL:

https://www.nobelprize.org/educational/peace/democracy_map/production/index.html

*చిత్రములు సూచనకు మాత్రమే.

D7WEY

11th Std Political Science Telugu Medium Chapter 5.indd 93 30-03-2023 19:19:17

అధ్యాయము 6

ప్రభుత్వము యొక్క రూపాలు
(Forms of Government)



6.1 పరిచయము

ప్రభుత్వము అనునది రాజ్యము యొక్క ముఖ్యమైన అంగము.

ఇది అనునది రాజకీయ మరియు పరిపాలనకు సంబంధించిన శాఖల సభ్యులను కలిగినది. ప్రజల సంక్షేమమునకు సంబంధించిన విధానములను రూపొందించుటలోనూ, అమలు చేయడంలోనూ ప్రభుత్వం ముఖ్యపాత్రను వహిస్తుంది. ఇంకా శాసనములను రూపొందించుట మరియు అమలుకు సంబంధించిన విధులను ఏర్పరుస్తుంది. శాసనసభ, పరిపాలనా శాఖ మరియు న్యాయస్థానము మొదలగు భాగములు రాజ్యాంగమును అనుసరించియున్న ప్రభుత్వపు అంగములు అగును. ఈ మూడు భాగములు ప్రభుత్వ ఉద్దేశ్యములకు తగినట్లు ప్రక్రియలను రూపొందించును. ప్రభుత్వములను ఏకీకృత ప్రభుత్వము, సమాఖ్య ప్రభుత్వము, పార్లమెంటరీ వ్యవస్థ, రాష్ట్రపతి వ్యవస్థలుగా విభజించవచ్చు.



అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు క్రింది వాటిని గూర్చిన అవగాహన పొందెదరు.

- ప్రభుత్వాన్ని నిర్వచించడం.
- ప్రభుత్వ ఉద్దేశ్యములను అర్థం చేసుకొనుట.
- వివిధ ప్రభుత్వ రూపాలను వివరించుట.
- ప్రభుత్వమునకు మరియు పౌరులకు మధ్య గల సంబంధమును అర్థం చేసుకొనుట.
- ప్రభుత్వ విధులను నిశితంగా పరిశీలించుట.

క్రింది విషయములను గూర్చి ఆలోచించండి

అ. ప్రభుత్వము అను పదమును వినగానే విద్యార్థులకు తోచేదేమిటి?

ఆ. ఏ విధంగా మీరు, మీ కుటుంబము లేదా పౌరులు ప్రభుత్వముతో సంబంధం కలిగియున్నారు?

ఇ. మీ యొక్కదైనందిన జీవితంలో ప్రభుత్వము యొక్క పాత్రను గుర్తించగలరా?



ఈ. ప్రభుత్వం అనునది అనివార్యమా? లేదా ప్రభుత్వము లేకున్నా పౌరులు జీవించగలరా?

ఉ. ప్రభుత్వ ప్రక్రియలలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధుల పాత్రను నియమించబడిన అధికారుల పాత్రను మీరు తెలుసుకోగలరా?

ఊ. ప్రభుత్వము యొక్క కొన్ని శాఖలను గుర్తించి వాటిని కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక సంస్థలకు సంబంధించినవిగా విభజించండి.

ఎ. ప్రభుత్వమును మీ సొంతమాటలలో నిర్వచించండి.

నిదర్శన వ్యాఖ్య

ఏ వ్యక్తి తనకు తెలియని లేదా అనుభవంలేని రంగంలో పనిచేయుటకు ఇష్టపడడు కానీ, ప్రభుత్వము అను కఠినమైన మరియు అధిక నైపుణ్యం అవసరమైన రంగంలో పాల్గొనుటకు తనకు అర్హత గలదని తలచి అందరూ అందులో పాలుపంచుకొనుటకు ఇష్టపడుతున్నారు.

– సోక్రటీస్

11th Std Political Science Telugu Medium Chapter 6.indd 94 30-03-2023 19:23:45

నియంత్రణలు మరియు సమాన స్థాయి (అధ్యక్ష వ్యవస్థ)

అ.సం.రా. ప్రభుత్వము

కార్యనిర్వాహక విభాగము **(అధ్యక్షుడు చట్టాలను అమలు చేస్తారు)** 	**శాసనసభ విభాగముపై గల పరిమితులు** చట్టాలను ప్రతిపాదించవచ్చు చట్టాలను రద్దు చేయుట ప్రత్యేక కాంగ్రెస్ సమావేశాలకు ఆహ్వానించవచ్చు. నియామకాలు చేయుట. విదేశీ ఒప్పందాలకైన చర్యలలో పాల్గొనుట.	**న్యాయ విభాగముపై గల పరిమితులు** సమాఖ్య న్యాయమూర్తులను నియమించును. సమాఖ్య వ్యవస్థలో గల నేరస్తులకు క్షమాభిక్ష ప్రసాదించడం.
శాసనసభ విభాగము **(కాంగ్రెస్ చట్టాలను చేస్తుంది)** 	**కార్యనిర్వాహక విభాగముపై గల పరిమితులు** అధ్యక్షుని వీటో అధికారములను మించి కార్యములు నిర్వహించు అధికారము కలదు. కార్యనిర్వాహక నియామకాలను నిర్ధారించుట. ఒప్పందాలను ఆమోదించుట. యుద్ధాన్ని ప్రకటించుట. నిధుల కేటాయింపు అధ్యక్షుడిని అభిశంసన ప్రక్రియ ద్వారా తొలగించుట	**న్యాయ విభాగముపై గల పరిమితులు** సమాఖ్య పాలన యొక్క దిగువ న్యాయస్థానములను ఏర్పరచుట. న్యాయమూర్తులను అభిశంసన ప్రక్రియ ద్వారా తొలగించుట. న్యాయవ్యవస్థ నిర్ణయాలను నీరుగార్చే అధికారం కలిగిన శాసన సవరణను ప్రతిపాదించవచ్చు. సమాఖ్య న్యాయమూర్తుల నియామకాలకు గుర్తింపు నిచ్చుట.
న్యాయ విభాగము **(అత్యున్నత న్యాయస్థానం చట్టాలకు వివరణ ఇచ్చుట.)** 	**కార్యనిర్వాహక విభాగముపై గల పరిమితులు** కార్యనిర్వాహక చర్యలను రాజ్యాంగమునకు విరుద్ధమని ప్రకటించు అధికారము.	**శాసనసభ విభాగముపై గల పరిమితులు.** శాసనసభ చర్యలను రాజ్యాంగమునకు విరుద్ధమని ప్రకటించుట.

ప్రభుత్వం గురించి తెలుసుకునే విధానాలు

వేర్వేరు రకాలైన విధానాల ద్వారా ప్రభుత్వమును గురించి తెలుసుకొనుట ద్వారా మనము ప్రభుత్వము యొక్క నిర్మాణము మరియు విధులను (కార్యనిర్వహణ) తెలుసుకొనవచ్చు.
ప్రభుత్వం గురించి తెలుసుకునే విధానాలు.

1. తులనాత్మక (సరిపోల్చు)– చారిత్రక విధానం

తులనాత్మక మరియు చారిత్రక విధానము పాశ్చాత్య రాజకీయ సంస్థలను పురాతన కాలం నుండి ప్రస్తుత కాలం వరకు అభ్యసించియున్నది. ఈ విధానము వివరణాత్మక రకాలను కలిగి ఉంది. అరిస్టాటిల్, మాంటెస్క్యూ మరియు లాక్ మొదలగువారు ఈ విధానాన్ని అనుసరించి ప్రభుత్వాలను విశ్లేషించారు. ఉదాహరణకు అరిస్టాటిల్ తన గొప్ప రచన అయిన "రాజకీయము"ను వ్రాసే ముందు, 158 దేశాల రాజ్యాంగములను విశ్లేషించారు. మాంటెస్క్యూ ఇంగ్లాండ్ రాజ్యాంగమును విశ్లేషించిన పిదప ఇంగ్లాండ్ రాజ్యాంగం యొక్క స్థిరత్వమునకు అధికార వికేంద్రీకరణ (విభజనే) కారణమని కనుగొన్నారు.

2. చట్టపరమైన మరియు సంస్థాగత విధానము

బెంతం, ఆస్టిన్ మరియు **డైసి** వంటి మేథావులు ఈ విధానమును అవలంభించినారు. ఇది రాజకీయ సంస్థల యొక్క క్రమమైన చట్ట నిర్మాణమును కేంద్రముగా కలిగియుంది. ప్రభుత్వ మరియు చట్టమునకు మధ్య గల సంబంధాలను వివరించుటకు తగినట్లు కొన్ని సిద్ధాంతములను ఏర్పరచుటకు ఈ విధానము సహాయపడుతుంది. **బెంతం** ఇంగ్లాండ్ చట్టాలను సంస్కరించిన సాటిలేని గొప్ప చట్ట మేధావి. **ఆస్టిన్** సార్వభౌమత్వం యొక్క చట్టపరమైన ఆధారమును గ్రహింపచేశారు మరియు ఇతను సార్వభౌమత్వం అనునది విభజించ వీలుకాని, తిరుగులేని, తుది అధికారమని సూచించారు. **ఎ.వి.డైసి** ప్రభుత్వాన్ని చట్ట ఆధారంగా అంచనా వేసి ఇతర శాఖలలో దాని అమలు సామర్థ్యాన్ని అంచనా వేసెను.

3. రాజకీయ ఆర్థిక విధానము

ఈ విధానము రాజకీయమునకు, ఆర్థికమునకు సంబంధించిన వివరాలను అందిస్తుంది. మార్కెట్ సహకారం, ఉత్పత్తి విధానాలు మరియు సమాజమునకు ఉత్పత్తులను చేర్చుటను గురించి వివాదిస్తుంది. ఈ విధానం, రాజకీయ ఆర్థిక వ్యవస్థ మరియు మార్క్సిస్ట్ రాజకీయ ఆర్థిక వ్యవస్థ అను రెండు విధాలుగా వర్గీకరించబడింది.

4. రాజకీయ సామాజిక విధానము

ఈ విధానము సామాజిక మరియు మానవ శాస్త్రమును అనుసరించియున్నది. దీనిని సంస్థాగత విధానమని కూడా చెప్పవచ్చును. ప్రభుత్వము లేదా

11th Std Political Science Telugu Medium Chapter 6.indd 95 30-03-2023 19:23:46

రాజకీయ నిర్మాణము అనునది సమాజమును పెద్ద నిర్మాణములో భాగమని, రాజకీయ సామాజిక శాస్త్రం దృఢపరుస్తుంది. ఈ విధానం పెద్ద మరియు చిన్న సంస్థల మధ్య గల సంబంధములను అన్వేషిస్తుంది.

మాంటెస్క్యూ ప్రభుత్వమును మూడు విధములుగా విభజించారు. అవి: గణతంత్ర రాజ్యము, రాచరిక, నిరంకుశ ప్రభుత్వము అగును.

గణతంత్ర ప్రభుత్వము: ఈ విధమైన ప్రభుత్వంలో ప్రజలు సార్వభౌమ అధికారమును కలిగియున్నారు.

రాచరిక ప్రభుత్వము: ఇది ఒక నిర్దిష్ట వ్యక్తి యొక్క పాలన, దానితోపాటు స్థిరపరచబడిన (చట్టబద్ధమైన) చట్టాలకు లోబడిన నిర్వహణను సూచించును.

నిరంకుశ ప్రభుత్వము: పరిపాలన అనేది ఒక వ్యక్తి యొక్క అభిరుచులకు తగ్గట్టు ఉంటుంది. ఇందులో చట్టబద్ధమైన, స్థిరమైన చట్టములు లేవు. మాంటెస్క్యూ అభిప్రాయం ప్రకారం ప్రభుత్వము నిలకడగా కొనసాగడానికిగాను స్థిరమైన సమాజం యొక్క నిర్దిష్ట ప్రేరణ యొక్క లక్షణ రూపంపై ఆధారపడి ఉంది.

6.2. ప్రభుత్వం యొక్క అర్థం, నిర్వచనం మరియు స్వభావం

ప్రభుత్వమనునది రాజ్యము యొక్క కార్యనిర్వాహక విధులను సూచిస్తుంది. ఇది పౌరులకు, పెద్ద సంస్థలు, మతము, విద్య మరియు ఇతర సమూహాలకు శాసనములు ఏర్పరిచి కార్యనిర్వాహక అధికారం కలిగిన వ్యవస్థను సూచిస్తుంది. ప్రభుత్వం అనే పదం పాత ఫ్రెంచ్ పదమైన "గవర్నర్" నుండి తీసుకోబడినది. అది **గుబర్నేర్** (gubernare) అను లాటిన్ పదం నుండి తీసుకోబడినది. దీని అర్థము నిర్వహణ, పాలన, మార్గదర్శకత్వం మరియు పాలించు అనునవి.

ప్రభుత్వము యొక్క ప్రాచీన రూపమేది?

ప్రభుత్వ వర్గీకరణ గురించి అరిస్టాటిల్:

అరిస్టాటిల్ రెండు ప్రమాణాల కలయిక ఆధారంగా అతను విశ్లేషించిన రాజ్యాంగాన్ని వర్గీకరించారు.





ఇంగ్లాండ్ రాచరికమే చాలా పురాతనమైన ప్రభుత్వ రూపము. రాచరికంలో రాజు లేదా రాణి దేశ అధిపతిగా ఉంటారు. ఇంగ్లాండ్ రాజరికం రాజ్యాంగ రాచరికమని పిలువబడుతుంది. రాజు దేశానికి అధిపతిగా యుండినను, శాసనములను నెరవేర్చు అర్హత ఎన్నిక కాబడిన పార్లమెంట్ వద్దనే కలదు అనునది దీని అర్థమగును.

మొదటి ప్రమాణం

పాలనాధికారంలో గల వారి సంఖ్య – ఒకటి, కొంతమంది మరియు అనేక అనువాటి ఆధారంగా రాచరికం, ప్రభువుల పాలన, స్వచ్ఛమైన రాజకీయ వ్యవస్థ రాజనీతి (Polity) అని వర్గీకరించారు.

రెండవ ప్రమాణం

ప్రభుత్వము ఎవరి సంక్షేమం కొరకు పనిచేస్తుందన్న అంశం ఆధారంగా దానిని ప్రజా సంక్షేమం మరియు స్వార్థం అని వర్గీకరించారు. క్రింది పట్టిక ద్వారా నైతికతలేని మూడు ప్రభుత్వ రూపాలైన నిరంకుశత్వం, ప్రభువుల పాలన, ప్రజాస్వామ్యాన్ని చూడవచ్చును.

అధికారంలో గల వారి సంఖ్య	ప్రజా సంక్షేమం	స్వార్థం
ఒకటి	రాచరికం	నిరంకుశత్వం
కొంతమంది	ప్రభువుల పాలన	చిన్న సమూహపు పాలన
అనేకులు	స్వచ్ఛమైన రాజకీయ వ్యవస్థ (Polity)	ప్రజాస్వామ్యము లేదా గుంపుల పాలన

కృత్యం

"వ్యక్తుల యొక్క ప్రతి కార్యకలాపం 'గర్భాశయం నుండి సమాధి వరకు' (పుట్టుక నుండి గిట్టుట వరకు) రాజ్య సంస్థలచే క్రమబద్ధీకరించబడి నియంత్రించబడుతుంది".

11th Std Political Science Telugu Medium Chapter 6.indd 96 30-03-2023 19:23:46

చర్చ



క్రింది శీర్షికలను మీ తరగతిగదిలో చర్చించండి.

1. అరిస్టాటిల్ యొక్క ప్రభుత్వ వర్గీకరణను మన యొక్క ప్రస్తుత భారత రాజకీయ విధానముతో పోల్చండి.
2. మన ప్రభుత్వము ప్రజా సంక్షేమం కొరకు పని చేస్తున్నదా? లేదా కొందరి స్వార్థం కోసం పనిచేస్తున్నదా?
3. భారత ప్రజాస్వామ్యం వాస్తవంగా ప్రజాసంక్షేమమునకు ప్రతినిధిగాయుందా? లేదా కొందరి స్వార్థమునకు ప్రతినిధిగాయుందా?

6.3 ప్రభుత్వ ఏకీకృత రూపము (గుత్తాధిపత్య ప్రభుత్వము) (Unitary Form of Government)

గుత్తాధిపత్య ప్రభుత్వమనునది ఒక సార్వభౌమత్వము గలిగిన రాష్ట్రము అగును. ఇందులో కేంద్ర ప్రభుత్వమే అన్ని అధికారములను గలిగియుండును. కేంద్ర ప్రభుత్వం తాత్కాలికముగా పంపిణీ చేసిన అధికారము ఆధారంగా తక్కిన సంస్థలు పని చేస్తాయి. గుత్తాధిపత్య ప్రభుత్వములో మొత్తం అధికారములు ఒకేచోట కేంద్రీకృతమై ఉంటుంది. గుత్తాధిపత్య ప్రభుత్వములకు ఉదాహరణ: **ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జపాన్, శ్రీలంక**.

నిర్వచనం:

A.V. డైసి: ఒక కేంద్రక శక్తి అత్యున్నత శాసనాలను ఏర్పరచు అధికారమును సాధారణంగా నిర్వహిస్తుంది.

గార్నర్: ఒక కేంద్ర సంస్థ వద్ద ప్రభుత్వము యొక్క సకల అధికారములు రాజ్యాంగము ద్వారా ఇవ్వబడియుంటుంది.

C.F. స్ట్రాంగ్: గుత్తాధిపత్య ప్రభుత్వమునకు రెండు ముఖ్యమైన అర్హతలు కలవు అవి:

1. కేంద్ర ప్రభుత్వము యొక్క ఆధిపత్యము
2. సార్వభౌమత్వము గల ఉపవ్యవస్థలు లేకపోవటం.

గర్భం నుండి సమాధి వరకు వ్యక్తిగత జీవితంలో ప్రభుత్వ పాత్రను జాబితా చేయండి.

1.
2.
3.
4.



గుత్తాధిపత్య విధాన ప్రభుత్వ లాభములు (అనుకూలతలు)

అ) చిన్న దేశములకు తగినది.

ఆ) అధికారము మరియు బాధ్యతలకు సంబంధించిన తగాదాలు ఏర్పడుటకు అవకాశములు లేవు.

ఇ) గుత్తాధిపత్య విధానములో సరైన సమయంలో నిర్ణయాలు తీసుకొనుటతోపాటు కార్యాచరణ కూడా త్వరితంగా ఉంటాయి.

ఈ) గుత్తాధిపత్య విధాన ప్రభుత్వము తక్కువ ఖర్చులో కూడుకొనినది.

ఉ) రాజ్యాంగంలో సవరణలు తీసుకువచ్చుట సులభము.

ఊ) దేశమంతటికీ ఒకే చట్టం, విధానములు మరియు నిర్వహణ ఉంటుంది.

11th Std Political Science Telugu Medium Chapter 6.indd 97 30-03-2023 19:23:46

గుత్తాధిపత్య విధాన ప్రభుత్వ లోపములు

అ) పెద్ద దేశములకు ఈ విధానము పనికిరాదు.

ఆ) కేంద్ర ప్రభుత్వము పలు సంక్లిష్ట సమస్యలను ఎదుర్కొనడం వలన పరిపాలనా ఆలస్యం జరుగుటకు ఎక్కువ అవకాశములు కలవు.

ఇ) కేంద్ర ప్రభుత్వము ప్రాంతీయ అవసరాలకు సంబంధించిన స్థానిక చొరవ మరియు సమస్యలపై దృష్టి సారించడానికి అవకాశములు లేవు.

ఈ) కేంద్ర ప్రభుత్వం వద్ద ఎక్కువ అధికారములు కేంద్రీకృతమై ఉన్నందున, కేంద్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణిని అవలంభించే అవకాశమున్నది.

భారత రాజ్యాంగం యొక్క గుత్తాధిపత్య లక్షణములు

i. బలమైన కేంద్ర ప్రభుత్వము

అధికార విభజన కేంద్ర ప్రభుత్వమునకు సానుకూలంగా ఉండుటతో పాటు, అధికారం అసమానంగా విభజింపబడి ఉండును. మొదటగా భారతదేశంలో కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా కన్నా ఎక్కువ అధికారములు కలిగియున్నది. రెండవదిగా ముఖ్యమైన అధికారములన్నియు కేంద్ర ప్రభుత్వము వద్దనే యున్నవి. మూడవదిగా ఉమ్మడి జాబితాలో కేంద్ర ప్రభుత్వ అధికారమే పైచేయిగా ఉన్నది.

ii. రాష్ట్ర భూభాగములపై కేంద్ర ప్రభుత్వ నియంత్రణ

భారత పార్లమెంటు స్వతంత్రంగా రాష్ట్రముల పేరు, భూభాగము మరియు సరిహద్దులను (ఎల్లలను) సవరించవచ్చు.

iii. ఒకే రాజ్యాంగము

భారత రాజ్యాంగము సమాఖ్య రాజ్యాంగాన్ని కలిగియుంది. దీని ద్వారా మాత్రమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యనిర్వహణలు సాగిస్తాయి.

iv. రాజ్యాంగ సౌలభ్యం

భారత రాజ్యాంగపు ఎక్కువ భాగమును పార్లమెంటు ఏకపక్షంగా రాజ్యాంగ సవరణ ద్వారా మార్చవచ్చును. ఈ మార్పులను చేయడానికి సాధారణ మెజారిటీ లేదా ప్రత్యేక మెజారిటీ పొందియుంటే చాలును.

v. రాష్ట్రాల అసమతుల్య ప్రాతినిధ్యం

సమాఖ్య పాలనతత్వం ప్రకారం పార్లమెంటు యొక్క ఎగువసభలో (రాజ్యసభ) రాష్ట్రములకు సమానమైన ప్రాతినిధ్యం ఇవ్వాలి. కానీ, దీనికి విరుద్ధంగా భారత రాష్ట్రములకు సమానమైన ప్రాతినిధ్యం రాజ్యసభలో ఇవ్వబడలేదు.

vi. అత్యవసరస్థితి అధికారములు

భారతదేశంలో అత్యవసరస్థితి ప్రకటన సమయంలో కేంద్ర ప్రభుత్వం చాలా శక్తివంతంగా ఉండుటతోపాటు రాష్ట్ర ప్రభుత్వములు కేంద్ర ప్రభుత్వము యొక్క పూర్తి నియంత్రణలోనికి వెళ్ళిపోతాయి. అత్యవసరస్థితి కాలములో సమాఖ్య ప్రభుత్వ విధానము ఎలాంటి రాజ్యాంగ సవరణ చేయకుండానే ఏకీకృతస్థితికి (గుత్తాధిపత్యస్థితికి) వెళుతుంది. ఇలాంటి మార్పు ఏ ఒక్క సమాఖ్య పాలన నిర్మాణంలోనూ లేదు.

vii. ఏక పౌరసత్వం

భారతదేశము ఏక పౌరసత్వ విధానమును కలిగియున్నది. మన దేశంలో భారత పౌరసత్వము మాత్రమే కలదు. రాష్ట్రములకు విడిగా పౌరసత్వము లేదు. మన దేశంలో ఏ రాష్ట్రంలోనైనా జన్మించి లేదా నివసిస్తున్న పౌరులందరూ రాష్ట్ర వ్యత్యాసం లేక దేశమంతా ఒకే రకమైన హక్కులను కలిగియున్నారు. అమెరికా, స్విట్జర్లాండ్ మరియు ఆస్ట్రేలియా వంటి సమాఖ్య ప్రభుత్వాలలో పౌరులు "ద్వంద్వ పౌరసత్వం" కలిగి యున్నారు. అనగా జాతీయ పౌరసత్వం మరియు రాష్ట్ర పౌరసత్వం మొదలగునవి అగును.

viii. ఒకే సమగ్ర న్యాయవ్యవస్థ

భారతదేశంలో గల అన్ని న్యాయస్థానములు క్రమంగా దిగువ న్యాయస్థానముల నుండి అత్యున్నత న్యాయస్థానం వరకు క్రమానుగత వ్యవస్థను కలిగియున్నవి. భారత న్యాయ స్థానములకు ప్రత్యక్ష మరియు పునర్విచారణ చేసే అధికారాలున్నాయి.

11th Std Political Science Telugu Medium Chapter 6.indd 98 30-03-2023 19:23:46

ix. అఖిలభారత సేవలు

ఇది అఖిల భారత సేవలు లేదా కేంద్ర విధులు మరియు రాష్ట్ర పౌర సేవలు మొదలగువాటి లక్షణములను కలిగియున్నది. కేంద్రం మరియు అఖిలభారత సేవలు మొదలగునవి ఒకే క్రమమైన పరిపాలనా విధానాలు మరియు ప్రక్రియలను మొత్తం భారతదేశానికి ప్రోత్సహించుచున్నవి.

x. గవర్నర్ నియామకం

రాష్ట్ర గవర్నరు ఎన్నుకోబడుటలేదు. రాష్ట్రపతిచే నియమించబడుతారు. ఇతను రాష్ట్రపతి అభిప్రాయం ఆధారంగా పదవిలో కొనసాగుతారు. గవర్నరు రాష్ట్రము యొక్క కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఉంటారు. వారికి శాసనసభ, కార్యనిర్వహణ, న్యాయవ్యవస్థ మరియు అత్యవసర స్థితి ఆధికారమునకు సంబంధించిన అధికారాలు కలవు.

6.4 సమాఖ్య విధాన ప్రభుత్వము

గుత్తాధిపత్య మరియు సమాఖ్య విధానమను వర్గీకరణ, రాష్ట్రములు మరియు కేంద్ర ప్రభుత్వముల మధ్య గల సంబంధం ఆధారముగా ఏర్పడినది. సమాఖ్య ప్రభుత్వం అనునది జాతీయ మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య రాజ్యాంగపరంగా అధికార విభజన ఆధారంగా ఏర్పడినవి. దాని ఆధారంగా ఆయా ప్రభుత్వములు తమకు గల అధికార హద్దుల ప్రకారము స్వతంత్రంగా పని చేయవచ్చును. అమెరికా, స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, రష్యా, బ్రెజిల్ మరియు అర్జెంటీనా మొదలగు దేశములు సమాఖ్య విధాన ప్రభుత్వములను కలిగియున్నవి. సమాఖ్య విధాన రాజ్యాంగంలో జాతీయ ప్రభుత్వమును కేంద్ర ప్రభుత్వం లేదా సమాఖ్య ప్రభుత్వం అని, ప్రాంతీయ ప్రభుత్వమును రాష్ట్ర ప్రభుత్వము లేదా ప్రాదేశిక ప్రభుత్వం అని తెలియజేయబడినది.

భారత రాజ్యాంగము యొక్క సమాఖ్య స్వభావాలు

అ) ద్వంద ప్రభుత్వము

భారత రాజ్యాంగం ప్రకారం కేంద్ర స్థాయిలో సమాఖ్య ప్రభుత్వము, దాని సరిహద్దులలో రాష్ట్ర ప్రభుత్వములు అని రెండు విధములైన ప్రభుత్వములు ఏర్పరచబడియున్నవి. ఈ రెండు ప్రభుత్వములు రాజ్యాంగంలో సూచించబడినట్లు తమకైన స్వంత అధికారములతో పనిచేయుచున్నవి.

ఆ) లిఖిత రాజ్యాంగము

భారత రాజ్యాంగము లిఖిత అధికరణలను కలిగియున్నది. ఇందువలన పార్లమెంటు ఆమోదము లేకుండా రాజ్యాంగంలో సవరణలు చేయడం కష్టము.

ఇ) అధికార విభజన

భారత రాజ్యాంగపు 7వ పట్టిక ప్రకారం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వముల వద్ద కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా మరియు ఉమ్మడి జాబితా అనువాటి ఆధారంగా అధికారము విభజించి ఇవ్వబడియున్నది.

ఈ) రాజ్యాంగము యొక్క ఆధిపత్యం

భారతదేశంలో రాజ్యాంగమే అత్యున్నతమైన చట్టము. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వములు ఏర్పరచు చట్టములు రాజ్యాంగమునకు లోబడి యుండాలి.

ఉ) దృఢమైన రాజ్యాంగము

ప్రతి సభలోను మూడింట రెండు వంతుల మెజారిటీ అను విధానం ద్వారా రాజ్యాంగ సవరణ చేపట్టాలి. మరియు అధికార పార్టీ సులభంగా రాజ్యాంగ సవరణలు చేయుటకు వీలు కాదు.

ఊ) స్వతంత్ర న్యాయ వ్యవస్థ

భారతదేశ న్యాయశాఖ, శాసనశాఖ మరియు పరిపాలనా శాఖ జోక్యం లేకుండా పనిచేయు విధంగా ఏర్పరచబడియుంది. దాని జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలోని అధికార సరిహద్దుల ప్రకారం అవి ప్రత్యక్ష పునర్విచారణలు మరియు న్యాయసమీక్షలు చేస్తుంది.

ద్విసభ విధానం (Bicameralism)

భారత పార్లమెంటు ఎగువ సభ మరియు దిగువ సభ అను రెండు సభలను కలిగియున్నది. దిగువ సభ ఆర్థికమునకు సంబంధించిన చట్టాలను చేయు అధికారాలను కలిగియున్నది.

11th Std Political Science Telugu Medium Chapter 6.indd 99 30-03-2023 19:23:46

సమాఖ్య ప్రభుత్వం యొక్క లాభాలు

అ) స్థానిక స్వయం ప్రతిపత్తికి మరియు జాతీయ ఐక్యతకు సయోధ్యను ఏర్పరుస్తుంది.

ఆ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార విభజన వలన నిర్వహణ నైపుణ్యాలు మెరుగుపడుతాయి.

ఇ) ఇది పెద్ద దేశాల ఏర్పాటుకు దారితీస్తుంది.

ఈ) అధికార విభజన జరగడం వలన కేంద్ర ప్రభుత్వం నిరంకుశ అధికారమును నియంత్రించవచ్చును.

ఉ) చాలా పెద్ద దేశములకు సమాఖ్య ప్రభుత్వము అనుకూలమైనది.

ఊ) ఆర్థిక మరియు సాంస్కృతిక పురోగతికి చాలా మంచిది.

సమాఖ్య ప్రభుత్వం యొక్క లోపాలు

అ) గుత్తాధిపత్య ప్రభుత్వంతో పోల్చినప్పుడు సమాఖ్య ప్రభుత్వాలు బలహీనమైనవి.

ఆ) సమాఖ్య ప్రభుత్వాలు ఎక్కువ ఖర్చుతో కూడుకున్నవి.

ఇ) వేర్పాటువాద మనస్తత్వం ఏర్పడడానికి అవకాశాలు ఉన్నాయి.

ఈ) నిర్వహణలో సమానత్వం (ఏకరూపతను) తీసుకురావడం సాధ్యంకాదు.

ఉ) ఇది జాతీయ సమైక్యతకు ముప్పు కలిగిస్తుంది.

ఊ) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార విభజనలో సమస్యలను ఏర్పరుస్తుంది.

ఎ) ద్వంద్వ పౌరసత్వం

ఏ) మారుతున్న పరిస్థితులకు తగ్గట్లుగా దృఢమైన రాజ్యాంగమును సులభంగా చేయుటకు వీలుకాదు.

ఐ) కొన్ని సమయాలలో రాష్ట్ర ప్రభుత్వములు విదేశాంగ విధానములలో అడ్డంకులు ఏర్పరుస్తాయి.



సమాఖ్య మరియు గుత్తాధిపత్య ప్రభుత్వాల మధ్య బేధాలు

వ. సం	గుత్తాధిపత్య పాలన	సమాఖ్య పాలన
1.	ఒకే ఒక స్థాయి ప్రభుత్వము లేదా సహాయక యూనిట్లు	రెండంచెల ప్రభుత్వము
2.	దాదాపుగా ఏక పౌరసత్వం	ద్వంద్వ పౌరసత్వము
3.	సహాయక యూనిట్లు స్వతంత్రంగా పనిచేయవు	సమాఖ్య యూనిట్లు కేంద్ర ప్రభుత్వమునకు లోబడి పని చేయాలి.
4.	అధికార వికేంద్రీకరణ లేదు	అధికార వికేంద్రీకరణ యుంటుంది.
5.	అధికార మోహరింపు	అధికార విస్తరణ

వ. సం	దేశము	పార్లమెంటు పేరు
1.	ఇజ్రాయిల్	నెసట్
2.	జర్మనీ	బన్‌డస్‌టాగ్
3.	జపాన్	డయట్
4.	నార్వే	స్టోర్‌టింగ్
5.	నేపాల్	రాష్ట్రీయ పంచాయత్
6.	పాకిస్తాన్	జాతీయ సభ
7.	రష్యా	డూమా
8.	అమెరికా	కాంగ్రెస్
9.	దక్షిణాఫ్రికా	పార్లమెంటు
10.	స్విట్జర్లాండ్	సమాఖ్య సభ

11th Std Political Science Telugu Medium Chapter 6.indd 100 30-03-2023 19:23:47

సారాంశము

వ.సం	విభాగము	రకాలు	దేశాలు
1.	ప్రభుత్వ రూపాలు	అధ్యక్ష తరహా ప్రభుత్వము	అమెరికా
		పార్లమెంటు తరహా ప్రభుత్వము	ఇంగ్లాండ్, భారతదేశము
		ప్రత్యక్ష ప్రజాస్వామ్యము	స్విట్జర్లాండ్
		పరోక్ష ప్రజాస్వామ్యము	భారతదేశము
		రాచరికము	సంపూర్ణ రాచరికం– బహ్రైన్
			రాజ్యాంగబద్ధమైన రాచరికం– జపాన్
			కామన్వెల్త్ రాజ్యములు– ఆస్ట్రేలియా
		నిరంకుశత్వము	హిట్లర్ యొక్క జర్మనీ, ముస్సోలినీ యొక్క ఇటలీ
2.	మతం యొక్క పాత్ర	లౌకిక వాదము	భారతదేశము
		మత పాలన	పాకిస్తాన్, ఇరాన్, వాటికన్‌సిటి, నేపాల్
3.	ప్రాదేశిక సంబంధిత అధికార పంపిణీ	ఏక శాసనసభ వ్యవస్థ	చైనా
		ద్వి శాసనసభ	ఇంగ్లాండ్, అమెరికా, భారతదేశము
4.	కార్యనిర్వాహక రకాలు	ఒకే కార్యనిర్వాహక నమూనా	అమెరికా
		బహుళ కార్యనిర్వాహక నమూనా	ఫ్రాన్స్
5.	న్యాయ వ్యవస్థ రకాలు	స్వతంత్ర వ్యవస్థ	అన్ని ప్రజాస్వామ్య దేశాలు
		నిబద్ధ మరియు దృఢమైన వ్యవస్థ	పూర్వ U.S.S.R
6.	రాజ్యాంగం యొక్క స్వభావము	దృఢ మరియు లిఖిత రాజ్యాంగము	అమెరికా
		సరళ & అలిఖితమైనది	ఇంగ్లాండ్
		పాక్షికంగా సరళమైనది, పాక్షికంగా దృఢమైనది	భారతదేశము
7.	రాష్ట్ర స్వభావం (లక్ష్యాలు, భావజాలం, రాజకీయాలు ఆధారముగా)	పెట్టుబడిదారీ విధానము	అమెరికా
		కమ్యూనిజం	క్యూబా, చైనా, ఉత్తర కొరియా
		సామ్యవాదం	రష్యా

11th Std Political Science Telugu Medium Chapter 6.indd 101 30-03-2023 19:23:47

6.5 పార్లమెంటరీ తరహా ప్రభుత్వము

ఆధునిక ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కార్యనిర్వాహక మరియు చట్టపరమైన సంస్థల మధ్య గల సంబంధాల ఆధారంగా పార్లమెంటరీ మరియు అధ్యక్ష (రాష్ట్రపతి) ప్రభుత్వ పద్ధతిగా వర్గీకరించబడ్డాయి.



ప్రజలచే ఎన్నుకొనబడిన ప్రజాస్వామ్య ప్రభుత్వమే పార్లమెంటరీ పద్ధతి అగును. పార్లమెంటరీ తరహా ప్రభుత్వములో కార్యనిర్వాహకశాఖ, విధానాలు మరియు ప్రక్రియలకు పార్లమెంటు జవాబుదారిగా ఉండును. అయితే అధ్యక్ష తరహా ప్రభుత్వములో కార్యనిర్వాహకశాఖ అనునది శాసనసభ విధానాలు మరియు ప్రక్రియలకు జవాబుదారిగా ఉండదు, పైగా కార్యనిర్వాహకశాఖ రాజ్యాంగము ఆధారంగా శాసనసభ నుండి స్వతంత్రంగా పనిచేస్తుంది.

పార్లమెంటరీ తరహా ప్రభుత్వము మంత్రివర్గ వ్యవస్థ (ప్రభుత్వ వ్యవస్థ) ప్రభుత్వం అనియు బాధ్యతాయుత ప్రభుత్వము లేదా వెస్ట్ మినిస్టర్ (Westminster) నమూనా ప్రభుత్వమనియు పిలువబడుతుంది. ఇంగ్లాండ్, జపాన్, కెనడా మరియు భారత్ వంటి దేశాలు పార్లమెంటరీ తరహా ప్రభుత్వ పద్ధతిని అవలంభించుచున్నాయి.

ఐవర్ జెన్నింగ్స్ పార్లమెంటరీ తరహా ప్రభుత్వ పద్ధతిని మంత్రి వర్గ ప్రభుత్వ పద్ధతి అని పిలిచారు. ఎందుకనగా మంత్రివర్గం అనునది పార్లమెంటరీ తరహా ప్రభుత్వ పద్ధతి యొక్క కేంద్రముగా యుంటుంది. ఇది బాధ్యత గల ప్రభుత్వమగును. ఇందు మంత్రివర్గం అనునది (వాస్తవ పరిపాలకులు). పార్లమెంటుకు బాధ్యత వహించడంతో పాటు దాని నమ్మకంయున్నంత వరకు పదవిలో కొనసాగును. ఇంగ్లాండులోనే పార్లమెంటు తరహా ప్రభుత్వ పద్ధతి ప్రారంభమైనది. ఇంగ్లాండ్ పార్లమెంటు అమరియుండు చోటు వెస్ట్ మినిస్టర్ (Westminster) అగును. కనుక ఈ పార్లమెంటరీ ప్రభుత్వ పద్ధతి వెస్ట్‌మినిస్టర్ ప్రభుత్వ పద్ధతి అని పిలువబడుచున్నది. ఇంగ్లాండ్ యొక్క ప్రధానమంత్రి తక్కిన మంత్రుల కన్నా ఎక్కువ అధికారం గలిగిన వారు. ఇతను తన మంత్రివర్గంలో సమానమైన వారిలో ప్రధానమైనవారిగా భావింపబడును. ప్రస్తుత కాలములో ప్రధానమంత్రి యొక్క అధికారములు ఎక్కువై యున్నవి. బ్రిటన్ యొక్క రాజకీయ మరియు పరిపాలనలో ప్రస్తుత ప్రధానమంత్రి ఆధిపత్యం చెలాయించును.

పార్లమెంటరీ తరహా ప్రభుత్వ పద్ధతి లక్షణాలు

నామమాత్రపు కార్యనిర్వాహకులు మరియు వాస్తవ కార్యనిర్వాహకులు రాష్ట్రపతి నామమాత్రపు అధికారము గల కార్యనిర్వాహకులుగా ఉంటారు. (de jure executive or titular executive) కానీ ప్రధానమంత్రి నిజమైన అధికారం గల కార్యనిర్వాహకులుగా ఉంటారు (de facto executive). ఈ విధంగా రాష్ట్రపతి దేశ అధిపతిగానూ, ప్రధానమంత్రి ప్రభుత్వ అధిపతిగాను పరిగణించబడుతారు.

మెజారిటీ పొందిన రాజకీయ పార్టీ పాలన: పార్లమెంటు యొక్క దిగువ సభలో మెజారిటీ పొందిన పార్టీ ప్రభుత్వమును ఏర్పరుస్తుంది. ఆ పార్టీ యొక్క నాయకుడు రాష్ట్రపతిచే ప్రధానమంత్రిగా నియమించబడుతారు. ఇతర మంత్రులు ప్రధానమంత్రి సలహాతో రాష్ట్రపతిచే నియమించబడుతారు. ఏ పార్టీకి మెజారిటీ రాని పక్షంలో పార్టీల కూటమిని అధ్యక్ష తరహా ప్రభుత్వమును ఏర్పరచుటకు ఆహ్వానిస్తారు.

సమిష్టి బాధ్యత మంత్రులు పార్లమెంటుకు సమిష్టి బాధ్యత వహిస్తారు. ఇదియే పార్లమెంటరీ తరహా ప్రభుత్వ పద్ధతి యొక్క ప్రాథమిక సిద్ధాంతమగును.

ద్వంద్వ సభ్యత్వము మంత్రులు ఒకే సమయంలో పార్లమెంటులోనూ మరియు కార్యనిర్వాహక విభాగంలోనూ సభ్యులుగా ఉంటారు.

11th Std Political Science Telugu Medium Chapter 6.indd 102 30-03-2023 19:23:47

ప్రధానమంత్రి యొక్క నాయకత్వము: పార్లమెంటరీ తరహా ప్రభుత్వ పద్ధతిలో ప్రధానమంత్రి ప్రభుత్వమునకు నాయకత్వం వహిస్తారు. ఇతను మంత్రివర్గమునకు, పార్లమెంటు మరియు అధికారంలోనున్న పార్టీకి నాయకుడుగా ఉంటారు. ఈ విధంగా ప్రధాన మంత్రి ప్రభుత్వము యొక్క కార్యాచరణలో ముఖ్యమైన పాత్ర వహిస్తారు.

పార్లమెంటరీ తరహా ప్రభుత్వ పద్ధతి లాభాలు

శాసనశాఖ మరియు కార్యనిర్వహణశాఖల మధ్య సయోధ్య

పార్లమెంటరీ తరహా ప్రభుత్వ పద్ధతి, ప్రభుత్వము యొక్క అంగములైన శాసనశాఖ మరియు కార్యనిర్వహణశాఖల మధ్య సయోధ్య సంబంధాలు మరియు సహకారమును ఏర్పరుస్తుంది. కార్యనిర్వాహకశాఖ సభ్యులు శాసనసభ్యులుగాను యుండుట వలన వారి మధ్య సమస్యలు ఏర్పడు అవకాశం తక్కువ. కావున వారు కలసి పనిచేసే అవకాశం ఉంది.

బాధ్యతాయుత ప్రభుత్వము పార్లమెంటరీ ప్రభుత్వ పద్ధతి బాధ్యతగల ప్రభుత్వము ఏర్పడుటకు దారి చూపును. మంత్రులు పార్లమెంటుకు యొక్క సమస్త చర్యలకు జవాబుదారిగా ఉంటారు. పార్లమెంటు తన ప్రశ్నా సమయ చర్చలు, వాయిదా తీర్మానం మరియు అవిశ్వాస తీర్మానము వంటివాటి ద్వారా మంత్రులపై నియంత్రణను సాగిస్తుంది.

నిరంకుశత్వ నిషేధం అధికారములన్నీ ఒకే వ్యక్తి దగ్గర లేకుండా మంత్రివర్గమను ఒక బృందం దగ్గర యుండుట వలన వ్యక్తులు ఏకపక్షంగా వ్యవహరించే అవకాశాలు తక్కువ. దీనిద్వారా మంత్రులు నియంతలవలె పని చేయలేరు. పైగా మంత్రులు పార్లమెంటుకు సమాధానము చెప్పుటకు బాధ్యులుగా ఉంటారు. వారిని అవిశ్వాస తీర్మానం ద్వారా తొలగించుటకు అవకాశములు కలవు.

విస్తృత ప్రాతినిధ్యం పార్లమెంటరీ తరహా ప్రభుత్వ పద్ధతిలో అన్ని వర్గాలకు మరియు అన్ని విభాగాల వారికి (ప్రాంతాలవారికి) విస్తృత ప్రాతినిధ్యం ఇవ్వడానికి అవకాశం ఉంది. ఎందుకనగా ప్రధానమంత్రి ఈ కారకాలను తన మంత్రివర్గ కూర్పు సమయంలో పరిగణలోనికి తీసుకుంటారు.

పార్లమెంటరీ తరహా ప్రభుత్వ పద్ధతి లోపాలు

నిలకడలేని ప్రభుత్వం (అస్థిర ప్రభుత్వం)

పార్లమెంటరీ పద్ధతి స్థిరమైన ప్రభుత్వమును ఇవ్వదు. ప్రభుత్వము తన పదవీ కాలమును పూర్తిచేయునను హామీ లేదు. మంత్రులు, పార్లమెంటు సభ్యుల యొక్క నమ్మకము ఆధారముగా పదవిలో కొనసాగుతారు. ఒక అవిశ్వాస తీర్మానం, పార్టీ ఫిరాయింపు లేదా అస్థిరమైన సంకీర్ణ ప్రభుత్వము మొదలగునవి ఏ సమయంలోనైనా ప్రభుత్వము యొక్క స్థిరత్వమును ప్రభావితం చేసే అవకాశం ఉంది.

ప్రభుత్వ విధానాలలో కొనసాగింపు లేకపోవుట దీర్ఘకాలిక విధానాలనో, ప్రణాళికలనో పార్లమెంటరీ తరహా ప్రభుత్వము ద్వారా ఏర్పరచి అమలు చేయుట కష్టమైనది. దీనికి ప్రభుత్వము యొక్క అస్థిరమైన పదవీ కాలము కారణము అగును. పాలకపక్షం మారునపుడు ప్రభుత్వ విధానాలు మారుట సాధారణంగా జరుగుతుంది.

మంత్రి వర్గం యొక్క నియంతృత్వము పాలకపక్షం పార్లమెంటులో ఒక స్థిరమైన మెజారిటీని పొందు పక్షములో మంత్రివర్గం అపరిమిత అధికారాలను కలిగి ఒక నియంతలాగా పని చేయుటకు అవకాశములు గలవు.

హారాల్డ్ J లాస్కి (*Harold J Laski*) ప్రకారము పార్లమెంటరీ తరహా ప్రభుత్వము కార్యనిర్వాహకశాఖకు అత్యధిక అధికారముతో వ్యవహరించడానికి ఒక అవకాశమును ఏర్పరచి ఇస్తుంది. **రామ్‌సే మూర్ (*Ramsay Muir*)** అను మాజీ బ్రిటన్ ప్రధానమంత్రి దీనిని మంత్రి వర్గం యొక్క నియంతృత్వ అధికారము అని ఆరోపించారు.

అధికార విభజనకు వ్యతిరేకంగాయుండుట పార్లమెంటరీ ప్రభుత్వ విధానంలో కార్యనిర్వహకశాఖ మరియు శాసనశాఖ విలీనమైయున్నది. మంత్రివర్గం శాసనసభ మరియు కార్యనిర్వహక విభాగమునకు అధ్యక్షత వహిస్తుంది. ఇందువలన పార్లమెంటరీ ప్రభుత్వ విధానము అధికార విభజన ఆధారమైన పద్ధతికి వ్యతిరేకంగా పనిచేస్తుందని చెప్పవచ్చును.

11th Std Political Science Telugu Medium Chapter 6.indd 103 30-03-2023 19:23:47



భారత రాజ్యాంగ రూపకర్తలు పార్లమెంటరీ ప్రభుత్వ పద్ధతిని ఎందుకు స్వీకరించారు?

1. పార్లమెంటరీ వ్యవస్థ ప్రభుత్వము సుపరిచితము.
2. అధిక బాధ్యతలను చూసేందుకు అంగీకారము.
3. శాసనసభకు, కార్యనిర్వహణకు మధ్య ఏర్పడే సమస్యలను నివారించడం అవసరం.
4. భారతీయ సమాజ స్వభావం ఒక ముఖ్యమైన కారణం. ప్రపంచములోనే భారతదేశము చాలా ఎక్కువ మిశ్రమ సంప్రదాయములు, సంక్లిష్ట సంఘములు గలిగిన రాష్ట్రములు గల దేశము. కనుక రాజ్యాంగ రూపకర్తలు పార్లమెంటరీ పద్ధతి ప్రభుత్వమును స్వీకరించారు. అది అనేక విభాగాలు, కోరికలు మరియు ప్రాంతములకు ప్రభుత్వములో ప్రాతినిధ్యము కల్పించుటకు ఎక్కువ అవకాశాలు కలవు. ఇది ప్రజల మధ్య జాతీయ భావమును అభివృద్ధి చేయుటతో పాటు నిశితంగా విశ్లేషించబడిన భారతదేశమును నిర్మిస్తుందని చెప్పవచ్చు.

6.6 అధ్యక్ష తరహా ప్రభుత్వ పద్ధతి (Presidential Form of Government)

అధ్యక్ష తరహా ప్రభుత్వ పద్ధతి అనునది అధికారాల విభజన సూత్రం ప్రకారం నిర్మించబడింది. ఇది బాధ్యతలేని, పార్లమెంటరీయేతర లేదా శాశ్వత కార్యనిర్వహణ సంస్థ అని పిలువబడుతుంది. అమెరికా, బ్రెజిల్, రష్యా మరియు శ్రీలంక వంటి దేశాలు అధ్యక్ష తరహా ప్రభుత్వమునకు ఉదాహరణ అగును.

అధ్యక్ష తరహా ప్రభుత్వ పద్ధతి యొక్క లక్షణాలు:

అమెరికా అధ్యక్షుడు దేశమునకు మరియు ప్రభుత్వమునకు అధిపతి. ప్రభుత్వ అధిపతి అను విధానములో అతను నామమాత్రపు స్థితిని వహిస్తారు. ప్రభుత్వమునకు నాయకుడు అను విధానములో ప్రభుత్వ నిర్వహణ విభాగమునకు అధ్యక్షత వహించి పనిచేస్తారు. అధ్యక్షుడు ఎలక్టోరల్ కాలేజ్ ద్వారా ఎన్నిక చేయబడతారు. అతని పదవీకాలం నాలుగు సంవత్సరములు. అమెరికా పార్లమెంటు (కాంగ్రెస్) అభిశంసన పద్ధతి ద్వారా రాజ్యాంగమునకు వ్యతిరేకమైన తీవ్ర కార్యాచరణ కారణంగా మాత్రమే అతనిని పదవి నుండి తొలగించవచ్చును.

అధ్యక్షుడు తన మంత్రి వర్గము లేదా చిన్న వ్యవస్థ సహాయంతో ప్రభుత్వమును నడిపిస్తారు. దానిని అంతరంగిక మంత్రివర్గము (Kitchen Cabinet) అని పిలుస్తారు. ఇది ఎంపిక చేయబడని శాఖాకార్యదర్శులతో కూడిన సలహా కమిటియగును. ఈ మంత్రివర్గములో గల వారిని అధ్యక్షుడు నియమిస్తారు. వీరు అధ్యక్షునికి మాత్రమే

11th Std Political Science Telugu Medium Chapter 6.indd 104 30-03-2023 19:23:47

జవాబుదారిగా ఉంటారు. వారిని అధ్యక్షుడు ఏ సమయంలోనైనా పదవి నుండి తొలగించవచ్చును.

అధ్యక్షుడు, వారి కార్యదర్శులు అమెరికా పార్లమెంటుకు బాధ్యత వహించరు. ఇంకా వారు పార్లమెంటులో (కాంగ్రెస్) సభ్యులుగా ఉండవలెననో దాని సమావేశాలలో పాల్గొనవలెననో అవసరము లేదు. అధ్యక్షునికి పార్లమెంటు యొక్క దిగువ సభయైన ప్రతినిధుల సభను రద్దు చేసే అధికారం లేదు. అమెరికా అధ్యక్ష పద్ధతి యొక్క ప్రాథమిక సారాంశం "అధికారాల విభజన సిద్ధాంతము". మరియు ప్రభుత్వం యొక్క శాసన కార్యనిర్వాహక న్యాయశాఖకు సంబంధించిన అధికారాలు వేరు చేయబడి మూడు వేర్వేరు స్వతంత్ర సంస్థల వద్ద ఇవ్వబడియున్నవి.

పార్లమెంటరీ ప్రభుత్వ పద్ధతికి, అధ్యక్ష ప్రభుత్వ పద్ధతికి మధ్య గల తేడాలు

వ. సం.	అధ్యక్ష ప్రభుత్వ పద్ధతి	పార్లమెంటరీ ప్రభుత్వ పద్ధతి
1.	అధ్యక్షుడు ప్రజలచే ప్రత్యక్షముగా ఎన్నుకోబడుతాడు.	పార్లమెంటులో మెజారిటీ కలిగిన రాజకీయ పార్టీ యొక్క నాయకుడే ప్రధానమంత్రి అవుతారు.
2.	అధ్యక్షుడు అత్యంత అధికారం గలిగిన వారు.	పార్లమెంటే అత్యంత అధికారము కలిగినది.
3.	అధికారాల విభజన	అధికార విభజన లేదు, అధికారం కేంద్రీకరించబడి ఉంటుంది.
4.	స్వతంత్ర శాఖలు	ఒకదానితో ఒకటి కలిసి పని చేయు స్వతంత్ర శాఖలు
5.	అధ్యక్షుడే దేశ అధిపతి	రాష్ట్రపతియే దేశ అధిపతి
6.	అధ్యక్షుడే ప్రభుత్వ అధిపతి	ప్రధానమంత్రి ప్రభుత్వ అధిపతి
7.	వైయుక్తిక నాయకత్వం	సమిష్టి నాయకత్వము
8.	రాష్ట్రపతి పార్లమెంటుకు (కాంగ్రెస్) జవాబుదారి కాదు.	పార్లమెంటులో సమిష్టి బాధ్యత మరియు వ్యక్తిగత బాధ్యత ఉంది.

"ప్రపంచ బ్యాంకు- ప్రపంచ అభివృద్ధి నివేదిక 1997: మారుతున్న ప్రపంచంలో ప్రభుత్వ స్థానం"

ఈ నివేదిక త్వరగా మారుతున్న ప్రపంచ పరిస్థితులలో ప్రభుత్వం ఏ విధంగా దేశ అభివృద్ధికి సహకరించవచ్చుననుటను సూచించును. ప్రభుత్వము ఏమి చేయాలి? ఎలా చేయాలి? వీటితోబాటు ప్రభుత్వము తనను ఎలా మెరుగుపరచుకొనవచ్చును? అనుటను గూర్చి ఈ నివేదికలో చర్చించబడినది. కేంద్రీకృత ప్రణాళికలు మరియు మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన ప్రభుత్వాలు ప్రస్తుత కాలంలో మార్కెట్ ఆధారిత పాత్రను తగ్గించుకొంటున్నాయి. దీనికి విఫలమయ్యే ప్రభుత్వ జోక్యాలే కారణము.

పై అభిప్రాయమునకు వ్యతిరేకంగా కొన్ని ముఖ్యమైన సమయములలో మార్కెట్‌లో ప్రభుత్వ జోక్యం అనవసరమని ఈ నివేదిక వక్కాణిస్తుంది. ఆర్థికానికి సంబంధించిన సంస్థలలో చట్టపరమైన పాలనను అమలు చేసే పాత్ర ప్రభుత్వమునకు కలదు. పైగా దేశాభివృద్ధికి ప్రభుత్వము యొక్క మార్కెట్ ఆధారిత జోక్యము అత్యవసరమని భావిస్తుంది. ప్రభుత్వమును కనీస ప్రభుత్వముగా తగ్గించుటను ఇది వ్యతిరేకిస్తుంది. ఇంకా వ్యక్తిగత పరిశ్రమలు మరియు వ్యక్తిగత విధులకు తగిన ప్రోత్సాహం మరియు మద్దతును ఇచ్చు ప్రభుత్వమే అభివృద్ధికి అవసరమని ఈ నివేదిక వివరిస్తుంది.

ఈ నివేదిక ప్రభుత్వమునకు కొన్ని సంస్కరణలను సూచిస్తుంది. మొదట ప్రభుత్వ విధులను, దాని సామర్థ్యాలను సమతుల్యం చేయడంలో దృష్టి సారించవలెను రెండవది ప్రభుత్వ సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి, ప్రభుత్వ సంస్థలను ఉత్తేజపరచడానికి మార్గాలను అన్వేషించాలి.

ఈ నివేదిక ప్రకారం ప్రభుత్వము తన లక్ష్యాలుగా క్రింద పేర్కొనిన 5 ప్రాథమిక పనులను తీసుకోవాలి. ఇవి లేకుంటే స్థిరమైన, పేదరికంలేని మరియు ప్రజలందరి సమగ్ర అభివృద్ధిని మనము సాధించలేము.

11th Std Political Science Telugu Medium Chapter 6.indd 105 30-03-2023 19:23:47

అవి:

1. దేశంలో ప్రాథమిక చట్టాన్ని ఏర్పాటు చేయడం.
2. స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని నిర్వహించుట.
3. మౌలిక సదుపాయాలు మరియు సామాజిక సేవలలో పెట్టుబడి పెట్టుట.
4. సమాజంలోని బలహీనులను రక్షించుట.
5. పర్యావరణాన్ని రక్షించుట.

6.7 ప్రభుత్వము నుండి పాలన వరకు గూర్చిన పరిపాలన భావన

మంచి పరిపాలన అను పదము ప్రజా సంస్థలు ఏ విధంగా ప్రజాసమస్యలను నిర్వహించి, దేశ వనరులను సరైన పద్ధతిలో ఎలా ఉపయోగించుకుంటాయి? అనుదానిని గూర్చి తెలుపును. పాలన అనునది నిర్ణయాలు ఏ ప్రక్రియల ద్వారా తీసుకొనబడుతాయి. అవి ఎలా అమలు చేయబడతాయి అనుటను సూచించును. ప్రభుత్వము మరియు పాలన అను రెండు పదాలు ఒకే అర్థమును గలిగినవి. ఇవి ఒక సంస్థ లేదా రాజ్యం ద్వారా ప్రభుత్వం అధికారాన్ని చెలాయించుటను సూచించును. ప్రభుత్వం మరియు పరిపాలనను క్రింది కోణాలలో (పరిమాణాలలో) వేరు చేయవచ్చు.

అ) పాలనా ప్రక్రియలలోనున్న కార్యకలాపాలు ఏమిటి?

ఆ) పాలనలో యున్న కార్యనిర్వాహణ వ్యవస్థలు ఏవి?

ఇ) ఏ ప్రక్రియలు ఈ పునర్నిర్వచనాలకు అవసరమయ్యాయి?

ఈ) మంచి పాలనను అంచనా వేయడానికి ఏ ప్రమాణాలు ఉపయోగించారు?

ఉ) వీటిని సాధించటానికి అభివృద్ధి చేయవలసిన సామర్థ్యాలేవి?

పాలన అనునది ఒక దేశము యొక్క వ్యవహారములను నిర్వహించుటకు రాజకీయ, ఆర్థిక మరియు నిర్వహణాధికారాన్ని అమలు చేయుట అగును. పాలన అనునది అన్ని పద్ధతులను కలుపుకున్నది. మంచో లేదా చెడో అయినా సమాజములు అధికారమును పంచుకుని ప్రజా వనరులను నిర్వహించి మరియు సమస్యలను పరిష్కరిస్తున్నాయి. (UNDP 1997)

ఒక దేశ అభివృద్ధి కొరకు దాని సామాజిక మరియు ఆర్థిక వనరులను నిర్వహించడానికి అధికారమును చలాయించే విధానమే పాలన అగును. (ADB 2000) ప్రభుత్వము నుండి పాలనకు వెళ్ళుట అనునది కొత్త సంస్థలను ఏర్పరచుటతోబాటు పాత సంస్థలను పునర్నిర్మించుటను, తన పాత్రను నిర్వర్తించుటకు ప్రభుత్వమును బలోపేతం చేయాలి. ప్రజాస్వామ్యం అంటే ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు నిర్వహించటం మాత్రమే కాదు, సంస్థల పనితీరును అప్రమత్తంగా పర్యవేక్షించి ఆ సంవత్సరాలలో దానిని బాధ్యతాయుతంగా నిర్వహించుట పౌర సమాజం యొక్క విధియగును.

పౌర సమాజంతో భాగస్వామ్యం: ప్రభుత్వమును పాలనగా మార్చుటలో పౌర సమాజపు పాత్ర చెప్పుకోదగినది. దాని పాత్రను రెండు రకాలుగా చూడవచ్చు.

1. సామాజిక ఉద్యమాలు
2. ప్రభుత్వేతర సంస్థలు

సామాజిక సంస్థలు పేదరికంలో ఉన్న ప్రజలు మరియు పేదరికపు అంచున గల ప్రజల కొరకు పోరాడుట ద్వారా ప్రభుత్వాలను ప్రభావితం చేస్తున్నవి. ఈ విధమైన ఒత్తిడుల ద్వారా ప్రభుత్వము ప్రజల కొరకు సంస్థలు, చట్టములు మరియు విధానములలో కొన్ని మార్పులను తీసుకువస్తుంది. ప్రభుత్వేతర సంస్థలు పలు రకములుగా ప్రజా సంక్షేమం కొరకు పని చేస్తున్నాయి. పైగా వారు ప్రభుత్వ విధానాలను అమలు పరచుటలో సహాయకరంగాను ఉన్నారు. సామాజిక సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు ప్రస్తుత కాలంలో రాజకీయ కార్యాచరణలు మరియు ప్రజా సేవలు వంటివాటిని ప్రజలకు చేర్చుటలో ముఖ్యపాత్రను వహించుచున్నవి.



11th Std Political Science Telugu Medium Chapter 6.indd 106 30-03-2023 19:23:47

కృత్యము

ప్రపంచ దృక్పథం గురించి ఆలోచించే వ్యంగ్య చిత్రం



కోపెన్‌హెగన్ శీతోష్ణస్థితి శిఖరాగ్ర సమావేశం
9-12-2009/ P.8 మరియు 18-12-2009/ P.10

197 దేశాలు గ్రీన్‌హౌస్ వాయువులను క్రమంగా తొలగించుటకు ఒప్పుకొన్నాయి.

ఇది బొగ్గుపులుసు వాయువు కన్నా వెయ్యిరెట్లు అధ్వానమైన వాయువులను తగ్గించి భూతాపాన్ని తగ్గించే చట్టపరమైన ఒప్పందము.

3 సమూహాల దేశాలు

అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాలు తమ యొక్క హైడ్రోఫ్లోరో కార్బన్ ఉపయోగాన్ని 2019వ సం॥ నాటికి 2011-2013వ నాటి స్థాయికి అనగా 10 శాతం తగ్గించుటతో పాటు 2036వ సంవత్సరానికి 85 శాతం వరకు తగ్గించాలి.

రెండవ సమూహముగా ఉన్న చైనా మరియు కొన్ని ఆఫ్రికా దేశాలను కలిగిన అభివృద్ధి చెందుచున్న దేశాలు. ఈ మార్పును 2024వ సంవత్సరం లోపల పూర్తిచేయుటకు ఒప్పుకొనినవి. ఇవి 2020-2022వ సంవత్సరముతో పోల్చునపుడు, 2029వ సంవత్సరానికి 10% తగ్గించుటతో పాటు దీనిని పొడిగించి 2045వ సంవత్సరానికి 85 శాతము వరకు తగ్గించాలని భావింపబడుచున్నది.

ఇందులో మూడవ సమూహముగా అభివృద్ధి చెందుచున్న దేశాలైన ఇండియా, పాకిస్తాన్, ఇరాన్, ఇరాక్ మరియు గల్ఫ్ దేశాలు ఉన్నాయి. ఇవి ఈ ప్రక్రియను 2028లో ప్రారంభించుటతో పాటు 2024 -26 స్థితిని లెక్కించినచో 2032కి 10 శాతం తగ్గించవలెను. ఇది 2047లో 85 శాతముగా ఉండవలయును.

కిగాలి (రువాండా) (RWANDA)

భూతాపమును నివారించడంలో కీలక దశగా 200 దేశాల ప్రతినిధులు కలిసి రిఫ్రిజిరేటర్లు మరియు ఏసీలలో ఉపయోగించు ప్రమాదకర గ్రీన్‌హౌస్ వాయువులను క్రమంగా నివారించుటకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఓజోన్ పొరను కాపాడుట కొరకు 1987వ సంవత్సరం తీసుకొనబడిన మాంట్రియల్ ప్రోటోకాల్‌లో సవరణలు తీసుకురాబడి సంపన్న దేశాలు, అభివృద్ధి చెందుచున్న దేశాల కన్నా త్వరగా చర్యలు తీసుకోవాలని అంగీకరించారు.

రువాండా రాజధానియైన కిగాలిలో రాత్రంతా మేలుకొని హైడ్రోఫ్లోరో కార్బన్ ఉత్పత్తి మరియు వినియోగమును క్రమంగా తగ్గించడానికైన ఒప్పందమును ఏర్పరచు అంతిమదశలో యుండిన ప్రతినిధులు సంతోషముతో చప్పట్లతో దీనిని స్వాగతించారు.

అయితే కొంతమంది ప్రతినిధులు ఇండియా, పాకిస్తాన్ మరియు గల్ఫ్ దేశాలు మొదలగునవి ఈ మార్పును ఇతర దేశములకన్నా ఆలస్యముగా నిర్వహించుటకు విచారం వ్యక్తం చేశారు. మార్షల్ ద్వీపములు అను చిన్న పసిఫిక్ దేశ ప్రతినిధి "ఇది మార్షల్ ద్వీపములు పూర్తిగా కోరుకున్నంతగా లేనప్పటికీ ఉత్తమ ఒప్పందము" అని చెప్పారు. హైడ్రోఫ్లోరోకార్బన్‌లు తొలగించబడితే 2010వ సంవత్సరం నాటికి భూతాపము 0.5శాతము తగ్గును అని 2015లో చేసిన పరిశోధన తెలిపింది.

అయినప్పటికీ భారతదేశము లాంటి ఎక్కువ ఉష్ణోగ్రత గలిగిన అభివృద్ధి చెందుచున్న దేశాలు హైడ్రోఫ్లోరోకార్బన్‌లకు బదులుగా అమోనియా, నీరు లేదా హైడ్రోఫ్లోరోలెఫిడ్స్ వంటి వాయువులను ఉపయోగిస్తే ఖర్చు ఎక్కువవుతుంది. ఈ ఒప్పందము ప్రకటించుటకు మునుపు భారత పర్యావరణ మరియు

11th Std Political Science Telugu Medium Chapter 6.indd 107 30-03-2023 19:23:48

వాతావరణ మంత్రిత్వశాఖకు చెందిన అజయ్ నారాయణ్ జా సూచిస్తూ "ఇందులో ఖర్చు సమస్య, సాంకేతిక సమస్య, ఆర్థిక సమస్య మొదలగునవి ఉన్నాయి" అని అన్నారు. ఇంకా "ఏ ఒప్పందమైనా ఒక వైపు నుండి సౌలభ్యంగా యుండవలయును తప్ప మరోవైపు నుండి మాత్రము కాదు అనుటను మేము దృఢంగా చెప్పదలచియున్నాము" అని అన్నారు.

ఓజోన్ పొరను హైడ్రోఫ్లోరో కార్బన్‌ల మూలమైన క్లోరోఫ్లోరో కార్బన్‌లు నాశనం చేయుటను గుర్తించిన శాస్త్రవేత్తలు వాటిని మాంట్రియల్ ఒప్పందం ప్రకారం వదిలివేశారు. ప్రస్తుతం కోలుకుంటున్న ఓజోన్ పొరకు హైడ్రోకార్బన్‌లు సురక్షితమైనవిగా కనిపించినప్పటికీ ముఖ్యమైన గ్రీన్‌హౌస్ వాయువైన బొగ్గుపులుసు వాయువు కన్నా ఈ వాయువులు ఉష్ణోగ్రత పెంచడంలో వెయ్యి రెట్లు ఎక్కువగాయున్నది.

న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 16.10.2016

ప్రపంచ దృక్పథం గురించి ఒక ఆలోచన

ప్రాపంచిక దృక్పథం అనునది మిమ్ములను నేను, నా కుటుంబం, నా పాఠశాల, నా సమాజం, నా గ్రామము, నా జిల్లా, నా రాష్ట్రము లేదా నేను నివసించు దేశము అనే వాటిని వదిలి ఆలోచించేలా చేస్తుంది. వార్తలలో వచ్చు సమస్యలు (ప్రపంచ) సార్వత్రిక స్వభావం కలిగినవి. ఉదాహరణకు పర్యావరణ సమస్యలను చెప్పవచ్చును.

తరచుగా ప్రాపంచిక సమస్యలకు ప్రాపంచిక పరిష్కారాలు అవసరమవుతాయి. వాతావరణ మార్పు అను ప్రాపంచిక సమస్యను ప్రాంతీయ పరిష్కారాలు తీర్చలేవు. అయినప్పటికీ ప్రాంతీయంగా తీసుకోబడు చర్యలు ప్రాపంచిక పరిష్కారాలకు మార్గదర్శకత్వం వహిస్తున్నాయి. వాతావరణ మార్పులకు సంబంధించిన సమస్యకు ఉదాహరణగా ప్రాంతీయ స్థాయిలో అవగాహనను వీధి నాటకాలు, ప్రదర్శనలు, మానవ గొలుసులు మరియు గోడ పత్రికల ప్రచారం ద్వారా ప్రజలను ప్రాపంచిక దృక్పథంతో ఆలోచించునట్లు చేసి స్థానిక స్థాయిలో పని చేయునట్లు చేస్తుంది.

మంచి పరిపాలన యొక్క లక్షణాలు:

i. భాగస్వామ్యం (Participation)

ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో పురుషులు, స్త్రీలు ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడంలో తమ గళం వినిపించాలి. వారి కోరికలను ప్రతిఫలించు విధంగా చట్టపరమైన సంస్థల ద్వారా ప్రాతినిధ్యం వహించేలా చేయాలి. వ్యక్తుల స్వేచ్ఛా ప్రసంగ హక్కు మరియు సంఘటిత హక్కు, సృజనాత్మకంగా పనిచేసే వారి సామర్థ్యం ఆధారంగా ఇటువంటి విస్తృత భాగస్వామ్యం రూపొందించబడింది.

ii. చట్ట పాలన (Rule of Law)

శాసన నిర్మాణం అనునది న్యాయంగాను, నిష్పాక్షికంగాను అమలు చేయబడవలెను. ఉదాహరణకు మానవ హక్కులకు సంబంధించిన చట్టాలను సూచించవచ్చును.

iii. పారదర్శకత (Transparency)

అనియంత్ర, స్వతంత్రమైన సమాచార మార్పిడే పారదర్శకతను ఏర్పరుస్తుంది. విధానాలు, సంస్థలు మరియు సమాచారాలు మొదలగునవి వాటితో సంబంధించిన వారికి ప్రత్యక్షముగా అందుబాటులో ఉండుటతో బాటు అర్థం చేసుకునే విధంగా సమాచారం ఇవ్వబడి పర్యవేక్షించాలి.

iv. ప్రతిస్పందన (Responsiveness)

సంస్థలు మరియు వాటికి సంబంధించిన ప్రక్రియలన్నీ ప్రజల అవసరాలకు తగ్గట్లు వ్యవహరించడానికి ప్రయత్నించాలి.

v. ఏకాభిప్రాయ ధోరణి (Consensus orientation)

విభిన్న ఎంపికల మధ్య విస్తృత ఏకాభిప్రాయాన్ని ఏర్పాటు చేయడంలో సుపరిపాలన తటస్థ పాత్ర పోషిస్తుంది. ఇది (సమూహం) బృందం యొక్క సంక్షేమం, విధానాలు మరియు పద్ధతుల ప్రకారము అవి ఎలా సాధ్యమవుతుందనే విషయాన్ని సూచిస్తుంది.

vi. సమధర్మం (Equity)

పురుషులు, స్త్రీలు తమను తాము మెరుగుపరచుకొనుటకు సమానమైన అవకాశాలు ఉన్నాయి.

11th Std Political Science Telugu Medium Chapter 6.indd 108 30-03-2023 19:23:48

vii. ప్రభావశీలత మరియు పనితీరు (Effectiveness and Efficiency)

సంస్థలు మరియు విధానాలు మొదలగునవి అవసరాలను తీర్చే విధంగా వనరులను ఉపయోగించుకొని తగిన ఫలితాలు ఇవ్వాలి.

viii. జవాబుదారీతనం (Accountability)

ప్రభుత్వములో నిర్ణయం తీసుకొనువారు, ప్రైవేటు రంగం వారు, పౌర సమాజ సంస్థలు మొదలగునవి ప్రజలకు, సంస్థలోని సభ్యులకు జవాబుదారిగా ఉండవలెను. ఈ జవాబుదారితనం సంస్థలను బట్టి మారుటతోపాటు సంస్థలో తీసుకొను నిర్ణయాలు అంతర్గతమైనవా లేదా బాహ్యమైనవా అనుదానిని బట్టి ఉంటుంది.

ix. వ్యూహాత్మక దృష్టి (Strategic Vision)

నాయకులు మరియు ప్రజలు మొదలగువారు మంచి పాలన మరియు మానవాభివృద్ధిని దీర్ఘకాల దూరదృష్టితో చూడాలి. ఇంకా చరిత్ర, సంస్కృతి మరియు సామాజిక సమస్యలను దూరదృష్టితో పరిగణించాలి.

మూలం: **UNDP** (1997) సుస్థిర మానవ అభివృద్ధి కోసం పరిపాలనను గూర్చిన ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం.

6.8 ప్రభుత్వ పనితీరును ఎలా అంచనా వేయాలి?

ఏదో ఒక కారకంతో ప్రభుత్వ పనితీరును విశ్లేషించుట అసాధ్యమైన పని. నిజమైన అంచనా వేయుటకు పరిపాలన యొక్క వివిధ అంశాలైన సామాజిక, సాంస్కృతిక అంశాలు, రాజకీయ, ఆర్థిక మరియు పర్యావరణ కారకాలు మొదలగువాటిని పరిశీలించాలి. క్రింది కారకములను పరిగణలోనికి తీసుకొనుట ద్వారా ప్రభుత్వ పనితీరును అంచనా వేయవచ్చు.

సామాజిక, సాంస్కృతిక కారకములు

- లింగ సమానత్వ సూచిక
- మత స్వేచ్ఛ
- కుల ఆధారిత సమానత్వం
- మతం మరియు భాష ఆధారంగా మైనారిటీల హక్కుల పరిరక్షణ
- లింగ ఆధారిత బడ్జెట్

రాజకీయ కారకాలు

- ప్రజాస్వామ్యం యొక్క అద్భుతమైన పనితీరు
- స్వేచ్ఛ మరియు నిష్పక్షపాత ఎన్నికలు
- అవినీతి రహిత రాజకీయాలు మరియు పరిపాలన
- పరిపాలనలో పారదర్శకత
- స్వేచ్ఛాయుత పత్రికలు
- స్వతంత్ర న్యాయవ్యవస్థ
- మానవ హక్కులు

ఆర్థిక కారకాలు

- మానవ అభివృద్ధి సూచిక (HDI)
- స్థూల జాతీయ ఉత్పత్తి (GDP)
- కొనుగోలు సామర్థ్య సమానత్వము (PPP)
- పెరుగుదల Vs అభివృద్ధి
- సమాన సంపద పంపిణీ

పర్యావరణ కారకాలు

- స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు
- శీతోష్ణస్థితి మార్పుకైన జాతీయ కార్యాచరణ ప్రణాళిక (NAPC)
- హరిత బడ్జెట్
- విపత్తు నిర్వహణ

స్థూల జాతీయ సంతోష సూచిక (GNH):

స్థూల జాతీయ సంతోష సూచిక అనునది ప్రస్తుతం అభివృద్ధిచెందుచున్న ఒక తత్వము మాత్రమేగాక నిర్దిష్ట దేశం యొక్క స్థూల సంతోషమును కొలిచే సూచిక అగును. ఈ అభిప్రాయము మొట్టమొదట 18 జూలై 2008లో భూటాన్ దేశపు రాజ్యాంగంలో సూచించబడినది.

1970లలో భూటాన్ యొక్క నాలుగవ రాజైన జిగ్మె సింగ్వె వాంగ్‌చుక్ అనునతనిచే "స్థూల జాతీయ సంతోషము" అను పదము మొట్టమొదట ఉపయోగించబడినది. స్థూల జాతీయ సంతోషము యొక్క ఉద్దేశ్యము స్థిరమైన మరియు సమానమైన సామాజిక ఆర్థిక అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సంస్కృతిని పెంపొందించుట మరియు రక్షించుట, మంచి పాలన మొదలగునవి.

11th Std Political Science Telugu Medium Chapter 6.indd 109 30-03-2023 19:23:48

"స్థూల జాతీయ సంతోషము"ను వేరుపరచి చూచుటకు ఉదాహరణముగా సామూహిక ఆనందమును పరిపాలనా లక్ష్యంగా తీసుకొనుటతో పాటు ప్రకృతి మరియు సాంప్రదాయ విలువల మధ్య సామరస్యమును ఉద్ఘాటించవచ్చు.

కృత్యము

క్రింది అంశాలపై ఇటీవలి నివేదికలను గురించి చర్చించుము.

- మానవ అభివృద్ధి సూచిక,
- అంతర్జాతీయ పారదర్శకత,
- ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా
- బడ్జెట్, హరిత బడ్జెట్, లింగ ఆధారిత బడ్జెట
- లింగ సమానత్వ సూచిక

క్రింది సంస్థల వార్షిక నివేదికలు

- జాతీయ మానవ హక్కుల కమిషన్ (NHRC)
- జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ (NCSC)
- జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (NCST)
- జాతీయ మహిళా కమిషన్ (NCW)
- జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (NCPCR)

మంచి ప్రభుత్వము

ఏకాభిప్రాయ ఆధారితమైనది.
ప్రభావవంతమైన మరియు సమర్థవంతమైనది.
చట్టనియమాలను అనుసరిస్తుంది.
సమానమైనది మరియు అంతర్గత మైనది

జవాబుదారీతనము	భాగస్వామ్యం
ప్రతిస్పందన	పారదర్శకత

పదకోశము

ప్రభువుల పాలన (Aristocracy): ఉన్నత వర్గాల పాలన.

నియంత్రణలు మరియు సమానతలు (Checks and Balances): ఈ సిద్ధాంతము అమెరికాలో ప్రారంభమై అమెరికా ప్రభుత్వముచే అనుసరించబడుతుంది. దీని ఆధారంగా ప్రభుత్వము యొక్క ఒక విభాగం మరొక విభాగము యొక్క కార్యాచరణలపై పరిమితులు కలిగియున్నది.

ఉమ్మడి అధికారాలు (Concurrent Powers): జాతీయ ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి అధికారాలు.

సమాఖ్య వ్యవస్థ (Confederal System): ఇది సార్వభౌమ స్వతంత్ర దేశాల సంఘము అగును. ఈ రకమైన సంఘాలచే ఏర్పరచబడు కేంద్ర ప్రభుత్వం ఇతర ప్రభుత్వాలపై పరిమిత అధికారములను మాత్రమే కలిగియుంది.

ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యము (Democratic Republic): ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులు, చట్టము మరియు విధానాలను అమలు చేయుటయగును.

అధికార వికేంద్రీకరణ (Devolution): జాతీయ లేదా కేంద్ర ప్రభుత్వము నుండి రాష్ట్ర ప్రభుత్వమునకు లేదా స్థానిక ప్రభుత్వానికి అధికారాలను బదిలీ చేయడం. 20వ శతాబ్దములో ఇంగ్లాండునందు ఈ విధానము పాటించబడినది.

ప్రత్యక్ష ప్రజాస్వామ్యం (Direct Democracy): ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధుల కన్నా రాజకీయ నిర్ణయాలను ప్రజలే తీసుకొనుట.

సమాఖ్యతత్వము (Federalism): కేంద్ర ప్రభుత్వము మరియు రాష్ట్ర లేదా స్థానిక ప్రభుత్వాలకు మధ్య అధికార విభజన పద్ధతి రాజకీయము.

11th Std Political Science Telugu Medium Chapter 6.indd 110 30-03-2023 19:23:48

స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్యం (Liberal Democracy): వ్యక్తి యొక్క మానవ హక్కులను రక్షించే ప్రజాస్వామ్య ప్రభుత్వము, అల్ప సంఖ్యాక వర్గము వారిని అధిక సంఖ్యాక వర్గాల ఆధిపత్యం నుండి రక్షిస్తుంది.

ఉదారవాదము (Liberalism): ప్రజా సంక్షేమము, పౌరహక్కులకు మద్దతు మరియు సామాజిక, రాజకీయ మార్పులలో సహనం మొదలగువాటిని మెరుగుపరచడానికి పనిచేసే సానుకూల ప్రభుత్వాన్ని అర్థం చేసుకొని మాట్లాడుట.

పరిమిత ప్రభుత్వము (Limited Government): ప్రభుత్వ అధికారాలు ముఖ్యంగా సంస్థాగత పరిమితుల ద్వారా నిర్వచించబడుతుంది.

అధ్యక్ష తరహా ప్రభుత్వ పద్ధతి (Presidential System): ప్రతినిధిత్వ ప్రజాస్వామ్యము ఆధారంగా రాజకీయ అధికారం విడిగా ఎన్నుకొని నియమించబడిన జాతీయ ప్రభుత్వ వ్యవస్థల వద్ద ఉండును. ఈ పద్ధతికి ఉదాహరణముగా అమెరికాను చెప్పవచ్చును.

ప్రాతినిధ్య ప్రజాస్వామ్యము (Representative Democracy): ఇది ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులతో చట్టం మరియు విధానములను ఏర్పరచి అమలుచేయు ప్రభుత్వ రూపమగును. ప్రజా ప్రతినిధులే రాజకీయ నిర్ణయాలను తీసుకుంటారు. కొన్ని ప్రజాస్వామ్య దేశాలలో సంప్రదాయ భాగమైన రాచరికమును నిలుపుకున్నారు.

గణతంత్ర రాజ్యము (Republic): గణతంత్ర ప్రభుత్వములో ప్రజలు (లేదా ఒక భాగము ప్రజలు) సార్వభౌమత్వ అధికారమును పొందియుంటారు. ఇది రాజు / నియంత వంటి రాచరిక ప్రభుత్వానికి పూర్తి వ్యతిరేఖం. ఇటువంటి ప్రాతినిధ్య ప్రభుత్వం అమెరికా రాజ్యాంగమును ఏర్పరచిన వారిచే రూపొందించబడినది.

అధికారాల విభజన (Separation of Powers): ప్రభుత్వంలోని వివిధ విభాగాల మధ్య వాటి విధులను విభజించుకొనుటతో పాటు ప్రతి సమూహము యొక్క స్వప్రయోజనాలను ఇతర సమూహాలు నియంత్రించు పద్ధతియగును.

దైవదత్తాధికారము (Theocracy): ఇది గ్రీకు పదములైన భగవంతుడు అను అర్థమునిచ్చు "తియోస్" మరియు పాలన అను అర్థమునిచ్చు "క్రేటిన్" అను పదముల నుండి ఏర్పడినదగును. దైవదత్తాధికార పాలన అనగా ఆచరణలో పూజారులు పరిపాలిస్తారు. చర్చి మరియు దేశము (ప్రభుత్వము)నకు బేధము లేదు. అంటే దొరల పాలన లాంటిది.

సంపూర్ణ అధికారము (Totalitarian): ప్రభుత్వ ఆదేశాలకు తగ్గట్లు పౌరులు తమ విధేయతను చూపిస్తారు. ఈ ప్రభుత్వం ప్రజల రాజకీయ మరియు సామాజిక జీవితం యొక్క అన్ని అంశములను నియంత్రిస్తుంది. (1984లో జార్జ్ ఆర్వెల్ ప్రకారం) అధికార వర్గ ప్రభుత్వం వలె కాకుండా, అన్ని సామాజిక మరియు ఆర్థిక వ్యవస్థలు ప్రభుత్వం ద్వారా నియంత్రించబడుతాయి.

ఏక శాసనసభ (Unicameral Legislature): ఒక శాసనసభలో ఒకే ఒక సభ మాత్రమే ఉండును. ఉదాహరణకు అమెరికాలో నెబ్రాస్కా అను ఒక రాష్ట్రము మాత్రమే ఏక శాసనసభను కలిగియున్నది.

సార్వత్రిక ఓటుహక్కు (Universal Suffrage.): (లాటిన్ పదమైన "సఫ్రేజియం" అనగా ఓటు.) ఓటు హక్కు కలిగినవారు, వారి ప్రతినిధులకు ఓటు వేయడానికి హక్కు మరియు విశేషాధికారం.

11th Std Political Science Telugu Medium Chapter 6.indd 111 30-03-2023 19:23:48

మూల్యాంకనము

I సరియైన సమాధానాలను ఎన్నుకొనుము

1. పార్లమెంటరీ ప్రభుత్వ రూపము అనునది

అ) మంత్రివర్గ ప్రభుత్వము ఆ) జవాబుదారి ప్రభుత్వము

ఇ) వెస్ట్ మినిస్టర్ ప్రభుత్వ రూపాలు ఈ) పైవన్నీ

2. క్రింది వాటిలో ఏది సమాఖ్య ప్రభుత్వమునకు సంబంధించినది కాదు?

అ) లిఖిత రాజ్యాంగము ఆ) సరళ రాజ్యాంగము

ఇ) రాజ్యాంగము యొక్క ఆధిపత్యము ఈ) స్వతంత్ర న్యాయవ్యవస్థ

3. భారతదేశ సమాఖ్య వ్యవస్థ ఏ దేశం యొక్క నమూనాపై ఆధారపడియుంది?

అ) కెనడా ఆ) బ్రిటన్ ఇ) అమెరికా ఈ) జపాన్

4. మానవ అభివృద్ధి సూచిక (HDI)లో ఏ మూడు సూచికలను ఉపయోగిస్తారు?

I. జీవన ప్రమాణము **II. విద్య**

III. ఆయుర్దాయం **IV. పర్యావరణ స్థితి**

అ) I, II,IV మాత్రమే ఆ) I, II,III మాత్రమే ఇ) I, II మాత్రమే ఈ) పైవన్నీ

5. క్రింది వాటిలో భారతదేశంలో ఏ ప్రాతిపదిక లక్షణాల ఆధారంగా పార్లమెంటు ప్రభుత్వ వ్యవస్థ పని చేస్తుంది?

అ) నామమాత్ర మరియు నిజమైన అధికారాలు ఆ) దిగువ సభకు కార్యశాఖ బాధ్యత

ఇ) ప్రధానమంత్రి నిజమైన నిర్వాహకుడు ఈ) పైవన్నీ

6. క్రింది ఏ కారణము వలన మన రాజ్యాంగ రూపకర్తలు బ్రిటిష్‌వారి పార్లమెంటరీ పద్ధతిని ఎంచుకున్నారు?

1) వ్యవస్థతో పరిచయం **2) ఎక్కువ జవాబుదారితనం**

3) అధికార విభజన **4) బహుముఖ వర్గాల భారతీయ సమాజము.**

అ) 1,2,4 మాత్రము ఆ) 1,2,3 మాత్రము ఇ) 2,3,4 మాత్రము ఈ) పైవన్నీ

7. రాజ్యాంగ నిబంధనలు మరియు అమలును పర్యవేక్షించు సమాఖ్య సంస్థ ఏది?

అ) శాసనసభ ఆ) కార్యనిర్వాహకవర్గం ఇ) న్యాయవ్యవస్థ ఈ) మంత్రివర్గము

8. అమెరికాలో గల ప్రభుత్వ రూపము.

అ) పార్లమెంటరీ ఆ) అధ్యక్ష పద్ధతి

ఇ) సంపూర్ణ రాచరికం ఈ) పరిమిత రాచరికం

9. ఏ ప్రధాన దేశానికి ఒక మరియు లిఖితపూర్వక రాజ్యాంగము లేదు?

అ) రష్యా ఆ) ఇరాన్

ఇ) జర్మనీ ఈ) ఇంగ్లాండ్ (యునైటడ్ కింగ్‌డం)

11th Std Political Science Telugu Medium Chapter 6.indd 112 30-03-2023 19:23:48

II క్రింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలిమ్ము.

1. ప్రభుత్వాన్ని నిర్వచించండి.
2. ఏకీకృత ప్రభుత్వ రూపం యొక్క లాభాలు వ్రాయండి.

III క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా జవాబులిమ్ము.

1. భారత రాజ్యాంగంలోని ఏకీకృత రూపాలను జాబితా చేయండి.
2. సమాఖ్య ప్రభుత్వ రూపం యొక్క లాభాలను మరియు లోపాలను జాబితా చేయండి.
3. పార్లమెంటరీ ప్రభుత్వ రూపాన్ని భారత రాజ్యాంగ రూపకర్తలు ఎందుకు స్వీకరించారు?

IV క్రింది ప్రశ్నలకు విపులముగా జవాబులిమ్ము.

1. పార్లమెంటరీ తరహా ప్రభుత్వం మరియు అధ్యక్ష ప్రభుత్వములను వ్యత్యాసీకరించుము.

పరిశీలనా గ్రంథాలు

1. Vijayaragavan, Political Thought, New Delhi, Sterling Publications
2. D.D.Basu, Introduction to the Constitution of Indian, New Delhi, Lexisnexis
3. R.C.Agarwal, Political Theory, New Delhi, S.Chand



అంతర్జాల కృత్యము

ప్రభుత్వము యొక్క రూపాలు

ఈ కార్యాచరణ ద్వారా ప్రభుత్వము యొక్క రూపాలను గూర్చి తెలుసుకొనవచ్చును.



ప్రభుత్వము యొక్క రూపాలు

కృత్య విధానం:

సోపానము 1. క్రింది URL/ QR ను ఉపయోగించి ప్రభుత్వ రూపాలు పేజీకి వెళ్ళుము.

సోపానము 2. ప్రభుత్వ రూపాలను వివరించు slides లు అక్కడ యున్నవి.

సోపానము 3. ప్రభుత్వ రూపాన్ని తెలుసుకొనుటకు వివరణ slides పై నొక్కండి.

సోపానము 4. క్విజ్‌ను చూడటానికి, పునఃస్మరణ చేసుకోవడానికి విండోకు పైన ఉన్న ప్లే బటన్ నొక్కండి..

Types of Government URL:

http://www.brainrush.com/lesson/play/types-of-government

*చిత్రాలు సూచనకు మాత్రమే.

11th Std Political Science Telugu Medium Chapter 6.indd 113 30-03-2023 19:23:49

అధ్యాయము 7

రాజకీయ ఆలోచన (Political Thought)

7.1 ప్లాటో (క్రీ.పూ428/427 – 348/347)



- సోక్రటీస్ యొక్క విద్యార్థి
- అకాడమీ ప్రారంభం ఉన్నత విద్య కొరకు ఏర్పడిన తొలి విద్యా సంస్థ.
- తన రచనలను అన్నింటిని భద్రపరిచిన మొదటి పాశ్చాత్య తత్వవేత్త.
- సోక్రటీస్ గురించి మనము తెలుసుకొనడానికి అధికముగా ప్లాటో రచనలే ఉపయోగపడ్డాయి.
- "ఈ ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి గణితమే ఆధారమైనది" అను పైతాగరస్ సిద్ధాంతమును అంగీకరించినవారు.

అభ్యసన లక్ష్యాలు

- ప్లాటో యొక్క రాజకీయ ఆలోచనను అర్థం చేసుకొనుట.
- అతని ఆలోచనను ప్రస్తుతకాల పరిస్థితుల యందు అమలు చేయుట.
- రాజ్యము, ప్రభుత్వము, న్యాయము, విద్య, కమ్యూనిజం వంటి ప్లాటో అభిప్రాయాలపై జ్ఞానము పొందుట.

ప్లాటో క్రీ.పూ. 427/428లో జన్మించారు. ఇతను గ్రీకు నగరమైన ఏథేన్స్‌లో ప్రభువుల కుటుంబానికి చెందినవారు. ఇతని అసలు పేరు అరిస్టోకిల్స్ (***Aristocles***). ప్లాటో యొక్కమల్ల యుద్ధ ఆచార్యుడైన ఆరాస్‌కు చెందిన అరిస్టన్ అనునతడు ప్లాటో యొక్క దృఢమైన, విశాలమైన దేహము కారణంగా అతనిని విశాలమైన అను అర్థమునిచ్చు ప్లాటోన్ (***Plato's***) అను పేరుతో పిలిచారని కొంతమంది చరిత్రకారులు చెప్పుచున్నారు. ఇతను ప్రధాన గ్రీకు తత్వవేత్తయైన సోక్రటీస్ యొక్క శిష్యుడు. ఇతని కాలంలో గ్రీకు నగరమైన ఏథేన్స్ యొక్క రాజకీయ జీవితము అస్తవ్యస్తంగా ఉండినది. ఏథేన్స్ ప్రభుత్వము సోక్రటీస్ బోధనల కారణంగా అతనికి మరణశిక్ష విధించింది. ఈ చర్య ప్లాటో యొక్క ఏథేన్స్ గూర్చిన రాజకీయ దృక్పథంలో చాలా పెద్ద ప్రభావమును ఏర్పరచినది.

ప్లాటో తన అకాడమీని క్రీ.పూ. 387 సంవత్సరములో ప్రారంభించినారు. ఆ కాలములో ఏథెన్స్ యొక్క గొప్ప కీర్తి పొందిన అకడెమోస్ (Akademos) అను నాయకుని పేరుతో అకాడమీ ఏర్పడినది. ఇందు ప్లాటో నీతిశాస్త్రము, విలువలు, గణితము మరియు సామాజిక శాస్త్రమును కలిగిన రాజకీయ తత్వమును బోధించారు.

ప్లాటో రచనలు (*Plato's* Works)

ప్లాటో యొక్క మూడు ప్రధాన రచనలు ద రిపబ్లిక్ (క్రీ.పూ. 386), ద స్టేట్స్‌మ్యాన్ (క్రీ.పూ. 360) మరియు ద లాస్ (క్రీ.పూ. 347). ఇవియేగాక చాలా ఇతర పుస్తకములను ప్లాటో రచించియున్నారు.

ప్లాటో యొక్క ఆలోచనలు (*Plato's* Thought)

ప్లాటో యొక్క ముఖ్యమైన అభిప్రాయములను అతని ముఖ్యమైన మూడు రచనలలో చూడవచ్చును. దీనిని క్రింది విధంగా చెప్పవచ్చును.

ఆదర్శ ప్రభుత్వము (Ideal State)

ప్రభుత్వ ఏర్పాటు అనునది రాజకీయ శాస్త్రములో చాలా ముఖ్యమైన భావన. అతనికి సంబంధించినంతవరకు ఆదర్శ ప్రభుత్వము (ప్లాటో ప్రకారము మానవుడు జీవించుటకు తగిన ప్రభుత్వము) అనునది పాలకవర్గం, సైనిక వర్గం మరియు సంపన్న వర్గము అను మూడు వర్గాలను

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 114 30-03-2023 19:26:56

కలిగినదగును. ఇది ఎలా సాధ్యమని అతను తన రచనలైన న్యాయము మరియు విద్యను గూర్చిన అభిప్రాయములలో వివరిస్తారు.

న్యాయమును గూర్చిన అభిప్రాయము (Idea of Justice)

న్యాయము అనునది వ్యక్తి దగ్గర మాత్రమేగాక ప్రభుత్వం వద్ద కూడా ఉండవలయునని ప్లాటో నమ్మెను. ప్రతి వ్యక్తి వద్ద మూడు అర్హతలు వేర్వేరు నిష్పత్తులలో సహజంగా ఉంటుందని ఆయన చెప్పారు. అవి: ఒక వ్యక్తి యొక్క శిరస్సు భాగాన్ని నివాసంగా చేసుకున్న హేతువాదము (person's head), హృదయం నివాసంగా గల స్ఫూర్తి (person's heart), ఉదరము నివాసముగా గల ఆకలి. ఇదియే మానవ ఆత్మ యొక్క మూడు భాగములని చెప్పారు. మొదటగా నిజమైన న్యాయము అనునది ఒక వ్యక్తిని సంపూర్ణము చేయుటకు ఈ మూడు భాగములు తమ విధులను నిర్వర్తించవలయునని చెప్పారు. రెండవదిగా ఒక వ్యక్తి వద్దయున్న ఈ మూడు భాగములు ప్రభుత్వము వద్ద ప్రతిఫలించవలయునని చెప్పారు. ఎందుకనగా ప్రభుత్వము అనునది మొత్తం వ్యక్తులను పూర్తిగా లోబరుచుకున్నది అగును. ఇందువలన పాలకవర్గం, సైనిక వర్గం మరియు సంపన్న వర్గము మొదలగువానితో ప్లాటో యొక్క ఆదర్శ రాజ్యము రూపొందినది.

మానవుడు		ప్రభుత్వము/రాజ్యము
హేతువాదము	→	పాలకవర్గము
స్ఫూర్తి	→	సైనిక వర్గము
ఆకలి	→	సంపన్న వర్గము

విద్యా భావనలు (Concept of Education)

బాల్య వయస్సు నుండి యుక్త వయస్సు వరకు విద్యార్థుల వయస్సుకు తగినట్లు పలు స్థితులను ప్రాథమికంగా కలిగిన విద్యాపద్ధతిని ప్లాటో రూపొందించారు. మానవుల ఆత్మ యొక్క మూడు భాగములైన హేతువాదం, స్ఫూర్తి, ఆకలి మొదలగువాటి నిష్పత్తుల ఆధారంగా విద్య యొక్క పైస్థాయిలలో వెలివేయు పద్ధతి రూపొందించియున్నారు. ప్రభుత్వ ఆర్థిక (బాధ్యత) విధులను నెరవేర్చువారిని కనుగొని, ప్రభుత్వము మరియు సైన్యపు విధుల నుండి విభజించబడుదురు. రెండవ స్థితిలో అర్హతలేనివారు తొలగింపబడి, పాలించుటకు తగిన వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వబడి, ప్లాటో యొక్క ఆదర్శ ప్రభుత్వమును పాలించుటకు తత్వరాజుగా రూపొందిస్తారు.



ప్రతి తత్వవేత్త అతని జీవనకాలపు భావాలను వ్యక్తీకరిస్తారు. గ్రీకు దేశపు గొప్ప తత్వవేత్తయైన సోక్రటీస్ హత్య వలన ప్లాటో ప్రజాస్వామ్య పాలనపై అపనమ్మకం పెంచుకున్నారు. అందువలన ప్రజాస్వామ్యమునకు బదులుగా తత్వవేత్తల పాలనపై నమ్మకముంచారు.

ప్రజాస్వామ్య పాలన గూర్చిన అభిప్రాయములు (Views on Democracy)

'గణతంత్ర రాజ్యము' (ద రిపబ్లిక్) అను తన రచనలో ప్రజాస్వామ్య పాలనను ప్లాటో ఖండించియున్నారు. ఇతని అభిప్రాయము ఏమనగా అందరూ పాలకులుగా ఉండటానికి తగిన వారు కాదు. (అందరూ పాలకవర్గంగా ఉండటానికి తగినవారుకాదనేది ప్లాటోయొక్క అభిప్రాయము.) ప్రత్యేక శిక్షణ పొందిన తత్వరాజులు మాత్రమే పాలన చేయవలెను. ఏథేన్స్ యొక్క ప్రజాస్వామ్య పాలనే తన గురువైన సోక్రటీస్ హత్యకు కారణమని ప్లాటో నమ్మడమే అతను ప్రజాస్వామ్య పాలనకు ఖండనము తెలుపుటకు కారణమైనది.

రాజ్యాంగముల (ప్రభుత్వముల) వర్గీకరణ (Classification of Constitutions)

ప్లాటో యొక్క అభిప్రాయము ప్రకారం రాజ్యాంగము (ప్రభుత్వము) అనునది ఒక సమాజంలో గల ప్రజల సంక్షేమం కొరకు నిర్దిష్ట జీవన పద్ధతిని ఎన్నుకొనుట యగును. ఇవి సమాజ ఆచార వ్యవహారములు, పారంపర్యము, ఆచరణ మరియు వీటిని పర్యవేక్షించు రాజకీయము మరియు

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 115 30-03-2023 19:26:56

ప్రభుత్వమును కలిగినది అగును. ప్లాటో తాను జీవించిన కాలము ప్రపంచపు చాలా భాగములలో ఉండిన రాజ్యాంగములను (ప్రభుత్వములను) ఉన్నది ఉన్నట్లుగా వివరించారు. ఇతను ప్రభుత్వములను ప్రభువుల పాలన, కీర్తిని కోరువారి పాలన, సమూహ (చిన్న సమూహ) పాలన, ప్రజాస్వామ్య పాలన మరియు దౌర్జన్య పాలన అని ఐదు రకాలుగా వర్గీకరించారు. అతను వివరిస్తూ ప్రభుత్వ పాలన తన స్వభావాన్ని కోల్పోయి కీర్తి కోరువారి పాలనగా, పిదప అది చిన్న సమూహ పాలనగా మారి (రూపాంతరము చెంది), దాని తరువాత ప్రజాస్వామ్య పాలనగా అవుతుంది. ప్రజాస్వామ్య పాలన తన స్వభావం నుండి క్షీణించునప్పుడు దౌర్జన్య పాలనగా మారుతుంది అని అన్నారు.

పిల్లల పెంపకం (Bringing up of Children)

ప్లాటో యొక్క అభిప్రాయము ప్రకారం పిల్లలను జాతీయ సంపదగా భావించి వారి వైఖరికి తగినట్లు పెంచుట ప్రభుత్వ బాధ్యత.

ప్లాటో యొక్క తర్క పద్ధతి (*Plato*'s dialectical Method)

ప్లాటో తన గణతంత్ర రాజ్యము అను గ్రంథమును వ్రాయునప్పుడు తనను విద్యార్థిగా తలచుకొని ప్రశ్నలు అడుగగా, గురువుగా సోక్రటీస్ వాటికి సమాధానమిచ్చు విధంగా వ్రాసియున్నారు. ఒక ఉపాధ్యాయుడు అన్నింటిని తెలిసినవాడిగా విద్యార్థులకు పాఠమును బోధించు 'జ్ఞాన బోధన' (Didactics) విధానంగాగాక, తర్కవాదము (Dialectics) అను ప్రశ్న–జవాబు పద్ధతిలో ఉండవలెనని చెప్పెను. ఈ పద్ధతిలో కొన్నింటిని గూర్చి సందిగ్ధ (అస్పష్టమైన) ఆలోచనలో విద్యార్థులు ఉపాధ్యాయుల వద్ద ప్రశ్నలను అడిగెదరు. అందుకు ఉపాధ్యాయులిచ్చు జవాబుల నుండి మరల ప్రశ్నలడిగెదరు. దీని ద్వారా విద్యార్థులు తమ అభిప్రాయములను సృష్టించడానికి, పునఃసృష్టికి ఉపాధ్యాయుడు సహాయం చేస్తాడు. అంతిమంగా విద్యార్థులు ఒక అభిప్రాయమును గూర్చిన సరియైన అవగాహనకు వస్తారు.

అంచనా (Assessment)

ప్లాటో మొదట తత్వవేత్త మాత్రమే కాదు సందేహము లేక నిర్దిష్ట రచనలను మునుపటి కాలంలో మనకు అందించియున్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించు చాలా విషయములను ప్రశ్నలుగా అడిగి దానికైన సమాధానములను అందించుటలో తన కాలాన్ని వినియోగించారు. అతను పరమపదించి శతాబ్దాలు గడిచిన పిదప కూడా కాలాలను దాటి తీవ్రప్రభావాన్ని చూపించువారుగా పరిగణించబడతారు.

7.2 అరిస్టాటిల్ (క్రీ.పూ.384- 322)



అభ్యసన లక్ష్యాలు

- అరిస్టాటిల్ యొక్క రాజకీయ ఆలోచనలను అర్థం చేసుకొనుట.
- ఇది సారూప్య భావనలు గలిగిన ఆలోచనాపరులను పోల్చుటకు సహాయపడును.
- ఆదర్శ ప్రభుత్వము, పౌరసత్వము, స్వాభావిక మరియు వక్రీకృత రాజ్యాంగ ఆకృతులు, రాచరిక ప్రభుత్వపు రూపురేఖలు మరియు ప్రజాస్వామ్య పాలన గూర్చిన జ్ఞానము పొందుట.



మానవుడు సహజముగా ఒక రాజకీయ జంతువు. స్వభావంగా ఒక మానవుడు (అతను) రాజ్యం లేక జీవించలేడు. ఒకవేళ జీవిస్తే అతను మానవ కులానికి (మానవత్వాన్ని) అధిగమించినవాడు లేదా లోబడినవాడు

– పాలిటిక్స్ అను గ్రంథములో అరిస్టాటిల్

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 116 30-03-2023 19:26:57

అరిస్టాటిల్ యొక్క జీవితము – కాలము

"రాజకీయ తత్వచరిత్రలో సకల సమాచారములను ఇష్టంగా అన్వేషించుటలో అరిస్టాటిల్‌ను మించినవారు ఎవరూ లేరని" విలియం ఎబన్‌స్టీన్ అంటారు.

ప్లాటో యొక్క అకాడమీ విద్యార్థి అరిస్టాటిల్. ప్లాటో మరణమునకు పిదప అరిస్టాటిల్ క్రీ.పూ. 335లో "లైసియమ్" (Liceum) అను పాఠశాలను ప్రారంభించారు. ఇక్కడే అరిస్టాటిల్ వద్ద అలగ్జాండర్ విద్యనభ్యసించారు. ఇక్కడ అన్ని రంగములలోనూ పరిశోధన మరియు విద్యాబోధనలు జరిగాయి. క్రీ.పూ. 384లో స్టాగిరా అనుచోట అరిస్టాటిల్ జన్మించారు. ప్లాటోవలె కాకుండా అరిస్టాటిల్ ఒక ఉన్నత మధ్య తరగతి కుటుంబంలో జన్మించారు. మాసిడోనియా రాజైన అమిన్‌టాస్ (Amyntas of Macedon) యొక్క వ్యక్తిగత వైద్యుడిగా ఇతని తండ్రి నీకోమాకస్ (Nicomachus) పని చేశారు.

అరిస్టాటిల్ అను పదానికి అర్థము ఉత్తమ ప్రయోజనం. ఇతని కారణ నామాన్ని నిజం చేసే విధంగా ప్లాటో యొక్క ఆదర్శ ప్రభుత్వమునకు బదులుగా మంచిగా ఆచరించగల ప్రభుత్వమును అరిస్టాటిల్ ప్రతిపాదించారు. అరిస్టాటిల్ ప్రకారం రాజ్యము అనునది నిర్దిష్ట ప్రయోజనముకైనది. ఈ ప్రయోజనమే మానవుని నైతిక మరియు మేధో జీవితంలో ఉన్నత ప్రయోజనాలను అందిస్తుంది.

అరిస్టాటిల్ రచనలు (*Aristotle*'s Works)

గ్రీకు సాహిత్యము నుండి జంతుశాస్త్రము వరకు ఇతను పలు అంశాలకు చెందిన గ్రంథాలను రచించారు. అయినప్పటికీ ఇతని గొప్ప రచన "పాలిటిక్స్" అను గ్రంథము నుండి ప్రస్తుతకాల రాజకీయ శాస్త్రము అభివృద్ధి చెందియున్నది. అందువలన ఇతనిని "రాజకీయ శాస్త్ర పితామహుడు" అని పిలుస్తున్నారు. దీనిని ప్రచురించిన తారీఖు సరిగా తెలియుట లేదు. అయినప్పటికీ ఈ రచన వెయ్యి పేజీలకి పైగా గల 8 సంపుటాలు కల్గిన గ్రంథము. ప్లాటో తన గురువైన సోక్రటీస్ యొక్క అన్ని అభిప్రాయములతో ఏకీభవించెను. అయితే కొన్ని అభిప్రాయాలతో ఏకీభవించలేదు.

నిదర్శన వ్యాఖ్య

సంపూర్ణము అనునది భాగముల మొత్తము కంటే ఎక్కువ – **అరిస్టాటిల్**

అరిస్టాటిల్ ఆలోచనలు (*Aristotle*'s Thought)

అరిస్టాటిల్ యొక్క అన్ని రకాల రాజకీయ అభిప్రాయములను 'పాలిటిక్స్' అను గ్రంథములో చూడవచ్చును.

రాజ్యం ఒక సహజ విద్యాసంస్థ. (State as a Natural Institution)

అరిస్టాటిల్ ప్రకారము రాజ్యము సహజ సిద్ధమైనది. రాజ్యము యొక్క అధికారము న్యాయము మరియు నైతికతతో కూడుకొన్నది. కుటుంబము వలన ప్రజలకు ఎక్కువగుచున్న అవసరాలను పూర్తి చేయుటకు వీలుకాని కారణముల వలన తమ చిన్న సమూహాల నుండి బయటపడి రాజ్యము (ప్రభుత్వము)ను ఏర్పరచుటకు తలచుచున్నారు. కుటుంబములు కలసి రాజ్యమును (ప్రభుత్వము) ఒక సంపూర్ణ వ్యవస్థగా చేశాయి. వ్యక్తి యొక్క పెద్ద రూపమే రాజ్యము అనియు, ఒక రాజ్యంలో మాత్రమే వ్యక్తి సంపూర్ణముగా ఆలోచించగలడనియూ అరిస్టాటిల్ నమ్మెను.

రాజ్య విధులు (Functions of the State)

అరిస్టాటిల్ ప్రకారము రాజ్యాల ముఖ్య విధి అనునది ప్రజలు శ్రేయస్సును ప్రోత్సహించి ప్రజల మానసిక ఆరోగ్యం, నైతిక క్రమశిక్షణ మరియు శారీరక అభివృద్ధిని ఏర్పరచుటయగును. రాజ్యము ప్రజల మంచి అలవాట్లను, మంచి ఆచరణలుగా మార్చి, ఆరోగ్యాన్ని, క్షేమాన్ని మెరుగుపరచుటతో పాటు ఆనందం మరియు గౌరవమైన జీవితాన్ని ఏర్పరచు విధంగా ఆచరించవలయును.

పౌరసత్వ సిద్ధాంతము (Theory of Citizenship)

ఒక వ్యక్తి యొక్క నివాసము, శాసన హక్కు మరియు పుట్టుక మొదలగునవి మాత్రమే పౌరసత్వాన్ని ఇవ్వదు అని అరిస్టాటిల్ నమ్మారు. వ్యక్తి చేయు విధులే అతనిని పౌరుడిగా మార్చును

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 117 30-03-2023 19:26:57

అంటారు. సార్వభౌమ అధికారములను కలిగిన ఒక వ్యక్తి మాత్రమే ప్రజాసభలో పాల్గొనవలయును. ఒక పౌరుడు ప్రభుత్వము యొక్క నిర్ణయాధికారంలో భాగస్వామ్యము వహించాలి.

రాజ్యముల వర్గీకరణ (Classification of States)

అరిస్టాటిల్ పరిమాణము మరియు నాణ్యత ఆధారంగా రాజ్యములను వర్గీకరించారు.

పరిమాణం	నాణ్యత	
రూపం	మంచి ఆకారం	వక్రీకృత రూపం
ఒకటి	రాచరిక పాలన	నిరంకుశ పాలన
కొద్ది మంది	జమీందారీ పాలన	అల్పజన పాలన
అనేకులు	స్వచ్ఛమైన పాలన వ్యవస్థ	ప్రజాస్వామ్య పాలన

అరిస్టాటిల్ ప్రకారం సార్వభౌమత్వము ఒకరి దగ్గర ఉంటే అది రాచరిక పాలనయగును. అది తరువాత నిరంకుశ పాలనగా మారుతుంది. ప్రజలు పాలకులతో పోరాడి దానిని పాలన చేయుటకు కొద్దిమంది వద్ద ఇస్తారు. ఈ విధంగా జమీందారీ పాలన వస్తుంది. పిదప ఇదియు క్షీణించి చిన్నసమూహ పాలన అవుతుంది. ఇందు వలన ప్రజలు మరల తిరుగుబాటు చేసి అధికారమును పలు పాలకుల వద్ద ఇస్తారు. ఇందువలన రాజ్యము స్వచ్ఛమైన పాలనా వ్యవస్థ అవుతుంది. ఇది మరల క్షీణించినప్పుడు ప్రజాస్వామ్య పాలనయవుతుంది. దీని పాలకులు రాజ్యము యొక్క ప్రధాన ఉద్దేశమును గూర్చిన ఉమ్మడి సంక్షేమ దృష్టిలేనివారుగా యుంటారు. ఇది మరల రాచరిక పాలనకు దారితీస్తుంది.

బానిస విధానంపై భావనలు (Views on Slavery)

అరిస్టాటిల్ ప్రకారము బానిసలే యజమానుల మొదటి ఆస్తి. అనగా ఇంటి యజమానుల జీవమున్న ఆస్తులలో బానిసలు మొదటివారు. మంచి క్రమశిక్షణ లేనివారు బానిసలుగా యుంటారని అరిస్టాటిల్ అంటారు. ఎందుకనగా బానిస అనువారు కార్యాచరణకైన ఉపకరణం మాత్రమేగాని ఉత్పత్తికి కాదు అంటారు. ఒకవేళ ఉత్పత్తి పనులలో పాల్గొంటే ఒక బానిసగా తన గుణాన్ని కోల్పోయి, మంచి క్రమశిక్షణ గలిగిన వారవుతారు.

కుటుంబమును గూర్చి భావనలు (Views on Family)

కుటుంబము అనునది రాజ్యమునకు మునుపటి ప్రకృతిసిద్ధమైన వ్యవస్థ అగును. వ్యక్తులు తమ పుట్టుకతో సభ్యులుగా యుండుటవలన అది ప్రకృతి సిద్ధమైనది. అదియే న్యాయ నైతికత గలిగిన జీవిత ప్రారంభము గా రాజ్యపు కేంద్ర బిందువులుగాను గలదు.

కృత్యము



అరిస్టాటిల్ అలెగ్జాండరుకు బోధించింది నిజమా?

అవును: అతను అలెగ్జాండర్ తండ్రియూ, మాసిడోనియా రాజైన రెండవ ఫిలిప్ కోరిక మేరకు విద్యా శిక్షణ ఇచ్చారు.



ఆస్తిని గురించిన భావనలు (Views on Property)

వ్యక్తి యొక్క ఆస్తి అనునది గొప్ప మరియు సహజ జీవనానికి ఆధారమని అరిస్టాటిల్ ఆదరించారు. అయినప్పటికీ వ్యక్తుల ఆస్తులకు కొన్ని పరిమితులను వారు ప్రతిపాదించారు. పైగా అతను వ్యక్తుల ఆస్తిని తొలగించుటకు అభ్యంతరం తెలిపారు.

విశ్రాంతిని గూర్చిన అరిస్టాటిల్ యొక్క భావనలు (*Aristotle* an Liesure)

ఒక దేశపు పౌరులకు ఆస్తి మరియు బానిసలు అవసరమని అరిస్టాటిల్ అంటారు. ఇందుకు కారణమేమంటే అప్పుడే పౌరులకు విశ్రాంతి లభించుననియు, ఉపయోగపడు విధముగా ఆలోచించుటకు సమయము, దేశ ప్రజల సంక్షేమం కొరకు ప్రణాళికలు ఏర్పరచడానికి వీలగును అంటారు.

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 118 30-03-2023 19:26:58

విప్లవం గూర్చిన భావనలు (*Aristotle* an Liesure)

రాజ్యాంగపు మార్పుల వలననే విప్లవం ఏర్పడుతుందని అరిస్టాటిల్ అభిప్రాయపడ్డారు. ఈ మార్పు స్వల్పంగాను లేక ఎక్కువగానో ఉండవచ్చును. ఉదాహరణకు రాచరిక పాలనలో నుండి నిరంకుశ పాలనకు ఏర్పడు మార్పు ప్రజల మధ్య విప్లవానికి ప్రేరేపిస్తుంది. రెండవదిగా రాజ్యాంగములో మార్పులు ఏర్పడినప్పటికీ ప్రభుత్వపు ఉద్దేశములు విఫలమైతే విప్లవాలు ఏర్పడుతాయని అంటారు .

అంచనా (Views on Revolution)

రాజకీయము, మనస్తత్వము మరియు నైతికత కలిగిన గొప్ప రాజకీయ ఆలోచనాపరులలో ఒకరుగా అరిస్టాటిల్‌ను పరిగణిస్తారు. అతను విజ్ఞానశాస్త్రం మరియు కళలలో విస్తృతమైన జ్ఞానం కలిగి యుండిరి. అతని రచనలు పలు శతాబ్దాలకైన తత్వ పునాదులను ఏర్పరచియున్నది. పునర్జీవనం, సంస్కరణలు మరియు జ్ఞానోదయం వంటి మేథోవిప్లవ కాలానికి తరువాత కూడా అరిస్టాటిల్ అభిప్రాయాలు ప్రపంచ తత్వపునాదులుగా యున్నాయి. కనుక సందేహములేక ఏ కాలంలోనైనా గొప్ప ప్రభావమును ఏర్పరచగల తత్వవేత్తలలో ఒకరుగా అరిస్టాటిల్ ఉన్నారు.

7.3 సెయింట్ థామస్ అక్వినాస్ (1224/1225-1274) (St. Thomas Aquinas)



అభ్యసన లక్ష్యాలు

1. సెయింట్ థామస్ అక్వినాస్ యొక్క రాజకీయ ఆలోచనలను అధ్యయనం చేయుట.
2. అక్వినాస్ యొక్క చట్టమును గూర్చిన అభిప్రాయములను అర్థం చేసుకొనుటకు సహాయపడును.
3. రాజ రూపము, రాజ్యపు విధులు, రాజ్యాల వర్గీకరణ, చట్ట వర్గీకరణ, చర్చి మరియు రాజ్యమునకు మధ్య గల సంబంధములను గూర్చిన అక్వినాస్ యొక్క అభిప్రాయములపై జ్ఞానము పొందుట.

కాలము జీవితము (Life And Times)

పశ్చిమ ఐరోపాలో 13వ శతాబ్దము పాశ్చాత్య తత్వపు స్వర్ణ యుగంగా పరిగణించబడుతోంది. పశ్చిమ ఐరోపా యొక్క అత్యధికుల మతముగా కాథలిజం ఏర్పడినది. దీని ఫలితముగా 13వ శతాబ్దంలో అరిస్టాటిల్ యొక్క రాజకీయ భావన మరలా ప్రబలమయ్యాయి. అరిస్టాటిల్ యొక్క లౌకిక భావనలకు, చర్చి అంగీకరించిన సెయింట్ ఆగస్టీన్ పాపం, పతనం, రాజకీయ సమూహము మొదలగు అభిప్రాయములకు మధ్య తీవ్రమైన తేడా ఏర్పడినవి. దీనిని చర్చి అంగీకరించి బంధ సిద్ధాంతముగా మార్చినది. అయినప్పటికీ కొద్దిమంది తత్వవేత్తలు లౌకిక రాజకీయ సందేహాలతో తమ మత అభిప్రాయములను చొప్పించుటలో సవాళ్లను ఎదుర్కొన్నారు. ఇందువలన అంతిమంగా ప్రపంచాన్ని అర్థం చేసుకొను రెండు వేర్వేరు పద్ధతుల మధ్య ఇది సామరస్యాన్ని ఏర్పరిచింది. వీరు చివరికి రాజకీయాలు మరియు రాజకీయ అభిప్రాయములు ఏర్పరచడం ద్వారా దైవానికి దగ్గరయ్యే మార్గాన్ని ప్రజలు స్వీకరించుటలో గొప్ప విజయం సాధించారు. ఈ ముఖ్య తత్వ విజయమునకు ముఖ్యశిల్పిగా క్రైస్తవ మతవాదియైన సెయింట్ థామస్ అక్వినాస్ ఉండెను.

సెయింట్ థామస్ అక్వినాస్ (1224/1225 – 1274) నేపిల్స్‌కు ఉత్తరముగా గల రాక్కాసీక్కాలో గల తన కుటుంబానికి సొంతమైన కోటలో

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 119 30-03-2023 19:26:58

జన్మించారు. అతని తండ్రియైన అక్వినో లేండల్ఫ్ ఒక ముఖ్య జమిందారి కుటుంబానికి చెందినవారు (నాయకుడగును). తల్లియైన థియోడరారోసి నియో పాలిటన్ కరొసియోలో కుటుంబానికి చెందినవారు.

అక్వినాస్ రచనలు (Aquinas' Works)

19వ శతాబ్దంలో పోప్ 13వ లూయి అక్వినాస్ యొక్క తత్వ పద్ధతిని కథోలిక్ మతవాదపు కార్యాలయ మతమని ప్రకటించారు. ఇది కాథలిక్కులు అతని రచనలను చదువుటకు, క్రైస్తవ మతం యొక్క ఈ విభాగమును అర్థము చేసుకొనుటకు ముఖ్యమైనదిగా తోచింది. అక్వినాస్ రచనలలోని అభిప్రాయములు అన్నియు అతని మతవాద రూపము నుండి ఏర్పడినవియగును. ఇతని ముఖ్య రచనలు 1) సమ్మా కాంట్రా జెంటిల్స్ (1264), 2) సమ్మా థియాలజికా (1274), 3) ఆన్ కిన్‌షిప్

అక్వినాస్ యొక్క ఆలోచన

సమ్మ కాంట్రా జెంటిల్స్ (Summa Contra Gentiles)

అక్వినాస్ తన సమ్మా కాంట్రా జెంటిల్స్ (SCG) అను గ్రంథమును స్పెయిన్ దేశంలో గల ముస్లిం (ఇస్లాం) మతస్థుల సంఖ్యను గణనీయంగా తగ్గించి, క్రైస్తవులుగా మార్చుచేయు నిమిత్తం డొమినికన్ మత ప్రచారకులకు పాఠ్యగ్రంథంగా లేక చేతి పుస్తకంగా రూపొందించారని విస్తృతంగా చెప్పబడింది. ఈ రచన క్రైస్తవ మత నమ్మకముపై గల విమర్శలకు మరియు విమర్శించుటకు అవకాశము గల విశ్వాసాలను సమర్థించుటకు వ్రాయబడింది.

సమ్మా థియాలజికా (Summa Theologica)

అక్వినాస్ తన యొక్క సమ్మా థియాలజికాలో హేతుబద్ధత ఆధారంగా ఐకమత్యము ఏర్పరచుటకు నాలుగు స్థాయిలలో చట్టాలను స్థాపించారు. ఇవి చట్టం యొక్క ఒక రూపము నుండి మరొక రూపమునకు వేరుపరచుటకు సంబంధించిన హేతుబద్ధత స్థాయిలగును. ఈ ప్రపంచము మొత్తానికి అన్వయించగల హేతువాదమే ఇందులో చాలా గొప్పది మరియు విస్తృతమైనది. దీనికి నిత్య చట్టము (ethical order) అని పేరు పెట్టారు. ఇది దైవముచే స్థాపించబడిన శాశ్వత స్వాభావికమైన ప్రకృతిసిద్ధమైన నైతిక విధానమగును. దీనికి తరువాత శాశ్వత చట్ట ప్రత్యేక భాగముగా దైవిక చట్టం (divine law) యున్నది. ఇది పలు రకాల మత సాహిత్యాలను, దేవతల వ్యక్తీకరణలను కలిగినదియగును.

దీనికి తర్వాత స్థితిలో గల చట్టమును అక్వినాస్ సహజ చట్టమని (natural law) గుర్తిస్తారు. ఈ సహజ చట్ట భావన ఇంద్రియాల తత్వశాస్త్రం ఆధారంగా హేతువాదంచే కనుగొన్న నైతిక న్యాయ చట్టమగును. ఇది మానవునికి హేతుబద్ధమైన సామర్థ్యం గలదని చట్టంచే సూచించబడినా, లేకపోయినా కొన్ని నైతికతలకు మానవుని లోబరుచుతుందని ఊహించబడుతుంది. ఉదాహరణకు హత్య చేయడం తప్పు అనియు తగిన పద్ధతిలో ప్రవర్తనను అర్థం చేసుకొనుటకు మనకు ఒక నేరస్మృతి అవసరం లేదని తెలుపును.

అక్వినాస్ యొక్క సహజ చట్ట సిద్ధాంత ప్రత్యేకత ఏమంటే అవి సహజము మరియు దైవికము. అనగా ప్రకృతి మరియు పరిశుద్ధ ఆత్మతో సంబంధమును ఏర్పరచును. దేవుని యొక్క శాశ్వత చట్టం వలన సరియైనవి మరియు సరికానివి ఏవని తీర్మానించబడుతుంది. అందువలన సహజ చట్టము అనునది శాశ్వత చట్టంతో హేతువాద సృష్టి పాల్గొనుట అగును. మానవుని నైతిక హేతుబద్ధత అనునది క్లుప్తముగా ప్రకృతికి మించిన పరిశుద్ధ ఆత్మ విధానాల కొనసాగింపు అగును. అంతిమంగా మానవ చట్టం అనునది నిర్దిష్ట భౌగోళిక పరిస్థితులలో సహజ చట్ట సద్గుణ నీతిశాస్త్రంలో మానవ హేతుబద్ధత యొక్క కార్యాచరణయగును.

రాజ్య పాలన గురించి భావన (On Kingship)

అక్వినాస్ యొక్క రాజకీయ సిద్ధాంతము అరిస్టాటిల్ యొక్క సిద్ధాంతమును పోలియున్నది. రాజ్య పాలన గూర్చిన అక్వినాస్ యొక్క రచనలు చాలా క్రమబద్ధమైన రాజకీయ రచనలుగా అభిప్రాయపడుతున్నారు. అరిస్టాటిల్ తన రాజకీయము అను గ్రంథములో అనుసరించిన తర్కపద్ధతిని అక్వినాస్ కూడా అనుసరించుచున్నారు. రాజ్యము సహజమైనది ఎందుకనగా అది

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 120 30-03-2023 19:26:58

మానవునికి సహజమైనది. ఒక సామాజిక మరియు రాజకీయ జీవిగా, సమూహంగా జీవించడానికి అని వాదించుచున్నారు. దీని ఫలితముగా రాజకీయ కార్యాచరణలు అవసరం మరియు మేలు చేస్తుంది అది నొక్కి చెబుతారు. అరిస్టాటిల్ లాగానే అక్వినాస్ కూడా ప్రజల రాజకీయ భావనకు వారి హేతువాద మరియు భావవ్యక్తీకరణ మొదలగునవి ప్రధానమైనవని అంటారు. దీనికి తదుపరి రాజకీయరంగంలో హేతువాద పద్ధతుల ద్వారా మానవులు క్రమశిక్షణ పొంది అనందము మరియ సంపూర్ణత్వము పొందుతారు అని అంటారు. ఇతను అరిస్టాటిల్‌లాగానే "రాజ్యము" అనునది నైతిక న్యాయముతో కూడిన సమూహమని నమ్మారు. సామాజిక ఉద్దేశమే సభ్యుల నైతిక న్యాయ ప్రయోజనమగును. ఈవిధంగా రాజ్యము అనునది న్యాయ ఆధారమైనదని శాసన పరిమితులకు లోబడి, పౌరుల ప్రయోజనం కొరకు గొప్పవారు పాలన చేయాలని వాదించారు. ఇలాంటి వాదము ప్రత్యక్షముగా రాజ్యాంగ వర్గీకరణ సమస్యకు దారి చూపడం వలన మరల అక్వినాస్ అరిస్టాటిల్ సిద్ధాంతములను అనుసరించి నాణ్యత మరియు పరిమాణ పద్ధతులను ఉపయోగించారు. ఇతను రాజ్యాంగమును పాలకుల సంఖ్య మరియు పాలనా నాణ్యత ఆధారంగా వర్గీకరించారు.

నిదర్శన వ్యాఖ్య

చట్టము అనునది సమాజ ప్రయోజనాలపై ఆసక్తి గల వ్యక్తిచే ప్రజాప్రయోజనాల కొరకు హేతువాద ఆధారముగా నిర్దిష్ట అధికారములను (విధులను) ఏర్పరచునది తప్ప మరేదీ కాదు.

– థామస్ అక్వినాస్

అంచనా (Assessment)

సెయింట్ థామస్ అక్వినాస్ మధ్యయుగ ఆలోచనాపరులలోముఖ్యమైనగొప్పఆలోచనాపరుడుగా భావించబడుటతోబాటు కొత్త సంప్రదాయాన్ని ఏర్పరిచారు. ఇది థామిజం (Thomism) అని పిలువబడుచున్నది. ఇతని రాజకీయ సిద్ధాంత ఆధారములను ఇతని అరిస్టాటిల్ యొక్క పాలిటిక్స్ గ్రంథంపై ఇతని విమర్శలైన డి రెజిమిని ప్రిన్సియమ్ (on the Rule of Sovereigns) (సార్వభౌమాధికారుల పాలన)లో చూడనగును. అపుడు అతను ఇటలీ దేశంలోని పోప్ సభలో (1259-68) యుండిరి. అరిస్టాటిల్‌లాగానే రాజ్యము సహజమైనది అనియు అది సంప్రదాయ సంస్థకాదని ఖచ్చితమైన సమాజమని చెప్పారు. మానవులు సంఘజీవిగా ఉండుటవలన రాజ్యము అనునది సంప్రదాయమైనది కాదనుటతో పాటు సహజమైనది అని అన్నారు. జీవించుట కొరకు, సంపద పొంది అభివృద్ధి చెంది, సంస్కృతిని పంచుకొనుట కొరకు సమాజమును సృష్టించుటను అతడు ఆశించెను. దీనిని జంతువులు అంతర్గత భావన ఆధారంగానూ, మానవుల హేతువాద ఆధారంగానూ కలసి జీవిస్తూ అనుసరిస్తున్నారు.

అక్వినాస్ అభిప్రాయము ప్రకారం సకలశక్తి భగవంతుని వద్ద నుండి వచ్చుచున్నది. దీనికి కారణము జీవిత శక్తి మరియు మరణము మొదలగునవి చర్చి సిద్ధాంతము (విధానము) ప్రకారము భగవంతుని వ్యక్తిగత హక్కు అగును. ఈ సందర్భములో అక్వినాస్ భావన అరిస్టాటిల్ నుండి భిన్నంగా వున్నప్పటికీ సార్వభౌమత్వము సహజమైన ప్రశ్నకు మరల తిరిగి వస్తారు. ప్రజలను నియంత్రించు తీర్మానములను తీసుకొను పాలకవర్గం లేకుంటే గందరగోళం ఏర్పడి ప్రజలు ఒకరినొకరు అంతమొందించుకుంటారు. అక్వినాస్ యొక్క అభిప్రాయము ప్రకారము సార్వభౌమత్వము రాజ్యము అనునది పాలించబడువారి ప్రతినిధి అగును.

ఈ విధముగా రాజ్యము అనునది అన్నివిధాలుగా చర్చిలపై ఆధారపడినదియగును. ఇది ప్రతియొకటి ప్రత్యేక భాగము మరియు ఉద్దేశ్యములను కలిగినది అగును అని అక్వినాస్ వాదిస్తారు. అక్వినాస్ యొక్క అభిప్రాయము ప్రకారం చర్చి రాజ్యమునకు లోబడినదికాదు, అయితే రాజ్యము అనునది చర్చిని దృష్టిలో ఉంచుకొనవలెను. దీనికి చర్చి యొక్క ఉద్దేశం రాజ్యము యొక్క ఉద్దేశం కంటే గొప్పగా యుండి పౌరుల ప్రధాన ఉద్దేశ్యముగా యుండుట అగును. అక్వినాస్ చర్చికి రాజ్యమునకు గల సంబంధమును ఆత్మకు, దేహమునకు గల సంబంధంగా భావిస్తారు. ప్రతి ఒకటి ప్రత్యేక భావములను కలిగియుండిననూ ఆత్మ యొక్క ఉద్దేశం గొప్పది.

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 121 30-03-2023 19:26:59

7.4 నికోలో మాకియవల్లి (1469-1527) (Niccolo Machiavelli)



అభ్యసన లక్ష్యాలు

1. నికోలో మాకియవల్లి యొక్క రాజకీయ ఆలోచనను అర్థం చేసుకొనుట.
2. ఇది ఏకాభిప్రాయంగల ఆలోచనాపరులతో పోల్చుటకు సహాయపడును.
3. రాజకీయము, మతము, రాజ్యము, యువరాజుకు ఇచ్చు సలహాలను గూర్చిన మాకియవల్లి యొక్క అభిప్రాయాలను తెలుసుకొనుట.

జీవిత కాలము (Life and Times)

ఇటలీ సంస్కృతికి కేంద్రమైన ఫ్లారెన్స్‌లో మాకియవల్లి జన్మించారు. ఇతర ప్రాంతాలకన్నా ఫ్లారెన్స్‌లో ఐరోపా పునరుజ్జీవన ప్రభావము ఎక్కువగా యుండినది. ఇతను న్యాయవాదియైన బెర్నార్డో డినికోలో మాకియవల్లి మరియు అతని భార్యయైన స్టెఫెనోనెల్లి పార్తోలోమియోకు మూడవ సంతానంగా జన్మించారు. పునరుజ్జీవన ప్రభావము ఆధారముగా అద్భుతమైన మానవత్వం, విద్యను ఇతను కలిగి యుండటాన్ని అతని రచనలు తెలియజేస్తాయి. ఇతను క్రీ.శ. 1494లో మెడిసి పతనం తరువాత గణతంత్ర రాజ్యాల విధులలో ప్రవేశించారు. క్రీ.శ. 1498 నుండి 1512 వరకు ఛాన్సలర్ కార్యాలయంలో కార్యదర్శిగా పనిచేశారు. ఈ పదవి దౌత్య, సైన్స్ మరియు పరిపాలనా వ్యవహారములకైన ముఖ్య పదవియగును. క్రీ.శ.1512లో మెడిసి మరల స్థాపించబడినది, ఫలితముగా మాకియవెల్లి తన పదవిని కోల్పోయి కొంతకాలము జైలుపాలయ్యారు. దీని తర్వాత అతను సాహిత్యబాటలో ప్రయాణించారు. 1513లో ల్లొరెన్జో డి మెడిసి కొరకు (Lorenzo de'Medici) యువరాజు (The Prince) అను వ్యాసరూప వివరణను రచించారు. ఈ కాలములోనే అతను తన తదుపరి ముఖ్య రచనయైన టైటస్ లివియస్ (Titus Livius) యొక్క మొదటి పది పుస్తకములకైన వ్యాస వివరణ గ్రంథమును 1517లో పూర్తిచేశారు. అయినప్పటికీ ఈ రెండు రచనలు అతని మరణమునకు పిమ్మట 1531లో వెలువడినవి. మాకియవల్లి ఇంకా కొన్ని చిన్న సాహిత్యాలను వ్రాసినప్పటికీ ఒక రాజకీయ ఆలోచనాపరుడుగా అతని విలువ ఈ రెండు గ్రంథాల ఆధారంగా కొనసాగుచున్నది.

మానవ స్వభావమును గూర్చి మాకియవల్లి యొక్క అభిప్రాయములు (*Machiavelli* on Human Nature)

మాకియవల్లి యొక్క (రాజ్యము) ప్రభుత్వము గూర్చిన సిద్ధాంతము అతని మానవ స్వభావమును గూర్చిన భావన ద్వారా తీర్మానించబడియున్నది. ఇతను హబ్స్‌లాగా మానవ స్వభావముపై అపనమ్మకం కలిగి యుండిరి. మానవులు సహజంగా పూర్తిగా స్వార్థం కలిగియుండుటతో పాటు వారి జీవితంలో స్వార్థ కోరికలతో నడుచుకొనుచున్నారు అని నమ్ముచున్నారు. యువరాజు అను గ్రంథములో ఒకచోట మానవుడు కృతఘ్నుడు, స్థిరత్వములేనివాడు, ఏమార్చువాడు, పిరికివాడు మరియు పిసినారితనం కలవాడని అభిప్రాయపడుచున్నారు. రాజును ప్రజలు ఇష్టపడుటకంటే అతనిని చూసి భయపడాలని సిఫారసు చేస్తారు. మాకియవల్లికి సంబంధించినంతవరకు ఆప్యాయత అనునది ఒక నియంత్రణా బంధం. మానవులు సహజంగా స్వార్థంతో యుండుటవలన తమ అవసరానికి తగ్గట్లు దానిని ఉల్లంఘిస్తారు. అయితే, భయం అనేది వారిని నిరవధికంగా నియంత్రిస్తుంది. మానవులు రూపురేఖల ఆధారంగా విషయములను తీర్మానించెదరు. కావున, దీనిని పాలకులు తమకు సాధకముగా చేసుకుని కర్తవ్యం నిర్వర్తించాలి. అతనికి సంబంధించినంతవరకు మానవులు బలహీనులుగా, (అమాయకులుగా) అజ్ఞానులుగా ఉండుటవలన, ప్రాథమికంగా చెడ్డవారుగాను, అవసరానికి తగ్గట్లు

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 122 30-03-2023 19:26:59

మంచివారుగాను ఉన్నారు. ఇందువలన పాలకులు తన సభా సభ్యులను ఎల్లప్పుడూ నమ్మక తన స్వీయనిర్ణయాలను ఉపయోగించునట్లు హెచ్చిస్తారు.

మానవులు అంతులేని కోరికలు గల వారనియూ అందు చాలా ముఖ్యమైన కోరికగా వ్యక్తిగత ఆస్తి ఉన్నవనియు సూచిస్తారు. (అతను ప్రాథమిక వస్తు వ్యక్తిగత తత్వాన్ని, స్వాతంత్ర్యము మరియు స్వీయ ప్రభుత్వంపై ఉన్న కోరికను విశదీకరిస్తారు.) అతను భౌతిక వ్యక్తివాదం స్వేచ్ఛ మరియు స్వపరిపాలన సంకల్పానికి వ్యాఖ్యానం అని ఆయన వాదించారు. అతను తన వ్యాస వివరణలో మానవుని స్వభావంపై అపనమ్మకమును వెలిబుచ్చారు. మానవుని ప్రాథమిక కోరికగా ఆర్థిక ఆదాయము ఉన్నదనుదానిని ఒప్పుకుంటారు. ప్రజల ఈ ఉద్దేశము వారిని గణతంత్ర పాలనను (ప్రజాస్వామ్య పాలనను) కోరడం, రాచరికాన్ని ద్వేషించడం చేస్తుందని అంటారు. గణతంత్ర ప్రభుత్వ పాలనలో ప్రజలు ఆర్థిక ఆదాయములను పొందు అవకాశాలు చాలా ఎక్కువ. రాచరిక పాలనలో ఇది అసాధ్యమగుటకు కారణమేమనిన యువరాజు అనేక ఆదాయములు మరియు లాభములను తానే తీసుకొనును. ఒక స్వతంత్రమైన రాజ్యము కోరుకొనుటకు కారణం ఏమనిన ఆ స్వతంత్ర్య దేశములోనే ప్రజల వనరులు అనేక రెట్లు పెరిగే అవకాశం ఉంది.

రాజకీయము మరియు నైతికత మధ్య విభజన (Separation between Politics and Morality)

గ్రీకులు రాజకీయ ఆలోచనలో రాజకీయము యొక్క ఆధారముగా నైతికతను భావిస్తారు. అయితే మాకియవల్లి ఈ సాంప్రదాయ ఆశయము నుండి నిర్దిష్ట పరిమాణంలో మారియున్నారు. రాజకీయము అనునది స్వతంత్రమైన (స్వేచ్ఛాయుతమైన) స్వీయ గౌరవ పరిమాణ ఆధారమైనవి. కావున, దానిని సంప్రదాయ నైతిక గౌరవ పరిమాణం కింద్ర నిర్వచించడానికి వీలుకాదు అంటారు. ఇంకా అతను రాజకీయ మరియు నైతికతత్వమును విభజించుటకు నొక్కి చెబుతారు. అతనికి సంబంధించినంతవరకు పాలకులు క్రమశిక్షణ గలవారుగానూ, నిజాయితీపరులుగానూ, తను మాటప్రకారము నడుచుకొనువారుగాను ఉండవలెను. నిజానికి ఏ పాలకుడూ ఇటువంటి అర్హతలతో ఉండుట లేదు. విభిన్న గుణములు గల ప్రజలను పాలించుటకు, పాలకులకు ఈ అర్హతలు తగినవికావు. ఇంకనూ న్యాయ, నైతిక నియంత్రణలులేని ప్రభుత్వమును కాపాడుటలో యువరాజు శ్రద్ధ చూపవలెను. ఫలితములే మార్గదర్శకత్వములను తీర్మానిస్తుంది అనుదానితో మాకియవల్లి తృప్తి పొందలేదు. ప్రజల తీర్పు ఆధారంగా పాలకుల విజయము తీర్మానించబడుతుంది. నమ్మకమైన మార్గములను అనుసరించినా అంతిమంగా విజయం సాధిస్తే యువరాజు మన్నించ బడుతారు. రాజకీయ కార్యాచరణలకు అవసరమగు సంప్రదాయ న్యాయవ్యవస్థను ప్రక్కనపెట్టి విజయవంతమైన రాజకీయమునకు ఎదిగి వెళ్లాలి.

నిదర్శన వ్యాఖ్య

ఒక యువరాజు ప్రభుత్వమును (రాజ్యమును) లోబరుచుకొని విధులను నిర్వహించుటకు పూనుకొనుట వలన, అతని పద్ధతులు అన్నియూ గొప్పవిగా పరిగణించబడుటతో పాటు అందరిచే కీర్తింప బడుతారు.

మతమునుండి రాజకీయమును విభజించుటను గూర్చి నికోలో మాకియవల్లి (*Niccolo Machiavelli* on separation of politics from religion)

ప్రభుత్వము (రాజ్యము) నైతిక ప్రయోజనాల గురించి ప్లాటో, అరిస్టాటిల్, సెయింట్ థామస్ అక్వినాస్ మరియు పలువురి నమ్మకములనుండి మాకియావల్లి భిన్నంగా ఉన్నారు. వారు రాజకీయమును మతము మరియు న్యాయ వ్యవస్థ మొదలగువాటి నుండి విభజించి రాజకీయమునకు ఒక స్వయంప్రతిపత్తి స్థితిని కలిగిస్తారు. మతము మరియు నైతికత మొదలగునవి యువరాజు యొక్క పాలనా నైపుణ్యంతో ఆచరణాత్మక సిద్ధాంతంకాదు అని మాకియవల్లి సూచిస్తారు.

మాకియవల్లి లివీపై వ్యాస వివరణలు

మాకియవల్లి యొక్క రెండు ప్రధాన గ్రంథాలైన 'యువరాజు' మరియు 'లివీపై వ్యాస వివరణలు' మొదలగువాటి మధ్య ఎలాంటి విభేదాలు లేవని జార్జ్ H సబైన్ అను పండితుడు సూచిస్తున్నారు.

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 123 30-03-2023 19:26:59

మాకియవల్లి (యువరాజు)

మాకియవల్లి పద్ధతి (*Machiavelli's* Method)



మాకియవల్లికి సంబంధించినంతవరకు చారిత్రక పద్ధతే రాజకీయశాస్త్రమును నేర్చుకొను సరియైన పద్ధతియగును. ఇతను మానవ కోరికలు మరియు అభిరుచులు మొదలగునవి ఎప్పుడూ ఒకే మాదిరివైనవని అంటారు. జీవితంలో గల సంఘటనలను పోల్చినప్పుడు మానవకులం ఒకే మాదిరియైన పరిహారములను వెతుకుటతో పాటు ఒకే రకమైన నడవడికను కలిగియున్నదని చెప్పారు. కనుక గత కాలమును అభ్యసించుట అనునది వర్తమాన కాలమును అర్థము చేసుకొనుటతోపాటు భవిష్యత్‌కైన ఊహను అంచనా వేయడాన్ని సులభతరం చేస్తుంది అంటారు. అతను రాజకీయమును చరిత్ర మరియు వాస్తవిక వాదన ఆధారంగా అభ్యసించుటతోపాటు ముఖ్యంగా రాజకీయ ప్రవర్తనను అభ్యసించడానికి ప్రదర్శన పద్ధతిపై ఆధారపడియున్నారు. అతను ప్రవర్తనా వాదపు మార్గదర్శిగా వివరించబడుతారు. యువరాజు మరియు వ్యాస వివరణ మొదలగు రెండింటిని ఈ పద్ధతిని అతను అనుసరిస్తాడు. అతను అధికారమును చేజిక్కించుకొని, సంరక్షించి, విస్తరించు సాధనమే రాజకీయము అనుటతోపాటు, వాటిని పొందుటకు వాస్తవ ప్రపంచంలో గల ప్రజల తెలివికి తగ్గట్లు ప్రజలను సమీకరించి సాధిస్తారని భావిస్తారు.

మాకియవల్లి యొక్క పద్ధతి అనుమాన లేదా విజ్ఞాన పద్ధతి అని పిలవబడుతుంది. దీనికి ఆధారమేమనగా అతను వేర్వేరు రాజకీయ పాలనా కాలములలో మానవ స్వభావాన్ని గూర్చిన ఆచరణ లేదా చారిత్రక అనుభవాల ఆధారంగా నిర్ణయాలను తీసుకుంటారు. రాజకీయాన్ని హేతుబద్ధమైన (విశ్లేషణ చేసి) కొన్ని నైతిక న్యాయములకు ప్రత్యామ్నాయంగా మానవ ప్రవర్తనా పద్ధతిలో దృష్టి సారించడం అతని స్వీయ శైలి. అయినప్పటికీ మాకియవల్లి యొక్క పద్ధతి సారంలేని పైపై శాస్త్రీయ మరియు చారిత్రక పద్ధతి అని విమర్శకులు సూచిస్తారు. అతను సూచించినవాటి నుండి సాధారణమైనవాటిని ఆచరణాత్మక పరిశోధనా పద్ధతిని అనుసరించలేదు. అదే సమయంలో సాధారణమైనవాటి నుండి సూచించినవాటికి ఆచరణలో కనుగొను పద్ధతిని అనుసరించలేదు. వారికి సంబంధించినంతవరకు మాకియవల్లి రాజకీయ తత్వ కేంద్ర (ప్రధాన) సమస్యలను ఎప్పుడూ స్పృశించలేదు. ఉదాహరణకు ప్రభుత్వము కొనసాగుటకు న్యాయవాదము మరియు ప్రాథమిక రాజకీయ సిద్ధాంతాలు మరియు నిర్వచనాలను సూచించవచ్చును. అతని దృష్టి విశాలముగా యుండినను, ఆచరణాత్మక రాజకీయాల అవసరాలనుమించి అతను ఎప్పుడూ దృష్టి సారించలేదు. రాజ్యములను కనుగొనుటకు మరియు సంస్కరించుటకు ఒక పాలకుడు అవసరము. అవి స్థాపించిన తరువాత వాటిని మోసే గణతంత్ర ప్రభుత్వాలు ఉత్తమమైనవి.

ఇవి రెండు ఒక్కో విషయాన్ని గురించి వివరిస్తున్నవి, అనగా ప్రభుత్వముల పుట్టుక మరియు క్షీణతకైన కారణములు మరియు వాటిని శాశ్వతంగా మార్చుటకైన సూచనలు అగును. యువరాజు అను గ్రంథం రాచరికము లేదా సంపూర్ణ ప్రభుత్వములను గూర్చియు వ్యాస వివరణ అనునది ప్రధానంగా రోమ్ సామ్రాజ్యపు విస్తరణ గూర్చి వివరించును.

మాకియవల్లి పాలన (*Machiavelli's* Statecraft)

పాలన కళ అనునది మాకియవల్లి గణాంకాల వివరణ ప్రకారం గుర్తించదగ్గ మరియు వివాదాస్పద భాగస్వామ్యమగును (సహకారమగును). అది ప్రత్యేక మార్గదర్శక పద్ధతులను కలిగి ఉన్నందున ప్రస్తావించదగినదిగాను, విజయవంతమైన పాలన కొరకు పాలకులు ప్రస్తావించు అనైతికమైన విధానాలను ఉపయోగించుటవలన వివాదస్పదముగాను గలదు. పాలకుడు తమ ఉద్దేశ్యములను చేరుకోవడానికి న్యాయమైన నిర్మాణమును పక్కన పెట్టాలని మాకియవల్లి సూచిస్తారు. అయినప్పటికీ సంప్రదాయ న్యాయవ్యవస్థ అనునది రాజకీయమునకు పూర్తిగా అవసరములేదని అతను తలవలేదు. ఒకటి పాలకులకు మరొకటి అతని ఉద్యోగులకు, పౌరుల కొరకు అతను న్యాయములో రెండు రకాల విలువలను సూచిస్తారు. పాలకుల న్యాయము అనునది రాజ్యాన్ని పటిష్టపరచు

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 124 30-03-2023 19:26:59

అతని కొరతలేని నిబద్ధతను మరియు తన బలాన్ని పెంచి, రాజ్యపు శాంతిభద్రతలు కాపాడుటతో పాటు విదేశీ దండయాత్రలను నుండి ఉత్తమ భద్రతను నిర్ధారించుటలో తెలియజేస్తుంది. అతను తన బాధ్యతను నెరవేర్చుటలో, విజయం సాధించుటలో తన సామర్థ్యమును అంచనా వేయబడుతుంది. అయితే అతని ఉద్యోగులు, పౌరులు సంప్రదాయ న్యాయవ్యవస్థలో నుండి దూరంగా వెళ్ళడానికి అనుమతించబడలేదు. ఎందుకనగా ఆవిధంగా చేస్తే రాజ్యాల ఆధారము అర్థం లేకుండా పోతుంది.

యువరాజు తమ ప్రజల మధ్య తాను చాలా గౌరవమైన స్థితిలో ఉండునట్లు చూసుకొనవలయునని మాకియవల్లి సూచిస్తారు. ప్రపంచ అహంభావ వాదనను గూర్చి యువరాజు జాగ్రత్తగా ఉండాలి. ప్రభుత్వము స్వదేశీ నేరస్తులు మరియు విదేశీ శత్రువుల నుండి ప్రజలను రక్షించాలి. ఒక తెలివైన పాలకుడు ప్రజల ప్రాణం మరియు ఆస్తుల భద్రత మరియు ప్రజలు గౌరవాన్ని రక్షించు పరిస్థితిని ఏర్పరచు విధానాలను రూపొందిస్తారు. తన రాజ్యములో గల స్త్రీలకు తగిన భద్రతను కల్పించాలని అతను యువరాజుకు సలహా నిస్తారు. ఒక ప్రభుత్వంలో ప్రజలు తమ ప్రాణము, ఆస్తులు మరియు స్త్రీలు భద్రంగా ఉంటే తమ పాలకులకు విశ్వాసంగా ఉంటారు.

అంచనా (Assessment)

సమాజంలో న్యాయ వ్యవస్థ యొక్క పునాదులను అణగద్రొక్కడానికి మాకియవల్లి ప్రయత్నించలేదు. ఒక నిజమైన దేశభక్తుడిగా ఒక శక్తివంతమైన జాతీయ రాజ్యముగా ఇటలీని నిర్మించాలని ఆశపడ్డారు. ఆ కాలంలో ఇటలీ 5 భాగములుగా విభజింపబడి ఉండినది. అవి: ఫ్లారెన్స్, వెనిస్, నేపిల్స్, మిలన్ మరియు రోమ్ క్యాథలిక్ చర్చి భూప్రాంతం మొదలైనవి. ఐరోపా యొక్క ఇతర జాతీయ ప్రభుత్వముల వద్ద ఒక గౌరవప్రదమైన స్థానమును తన దేశము పొందవలయునని అతను కోరుకున్నారు. అయితే ఇటలీ దేశస్థుల వద్ద ఉండిన నైతిక రుగ్మతలను గూర్చి అతను చాలా బాధపడ్డారు. అతను ఒక గణతంత్ర ప్రభుత్వమును కోరుకున్ననూ ఆనాటి ఇటలీ పరిస్థితుల వలన రాచరికాన్ని ప్రతిపాదించారు.

7.5 థామస్ హాబ్స్ (Thomas Hobbes) (1588-1679)



అభ్యసన లక్ష్యాలు

1. థామస్ హాబ్స్ యొక్క రాజకీయ ఆలోచనను అర్థం చేసుకొనుట.
2. ప్రకృతి స్థితి, సామాజిక ఒప్పందము, చట్టములు, హక్కులు, స్వేచ్ఛ, సార్వభౌమత్వం మరియు సామాజిక ఒప్పంద సిద్ధాంతాలను అర్థం చేసుకొనుట.

జీవితము కాలము (Life and Times)

16వ శతాబ్దములో జీవించిన ఆంగ్ల తత్వజ్ఞానియైన థామస్ హాబ్స్ విజ్ఞాన విప్లవ కాలానికి చెందినవారు. ప్రస్తుత కాల సమాజ సిద్ధాంతమునకైన మొదట ప్రయత్నమును ఇతను చేశారు. అతను తన అభిప్రాయములను నైతిక సాపేక్ష వాదం (***Moral Relativism***) ఆధారముగా సూచించుటతో పాటు ప్రకృతి స్థితిపై ఎగువపక్ష నమ్మకముతో అందరికీ వ్యతిరేకముగా అందరూ చేయు యుద్ధమని అంటారు. థామస్ హాబ్స్ ఏప్రిల్ 5, 1588లో మాల్‌మెస్‌బెర్రీ అను చోట ఇంగ్లాండ్ సముద్ర భాగమునకు దగ్గర స్పానిష్ నావికా సైన్యం కనపడిందను వార్త వినిన తల్లికి నెల తక్కువ బిడ్డగా పుట్టారు. తండ్రి ఆ కుటుంబాన్ని వదిలేసిన పిమ్మట

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 125 30-03-2023 19:27:00

తన యొక్క ధనవంతులైన మామగారింట్లో హాబ్స్ పెరిగారు. హాబ్స్ తన పాఠశాల జీవితాన్ని శీఘ్రంగా ప్రారంభించుటతో పాటు పిదప ఆక్స్‌ఫోర్డ్ మెక్తలీన్ కళాశాలలో చేరారు. తన 19వ యేట పట్టా పొందిన తర్వాత కేవండిష్ కుటుంబంతో పరిచయం ఏర్పడి విలియం కేవండిష్‌కు గురువయ్యారు. తాత్విక అంశాలపై హాబ్స్ తక్కువ పరిమాణం మాత్రమే ఆసక్తి చూపిననూ, ఐరోపా ఖండంలో విలియం కేవండిష్‌తో పర్యటనలు చేసిన తరువాత సంప్రదాయాలపై ఆసక్తిని చూపారు. అతను చారిత్రక సంఘటనలు, దేశములు మరియు సామ్రాజ్యముల యొక్క నియమాలను గూర్చి తెలుసుకొనుటతో ఆసక్తి కలిగి యుండిరి. 1629వ సంవత్సరము "తుసిడైడ్స్" యొక్క ఫెలోప్టనీసియన్ యుద్ధ చరిత్ర అను గ్రంథమును అనువదించి ప్రచురించారు.

నిదర్శన వ్యాఖ్య

భయము మరియు నేను కవలలుగా జన్మించాము.

– హాబ్స్

హాబ్స్ యొక్క రచనలలో డి సైవ్ (De Cive) మరియు లెవియతాన్ (Leviathan) మొదలగునవి చాలా ముఖ్యమైనవియగును. హాబ్స్ యొక్క లెవియతాన్ అతని యొక్క చాలా పరిణితి చెందిన మరియు అద్భుతమైన రచనయగును . ఇందు గలీలియెన్ యొక్క భౌతికశాస్త్ర మార్గంలో మానవ మనస్తత్వశాస్త్రమునకు ప్రక్రియను వివరించడానికి ప్రయత్నించుటతోబాటు ప్రస్తుతకాల రాజకీయాలకు పునాది వేశారు. మానవ స్వభావమును గూర్చిన ఉద్దేశము (భావన), సహజస్థితి, సామాజిక ఒప్పందం మరియు సార్వభౌమత్వమును గూర్చిన అభిప్రాయములు మొదలగునవి అతని రాజకీయ తత్వాన్ని అభ్యసించు అందరి కోరికను ఆకర్షించు చున్నది. క్రింద ఇవ్వబడిన అంశాల ద్వారా హాబ్స్ యొక్క ముఖ్య రచనలను అన్వేషించి, అర్థం చేసుకోవడానికి ప్రయత్నాలు జరిగాయి.

మానవ స్వభావము (Human Nature)

పలు సమయములలో హాబ్స్ యొక్క లివియాతన్ రచనలో మానవుని గురించి స్పష్టత, సరళతతో కూడిన సిద్ధాంతాలతో రాజకీయాన్ని అర్థం చేసుకోవడానికి అవసరం ఉన్నట్లుగా ప్రారంభ వాక్యాలు ఉన్నాయి. రాజకీయ పండితులు తరచుగా "హాబ్సియన్" (***Hobbes***ian) అను పదమును ఉపయోగిస్తున్నారు. ఇది మానవునిపై అపనమ్మక భావమును సూచించును, అనగా మానవులు ప్రాథమికంగా సంఘ విద్రోహులు, స్వార్థపరులు, క్రూరమైనవారుగాను మరియు అధికారముపై ఆశ కలవారని సూచించుచున్నది. మానవులు, సమాజము మరియు రాష్ట్రమునకు ముందు నుంచే ఉన్నారనెడి హాబ్స్ యొక్క సందేహములను ఒప్పుకున్న తర్వాతే మానవుడు తన అవసరాలు మరియు కోరికలను మాత్రమే తృప్తిపరచడానికి ప్రయత్నిస్తున్నాడనే వాదనను ఒప్పుకోవాలి.

నిదర్శన వ్యాఖ్య

మానవాళికంతా, సాధారణ మనస్తత్వపరంగా యుండే భావం ఏమిటంటే వారికి అధికారంపై గల ఎడతెగని మరియు శాశ్వత కోరికయే అగును. ఆ కోరిక వారి మరణంతోనే ముగింపునకు వచ్చును.

– హాబ్స్

హాబ్స్ యొక్క మాటల ప్రకారం మానవజాతి తన భావోద్వేగానికి తగ్గట్లు నడుచుకుంటారు. తమ జ్ఞానాన్ని వారు ఎక్కువ సంతోషం మరియు తక్కువ బాధ మొదలగువాటిని పొందడానికే ఉపయోగిస్తారు. మానవుని ఉద్దేశం ఒకసారి తన కోరికను నెరవేర్చుట మరియు ఒక సంఘటనలో మాత్రమేగాక తన భవిష్యత్తు కోరికలను నిరంతరాయంగా నెరవేర్చుట అగును. పలు రకాల ప్రజలు, పలు సంతోష రూపాలను కోరుకున్నను, ప్రజల వద్ద సాధారణంగా గల ఒక కోరిక అధికారమగును. సంతోషము కోరువారు అందరూ తర్కం ఆధారంగా అధికారాన్ని అన్వేషిస్తారని హాబ్స్ చాలా జాగ్రత్తగా సూచిస్తారు. ఈ విధంగా హాబ్స్ మానవుని స్వభావము పూర్తిగా స్వార్థమైనదని, తన గురించి మాత్రమే ఆలోచిస్తారని అభిప్రాయపడతారు.

సహజ స్థితి (State of Nature)

హాబ్స్ తన సహజ స్థితి సిద్ధాంతములో మానవ ప్రవర్తనను అర్థం చేసుకోవడానికి ఊహాత్మక పద్ధతిని

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 126 30-03-2023 19:27:00

అనుసరించారు. సహజ స్థితి అనునది పూర్తి స్వేచ్ఛ మరియు సమానత్వము గల పరిస్థితి అని వాదిస్తారు. వ్యక్తులను నియంత్రించడానికి ఎలాంటి చట్టములేని పూర్తి స్వేచ్ఛలో అన్నింటినిచేయు హక్కు గలదు. అందరు మానవులు రమారమి సమమైన శరీరము మరియు తెలివి కలిగియుండుట పూర్తియైన స్థితియగును. పైగా అలాంటి పరిస్థితిలో అన్నింటినీ చేయు హక్కు అందరూ కలిగియున్నందున, అందరూ తమ హక్కులను ఆచరించుటకు సమమైన జ్ఞానము కలిగియున్నవారుగా ఉండుట వలన, అందరు అందరిచే దాడి చేయబడతారు. కనుక సహజస్థితి అనునది ఒక యుద్ధ పరిస్థితిలాగా ఉన్నది. ప్రాణంతో జీవించుట అనునది మానవులు అధికారమును పొందు ప్రాథమిక ఉద్దేశ్యముగానున్నది. కనుక సహజ స్థితిలో అందరూ తక్కినవారిపై స్థిరమైన భయంతో జీవిస్తున్నారు. ఇందువలన మానవులు సహజంగా సమూహ వ్యతిరేఖంగా అధికారమును పొందువారుగాయున్నారు.

సామాజిక ఒప్పందం (Social Contract)

మానవ స్వభావమును గూర్చిన హాబ్స్ అభిప్రాయములు అతని రాజకీయ సిద్ధాంతములందు తీవ్ర ప్రభావాన్ని చూపియున్నవి. హాబ్స్ మానవుని నిజమైన స్వభావమును తెలుసుకొన్నందున రాజకీయం యొక్క శాస్త్ర సిద్ధాంతముగా సామాజిక ఒప్పందమును ముందుంచారు. సామాజిక ఒప్పందపు ప్రాథమిక అభిప్రాయము చాలా సులభమైనది. మానవుల మధ్య ఏర్పడు ఒప్పందపు ప్రభావమే రాజ్యము. రాజ్యములోని ప్రభుత్వపు అధికార పరిమితి ఒప్పందపు నిర్వచనాలచే విశ్లేషించి తీర్మానం చేయబడుతుంది. 'రాజ్యము' దానిలోని సభ్యుల పరస్పర ఒప్పందం ద్వారా సృష్టింపబడును. ప్రజలు ఏమి ఆశిస్తారో దానిని ప్రభుత్వం ప్రతిఫలిస్తుంది.

నిదర్శన వ్యాఖ్య

ఇతరులు నీకు ప్రతికూలమైన వాటిని చేయుటకు ముందుగానే, నీవు వారికి ప్రతికూలమైన వాటిని చేయుము.

– హాబ్స్

ఇది ప్రస్తుతకాల లౌకిక ప్రభుత్వమును గూర్చిన కొత్త అభిప్రాయముగా ఉండుటతోబాటు, లౌకిక ప్రభుత్వము దైవిక అనుమతితో (వేదాంతము) కొనసాగుచున్నది అనే మధ్యయుగ ఆలోచనకు విరుద్ధమైనది. అలాంటి అభిప్రాయమును రాజవంశీకులు ఈనాటికీ ఉపయోగించుటతోబాటు దైవిక హక్కుల ప్రకారం రాజు పరిపాలిస్తున్నాడు అని వాదన చేయుచున్నారు. అయితే, దీనిని నిరాకరించడంతో బాటు అందుకు విరుద్ధంగా ప్రజలు ఆమోదం ఇచ్చినందుకు తగినట్లుగా ప్రభుత్వము చట్టబద్ధంగా యుద్ధాలను కోరుతున్నది. హాబ్స్ యొక్క సామాజిక ఒప్పంద సిద్ధాంతముల ముఖ్యత్వమేమనిన ప్రభుత్వమును గూర్చిన ఒక తర్క మరియు విజ్ఞాన విశ్లేషణగా అతను నమ్మారు. మానవులు తమ యొక్క హేతువాదం ఆధారంగా కోరికలు మరియు అవసరాలను ఆమోదిస్తారని అతను వాదిస్తారు.

సార్వభౌమత్వం (Sovereignty)

వ్యక్తులకు, రాజుకు మధ్య గల సంబంధము అనునది సంపూర్ణ అధికారంలేని స్థితి మరియు సంపూర్ణ అధికార ఐక్యత మొదలగువాటికి మధ్య కలదు. సంక్షేమ సమాఖ్యలో వ్యక్తి యొక్క ప్రాథమిక అధికారములను తొలగించుటతో పాటు వాటిని రాజు వద్ద కేంద్రీకరణ చేయుట (అప్పగించుట) అవసరమని హాబ్స్ వాదించుచున్నారు. ఇంకో విధంగా చెప్పాలంటే మానవుని అహేతుకతకు తగ్గట్లు శాంతిభద్రతలు కాపాడుటలో కొంచెమైనా అధికారం తగ్గని పూర్తి సార్వభౌముని సృష్టించడానికి హాబ్స్ మద్దతునిచ్చారు. ఒక పూర్తి అధికారాన్ని రూపొందించు సంపూర్ణ అవసరం అతని రాజకీయ ఆలోచనకు కీలకంగా ఏర్పడినది. సార్వభౌముడు ఒకరుగానో లేదా ఒక

- భయం మరియు స్వేచ్ఛ అనునవి స్థిరంగా ఉంటాయి.
- స్వేచ్ఛ మరియు అవసరాలు స్థిరంగా ఉంటాయి
- సమర్పణలో మన నియంత్రణ మరియు స్వేచ్ఛ రెండూ కలిసి ఉంటాయి.
- చట్టం యొక్క నిర్మాణాన్ని బట్టి ఇతర స్వేచ్ఛలు ఉంటాయి.

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 127 30-03-2023 19:27:00

సభగానో ఉండినను, హాబ్స్ వ్యక్తుల సార్వభౌమత్వం గల అధికారాన్ని కోరి ఎంపిక చేస్తారు.

అంచనా (Assessment)

హాబ్స్ యొక్క ముఖ్యత్వము అతని రాజకీయతత్వంలో మాత్రమేగాక అరిస్టాటిల్ ఆలోచనకు వ్యతిరేకంగా అతని యొక్క సహకారం మరియు రాజకీయాన్ని గూర్చిన భౌతిక వాదం అనే భావనలో యున్నది. అతని రచనల ద్వారా లక్ష్యం లేకుండా రాజకీయాలను అర్థం చేసుకొనుట అనునది ప్రారంభమైనదనవచ్చును. అతని రాజకీయ తత్వమే జాన్‌లాక్, జీన్‌జాక్వెస్ రూసో,ఇమ్మానుయేల్ కాంట్ వంటి ఇతర రాజకీయ ఆలోచనాపరులకు ఆధారంగా ఉండినది. వారు సమకాలీన శాస్త్రీయ విధానం ద్వారా రాజకీయాలను అన్వేషించే హాబ్స్ యొక్క సాంప్రదాయాన్ని అనుసరించారు.

7.6 జాన్ లాక్ (John Locke) (1632-1704)



అభ్యసన లక్ష్యాలు

- జాన్‌లాక్ యొక్క రాజకీయ ఆలోచనను అర్థం చేసుకొనుట.
- రాజకీయ సిద్ధాంతము, మానవ స్వభావము, సహజస్థితి, సామాజిక ఒప్పందము మొదలగువాటిని గూర్చిన జాన్‌లాక్ అభిప్రాయములను తెలుసుకొనుట.

జీవితము కాలము (Life and Times)

ఇంగ్లాండ్‌లోని సోమర్‌సెట్ షయరలోగల రింగ్‌టన్ అనుచోట 1632, ఆగష్టు 29న తాత్విక ఉదారవాద పితామహునిగా పిలువబడు జాన్‌లాక్ జన్మించారు. బ్రిస్టల్ దగ్గరలో గల ఫెన్స్‌ఫోర్డ్ అను చోట తన బాల్యాన్ని గడిపారు. ఆరెంజ్ యొక్క యువరాజు విలియమ్స్‌తో లాక్‌కు స్నేహం ఏర్పడింది. 1688లో జరిగిన అద్భుతమైన విప్లవం ఫలితంగా విలియం ఇంగ్లాండ్ పీఠాన్ని అధిరోహించారు. 1689లో మూడవ విలియం, లాక్‌ను అప్పిలేట్ కమిషనర్‌గా చేశారు. అయితే, అననుకూల రాజకీయ పరిస్థితి వలన పదవికి రాజీనామా చేయడంతో పాటు, ఎస్సెక్స్‌లో నివాసం ఏర్పరచుకొనెను. అతను తన ప్రజాజీవితాన్ని 'టీ' బోర్డు కమిషనర్ పదవితో ముగించారు.

లాక్ రచనలు (Works of *Locke*)

సహనానికి సంబంధించిన లేఖ (1689), మానవ అవగాహనలపై వ్యాసం (1690), పౌర ప్రభుత్వం గూర్చిన రెండు పరిశోధనా గ్రంథాలు (1690), సహనానికి సంబంధించిన రెండవ లేఖ (1692), సహనానికి సంబంధించిన మూడవ లేఖ (1692), సహనానికి సంబంధించిన నాలుగవ లేఖ (1693), విద్యకు సంబంధించిన కొన్ని ఆలోచనలు (1693).

ముఖ్య తత్వములు (Central Ideas)

లాక్ యొక్క ముఖ్య తాత్విక ఆలోచనలను క్రింది విధంగా చర్చించవచ్చును.

మానవుని స్వభావమును గూర్చిన భావన (Conception of Human Nature)

హాబ్స్ వలె మానవ స్వభావంపై అపనమ్మకమును లాక్ ప్రతిపాదించలేదు. కారణములను శోధించుటే మానవులకు హేతువాదం ఏర్పడుటకు కారణమగునని గుర్తిస్తున్నారు. వ్యక్తిగత మరియు సమాజ జీవిత ఆధారంగా హేతువాదమును ఒప్పుకొంటున్నారు. మానవులు స్నేహశీలురు, హేతువాదం, నాగరికత, స్థిర మనస్తత్వం మరియు స్వయంప్రతిపత్తి కలిగినవారు. వ్యక్తుల సహజ సమానత్వాన్ని లాక్ అభిప్రాయము

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 128 30-03-2023 19:27:00

సమర్థిస్తుంది. అతనికి సంబంధించినంతవరకు మానవులు సహజంగా స్వేచ్ఛా జీవులు. ఎటువంటి ఎక్కువ మేలైన అధికారం నుండి స్వేచ్ఛగా ఉండగల అంతర్గత ప్రాధాన్యతకు మరియు సహజ మార్గదర్శకత్వాలకు తగినట్లు ప్రవర్తించువారుగా ఉన్నారు. జ్ఞానం, బలము మరియు సామర్థ్యం మొదలగువాటి ఆధారంగా వ్యక్తులు కొద్ది పరిమాణ మార్పులను కలిగియున్నట్లు ఒప్పుకుంటారు. అయితే వైయక్తిక వ్యక్తుల మధ్యగల సారూప్యాలే, భేదాలకు కారణమని వాదిస్తారు. మానవుల ప్రయోజనవాద స్వభావాన్ని లాక్ ముఖ్యంగా ప్రతిబింబిస్తారు. బెంతామ్‌ను అనుసరించి మానవులు ఆనందం మరియు బాధ మొదలగువాటి మధ్య ఒక సమస్థితిని ఏర్పరచడానికి ప్రయత్నిస్తారని లాక్ సూచిస్తారు. 'అనుకూలత' యొక్క ఆధారముగా ఆనందం లేదా ప్రయోజనము రూపొందుచున్నది.

సహజ స్థితి (State of Nature)

లాక్ యొక్క రెండవ పరిశోధన గ్రంథంలో సహజ స్థితిని గూర్చిన ఆలోచనను గమనించవచ్చును. హాబ్స్ యొక్క సహజ స్థితికి భిన్నంగా మానవుని సామాజిక అంతర్గత భావము, క్రమశిక్షణ వలన ప్రశాంతమైన వాతావరణము ఏర్పడుతుందని ఊహిస్తారు. సహజ చట్ట విధుల ప్రకారం అతని సహజ స్థితి సంపూర్ణ స్వేచ్ఛ యొక్క ఆధారమైనది. పరస్పర బలము మరియు అధికార హద్దులచే పరిమితం చేయబడిన సమానత్వమే ఈ కాలపు లక్షణమగును. అతని మాటల ప్రకారం సహజ స్థితి అనునది ఒక ప్రశాంతమైన స్థితి, మంచి కోరిక, ఒకరికొకరు సహాయం చేసుకొనుట మరియు భద్రతయగును. క్లుప్తంగా మానవులపై తన నమ్మకమును సూచిస్తారు.

ప్రకృతి చట్టము (Sate of Nature) అనునది హక్కులు మరియు బాధ్యతలకు ఆధార వనరు. మానవులు ప్రకృతి చట్టము నుండి తమ హక్కులను రూపొందించుకొంటారు. వీటిని గౌరవించి, పరస్పరం అందజేసుకుంటూ పరిరక్షించాలని ప్రకృతి చట్టము ఆశిస్తుంది. సున్నిత కారణంతో భగవంతుడు ఈ సహజ చట్టాన్ని నైతిక చట్టంగా అందించాడని లాక్ అభిప్రాయపడెను. సహజస్థితి అరాజకత్వ స్వర్గము (An Anarchist's Paradise) అను లాక్ భావన సరియే.

అంతిమంగా సహజ స్థితి యొక్క సమానత్వమునకు ముప్పుగా గల మూడు ప్రాథమిక లోపాలను లాక్ గుర్తిస్తారు. మొదటిది చట్టపరమైన నిర్మాణంలేనిదగును. రెండవది జ్ఞానం గల మరియు తటస్థమైన న్యాయం లేకపోవడం. మూడవది నిర్ణయాలను కార్యాచరణ చేయుటకు ఒక పాలనా వ్యవస్థ అవసరం. ఇలాంటివాటి నుండి స్వేచ్ఛను పొందు ఫలితంగా 'రాజ్యం' రూపొందును. లాక్ యొక్క సహజ స్థితి అనునది వాస్తవాలకు విరుద్ధంగాయున్నదను దానిని గుర్తించుకోవాలి. ఏ చారిత్రక సమర్థనలోను మద్దతులేని కల్పిత ఆవరణమిది.

సామాజిక ఒప్పందము (Social Contract)

సమాజంలో ప్రవేశించుటకైన సాధనంగానే సామాజిక ఒప్పందము నిర్మించబడియున్నది. లాక్ అభిప్రాయం ప్రకారం రెండు సామాజిక ఒప్పందాలు ప్రతిపాదించబడినవి. మొదటిది పౌర సమాజమును ఏర్పరచుటకు, రెండవది ప్రభుత్వానికైనది. ఒప్పందమునకు పునాదిగా ఆమోదమును లాక్ అంగీకరిస్తారు. అతనికి సంబంధించినంతవరకు ప్రజా సంక్షేమ సమాఖ్యలో ఎవరి స్వంత ఆమోదం లేక చేర్చలేము. లాక్ రెండు రకాలైన ఆమోదాలు గురించి మాట్లాడుతారు. 1. సహజంగా మార్చుటకు వీలుకాని నియత పద్ధతి లేదా క్రియాత్మక ఆమోదం. 2. మధ్యంతరమైన లేదా అవ్యక్త ఆమోదం. ఇది పాల్గొన్నవారిని నమ్మకము అను స్థితి నుండి కొత్త పద్ధతి (వ్యవస్థ)ను ప్రారంభించుటకు అనుమతిస్తుంది. ఒప్పందమునకు సంబంధించినంతవరకు లాక్ తొలి అంశానికే ప్రాధాన్యత ఇచ్చుట ద్వారా మరల సహజ స్థితికి తిరిగి రాలేమని స్పష్టం చేశారు. లాక్ యొక్క ఒప్పందపు ముఖ్యలక్షణము ఏమనిన వ్యక్తులు సహజ స్థితిలో కలిగియుండిన హక్కులను అప్పగించుట అగును. హక్కులను అప్పగించుట అనునది ఒప్పందాల ఉద్దేశ్యమును విఫలమయ్యేలా చేస్తుంది. ఎందుకనగా రాజ్యము హక్కుల హామీదారుగా మరియు రక్షకుడుగా నిర్మించబడుతుంది.

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 129 30-03-2023 19:27:00

కావున, ఒప్పందము అనునది "స్వేచ్ఛా శాసనము" అనే అర్థం ఇస్తుంది కానీ, బానిసత్వ హక్కుగా ఉండదు. లాక్ యొక్క సామాజిక ఒప్పందం ఒకవేళ దౌర్జన్య (నియంత) పద్ధతిలో పాలన ఉంటే విప్లవం చేయు కోరికకు అధికారమిచ్చును. వ్యక్తుల సహజ హక్కుల రక్షకుడిగా ప్రభుత్వపాత్రను ధృవీకరించు విధముగా ఈ నడవడికలు జతచేయబడినవి. పైగా విప్లవం గూర్చి నిర్ణయాలను శాసనసభకు ఇచ్చుటతోబాటు ఆమోదం మరియు మెజారిటీ విధానంలో లాక్ శ్రద్ధ చూపించారు.

అధికారపు స్వభావం గూర్చిన ప్రశ్నకు లాక్ పరిమిత సార్వభౌమత్వము అను భావనను సూచిస్తారు. పూర్తి సార్వభౌమత్వము అనునది అతని పౌర సమాజ నిర్మాణానికి వ్యతిరేకమైనది. అధికార విభజనకు ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికను ఇవ్వడానికి లాక్ మొహమాటపడలేదు. అతనికి సంబంధించినంతవరకు ప్రభుత్వంలో అధికారములు మూడు అంగాల వద్ద విభజించబడ్డాయి. మొదటిది శాసనసభ అగును. దీనిని ప్రజాసంక్షేమ సమాఖ్య యొక్క మేలైన అధికారము అని సూచిస్తారు. రెండవది న్యాయశాఖ అధికారమును కలిగిన పాలనాశాఖ అగును. మూడవది ప్రభుత్వపు విదేశీ సంబంధాల అధికారములను సూచించు ఫెడరల్ పాలనయగును. ఒకరి చేత మొత్తం అధికారములను కలిగిన పాలకుని గూర్చిన అభిప్రాయమును లాక్ అంగీకరించుటతో పాటు అది అనేక సంఖ్యాకుల ఆమోదపు వ్యక్తీకరణ అగును.

నిదర్శన వ్యాఖ్య

ఆస్తులను రక్షించడం తప్ప ప్రభుత్వానికి వేరే ధ్యేయం లేదు.

– జాన్ లాక్

అంచనా (Assessment)

జాన్ లాక్ తన విజ్ఞాన మనస్తత్వము మరియు హేతుబద్ధ పరిశీలన ద్వారా పాశ్చాత్య రాజకీయ ఆలోచనలో చెప్పుకోదగిన స్థానాన్ని పొందియున్నారు. వ్యక్తిగతవాదిగా, మానసిక బలం ఆధారంగా అతని నమ్మకం ఏమనగా మానవులు తమ తలరాతను తామే తీర్మానించుకుంటారు. వాల్తేరు (***Voltaire***), డిడరాట్ (***Diderot***), రూసో (***Rousseau***) వంటి ఆలోచనాపరులకు మాత్రమేగాక ఫ్రెంచి విప్లవానికి కూడా ప్రేరణ మరియు ఉద్వేగం కలిగించిన మూల ఆధారములుగా అతని రచనలు ఉన్నాయి. ఫారింగ్‌టన్ అభిప్రాయము ప్రకారం ప్రభుత్వమును గూర్చిన లాక్ యొక్క రెండు పరిశోధనా గ్రంథాలు అమెరికా విప్లవానికి పాఠ్యపుస్తకముగా మారింది. ప్రొఫెసర్ లాస్కి ప్రకారం "మనోవ్యాకులతకు వేరే మందులేని కఠిన మనోవిజ్ఞానం మరియు ఆత్మ" అంశాలతో హాబ్స్ రచనలు చేశాడు. ఉదారవాద పౌరులకు మార్గదర్శిగాకంటే నిశిత నిర్వహణకర్తకు హాబ్స్ ఒక పాఠ్యపుస్తకమని 'బర్క్' వ్యాఖ్యానించాడు. స్వేచ్ఛను పొందుటే రాష్ట్ర ముఖ్య సమస్యగా లాక్ చూశారు. దీనిని వ్యక్తుల సంక్షేమం కోసం నిర్వచించడానికి అతను చాలా కష్టపడ్డారు.

7.7 జీన్ జాక్వస్ రూసో (Jean-Jacques Rousseau) (1712–1778)



అభ్యసన లక్ష్యాలు

- జీన్ జాక్వస్ రూసో యొక్క రాజకీయ ఆలోచనను అర్థం చేసుకొనుట.
- మానవ స్వభావము, సాధారణ కోర్కెల సిద్ధాంతము, సార్వభౌమత్వము మరియు సామాజిక ఒప్పంద సిద్ధాంతమును గూర్చిన జీన్ జాక్వస్ రూసో యొక్క అభిప్రాయమును తెలుసుకొనుట.

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 130 30-03-2023 19:27:01

జీవితము – కాలము (Life and Times)

సమకాలీన రాజకీయ వ్యాసరచనలో చాలా ముఖ్యత్వము పొందిన రాజకీయ తత్వజ్ఞానులలో ఒకరైన జీన్ జాక్వస్ రూసో జూలై 28, 1712న జెనీవాలో జన్మించారు. బాగా చితికిపోయిన కుటుంబం నుండి వచ్చిన రూసో ఆలనాపాలనా లేకుండుటచే బాల్యమును కోల్పోయారు. కొన్ని ఉద్యోగ శిక్షణలకు తర్వాత జెనీవాను వదిలి వెళ్ళి యాత్రలు చేయు కోరికతో జీవించారు. యువ వితంతువైన డివారన్స్ మేడం (***Madame de Warens***) సహాయంతో తురిన్‌లో గల మఠంలోనూ, పిదప అన్నెసిలోగల ఒక వేదాంత పాఠశాలలో రూసోకు సాంప్రదాయ విద్య అందించబడింది. ఆ సంస్థల బోధనా పద్ధతుల ఫలితంగా ఏర్పడిన ద్వేషం అతనిని సంప్రదాయ విద్యను విడిచిపెట్టేలా చేసింది. వరుస వైఫల్యాలు వలన (అపజయాల వలన) 1730లో అతనిని లియాన్స్ నగరానికి పంపడానికి డివారన్స్‌అమ్మవారికి తప్పనిసరి పరిస్థితి కలిగింది. ఒక సంవత్సరము అచటయుండిన పిమ్మట మరల 1731లో డివారన్స్ వద్ద ఆశ్రయం పొందారు. 1740 వరకు డివారన్స్ విరాళాలతో అతను జీవించారు. ఆమె యొక్క జ్ఞానకాంతి ప్రభావం ద్వారా, ఆమె విలువైన సహాయం వలన మాన్సియర్ డిమాల్బై (Monsieur de Malby) కుటుంబంలో ఉపాధ్యాయుడుగా రూసో ఉద్యోగంలో చేరాడు. అయినప్పటికీ అతను తన ఉద్యోగాన్ని వదిలి లక్ష్యంలేని ఆత్మగా తన ప్రయాణాన్ని కొనసాగించారు.

1744లో ఫ్రాన్సుకు చేసిన రెండవ ప్రయాణము అతని జీవితంలో గుర్తించదగ్గ మార్పులను ఏర్పరిచింది. సంగీతం, నాటకం, కవిత్వం మరియు ఇతర వాటిలో విజయవంతంకాని పలు పరిశోధనలకు తర్వాత కూడా రూసో తన నిబద్ధత మరియు సానుకూల మానసిక స్థితిని దక్కించుకున్నారు. 1749వ సంవత్సరము అతని జీవితంలో ఒక మలుపును ఏర్పరచింది. డిజోన్ అకాడమీ విజ్ఞానశాస్త్ర మరియు కళల అభివృద్ధి నీతినిజాయితీలను పతనము చెందించియున్నదా లేదా ప్రక్షాళనకు తోడ్పడిందా అను శీర్షిక కలిగిన గొప్ప వ్యాసమునకు బహుమతిని ప్రకటించారు. రూసో తన ఆమోదంతో పిదప వ్రాయునప్పుడు నేను వెంటనే మరొక ప్రపంచమును చూశాను. నేను వేరొక మానవుడిగా మారాను అని అన్నారు. 1750లో ఇతను సమర్పించిన రచనకు మొదటి బహుమతి లభించింది. దానిని తరువాత "కళలు మరియు విజ్ఞానముల యొక్క నైతిక ప్రభావముల వ్యాస వివరణ" అను శీర్షికతో ప్రచురించబడింది.

1754లో జెనీవాకు వెళ్ళిన తరువాత కాథలిక్ అయిన రూసో కాల్వినిస్టిక్ మత విభాగమును స్వీకరించి మరలా పౌరసత్వమును పొందారు. పారిస్‌కు వెళ్ళిన తరువాత అతను 8 సంవత్సరములు తన జీవితమును మాంట్ మొరన్సిస్‌లో డి ఎఫినే అమ్మవారి విద్యార్థిగా గడిపారు. న్యూ హెలోయిస్ (1761), ఎమిలి (1762) సామాజిక ఒప్పందం – (1762) మొదలగు ముఖ్యరచనలను ఈ కాలంలోనే రూసో రచించారు. అతని గ్రంథములకు అధిక ధిక్కరణ రూపొందుటచే వేర్వేరు ప్రాంతాలకు అతను వలస వెళ్లాల్సి వచ్చింది. 1778 జూలై 2న రూసో యొక్క మరణము పెద్ద కుదుపును, తత్వశాస్త్రానికి గొప్ప నష్టంగాను చూడబడినది.

ముఖ్య తత్వములు (Central Ideas)

రాజకీయ తత్వ ప్రపంచములో రూసో ప్రముఖ స్థానాన్ని వహించారు. సామాజిక ఒప్పంద సిద్ధాంతమునకై అతను ముఖ్యంగా పరిచయం చేయబడతారు. తీవ్రమైన సామాజిక ఒప్పంద సిద్ధాంతకర్తయైన రూసో సాధారణ ప్రాధాన్యత ద్వారా రాష్ట్ర (ప్రభుత్వపు) స్వభావమును స్వరూపాన్ని వెల్లడించే ప్రయత్నం చేశారు. సహజస్థితి మరియు సామాజిక ఒప్పందం మొదలగు రెండు అభివృద్ధి స్థితుల ప్రభావమే రాజ్య ఏర్పాటుకు సహజ గుణమవుతుందని సూచిస్తారు.

సహజ స్థితి (State of Nature)

హాబ్స్ వలెగాక రూసో యొక్క అభిప్రాయము ప్రకారం సంతృప్తికర స్వేచ్ఛ, సమానత్వం మరియు సంపూర్ణ మేధావితనం మొదలగువాటి క్లుప్తీకరణే సహజ స్థితి అగును. దానిని అతను చాలా ప్రశాంతమైన మరియు ఆనందకరమైన, అందమైన పరిస్థితిగా గుర్తిస్తారు. సహజస్థితిలో

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 131 30-03-2023 19:27:01

మానవుడు ఏకాంతములో ఆశలులేని స్వతంత్రమైన జీవితమును జీవించారు. ముందు వెనక విరుద్ధమైన జీవితము మరియు అస్పష్ట ప్రసంగము ఉండినను జీవితము అనునది సంతృప్తి, స్వేచ్ఛా స్వాతంత్రం, స్వయంసమృద్ధి మరియు వనరులు మొదలగువాటిచే రూపం పొందుతుంది. చెడు లేకపోవడమే రమ్యమైన ఆనందమునకు దారితీస్తుంది. అతని మాటల ప్రకారం మేలైన ఆనందం కాలము యొక్క కట్టుబాటు పద్ధతులగును.

కాలక్రమేణా నాగరికత మార్పులవలన మానవ జీవితం పలు ఆటంకాలకు లోనయ్యింది. సహజస్థితి కొనసాగుటకు సవాలుగా మారుచున్న శీతోష్ణస్థితి, రుతువులు మరియు మట్టికి సంబంధించిన వృత్తులు చేయుట, వ్యక్తిగత ఆస్తి మొదలగు పలు రకములైన కారకాలను అతను అంగీకరించారు. రూసో యొక్క అభిప్రాయము ప్రకారము మానవుల అభివృద్ధి మరియు అధిక హేతుబద్ధతతో కూడిన విప్లవము అనునది మానవ ఆలోచనా మరియు జీవితమున యుండిన దానికి కొనసాగింపుగా కొత్త మార్పులు వస్తాయి. ఈ వరుస మార్పులే, సమాజ స్థితి యొక్క నిర్మాణాన్ని కదిలించి చూసి అసమానత్వం ఏర్పడుటకు దారి చూపుతుందని గుర్తిస్తున్నారు. వ్యక్తిగత ఆస్తి అను భావన సామాజిక కోణంలో పేద మరియు ధనికులు అను కొత్త విభజనను ఏర్పరిచియుంది. అతని మాటల ప్రకారం మొదటి మానవుడు ఒక చిన్న భూభాగమును కంచె వేసి, తనకుతానే ఇది తనది అని చెప్పుకొన్న దానిని ప్రజలు నమ్ముటను చూశారు. అతనే పౌర సమాజపు నిజమైన స్థాపకుడని చెప్పారు.

ఆ కాలము వరుస యుద్ధాలు, హత్యలు మరియు పేద, ధనిక విభజన మొదలగువాటికి సాక్షిగా ఉండినది. ఈ కొత్త పద్ధతి ఆటవిక రాజ్యంలో కనిపించని సార్వత్రిక చెడును అనుమతించింది. ఇలాంటి మలుపులు కలిగిన సంఘటనల యొక్క అనివార్యమైన స్థితికి ముగింపుగా అసమానత్వం ప్రారంభమై యజమానులు మరియు బానిసలు అను స్థితులను ఏర్పరచినది. రెండు పరికల్పనల ఆధారంగా అనాగరిక చర్యలు ఉందని రూసో వ్యాఖ్యానించారు. మొదటగా ప్రతియొక్కరూ తన స్వీయసంక్షేమం కోసం, స్వీయభద్రత, అవసరం కోసం ముందుకు వెళతారు. రెండవది మరణాన్ని గూర్చిన భయమగును. అతను హేతువాదము మరియు కారణకార్య జ్ఞానము యొక్క రూపమును స్నేహ యొక్క లోతైన స్థితిలో చూశాడు. మానవులు సహజంగా ఆలోచించే సామర్థ్యంలేనివారు అనేది రూసో యొక్క అభిప్రాయమగును. పౌర సమాజము ప్రకృతికి భిన్నమైనదిగాను, మానవుని హేతువాదం యొక్క వ్యక్తీకరణగాను ఉన్నది. ప్రకృతికి మరలుట అను నినాదాన్ని ఇతను నొక్కి చెబుతారు. అతని కోరికయైన ప్రకృతికి మరలుట అనునది కొత్తగా అల్లిన సామాజిక నిర్మాణము కూలిపోవుటను సూచించడానికి సమానం కాదు. అయితే ప్రకృతి చట్టం కోసమైనది. తత్వము మరియు హేతువాదము మానవ జీవితమును ఆకర్షించుటతో పాటు స్వభావాన్ని వెలువరుస్తుందని రూసో చెప్పారు.

సామాజిక ఒప్పందము (Social Contract)

సహజస్థితి యొక్క అందమైన గుణము స్వల్పకాలమే కొనసాగింది. ఆర్థిక పెరుగుదల మరియు సామాజిక పరిణామ అభివృద్ధి మొదలగునవి సంక్లిష్టమైన మానవ వినాశనానికి మాత్రమే దోహదపడింది. పౌర ప్రభుత్వమును ఏర్పరచుట తప్ప మానవులకు వేరే దారిలేదు. అది సామాజిక ఒప్పంద అంశం ద్వారా నెరవేరినది. సామాజిక ఒప్పందపు 6వ అధ్యాయములో "మానవులు ప్రారంభస్థితిలో జీవించుచుండిన నియమాలను అధిగమించిన ఒక స్థితిలో తాము కొనసాగుచున్న పద్ధతిని మార్చుకొనకపోతే మానవజాతే నశించిపోతుందని ఊహిస్తున్నాను" అని రూసో అంటారు. సహజస్థితి యొక్క విజయము వ్యక్తుల స్వార్థముకైన అన్వేషణలో ఒక నిర్దిష్ట స్థితిలో, ఇతరుల బెదిరింపులు ఏర్పరచు అభద్రతతకుమునుపు తమ స్వీయ రక్షణ సామర్థ్య ఆధారంగా తగినంత శక్తిలేనివారిగా (బలహీనంగా) అనుభూతి చెందుతారు. సామాజిక ఒప్పంద ప్రయోజనము అనునది ఒప్పందంలో చేరువరకు వ్యక్తుల నుండి లభించిన రక్షణకైన అవకాశాలను ఏర్పరచుటయగును. తద్వారా రక్షణ (భద్రత)కు సంబంధించిన శక్తిని గూర్చిన ప్రశ్నలే వ్యక్తుల వద్ద గల గందరగోళమగును. అతనికి సంబంధించినంతవరకు మానవులు ఎటువంటి కొత్త శక్తిని ఏర్పరచు సామర్థ్యం లేని వారు. ఇప్పటికే ఉన్నవాటికి మార్గదర్శకత్వము

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 132 30-03-2023 19:27:01

చేసి దిశా నిర్దేశము చేయుట మాత్రమే వారిచే అగును. కనుక ఈ మార్గంలో సమగ్ర విధానమే వారిచే సిఫార్సు చేయబడింది.

నిదర్శన వ్యాఖ్య

మానవుడు స్వేచ్ఛగా జన్మిస్తాడు. అయితే, ఎక్కడ చూసినా బంధించబడియున్నాడు. ఒక మానవుడు తనను ఇతరుల యజమానిగా తలచుచున్నాడు అయినప్పటికీ, ఇతరులకంటే ఎక్కువ బానిసగా నిరంతరం కనిపిస్తాడు.

– రూసో

ఏ రూపంలోయుండినను, ఆమోదంలేని అధికారం అనునది సులభంగా కనబడకుండా పోతుంది అని వదిలేస్తారు. అతని మాట ప్రకారం "ఒప్పందము మరియు ఆమోదంలేని ఒక మానవునిపై మరొక మానవుని అధికారము ఎలాంటి హేతువాద ఆధారం లేనిది" అగును. పౌర ప్రభుత్వము గూర్చిన రూసో యొక్క సమీకరణలు క్రింది విధంగా సంకలనం చేయబడింది

ప్రతి ఒకరు తాను మరియు తన అధికారమును సాధారణ కోరిక అను మేలైన మార్గదర్శకత్వము ద్వారా ఒక సంస్థ సామర్థ్యముగా చేసి, పిదప ప్రతి ఒకటి విభజించ వీలుకాని సంపూర్ణముగా తీసుకొనబడుతుంది. కనుక రాజ్యము అనునది తన సభ్యుల నుండి విభిన్న జీవితము మరియు స్వీయకోరిక (సంకల్పము) కలిగిన ఒక న్యాయవ్యవస్థగా ఏర్పడుతుంది. ప్రభుత్వము అనునది వ్యక్తులను కలిపి ఒకటిగా చేయుట మాత్రమేకాక, అంతర్గత గుర్తింపు పాలన మరియు స్వావలంబన కలిగిన కొత్త సంస్థ అగును అని రూసో చెబుతారు. అన్నింటికీ పైగా రాజ్యము అనునది తనకును సొంత కోరిక కలిగినదని దానిని సాధారణ కోరిక (***Locke, Rousseau***) అను పదముతో సూచిస్తారు. ఏదైనా ప్రత్యేక లేదా నిర్దిష్ట కోరిక ఉంటే, అది సాధారణ కోరిక క్రింద ఉంటుంది.

సహజస్థితిలో అంతరదృష్టిలో ప్రేరేపించబడిన జీవితమునకు బదులుగా న్యాయము మరియు న్యాయ వ్యవస్థలో గల జీవితంలో కొత్త పౌర ప్రభుత్వం ఏర్పడుతుంది. వ్యక్తులు తమ సహజ స్వేచ్ఛ మరియు అన్నింటికైన అపరిమిత హక్కులను కోల్పోయి అందుకు బదులుగా పౌర స్వేచ్ఛ మరియు ఆస్తి హక్కు పొందుచున్నారు. సహజస్థితిలో గల స్వేచ్ఛ తప్పు అనియు, తమ అపరిమిత కోరికలకు అది బానిస అగుతున్నదే తప్ప వేరే ఏమీ కాదని ఖండించుచున్నారు. దీనికి బదులుగా పౌరసమాజముచే ఇవ్వబడు న్యాయమైన స్వేచ్ఛ అనునది వారికి తామే తమ యొక్క యజమానులుగా చేస్తుంది. అతని మాట ప్రకారం చట్టానికి విధేయత చూపించుట అనుదానిని గుర్తించుట మన స్వేచ్ఛయగును. హాబ్స్ మరియు లాక్ వలేగాక, రూసో వ్యక్తుల సార్వభౌమత్వముగల సమాజము వద్ద సమానత్వాన్ని పొందడానికి పూర్తిగా శరణాగతి చెందాలి అని చెబుతారు. వ్యక్తి తన హక్కులను ప్రభుత్వ సంస్థ వద్ద అప్పగించుట వలన స్వేచ్ఛ మరియు అధికారమునకు మధ్య సామరస్యపూర్వక వాతావరణం అభివృద్ధి చెందుతుంది.

సార్వభౌమత్వము (Sovereignty)

మార్చుటకు వీలులేని, విభజించుటకు వీలులేని, సంపూర్ణ మరియు శాశ్వతమైన గుణంగల సార్వభౌమత్వమును గురించి రూసో ముఖ్యంగా చెప్పుచున్నారు. అతనికి సంబంధించినంతవరకు సార్వభౌమత్వమే అందరి కోరికయగును. కొద్దిమంది దగ్గర కార్యనిర్వాహక అధికారాలు ఇచ్చినంత మాత్రాన వారు సార్వభౌమత్వమును మించినవారుకారు. వారు కేవలం ఆకర్షణీయమైన ప్రతినిధులు మాత్రమే. సార్వభౌమత్వమును పూర్తిగానో లేదా కొంత భాగమో ఆ ఏజంట్‌లలో ఒకరికి మార్చటానికి సమాజము ప్రయత్నిస్తే, అది రాజ్యాంగ పునర్నిర్మాణమునకు అవరోధంగా అవుతుంది. రూసో యొక్క ఒప్పందంలో సార్వభౌమత్వ అధికారము కలవారు ఒక భాగమగును. పైగా అతను జనరంజక సార్వభౌమత్వము (***Popular Sovereignty***) అను అభిప్రాయమును గుర్తిస్తారు.

సాధారణ అభిప్రాయము (General Will)

సాధారణ అభిప్రాయము మరియు సమాజము మొదలగునవి ప్రభుత్వమునకు ఒకే మాదిరియైనవి. ప్రజలు తమ అధికారం మరియు పాలన మొదలగువాటిని సాధారణ అభిప్రాయము

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 133 30-03-2023 19:27:01

యొక్క ఆజ్ఞకు కట్టుబడుతారు. సాధారణ కోరిక అనునది వ్యక్తుల కోరికను మించినదగును. పైగా సార్వభౌమత్వము అనునది వ్యవస్థయంతా నిండియుండటంతో పాటు సాధారణ కోరిక తప్ప వేరే వాటితో సరిపోల్చడం లేదు. సమాజంలో సాధారణ కోరిక రేకెత్తించినప్పుడు దానిని ప్రజల సార్వభౌమత్వము మరియు అధిక అధికారాన్ని ప్రజల సార్వభౌమాధికారం అంటారు. రూసో అధికారం యొక్క మార్పు పద్ధతిని నొక్కి చెబుతారు. సామాన్య కోరిక అనునది అందరి కోరికకు సమానమైనది కాదు; ఎందుకంటే మొదటిది సంక్షేమాన్ని; రెండవది బహుళవ్యక్తిగత ప్రయోజనాలను కలిగినదగును. సాధారణ కోరికలను రెండు వాస్తవాలు తీర్మానిస్తాయి. మొదటిది సంక్షేమాన్ని కోరుతుంది. ఇది కోరిక ఉద్దేశాన్ని సూచిస్తుంది రెండవది అందరి దగ్గర నుండి వచ్చినట్లుగాను, అందరికీ తగినట్లుగాను కలదు. ఇది దాని రూపాన్ని ప్రతిపాదిస్తుంది. సాధారణ కోరిక అనునది ప్రతినిధుల గుణములేనిదగును. దీనికి కారణము ప్రతినిధిత్వ సంస్థలు సమాజ కోరికలలో దృష్టి సారించక తమ వ్యక్తిగత ఇష్టాలను (కోరికలను) మెరుగుపరచు వైఖరులను కలిగి ఉంటాయి. నైతిక విలువలు మరియు మంచి మనస్తత్వం మొదలగునవి అందరి కోరికలలో కలిసి సరిపోతుంది. సామాన్య కోరిక అనునది మనస్సాక్షి మరియు స్వాభావిక సంకల్పము అనివార్య వ్యక్తీకరణలుగాను, పైగా అది సరియైన సామాన్య సంక్షేమం సంక్షేమంపై ఆధారపడినదని ప్రపంచ సంక్షేమ ఆధారమైనదని అంగీకరించబడుతుంది.

అంచనా (Assessment)

రూసో యొక్క వ్యక్తిత్వం మరియు అతని రచనలను గూర్చి పలు రకములైన అభిప్రాయములు కలవు. జి.డి.హెచ్ కోల్ అను పండితుడు అతని "సామాజిక ఒప్పందము" గూర్చి వ్యాఖ్యానించునపుడు "ఇప్పటి వరకు గల రాజకీయ తత్వ పాఠ్యపుస్తకాలలో ఇది ఉత్తమమైనది" అంటారు. మార్లే ప్రభువు రూసో యొక్క "తత్వ సైద్ధాంతిక పదకోశం" గూర్చిన తన యొక్క విభిన్నమైన అభిప్రాయమును వెల్లడించునపుడు "రూసో జన్మించకపోయుంటే ప్రపంచం ఇంకా బాగుపడుండేది" అని చెబుతారు. అతను ఏమి చేబుతారంటే రూసో జీవించకపోయుంటే ఫ్రెంచి విప్లవపు మోసమైన అనుభవములను తప్పించి ఉండవచ్చును. ఎందుకంటే అతని అభిప్రాయములు ఈ ఉద్యమానికి ఆధారంగా యుండినది.

అతని తత్వము సామర్థ్యమును నేపథ్యంగా కలిగినది. పెట్టుబడిదారి విధానం అనునది రూసో చేతిలో మోసంగా నడపబడింది. అతను విద్యను జాతీయపరచుటను ఆదరించి వ్యక్తిగత ఆస్తి అను భావమును వ్యతిరేకించారు. పైగా అతని పదకోశంలో సామ్రాజ్యం మరియు అధికార ధోరణిని వర్తింపజేశారు. సామాన్య కోరిక అను సాకుతో అతను అధిక సంఖ్యాకుల దౌర్జన్యాన్ని ఆదరించారు. వీటన్నింటికీ అతీతంగా సమకాలీన రాజకీయ పండితులలో రూసో పూడ్చలేని స్థానానికి అర్హుడగును.

7.8 జాన్ స్టూవర్ట్ మిల్ (John Stuart Mill) (1806-1873)



అభ్యసన లక్ష్యాలు

- జె.ఎస్.మిల్ యొక్క రాజకీయ ఆలోచనను అర్థం చేసుకొనుట.
- ఉపయోగవాదము మరియు స్వేచ్ఛను గూర్చిన విమర్శలను తెలుసుకొనుట.

జీవితము మరియు రచనలు (Life and Works)

1806 మే 20న లండన్ నగరపు పశ్చిమ భాగమున గల బెంటన్‌విల్లే అనుచోట హరియత్‌బరో

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 134 30-03-2023 19:27:01

మరియు జేమ్స్ మిల్ దంపతులకు కుమారుడుగా జె.ఎస్. మిల్ జన్మించారు. స్కాట్‌లాండ్‌కు చెందిన ఇతని తండ్రి ఎడిన్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించారు. ఒక సామాజిక మరియు రాజకీయ ఆలోచనాపరుడిగా జె.ఎస్. మిల్ యొక్క అభివృద్ధిని మూడు నిర్దిష్ట కాలములుగా విభజించవచ్చును. మొదటిది: ఇతని బాల్య అభ్యసనా కాలము. ఈ కాలంలో ఇతను తన తండ్రి జేమ్స్ మిల్ మరియు జెరేమిబెన్‌తాయ్ మొదలగువారి దగ్గర బాల్యమున శిక్షణ పొందారు. రెండవది: 1830 చివరిలో అతని కౌమార వయస్సులో ఎదుర్కొన్న మానసిక పోరాటాల నుండి విముక్తి చెంది, మరింత తీవ్రమైన తాత్విక ధోరణిగా విచ్ఛిన్నం చెంది ప్రత్యేకతను పొందడం మొదలగునవి. ఈ కాలంలోనే అతను మేధోపరమైన మరియు భావోద్వేగ ప్రభావాల పరంగా తన ఆలోచనను వేరు రూపంలో మార్చుకొన్నారు. అతని జీవితపు అంత్యకాలమున తదుపరి 30 సంవత్సరముల సేవలో అతని ముఖ్య రచనలైన తర్కవాదవ్యవస్థ (A System of Logic), రాజకీయ ఆర్థికతత్వపు విధానాలు (Principles of Political Economy), స్వేచ్ఛ (On Liberty), ప్రతినిధిత్వ ప్రభుత్వంపై సమీక్షలు (Considerations on Representative Government) వంటివి ప్రచురించబడినవి.

స్వేచ్ఛ (On Liberty)

1859లో ప్రచురించబడిన స్వేచ్ఛ అను గ్రంథము మిల్‌కు శాశ్వత ఖ్యాతిని తెచ్చిపెట్టింది. ప్రభువుల పాలన నుండి ప్రజాస్వామ్య పాలనకు వ్యవస్థలు మార్పుచెందినది. దానితో లాభములు మరియు నష్టములు కూడా వచ్చినవి. దానికి ముందరి శతాబ్దముల పాలన కంటే సామాజిక అధిక సంఖ్యాకుల ప్రజా పాలన చాలా శక్తివంతంగా క్రమ ప్రజాస్వామ్య పాలనగా ఉండినది. అధిక సంఖ్యాకుల ఆధిపత్యం అనునది రాచరికం కంటే ప్రమాదకరమైనది. చట్టం చేయుట ద్వారా వ్యక్తుల స్వేచ్ఛకు పరిమితులు విధించు సామర్థ్యం కూడా ఉంది. ప్రజాస్వామ్య సమాజంలో సామాజిక ఒత్తిడి మరియు నిరీక్షణ వంటి అనధికారిక పద్ధతులు అన్నింటిని నియంత్రించే విధంగా ఉంది. అభిప్రాయ గుణము మరియు చర్యలను అనుసరించువాటిని దాచగల సామర్థ్యం అలాంటి అధికారములకు ఉంది అని మిల్ తెలుపుచున్నారు. ఇలాంటి పరిస్థితిలో స్వేచ్ఛ అను గ్రంథము వ్రాయబడింది. ఈ రచన యొక్క ఉద్దేశం దాని మొదటి అధ్యాయములో వ్రాయబడిన ఒక సాధారణ సిద్ధాంతాన్ని ఖచ్చితంగా చెబుతుంది. మానవ కులానికి వ్యక్తిగతంగానో లేదా మొత్తంగానో అవసరమైన ఒకే ఉద్దేశం ఏమనగా ఎన్ని స్వతంత్రపు చర్యలైన ఆత్మ రక్షణ కొరకు జోక్యం చేసుకోవచ్చు. (స్వేచ్ఛ XVIII 223) ఈ విధంగా మిల్ యొక్క ఈ ఆచరణాత్మక తత్వశాస్త్రం ప్రాథమికంగా ఉపయోగవాదమగును.

మిల్ తన 'స్వేచ్ఛ' గ్రంథములో అభిప్రాయము, చర్చ, స్వభావము మరియు కార్యాచరణ స్వేచ్ఛకైన పలు ఆధార ఉపాయములను ముందుంచి వాదిస్తారు. అభిప్రాయము మరియు చర్చకైన స్వేచ్ఛను గూర్చి "స్వేచ్ఛ" అను గ్రంథములో రెండవ అధ్యాయములో చర్చించియున్నారు. అందులో భావోద్వేగ వ్యక్తీకరణను నియంత్రించడానికి వ్యతిరేకమైన వాదనలను వివరించారు. స్వేచ్ఛ యొక్క మూడవ అధ్యాయంలో లక్షణ స్వేచ్ఛ (వ్యక్తిత్వం) అనుదానికి సానుకూల వాదనలు రూపొందించారు. మిల్ ప్రకారం వ్యక్తుల స్వీయ స్వభావాల అభివృద్ధిలో బయటి వ్యక్తుల స్వేచ్ఛ కొరకు వాదిస్తారు. అది సమాజానికి మేలు చేస్తుంది అంటారు. మానవుని లక్షణం అనేది యంత్రంవలె ఒక నమూనా ఆధారంగా నిర్మించబడి, ఇచ్చిన పనిని తుల్యముగా చేయు విధంగా ఉన్నదికాదు. అయితే ఒక వృక్షంగా అన్ని భాగములలో తానే పెరిగి అభివృద్ధి చెంది అంతర్గత శక్తుల మనస్తత్వం ప్రకారము అది జీవితము పొందుతుంది (స్వేచ్ఛ XVIII 263). మిల్ యొక్క అభిప్రాయము ప్రకారం అధిక సంఖ్యాకుల సమాజము అనునది స్వీయ అణచివేత గుణము కలిగిన దిగాను, మానవుని శక్తి మరియు సామర్థ్యాన్ని బలహీనపరచునట్లుగాను ఉన్నది. విక్టోరియా సమాజము అనునది గౌరవప్రదమైన ప్రవర్తన వలన క్రైస్తవ క్రమశిక్షణ ఆధారంగా నిర్వహించబడుతుందని సూచించారు. దీనికి బదులుగా మిల్ స్వీయ అభివృద్ధి యొక్క గ్రీకు నమూనాను ప్రోత్సహిస్తారు. వ్యక్తులు తమ జీవనోపాధులను తామే అభివృద్ధిచేసుకొను

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 135 30-03-2023 19:27:02

పరిస్థితులను ఏర్పరచుకొనుట సమాజానికి ముఖ్యమైనది. ఇది పలు రకముల భిన్నత్వాన్ని లక్షణము మరియు సంస్కృతిలో కలియునట్లు చేసి ఉత్పత్తిని ఎక్కువ చేయు యంత్రముగా మారి దేశాన్ని ముందుకు నడిపిస్తుంది. 'స్వేచ్ఛ' అను గ్రంథము మొత్తములో శాసనసభ లేదా ప్రభుత్వ బాధాకరమైన మార్పు నుండి, ఏమార్చగల సామాజిక బాధాకరమైన మార్పు రూపాల నుండి వ్యక్తుల స్వేచ్ఛను కాపాడుటకు ప్రయత్నిస్తారు.

ప్రతినిధిత్వ ప్రభుత్వంపై సమీక్షలు (Considerations on Representative Government)

1861వ సంవత్సరం మిల్ యొక్క రాజకీయ అభిప్రాయములను కలిగిన ప్రతినిధిత్వ ప్రభుత్వంపై సమీక్షలు ప్రచురించబడింది. మిల్ నిబద్ధత కలిగిన ప్రజాస్వామ్యవాది. అయినప్పటికీ అతని రచనలు స్వయంప్రతిపత్తి ప్రభుత్వము గూర్చిన నిరాశలు, సందేహాలు మరియు సమస్యలను వెల్లడిస్తుంది. అతని అభిప్రాయము విరుద్ధమైన భావము కలిగియున్నది. అనగా అధిక సంఖ్యాకులు పాలన చేసినను అల్పసంఖ్యాకుల పాలనే సరిగాయుందని భావిస్తారు. అధిక సంఖ్యాకుల వద్ద అధికారముండిననూ, అల్పసంఖ్యాకుల వద్ద జ్ఞానముందని వాదన చేస్తారు. ఈ రచనలలో మిల్ మంచి ప్రభుత్వమును క్రమబద్ధీకరించుటకు అధిక సంఖ్యాకుల దౌర్జన్యం వలన ఏర్పడు అపాయములను వెల్లడిస్తారు. మొత్తం సమాజం దగ్గర సార్వభౌమత్వంగల ప్రతినిధి పద్ధతి లక్ష్యం ఆధారంగా ఉన్న ఉత్తమ ప్రభుత్వ వ్యవస్థ అగును అని పూర్తిచేస్తారు. ప్రతి పౌరునికి ఎపుడైనా ప్రభుత్వపు సాధారణ ప్రజల సేవలలో నిజంగా పాల్గొనడానికి ఆహ్వానము వస్తుందంటారు.

అంచనా (Assessment)

19వ శతాబ్దంలో విస్తరించిన రాజకీయ ఆలోచన చరిత్రలో జె.ఎస్.మిల్ ముఖ్యపాత్రను వహిస్తారు. అతని రచనలు ప్రభుత్వాన్ని అర్థం చేసుకొనుటకు, పద్ధతిగా నేర్చుకోవడానికి మానవుని లక్షణాల ముఖ్యత్వమును నొక్కి చెబుతోంది. అతను ఓటు హక్కును గూర్చిన స్వీయతత్వాన్ని తానే అభివృద్ధి పరిచారు. శ్వాసించే గాలిలాగా మానవునికి రాజకీయ జంతువుగా ఓటు వేయడం అవసరమైనదని అంటారు. మిల్‌లాగా ఓటు వేయడం గూర్చిన భావనను వేరే ఏ రాజకీయ ఆలోచనాపరుడు నొక్కి చెప్పలేదు. మిల్ ఉపయోగవాద ప్రభావము అతని ఆర్థిక సిద్ధాంతము మరియు ప్రతినిధి ప్రభుత్వము గూర్చిన అభిప్రాయములను ఏర్పరచుటలో ముఖ్యమైనది. ప్రతినిధి ప్రభుత్వములో వ్యక్తి తన సామర్థ్యాన్ని అభివృద్ధి చేయగల స్వేచ్ఛలో జోక్యం ఉండరాదు అంటారు. మిల్ యొక్క ఈ శీర్షికలు ఉత్సుకతను రేకెత్తించు విధంగా యుండటాన్ని ఈ శాఖ యొక్క ఏ ఒక్క విద్యార్థి తోసిపుచ్చలేరు.

మీకు తెలుసా?

- ఉపయోగవాదము అనునది అధిక సంఖ్యాకుల యొక్క అధిక సంతోషమగును.
- జేమ్స్ మిల్ మరియు జెరోమిబెన్‌తాయ్ మొదలగు ఉపయోగవాద ఆలోచనాపరుల మార్గదర్శకత్వము జె.ఎస్.మిల్‌ను తీసుకువచ్చిననూ ఉపయోగవాదము గూర్చిన విభిన్న ఆలోచనలను అతను ఇచ్చారు.

7.9. కార్ల్ మార్క్స్ (Karl Marx) (1818-1883)



11th Std Political Science Telugu Medium Chapter 7.indd 136 30-03-2023 19:27:02

అభ్యసన లక్ష్యాలు

- కార్ల్ మార్క్స్ యొక్క రాజకీయ ఆలోచనను అర్థం చేసుకొనుట.
- కార్ల్ మార్క్స్ ఆలోచన – తర్కవాద పెట్టుబడిదారీ విధానము. మిగులు విలువ సిద్ధాంతము – వర్గపోరాటము మరియు విప్లవం – శ్రామికుల నియంతృత్వం – రాజ్యాన్ని పడగొట్టడంపై కార్ల్ మార్క్స్ ఆలోచన – అంచనా మొదలగువాటిని గురించి తెలుసుకొనుట.

పరిచయము (Introduction)

మనము చూస్తున్న ప్రపంచగతిని మార్చిన కొద్దిమందిలో కార్ల్‌మార్క్స్ ఒకరు. మార్క్స్‌కు సంబంధించినంతవరకు సిద్ధాంతము అనునది మనకు చుట్టూయున్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి మాత్రమేగాక ఒక అడుగు ముందుకు వెళ్ళి ప్రపంచాన్ని మార్చడానికి మద్దతు ఇవ్వాలి. ఇతని రచనలైన కమ్యూనిస్ట్ మేనిఫెస్టో, చరిత్ర యొక్క భౌతికవాద భావన మరియు దాస్ క్యాపిటల్ మొదలగునవి శ్రామికుల స్వీయ విముక్తి అను ఒక లక్ష్యం వైపు సాగిన వివిధ రకాల ఆర్థిక అభిప్రాయాల గరిష్ట పరిస్థితియగును. హెగల్, కామ్టిడి సెయింట్ సైమన్, జె.సి.ఎల్.డి సిస్‌మాండీ, డేవిడ్ రికార్డో, ఛార్లస్ ఫోరియర్ మరియు లూయిస్ బ్లాంక్ వంటి మునుపటి ఆలోచనాపరులనుండి పలు రకాల భావజాల అంశాలను మార్క్స్ పొందారు అనుదానిని తెలుసుకొనుట ముఖ్యమగును.

ఐరోపాలో సమధర్మ సమాజం (సోషలిజం) అభివృద్ధికి 18 మరియు 19వ శతాబ్దం రెండవ భాగము (ద్వితీయార్థం) సాక్షియని చెప్పవచ్చును. ఈ కాలమును రెండు విప్లవాల శతాబ్దం అని తెలుపబడింది. ఫ్రాన్స్ దేశంలో రాజకీయ ఆధారంగా 1789వ సంవత్సరం ఫ్రెంచి విప్లవం ఏర్పడి రాచరికాన్ని పూర్తిగా తొలగించి స్వేచ్ఛ, సమానత్వం మరియు సహోదరత్వము గల గణతంత్ర దేశంగా ప్రకటించబడి ప్రతియొక ఫ్రెంచి మానవుని హక్కులు తెలుపబడినది. ఈ కాలంలో రెండవ ముఖ్య విప్లవంగా ఐరోపాలో దీర్ఘకాలిక ప్రభావాన్ని ఏర్పరిచింది పారిశ్రామిక విప్లవమే (Industrial Revolution). ఈ రెండు సంఘటనలు కార్ల్ మార్క్స్ రచనలపై గొప్ప ప్రభావాన్ని చూపింది.

కార్ల్ మార్క్స్ రచనలు

కమ్యూనిస్ట్ నివేదిక (The Communist Manifesto)

ఇప్పుడున్న సమాజాల చరిత్రలో ఇంతవరకు జరిగినవన్నీ వర్గపోరాటాల చరిత్రయే.

కమ్యూనిస్ట్ నివేదిక (1848) అనునది కార్ల్ మార్క్స్ మరియు ఫ్రెడరిక్ ఏంజల్స్ యొక్క ఉమ్మడి రచనయగును. ఇది 1850వ సంవత్సరానికి ముందు ఐరోపాలోయుండిన సామాజిక, ఆర్థిక మరియు రాచరిక గందరగోళాల ప్రభావాల రచనలగును. ఈ వ్యాసము విప్లవము ద్వారా సామాజిక మార్పును వివరిస్తుంది. పోరాటపు లక్షణము అనునది ఉత్పత్తికి తగ్గట్లు మారుతుందని కమ్యూనిస్ట్ నివేదిక వాదిస్తుంది. కనుక వ్యవసాయ ఉత్పత్తులను ముఖ్య రూపముగా గలిగిన భూస్వామ్య సమాజ పద్ధతిలో వర్గ పోరాటమనునది యజమానులకు శ్రామికులకు మధ్య జరుగునది. వాస్తవానికి పూర్తి సమాజము ఈ విధంగా విభజించబడి పెద్ద శతృత్వ శిబిరాలుగా మారింది. అవి ఒకదానికొకటి నేరుగా వ్యతిరేకించగల రెండు పెద్ద వర్గాలుగా యజమానులు మరియు శ్రామికులుగా మారింది. మార్క్స్ మరియు ఏంజెల్స్ మొదలగువారు సత్యాలకు సాక్ష్యమివ్వడం ఏమంటే ప్రస్తుతం వరకు అన్ని సమాజాలు చరిత్ర వర్గ పోరాటాల చరిత్రయే అగును.

కమ్యూనిస్ట్ నివేదికను పూర్తిచేసే విధంగా రెండు అభిప్రాయాలు దగ్గర దగ్గర ఉంచబడతాయి. ఒకటి శ్రామికులను పాలకవర్గము అను స్థితికి అభివృద్ధి చెందించడం. మరొకటి ప్రజాస్వామ్య యుద్ధములో గెలుపొందడము. మార్క్స్ ఈ రచనలో వ్యక్తిగత ఆస్తి అనుటకు బదులుగా అందరి ఆస్తులను ప్రభుత్వ నియంత్రణలో యుంచుటను కమ్యూనిస్టు లక్ష్యంగా ఉంచుకోవాలని నొక్కి చెప్పారు. మార్క్స్ మరియు

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 137 30-03-2023 19:27:02

ఏంజల్స్ ఈ ప్రపంచాన్ని మార్చలేకపోయిననూ, వారు మన ఆలోచనా తీరును ఖచ్చితంగా మార్పుగావించారని చెప్పవచ్చును. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా మొదలుకొని ట్రాట్స్కీ తెగ వరకు కొద్దిగానో లేదా అధికంగానో వారి భావజాలాన్ని ఉపయోగిస్తున్నాయనుటయే కమ్యూనిస్ట్ నివేదిక యొక్క చారిత్రక ప్రాముఖ్యత.

దాస్ కాపిటల్ (Das Capital)

మార్క్స్ యొక్క గొప్ప రచనయైన దాస్ కాపిటల్ (మూలధనం) 1867లో బెర్లిన్‌లో ప్రచురించినపుడు అది శ్రామిక వర్గాల వేదమని (Bible of the working class) వివరించబడింది. మార్క్స్ యొక్క జీవిత కాలంలో దాని మొదటి భాగం మాత్రమే పూర్తి చేయబడి ప్రచురించబడింది. కార్ల్ మార్క్స్ పూర్తి చేయని రెండవ మరియు మూడవ భాగములు ఏంజల్స్‌చే సంకలనం చేయబడి 1885 మరియు 1894లో ప్రచురించబడింది. మొదటి భాగం మూలధన ఉత్పత్తి గూర్చినదగును. రెండవ భాగం మూలధన పంపిణీ గూర్చినదగును. మూడవ భాగము యజమానుల మొత్త ఉత్పత్తి ప్రక్రియకు సంబంధించినదగును.

గతితార్కిక భౌతికవాదము (Dialectical Materialism)

మాండలిక భౌతికవాదం అనునది కార్ల్‌మార్క్స్ మరియు ఫ్రెడరిక్ మొదలగు వారి భోధనల నుండి వాస్తవంగా పొందిన సైద్ధాంతిక వైఖరియగును. సిద్ధాంతమునకు సంబంధించినంతవరకు గతితార్కిక భౌతికవాదం అనునది విజ్ఞానశాస్త్ర సమస్యలను దర్యాప్తుచేయడానికి సాధారణ ప్రపంచ దృష్టి మరియు దానికైన పద్ధతిని ఇవ్వబడియున్నది. కార్ల్ మార్క్స్ మరియు ఏంజెల్స్ మొదలగువారు సమాజము యొక్క ప్రాథమిక విభాగమును భౌతిక వస్తువుగా చూచుటతో పాటు సమాజ మార్పు అనునది ఎదుటివారి పోరాటం ద్వారానే జరుగుతుందని తెలిపారు. సిద్ధాంతపరంగా భౌతికవాదం అనునది సామాజిక ప్రపంచమును గూర్చినదగును. భౌతిక ప్రపంచము పనిచేయు పరిస్థితిలోనూ వైరుధ్యాలు మరియు మార్పులతో యుండును. సమాజం యొక్క స్థిరమైన కదలిక పని చేయుట వలన ఏర్పడు ఘర్షణలు సమాజ వైరుధ్యాలకు దారి చూపు ఫలితంగా సామాజిక మార్పు ఏర్పడుతుంది. గతితార్కిక భౌతికవాదం అనునది సామాజిక మార్పు ప్రక్రియకు సంబంధించినదగును.

కృత్యము

కార్ల్ మార్క్స్ రచనలు

క్రిటిక్ ఆఫ్ హీగల్
ఫిలాసిఫి ఆఫ్ రైట్
ద హోలీ ఫ్యామిలీ
థీసిస్ ఆన్ ఫ్యూయర్‌బాక్
ద జర్మన్ ఐడియాలజి
ద కమ్యూనిస్ట్ మేనిఫెస్టో
క్రిటిక్ ఆఫ్ ద గోతా ప్రోగ్రాం
దాస్ కాపిటల్

మిగులు విలువ సిద్ధాంతము (Theory of Surplus Value)

మిగులు విలువ సిద్ధాంతము అనునది మూలధనం అను గ్రంథమున ఉన్నదగును . మానవుని కృషి అనునది ఆర్థిక విలువ యొక్క ఆధారమగునని కారల్ మార్క్స్ అభిప్రాయపడుతారు. 'మిగులు విలువ' అను పదము కృషి మరియు శ్రామిక శక్తి యొక్క భేదములను సూచించును. కార్మికుల అధిక శ్రమ వలన లభించు మిగులు విలువ యజమానులకు చేరుతుంది. ఎన్ని పని రోజులు అనునది ముఖ్యం కాదు. పరిశ్రమలో ఒక గంట సేపు పని జరిగినా యజమానులు వారి భాగమైన మిగులు శ్రమను బలవంతంగా బయటికి తీస్తారు. ఇది మిగులు విలువ అగును. యజమానులు తమ కార్మికుల శ్రమ విలువ కంటే తక్కువగా జీతమిస్తారు. అది చాలా సమయాలలో కార్మికులకు జీవనాధారంగా మాత్రమే యున్నది.

వర్గ పోరాటం మరియు విప్లవము (Class Struggle and Revolution)

వర్గస్పృహ మరియు వర్గ పోరాటము మొదలగునవి ఉత్పత్తి సమాజంతో సంబంధాలను

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 138 30-03-2023 19:27:03

కలిగియున్నది. మార్క్స్ వర్గాన్ని ఒక లక్ష్యవాద కారకంగా చూడక నిర్దిష్ట సమాజ స్థితిలో గల మానవునిగా చూస్తారు. వర్గము అను పదము ఆస్తి ఆధారముగా హక్కును గుర్తించును. ఉదాహరణముగా యజమానులు మరియు శ్రామికులు (జీవితం కోసం శ్రమను అమ్మువారు) గుర్తించవచ్చును.

కార్ల్ మార్క్స్ రచనయైన ఫ్రాన్స్ యొక్క వర్గపోరాటము అను గ్రంథము 1848 నుండి 1850 మధ్య కాలంలో వర్గపోరాటపు వాదనలు మరియు విప్లవ ఆవశ్యకతను మదింపు వేస్తుంది. 1848వ సంవత్సరం జరిగిన ఫ్రెంచి విప్లవం ఆధారంగా తమ వర్గ విభజన అభిప్రాయమును కారల్ మార్క్స్ కలిగియుండిరి. ఈ విప్లవ సమయములో యజమానులు మరియు శ్రామికులు మొదలగువారు కలసి ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాడి గణతంత్రరాజ్యమును ప్రకటించుటలో విజయం సాధించారు. ఫిబ్రవరి విప్లవం ద్వారా శ్రామికుల మద్దతుతో పాలనకు వచ్చిన పిమ్మట యజమానులు ఎన్నికల పద్ధతిని తమ చట్టపరమైన పాలన యొక్క హక్కుగా కోరారు. యజమానుల వర్గము శ్రామికుల వర్గాన్ని తమ అన్ని అడ్డంకులను నుండి విముక్తులను చేయడానికి బదులు ఎక్కువగా వారిని పరాయివారుగా చేశారు.

యజమానులు అధికారమునకు వచ్చిన పిమ్మట ప్రభుత్వము మరియు సైన్యాన్ని తమ నియంత్రణలో ఉంచుకొనుటకు ప్రారంభించుటతో పాటు శ్రామికులను అణగదొక్కడానికి ప్రారంభించారు. ఇది ముందరినిని వాస్తవంగా అంతర్యుద్ధంగా మార్చింది. వర్గపోరాటం అనునది విప్లవానికి దారితీస్తుందని, శ్రామికుల నియంతృత్వము మరియు ప్రైవేటు ఉత్పత్తిని రద్దు చేయడం సమధర్మంతో ముగుస్తుందని మార్క్స్ నొక్కి చెబుతారు.

శ్రామికుల నియంతృత్వము (Dictatorship of the Proletariat)

శ్రామికుల నియంతృత్వం అనునది శ్రామిక వర్గం అధికారంలో ఉండుటను గుర్తించుటకు కార్ల్‌మార్క్స్ ఉపయోగించిన వాక్యములగును. మార్క్స్‌కు సంబంధించినంతవరకు అది యజమానుల రాజకీయ పాలనను విసిరివేయడానికి, వర్గరహిత సమాజం ఏర్పడడానికి మధ్యనున్న కాలమగును. మార్క్స్ యొక్క అన్ని రచనల కంటే రాజకీయ చింతనకైన శ్రామికుల నియంతృత్వం అనునది నిజమైన పాలన కోసం చాలా లోతైన ప్రభావాన్ని కలిగియున్నట్లుగా ఉంది.

మొదటి జట్టు అయిన శ్రామిక వర్గం, పారంపర్యమైన పాలకవర్గం (యజమానుల)పై తమ అధికారమును ఏర్పరచిన అన్ని యాజమాన్య ఉత్పత్తి పద్ధతులను రద్దు చేయబడి సమధర్మ ఉత్పత్తి పద్ధతులు ప్రాథమికంగా మారింది. సమధర్మం ఆధారంగా ఉత్పత్తి పద్ధతులను ఏర్పరిచినందువలన సమాజంలో వర్గ సమూహాలు అదృశ్యమై శ్రామికుల నియంతృత్వం వచ్చింది.

ప్రభుత్వ తొలగింపు

సమాజము పలు వర్గాలుగా విభజింపబడి, దాని ఫలితముగా అణగారిన సమూహాలు ఏర్పడి, ప్రభుత్వ (రాజ్య) దోపిడికి సాధనమవుతుంది. ఈ వర్గ విభజన చాలా తీవ్రమై శ్రామికుల నియంతృత్వమునకు దారి చూపును. ప్రభుత్వమును చేజిక్కించుకొనుట ద్వారా శ్రామికుల విజయానికి అవకాశాలు కనిపిస్తున్నాయి. శ్రామికులు ప్రభుత్వ నియంత్రణను తీసుకోవడంతోపాటు ఉత్పత్తి మార్గాలను ప్రభుత్వ ఉత్పత్తి మార్గాలుగా మార్చెదరు. ప్రభుత్వము మరియు ఉత్పత్తిని నియంత్రణలోకి తెచ్చుకున్న తరువాత శ్రామికులు అన్ని వర్గ భేదములను మరియు వర్గ శత్రుత్వముల విభేదములను నాశనం చేస్తారు. దీని ఫలితంగా అంతిమంగా ప్రభుత్వ తొలగింపు జరుగుతుంది.

అంచనా (Assessment)

1852వ సంవత్సరం కార్ల్ మార్క్స్ తమ రచనలను మూడు భాగములుగా సంకలనము చేసియున్నారు.

అ) వర్గములు (శ్రామికులు మరియు యజమానులు) సమాజాల శాశ్వత స్వభావం కాదు.

ఆ) వర్గపోరాటం అనునది శ్రామికుల నియంతృత్వం అనుటకు దారిచూపి అంతిమంగా ఉత్పత్తిని నియంత్రణలోకి తీసుకువస్తుంది.

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 139 30-03-2023 19:27:03

ఇ) శ్రామికుల నియంతృత్వం అనునది వర్గములులేని సమాజమునకు దారిచూపుటతోపాటు సమాజ తేడాలు అదృశ్యమవడం వలన ప్రభుత్వం పడిపోతుంది. (తొలగించడం జరుగుతుంది.)

మానవాళిపై కార్ల్‌మార్క్స్ యొక్క ప్రభావం మానవుని మత ప్రభావంపై మాత్రమే పోల్చనగును. హెచ్చు తక్కువ ప్రపంచపు సగం జనాభా మార్క్స్ యొక్క ప్రభావానికి లోనైనది. అదే సమయంలో మార్క్స్ తాను వ్రాసినన్నింటిని అనుసరించకపోయినప్పటికీ అతని రచనలు చాలా మందిపై ప్రభావం చూపింది. మార్క్స్ సిద్ధాంతాల ప్రభావమునకు లోనైన లెనిన్, స్టాలిన్, మావో వంటి నాయకులు రష్యా, చైనా, క్యూబా, వియత్నాం వంటి దేశాలలో మార్పులను తీసుకురావడానికి ప్రయత్నించి విజయం సాధించారు. ప్రస్తుతకాలంలో అనేక మునుపటి కమ్యూనిస్టు దేశాలు ప్రజాస్వామ్య గుణం కలిగినవిగా మారియుంది. అయినప్పటికీ వర్గ వైవిధ్యాలు ప్రతి సంవత్సరం ఎక్కువవడాన్ని ఈ సమాజము చూస్తూ ఉంది. కనుక, సమాజములో పెట్టుబడిదారులు మరియు దోపిడి మొదలగునవి ఉన్నంతవరకు మార్క్స్ అభిప్రాయములను పట్టించుకొనక లేదా మరవడానికి వీలుకాదని చెప్పవచ్చును.

మీకు తెలుసా?

మార్క్సిజంపై సమకాలీన చర్చల యొక్క ప్రధాన సిద్ధాంతాలు సమకాలీన సమాజంలో ఉద్భవిస్తున్న కొన్ని ప్రధాన విభజనలను గుర్తిస్తాయి. ఈ రకమైన చర్చలు నియోమార్క్సిజం (Neo-Marxism) పెరగడానికి దారి తీస్తాయి.

పదకోశము

యజమానులు (Bourgeoisie): సమాజములోని మెజారిటీ వనరులు మరియు ఉత్పత్తి పద్ధతులను సొంతం చేసుకున్న బూర్జువా వర్గము అగును.

వర్గరహిత సమాజము (Classless Society): నిజమైన కమ్యూనిజం (ప్రజా ఆస్తి) ఏర్పడునపుడు ఎదురుచూచు సామాజిక అమరిక ఆధార పరిస్థితియగును.

గతితార్కిక (Dialectic): స్థిరమైన వైరుధ్యాలు మరియు వాటి పరిష్కారాలను గూర్చిన ప్రశ్నలగును.

శ్రామికుల నియంతృత్వం (Dictatorship of the Proletariat): మార్క్సిజవాదం ప్రకారం తమ శ్రమ నుంచి మాత్రమే ఆదాయము సంపాదించదగిన పరిశ్రమ, కార్మికులు కలిగిన ఆర్థిక మరియు సమాజ తరగతుల పాలన శ్రామికుల నియంతృత్వమగును. ఈ శ్రామికుల పాలన యజమానుల తొలగింపుకు కమ్యూనిజాన్ని స్థాపించుటకు మధ్యనున్న కాలమగును.

జ్ఞానోదయం (Enlightenment): ఇది 17వ శతాబ్దపు ద్వితీయార్ధము మరియు 18వ శతాబ్దంలో ఉండిన ఒక ఐరోపా యొక్క తెలివైన సంస్థయగును. ఇది సంప్రదాయముల కంటే హేతువాదము మరియు వ్యక్తిత్వాన్ని నొక్కిచెప్పింది.

సామాన్య కోరిక (General Will): రాజకీయ సిద్ధాంతములో సామాన్య సంక్షేమము లేదా సాధారణ ప్రయోజనానికైన ఉద్ధేశాలకు సంబంధించిన కోరికలను మొత్తముగా కలిగినదియగును.

గొప్ప విప్లవం (Glorious Revolution): 1688 -89లో జరిగిన సంఘటనల వలన రెండవ జేమ్స్ రాజు రాజీనామా చేయాల్సి వచ్చింది. రాజు యొక్క కుమార్తె అయిన రెండవ మేరి మరియు ఆమె భర్త ఆరెంజ్ యువరాజు మరియు నెదర్లాండ్ యొక్క ప్రధాన అధికారియైన మూడవ విలియం మొదలగువారు సింహాసనమెక్కిరి.

వైయక్తికవాదము (Individualism): మొత్తం లేదా ప్రభుత్వ నియంత్రణకు బదులుగా వ్యక్తుల ఆచరణ స్వేచ్ఛకు అనుకూలమైన ఒక సామాజిక సిద్ధాంతము.

అధిక సంఖ్యాకుల ప్రభుత్వం (Majoritarianism): అధిక సంఖ్యాకుల పాలనను మోసే ఒక ప్రజాస్వామ్య రూపము.

రాజకీయ ఆర్థికశాస్త్రం (Political Economy): ఇది వ్యక్తి, సమాజము, సంత (మార్కెట్లు) మరియు

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 140 30-03-2023 19:27:03

రాష్ట్రాల మధ్య సంబంధాన్ని అధ్యయనం చేస్తున్న సాంఘికశాస్త్ర విభాగమగును.

శ్రామికులు (Proletariat): మొత్తం శ్రమించే వర్గ ప్రజలను సూచించును.

హేతువాదము (Rationality): ఒకరి కార్యకారణ జ్ఞానము లేదా తర్కము ఆధారంగా గల ప్రామాణికమగును.

సంస్కరణ (Reformation): ఇది 16వ శతాబ్దం నాటికి ఉద్యమగును. రోమన్ సభలో ఉండిన ఉల్లంఘనలను సంస్కరించి పిదప సంస్కరణ చర్చలు ఏర్పాటు చేయబడినవి.

శృంగారవాదము (Romanticism): ఇది 16వ శతాబ్దంలో ద్వితీయ మార్గములో ఏర్పడిన కళ మరియు సాహిత్య ఉద్యమమగును. ఇది ప్రేరణ, అంతర్‌దృష్టి మరియు వ్యక్తుల ప్రాధాన్యతను నొక్కి చెబుతుంది.

సహజ స్థితి (State of Nature): రాజకీయ సిద్ధాంతంలో ఒక రాజకీయ సంస్థ ఏర్పడడానికి ముందో లేదా లేని స్థితిలోనో ఉండిన నిజమైన (వాస్తవిక) లేదా సందేహమైన ప్రజల స్థితులను సూచించును.

పాలనా కళ (Statecraft): రాష్ట్ర (ప్రభుత్వ) వ్యవహారములను సమర్థవంతంగా నిర్వహణ చేయడం, రాజనీతిజ్ఞత.

ధనవంతుల పాలన (Timocracy): పదవి వహించుటకు ఆస్తులను ఆదరణతో యుంచుకోవడాన్ని అవసరమయ్యే విధంగా చేయు ప్రభుత్వ రూపం.

మూల్యాంకనము

I. సరియైన సమాధానాలను ఎన్నుకొని వ్రాయుము.

1. "రిపబ్లిక్" అనే పుస్తకం రాసిన తత్వవేత్త పేరు?

అ) మార్క్స్ ఆ) అరిస్టాటిల్

ఇ) ప్లేటో ఈ) సెయింట్ థామస్ అక్వినాస్

2. ఎవరి అసలు పేరు అరిస్టోక్లస్?

అ) సోక్రటీస్ ఆ) ప్లాటో ఇ) అరిస్టాటిల్ ఈ) జెనోఫోన్

3. రాజకీయశాస్త్ర పితామహుడు అని ఎవరిని అంటారు?

అ) సోక్రటీస్ ఆ) ప్లాటో ఇ) అరిస్టాటిల్ ఈ) జెనోఫోన్

4. డాక్టర్ ఆఫ్ ది చర్చ్ అని ఎవరిని పిలుస్తారు?

అ) సెయింట్ థామస్ అక్వినాస్ ఆ) ప్లాటో

ఇ) అరిస్టాటిల్ ఈ) జెనోఫోన్

5. 'డిస్కోర్సస్ ఆన్ లివీ' రచయిత ఎవరు?

అ) సెయింట్ థామస్ అక్వినాస్ ఆ) మాకియవెల్లి ఇ) అరిస్టాటిల్ ఈ) జెనోఫోన్

6. తాత్విక ఉదారవాద పితామహుడు ఎవరు?

అ) సెయింట్ థామస్ అక్వినాస్ ఆ) మాకియవెల్లి

ఇ) మార్క్స్ ఈ) జాన్ లాక్

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 141 30-03-2023 19:27:03

7. 'ప్రిన్సిపల్స్ ఆఫ్ పొలిటికల్ ఎకానమీ' రచయిత ఎవరు?

అ) సెయింట్ థామస్ అక్వినాస్ ఆ) థామస్ హాబ్స్

ఇ) జాన్ స్టూవర్ట్ మిల్ ఈ) ప్లాటో

8. ఏ గ్రంథాన్ని 'కార్మికవర్గం యొక్క బైబిల్' అని పిలుస్తారు?

అ) రాజకీయ ఆర్థిక వ్యవస్థ సూత్రాలు ఆ) దాస్ క్యాపిటల్

ఇ) మిగులు విలువ సిద్ధాంతము ఈ) ఫ్రాన్స్ వర్గపోరాటం

9. శ్రామికుల నియంతృత్వం అనే ఆలోచనను ఎవరు ప్రకటించారు?

అ) మార్క్స్ ఆ) సెయింట్ థామస్ అక్వినాస్

ఇ) థామస్ హాబ్స్ ఈ) జాన్ స్టూవర్ట్ మిల్

II. క్రింది ప్రశ్నలకు సూక్ష్మంగా జవాబులు ఇవ్వండి.

1. రాజనీతిజ్ఞుడు (ద స్టేట్స్‌మ్యాన్) పుస్తకాన్ని ఎవరు, ఎప్పుడు వ్రాశారు?

2. ప్లాటో ప్రకారం ఆదర్శ రాజ్యాన్ని ఎవరు పరిపాలిస్తారు?

3. థామస్ అక్వినాస్ గుంపుగా జీవించెడి జంతువుల యొక్క ఏ లక్షణాల గురించి వ్రాశాడు?

III. క్రింది ప్రశ్నలకు క్లుప్తంగా జవాబులిమ్ము.

1. ప్లాటో యొక్క న్యాయం గురించి గమనిక వ్రాయండి.

2. అరిస్టాటిల్ ప్రభుత్వాలను ఎలా వర్గీకరించారు?

3. సెయింట్ థామస్ అక్వినాస్ జీవితము మరియు రచనలపై గమనిక వ్రాయండి.

4. మాకియవెల్లి రాజకీయాలను మరియు నైతికతను ఎలా వేరు చేస్తారు?

5. మాకియవెల్లి యొక్క స్టేట్‌క్రాఫ్ట్ (పాలనా కళ)పై చిన్న గమనిక వ్రాయండి.

6. హబ్స్ సహజస్థితిని అంచనా వేయండి.

IV. క్రింది ప్రశ్నలకు వివరముగా జవాబులిమ్ము.

1. విద్య, ప్రజాస్వామ్యము మరియు రాజ్యాంగంపై ప్లాటో రచనలను విశ్లేషించండి.

2. రాజ్య పనితీరు మరియు వర్గీకరణపై అరిస్టాటిల్ అభిప్రాయం వ్రాయండి.

3. మాకియవెల్లి పుస్తకం ఆధారంగా మానవ స్వభావాన్ని వివరంగా అంచనా వేయండి.

4. జాన్ లాక్ ప్రకృతి స్థితి మరియు సామాజిక కాంట్రాక్టు సిద్ధాంతంపై వివరణాత్మక గమనిక వ్రాయండి.

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 142 30-03-2023 19:27:03

పరిశీలనా గ్రంథాలు

1. Barker, E, Political Thought of Plato and Aristotle, Methuen & Co., London, 1905.
2. Vivian Boland OP (2007) 'St. Thomas Aquinas', London: Bloomsbury Publishing.
3. Western Political Thought, Dr.O.P.Gauba, MacMillan Publishers India Limited,Delhi,2011.
4. From Plato to Marx, Amal Kumar Mukhopadhyay, K.P. Bagchi & company, Calcutta, 2014.
5. Locke, John. The Second Treatise on Civil Government. Amherst, N.Y: Prometheus Books, 1986.



అంతర్జాల కృత్యము

రాజకీయ ఆలోచనలు

ఈ కృత్యం ద్వారా రాజకీయ తత్వవేత్తలు మరియు వారి రచనలను గురించి తెలుసుకోవచ్చును.



గొప్ప తత్వజ్ఞానులు:

విధానము:

సోపానము 1 URL లేదా QR సంకేతం ద్వారా గ్రేట్ థింకర్స్ పేజీ ఓపెన్ చేసి కుడివైపు పైన వెదకండి.

సోపానము 2 ఏదేని పేజీలో ఒక పేరుపై క్లిక్ చేయుము.

సోపానము 3 బయోగ్రఫీ బటన్‌పై క్లిక్ చేసి, తత్వజ్ఞానుల వివరాలను తెలుసుకోవచ్చును.

సోపానము 4 అలాగే తర్వాతి పేర్లపై క్లిక్ చేస్తూ తత్వవేత్తల జీవిత విశేషాలు, రచనలు, వ్యాఖ్యానాలు మొదలగువాటిని గ్రహించవచ్చును.

GREAT THINKERS URL:

http://thegreatthinkers.org/plato/biography/

G90XH

*చిత్రాలు సూచనకు మాత్రమే.

11th Std Political Science Telugu Medium Chapter 7.indd 143 30-03-2023 19:27:04

అధ్యాయము
8

రాజకీయ భావజాలములు – భాగం I
(Political Ideologies – Part I)



పరిచయం

రాజకీయ భావజాలం, సమాజం మరియు ఆర్థిక వ్యవస్థతో వ్యవహరించు అంతర సంబంధిత ఆలోచనలను సూచిస్తుంది. రాజకీయశాస్త్రములో రాజకీయ భావజాలం చాలా ముఖ్యమైనది. ఇది రాజకీయశాస్త్రము యొక్క ఆత్మ మరియు హృదయముగా పరిగణించబడుతుంది. ఇవి స్వభావం మరియు మూలం. రాజ్యం మరియు సమాజం మధ్య సంబంధం, ప్రభుత్వ రూపాలు, రాజ్య అధికారం యొక్క ఆధారం మరియు రాజ్య చర్యల రంగానికి సంబంధించినవి. మన పాఠ్యాంశములో అనేక భావజాలములు కలవు.



అభ్యసన లక్ష్యాలు

- ప్రతికూల ఉదారవాదం, అనుకూల ఉదారవాదం మరియు నూతన ఉదారవాదం మొదలగువాటి అర్థము (భావము) మరియు లక్షణాలను అర్థం చేసుకొనుట.
- ఉదారవాద ఆలోచనాపరులను, నాయకులను గుర్తించుట.
- కారల్ మార్క్స్ కాలమునకు తర్వాత వచ్చిన కమ్యూనిజ ఆలోచనాపరుల అభిప్రాయములను తెలుసుకొనుట.
- సామ్యవాదములోని ఉప విభాగాల సారాంశమును తెలుసుకొని కమ్యూనిజంతో పోల్చుట.
- జాతీయవాదం యొక్క అర్థము, పుట్టుక, విధానాలు (సిద్ధాంతాలు) దేశీయ, మరియు విదేశీయ సవాళ్ళను తెలుసుకొనుట.
- భారతీయ జాతీయవాదము ఏర్పడడానికి గల కారణములను పరిశీలించుట.
- ఫాసిజం యొక్క పుట్టుక, అర్థము మరియు ప్రాథమిక లక్షణాలను గూర్చి తెలుసుకొనుట.
- నాజిసం యొక్క పుట్టుక, అర్థము మరియు ప్రాథమిక లక్షణాలను గూర్చి తెలుసుకొనుట.

8.1. ఉదారవాదము (Liberalism)

ఉదారవాదం నవీన రాజకీయ సిద్ధాంతపు ముఖ్య విధానంగా ఉన్నది. ఇది 17వ శతాబ్దంలో ప్రారంభమైనది. సమకాలీన ప్రపంచంలో పలు ప్రపంచ దేశాలు ఉదారవాదాన్ని అనుసరిస్తున్నాయి. లాటిన్ భాషలో లిబర్ "Liber" అనగా స్వేచ్ఛ అని అర్థము. ఉదారవాదపు ఆంగ్ల పదమైన (Liberalism) లాటిన్ పదం నుండి వచ్చినది. 19వ శతాబ్దంలో స్పెయిన్ దేశంలో రాజకీయ వ్యవస్థకు మద్దతు ఇచ్చేవారు ఈ పదాన్ని వాడారు. పాశ్చాత్య దేశాలైన అమెరికా, ఇంగ్లాండ్, కెనడా, జర్మనీ మొదలగు దేశాలు ఉదారవాదాన్ని రాజకీయంగానూ, ఆర్థికంగానూ అనుసరిస్తున్నాయి.

ఉదారవాదం చరిత్రలో మూడు రకములుగా కనబడుచున్నది. మొదటిగా 1930వ సంవత్సరం వరకు ఇది ప్రతికూల ఉదారవాదం అని పిలవబడింది. రెండవదిగా ప్రపంచ ఆర్థిక మందస్థితికి పిదప అనుకూల ఉదారవాదం అని పిలవబడింది. మూడవదిగా 1970ల తర్వాత ఇది సమకాలీన ఉదారవాద సిద్ధాంతము అని పిలువబడుచున్నది.

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 144 01-02-2023 10:00:32

అ) ప్రతికూల ఉదారవాదము (Negative liberalism)

ప్రతికూల ఉదారవాదం పారంపర్య ఉదారవాదము, (Laissz faire) (ఫ్రెంచ్ భాషలో) అని పిలువబడుచున్నది. జాన్‌లాక్ అను రాజకీయ ఆలోచనాపరుడు "పౌర ప్రభుత్వపు రెండు ఒప్పందములు" అను తన గ్రంథములో ప్రతికూల ఉదారవాదమును గూర్చి చెప్పారు.


TWO
TREATISES
OF
Government:
In the former,
The falſe Principles, and Foundation
OF
Sir ROBERT FILMER,
And his FOLLOWERS,
ARE
Detected and Diverthrown.
The latter is an
ESSAY
CONCERNING THE
True Original, Extent, and End
OF
Civil Government.
LONDON,
Printed for Awnham Churchil, at the Black
Swan in Ave-Mary-Lane, by Amen-
Corner, 1690.



జాన్‌లాక్ పారంపర్య ఉదారవాదము యొక్క పితామహుడు జీవితము, స్వేచ్ఛ, ఆస్తులలో సమానహక్కు.

థామస్ పెయిన్, మాంటెస్క్యూ, జెరిమిచెంతమ్ మొదలగువారు ప్రతికూల ఉదారవాదమును ఆదరించారు. ఆర్థిక పాలనలో ఆడమ్‌స్మిత్ దేశముల సంపదను గూర్చిన ఒక పరిశీలన అను గ్రంథమున ప్రతికూల ఉదారవాదమును ఆదరించారు.

ప్రతికూల ఉదారవాదపు సారాంశము

ప్రతికూల ఉదారవాదము మానవులను హేతువాదముగల, నైపుణ్యం గల, స్వేచ్ఛతో కూడిన లక్షణములు కలిగినవారు అని చెబుతుంది. మానవులందరూ సమానమైనవారు. ప్రతి మనిషి తన అవసరాలను తెలుసుకొనియున్నాడు. సమాజము అనునది వ్యక్తుల సమూహము అగును. మానవుల జీవితములో జోక్యం చేసుకోవడానికి రాజ్యమునకు, ఇది లేనిచో మానవులు తమ స్వేచ్ఛను పూర్తిగా అనుభవించలేరు. సమాజమునకు అధికారం లేదు. రాజ్యము ఒక ఆవశ్యకమైన చెడు అగును. శాంతిభద్రతలను కాపాడుటకు రాజ్యము అవసరమవుతుంది.

రాజ్యము ఒక ప్రతికూల రాజ్యము అగును. ఎందుకనగా పురోగతి ప్రాజెక్టులను (అంశాలను) అది తీసుకురాకూడదు. రాజ్యమును Laissz faire రాజ్యము అని పిలుస్తాము. ఫ్రెంచి భాషలో దీని అర్థము 'ఒంటరిగా విడిచిపెట్టు' అగును. అనగా రాజ్యము మానవుని స్వేచ్ఛగా వదిలివేయవలెను. అతని చర్యలను నియంత్రించరాదు. శాంతిభద్రతలను కాపాడుట మరియు చట్టపరంగా చేయబడిన ఒప్పందాలను అమలు చేయుట ప్రభుత్వ విధులగును.

కృత్యము

1991 ఆర్థిక సంస్కరణల ఏర్పాటు తరువాత ఉదారవాద భావనలో భారతదేశ స్థానము ఏమి?



ఆర్థికముగా ప్రతికూల ఉదారవాదము డిమాండ్ మరియు సప్లై ఆధారంగా పని చేయును. మార్కెట్ చర్యలను ప్రభుత్వం నియంత్రించరాదు. రాజ్యము అనునది క్రికెట్ ఆటలో అంపైర్ లాంటిది. ఆటలో అంపైర్ పాల్గొనరు, ఆటగాళ్ళు నిబంధనలకు లోబడి ఆడుతున్నారా అని పర్యవేక్షిస్తారు. ఆ విధముగా రాజ్యము మార్కెట్‌ను పర్యవేక్షించాలి, మార్కెట్ చర్యలలో జోక్యం చేసుకోరాదు.

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 145 01-02-2023 10:00:33

ప్రతికూల ఉదారవాదం సహజ హక్కుల సిద్ధాంతమునకు మద్దతు తెలుపును. ప్రకృతిమాత మానవులను సృష్టించి, అతని అభ్యున్నతి కొరకు హక్కులను నొసంగియున్నది. ఈ సహజ హక్కులను హరించు అధికారము రాజ్యమునకు లేదు. మూడు సహజ హక్కులు మానవునికి అత్యవసరమగును. అవి: (1) జీవన హక్కు (2) స్వేచ్ఛా హక్కు (3) ఆస్తి హక్కు. ఆస్తి హక్కు ప్రతికూల ఉదారవాదం యొక్క ముఖ్యమైన హక్కు అగును. ఆస్తులను కొనడానికి, అమ్మడానికి, అనుభవించడానికి మానవునికి గల హక్కును రాజ్యము నియంత్రించరాదు.

ఆ) అనుకూల ఉదారవాదము

20వ శతాబ్దంలో ప్రతికూల ఉదారవాదము, అనుకూల ఉదారవాదముగా మార్చబడినది. ప్రతికూల ఉదారవాదం పాశ్చాత్య దేశాల సంపదను (వనరులను) పెంపొందించింది. అయితే సాధారణ ప్రజలకు తీవ్ర కష్టాలను ఇచ్చింది. ప్రజల మధ్య హెచ్చుతగ్గులు, నగరములలో పెరిగిన మురికివాడలు, శ్రామిక దోపిడి వంటి కష్టాలు ప్రజలను ఇబ్బంది పెట్టినవి. జాన్ రస్కిన్ వంటి మానవత్వ ఆలోచనాపరులు ప్రతికూల ఉదారవాదమును విమర్శించిరి.

రెండు కారకాల వలన ప్రతికూల ఉదారవాదము అనుకూల ఉదారవాదముగా మారినది. అవి: 1) ప్రజాస్వామ్య పాలన మరియు 2) మార్క్సిజం. 19వ శతాబ్దంలో ప్రజాస్వామ్యము పాశ్చాత్య దేశాలలో వ్యాపించింది తద్వారా ప్రజలకు ఓటు హక్కు ఇవ్వబడింది. ప్రజలు ప్రతికూల ఉదారవాద సిద్ధాంతమును మార్చాలని పట్టుబట్టారు. పైగా విప్లవ ఆలోచనాపరుడు కారల్ మార్క్స్ తన కమ్యూనిజాన్ని గూర్చిన ఆలోచనను తెలియజేసిరి. మార్క్సిజం, మరియు ప్రజాస్వామ్యం ఇచ్చిన ఒత్తిడి వలన ప్రతికూల ఉదారవాద సిద్ధాంతము అనుకూల ఉదారవాద సిద్ధాంతంగా మారినది.

ప్రపంచ ఆర్థిక మాంద్యము పాశ్చాత్య దేశాలను 1928 నుండి బాధించుచున్నది. అమెరికా అధ్యక్షుడైన ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ ఆర్థిక మాంద్యము నుండి అమెరికాను కాపాడుటకు "New deal" అని పిలవబడు కొత్త ఒప్పందాన్ని అమలు చేశారు. అతని ఆర్థిక సలహాదారుడైన కీన్ (Keyne) అనుకూల ఉదారవాదాన్ని అమలు చేయుటకు సలహా ఇచ్చారు. T.H. గ్రీన్, హరాల్డ్ లాస్కి, హోబ్‌హౌస్ మొదలగువారు అనుకూల ఉదారవాద సిద్ధాంతాన్ని సమర్థించారు.



అనుకూల ఉదారవాద సిద్ధాంతము సంక్షేమ రాజ్యమును కొత్త ఆలోచనను ఏర్పరచింది. రాజ్యము ప్రజలకు మంచి చేయడానికైన ఒక సాధనము. ప్రజలకు సేవ చేయడమే ప్రభుత్వాల ముఖ్య విధి. విద్యాలయాలు, పరిశ్రమలు, ఆసుపత్రులు ప్రాథమిక మౌలిక సదుపాయాలు మొదలగువాటిని సమకూర్చుట ప్రభుత్వ ముఖ్య విధియగును. రాజ్యము అనునది సమాజ ప్రజాస్వామ్య ప్రభుత్వం అగును. అనుకూల (సానుకూల) ఉదారవాదం, సమాజ సంక్షేమానికి, ప్రజాస్వామ్యానికి ముఖ్యత్వమిస్తుంది.

మీకు తెలుసా?

ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ చాలా కాలము అమెరికా అధ్యక్షుడిగా ఉండిరి. ఇతను అమెరికా అభివృద్ధి కొరకు అద్భుతంగా పని చేశారు. ఆర్థిక మాంద్యము నుండి తన కొత్త ఒప్పంద ప్రణాళిక (న్యూడీల్) ద్వారా అమెరికాను తీర్చిదిద్దారు. కోట్లాది మంది ప్రజలు ఈ నాటికీ అతనిచే ప్రోత్సహించబడుచున్నారు. అతను పోలియో వ్యాధిచే తీవ్రంగా బాధపడ్డారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలలో 1932వ సంవత్సరం పోటీ చేసి గెలుపొందారు. ప్రజల మధ్య ఓట్లను పొందడానికి అతను ఉత్తేజంతో (భావోద్వేగంగా) మాట్లాడారు. "చక్రాల కుర్చీలో వచ్చే నేను మరలా అమెరికాను అభివృద్ధి అను చక్రములో ఉంచుతాను" అన్నారు. జీవితంలో కష్టాలను అధిగమించి విజయ శిఖరాలను చేరుకోవడం ఎలా అనడానికి రూజ్‌వెల్ట్ నేటికీ ఆదర్శముగా ఉన్నారు.

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 146 01-02-2023 10:00:33



ప్రజల హక్కులను సమాజ సంక్షేమం కొరకు రాజ్యము నియంత్రించవచ్చును. ప్రజాసంక్షేమ హక్కుల సిద్ధాంతమునకు హక్కులు మరియు బాధ్యతలకు సానుకూల ఉదారవాదం మద్దతిస్తుంది. స్వేచ్ఛ అనునది సానుకూలమైనది. ప్రతికూల ఉదారవాదం రాజ్యము నుండి మానవునికి విడుదల కోరింది. ప్రభుత్వ ప్రజా సంక్షేమ చర్యలు మానవులకు స్వేచ్ఛనిస్తుంది.

రాజ్యము ఆర్థికస్థితిని క్రమబద్ధీకరించవలెను. ఊహించని ఆర్థిక అసమానతలు మరియు మందగమన స్థితుల నుండి ప్రజలను కాపాడవలయును. ఇది ప్రజా సంక్షేమ కార్యక్రమాల కొరకు ప్రగతిశీల పన్నులు విధించవచ్చును. బ్యాంకులను జాతీయము చేయుట, పరిశ్రమలను ప్రభుత్వ రంగ సంస్థలకు కేటాయించుట మరియు కనీస వేతనం మొదలగు చర్యల ద్వారా ప్రజాసంక్షేమ రాజ్యమును తీసుకురావచ్చును.

సానుకూల ఉదారవాదం 1930లలో నుండి పాశ్చాత్య ప్రజాస్వామ్య దేశాలలో అనుసరించబడింది. అయితే క్రమంగా తాత్విక పండితులు, రాజకీయ నాయకులు సానుకూల ఉదారవాదాన్ని విమర్శించడానికి ప్రారంభించారు. ఆర్థిక కార్యకలాపములలో రాజ్యము జోక్యం చేసుకోవడంవలన పలు సమస్యలు ఏర్పడుతున్నాయన్న నేరం మోపారు. ఆర్థిక అసమర్థత, తగ్గిన ఉత్పత్తి సామర్థ్యం, అవినీతి, ఆర్థిక మాంద్యము, కోల్పోయిన ప్రజల హక్కులు వంటి నష్టాలకు గాను సానుకూల ఉదారవాదం విమర్శించబడింది.

కృత్యము

స్వీయ ఆత్మపరిశీలన

మీ జీవిత అభివృద్ధికి ప్రత్యక్షముగా దోహదపడిన రాజ్యము యొక్క ప్రధాన విధులను గుర్తించండి. రాజ్యము మీకు ఎన్నో సేవలను అందించుచున్నది. మీ స్వీయ అనుభవం నుండి మీరు లబ్ధిపొందిన ప్రజాసంక్షేమ రాజ్యం యొక్క సేవలను జాబితాపరచండి.

ii) సమకాలీన ఉదారవాదం (క్రొత్త ఉదారవాదము)

ఉదారవాద చరిత్రలోని మూడవ దశను సమకాలీన ఉదారవాదం అని అంటారు. ఇది సానుకూల ఉదారవాదం ముగిసిన పిదప పాశ్చాత్య ప్రపంచములో ఉద్భవించి, క్రమంగా రాజకీయ విశ్వంలోని చాలా ప్రాంతాలకు వ్యాపించినది. అమెరికా రాష్ట్రపతిగా యుండిన రోనాల్డ్ రీగన్, ఆ దేశంలో సమకాలీన ఉదారవాదమును (1981 - 1989) తీసుకొనివచ్చారు.

ఇంగ్లాండ్ యొక్క మొదటి మహిళా ప్రధానమంత్రియైన మార్గరెట్ థాచర్ సమకాలీన ఉదారవాదమనకు మద్దతు ఇచ్చారు. సోవియట్ రష్యా యొక్క కడపటి అధ్యక్షుడు మైకేల్ గోర్బచేవ్ పునరుద్ధరణ మరియు పారదర్శకత మొదలగువాటి ద్వారా సోవియట్ రష్యాలో సమకాలీన ఉదారవాదమును అమలు చేశారు.

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 147 01-02-2023 10:00:34



పలు రాజకీయ పండితులు సమకాలీన ఉదారవాదమును ఆదరించియున్నారు. F.A. హయక్, M. ఓక్‌సాట్, కార్ల్‌పాపర్, మిల్టన్ ఫ్రిడ్‌మెన్, నాసిక్ మొదలగువారు ముఖ్యమైన మద్దతుదారులు.



సమకాలీన ఉదారవాద సిద్ధాంతము, పాత ప్రతికూల ఉదారవాద సిద్ధాంతమును 20వ మరియు 21వ శతాబ్దంలో మరలా అమలు చేయును. వ్యక్తుల ముఖ్యత్వం, విలువకు ఇది మద్దతు ఇస్తుంది. ప్రత్యేక స్వయంప్రతిపత్తి భావన సమకాలీన ఉదారవాదం



యొక్క ప్రధాన ఆలోచనయగును. దీని ప్రకారం ప్రతి మానవుడు తన జీవితంలో ఇష్టమైన దానిని నెరవేర్చు స్వేచ్ఛా హక్కును కలిగియుండాలి. రాజ్యము శాంతిభద్రతలను మాత్రమే చూసుకోవాలి. నాసిక్ అను ఆలోచనాపరుడు "తక్కువ అధికారములు గల రాజ్యము ఉత్తేజాన్నిస్తుంది, సరైనది అగును" అని చెప్పారు. మరొక ఆలోచనాపరుడు ఓక్‌సాట్ "రాజ్యము శాంతిని మాత్రమే పర్యవేక్షిస్తుందని" చెప్పారు.

మీకు తెలుసా?

కార్ల్ పాపర్ "ప్లాటోను పారదర్శక సమాజాల మొదటి శత్రువు" అని "Open society and its' enemies" అను గ్రంథమున విమర్శించియున్నారు.

అభివృద్ధి, సాంఘిక సంక్షేమము అను పేరిట రాజ్యముల అధికారములు ఎక్కువైనచో మానవుని వ్యక్తిగత హక్కులు హరిస్తాయని సమకాలీన ఉదారవాదం వాదిస్తుంది.

సిద్ధాంతపు ముగింపు.

కొంతమంది రాజకీయ ఆలోచనాపరులు, రాజకీయ సామాజిక వేత్తలు 1950లలో 'సిద్ధాంత ముగింపు' అను అభిప్రాయమును తీసుకువచ్చారు. డేనియల్ బెల్ "సిద్ధాంతాల ముగింపు" అను గ్రంథమును రాశారు. అతను రాజకీయ సామాజికవేత్తయైన మార్టిన్ లిప్‌సెట్ ఇరువురు కూడా ఈ అభిప్రాయానికి మద్దతు ఇచ్చారు.



ఆల్బర్ట్ జె నాక్ తన గ్రంథమునకు "రాజ్యము మన శత్రువు" అని పేరు పెట్టారు.

సాంఘిక సంక్షేమ రాజ్యము లేదా ఉదారవాద ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడినందువలన మానవుని రాజకీయ ఆర్థిక అన్వేషణ ముగింపునకు వచ్చినది. మానవ జీవితం ఆనందంగా యుండవలెనంటే,

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 148 01-02-2023 10:00:34

ప్రజా సంక్షేమ ప్రభుత్వం, అధికార విభజన, మిశ్రమ ఆర్థిక విధానము మరియు రాజకీయ పార్టీల మధ్య పోటీ వంటివి కొనసాగాలి. పాశ్చాత్య దేశాలు ఇలాంటి అద్భుతమైన సామాజిక రాజకీయ స్వభావములను కలిగియున్నవి. కనుక ఉదారవాదానికి మార్క్సిజానికి ఉన్న పోటీ ముగింపునకు వచ్చినది. ప్రజాస్వామ్య పాలన ఉన్నతమైన పాలనా వ్యవస్థ అగును. ప్రజల సమస్యలను తీర్చుటకు, మంచి పాలనను అందించుటకు ప్రజాస్వామ్య పాలన తగినదని ప్రశంసిస్తున్నారు.

అయితే "New Left" అను ఆలోచనాపరులు సిద్ధాంత ముగింపు అభిప్రాయమును నిరాకరిస్తారు. వీరు మార్క్సిజంలో కొన్ని మార్పులు చేసి దానిని అమలు చేయాలని చెబుతారు. మెరుగుపరచబడిన మార్క్సిజం ఉదార ప్రజాస్వామ్యము కంటే మేలైనదని వీరు చెబుతారు. ఇంకా కొంతమంది ఆలోచనాపరులు సిద్ధాంతపు ముగింపునకంటే ఉదారవాదపు కోరికను ముగింపునకు తేవాలని చెబుతున్నారు.

చరిత్ర యొక్క ముగింపు (End of History)

అమెరికా యొక్క రాజకీయ ఆలోచనాపరుడు ఫ్రాన్సిస్ ఫ్యకుయోమా "చరిత్ర యొక్క ముగింపు మరియు ఆఖరి మానవుడు" అను గ్రంథాన్ని 1992లో రచించారు. ప్రచ్ఛన్న యుద్ధము ముగిసినందున చరిత్ర ముగిసిందని మరియు కమ్యూనిజంపై ఉదారవాదం విజయం సాధించిందని అతను వాదించారు. మానవుని చరిత్రే సరైన రాజకీయ-సామాజిక ఆర్థిక పద్ధతిని పొందటానికి మానవుడు చేయు ప్రయత్నముగా ఉన్నది. ఉదారవాద రాజ్యము ఆర్థికవ్యవస్థ ఏర్పడిన పిమ్మట మానవుని చారిత్రక అన్వేషణ ముగింపునకు వచ్చిందని ఫుకుయోమో వర్ణించారు.



చరిత్ర ముగింపు అను అభిప్రాయమును పలు పండితులు అంగీకరించలేదు. డెరిడా అను పండితుడు ఉదారవాద ప్రజాస్వామ్య పాలన ఉత్పన్నమైనదను అభిప్రాయమును తిరస్కరించారు. హింస, అసమానతలు, బహిష్కరణలు, కరువు మరియు ఆర్థిక అణచివేత పద్ధతులు ఉదారవాద ప్రజాస్వామ్యంలోకన్నా వేరెక్కడా మానవజాతి చూడలేదని చెప్పారు.

అమెరికా రాజకీయ పండితుడైన శామ్యూల్ హంటింగ్టన్ 'నాగరికతల సంఘర్షణ' అను సిద్ధాంతమును 'చరిత్ర యొక్క ముగింపు' అను అభిప్రాయమునకు వ్యతిరేకముగా తెచ్చారు. ప్రచ్ఛన్న యుద్ధము ముగిసినందున అన్ని యుద్ధములు ముగిసినవని చెప్పలేము. ప్రస్తుతము ప్రపంచములో ఒక కొత్త యుద్ధము లేదా సంఘర్షణ ప్రారంభమైయున్నది. ప్రపంచములో అతిపెద్ద నాగరికతలైన పాశ్చాత్య నాగరికత మరియు ఇస్లాం నాగరికత ప్రస్తుతం సంఘర్షించుకుంటున్నాయి. ఈ నాగరికతల యుద్ధములో ఇతర నాగరికతలు కూడా భవిష్యత్తులో భాగస్వామ్యం వహించును. నాగరికతల యుద్ధములు భవిష్యత్ చరిత్రను తీర్మానించును అని అతను చెప్పారు.

భారతదేశము మరియు ఉదారవాదము (స్వేచ్ఛావాదము)

మన దేశంలో 1991వ సంవత్సరంలో నవీన ఆర్థిక సంస్కరణలు తీసుకురాబడినవి. ప్రైవేటీకరణ, ఉదారవాదము మరియు ప్రపంచీకరణ ప్రాముఖ్యతను పొందినవి. ఆర్థిక, సామాజికనడవడికలనుండిరాజ్యము ప్రస్తుతం వెనకడుగు వేసి యున్నది. "తక్కువ రాజ్యము అత్యుత్తమమైన పాలన" అను నినాదము రాజ్యమునకు మార్గదర్శకత్వం వహిస్తుంది. కొత్త ఉదారవాదము వలన పంచవర్ష ప్రణాళికలు మార్చబడియున్నవి. ప్రారంభములో ప్రణాళికా విధానాలకు బదులుగా సూచిక ప్రణాళిక తీసుకురాబడినది. ప్రస్తుతం ప్రణాళికాసంఘం రద్దు చేయబడి నీతి అయోగ్ (NI-TI Aayog) ఏర్పరచబడియున్నది.

8.2 కమ్యూనిజం (వ్లాడిమిర్ లెనిన్)



విప్లవ చింతనాపరుడైన లెనిన్, 1917వ సంవత్సరం రష్యాలో అక్టోబర్ విప్లవమును నిర్వహించారు. ఇది కమ్యూనిజ విప్లవం అగును. లెనిన్ 15

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 149 01-02-2023 10:00:35

రిపబ్లిక్ దేశాలను గలిగిన సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్ యూనియన్ (USSR) అను దేశమును రూపొందించారు.

మీకు తెలుసా?



వ్లాడిమిర్ లెనిన్ 1924వ సంవత్సరం పరమపదించారు. అతని యొక్క పార్థివ దేహము రష్యా యొక్క రాజధానియైన మాస్కోలో ఇప్పటికీ భద్రపరచబడియున్నది. అతని యొక్క పార్థివ దేహం రసాయనాల ద్వారా భద్రపరచబడియున్నది. ప్రారంభంలో దేహ రక్షణకైన ఖర్చును ప్రభుత్వమే భరించింది. 1991లో లెనిన్ రూపొందించిన దేశమైన USSR విచ్ఛిన్నమైన తర్వాత ప్రజల విరాళాలతో అతని దేహమును రక్షిస్తున్నారు. అతని శరీరమును అతని తల్లి సమాధికి పక్కనే ఖననం చేయవలయునని కొందరు కోరుచున్నారు.

కమ్యూనిస్టు పార్టీ

కమ్యూనిస్ట్ పార్టీ సిద్ధాంతమును లెనిన్ రూపొందించారు. "చేయవలసిందేమి? (What is to be done?) అను తన గ్రంథంలో కమ్యూనిస్టు పార్టీని గూర్చి వివరించారు. కమ్యూనిస్టు పార్టీ శ్రామికుల విప్లవ పరికరముగా పనిచేస్తుంది. పార్టీ యొక్క శాఖలు ప్రతీ కర్మాగారములోనూ ఏర్పరచాలి. పార్టీ సభ్యులు మార్క్సిస్ట్ విప్లవాన్ని గురించి తెలుసుకోనియుండాలి. ఈ పార్టీ సభ్యులు కర్తవ్యం, త్యాగం, నియంత్రణ (కట్టుబాటు నిబద్ధత) కష్టపడి పనిచేసే తత్వం మొదలగు గుణములను కలిగియుండాలి. కమ్యూనిజ విప్లవం కొరకు ప్రజలను తయారు చేయాలి. శ్రామిక వర్గ విప్లవ మార్గదర్శకత్వంలో కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుంది.

ఒక వ్యవస్థీకృత కొత్త సిద్ధాంతమును కమ్యూనిస్టు పార్టీకి లెనిన్ ఇచ్చారు. దీనికి ప్రజాస్వామ్య కేంద్రవాదమను పేరు గలదు. కమ్యూనిస్టు పార్టీకి రెండు సంస్థాగత సిద్ధాంతములు ఉన్నవి. మొదటిది ప్రజాస్వామ్య పాలన, రెండవది కేంద్ర అధికార నియంత్రణ. కమ్యూనిస్టు పార్టీ యొక్క క్రింది స్థాయిలో ఉండు శాఖలు తమకు పైస్థాయిలో ఉన్న పార్టీ శాఖల నిర్ణయాలను ప్రజాస్వామ్య ఆధారంగా ఎన్నుకోవాలి. గ్రామ శాఖలు కమ్యూనిస్టు పార్టీ యొక్క జిల్లా శాఖను ఎన్నుకోవాలి. జిల్లా శాఖలు రాష్ట్రశాఖను ఎన్నుకోవాలి. కమ్యూనిస్ట్ పార్టీ యొక్క రాష్ట్రశాఖలు కేంద్రశాఖను ఎన్నుకోవాలి. కేంద్ర శాఖ పొలిట్‌బ్యూరోను ఎన్నుకోవాలి. పొలిట్‌బ్యూరో ప్రధాన కార్యదర్శిని ఎన్నుకోవాలి. ఇది ప్రజాస్వామ్య సిద్ధాంతమగును.

అధికార మోహరింపు కమ్యూనిస్టు పార్టీలో కనబడుతుంది. పై స్థాయిలో గల పార్టీ శాఖల సూచనలకు తగ్గట్లు క్రింది స్థాయిలో గల పార్టీ శాఖలు తప్పనిసరిగా నడుచుకోవాలి. పార్టీ యొక్క కేంద్రశాఖ యొక్క తీర్మానాలను రాష్ట్ర శాఖలు ఆచరించాలి. రాష్ట్రశాఖల నిర్ణయాలను జిల్లా శాఖలు పాటించాలి. జిల్లాశాఖల నిర్ణయాలను గ్రామశాఖలు పాటించాలి. ఇదియే కేంద్ర అధికార లేదా అధికార నియంత్రణ అగును. లెనిన్ ప్రజాస్వామ్య అధికార కేంద్ర సిద్ధాంతం ప్రకారం కమ్యూనిస్టు పార్టీలో క్రింది శాఖలలో నుండి పైస్థాయి శాఖలకు ప్రజాస్వామ్య పాలన, పైస్థాయి శాఖల నుండి క్రింది శాఖలకు అధికార కేంద్రం సంస్థాగతంగా కనబడుతుంది.



సామ్రాజ్యవాదము

ఐరోపా దేశాలు ఆసియా, ఆఫ్రికా దేశాలను సైన్య బలం ద్వారా బానిసలుగా మార్చి దోపిడీ చేసిన పద్ధతే సామ్రాజ్యవాదమగును. లెనిన్, "సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీవిధానం యొక్క

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 150 01-02-2023 10:00:35

పైస్థాయి" (Imperialism. The Highest Stage of Capitalism) అను తన గ్రంథములో సామ్రాజ్యవాదానికి, పెట్టుబడిదారీ విధానానికి గల సంబంధమును వివరించారు. పెట్టుబడిదారీ విధానం తననుతానే నాశనం చేసుకొనునని కార్ల్‌మార్క్స్ సూచించియున్నారు. కాని అది జరగలేదు. అందుకు కారణం సామ్రాజ్యవాదమగును. సామ్రాజ్యవాదం ద్వారా ఆసియా, ఆఫ్రికా దేశాలను బానిసలుగా మార్చి వాటి సంపదను దోపిడీ చేసి తమ దేశాలకు పెట్టుబడిదారీ విధానమును ఐరోపా దేశములు తీసుకువెళ్ళినవి. దోపిడీ చేసిన వాటిలో ఒక భాగమును తమ దేశ శ్రామికులకు పెట్టుబడిదారులు ఇచ్చారు. ఈ విధంగా పెట్టుబడిదారీవిధానం తనను కాపాడుకొన్నది. ప్రపంచంలో రెండు రకాల విప్లవాలు జరగాలి. మొదటిది ఆసియా, ఆఫ్రికా దేశాలు సామ్రాజ్యవాద పాశ్చాత్య దేశాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు విప్లవం చేయాలి. రెండవది పాశ్చాత్య దేశాలలో గల కార్మికులు పెట్టుబడిదారుల దోపిడీకి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయాలి. ఈ రెండు తిరుగుబాట్ల కారణంగా సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విధానం నాశనము చేయబడుతుంది. సమానత్వము, సహోదరత్వము ఆధారముగా ప్రపంచస్థాయిలో పాశ్చాత్య దేశాలలోనూ కమ్యూనిజవాద సమాజము ఏర్పడునని లెనిన్ అభిప్రాయపడెను.

జోసఫ్ స్టాలిన్



లెనిన్ కాలమునకు పిదప 1953 వరకు సోవియట్ రష్యా యొక్క నాయకుడిగా కమ్యూనిస్టు పార్టీ యొక్క ప్రధాన కార్యదర్శిగా జోసఫ్ స్టాలిన్ యుండిరి. ఇతను "ఒక దేశంలో సమధర్మవాదం" అను కొత్త అభిప్రాయమును మార్క్సిజంలో ఏర్పరచారు. కమ్యూనిస్టు సిద్ధాంతకర్తయైన నికోలై బుకారిన్ ఈ అభిప్రాయమును మొదట వెలిబుచ్చారు.

మార్క్సిజం జాతీయవాదమును నిరాకరించి, అంతర్జాతీయవాదాన్ని ఆదరించింది. కార్ల్‌మార్క్స్ జాతీయవాదాన్ని పెట్టుబడిదారుల అభిప్రాయము అని వివరించారు. శ్రామికుల విప్లవం ద్వారా ప్రపంచ సమాజమును రూపొందించుట కార్ల్‌మార్క్స్ యొక్క ప్రధాన ఉద్దేశమగును. "కార్మికులకు సొంత దేశం లేదు" అని చెప్పారు. ఈ అభిప్రాయమును లెనిన్ కూడా ఆదరించారు. రష్యా యొక్క 1917వ సంవత్సరపు అక్టోబర్ విప్లవం ప్రపంచ విప్లవమునకు దారి తీయునని లెనిన్ అన్నారు.

అయితే ఒక దేశంలో సమధర్మవాదం అను అభిప్రాయం ద్వారా స్టాలిన్ పెద్ద ప్రత్యామ్నాయ అభిప్రాయాన్ని ముందుంచారు. "ఐరోపా ఐక్య దేశాలకైన నినాదం" అను వ్యాఖ్యల ద్వారా లెనిన్ ఈ అభిప్రాయమును దృఢపరిచారని స్టాలిన్ అన్నారు. ప్రస్తుతానికి రష్యాలో మాత్రము సమధర్మవాదముయుండిన చాలును. ప్రపంచ దేశాలకు సమధర్మ విప్లవాన్ని ఎగుమతి చేయనవసరములేదు అనుట ఈ సిద్ధాంతపు ప్రధాన అభిప్రాయము.

సోవియట్ రష్యా యొక్క కమ్యూనిజం పెట్టుబడిదారి విధానమును వ్యతిరేఖించువారిచే చుట్టుముట్టబడి యుంది. సోవియట్ రష్యా యొక్క కమ్యూనిజాన్ని కాపాడుటయే ప్రస్తుత ముఖ్య విధి అని స్టాలిన్ చెప్పారు. సోవియట్ రష్యా మరియు అంతర్జాతీయ కమ్యూనిస్టు సంస్థ స్టాలిన్ సిద్ధాంతములను అంగీకరించినవి.

లియోన్ ట్రాట్‌స్కీ స్టాలిన్ యొక్క సమధర్మాన్ని నిరాకరించారు. శాశ్వత ప్రపంచ విప్లవం కార్ల్‌మార్క్స్ చెప్పినట్లు ఉండాలన్నారు. సోవియట్ రష్యా తన కమ్యూనిజాన్ని ప్రపంచదేశాలకు ఎగుమతి చేయాలి, లేదంటే ఆ దేశంలోనే కమ్యూనిజం అంతరించిపోతుందని ట్రాట్‌స్కీ హెచ్చరించారు.

మావో జెడాంగ్

కమ్యూనిజపు గొప్ప సిద్ధాంతకర్తలలో ఒకరుగా మావోయున్నారు. అతను చైనా కమ్యూనిస్టు పార్టీని ప్రారంభించి 1949వ సంవత్సరం కమ్యూనిజం విప్లవాన్ని జరిపారు.

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 151 01-02-2023 10:00:35



మార్క్సిజం యొక్క ప్రాముఖ్యత

కమ్యూనిజం సిద్ధాంతంలో చైనా పరిస్థితులకు తగ్గట్లు కొన్ని మార్పులను మావో తీసుకువచ్చారు. దీనికి కమ్యూనిజం చైనామయమగుట అని పేరు.

రైతుల ఆధ్వర్యంలో విప్లవం

కార్ల్‌మార్క్స్, కర్మాగారములు మరియు కార్మికులు ఎక్కువగా గల, పశ్చిమ ఐరోపా దేశాలలోనే కమ్యూనిజ విప్లవం సాధ్యమవుతుందని చెప్పారు. విప్లవాన్ని కార్మికులే చేస్తారని అతను నమ్మారు. అయితే 1940లలో చైనా ఒక వెనుకబడిన వ్యవసాయ దేశముగా ఉండినది. కర్మాగారములు, కార్మికులు ఎక్కువగా లేరు. మావో రైతులను ఏకీకృతంచేసి విజయవంతంగా కమ్యూనిజ విప్లవాన్ని ఏర్పరిచారు. చైనాలో మావో సాధించిన విజయం వ్యవసాయ ఆధారిత దేశాలైన ఆఫ్రికా, ఆసియా దేశాలకు ఉత్తేజాన్నిచ్చింది.

ప్రజల ఆధ్వర్యం

కమ్యూనిస్టు పార్టీ భాగస్వామ్యంలో కార్మికులుండాలని లెనిన్ చెప్పారు. విప్లవ భాగస్వామ్యంలో ప్రజలుండాలని మావో అన్నారు. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతములలోను, పోరాటంలోనూ ప్రజలు ప్రధాన భాగంగా ఉంటారు. "ప్రజల వద్ద నుండి ప్రజల కొరకు" అనునది మావో కమ్యూనిస్టు పార్టీ యొక్క మార్గదర్శకత్వ సిద్ధాంతంగా ఉండినది.

ప్రజా యుద్ధము మరియు గొరిల్లా యుద్ధము

దోపిడీకి వ్యతిరేకమైన కమ్యూనిస్టు విప్లవంలో ప్రజల యొక్క ముఖ్యత్వాన్ని మావో దృఢపరిచారు. పలుకోట్ల ప్రజలు ప్రత్యక్షముగా యుద్ధంలో పాల్గొనాలని మావో వాదించారు. సామ్రాజ్యవాదం మరియు జమిందారీ పద్ధతి ప్రజల యొక్క శత్రువులని చెప్పారు. గ్రామీణ రైతులను ఏకీకృతంచేసి నగరాలను కైవసం చేసుకోవాలన్నది మావో యొక్క యుక్తి అగును.

మావో గొరిల్లా యుద్ధ పద్ధతిని అవలంబించారు. ఈ యుక్తిలో మూడు స్థాయిలు కలవు. మొదటి స్థాయిలో కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రచారం ద్వారా ప్రజలను ఆకర్షిస్తారు. రెండవ స్థాయిలో కమ్యూనిస్టు పార్టీవారు సైన్యము మరియు ప్రభుత్వ సంస్థలపై దాడి చేస్తారు. మూడవ స్థాయిలో ఒక వ్యవస్థీకృత సైన్యంగా మారి కమ్యూనిస్టు పార్టీ గ్రామములను, నగరములను జయించును. అవసరానికి తగ్గట్లు ఈ మూడు స్థాయిలను కమ్యూనిస్టు పార్టీ అవలంభించవచ్చునని మావో తెలిపెను.

100 పుష్పములు వికసించనీ!

1950లలో వంద పుష్పములు వికసించును గాక! అను ఉద్యమం చైనాలో జరిగినది. "100 పుష్పములు వికసించనివ్వండి, 100 రకాలైన ఆలోచనలు పోటీపడనీ" అని మావో అన్నారు. భావప్రకటనా స్వేచ్ఛ ప్రజలకు ఇవ్వబడినది. మంచి నూతన అభిప్రాయములు, పాత, పనికిరాని అభిప్రాయములను ఓడించునని మావో అన్నారు. ప్రారంభంలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఈ ఉద్యమాన్ని జరిపించింది. పిదప కమ్యూనిస్టు పార్టీకి వ్యతిరేకంగా అభిప్రాయములు ఏర్పడినందున ఈ ఉద్యమాన్ని వదిలివేశారు.

100 పుష్పములను వికసించనివ్వండి

ఈ పదము ఎప్పటి నుండి ఆవిర్భవించినది?



100 పుష్పములు వికసించనీ, 100 అభిప్రాయములు పోటీపడనీ.

దీని అసలు అర్థము ఏమి???

పురాతన చైనా సిద్ధాంతకర్త "కన్ఫ్యూషియస్" తన కవితలో పై వ్యాఖ్యలను రూపొందించారు.

అందరికీ ఆలోచనా స్వాతంత్ర్యము ఇవ్వాలి (భావప్రకటన స్వేచ్ఛ.) 1965వ సంవత్సరం మావో దీనిని అమలు చేశారు. చైనా ప్రజల ఆలోచనలు, అభిప్రాయములు కమ్యూనిస్టు పార్టీకి కావాలని ఆయన అన్నారు.

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 152 01-02-2023 10:00:35

మీకు తెలుసా?

సాంస్కృతిక విప్లవము - 1960

1960వ సంవత్సరము తాను కోల్పోయిన అధికారమును తిరిగిపొందుటకుగాను మావో సాంస్కృతిక విప్లవమును చేపట్టెను. **విద్యార్థులు, రైతులు, సైనికులు** మరియు యువత సహకారముతో ఇతను ఎరుపు దళాన్ని ఏర్పరచెను.



సాంస్కృతిక విప్లవము

మావో కార్మికవర్గ సాంస్కృతిక విప్లవాన్ని 1965-66వ సంవత్సరం అమలు చేశారు. ప్రాచీన అభిప్రాయములు, ప్రాచీన అలవాట్లు, ప్రాచీన సంస్కృతి, ప్రాచీన వారసత్వం మొదలగు 4 ప్రాచీనతలను తొలగించుటకు ఈ విప్లవాన్ని మావో తీసుకువచ్చారు. కమ్యూనిస్టు పార్టీ రాజ్యములో, సైన్యంలో, సంస్కృతులలో అవసరంలేని అభిప్రాయములు చొరబడియుండినవి. వాటిని తొలగించి కమ్యూనిజాన్ని కాపాడాలన్నదే ఇతని ఉద్దేశమగును. పారిశ్రామికీకరణకు, భూమి మరియు పరిశ్రమ సహకారాన్ని అమలు చేసి త్వరగా చైనాను సమధర్మ సంస్థగా మార్చుటకు మావో ప్రయత్నించారు. అయితే దురదృష్టవశంగా అతని ప్రయత్నాలు ఘోరమైన కరువును తీసుకువచ్చినవి. కమ్యూనిస్టు రాజ్యమును కాపాడుటకు, కమ్యూనిస్ట్ వ్యతిరేకులను పడగొట్టడానికి ఎర్ర చొక్కాలనెడి సైన్యం ఏర్పరచబడింది.

ఎర్రదళంలోని సభ్యులు అణచివేత చర్యల ద్వారా తమ వ్యతిరేఖులను కష్టపరచిరి. ఇందులో భాగంగా చైనా అధ్యక్షునుని కూడా చెఱశాలకు పంపించిరి.

కొత్త ప్రజాస్వామ్యం

మావో కొత్త ప్రజాస్వామ్యం అను సిద్ధాంతమును తీసుకువచ్చారు. పేదలను దోపిడీచేయు ధనవంతుల ఆయుధమే ప్రభుత్వమను మార్క్సిస్ట్ అభిప్రాయమును మావో కొంత మార్చారు. రైతులు, కార్మికులు, చిన్న పెట్టుబడిదారులు, జాతీయ పెట్టుబడిదారులు అను నాలుగు వర్గాల కొరకు కొత్త ప్రజాస్వామ్యాన్ని ఏర్పరిచారు. కొత్త ప్రజాస్వామ్యమునకు ప్రజల ప్రజాస్వామ్య నియంతృత్వము అను పేరును అతను పెట్టారు. ఈ పద్ధతిలో కార్మికులకు, రైతులకు ప్రాధాన్యత ఇవ్వబడింది. చిన్న యజమానులు మరియు పెద్ద యజమానులు ప్రభుత్వపు యువ భాగస్వాములుగా భావించబడ్డారు. ఈ నాలుగు రకాల వర్గాలకు రాజ్యము ప్రజాస్వామ్యంగా పనిచేసినది. మిగతా వర్గాలు ప్రభుత్వ వ్యతిరేకులుగా భావించబడ్డారు. వారిని "సామ్రాజ్యవాదమును నడిపించు కుక్కలు" అని మావో కఠినంగా వర్ణించారు.



"పిల్లి నలుపా, ఎరుపా అనునది ముఖ్యం కాదు. అది ఎలుకను పడితే చాలు"

– డెంగ్ జియాపింగ్

21వ శతాబ్దంలో కూడా మావోయిజం పలు మార్పులతో చైనాలో అవలంభించబడుతుంది. చైనా యొక్క జాతీయ నాయకుడైన డెంగ్ జియాపింగ్ 1978వ సంవత్సరమునకు పిదప చైనా ఆర్థిక వ్యవస్థలో పెద్ద మార్పులను తీసుకువచ్చారు. సరళీకరణ (ఉదారవాదం) చైనా ఆర్థిక వ్యవస్థలో ముందుకు తీసుకురాబడినది. అయినప్పటికీ రాజకీయంగా చైనా కమ్యూనిస్టు పార్టీ హద్దులులేని ఆధిక్యమును కొనసాగిస్తున్నది.

ఆంటోనియో గ్రామ్సీ



ఇటలీ మార్క్సిస్టువాదియైన గ్రామ్సీ ఆధిపత్యము అను కొత్త అభిప్రాయము ద్వారా యాజమాన్య (పెట్టుబడిదారి) ప్రభుత్వ కార్యకలాపాలను వివరించారు. ఆధిపత్యం అనగా మేధో మరియు నైతిక నాయకత్వమని అర్థమగును. రాజ్యము ప్రజల ఆదరణను తనకు అనుకూలంగా మేధో మరియు నైతిక నాయకత్వం ద్వారా ఏర్పరచుకొంటుంది. ప్రచారం ద్వారా తనకు అనుకూలంగా తప్పుడు చైతన్యం మరియు అవగాహనను ఏర్పరుస్తుంది.

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 153 01-02-2023 10:00:35

మీకు తెలుసా?

గ్రామ్సీ నవీన రాజకీయ ఆలోచనాపరులలో సృజనాత్మకత కలిగిన వారిలో ఒకరు. ఇటలీ యొక్క ఫాసిస్ట్ రాజ్యము (నియంతృత్వ ప్రభుత్వం) అతనిని చెఱసాలలో బంధించింది. 20 సంవత్సరముల వరకు ఇతని ఆలోచన సామర్థ్యమును నిలుపుదల చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. చెఱసాలలో చేతికందిన కాగితాలలో తన అభిప్రాయములను గ్రామ్సీ వ్రాస్తూ వచ్చారు. పిదప చెరశాల నుండి ఆ గమనికలు (అభిప్రాయములు) అపహరించబడినవి. కనుక అతని గ్రంథమునకు "చెఱసాల లఘుటీకా పుస్తకాలు" (Prison Notebooks) అని పేరు పెట్టబడింది.

ప్రభుత్వపు ఆలోచనలు, ఉద్దేశములు ప్రజల మనసులలో మరల మరల నమోదు చేయబడతాయి. ప్రజల మనసులను ఆకర్షించలేనపుడు ప్రభుత్వం హింసను ఉపయోగిస్తుంది. పెట్టుబడిదారీ విధాన రాజ్యమును పడగొట్టుటకు చైతన్యవంతమైన మేధావులు కమ్యూనిస్టు పార్టీ కలసి పని చేయవలయును. మేధావులు, ప్రభుత్వాన్ని గురించి ఆలోచించి, ఎలా దానిని ఓడించాలని చెబుతారు. కమ్యూనిస్టు పార్టీ దాని తర్వాత విప్లవం చేసి ఆదర్శస్థితిని ఇస్తుందని గ్రామ్సీ అన్నారు.



"మానవులందరూ మేధావులే. అయితే వారందరూ సమాజంలో మేధావుల కర్తవ్యాన్ని చేయుట లేదు"

- ఆంటోనియా గ్రామ్సీ.

నూతన మార్క్సిజం (Neo Marxism)

జర్మనీలో గల ఫ్రాంక్‌ఫర్ట్ సామాజిక పరిశోధన సంస్థ యొక్క తత్వజ్ఞానులు కొత్త మార్క్సిజం లేదా విమర్శ సిద్ధాంతము అనుదానిని రూపొందించారు. హెర్బర్ట్ మార్క్సస్ జర్గన్ హెబర్ మాస్ మరియు థియోడార్ అడెర్నో వీరిలో ముఖ్యులు. వీరందరూ ఆధిపత్యమును, దోపిడీని వ్యతిరేకించినవారు. ఆధిపత్యం యొక్క మూలాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించినవారు. విప్లవాత్మక మార్పు కోసం ప్రజల నిజమైన చైతన్యాన్ని మేల్కొలిపారు. ఆధిపత్యమునకు చెందిన సామాజిక, సాంస్కృతిక లక్షణాలను ఎదిరించి ప్రశ్నలు అడగాలి అని చెప్పారు. వీరి అభిప్రాయములు ప్రజల యొక్క విముక్తి కొరకైన అభిప్రాయములుగాను, ఆధిపత్యమునకు వ్యతిరేకమైన సంస్కృతిగాను యుండినవి.

కృత్యము

కమ్యూనిజం యొక్క పలు సిద్ధాంతకర్తలను గూర్చి విద్యార్థులు చదువుకొనిన పిదప, కార్ల్‌మార్క్స్ యొక్క ప్రభుత్వంలేని సమాజం సాధ్యమగునా? అని వివరించుము.

సాధన మార్క్సిజం

రాల్ఫ్ మిలిబండ్ సాధన (పరికర) మార్క్సిజం అను అభిప్రాయమును దృఢపరిచెను. రాజ్యమును ఇతను ఒక సాధనంగా చూశారు. ధనవంతులు, ప్రభుత్వ అధికారులు ఒకే సమాజ వర్గం నుండి వస్తారు. ప్రభుత్వ అధికారులు ధనవంతుల బంధువులుగాయున్నారు. ఈ ప్రత్యేకమైన బంధం వలన రాజ్యము ధనవంతులకు అనుకూలంగా పనిచేస్తుంది. ధనవంతులు పేదలను దోపిడీ చేయడానికి ఆధిపత్యం చెలాయించడానికి ప్రభుత్వం సహాయపడుతుందని రాల్ఫ్ మిలిబండ్ చెప్పారు.

నిర్మాణ మార్క్సిజం (Structural Marxism)

ఫ్రాన్స్ దేశపు తత్వజ్ఞానియైన లూయిస్ అల్‌తుసర్, నికోస్ పోలాండ్జా నిర్మాణ మార్క్సిజం అను అభిప్రాయమును 1970లలో దృఢపరిచిరి. వీరు సాధన మార్క్సిజంను నిరాకరించారు. అల్‌తుసర్‌కు మిలిబండ్‌కు మధ్య సుదీర్ఘ చర్చ జరిగింది. అధికారులకు, ధనవంతులకు మధ్య గల వ్యక్తిగత సంబంధం ముఖ్యముకాదు. అధికారుల వ్యక్తిగత, సామాజిక సంబంధాలు ప్రభుత్వ స్వభావాలను ప్రభావితం చేయవు. ప్రభుత్వం ఎప్పుడు ధనవంతులచే పేదలను దోపిడీచేయు సాధనంగా పనిచేస్తుందని నిర్మాణ మార్క్సిజం తెలియజేస్తుంది.

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 154 01-02-2023 10:00:36

లూయీస్ అల్‌తుసర్

మార్క్సిస్ట్ ప్రభుత్వ సిద్ధాంతములో కొత్త అభిప్రాయములను ఇతను తీసుకువచ్చారు. పెట్టుబడిదారీ రాజ్యము పేదలను అణచుటకు రెండు రకాలైన సాధనములను ఉపయోగిస్తుందని ఇతను పేర్కొనెను. అవి:

1. ప్రభుత్వ విధానాలు 2. అణచివేత సాధనాలు

ప్రభుత్వ విధాన సాధనాలలో కుటుంబం, పాఠశాలలు, కళాశాలలు, ప్రసారమాధ్యమాలు వంటివి యుంటాయి. రాజ్యము విధాన సాధనాల ద్వారా ప్రచారములనుచేసి ప్రజల మనసును చూరగొని, వాటిని తన ప్రయోజనాలకు తగ్గట్లు మార్చుకుంటుంది. అణచివేత ప్రభుత్వ సాధనాలలో పోలీసులు, సైన్యము వంటివి ఉన్నవి. రాజ్యము తన విధానాల ద్వారా పని చేయలేకపోతే ప్రభుత్వ అణచివేత సాధనాలను ఉపయోగిస్తుంది. హింస, బెదిరింపు వంటి చర్యలను ఉపయోగించి ప్రజలను అణచివేస్తుందని అల్‌తుసర్ చెప్పారు.



8.3 సామ్యవాదము

సామ్యవాదము మొత్తం సంపద ప్రజా ఆస్తిగా యుండాలని, వ్యక్తిగత ఆస్తి హక్కులకు పరిమితులు విధించాలని చెబుతుంది. సరళీకరణకు వ్యతిరేకమైన సిద్ధాంతము సోషలిజ సిద్ధాంతమగును. పలు రకములైన సిద్ధాంతములు ఇందులో గలవు. ప్రజాస్వామ్య సామ్యవాదము, ఫేబీయన్ సామ్యవాదము, పరిణామ సామ్యవాదము, గిల్డ్ సామ్యవాదము అనునవి ముఖ్యమైనవి. పలు సమయాలలో సామ్యవాదము మరియు కమ్యూనిజంను ఒకే అర్థంలో ఉపయోగిస్తారు. అయితే కార్ల్‌మార్క్స్ రెండింటిని వేరు చేశారు. ఇతను తన సోషలిజాన్ని వైజ్ఞానిక సోషలిజమని, తక్కిన సోషలిజాలు ఊహా సోషలిజాలని వర్ణించారు.

1. ఊహాత్మక సామ్యవాదము

పలు రాజకీయ పండితులు 19వ శతాబ్దంలో సరళీకరణ యొక్క ప్రతికూల ప్రభావాలను విమర్శించారు. శ్రామిక వర్గ ప్రయోజనాలను పరిరక్షించాలన్నారు. రాబర్ట్ ఓవెన్ అనునతను మానవత్వము గల ఒక పారిశ్రామికవేత్త అగును. అతను సహకార సంఘ రీతిలో తన కర్మాగారాలను నడిపించారు. కార్మికులను చాలా బాగా చూసుకొన్నారు. కర్మాగారాల నిర్వహణలో కార్మికులను కూడా చేర్చుకున్నారు. వ్యాపారంలో లభించు లాభాలలో కార్మికులకు కూడా వాటా ఇచ్చాడు. పవిత్ర సైమన్ అనునతను ఫ్రాన్స్ దేశానికి చెందిన పారిశ్రామికవేత్త మరియు తత్వవేత్త. ఆయన సమర్థవంతమైన ఆర్థిక వ్యవస్థను ఏర్పరచుటకు గాను యజమానులు కార్మికుల ప్రయోజనాలను కాపాడాలన్నారు.

చార్లెస్ ఫురియర్ అను మరొక ఫ్రెంచ్ మేధావి కార్మిక సంస్థలు ఏర్పడాలన్నారు. ఆ సంస్థలకు ఫలాంజస్ (phalanges) అని పేరుపెట్టారు. ఇతను యజమానులు మనస్సాక్షి ప్రకారం కార్మికులతో నడుచుకోవాలన్నారు. కార్ల్‌మార్క్స్ కార్మికుల పట్ల వీరి యొక్క దయను అభినందించారు. అయితే ఇతని అభిప్రాయాలు నిస్సారమైనవని, శాస్త్రీయంగాలేవని విమర్శించారు. కనుక ఇతని సోషలిజ అభిప్రాయములకు ఊహాత్మక సోషలిజమని పేరు పెట్టారు.

2. ప్రజాస్వామ్య సామ్యవాదము

స్వాతంత్ర్యము, సమానత్వము పొందుటకు ప్రజాస్వామ్య సామ్యవాదము అవసరమని ప్రజాస్వామ్య సామ్యవాదము వాదించుచున్నది. ఇది తన ప్రభుత్వ సిద్ధాంతంలో మార్క్సిజం (కమ్యూనిజం) నుండి భిన్నంగా ఉంటుంది. రాజ్యము దోపిడీ సాధనము కాదు. రాజ్యము ప్రజల సంక్షేమాన్ని పరిరక్షించు సాధనము. రాజ్యము యజమానుల చేతిలో కీలుబొమ్మ కాదు. సామాజిక సంక్షేమాన్ని కాపాడే అధికారం ప్రభుత్వానికి ఉంది. రాజ్యము ప్రజాస్వామ్య పాలన ఆధారంగా ఉండాలి. సమాజంలోగల అన్నివర్గాలకు రాజ్యము సొంతముగా ఉండవలెను.

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 155 01-02-2023 10:00:36

సామాజిక మార్పులు ప్రశాంత పద్ధతిలో క్రమంగా జరగాలి. ప్రజాస్వామ్య సామ్యవాదము ఓట్ల పెట్టె సామ్యవాదము అనియూ పిలువబడుతుంది. ప్రజలు తమ ఓట్ల ద్వారా, ఎన్నికల పద్ధతి ద్వారా మార్పులను తీసుకురావచ్చును. విప్లవం, హింస అవసరము లేదు అని ప్రజాస్వామ్య సామ్యవాదము సూచిస్తుంది. వ్యక్తుల ఆస్తులను పూర్తిగా తొలగించరాదు అయితే సమాజ సంక్షేమం కొరకు వ్యక్తిగత ఆస్తి హక్కులపై పరిమితులను విధించవచ్చును. వ్యక్తిగత ఆస్తిహక్కులను తొలగించవలసిన పనిలేదని ప్రజాస్వామ్య సామ్యవాదము సూచిస్తుంది.

3. ఫేబియన్ సామ్యవాదము

ఇది ఇంగ్లాండ్ దేశపు సామ్యవాదము అగును. ఫేబియన్ బృందంచే 1884 నుండి ఈ రకపు సామ్యవాదము ఆదరించబడుతూ వచ్చింది. పురాతనకాల రోమన్ జనరల్ ఫేబియస్ పేరుతో ఇది పిలువబడుచున్నది. "వేచియుండండి సరైన సమయంలో దూకుడుగా దాడి చేయండి" అనునది ఫేబియస్ యొక్క చారిత్రాత్మక సైన్యయుక్తి అగును.

సిడ్నివెబ్, సిడ్ని ఆలివర్, H G వెల్స్ మొదలగువారు ఫేబియన్ సోషలిజాన్ని తీసుకువచ్చారు. రచయిత బెర్నార్డ్ షా ఫేబియన్ సామ్యవాదము యొక్క ఉత్తమ మేధావి. ఫేబియన్ సామ్యవాదము పెట్టుబడిదారీ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రతికూల సరళీకరణవాదనను విమర్శించింది. రాజకీయాన్ని ఆర్థిక వ్యవస్థను మార్చాలని చెప్పింది. ప్రజాస్వామ్య రాజ్యమును ఫేబియన్ సామ్యవాదము ఆదరించింది. ప్రభుత్వానికి రెండు లక్షణాలు ఉన్నాయి. ఒకటి దాని అధికారములను వికేంద్రీకరించాలి. రెండవది నిపుణుల వద్ద అధికారము ఉండాలి. రాజ్యమును మనము తొలగించరాదు. దానిని పై రెండు లక్షణాల ఆధారంగా మార్చాలని ఫేబియన్ సామ్యవాదము సూచిస్తుంది.

ఫేబియన్ సామ్యవాదమునకు, ప్రజాస్వామ్య సమానత్వమునకు చాలా దగ్గరి పోలికలు ఉన్నవి. రెండు సిద్ధాంతములు న్యాయమును, సమానత్వమును చాలా ఆదరించాయి. ఫేబియన్ సామ్యవాదము వ్యక్తిగత ఆస్తి హక్కులను నాశనం చేయాలని చెప్పలేదు. సమాజ సంక్షేమం కొరకు వ్యక్తిగత ఆస్తి హక్కులపై పరిమితులు విధించాలని చెప్పింది.

ఫేబియన్ సామ్యవాదము కమ్యూనిజ సిద్ధాంతపు విప్లవాన్ని వ్యతిరేకించింది. ఇది "హింస మార్పును ఇవ్వదు. ప్రశాంత పద్ధతులు మరియు చర్యలు ద్వారా మార్పులు తీసుకురావాలని" చెప్పింది.



మీకు తెలుసా? భారతదేశ మొదటి ప్రధానియైన జవహర్‌లాల్ నెహ్రూ ఫేబియన్ సోషలిజపు మద్దతుదారుడు.

4. పరిణామ సామ్యవాదము

జర్మన్ సోషలిజ ప్రజాస్వామ్య పార్టీ నాయకుడైన లసల్ (Lassalle) పరిణామ సోషలిజాన్ని ఆదరించారు. జర్మనీలో 1875వ సంవత్సరం వచ్చిన గోత్ ప్రణాళిక (Gothe Programme) పరిణామ సోషలిజమును పెంచింది. ఎడ్వర్డ్ బెర్న్‌స్టన్ "పరిణామ సామ్యవాదము" (Evolutionary Socialism) అను గ్రంథమును రచించారు. ఇటలీ యొక్క అన్సీల్, ఫ్రాన్స్ యొక్క జార్స్, ఆస్ట్రియా యొక్క బాయర్ వంటి పలు మేధావులు పరిణామ సోషలిజాన్ని ఆదరించారు.

మార్పులు పరిణామము ద్వారా క్రమంగా రావాలి. హింస ద్వారా జరగకూడదు. విప్లవం ద్వారా మార్పులు రావాలసిన అవసరం లేదని పరిణామ సామ్యవాదము చెప్పింది. పైగా మానవ జీవితాన్ని ఆర్థిక కారకాలు మాత్రమే తీర్మానించుటలేదు. ఇతర కారకాలు కూడా మానవ జీవనాన్ని నిర్ణయిస్తాయి. పరిణామ సామ్యవాదము, ప్రజాస్వామ్య సామ్యవాదము చాలా దగ్గరి సంబంధాలను కలిగియున్నవి. మార్క్సిజం పరిణామ సోషలిజమును దళారీ మనస్తత్వ సోషలిజమని విమర్శించింది.

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 156 01-02-2023 10:00:36

5. గిల్డ్ సామ్యవాదము

20వ శతాబ్దపు ప్రారంభ కాలంలో ఇంగ్లాండ్ నందు గిల్డ్ సామ్యవాదము ప్రారంభమయింది. జాతీయ సంఘాల సంస్థ యొక్క అధ్యక్షుడైన D H కోల్ గిల్డ్ సోషలిజానికి మద్దతిచ్చారు. అతను గిల్డ్ సామ్యవాదము: ఆర్థిక పునరుద్ధరణ కోసం ప్రణాళిక (Guild Socialism) అను గ్రంథమును వ్రాశారు. కార్మికులను దోపిడీ చేయుటవలన పెట్టుబడిదారీ విధానాన్ని విమర్శించి గిల్డ్ సామ్యవాదము ప్రారంభమైంది.

మధ్యయుగ చరిత్రలో ఐరోపాలో ఒక నిర్దిష్ట పరిశ్రమలోని నిపుణులు కలిసి ఏర్పరిచిన సంఘమే గిల్డ్ అగును. ఆ వృత్తిలో కలవారు పరస్పర సహకారంతో జీవించడానికి గిల్డ్‌లు సహాయపడ్డాయి. గిల్డ్ సామ్యవాదము ఐరోపా యొక్క మధ్యయుగ గిల్డులను నూతన పరిశ్రమ సంఘాలను (వర్తక సంఘాలను) కలుపుతోంది. గిల్డ్‌లే పాలన చేయాలి. పరిశ్రమలోనున్న నిపుణులు వాటి ప్రతినిధులుగా వ్యవహరించాలి. గిల్డ్‌లు కలిసి స్థానిక, జిల్లా, రాష్ట్ర, కేంద్ర పాలనా ఒప్పందాలను (పాలకమండలులను) ఏర్పరిచి దేశాన్ని నిర్వహించాలి. ముఖ్యమైన అధికారాలన్నియూ గిల్డ్‌ల వద్దనే ఉండాలి.

గిల్డ్ సామ్యవాదము ప్రభుత్వాన్ని నాశనం చేయాలని చెప్పలేదు. కొన్ని పనులను మాత్రమే రాజ్యము చేయాలి. విద్య మరియు ఆరోగ్య పనులను మాత్రమే రాజ్యము చేయాలి. మార్పులు, విప్లవాలు మరియు హింస ద్వారా జరగరాదు. ప్రశాంతమైన ప్రజాస్వామ్య పద్ధతి ద్వారానే మార్పులు జరగాలి అనునది గిల్డ్ సామ్యవాదము యొక్క ప్రధాన సిద్ధాంతమగును.

అయితే విమర్శకులు గిల్డ్ సోషలిజమును ఆచరణకు సాధ్యం కానిదని విమర్శించారు. ప్రభుత్వాన్ని ఒక సాధారణ గిల్డ్ (సంఘము) అని వీరు తలచారు. ఇది ప్రభుత్వపు ప్రత్యేకతను విచ్ఛిన్నం చేస్తుంది. ప్రభుత్వపు శక్తిని, అధికారమును గిల్డ్ సామ్యవాదము తక్కువ అంచనా వేసింది. గిల్డ్ సామ్యవాదము యొక్క అధికారంలేని రాజ్యముచే శాంతిభద్రతలు కాపాడుటకు వీలు కాదు, యుద్ధాలు మరియు తిరుగుబాట్లనుండి ప్రజలను కాపాడుటకు వీలుకాదని వ్యతిరేకులు విమర్శిస్తున్నారు.

6. భారతదేశంలో సామ్యవాదము

"సామ్యవాద రకమైన సమాజము" అనునదే భారతదేశం యొక్క సోషలిజమగును. 1950లలో భారత ప్రభుత్వం దీనిని తీసుకు వచ్చినది. జాతి,

కమ్యూనిజం మరియు సామ్యవాదం మధ్య గల భేదములు

కమ్యూనిజం	సామ్యవాదము
1. విప్లవము మార్పు యొక్క మంత్రసాని అగును.	1. పరిణామ మార్పులే ప్రయోజనాన్ని ఇచ్చును.
2. ధనవంతులు పేదలను దోపిడీ చేయడానికి ఉపయోగపడే సాధనము ప్రభుత్వమగును. కనుక మనం రాజ్యమును నిషేధించాలి.	2. రాజ్యమును మనము నిషేధించరాదు. రాజ్యమును ప్రజాస్వామ్యము మరియు ప్రజా సంక్షేమ ఆధారముగా మార్చి అమర్చాలి.
3. వర్గపోరాటం, మానవ చరిత్రలో మార్పు యొక్క ప్రాథమిక శక్తి అగును.	3. హింసతో కూడిన వర్గ పోరాటం అవసరం లేదు.
4. వ్యక్తిగత ఆస్తి హక్కును నిషేధించాలి.	4. వ్యక్తిగత ఆస్తి హక్కును మార్చాలి. సామాజిక సంక్షేమం కొరకు ఆస్తి హక్కుపై పరిమితులను విధించాలి.
5. చారిత్రక వస్తువులు (భౌతికవాదం) మానవ చరిత్రను వివరించగలవు. ఆర్థిక వ్యవస్థ మాత్రమే మానవ చరిత్రను నడిపిస్తుంది.	5. చారిత్రక వస్తువులు (భౌతికవాదం) మాత్రమే మానవ చరిత్రను వివరించవు. సంస్కృతి, మతము, రాజకీయము వంటి కారకాలు కూడా మానవ చరిత్రను నిర్ణయిస్తాయి.

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 157 01-02-2023 10:00:36

మత, భాష, కులం వ్యత్యాసం లేకుండా అందరికీ ప్రాథమిక అవసరాలు ఏర్పరచుటయూ పేదరికం, నిరక్షరాస్యత వంటివాటిని తొలగించుట మొదలగునవి భారతదేశపు సామ్యవాద సూత్రములు. 1950వ సంవత్సరం పార్లమెంట్ తన యొక్క తీర్మానం ద్వారా ప్రణాళికా సంఘాన్ని ఏర్పడినది. 1951వ సంవత్సరము నుండి పంచవర్ష ప్రణాళికలు అమలు చేయబడినవి. మనము ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగం కలిసి పని చేయు మిశ్రమ ఆర్థిక వ్యవస్థను అవలంభించాము. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ రంగ సంస్థలకు భారతదేశము ప్రాధాన్యతనిచ్చింది.

42వ రాజ్యాంగ సవరణ చట్టం సోషలిజాన్ని (సమధర్మాన్ని) రాజ్యాంగం యొక్క ఉపోద్ఘాతంలో చేర్చింది. 44వ రాజ్యాంగ సవరణ చట్టము ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల నుండి తొలగించి సాధారణ చట్ట హక్కుగా రాజ్యాంగపు 12వ భాగంలో చేర్చింది. రాజ్యాంగం యొక్క నాలుగవ భాగములో పనిచేసే హక్కు, కొద్దిమంది వద్దనే సంపద చేరకుండుట వంటి సోషలిజ అభిప్రాయములు చోటుచేసుకున్నవి. స్వాతంత్ర్యము పొందినప్పటినుండి 1991వ సంవత్సరం వరకు భారతదేశము సామ్యవాద అభిప్రాయములను అవలంభించింది.

8.4. జాతీయవాదము

అర్థం, ఆవిర్భావం (పుట్టుక) మరియు వ్యాప్తి

ఒక దేశముపై ప్రజలకు గల విధేయత, ఆప్యాయత, భక్తి వంటి భావనలను జాతీయవాదం అని అంటారు. ప్రజల మధ్య నిర్దిష్ట భూభాగమునకు, భాషకు లేదా భాషలకు, విలువలకు, సంప్రదాయాలకు విధేయత చూపునదే జాతీయవాదమగును. ప్రజల విధేయత అన్ని సమూహాల కంటే దేశం పట్ల ప్రాధాన్యముగా ఉండాలి. – ఎర్నెస్ట్ గెల్నర్ (Ernest Gellner). ఇతను "దేశము – జాతీయవాదము" (Nations and Nationalism) అను గ్రంథమును రచించారు. "జాతీయవాదం అనునది రాజకీయ వేదిక మరియు దేశ వేదిక ఒక మాదిరిగా ఉండాలని ప్రధానముగా బలపరచు రాజకీయ సిద్ధాంతము" అని ఆయన అన్నారు.

జాతీయవాదం నవీన కాలంలో ఇంగ్లాండునందు మొట్టమొదటగా ఆవిర్భవించింది. ఇది ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలలో ఫ్రెంచి విప్లవానంతరం వ్యాపించింది. ఉత్తర అమెరికా వలస కాలనీలు (బానిస దేశాలు) ఐరోపాకు వ్యతిరేకంగా తమ యొక్క జాతీయవాదాన్ని ఏర్పరచాయి. ఆసియా, ఆఫ్రికా దేశాలు పిదప వలసాధిపత్య జాతీయవాదం అను కొత్త జాతీయవాదాన్ని రూపొందించాయి. జాతీయవాదం ప్రపంచమంతా వ్యాపించుటకు పలు కారకాలు దారితీసాయి. పెట్టుబడిదారీవిధానం, ఫ్రెంచి విప్లవం, పారిశ్రామిక విప్లవం, ప్రపంచ యుద్ధాలు మరియు వలస ఆధిపత్యం వంటివి జాతీయవాదాన్ని పోషించాయి (అభివృద్ధి చేశాయి).

జాతీయవాదం యొక్క సిద్ధాంతాలు:

జాతీయవాదాన్ని గూర్చి పలు సిద్ధాంతాలు ఉన్నాయి. అవి:

- ఆదిమ జాతీయవాద సిద్ధాంతము
- సామాజిక జీవ జాతీయవాద సిద్ధాంతము
- సామాజిక సమాచార జాతీయవాద సిద్ధాంతము
- మార్క్సిస్ట్ జాతీయవాద సిద్ధాంతము
- ఉత్తర సైద్ధాంతిక జాతీయవాద సిద్ధాంతం

పై సిద్ధాంతములను శాశ్వత సిద్ధాంతములు మరియు నవీన సిద్ధాంతాలని విభజించవచ్చును. మొదటి రెండు సిద్ధాంతములు శాశ్వత సిద్ధాంతములుగాను, మిగతా మూడు సిద్ధాంతములు నవీన సిద్ధాంతములుగాను భావించబడుతున్నవి.

ఆదిమ జాతీయవాద సిద్ధాంతం:

ఆది కాలం నుండి ఒక ప్రాంతంలో జీవిస్తూయున్న ప్రజలు తమలో ఏర్పరచుకొను ఆప్యాయతా భావమే జాతీయవాదమగును. భాష, మతము, ప్రాంతము, జాతి వంటి కారకాల ఆధారముగా ఆది కాలమునుండి కలిసి జీవించుట వలన ఇక్కడ జాతీయవాదం ఏర్పడుతుంది. వారు తమ దేశం పట్ల జాతి భావమును, విధేయతను కలిగియున్నారు. తమ సమాజ కార్యములలో

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 158 01-02-2023 10:00:36

ప్రతిరోజు వ్యక్తిగతంగా పోటీలున్ననూ, ప్రజా జీవితంలో జాతి భావాల ఆధారంగా పని చేస్తారు. జాతి జాతీయవాదం అను విధానమును ఈ సిద్ధాంతము ఆదరిస్తుంది.

సామాజిక జీవ జాతీయవాద సిద్ధాంతము:

ఒక తల్లి ద్వారా వచ్చినవారి మధ్య కనపడు ప్రేమ భావమే జాతీయవాదమని ఈ సిద్ధాంతం సూచిస్తుంది. ప్రజలందరూ ఒక వంశానికి చెందినవారు, దేశం ఒక విస్తృతమైన కుటుంబం అగును. జాతీయవాదమనునది హేతుబద్ధతను భావోద్వేగమును కలిగియున్నది. ఇది ప్రాచీన మనస్సును, ఆధునిక సాంకేతికతను కలిగియున్నది. తమ సమూహపు మూలాలను తెలుసుకొనుటకు చరిత్రలో జాతీయవాదం ప్రయాణిస్తున్నది. అయితే సమీపంలో నివసిస్తున్న జాతి సమూహాలతో కలియునపుడు ప్రస్తుత కాలంలో ప్రయాణిస్తున్నది. తన ప్రజల మధ్య జాతి ప్రేమను కనబరుస్తుంది మరియు ఇతర ప్రజల మధ్య ద్వేషాన్ని జాతీయవాదం ఏర్పరచుచున్నది.

ఉత్తర సైద్ధాంతిక జాతీయవాద సిద్ధాంతం:

ఈ సిద్ధాంతమును పలు మేధావులు ఆదరించారు. దీనికి అంతోని గిడ్డన్స్, మైఖేల్‌మాన్, పాల్ బ్రాస్ మొదలగువారు మద్దతుదారులు. ప్రభుత్వమే జాతీయవాదాన్ని తీసుకువచ్చిందని ఈ సిద్ధాంతకర్తలు సూచిస్తున్నారు. దేశములు, జాతీయ భావములు మధ్యయుగ చరిత్రలో యున్నప్పటికీ ఆధునిక రాజ్యము వచ్చిన తర్వాతనే జాతీయవాదం పూర్తిగా అభివృద్ధి చెందిందని వారు సూచించారు. ఫ్రెంచ్ విప్లవం వలననే ఐరోపా దేశాలలో జాతీయవాదము ఏర్పడిందని అంతోని గిడన్స్ చెప్పారు.

సమాజశక్తికి నాలుగు ఆధారములు గలవని మైఖేల్‌మాన్ చెప్పారు. అవి: 1. సిద్ధాంత శక్తి 2. ఆర్థిక శక్తి, 3. సైన్య శక్తి, 4. రాజకీయ శక్తి. ఈ నాలుగు శక్తులు చరిత్రలో ఒకటిగాచేరి జాతీయవాదమును ఏర్పరచినవని చెప్పారు. సిద్ధాంతశక్తి కారకము 16వ శతాబ్దంలో ఇంగ్లాండ్‌నందు జాతీయవాదమును ఏర్పరిచింది. ఆర్థికశక్తి తర్వాతి కాలంలో పశ్చిమ ఐరోపాలోని అన్ని దేశములలో జాతీయవాదాన్ని ఏర్పరిచింది. పిదప సైన్యశక్తి మరియు రాజకీయశక్తి జాతీయవాదాన్ని అభివృద్ధి చెందించినవి.

ఉత్తర సైద్ధాంతిక జాతీయవాద విధానకర్తల మధ్య పలు విభేదాలు ఉన్నవి. అయితే అందరూ ఆధునిక దేశము మరియు వ్యాపార యాజమాన్యాలు జాతీయవాదాన్ని పెంపొందించినవని సూచించడంలో ఐకమత్యంగా ఉన్నారు.

సామాజిక సమాచార జాతీయవాద సిద్ధాంతం:

కార్ల్ డ్యూచ్, బెనెడిక్ట్ అండర్సన్ సామాజిక సమాచార జాతీయవాద సిద్ధాంతమును ప్రసిద్ధినొందించారు. ఇతను డ్యూచ్ దేశాన్ని గూర్చి ఈ విధముగా వర్ణించెను. "తక్కిన వారి కన్నా తమ బృంద సభ్యులతో సమర్థవంతంగా, మానసికంగా సమాచారాన్ని పంచుకునే ప్రజల బృందమే దేశము". అతను ఆర్థికము, చరిత్ర, జనాభా గణాంకాలు మొదలగు శాస్త్రములను చదివి ఒక నిర్ణయానికి వచ్చారు. దేశము మరియు జాతీయవాదం ఏర్పడుటలో సమాచార వ్యవస్థ ప్రధాన భాగస్వామ్యం వహించుచున్నది. ప్రజల మధ్య దేశీయ సమాచార వ్యవస్థ నైతిక మరియు రాజకీయ గుర్తింపును సృష్టించి, జాతీయతను పెంపొందించినదని ఇతను అభిప్రాయపడెను.

బెనెడిక్ట్ అండర్సన్ దేశాన్ని ఊహాత్మక సమాజము అనియు, జాతీయవాదమును ఊహాత్మక సమాజపు జీవశక్తి అని చెప్పారు. అతను 'ఊహాత్మక సమాజాలు' (Imagined Communities) అను గ్రంథమును వ్రాశారు. దేశమనునది మానవుని తలంపులలో, ఊహలో ఉన్నది. ఒక దేశపు పౌరులు, పౌరులందరితోను మాట్లాడుటలేదు, చూచుట లేదు. అయినప్పటికీ అందరినీ తమ ప్రజలుగా భావిస్తున్నారు. క్రికెట్ ఆడునపుడు మైదానములోనూ, టీవీల మునుపు కూర్చున్న కోట్లాది మంది ప్రజలు తమ జాతీయ జట్టు విజయం సాధిస్తే సంతోషపడుతారు. తమ జాతీయ జట్టు ఓడితే, తామే ఓడినట్లు చింతిస్తారు. పలుదేశాలలో పరమపదించిన పేరు తెలియని సైనికుల సమాధులు కలవు. అక్కడ ఖననం చేసిన సైనికుల పేర్లు తెలియకపోయినా

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 159 01-02-2023 10:00:36

ప్రజలు గౌరవం చూపుచున్నారు.

పెట్టుబడిదారీవిధానం మరియు ముద్రణా యంత్ర ఆవిష్కరణ జాతీయవాదం ఏర్పడుటకు ముఖ్యపాత్ర వహించినవని ఆండర్సన్ అంటారు. ముద్రణా యంత్రము కనిపెట్టిన పిదప కొన్నివేల గ్రంథాలు ఆంగ్లము, ఫ్రెంచ్, జర్మన్ భాషలలో ముద్రించి అమ్మబడినవి. ఈ గ్రంథములను ప్రజలు మరలా మరలా చదవడం వలన ఒకేవిధమైన భావాలు ప్రజల మనసులలో ఏర్పడినవి. మనమందరూ ఒకే సమాజమను భావము వారిలో ఏర్పడినది. పెట్టుబడిదారీవిధానం ఊహాత్మక సమాజమును ప్రేరేపించింది. యజమానులు లాభములను మనసులో ఉంచుకొని గ్రంథములను ముద్రించి ఎక్కువగా అమ్మారు. కనుక ముద్రణ యాజమాన్యం (ముద్రణ మరియు పెట్టుబడిదారీవిధానం) కలిసి ఊహాసమాజమును ఏర్పరిచి జాతీయవాదమును పెంపొందించాయి.

"చాలా చిన్న దేశాలలో కూడా ప్రజలు ఒకరినొకరు తెలుసుకొనియుండటంలేదు, కలుసుకొనుట లేదు, వినడం లేదు, అయినప్పటికీ ప్రతి ఒక్కరి మనసులోనూ సమాజ ఆలోచనలు ఉన్నవి.



సమాజములను నిజమా? అబద్దమా? అని భేదపరచనవసరం లేదు. అవి ఏ విధంగా ప్రజల మనసులలో జ్ఞాపకాలలో యున్నాయనుటే ముఖ్యము" **– బెన్‌డిక్ట్ ఆండర్సన్**

మార్క్సిస్ట్ జాతీయవాద సిద్ధాంతము

జాతీయవాదాన్ని పెట్టుబడిదారీ విధాన సంతానముగా మార్క్సిజం తెలుపుతుంది. పేదలను దోచుకోవడానికి ధనవంతులు జాతీయవాదమును ఏర్పరచారని ఈ సిద్ధాంతము అంటుంది. యాజమాన్య వర్గము ప్రైవేటు (వ్యక్తిగత) ఆస్తులను ఉంచుకొనుటతోబాటు పేదల శ్రమను దోచుకుంటున్నది. యాజమాన్య వర్గము జాతీయవాదాన్ని కార్మికవర్గపు భావోద్వేగాలను ప్రేరేపించి తన సొంత ప్రయోజనాల కొరకు ఉపయోగించుకుంటుంది. జాతీయవాద భావము దోపిడీని చట్టపరంగా చేయడానికి, కొనసాగించడానికి ధనవంతులచే ఏర్పరచబడిన భావమగును. శ్రామికులకు పితృదేశము లేదని కార్ల్‌మార్క్స్ చెప్పారు. కనుకనే 'కమ్యూనిస్ట్ మేనిఫెస్టో' అను తన గ్రంథంలో "ప్రపంచ కార్మికులారా ఏకం కండి, విప్లవం చేసి కొత్త ప్రపంచాన్ని తయారు చేయండి" అని అన్నారు. కార్ల్‌మార్క్స్ జాతీయవాదాన్ని నిరాకరించి. అంతర్జాతీయవాదానికి మద్దతునిచ్చారు. మైఖేల్ ఎక్టర్,టామ్ నరిన్ మొదలగువారు జాతీయవాదాన్ని మార్క్సిజం మార్గంలో పరిశోధించారు.

భారత జాతీయవాదము

భారత జాతీయవాదము 19వ శతాబ్దపు ద్వితీయార్ధమున ప్రారంభమైనది. మతము, భాష, ప్రాంతము, జాతి భేదాలను అధిగమించి భారతీయులు జాతీయవాదాన్ని పొందారు. రెండు రకాలైన కారకాలు భారత జాతీయవాదాన్ని పెంపొందించాయి. అవి: దేశీయ మరియు ఇతర జాతీయ కారకాలగును.

దేశీయ కారకాలకు సంబంధించినంత వరకు పలు శతాబ్దాలుగా మనమందరం భారతీయులమను భావము ప్రజల మనసులో ఏర్పడింది. రాజకీయ విభజనలను అధిగమించి, సంస్కృతిపరంగా ప్రజలందరూ ఐకమత్యంగా జీవించారు. ఆదికాలంనుంచే భిన్నత్వంలో ఏకత్వమను భావము భారత సంప్రదాయంలో బలపడియుంది. ఆధునిక భారత జాతీయవాద విత్తులు పలు శతాబ్దాల కాలం సంస్కృతిలో అభివృద్ధి చెందినవి.

ఇతర జాతీయ కారకాలకు సంబంధించినంతవరకు ఆంగ్లేయ వలస ఆధిపత్యము జాతీయవాదాన్ని తట్టిలేపింది. ఈ క్రిందివి ముఖ్య కారకములగును.

1. వలస ఆధిపత్యము, రాజకీయ, నిర్వాహక, ఆర్థిక, సమాచార వ్యవస్థను భారతదేశంలో ఏర్పరిచింది. రాజకీయములోనూ, నిర్వహణలోనూ 700పైగా గల భారత రాజ్యాలను వలస ఆధిపత్యము ఏకీకృతపరిచింది. ముందు భారతదేశము గ్రామ ఆర్థిక వ్యవస్థను అవలంబించింది. ఆంగ్లేయుల పాలన ఆధునిక ఆర్థిక వ్యవస్థను తీసుకువచ్చింది,

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 160 01-02-2023 10:00:36

ఆర్థికంగా భారతదేశమును బలపరిచింది. రైలు, తంతి తపాలా పద్ధతులను పరిచయంచేసి సమాచార వ్యవస్థలో భారతదేశమును ఏకీకృతం చేసింది. కనుకనే జాతీయవాదం అభివృద్ధి చెందుటకైన పరిస్థితి ఏర్పడింది.

2. వలస ఆధిపత్యము పాశ్చాత్య విద్యను భారతదేశానికి పరిచయం చేసింది. మనము ఆధునిక రాజకీయ భావనలైన స్వాతంత్ర్యము సమానత్వము, సార్వభౌమత్వము వంటి భావనలను తెలుసుకొన్నాము. మాతృదేశమైన భారతదేశము ఈ అధునాతన రాజకీయ భావనలను పొందాలని బలపరచబడినది.

3. వలస ఆధిపత్యము వలన భారతదేశ సమాచార భాషగా ఆంగ్లమును ఉపయోగించారు. వేలకొలది భాషలను మనము మాట్లాడుట వలన ప్రజలకు వారి మనోభావాలను తెలుపుటకు కష్టముగా ఉండినది. ఆంగ్ల భాష ఉపయోగం వలన జాతీయవాదులు భారతదేశాన్నంతటిని సంఘటితపరచి జాతీయవాదమును పెంచారు.

4. 19వ శతాబ్దంలో భారతదేశంలో పలురకాల మత మరియు సామాజిక సంస్కరణ ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. అందులో రాజా రామ్ మోహన్‌రాయ్ యొక్క 'బ్రహ్మసమాజం', మహారాష్ట్రలోని "ప్రార్థనా సమాజము" ముఖ్యమైనవి అగును. భారతదేశములో పునరుజ్జీవనం మరియు మార్పులను ఇవి తీసుకువచ్చాయి. భారతీయ సమాజం యొక్క ప్రతికూలతలైన సతీసహగమనం, కుల పద్ధతులు మరియు అంటరానితనము ఇవి ఎదిరించాయి. ప్రాచీన భారతదేశపు మంచి లక్షణాలు మరల బలపడటానికి ఇవి మార్గదర్శకత్వం వహించాయి.

5. ఆంగ్లేయ పాలకుల జాత్యహంకారము, భారత జాతీయవాదాన్ని పెంచింది. శ్వేత జాతీయుల (ఆంగ్లేయుల) భారం అనే భావన, వర్ణ వివక్షను చూపించింది. తెల్లవారు మాత్రమే ప్రపంచంలో అభివృద్ధిలోనూ, నాగరికతలోనూ ముందంజలో ఉన్నవారు. భారతీయులకు నాగరికతను ఇవ్వడానికి తెల్లవారి పాలన నడుస్తోందని శ్వేత జాతీయుల భారం కర్తవ్యం లేదా బరువు అను భావన చెప్పింది. దీని ద్వారా ఆంగ్లేయుల జాత్యహంకారం భారతీయులకు అర్థమయింది. దీనిని వ్యతిరేకించి భారత జాతీయవాదం అభివృద్ధి చెందింది.

6. ఆంగ్లేయ గవర్నర్ జనరలైన లిట్టన్ ప్రభువు యొక్క అహంకార పాలన భారత జాతీయవాదాన్ని పెంచింది. ఇతను భారతీయ పత్రికలపై అవసరములేని ఆంక్షలు విధించారు. ఇంగ్లాండు నుండి భారత దేశమునకు వస్తువులను దిగుమతి చేయుటకు ఆసక్తి చూపారు. భారత వస్తువులను ఎగుమతి చేయుటకు అడ్డుపడ్డారు. లక్షలాది ప్రజలు కరువు వలన బాధలు పడుతుంటే ఎటువంటి సహాయకచర్యలు చేపట్టలేదు. ఆఫ్ఘనిస్తాన్‌తో అనవసరంగా యుద్ధం చేసినందున కొన్ని వేల మంది భారత సైనికులు మరణించారు. ఈ కారకాల వలన భారత జాతీయవాదం పెరిగింది.

7. రిప్పన్ ప్రభువు ఒక గొప్ప ఆంగ్లేయ గవర్నర్ జనరల్. అతని పాలనలో ఇల్బర్ట్ అను పాలకవర్గ శాసనసభ్యుడు ఒక బిల్లును ప్రవేశపెట్టారు. ఐరోపీయులకు సంబంధించిన వ్యాజ్యములను భారతీయ న్యాయమూర్తులు విచారించవచ్చును అని ఈ బిల్లు సూచించింది. జాత్యహంకారము గలిగిన ఐరోపా వారు భారతీయ న్యాయమూర్తులకు ఈ అధికారం ఇవ్వరాదని ఒత్తిడి చేశారు. వీరి వ్యతిరేకత వలన రిప్పన్ ప్రభువు ఈ బిల్లును వదిలివేశారు. భారతీయ నాయకులు ఈ సంఘటన ద్వారా ఐరోపీయుల జాత్యహంకారాన్ని తెలుసుకున్నారు. పైగా ప్రజలు ఇష్టపడని ప్రభుత్వ ప్రణాళికలను వ్యతిరేకించుట ద్వారా, పోరాటాల ద్వారా ఉపసంహరింపచేయవచ్చు అను రాజకీయ గారడిని భారతదేశ నాయకులు గ్రహించారు. పై కారణాల వలన 19వ శతాబ్దంలో భారత జాతీయవాదం అభివృద్ధి చెందింది.

జాతీయవాదానికి ఎదురౌతున్న సవాళ్ళు

సమకాలీన జాతీయవాదం వివిధ సవాళ్ళను ఎదుర్కొంటోంది. కొన్ని సవాళ్ళు దేశానికి లోపల, కొన్ని సవాళ్ళు దేశానికి వెలుపల ఏర్పడుతాయి. వీటిలో వేర్పాటువాదము మరియు ప్రపంచీకరణ ముఖ్యమైనవి.

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 161 01-02-2023 10:00:36



జాతీయవాదం దుర్మార్గులకు చివరి ఆశ్రయం.
-విన్‌స్టన్ చర్చిల్.

వేర్పాటువాదము (Secessionism)

జాతీయవాదపు ప్రధాన శత్రువు వేర్పాటువాదము. ఇది జాతీయ దేశీయవాదమని పిలువబడుచున్నది. కెనడా దేశంలో క్యూబక్ పోరాటము, పాకిస్తాన్‌లో, బలూచిస్థాన్ ఉద్యమము, చైనాలో ఉయ్‌గర్ ఉద్యమము, స్పెయిన్‌లో కటాలన్ ఉద్యమము మొదలగు ముఖ్య వేర్పాటువాద ఉద్యమాలు ప్రపంచంలో కనబడుచున్నవి.

ఇతర జాతీయ కారకాలు

పలు ఇతర జాతీయ కారకాలు జాతీయవాదానికి వ్యతిరేకంగా యున్నాయి. ప్రపంచీకరణ ఒక ముఖ్యమైన కారకము. ఆర్థికము, వ్యాపారము సాంకేతికత, సంస్కృతి మరియు సంస్థలు మొదలగువాటిలో ఎక్కువ అనుసంధానాలకు ప్రపంచీకరణ అనునది అర్థమగును. ప్రపంచీకరణ దేశాల మధ్యగల ఆంక్షలను అధిగమిస్తుంది. ఆర్థికంగా బహుళ వ్యాపార సంస్థలు, దేశాలు దాటి లావాదేవిలు కొనసాగించి రాజకీయ పలుకుబడిని సైతం పొందియున్నాయి.

ప్రపంచ వ్యాపారసంస్థ ప్రపంచీకరణను అభివృద్ధి చేస్తుంది. "ఆంక్షలులేని వ్యాపారం" అనునది దీని లక్ష్యం అగును. ఇది పలు రకాల ఒప్పందాలను 1995 నుండి ఏర్పరిచి అంతర్జాతీయ వ్యాపారంలో గల ఆంక్షలను తొలగించియున్నది. వ్యాపార ఆంక్షలే గతంలో జాతీయవాద మూలాలుగా ఉండినవి.

ప్రపంచం మొత్తంమీద చదువుకున్న సమర్థవంతమైన ప్రజలు, దేశాలను వదిలి విదేశాలకు వలస వెళ్ళారు. ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా దేశాల నుండి పాశ్చాత్య దేశాలకు వలస వెళ్ళారు. భారతదేశము మరియు చైనాల నుండి కొన్ని వేలమంది చదువుకున్న యువకులు వలస వెళ్ళారు.

అంతర్జాతీయ ప్రాంతీయ సంస్థలు కూడా జాతీయతను ప్రభావితం చేశాయి. ఐరోపా యూనియన్ 27 ఐరోపా దేశాలను ఏకీకృతం చేసింది. ఇది ఆ దేశాల ఆర్థిక, రాజకీయ మరియు సాంస్కృతిక సమైక్యతకు దోహదపడింది. ఇది ఐరోపా పార్లమెంటు, ఐరోపా కౌన్సిల్ మరియు ఐరోపా కమిషన్‌ను ఏర్పరచింది. ఈ దేశాల కరెన్సీ 'యూరో'. దీని ద్వారా ప్రజల స్వేచ్ఛా వలసలు, మూలధనం, సేవ మరియు సరకుల రవాణా ప్రక్రియలు సాధ్యమైనది. ఈ యూనియన్‌లోని సభ్యదేశాలు వారివారి నిర్ణయాత్మక అధికారాల ద్వారా ప్రాంతీయ వ్యవస్థను రూపొందించి, 'గంపగుత్త సార్వభౌమాధికారం' (Pooled Sovereignty) సాధించుట ద్వారా తమ జాతీయవాద అభివృద్ధికి మరియు రాజ్య సార్వభౌమత్వానికి కృషిచేస్తున్నాయి. ఐరోపా ఖండము జాతీయవాదపు ఊయల అను స్థితి నుండి ప్రపంచీకరణ యొక్క దిక్సూచిగా మారియున్నది. ఐక్యరాజ్యాల అభివృద్ధి జాతీయవాద పట్టును సడలించియున్నది. జాతీయవాదము కనుమరుగై ప్రపంచ రాజ్యము ఏర్పడుటకు ప్రస్తుతం అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

తీవ్రవాద విధానాలు జాతీయవాదాన్ని బలహీనపరిచాయి. ఉదాహరణకు సలాఫిసం (స్వచ్ఛమైన ఇస్లాం) అనే నినాదంతో ఇస్లాం ప్రభుత్వం సిరియా, ఇరాక్ మొదలగు దేశాలలో ఖలీఫా పద్ధతిని 2014 నుండి తీసుకువచ్చినది. జాతీయవాదాన్ని అది నిరాకరించినది. ఇస్లాం ప్రజలందరూ ఖలీఫా పాలనాపద్ధతిలో ఉండాలని సూచించింది. పర్యావరణ కాలుష్యం జాతీయవాదాన్ని ప్రభావితం చేస్తున్నది. వాతావరణ మార్పు, ఆమ్ల వర్షము, ఓజోన్ క్షీణత వంటి రుగ్మతలు దేశాలను దాటి నష్టాలను ఏర్పరచుచున్నవి. ప్రపంచ పర్యావరణాన్ని కాపాడడం ప్రపంచ ప్రజల బాధ్యతయగును. కనుకనే పలు ప్రపంచ సమావేశాలు నిర్వహించుచున్నారు. సమాచార సంబంధాలు, సాంకేతికత జాతీయవాదాన్ని ప్రభావితం చేశాయి. అంతర్జాలం, చరవాణి, సామాజిక మాధ్యమాలు అనేక సమయాలలో జాతీయవాదాన్ని ప్రభావితం చేసి, ప్రపంచీకరణను ప్రోత్సహిస్తున్నవి.

జాతీయ రాజ్యాలు తమ జాతీయవాదాన్ని, జాతీయ ఆకాంక్షలను సమర్థంగా రక్షించలేకపోవుట వలన, సరిహద్దు వలసలు మరియు సరిహద్దు

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 162 01-02-2023 10:00:36

సమాచారం చేరవేత వంటివి మరింత ప్రబలుతున్నాయి. సమాచార విప్లవం ప్రపంచాన్ని ఏకంచేసిన కారణంగా 'విశ్వ గ్రామం' (Global village) భావన ఊపందుకొంది. ఇది భూలోక స్వర్గ జాతీయవాదానికి ఊతమిస్తున్నది.



అయినప్పటికీ 21వ శతాబ్దంలో జాతీయవాదం బలంగా ఉన్నది. జాతీయవాదం కనుమరుగయ్యే కాలము కనుచూపు మేరకు కనబడుటలేదు. అంతర్జాతీయ కార్యకలాపాలను ఇప్పటికీ జాతీయవాదం, జాతి ప్రయోజనాలు తీర్మానిస్తున్నాయి. ఐరోపా యూనియన్ నుండి ఇంగ్లాండ్ నిష్క్రమించడం, ప్యారిస్ వాతావరణ ఒప్పందము 2015 నుండి అమెరికా నిష్క్రమించుట (BREXIT) దీనికి ఋజువులగును.

8.5 ఫాసిజమ్

"బెనిటో ముస్సోలిని" ఫాసిజం అను నియంతృత్వ పార్టీని మరియు విధానాన్ని ఏర్పరిచారు. ఫాసిజం ద్వారా ఇటలీని 20 సంవత్సరములకు పైగా అతను పాలించారు. ఇటలీ భాషలో 'ఫాసి' అనగా కడ్డీల కట్ట అని అర్థము. ఆ దేశ ప్రాచీన చరిత్రలో రోమన్ పాలకుల చిహ్నంగా 'ఫాసి' ఉండినది. కడ్డీల కట్ట ఐకమత్యము మరియు బలాన్ని సూచిస్తుంది. ముస్సోలిని తన అనుచరుల భావాలను జాగృతం చేయడానికి తన పార్టీకి ఈ పేరు పెట్టారు.

నిదర్శన అధ్యయనం — ఉయ్‌గర్ వేర్పాటువాదం

జిన్‌జియాంగ్ అనునది చైనా యొక్క వాయువ్య హద్దులోగల రాష్ట్రము. చైనా భాషలో జిన్‌జియాంగ్ అనగా కొత్త సరిహద్దు అని అర్థమగును. ఇక్కడ నివసించు స్థానిక ప్రజలు (ఆదిమవాసులు) ఉయ్‌గర్ ముస్లిములు. చైనా ప్రభుత్వం, వారికి వ్యతిరేకంగా రాజకీయ ఆర్థిక వివక్షను అవలంభించుచున్నదని ఈ ప్రజలు ఆరోపణలు చేయుచున్నారు. చైనా మెజారిటీ ప్రజలైన హన్స్ తెగలకు చెందిన ప్రజలు ఉయ్‌గర్ ప్రజల రాష్ట్రంలో స్థిరపడుతున్నారు. స్థానిక ప్రజల (ఆదిమవాసుల) సంఖ్య తగ్గుతూ వస్తుంది. ఈ రాష్ట్రంలోని మొత్తం జనాభాలో 6 శాతంగా ఉండిన హన్స్ తెగలకు చెందిన ప్రజలు ప్రస్తుతం 40 శాతంగా అధికమయ్యారు. ఇంకా మతపరంగా చైనా ప్రభుత్వం తమకు వ్యతిరేకంగా నడుచుకొంటుందని స్థానిక ప్రజలు చెబుతున్నారు. గడ్డం పెంచకూడదని, వాహనాలలో ప్రయాణం చేయు స్త్రీలు ఫరదా ధరించరాదని ప్రభుత్వం మతానికి వ్యతిరేకమైన చర్యలు విధిస్తున్నట్లు ఈ ప్రజలు పేర్కొన్నారు. ఈ వేర్పాటువాదానికి వ్యతిరేకంగా చైనా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది.



11th Std Political Science Telugu Medium Chapter 8.indd 163 01-02-2023 10:00:36

ప్రపంచ యుద్ధమునకు తరవాత ఇటలీలో ఏర్పడిన సామాజిక, ఆర్థిక సమస్యలు ఫాసిజం రూపొందడానికి ముఖ్యకారణంగా యుండినవి. మొదటి ప్రపంచయుద్ధపు అంతమున జయించిన కూటమిలో ఇటలీ యుండిననూ దానికి ఏ ప్రయోజనమూ లభించలేదు, నిరాశ మాత్రమే మిగిలింది. నిరుద్యోగం, పెరుగుతున్న ధరలు రాజకీయ గందరగోళం మరియు ఆర్థిక వెనుకబాటుతనం మొదలగు సమస్యలతో ఇటలీ సతమతమయ్యింది.

ఇటలీ యొక్క అన్ని వర్గాల ప్రజలు యుద్ధం వలన బాధింపబడ్డారు. బెనిటో ముస్సోలిని తన వాక్చాతుర్యంచే బాధింపబడిన ప్రజలను ఫాసిస్ట్ పార్టీకి తీసుకు వచ్చారు. అతను 1922వ సంవత్సరం రాజధానిలో "రోమ్ కవాతు"ను జరిపించారు. ముస్సోలినీ యొక్క ప్రభావమును చూసి భయపడ్డ పాలకులు జాతీయ ఫాసిస్ట్ పార్టీ వద్ద పాలనను అప్పగించారు.

మీకు తెలుసా? R.M. మేక్ ఐవర్ ఫాసిజమును క్రింది, మధ్యతరగతి వర్గాల ఉద్యమమని వర్ణించారు.

ప్రాథమిక లక్షణాలు

ఫాసిజమ్ తీవ్ర జాతీయవాదాన్ని బలపరిచింది. ఇటలీయే ప్రపంచంలో గొప్ప దేశమని పేర్కొనినది. ఫాసిజం, ఇతర దేశాలు మరియు ప్రజల పట్ల ద్వేషాన్ని చూపింది. విధానాలలోనూ, కార్యాచరణలోనూ ఫాసిజమ్ సామ్రాజ్యవాదాన్ని అవలంబించింది. అది చేపట్టిన వలస కార్యాచరణలు ఆఫ్రికాను బాధించాయి. ఈ స్థితి రెండవ ప్రపంచ యుద్ధమునకు దారి తీసింది. జెవాని జెంటిల్ అనే ఫాసిస్టు విధానకర్త "ఫాసిజ సిద్ధాంతం" (Doctrine of Fascism) అను గ్రంథమును వ్రాశారు. ఫాసిజ రాజ్యము అనగా అధికారమును, సామ్రాజ్యమును కోరుకొను విధానము అని చెప్పారు. సామ్రాజ్యము అనగా భూమి, సైన్యము లేదా వ్యాపారానికి సంబంధించినది కాదు. అది నైతికతకు సంబంధించినది. ఫాసిజ సామ్రాజ్యం ప్రపంచ దేశాలను గెలవాలి, ఫాసిజ ప్రభుత్వం ఇటలీ చరిత్రలో మూడవ రోము సామ్రాజ్యమగును. ప్రాచీన రోమన్ సామ్రాజ్యము, పునరుజ్జీవన రోమన్ ఆధిపత్యం మొదలగువాటి తర్వాత ఫాసిజం యున్నదని ఇతను పేర్కొనెను.

ఫాసిజం యుద్ధగుణాన్ని తీవ్రంగా ప్రశంసించింది. "స్త్రీకి మాతృత్వం ముఖ్యమైనది, పురుషుడికి యుద్ధం ముఖ్యమైనది" అని ముస్సోలిని పేర్కొన్నారు. ఫాసిజం శాంతిని పిరికితనం అని అభివర్ణించింది. స్త్రీలను 'దేశం యొక్క పునరుత్పత్తిదారులు' అని ప్రశంసించింది.

ఫాసిజం తక్కువ అధికారం గల రాజ్యమును తిరస్కరించింది. నియంతృత్వము మరియు నిరంకుశ పాలనకు ఉత్సాహంగా మద్దతిచ్చింది. "ప్రభుత్వం వద్దే అన్నీ, ప్రభుత్వానికి బయట ఏమీ లేదు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏమీ లేదు" అనునది ముస్సోలిని యొక్క నినాదమగును. కొత్త సమాజమును రూపొందించుటకు ప్రభుత్వానికి అధికారం ఇవ్వబడింది. పౌరుల ఆలోచన మరియు చర్యలను ప్రభుత్వం నిర్ణయించింది. ఇటలీని ప్రపంచశక్తిగా మార్చుటకు, ప్రజలను ధైర్యవంతులుగా చేయుటకు ఫాసిజం ప్రయత్నించింది.

మీకు తెలుసా? ఫాసిస్ట్ సిద్ధాంతము ప్రజాస్వామ్యం, సామ్యవాదము మరియు కమ్యూనిజానికి వ్యతిరేకంగా ఏర్పడినది. ప్రజాస్వామ్యము మరియు సామ్యవాదము ఆధునికకాలపు ప్రగతిశీల ఆలోచనలను ప్రతిబింబించును. ఫాసిజం దీనికి వ్యతిరేకంగా వ్యవహరించింది.

కమ్యూనిజాన్ని జన్మ విరోధిగా ఫాసిజం అణచివేసింది. ఇటలీ యొక్క కమ్యూనిజ ఆలోచనాపరుడైన (మద్దతుదారుడు) గ్రామ్సీ ఫాసిజంచే చెరసాలలో బంధింపబడ్డారు. ఫాసిజం కమ్యూనిస్టు పార్టీ గ్రంథాలు, రచనలు మొదలగువాటిని నిషేధించింది. కమ్యూనిస్టు ప్రభుత్వం, సామాజిక వర్గం విప్లవం వంటి అభిప్రాయాలను ఫాసిజం నిరాకరించింది. కమ్యూనిజం చెప్పినట్లు వర్గాల వలన సమూహము విభజింపబడలేదు. సమూహము ఐక్యమత్యంగా యున్నదని ఫాసిజం పేర్కొనినది.

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 164 01-02-2023 10:00:36



ఫాసిజమ్ వ్యాపారానికి సంబంధించిన ప్రభుత్వ విధానానికి మద్దతు ఇచ్చింది. ప్రతి పరిశ్రమలోనూ వ్యాపారము, పనికి సంబంధించిన వ్యవస్థలుగా ఆ పరిశ్రమలలో భాగస్వామ్యమున్న యాజమాన్యానికి, కార్మికులకు మధ్య ఉన్న సమస్యలను ఆ పరిశ్రమలో గల వ్యవస్థలు తీర్చాలి. దేశ ప్రయోజనాలకు, ఉద్దేశ్యములకు అందరూ ప్రాధాన్యతనివ్వాలి. కార్మికులు సమ్మెలలో పాల్గొనరాదు. ఫాసిస్టు రాజ్యము కార్మికుల జీతాన్ని చాలా తక్కువగా నిర్ణయించింది. పరిశ్రమలు అవినీతి మరియు అసమర్థతతో దెబ్బతిన్నాయి. ఫాసిస్ట్ ఆర్థిక వ్యవస్థ యొక్క వెన్నెముకయైన పరిశ్రమలు కార్మికుల హక్కులను కాలరాసినవి.

విమర్శ

ఫాసిజం మానవ చరిత్రలో ఏర్పడిన చాలా దారుణ నియంతృత్వం అగును. ఇది అవకాశవాదాన్ని అనుసరించింది. మేధోపరంగా నిజాయితీ లేకుండా యుండినది. రెండవ ప్రపంచ యుద్ధంలో ఫాసిజం, నాజిసం మానవ జాతిపై అపరిమితమైన నాశనాన్ని కలిగించినవి. నాజిసం కంటే ఫాసిజం విధానపరంగా బలంగా యుండినందున 21వ శతాబ్దంలోనూ నిరంకుశ పాలకులను, ప్రభుత్వాలను విమర్శించుటకు ఫాసిజం అను పదము ఉపయోగించబడుతుంది.

8.6 నాజిసం

'అడాల్ఫ్ హిట్లర్' నాజిసం అను నియంతృత్వ విధానాన్ని సృష్టించారు. జర్మనీను రెండు ప్రపంచ యుద్ధాల మధ్య నాజిసం ద్వారా హిట్లర్ పరిపాలించారు. నాజి పార్టీ యొక్క అధికారిక పేరు "జాతీయ సోషలిస్ట్ జర్మన్ కార్మికుల పార్టీ" 1920వ సంవత్సరంలో తీవ్రమైన 25 ప్రణాళికాంశముల ద్వారా నాజీ పార్టీని హిట్లర్ ఏర్పరిచారు. పెద్ద కర్మాగారాలను జాతీయం చేయుట, యుద్ధకాల లాభాలను స్వాధీనం చేసుకొనుట, అధిక వడ్డీల నుండి ప్రజలను విడిపించుట వంటి ప్రణాళికలకు నాజీ పార్టీ మద్దతిచ్చింది. హిట్లర్ తన వాక్చాతుర్యంతో జర్మనీలోని అన్ని వర్గాలవారిని నాజీ సిద్ధాంతాలవైపు ఆకర్షించారు. "ప్రతియెక్కరికి ఆహారం, ప్రతి దేహానికి దుస్తులు, ప్రతి చేతికి పని, అందరికీ అన్ని" అనునది హిట్లర్ యొక్క వైఖరిగా ఉండినది. రక్తపాతం లేకుండా రాజ్యాంగ, పార్లమెంటరీ మార్గదర్శకత్వాలను ఉపయోగించి 1933వ సం॥ హిట్లర్ పదవికి వచ్చారు.





ఆవిర్భావానికి కారణం

జర్మనీలో నాజిసం ఉద్భవించడానికి ముఖ్యకారణంగా మొదటి ప్రపంచ యుద్ధమునకు తర్వాత ప్యారిస్ నగరంలో సంతకం చేసిన "1919 వర్సైల్స్ ఒప్పందం" ఉండినది. జర్మనీకి చేసిన రాజకీయ, ఆర్థిక, సైన్య అవమానాలను భావోద్వేగంతో మాట్లాడి హిట్లర్ ప్రజలను ఆకర్షించారు. అతను వ్రాసిన గ్రంథము పేరు "నా పోరాటం" (మైన్ క్యాంఫ్) అగును.

ప్రధాన లక్షణాలు

నాజిసం నియంతృత్వ పాలనను ఆదరించింది. జర్మన్ ఆలోచనాపరుడైన ఫ్రెడిరిక్ హెగెల్ అనునతను వ్రాసిన "రాజ్యము అనునది భగవంతుడు భూమిపై చేసే కవాతు", (The State is the march of God on earth) అను నినాదము నాజిసం యొక్క మూలంగా ఉండినది. ప్రభుత్వానికి ప్రజలు పూర్తిగా లొంగియుండాలని నాజిసం పేర్కొంది. నాజిసం యుద్ధ గుణములు గల విధానమగును. యుద్ధము నిరంతరమైనది, యుద్ధము సార్వత్రికమైనది. యుద్ధమే జీవితము, యుద్ధమే అన్నింటికీ ప్రారంభము అని నాజీలు ఉద్ఘాటించారు. నాజిసం యొక్క ఈ యుద్ధగుణము రెండవ ప్రపంచ యుద్ధమునకు దారి తీసింది.

నాజిసం యొక్క చాలా ముఖ్యమైన, సమస్యాత్మక నమ్మకం దాని జాత్యహంకార విధానము. అది ఆర్యన్ జాతి అభివృద్ధికి స్వచ్ఛతను బలపరచింది.

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 165 01-02-2023 10:00:36

ఆర్యన్ జాతిని ప్రపంచ మొదటి జాతిగా, మానవ కులం యొక్క యజమానిగా అది భావించింది. జర్మనీకి దగ్గరలో నివసించు స్లావ్ మరియు యూద జాతులను అది ద్వేషించినది. ఆర్యన్ జాతి యొక్క స్వచ్ఛతను కాపాడుటకు 1934వ సంవత్సరం నురమ్‌బర్గ్ చట్టములను నాజిసం ఏర్పరచింది. ఆర్యన్ ప్రజలకు ఇతర జాతి ప్రజలకు మధ్య జరుగు వివాహాలను అది నిషేధించింది.



హింసా శిబిరాలు



హింసాత్మక మారణహోమం

నాజిసం యూదులకు వ్యతిరేకంగా హింసను ప్రేరేపించినది. జర్మనీ ఓటమికి యూదులే కారణమని నాజిసం పేర్కొంది. జర్మనీ ప్రజల రక్తమును త్రాగి యూదులు జీవిస్తున్నారని వారిని ద్వేషించింది. హింసా శిబిరాలలో బంధించబడి లక్షలాది యూదులు చంపబడ్డారు. దీనిని యూదుల సామూహిక వినాశనముగా యూద ప్రజలు అనుసరిస్తున్నారు.

నాజిసం జర్మనీ యొక్క సరిహద్దులను విస్తరించాలనుకొంది. ఇతర దేశాలను జర్మనీ యొక్క వలస బానిసలుగా చేయాలనుకుంది. జర్మనీ ప్రజలను వలస దేశాలలో స్థిరపరచాలనుకుంది. ఇంగ్లాండ్ కన్నా చాలా పెద్ద వలసాధిపత్యశక్తిగా జర్మనీ కావాలని నాజిసం ప్రయత్నించింది. నాజిసం ఇతర విధానాలైన సామ్యవాదము, సరళీకరణ మరియు అంతర్జాతీయవాదం మొదలగువాటిని ద్వేషించింది. వీటిని అవలంభించు సోవియట్ యూనియన్, అమెరికా మరియు ఇతర దేశాలను అది వ్యతిరేకించింది.

నాజిసం నాయక ఆరాధనను నమ్మినది (ఆదరించింది). "హిట్లర్ అంటే జర్మనీ, జర్మనీ అంటే హిట్లర్" అను భావమును ప్రజలపై రుద్దింది. ప్రజలందరూ సమానమను భావమును అది నిరాకరించింది. హిట్లర్ జర్మనీ భాషలో Fuehrer అనగా నాయకుడని పిలువబడ్డారు. జర్మనీ దేశమే నాయక దేశమని పిలవబడింది.

కృత్యము

చిత్రాలను చూడటం

ప్రియ విద్యార్థులారా! నాజిసం జాతి హత్యలు చేసినదని ప్రస్తుతము మీకు తెలుసు. నాజిసం యొక్క దారుణాల గూర్చి పలు చిత్రాలు తీసియున్నారు. "సిండ్‌లర్స్ లిస్ట్" అను చిత్రము పలు ఆస్కార్ అవార్డులను (బిరుదులను లేదా బహుమతులను) పొందింది. నాజి దారుణాలను భావాలుగా తీసిన చిత్రమిది. ఈ చిత్రమును విద్యార్థులందరూ చూడవలెను.



నాజిసం హేతుబద్ధమైన వాదనను తీవ్రంగా వ్యతిరేకించింది. ప్రజల భావాలకు భావోద్వేగాలకు ముఖ్యత్వమిచ్చింది. ఏక పార్టీ పాలనకు మద్దతు ఇచ్చింది. నాజీ పార్టీ తప్ప మిగతా అన్ని పార్టీలు అణిచివేయబడినవి. నాజీ పార్టీ సంస్థాగత (అమరిక) క్రమానుగత సిద్ధాంతము మేరకు ఏర్పాటు చేయబడింది. పార్టీ యొక్క అధికారములన్నీ హిట్లర్ వద్దనే కేంద్రీకృతమయినవి.

క్లుప్తముగా చెప్పినట్లయితే నాజిసం నియంతృత్వం జాతి అహంకారాన్ని, హేతుబద్ధతకు వ్యతిరేకమైన విధానాన్ని అవలంభించింది. రెండవ

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 166 01-02-2023 10:00:37

ప్రపంచ యుద్ధంలో జర్మనీ ఓటమి, హిట్లర్ యొక్క ఆత్మహత్య నాజిసం విధానాలను, పార్టీని చెరిపివేసింది. రెండవ ప్రపంచ యుద్ధమునకు తరువాత ప్రజాస్వామ్యము, పార్టీలపోటీ విధానము జర్మనీలో పాతుకుపోయినందున నాజిసం మరలా అభివృద్ధి చెందలేదు.

పదకోశము

స్వతంత్రముగా ఉండనీయడం (Laissez Faire): ఇది ఫ్రెంచ్ భాషా పదము. స్వతంత్రముగా యుండనివ్వడం అనునది దీని అర్థం. రాజ్యము తమ ఇష్టప్రకారం మానవులను స్వతంత్రంగా ఉండనివ్వాలి.

మార్కెట్ ఆర్థికవ్యవస్థ: డిమాండ్ మరియు సరఫరా ఆధారంగా నడిచే ఆర్థిక వ్యవస్థ.

సాంఘిక సంక్షేమ రాజ్యము: సామాజిక సంక్షేమ కార్యక్రమాలను అమలుచేయు రాజ్యము.

క్రమబద్ధీకరించుట (Perestroika): క్రమబద్ధీకరించుట అనునది దీని అర్థము. సోవియట్ రష్యా అధ్యక్షుడు మైఖల్ గోర్బచేవ్ ఆర్థిక వ్యవస్థను క్రమబద్ధీకరించుటకు తీసుకువచ్చిన ప్రణాళికే ఇది.

పారదర్శకత (Glasnost): రష్యా ప్రజలకు రాజకీయ హక్కులను సోవియట్ రష్యా అధ్యక్షుడు మెఖేల్ గోర్బచేవ్ ఈ ప్రణాళిక తీసుకువచ్చారు.

న్యూడీల్ (New Deal): ఆర్థిక మాంద్యము నుండి అమెరికా ఆర్థిక వ్యవస్థ కోలుకొనుటకు అధ్యక్షుడైన ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ దీనిని పరిచయం చేశారు.

ప్రజాస్వామ్య కేంద్రము: లెనిన్ ప్రజాస్వామ్య కేంద్రమును తీసుకువచ్చారు. ప్రజాస్వామ్యము, అధికార కేంద్రము కలిసి ఇక్కడ కనబడుతుంది.

కమ్యూనిజం చైనామయమగుట: కమ్యూనిజ సిద్ధాంతాన్ని చైనాకు తగ్గట్లు మార్చుకొనుట.

ఆధిపత్యం (Hegemony): రాజ్యము నైతికత, మేధస్సు ద్వారా ప్రజలపై ఆధిపత్యం చెలాయించేలా చేస్తుంది అనుట దీని అర్థము.

ఊహాత్మక సామ్యవాదము: కార్ల్‌మార్క్స్ కాలమునకు మునుపుయుండిన సామ్యవాదము.

ఫేబియన్ సామ్యవాదము: పురాతనకాల రోమన్ జనరల్ పేరుతో ప్రారంభించబడినది ఫేబియన్ సామ్యవాదము. సరైన సమయం వచ్చు వరకు వేచియుండి పని చేయడం దీని విధానమగును.

గిల్డ్ సామ్యవాదము: మధ్యయుగకాలంలో ఐరోపా కళాకారుల అనుబంధాన్ని సూచించే సామ్యవాదము.

ఆదిమ జాతీయవాద సిద్ధాంతము: ఒక నిర్దిష్ట భాష, జాతి మరియు ప్రాంతపు ప్రజలు పురాతనకాలమునుండి కలిసి జీవించుట వలన ఏర్పడిన జాతీయవాదం.

ఊహా సమాజాలు: బెన్‌డిక్ట్ ఆండర్సన్ "ప్రజల ఊహల్లో, మనసులో నడుచు సమాజము" అని అన్నారు.

శ్రామికులు (Proletariat): కార్ల్‌మార్క్స్ శ్రామికులను సూచించడానికి ఈ ఫ్రెంచ్ భాషా పదాన్ని ఉపయోగించారు.

U.S.S.R: యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్. 15 రష్యా కమ్యూనిస్టు రిపబ్లిక్ దేశాల అధికారిక పేరు.

BREXIT: ఐరోపా యూనియన్ నుండి ఇంగ్లాండు నిష్క్రమించడం.

ప్రపంచీకరణ: ఆర్థిక, వ్యాపార, సాంకేతిక రంగాలలో ప్రపంచము కలిసి పనిచేయుట ప్రపంచీకరణ.

ఫాసిజం: ఇటలీ భాషలో ఫాసి అనగా "కడ్డీల కట్ట". ఐక్యమత్యము మరియు బలాన్ని ఇది సూచిస్తుంది.

హింసా శిబిరాలు: యూదు ప్రజలను అడాల్ఫ్ హిట్లర్ బంధించి హింసించిన ప్రదేశాలు.

మూల్యాంకనము

I సరియైన సమాధానాలను ఎన్నుకొనుము

1. ఏ భావజాలం ప్రభుత్వాన్ని అవసరమైన చెడుగా భావించింది?
   అ) ప్రతికూల ఉదారవాదము ఆ) అనుకూల ఉదారవాదము
   ఇ) మార్క్సిజం ఈ) అరాజకత్వవాదం విధానం

2. అనుకూల ఉదారవాదం ప్రభుత్వాన్ని ఎలాంటి సాధనంగా భావించింది?
   అ) శాంతి భద్రత ఆ) దోపిడి ఇ) సామాజిక సంక్షేమము ఈ) విప్లవము

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 167 01-02-2023 10:00:37

3. స్వేచ్ఛావాదానికి మద్దతిచ్చినవారు ఎవరు?

అ) నాక్ ఆ) నాసిక్ ఇ) F.A. హయక్ ఈ) వీరందరూ

4. ఆధిపత్య భావనను సమర్థించినవారు ఎవరు?

అ) కార్ల్‌మార్క్స్ ఆ) లెనిన్ ఇ) ఆంటనియో గామ్సీ ఈ) మావో

5. "కమ్యూనిస్టు పార్టీ కమ్యూనిజ దృక్పథానికి ముందుండి పని చేయాలి" అని ప్రచారం చేసింది ఎవరు?

అ) కార్ల్‌మార్క్స్ ఆ) లెనిన్

ఇ) మావో ఈ) స్టాలిన్

6. కమ్యూనిస్టు భావజాలానికి మావో యొక్క ప్రధాన సహకారం ఏ రూపంలో కనిపిస్తుంది?

అ) కమ్యూనిజం చైనామయం అగుట ఆ) చారిత్రక భౌతికవాదం

ఇ) మిగులు విలువ ఈ) పైవేవీ కావు

7. జతపరుచుము

1. బెర్నార్డ్ షా – అ. ఊహాత్మక సామ్యవాదము
2. రాబర్ట్ ఓవెన్ – ఆ. పరిణామక్రమ సామ్యవాదము
3. ఎడ్వర్డ్ బెర్న్ స్టెయిన్ – ఇ. గిల్డ్ సామ్యవాదము
4. D.H. కోల్ – ఈ. ఫేబియన్ సామ్యవాదము

అ) 1-అ 2-ఆ 3-ఇ 4-ఈ

ఆ) 1-ఈ 2-అ 3- ఆ 4-ఇ

ఇ) 1-అ 2-ఈ 3-ఇ 4-ఆ

ఈ) 1-ఇ 2-ఆ 3-ఈ 4-అ

8. ఫేబియన్ సామ్యవాదము ఎవరి పేరున ఏర్పడింది?

అ) రోమన్ జనరల్ ఆ) రష్యన్ జనరల్

ఇ) ఆంగ్లేయ జనరల్ ఈ) భారతీయ జనరల్

9. గిల్డ్ సామ్యవాదము క్రింది వాటిలో దేనిని సమర్థించినది?

అ) ఆధునిక మధ్యకాల గిల్డ్ సంస్థ ఆ) విద్య వంటి విధులను చేయు ప్రభుత్వం

ఇ) శాంతియుత పద్ధతిలో మార్పు ఈ) పైవన్నీ

10. క్రింది వారిలో ఎవరు కమ్యూనిస్టు ఆలోచనాపరుడు కాదు?

అ) కార్ల్ పాపర్ ఆ) కార్ల్ మార్క్స్

ఇ) లూయిస్ అల్‌తుసర్ ఈ) అంటోనియో గ్రామ్సీ

11. సామ్యవాదము యొక్క భారతీయ రకం

అ) సిండికలిజం ఆ) ఫేబియన్ సామ్యవాదము

ఇ) సామ్యవాద సరళ సమాజము ఈ) గిల్డ్ సామ్యవాదము

12. జాతీయతను ఊహా సమాజమని ఎవరు వర్ణించారు?

అ) కార్ల్ డ్యూస్చ్ ఆ) బెన్‌డిక్ట్ ఆండర్సన్

ఇ) మైఖెల్ మాన్ ఈ) ఆంటోని గిడన్స్

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 168 01-02-2023 10:00:37

13. "శ్రామికులకు పితృభూమి లేదు" అని ఎవరు చెప్పారు?

అ) బెన్‌డిక్ట్ ఆండర్సన్ ఆ) కార్ల్ డ్యూస్చ్

ఇ) అరిస్టాటిల్ ఈ) కార్ల్ మార్క్స్

14. 'మెయిన్ క్యాంఫ్' గ్రంథ రచయిత ఎవరు?

అ) కార్ల్ మార్క్స్ ఆ) ప్లాటో

ఇ) అడాల్ఫ్ హిట్లర్ ఈ) ఆడమ్ స్మిత్

15. నాజిసం దేనిని ఆదరిస్తుంది?

అ) ఆర్యన్ జాతి ఉన్నతి ఆ) జాతీయ సమానత్వం

ఇ) యూదుల ఉన్నతి ఈ) ఐరోపా ఉన్నతి.

16. కథనము : గ్రామ్సి ఉన్నతవాద ఆధిక్యమును ఆదరించెను.

కారణము : అభివృద్ధి చెందిన దేశములు వెనుకబడిన దేశములపై ఆధిపత్యమును చెలాయించవచ్చును.

అ) కథనము మరియు కారణము రెండూ సరియైనవి. కారణము కథనమునకైన సరియైన వివరణ

ఆ) కథనము మరియు కారణము రెండూ సరియైనవే. కానీ, కారణము కథనమునకైన సరియైన వివరణ కాదు.

ఇ) కథనము సరి. కానీ, కారణము తప్పు.

ఈ) కథనము సరికాదు. కానీ, కారణము సరి.

II. క్రింది ప్రశ్నలకు సంక్షిప్తముగా సమాధానములిమ్ము.

1. చరిత్ర యొక్క ముగింపు అనగా నేమి?
2. ప్రజాస్వామ్య కేంద్రము అనే పదాన్ని వివరించండి.
3. నూతన మార్క్సిజం గురించి క్లుప్తంగా వివరణ ఇవ్వండి.
4. తమ దేశాలలో స్వేచ్ఛావాదం అమలు చేసిన నాయకుల పేర్లు తెలపండి.
5. సాధన మార్క్సిజం అంటే ఏమిటి?
6. జాతీయవాదం ఆదిమ జాతీయవాద గుర్తింపులపై ఆధారపడియుందా?
7. ఆదర్శవాద ప్రభుత్వ సాధనాలను వివరించండి?

III. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా జవాబులిమ్ము.

1. అనుకూల ఉదారవాదంలో ప్రభుత్వ విధులను వివరించండి.
2. గ్రామ్సీ యొక్క ఆధిపత్య భావన గురించి మీరు ఏమి అర్థం చేసుకున్నారు?
3. కమ్యూనిజానికి లెనిన్ చేసిన కృషి గురించి వివరంగా వ్రాయము.
4. కమ్యూనిజాన్ని సామ్యవాదముతో పోల్చుము.

IV. క్రింది ప్రశ్నలకు వివరముగా జవాబులిమ్ము.

1. స్వేచ్ఛావాదం యొక్క భావజాలాన్ని విశ్లేషించండి.
2. మావో భావజాలం యొక్క ప్రధాన లక్షణాలను పరిశీలించండి.
3. ఫాబియన్ సామ్యవాదము యొక్క ముఖ్య లక్షణాలను వివరించండి.
4. భారత జాతీయవాదం ఏర్పడడానికి గల కారకములను జాబితా చేయుము.
5. ఫాసిస్ట్ సిద్ధాంతము యొక్క ముఖ్య అంశాలను చర్చించండి.

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 169 01-02-2023 10:00:37

పరిశీలనా గ్రంథాలు

1. Anderson, B. (1983) Imagined Communities: Reflections on the Origins and Spread of Nationalism. London: Verso
2. Gauba, O.P. (2009) An Introduction to Political Theory, New Delhi: Macmillan Publishers India Ltd.
3. Heywood, Andrew(2003) Political Ideologies: An Introduction, London: Macmillan
4. IGNOU Political Science Study Materials, B.A and M.A
5. Rajeev Bhargava & Ashok Acharya (Ed) (2016) Political theory: An Introduction, New Delhi: Thomson press.
6. Ramasamy, Sushila (2009) "Political Theory – Ideas and Concepts, Chennai: Macmillan India Ltd.

అంతర్జాల కృత్యము

అధ్యాయము 8 రాజకీయ భావజాలము-I

ఈ కార్యాచరణ ద్వారా వివిధ తత్వాలను మరియు తత్వవేత్తలను గూర్చి తెలుసుకొనవచ్చును.



రాజకీయ విధానాలు

మెట్టు

మెట్టు 1. క్రింది URL లేదా QR ను ఉపయోగించి histropedia పేజీకి వెళ్ళుము.

మెట్టు 2 కార్యాచరణ విండోలో histropedia మొదటి పేజీ కనిపిస్తుంది. కుడివైపు గల search ను తట్టి communism అని వ్రాయాలి.

మెట్టు 3 ఈ తత్వపు కాలక్రమంలో ప్రారంభకాలం నుండి ప్రస్తుతకాలం వరకు గల తత్వము (communism) గూర్చిన వివరములు కనబడును.

మెట్టు 4 మొత్తం వెదికి వివిధ తత్వాలు మరియు తత్వవేత్తల గురించి వేర్వేరు కాలాలను తట్టి ఆ కాలక్రమంలో జరిగిన వాటిని గూర్చి తెలుసుకొనవచ్చును. పైగా లింకులను తట్టి ప్రతియొక్క తత్వాన్ని గూర్చి తెలుసుకొనవచ్చును.

Download Link

*చిత్రములు సూచనలకు మాత్రమే.

*If browser requires, allow Flash Player or Java Script to load the page.

URL: http://www.histropedia.com/

11th Std Political Science Telugu Medium Chapter 8.indd 170 01-02-2023 10:00:38

అధ్యాయము
9

రాజకీయ భావజాలములు - భాగం II
(Political Ideologies – Part II)



అభ్యసన లక్ష్యాలు

- 'అరాజకత్వవాదం' శబ్దోత్పత్తి, అర్థము, లక్షణాలు, రకాలు మరియు ఆలోచనాపరులను గూర్చి తెలుసుకొనుట.
- స్త్రీవాదం యొక్క అర్థం, ఆవిర్భావం మరియు రకాలను గురించి తెలుసుకొనుట.
- స్త్రీల సాధికారత అభివృద్ధికి భారత ప్రభుత్వం తీసుకొన్న చర్యలను గురించి తెలుసుకొనుట.
- కమ్యూనిజం పుట్టుక, ఆలోచనాపరులు మరియు ముఖ్యలక్షణాలను గూర్చి స్పష్టతను పొందుట. మానవుడు, సమాజము, హక్కులు, న్యాయము మొదలగువాటిపై కమ్యూనిజం యొక్క ప్రభావశీలతను తెలుసుకొనుట.
- ఆధునికోత్తరవాద సిద్ధాంతపు అర్థము, ఆలోచనాపరులను గూర్చి తెలుసుకొనుట. వాస్తవాలు, ప్రత్యేకతలు గుర్తింపు రాజకీయాలపై దాని ప్రభావమును గూర్చి తెలుసుకొనుట.
- తీవ్ర జీవావరణశాస్త్రము, నిస్సార జీవావరణ శాస్త్రము, పర్యావరణ రాజకీయ సిద్ధాంతములు మొదలగువాటి ఆధారవిధానాలను అర్థం చేసుకొనుట
- భారతదేశంలోని ముఖ్యమైన పర్యావరణ ఉద్యమాలు (జీవావరణ ఉద్యమాలు) గూర్చి తెలుసుకొనుట.

9.1 అరాజకత్వవాదం (Anarchism)

మానవుని ప్రధాన గుణమైన పరస్పర సహకారంతో స్వపరిపాలనా వ్యవస్థను బలపరచు రాజకీయ విధానానికి అరాజకత్వవాదం ('Anarchism') అని పేరు. ఆంగ్ల నామము 'anarchism' గ్రీకు భాషా పదమైన 'anarchos' నుండి వచ్చినది. దీనికి 'అనధికారికం' అని అర్థము. ఫియరి జోసఫ్ ప్రౌదాన్ లాభాన్ని దొంగతనము అని వర్ణించారు. అరాజకత్వ పద్ధతిని మొట్టమొదట ఆదరించినవారిలో ఫియరీ జోసఫ్ ప్రౌదాన్ ముఖ్యుడు.



రష్యన్ ఆలోచనాపరుడు క్రోపోట్కిన్ మరియు రష్యన్ రచయిత 'లియో టాల్ స్టాయ్' మొదలగువారు ఈ సిద్ధాంతానికి మద్దతిచ్చారు.

అన్ని రకాలైన అధికారాలను తొలగించవలెను. మానవులను ప్రభుత్వము, వ్యక్తి, ఆస్తి హక్కులు, మతము మొదలగువాటి నుండి విడిపించవలయును. మానవుల పరస్పర సహకారం ఆధారంగా కొత్త పద్ధతిని ఏర్పరచాలని అరాజకత్వ విధానం సూచిస్తుంది.

అరాజకత్వవాదం ప్రభుత్వాన్ని నిరుపయోగంగా భావిస్తుంది. ప్రజల హక్కులను ప్రభావితం చేసి నైతిక అభివృద్ధిని అడ్డుకొనుట వలన ప్రభుత్వము ఒక చెడు అడ్డంకి అగును. ప్రభుత్వము వలన ఎలాంటి ఉపయోగంలేదు. అది పనికిరానిది, ఏ పనిని ప్రభుత్వము చేయకుండుట వలన దానిని తొలగించవలెనని ఈ విధానం సూచిస్తుంది. మరొక ప్రఖ్యాత అరాజకత్వ తత్వవేత్తయగు 'బకునిన్' "ఒక రాజ్యమునందలి ఆధిక్యతా విధేయతలను ఒక వర్గం మరో వర్గంపై చెలాయించును. ఇది అన్ని రాజ్యాలకు వర్తించును" అని పేర్కొనెను.

అరాజకత్వవాదం గందరగోళాన్ని మరియు అనైక్యతను సృష్టించలేదు. ఇది శాంతి మరియు ఐక్యతను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నది. మానవులు ప్రకృతి సిద్ధంగా సహకార ఆలోచనను, పరస్పర సహకారాన్ని కలిగినవారు. ప్రభుత్వమనునది ఒక కృత్రిమ ఏర్పాటు అగును. మానవుని సహకార గుణాన్ని అది నశింపచేస్తుంది. మానవుని స్వాతంత్ర్యమును, హక్కులను ప్రభావితం చేస్తున్నది. కనుక అరాజకత్వవాదం ప్రభుత్వాన్ని తొలగించి, స్వీయ అభిప్రాయము ప్రకారం సహకారాన్ని

11th Std Political Science Telugu Medium Chapter 9.indd 171 03-08-2022 15:21:33

మూలంగా కలిగిన కొత్త సమాజాన్ని సృష్టించాలని సూచిస్తున్నది. ప్రతి స్త్రీ మరియు పురుషుడు సంతోషంగా ప్రజాజీవితంలో భాగస్వామ్యం వహిస్తారు.



అరాజకత్వం

అన్నిరకములైన ప్రభుత్వ అధికారములు అవసరములేదు, అసహ్యకరమైనది. కనుక మానవులు మరియు సమూహాల సమన్వయంతో పరస్పర సహకారంతో కొత్త సమాజాన్ని రూపొందించాలి.

అరాజకత్వవాదం గందరగోళపరచదు. **అరాజకత్వవాదం** సుస్థిరతను ఏర్పరచదు.

అరాజకత్వం సొంత హక్కుల విధానం ప్రకారం జీవితమును కొనసాగిస్తుంది.



అరాజకత్వ మద్దతుదారులు ఎలాంటి మినహాయింపులు ఆశించకుండా అధికార దుర్వినియోగాన్ని వ్యతిరేకిస్తారు.

అరాజకత్వవాదం పాలనలేని సమాజానికి మద్దతివ్వలేదు. పాలకులులేని సమాజాన్ని ఆదరిస్తున్నది. అరాజకత్వవాదం సొంత హక్కులు మరియు సొంత నిర్ణయాలను కలిగిన విధానాలను ఆదరిస్తుంది. ప్రతి మానవుడు సొంత నిర్ణయాలు తీసుకోగల హక్కును కలిగియున్నాడు. అలాగే ప్రతి స్త్రీ మరియు పురుషుడు తన దేహము మరియు ప్రాణముపై హక్కు కలిగియున్నారు. ప్రభుత్వము ఈ రెండు విధానములను ఉల్లంఘించుటవలన మనము దానిని తొలగించవలయును. అరాజకత్వవాదం ప్రభుత్వాన్ని మాత్రమేగాక కుటుంబము, మతము మొదలగు సామాజిక సంస్థలను వ్యతిరేకిస్తుంది. కొంతమంది తత్వవేత్తలు వ్యక్తిగత ఆస్తి హక్కులను ఎదిరించుచున్నారు.

ప్రభుత్వాన్ని లేకుండా చేయాలని మార్క్సిజం సూచించు విధంగానే అరాజకత్వవాదం కూడా సూచిస్తుంది. అయినప్పటికీ మార్క్సిజంకు అరాజకత్వవాదానికితేడాలున్నాయి. అరాజకత్వవాదం ప్రభుత్వమును వెంటనే తొలగించాలని చెబుతుంది. అయితే సోషలిజం ఏర్పడిన పిదప తనంతట తానుగా ప్రభుత్వము పడిపోతుందని మార్క్సిజం చెబుతోంది.



జెరార్డ్ కసేయ్ 21వ శతాబ్దంలో అరాజకవాదాన్ని ఆదరించారు. ప్రభుత్వాన్ని అతడు అపరాధి సంస్థగా (దోషిగా) వర్ణించారు. ప్రభుత్వములేని సమాజములను కొత్తగా రూపొందించాలని అన్నారు.

పలు రకములైన అరాజకత్వవాద ఉపవిభాగాలు:– తాత్విక అరాజకత్వవాదం, సోషలిజ అరాజకత్వవాదం, విప్లవ అరాజకత్వవాదం, కొత్త ఉదారవాద అరాజకత్వవాదం అని పలు ఉపవిభాగాలు కలిగియున్నవి. వీటి మధ్య పలు తేడాలున్నవి. వీటిలో ఎక్కువ విభాగాలు ప్రభుత్వాన్ని తొలగించాలని సూచిస్తాయి. అయితే, కొత్త ఉదారవాద అరాజకవాద విధానము ప్రభుత్వమును తొలగించవద్దు, దాని అధికారాన్ని తగ్గిస్తే చాలంటున్నది.

పలు తత్వవేత్తలు అరాచకవాద విధానాలను విమర్శిస్తారు. మానవుని ప్రకృతి గుణానికి విరుద్ధమైనదని అంటారు. దాని భావములు విస్తారమైనవి (లోతైనవి కావు) అని విమర్శిస్తారు. మానవుని స్వార్థ గుణాన్ని వారు చూడలేదు. మానవులందరూ పరస్పర సహకారంతో యున్నారు. సందర్భముల వలన ప్రేరణ పొంది స్వార్థంతో వారు పనిచేయవచ్చు. ప్రభుత్వములేని సమాజము చాలా సమస్యలను ఏర్పరచును. తీవ్రవాదం, అంతర్జాల నేరాలు, పర్యావరణ కాలుష్యం మొదలగునవి

11th Std Political Science Telugu Medium Chapter 9.indd 172 03-08-2022 15:21:33

మానవ జాతిని బాధించవచ్చు. ప్రభుత్వము లేదంటే తీవ్రవాదులు అణు ఆయుధములను చేజిక్కించుకొని ప్రపంచమును నాశనం చేయవచ్చు.

9.2 స్త్రీవాదము (Feminism)



స్త్రీల సాధికారిత అభివృద్ధి కొరకు ప్రయత్నించు ఉద్యమాలు, విధానాలకు స్త్రీవాదమని పేరు. స్త్రీ పురుష సమానత్వాన్ని స్త్రీవాదం ఆదరిస్తుంది (మద్దతిస్తుంది). ఆధునిక రాజకీయ సిద్ధాంతములో 19వ శతాబ్దపు చివరన స్త్రీవాదం ఏర్పడింది. శాస్త్రీయంగా స్త్రీ మరియు పురుషుడు సమానమని నిరూపించబడినందున స్త్రీవాదం ఏర్పడినది.

పలు రకములైన స్త్రీవాద విధాన పాఠశాలలు రాజకీయశాస్త్రములో కనబడుచున్నవి.

1. ఉదారవాద స్త్రీవాదం
2. మార్క్సిస్ట్ స్త్రీవాదం
3. తీవ్ర స్త్రీవాదం
4. పర్యావరణ స్త్రీవాదము
5. వలసానంతర స్త్రీవాదము



1. ఉదారవాద స్త్రీవాదము (Liberal Feminism)

ఉదారవాద స్త్రీవాదము 19వ శతాబ్దంలో ఏర్పడినది. పురుషులతో సమానంగా స్త్రీలకు రాజకీయ హక్కులను కోరింది. స్త్రీలు బానిసలుగా చేయబడియున్నారు, ఓటు హక్కుతో సహా రాజకీయ హక్కులు ఇవ్వబడిన స్త్రీలు కూడా పురుషులకు సమానంగా అభివృద్ధి చెందవచ్చును. ప్రభుత్వము పురుషుడిని, స్త్రీని సమానంగా చూచు ఒక సాధనమగును. ప్రకృతిసిద్ధంగా ప్రభుత్వము స్త్రీలకు వ్యతిరేకమైనది కాదు. ఉదారవాద స్త్రీవాదం పాశ్చాత్య ప్రజాస్వామ్య దేశాలలో స్త్రీలకు సమానమైన ఓటుహక్కును ఇచ్చి గొప్ప ఘనతను సాధించింది.

2. మార్క్సిజవాద స్త్రీవాదము (Marxist Feminism)

మానవుల మధ్య ఆస్తిహక్కు ఏర్పడినందుననే స్త్రీలు బానిసలుగా చేయబడ్డారు. మానవ చరిత్ర యొక్క రెండవ భాగమైన పురాతనకాల బానిస పద్ధతిలో వ్యక్తిగత ఆస్తులు ఏర్పడ్డాయి. కార్ల్‌మార్క్స్ స్నేహితుడైన ఫ్రెడరిక్ ఏంజెల్స్ "కుటుంబము, వ్యక్తిగత ఆస్తులు మరియు ప్రభుత్వ మూలాలు" (The Origins of the Family, Private Property and the State) అను గ్రంథాన్ని వ్రాసారు. వ్యక్తిగత ఆస్తులు ఏర్పడ్డాక పురుషులు ఆధిపత్యం చెలాయించారు. స్త్రీలు బానిసలుగా చేయబడ్డారు అని ఆయన అన్నారు. కార్మిక వర్గాల విప్లవాలు చెలరేగిన సందర్భంలో యాదృచ్ఛికంగా మహిళా సాధికారిత విప్లవం మొలకెత్తింది. స్త్రీలు జాతీయ స్వాతంత్ర్యము పొందెదరని, పురుషుల వద్ద ఆస్తులు ఉండదని, సంపదంతా అందరికీ ఉమ్మడిగా ఉంటుందని కమ్యునిస్టు విప్లవం పేర్కొంది. సమానత్వం అనునది మగవారిలో మాత్రమేకాదు; స్త్రీలు మరియు పురుషుల మధ్య ఉండవలసినది.

3. తీవ్ర స్త్రీవాదము (Radical Feminism)

స్త్రీలకు, పురుషులకు మధ్య ఎలాంటి అసమానతలు లేవు. స్త్రీలు పురుషులచే దోపిడీ చేయబడుచున్నారు అని తీవ్ర స్త్రీవాదం పేర్కొనుచున్నది.

11th Std Political Science Telugu Medium Chapter 9.indd 173 03-08-2022 15:21:48

సైమన్ డి బ్యూవర్ "రెండవ లింగము" (Second Sex) అను గ్రంథమును రాశారు. స్త్రీలు జన్మించుటలేదు, రూపొందింపబడుచున్నారు అను భావమును ఇతను వక్కాణించారు. పుట్టే సమయంలో (జన్మతః) పురుషులు, స్త్రీలు సమమైన నైపుణ్యాలు కలిగియుంటారు. పురుషాధిపత్య ప్రపంచం సంస్కృతి, ప్రచారాల ద్వారా స్త్రీలను బానిసలుగా చేస్తుంది. పురుషాధిక్యం, ప్రకృతి న్యాయానికి వ్యతిరేకంగా స్త్రీలను బానిసలుగా చేస్తుంది. లింగ వ్యత్యాసాలే కృత్రిమ మరియు అన్యాయమైన అసమానతలను కల్పించుచున్నది. ప్రపంచమంతా పలు సంస్కృతులు స్త్రీలకు పలురకములైన మర్యాదలను ఇవ్వడం ఈ భావానికి సాక్ష్యమగును.

కరోల్ హనీష్ అను ప్రఖ్యాత స్త్రీవాది "వ్యక్తిగత జీవితంలో కూడా రాజకీయాలు" (Personal is Political) అను నినాదం ద్వారా పురుషులు స్త్రీలను బానిసలుగా మార్చుటను వివరించారు. మానవుల జీవితాలను వ్యక్తిగత జీవితము, ప్రజా జీవితం అని రెండు విధాలుగా ఉదారవాద రాజకీయాలు విభజించియున్నాయి.

వ్యక్తిగత జీవితము కుటుంబానికి సంబంధించినది. ఇక్కడ ప్రేమ, ఆప్యాయతలు నిండియుంటుంది. పోటీ, అసూయ ఉండదు. కుటుంబ వేదికపై స్త్రీలు నివసిస్తారు. ఇక్కడ రాజకీయముండదు. కానీ, ప్రజాజీవితంలో పోటీ, అసూయ నిండియుంటుంది. పురుషులు ఇందులో భాగస్వామ్యం వహిస్తారు. రాజకీయము మరియు అధికార పోటీలో పురుషులు పాల్గొంటారు. ఈ అభిప్రాయములను కరోల్ హనీష్ నిరాకరించారు. ప్రజా జీవితంలోనేకాక వ్యక్తిగత జీవితంలోనూ పోటీ, అసూయ ఉన్నాయి. భార్యాభర్తల బంధాలలో కూడా అధికారము, పోటీ ఉండవచ్చును. వ్యక్తిగత కుటుంబ జీవితంలో స్త్రీలు బానిసలుగా చేయబడుచున్నారు.

వ్యక్తిగత కుటుంబ జీవితంలోనూ రాజకీయము, మహిళా హక్కులు, సమానత్వం, అధికారములను గూర్చి మాట్లాడవలెను. పురుషులకు సమానమైన అధికారమును స్త్రీలు పొందాలి. కనుక, వ్యక్తిగత జీవితంలోనూ రాజకీయముందని అతను చెప్పారు.

4. పర్యావరణ స్త్రీవాదం (Eco Feminism)

పర్యావరణ స్త్రీవాదం ప్రకృతి యొక్క స్త్రీవాద వివరణను అందించును. స్త్రీవాదం మరియు పర్యావరణ విభాగాలు అనే రెండు భావజాలములు పర్యావరణ స్త్రీవాదములో కలిసిపోయినవి. ఇవి పర్యావరణ క్షీణత మరియు స్త్రీల మోసగింపుకు పితృస్వామ్య వ్యవస్థే కారణమని ఆరోపించినది. పర్యావరణ స్త్రీవాదపు ముఖ్య ఆలోచనాపరులు ఫ్రాంకోస్ డి ఎబోన్నే, రోస్‌మేరీ రూథర్, నెస్రా కింగ్ మరియు వందనా శివ మొదలగువారు.



రెండు విధాలైన పర్యావరణ స్త్రీవాదాలు ఉన్నాయి. ఒకటి తీవ్ర స్త్రీవాదం, రెండవది సాంస్కృతిక స్త్రీవాదం. తీవ్ర స్త్రీవాదం "పురుషాధిక్యాన్ని నాశనం చేస్తేనే ప్రకృతిని, స్త్రీలను కాపాడగలమని" అంటుంది.

సాంస్కృతిక స్త్రీవాదం ఆహారము తయారుచేయుటలోనూ, సంతానమును పెంచుటలోనూ స్త్రీలు ప్రకృతికి దగ్గరగా యున్నారని సూచిస్తుంది. ప్రకృతి నాశనము వలన పురుషుల కంటే స్త్రీలు ఎక్కువగా బాధింపబడుచున్నారు. మానవ జీవితంలో పని విభజన పద్ధతుల వలన ప్రకృతి నాశనమగునపుడు స్త్రీలకు ఎక్కువ కష్టములు ఏర్పడుచున్నవి. కావున ప్రకృతిని, స్త్రీలను కాపాడవలెను.

5. వలసానంతర స్త్రీవాదం (Post-Colonial Feminism)

వలసానంతర స్త్రీవాదము 1980లలో ఆసియా, ఆఫ్రికా దేశాలలో ఉద్యమాలుగాను, తత్వాలుగాను ఏర్పడింది. ఆడ్రి లార్డ్ అను స్త్రీవాది వలసాధిపత్యానికి తర్వాత ఆధిపత్య స్త్రీవాదాన్ని ప్రారంభించారు.

11th Std Political Science Telugu Medium Chapter 9.indd 174 03-08-2022 15:21:48

"నిపుణుల సాధనాలు నిపుణుల గృహాలను ఎప్పుడూ పగులగొట్టవు" (The Master's Tools Will Never Dismantle the Master's House) అను ముఖ్య గ్రంథాన్ని రాశారు. యాత్రి సృవాక్, చంద్ర దల్పతే మెహంతి, ఎథల్ క్రాలే మొదలగువారు వలసవాద తర్వాతి కాలపు ఆధిపత్య స్త్రీవాదులగుదురు.

"స్త్రీలందరూ ఒకేరకమైన అణచివేత కారణంగా బాధింపబడుచున్నారని" చెప్పరాదని ఆడ్రి లార్డ్ చెప్పారు. అలా భావిస్తే పురుషాధిక్యంలోని పలు లక్షణాలను మనము చూడలేము. పురుషాధిక్య సాధనాలు ఏ విధంగా ఉపయోగపడుచున్నాయన్న విచక్షణలేక స్త్రీలు యుంటారు. తెల్లవారి పురుషాధిక్యంలో ఒక ఆఫ్రికా, అమెరికా స్త్రీగా నేను ఎదుర్కొన్న కష్టాలు అనుభవాలు తప్పుగా చూపబడుతున్నాయి.



వలసవాద తర్వాతి స్త్రీవాదం పాశ్చాత్య స్త్రీల ఉద్యమ భావాలను వ్యతిరేకించింది. వారి అనుభవాలను ప్రపంచమంతా గల స్త్రీల అనుభవాలుగా చిత్రించుటను వీరు వ్యతిరేకిస్తారు. ప్రపంచమంతా స్త్రీలు ఒకే మాదిరిగా ఉండుట లేదు. వర్గము, జాతి, మతము, దేశము వంటి కారణాల ద్వారా స్త్రీల మధ్య పలు తేడాలున్నాయి. పాశ్చాత్య స్త్రీవాద భావములు ప్రపంచంలోని ఇతర భాగాలలో ఉన్న స్త్రీల స్థితిని ప్రతిబింబించుట లేదు. ఆసియా, ఆఫ్రికా స్త్రీలు పాశ్చాత్య వలస ఆధిపత్యం వలన పెద్దమొత్తంలో బాధింపబడ్డారు. పాశ్చాత్యవాదులు వలస ఆధిపత్యము ఎదుర్కోనందువల్ల దానిని గూర్చి మాట్లాడుటలేదు. ఆఫ్రికా ఖండంలో స్త్రీలు జాతి వివక్ష, బానిస వ్యవస్థ, తప్పనిసరి వలస విధానాలు వంటి కష్టాలను ఎదుర్కొంటున్నారు. పాశ్చాత్య స్త్రీలు వీటిని ఎదుర్కొనుటలేదు. పాశ్చాత్య స్త్రీవాదము తమను విద్యావంతులుగా, రాజకీయ చైతన్యం గల ఆధునిక శక్తి పొందిన స్త్రీలుగా తలచుకుంటుంది. దానితోబాటు ఆసియా, ఆఫ్రికా స్త్రీలను అధికారములేని, చైతన్యంలేని నిష్క్రియాత్మక జాతిగా పరిగణిస్తుంది. ఈ విధానము సరైనది కాదు. ఆసియా, ఆఫ్రికా స్త్రీలు వలస ఆధిపత్యము, పురుషాధిక్యం వంటి రెండు దోపిడీ శక్తులచే బాధించబడియున్నారు. ఈ విధంగా వలసానంతర స్త్రీవాదం పాశ్చాత్య వలస ఆధిపత్యాన్ని విమర్శిస్తుంది. ఇంకనూ ఆసియా, ఆఫ్రికా దేశాల రాజకీయ ఆలోచనలలో స్త్రీలు ఎదుర్కొను వ్యక్తిగత సమస్యలను గూర్చి గమనించుటలేదని వలసవాద తర్వాతి స్త్రీవాదం సూచించుచున్నది.



భారత ప్రభుత్వం – మహిళా సాధికారత

భారత ప్రభుత్వము మహిళల అభివృద్ధికి ముఖ్య ప్రణాళికలను అమలు చేయుచున్నది. 73వ మరియు 74వ రాజ్యాంగ సవరణ చట్టము గ్రామ, నగర స్వయంపాలక సంస్థలలో మూడింట ఒక భాగము స్థానాలను స్త్రీలకు కేటాయించుచున్నవి. గడిచిన 20 సంవత్సరములుగా అమలులోయున్న మహిళా రిజర్వేషన్ బిల్లు మహిళలకు పురోగతిని మరియు రాజకీయ అధికారాన్ని ఇచ్చియున్నది. అత్యున్నత న్యాయస్థానం విషాకా మార్గదర్శకత్వాలు (Vishaka Guidelines) అను భద్రతను తన తీర్పు ద్వారా మహిళలకు ఇచ్చియున్నది. కార్యాలయాలలో

11th Std Political Science Telugu Medium Chapter 9.indd 175 03-08-2022 15:21:49

మహిళలపై జరుగు లైంగిక వేధింపులను అడ్డుకొనుటకు విషాకా మార్గదర్శకత్వాలు ప్రయత్నిస్తున్నాయి. పార్లమెంటు కార్యాలయాలలో మహిళలకు వ్యతిరేకమైన లైంగిక వేధింపులను నిషేధించు చట్టం అమలు చేయబడింది. అంతర్గత ఫిర్యాదుల కమిటీ మరియు స్థానిక ఫిర్యాదుల కమిటీ మొదలగునవి కార్యాలయాలలో ఏర్పరచాలని ఈ చట్టము చూస్తుంది. అంతకుమునుపు పార్లమెంట్ 2005వ సంవత్సరం గృహ హింస మహిళల రక్షణ చట్టమును అమలు చేసినది. చివరికి లింగ సమానత్వం మానవజాతిలో సగభాగం గల మహిళల పురోగతికి దారితీస్తుంది. స్త్రీవాదం దీనికి ప్రయత్నిస్తుంది.

చర్చ



పార్లమెంటులోనూ, చట్టసభలలోను మహిళలకు రిజర్వేషన్ ఉండాలని చాలా సంవత్సరములుగా కోరుచున్నారు. ఈ కోరిక యొక్క ప్రధాన సారాంశమేమనగా మూడింట ఒక వంతు సీట్లు మహిళలకు ఇవ్వాలి. పార్లమెంటులోనూ, చట్టసభలలో మహిళా రిజర్వేషన్ కోరుచు తరగతి గదిలో చర్చించండి.



నిజమైన పురుషులు మహిళలను హింసించరు

గృహ హింసను ఆపండి

9.3 సామాజిక సమధర్మవాదము (Communitarianism)

సముదాయవాదము (సామాజిక సమధర్మవాదము) ఒక రాజకీయ సిద్ధాంతముగా 1980లో ఏర్పడింది. మెఖేల్ శాండిల్ అను పండితుడు "ఉదారవాదం మరియు న్యాయ హద్దులు" (Liberalism and the Limits of Justice) అను గ్రంథాన్ని వ్రాశారు. ఈ గ్రంథంలో కొత్త ఉదారవాదాన్ని మరియు జాన్‌రాల్స్ యొక్క న్యాయ సిద్ధాంతాన్ని అతను విమర్శించారు. 1840లలో ఆంగ్ల పండితుడైన గుడ్విన్ బార్మి సమాజవాది (communitarian) అను పదాన్ని పరిచయం చేసెను. అయినప్పటికీ సముదాయవాదము 20వ శతాబ్దపు అంతమున సంపూర్ణ రూపముదాల్చింది.

సామాజిక సమధర్మవాదము



వ్యక్తిగత మరియు సమాజ హక్కులు మరియు బాధ్యతలను సమతుల్యం చేయడం.

సముదాయవాదము మరియు ఉదారవాదము అను రెండు సిద్ధాంతములకు వ్యతిరేకముగా మార్క్సిజం రూపొందినది. ఉదారవాదం వ్యక్తులకు అధిక ప్రాముఖ్యతనిస్తుందని కమ్యూనిజం ఆరోపించింది. మార్క్సిజం ఒక మతతత్వమనుటను సముదాయవాదము నిరాకరించింది. ఉదారవాదం ప్రపంచంలోని చాలా భాగాలలో అనుసరించబడటం వలన సముదాయవాదము దానిని ఎక్కువగా విమర్శించింది.

సముదాయవాదం ప్రాముఖ్యత

సముదాయవాదం మానవుడు శూన్యంలో జన్మించలేదని వాదిస్తుంది. మానవుడు ఒక సాంస్కృతిక, సామాజిక జంతువు అగును. మానవుడు నిర్దిష్ట సమాజములో, సంస్కృతిలో జన్మిస్తాడు. మానవుని నమ్మకము, ప్రవర్తన, నైపుణ్యాలు, సామర్థ్యాలు, వైఖరులు మొదలగునవి అతని సమాజముచే రూపొందించబడుతాయి. ప్రతి వ్యక్తి సమాజము ఇచ్చు అవకాశములను ఉపయోగించి జీవించును. మానవుడు అణువులాగా ఒంటరిగా నివసించడు. సమాజంతో కలిసిమెలసి జీవిస్తాడు. మానవుడు తన సముదాయము నుండి

11th Std Political Science Telugu Medium Chapter 9.indd 176 03-08-2022 15:21:49

పూర్తి స్వతంత్రంగా ఆటంకములు లేకుండా నడవడం లేదు బదులుగా అతను సముదాయంతో దృఢమైన సంబంధం కలిగియున్నాడు.

ఉదాహరణకు తమిళనాడులో జన్మించు, నివసించు బాలలు తమిళంలో సులభంగా, సరళంగా మాట్లాడగలరు. జపాన్‌లో జన్మించి, నివసించు బాలలు జపాన్ భాషలో సరళంగా మాట్లాడుతారు. కంప్యూటర్ సాంకేతికత ఎక్కువగా ఉన్న దేశంలో జీవించే వ్యక్తి (మానవుడు) కంప్యూటర్ నిపుణుడుగా మారుతాడు. అదేసమయంలో సమాచార సాంకేతికత అభివృద్ధి చెందని దేశాలలో నివసించు వ్యక్తి దాదాపుగా ఆ రంగంలో నిపుణుడిగా ఉండడు.

ప్రభుత్వ సిద్ధాంతము

ప్రజా క్షేమాన్ని అభివృద్ధిచేయు సాధనమే ప్రభుత్వమని సముదాయవాదము చెబుతున్నది. ప్రజా సంక్షేమము అనే భావము అన్ని సముదాయములలోనూ ఉంది. ప్రతి సముదాయము తన ఉద్దేశ్యములు, లక్ష్యములు, కార్యాచరణలను అందరి ప్రాథమిక అభివృద్ధి కొరకు, ప్రజా సంక్షేమమును అభివృద్ధి చేయడానికి ఏర్పాటు చేయును. ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ధృవీకరించు ప్రయత్నములలో పాల్గొంటుంది. ప్రజా సంక్షేమాన్ని నశింపజేయు కార్యాలను అది నిషేధిస్తుంది. పైగా సముదాయము ప్రజాస్వామ్యం ఆధారముగా ఎన్నుకోబడిన ప్రభుత్వానికి మద్దతిస్తుంది. సముదాయ కోరికలకు చెవిమొగ్గిడి మరియు సముదాయముపై బాధ్యత కలిగిన ప్రభుత్వమే మంచి ప్రభుత్వమని సముదాయవాదం అంటుంది.

హక్కుల సిద్ధాంతము (Concept of Rights)

హక్కులు మరియు బాధ్యతలు దగ్గరి సంబంధము కలిగినవని సముదాయవాదము అంటుంది. ఉదారవాదం యొక్క వ్యక్తుల స్వపరిపాలన మరియు హక్కులపై కలిగియున్న మితిమీరిన ఆశను సముదాయవాదము విమర్శిస్తుంది. బదులుగా సముదాయ సంక్షేమమే ముఖ్యమని అంటుంది. సమాజం, ప్రజాక్షేమం కోసం వ్యక్తిగత హక్కులను నియంత్రించవచ్చునని సముదాయవాదము వాదిస్తుంది. ప్రతి మానవుడు తన క్షేమం గూర్చిన ఆలోచనను కలిగియుండవచ్చును. అయితే, ప్రజా సంక్షేమమనే అభిప్రాయాన్ని అంగీకరించి నడుచుకొనవలెను.

సానుకూల హక్కులు అను నూతన అభిప్రాయమును సముదాయవాదము ఆదరిస్తుంది. ప్రభుత్వ రాయితీలతో విద్య, గృహ వసతి, సురక్షిత వాతావరణము, పరిశుభ్రత వంటి హక్కులను సమాజంలోగల అందరికీ కల్పించుట ప్రభుత్వపు కర్తవ్యమగును.

న్యాయ సిద్ధాంతము (Concept of Justice)

సముదాయవాదము "జాన్‌రాల్స్" మరియు ఇతర స్వేచ్ఛావాదుల న్యాయ భావనను నిరాకరిస్తుంది. న్యాయం అనేది విశ్వవ్యాప్తం. ఎందుకనగా అది మానవుని హేతుబద్ధతతో ఏర్పడుతుందన్న జాన్‌రాల్స్ అభిప్రాయాన్ని సముదాయవాదము అంగీకరించలేదు. ప్రపంచమంతటికీ సరిపోవు న్యాయ సిద్ధాంతము అనేది లేదు. ప్రతి సముదాయము తనకంటూ ఒక న్యాయ విధానాన్ని ఏర్పరచుకొనియుంటుంది. ప్రతి రెండు సముదాయాల మధ్య న్యాయ విధానము మారియున్నదని సముదాయవాదము సూచిస్తుంది.

క్లుప్తంగా చెప్పాలంటే మానవుని జీవితంలో సముదాయం అత్యవసరమని సముదాయవాదము వాదిస్తుంది. "సముదాయములో ఉన్న మరియు స్థిరపడిన మానవుడు" (situated and embedded man) అనే భావన సముదాయవాదపు మూలంగా కలదు. ప్రభుత్వము ప్రజలకు సానుకూల హక్కులు వొసంగి, ప్రజా క్షేమాన్ని అభివృద్ధి చెందించాలి, రక్షించాలి. అయితే, సముదాయవాదము భవిష్యత్తులో సమాజ లేదా సామూహిక నియంతృత్వానికి దారితీస్తుందని ఉదారవాదం ప్రతివిమర్శ చేస్తుంది.

9.4 ఉత్తర ఆధునికవాదము (POST MODERNISM)

ఆధునికత్వాన్ని వ్యతిరేకించి ఏర్పడిన పలురకాల భావాలను ఉత్తర ఆధునికవాదం

11th Std Political Science Telugu Medium Chapter 9.indd 177 03-08-2022 15:21:49

అని అంటాము. ఫ్రెడరిక్ నీట్షే, జాక్ డెరిడా, మెఖేల్ ఫుకాల్ట్, జీన్ ఫ్రాంకయిస్ మొదలగువారు దీనిని ఆదరిస్తున్నారు. ఆధునికత్వం రాజకీయ విధానములో 2000 సంవత్సరాలకుపైగా ఆధిక్యం కనబరిచింది. హేతుబద్ధత, విశ్వతత్వము, ఏకకారక ప్రపంచ వివరణ పద్ధతి మొదలగు విధానాలు ఆధునికత్వపు వెన్నెముకగా ఉన్నవి. ఈ విధానాలను ఉత్తర ఆధునికవాదం నిరాకరిస్తుంది. ప్రత్యామ్నాయ ఆలోచనలను అందిస్తుంది. పాశ్చాత్య రాజకీయ విధానాలలో కొద్ది సంవత్సరాలకు మునుపు ఉత్తర ఆధునికవాదం ఏర్పడి అభివృద్ధి చెందుచున్నది.

మీకు తెలుసా?

రాబర్ట్ డి. పుట్నం అను మేధోవేత్త సముదాయవాదము ఏర్పడుటలో ముఖ్యపాత్ర వహించారు. బౌలింగ్ అను ఆటను పుట్నం పరిశీలించారు. పలు సంవత్సరాలకు మునుపు చాలామంది అమెరికన్లు బౌలింగ్‌ను ఆటను ఆడేవారు. తమ మధ్య సామాజిక బంధాలు, జ్ఞానం, నైపుణ్యాలు మొదలగువాటిని పెంచుకోవడానికి వారు ఈ ఆటను ఉపయోగించుకున్నారు. తర్వాతి కాలంలో టీవీలు, అంతర్జాలం వంటి కొత్త వసతులు, వినోద సాధనాలు వచ్చాయి. ఎక్కువగా ఇలాంటి కొత్త సాంకేతిక వినోద సాధనాలతో గడపడానికి ప్రజలు ఇష్టపడ్డారు. తత్ఫలితంగా బౌలింగ్ ఆట ప్రజల మధ్య ఆదరణను కోల్పోయింది. ప్రజల సామాజిక కార్యాచరణలు, సంబంధాలు కనుమరుగయ్యాయి. కాలక్రమేణా రాజకీయ ఆసక్తి ప్రజల మధ్య తగ్గింది. ప్రజాస్వామ్య బలాన్ని తగ్గించే విధంగా ప్రజల రాజకీయ అనాసక్తి ఎక్కువయ్యింది. ప్రజాస్వామ్యం బలంగాయుండాలంటే ప్రజల మధ్య సామాజిక సంబంధాలు ఎక్కువవ్వాలి.





ఉత్తర ఆధునికవాద పితామహునిగా ఫ్రెడరిక్ నీట్షేను భావిస్తున్నారు. "భగవంతుడు మరణించాడు" అనునది అతని ప్రఖ్యాత వ్యాఖ్య అగును. ఆధునికత్వం విశ్వతత్వమునకు మరియు తగ్గింపు వాదమునకు మద్దతిస్తుంది. ఉత్తర ఆధునికవాదం వీటిని వ్యతిరేకిస్తుంది. ఒక కారకము ద్వారా ఈ ప్రపంచమును మనము వివరించుటకు వీలుకాదు. ఒక ఉన్నతమైన నిజం లేదా కారకము ప్రపంచమును నడిపిస్తుందని మనము చెప్పలేము. మన జీవితము పలు భాగములను కలిగియున్నది. ఒక అంశం ద్వారా దానిని వివరించుటకు వీలు కాదు. కార్ల్ మార్క్స్, ఫ్రెడరిక్ హెగల్ వంటి తత్వజ్ఞానుల మాటలు తగినవికాదు. మానవ జీవితపు ప్రధాన ఆధారము (కారకము) ఆర్థిక వ్యవస్థ అని కార్ల్‌మార్క్స్ అన్నారు. వ్యక్తిగత ఆస్తి హక్కును తీసివేస్తే ప్రపంచ సమస్యలు తీర్చవచ్చునని మార్క్స్ అన్నారు. జర్మనీ ఆలోచనాపరుడైన ఫ్రెడరిక్ హెగెల్ "ప్రపంచ ఆత్మ యొక్క సృష్టే ప్రపంచమని" అన్నారు. ప్రపంచాన్ని ఆత్మ ద్వారా వివరించారు. ఉత్తర ఆధునికవాదం దీనిని పొరపాటని అంటుంది. ప్రపంచాన్ని గురించి వివరించడానికి ఒక కారకము (అంశము) చాలదు. పలు అంశాల ద్వారానే ప్రపంచాన్ని వివరించనగును. సంస్కృతి, భాష, మతము, రాజకీయము, ఆర్థికవ్యవస్థ మొదలగు అంశములు (కారకాలు) ద్వారానే ప్రపంచమును గురించి వివరించనగును.



11th Std Political Science Telugu Medium Chapter 9.indd 178 03-08-2022 15:21:50

నిజం ఏకవచనం కాదు, బహువచనం. ఏ విషయంలోనైనా నిజం అనేది ఒకటి కాదు. నిజాలు మాత్రమే ఉన్నవి. ఉదాహరణకు ఒక నాయకుడిని గూర్చో, చారిత్రక సంఘటనలను గూర్చో మనము తెలుపవచ్చును. ఒక్కొక్క నాయకుడిని గూర్చి పలు వివిధ అభిప్రాయములు కలవు. కొద్దిమంది ఆ నాయకుడిని దీర్ఘదర్శి అంటారు. ఇంకా కొంతమంది అతనిని వాక్చాతుర్యము కలవాడని అంటారు. ఒకే నాయకుడిని మంచివాడు, చెడ్డవాడు, స్వచ్ఛమైనవాడని, స్వార్థపరుడని పలు విధములుగా విమర్శిస్తారు. నిజం చూసేవారి దృష్టిలో ఉంది. ప్రపంచము నలుపు మరియు తెలుపు రంగులలో మాత్రమే గలదని చెప్పుటకు వీలుకాదు. ఒక రేఖలో నలుపు, తెలుపు రెండు ఆఖరి బిందువులైతే, ఈ రెండింటికి మధ్యలో అనేక రంగులున్నాయి. ఇదే విధంగా ప్రపంచంలో మానవ జీవితము కూడా ఉన్నది.

ప్రపంచములో వాస్తవాలు అనేవి ఏవీ లేవు. వివరణలు మాత్రమే యున్నవి.

– ఫ్రెడరిక్ నీట్షే

జాక్ డెరిడా అను ఫ్రెంచ్ తత్వవేత్త ఉత్తర ఆధునికవాదాన్ని సమర్థించారు. వ్యాఖ్యల యొక్క అర్థాన్ని అర్థం చేసుకొనుటకు వినిర్మాణం (ప్రక్షాళనం) (deconstruction) అనే పద్ధతిని ఏర్పరిచారు. ప్రతి వచనానికి బహుళ అర్థాలున్నాయి. మానవుని భాష ఇంకనూ అభివృద్ధి చెందలేదు. కనుక రచయితలు తమ యొక్క భావాలన్నింటిని వ్యాఖ్యల ద్వారా తెలుపలేరు. వ్యాఖ్యలను చదివేవారు తనకు అర్థమయినట్లు వ్యాఖ్యార్థాన్ని రూపొందిస్తారు. ఒక వ్యాఖ్యతో పలు అర్థాలున్నాయి. డికన్‌స్ట్రక్షన్ ద్వారానే వ్యాఖ్యలను అర్థం చేసుకోగలుగుతారు.



వినిర్మాణం అనగా నేమి?

చదువుటకు, వివరించుటకు, వ్రాయుటకు తగిన నియమాలను వినిర్మాణం అంటారు.

– జాక్ డెరిడా

ఆధునికత్వపు ప్రాపంచిక పద్ధతిని ఉత్తర ఆధునికవాదం నిరాకరిస్తుంది. దానికి బదులుగా ప్రత్యేకతకు మద్దతునిస్తుంది. మొత్తం వ్యవస్థ కంటే దాని భాగాలు ముఖ్యమని పేర్కొంది. ఉదాహరణకు ఆధునికతత్వము విశ్వ హక్కుల సిద్ధాంతాన్ని ఆదరించింది. ఆధునికోత్తరవాదం దీనిని నిరాకరిస్తుంది. స్త్రీలు, ఆదివాసీ ప్రజలు వంటి మోసపోయిన ప్రత్యేక బృందాల ప్రజల హక్కులకు ప్రాధాన్యతనిస్తుంది.

ఆధునికత్వము సంస్థాగతమైన మార్పులకు ప్రాధాన్యతనిస్తుంది. ఆధునికోత్తరవాదం నిర్దిష్ట సమాజ బృందాల మార్పునకు, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తుంది.

ఆధునికోత్తరవాదం గుర్తింపు రాజకీయాలను ఆదరిస్తుంది. నిర్దిష్ట బలహీనమైన సాధారణ సామాజిక సమూహాలు ఆధిపత్య పద్ధతికి వ్యతిరేకంగా తమ జాతి, కుల, లింగ ఆధారముగా సమన్వయము చేయు కార్యకలాపాలకు గుర్తింపు రాజకీయాలు అని పేరు. ఈ సమూహాల సభ్యులు వారిని ఆప్యాయంగా 'మనము' అని పిలుచుకుంటారు. వీరు వ్యతిరేకించే సభ్యులను 'వారు' అని పిలుస్తారు. నిర్దిష్ట గుర్తింపు, స్థలానికి చెందిన ప్రజల సాధికారతకు గుర్తింపు రాజకీయము ప్రయత్నిస్తుంది.

ఆధునికోత్తరవాదాన్ని పలు ఆలోచనాపరులు, పండితులు విమర్శించియున్నారు. అలన్ కిర్బీ అను బ్రిటన్ సాంస్కృతిక విమర్శకుడు ఆధునికోత్తరవాదం ముగిసిపోయిందని అంటారు. ఎందుకనగా ఆధునికోత్తరవాద సాంస్కృతిక కాలము ముగిసిందని అంకాత్మక ఆధునికవాదం (digi-modernism) ప్రారంభమైందని అలన్ కిర్బి అన్నారు.



అమెరికాలోని నల్లజాతి ప్రజల నిరసనలు

11th Std Political Science Telugu Medium Chapter 9.indd 179 03-08-2022 15:21:50

9.5. పర్యావరణవాదము (Environmentalism)

ఆధునిక విజ్ఞానము మరియు సాంకేతికత తీసుకువచ్చిన అభివృద్ధి మన భూమి యొక్క పర్యావరణాన్ని నాశనం చేస్తూ ఉంది. ఓజోన్ క్షీణత, ఋతువుల మార్పు (వాతావరణ మార్పు), ఆమ్ల వర్షం వంటి పర్యావరణ సమస్యలు మనలను భయపెడుతున్నవి. ప్రకృతిని నాశనం చేయు అభివృద్ధికి వ్యతిరేకమైన విధానానికి పర్యావరణవాదమని పేరు. అఖండమైన విశ్వంలో మనము భూమిపై మాత్రమే నివసించగలము. కనుక భూమిని కాపాడటం అవసరము.



మానవునికి మరియు జీవావరణ శాస్త్రమునకు, పర్యావరణానికి మరియు అభివృద్ధి పరిస్థితులకు మధ్య గల సంబంధాలను గూర్చి విస్తృతమైన చర్చ గలదు. తీవ్ర జీవావరణ శాస్త్రము – నిస్సార జీవావరణ శాస్త్రము అనునది ఈ చర్చ యొక్క కీలకాంశము.





నిస్సారమైన జీవావరణశాస్త్రము (Shallow Ecology)

మనిషిని ముందుంచి, సమర్థవంతమైన సాధనంగా ప్రకృతిని సంప్రదించే విధానానికి నిస్సారమైన జీవావరణశాస్త్రము అని పేరు. అమెరికా తత్వవేత్త అయిన అంధోని వెస్టన్ ఈ సిద్ధాంతాన్ని ఆదరించారు. మానవునికి ఈ ప్రపంచంలో ప్రధానమైన స్థానాన్ని ఈ సిద్ధాంతం ఇస్తుంది. ప్రకృతి మానవ సంక్షేమం కొరకు ఏర్పడియున్నది. అన్ని జీవరాశులు మరియు సంపద మానవ జీవితాల కొరకు యున్నాయి.

పర్యావరణ సమస్యలకైన సాంకేతిక పరిష్కారాలను ఈ విధానము సమర్థిస్తుంది. ప్రకృతి కాలుష్యాన్ని నివారించడానికి ప్రత్యామ్నాయ ఇంధనాలను తయారుచేయాలి. ఈ వైఖరి మూడు అభిప్రాయములను (3R's లను) ఆదరిస్తుంది, అవి: తగ్గింపు; (Reduce), పునర్వినియోగం (Reuse) మరియు పునఃచక్రీయం (Recycle).

మానవ కేంద్రీకరణవాదం (Anthropocentrism)



11th Std Political Science Telugu Medium Chapter 9.indd 180 03-08-2022 15:21:50

వాడకాన్ని తగ్గించడం
పునర్వినియోగం
పునఃచక్రీయం



తీవ్ర జీవావరణశాస్త్రము (Deep Ecology)

నార్వే దేశపు ప్రకృతి తత్వపండితుడైన ఆర్న్ నేయస్ (Arne Naess) 1973వ సంవత్సరం ఈ అభిప్రాయమును ఏర్పరిచారు. మహాత్మాగాంధీ, రసేల్ కార్సన్ మొదలగువారి నుండి ఇతను ప్రేరణ పొందారు. భూమి మూడు భాగాలను కలిగియుంది, అవి: 1.మానవులు 2. ఇతర జీవులు 3. జీవం లేని వస్తువులు మరియు శక్తులు అగును. భూమిపై నివసించే కోట్లాది జీవరాశులలో మానవజాతి ఒకటి. మానవజాతిని కేంద్రీకరించటం మనం ఆపవలెను.



మానవేతర జీవరాశులకు కూడా ప్రాథమిక విలువ, గుర్తింపు మొదలగునవి కలవు. అన్ని జీవరాశులు సమమైన ప్రాధాన్యతను (biocentric equality) పొందియున్నవి. ప్రకృతిని జాగ్రత్తగా ఉపయోగించుకొని మానవులు జీవించాలి, జీవవైవిధ్యాన్ని కాపాడాలి. అత్యాశ వలన మానవజాతి చాలా జీవులను నాశనం చేస్తుంది. భూమిపై జనాభాను వెంటనే నియంత్రించాలి, జనాభా పెరుగుదల పర్యావరణాన్ని నాశనం చేస్తుంది.



పర్యావరణ సమస్యలను తీర్చుటకు మనము మన సాంకేతికత, ఆర్థిక వ్యవస్థ, రాజకీయము మొదలగువాటిని వెంటనే మార్చవలెను. మానవులు సహజ వ్యక్తులు. మన వినియోగ సంస్కృతిని మార్చాలి. మన పర్యావరణ పాదముద్రలను తగ్గించాలి. ప్రకృతిని చాలా పొదుపుగా వాడుకోవాలి. పర్యావరణంపై మానవ ప్రభావాన్ని లోతుగా, తాత్వికంగా చర్చించుటవలన ఈ విధానానికి తీవ్ర జీవావరణ శాస్త్రము అని పేరు వచ్చింది.



తీవ్ర జీవావరణ శాస్త్రము, నిస్సార జీవావరణ శాస్త్రము అభిప్రాయభేదాలు

తీవ్ర జీవావరణశాస్త్రపు 8 ప్రధాన క్లుప్త అభిప్రాయాలు	నిస్సార జీవావరణశాస్త్రపు ఎనిమిది ప్రధాన క్లుప్త అభిప్రాయాలు
1. భూమిపై గల అన్ని జీవరాశులు ప్రాథమిక విలువను పొందియున్నాయి.	1. భూమిపై గల అన్ని జీవరాశులు మానవుని అవసరం కొరకు ఉన్నవి.
2. భూమిపై యున్న అన్ని జీవరాశులు భూమి యొక్క ప్రత్యేకతకు ప్రధానపాత్ర వహిస్తున్నాయి.	2. చిన్న జీవరాశుల కంటే మానవుని వంటి పెద్ద జీవరాశులే ముఖ్యము.
3. మానవులు తమ ప్రాథమిక అవసరాలకు మాత్రమే ఇతర ప్రాణులను ఉపయోగించాలి.	3. మానవులు సమస్త ప్రకృతి సంపదను, జీవరాశులను తమ ఆర్థిక క్షేమం కోసం వాడుకోవచ్చు.

11th Std Political Science Telugu Medium Chapter 9.indd 181 03-08-2022 15:21:50

4. ప్రపంచంలో మానవ జనాభాను తగ్గించుట తక్కిన జీవరాశుల క్షేమమునకు మంచిది.	4. మానవ జనాభా నియంత్రణ లేక పెరగవచ్చు.
5. ప్రపంచంలో మానవ జోక్యం ఎక్కువగానూ, ప్రమాదకరంగాను యుంది.	5. సాంకేతిక అభివృద్ధి అన్ని సమస్యలను తీర్చును.
6. ఆర్థిక వ్యవస్థ, సాంకేతిక విధానాలు, భావజాల రంగాలలో మానవ విధానాలను వెంటనే మార్చాలి.	6. భౌతికవాదము, వినియోగ సంస్కృతి మానవ సమాజాన్ని పాలించాలి.
7. జీవన నాణ్యత కంటే జీవన ప్రమాణాలు చాలా ముఖ్యం.	7. మనిషి జీవన ప్రమాణం పెరుగుతూ ఉండాలి.
8. పై వాస్తవాలను గ్రహించిన మానవులు అందరూ మార్పును తెచ్చుటకు ప్రయత్నించాలి.	8. పర్యావరణ సమస్యలను నిపుణులకు వదిలివేయాలి. వారు వాటికి పరిష్కారాలు చూపుతారు.

రాజకీయ సిద్ధాంతం మరియు జీవావరణశాస్త్రం (Political Theory and Ecology)

పర్యావరణం మరియు జీవావరణం అనునవి పర్యాయపదాలే. ఆండ్రూ హేవుడ్ అను ప్రఖ్యాత రాజకీయ పండితుడు రాజకీయ సిద్ధాంతములో జీవావరణశాస్త్రమును మూడు భాగాలుగా విభజించారు.

- సమాజ జీవావరణశాస్త్రము
- ఆధునిక జీవావరణశాస్త్రము
- తీవ్ర జీవావరణశాస్త్రము



అ) సమాజ జీవావరణం (Social Ecology)

అమెరికా తత్వజ్ఞాని మురే బుక్సిన్ సమాజ జీవావరణశాస్త్రము అను భావమును ఏర్పరిచారు. ఇది అనుగుణమైన జీవావరణ రూపకల్పనకు తోడ్పడునట్టి సాంఘిక, రాజకీయ వ్యవస్థలందు పెనుమార్పులను సూచించుచున్నది. సమాజ జీవావరణంలో మూడు విధాల వైఖరులు కలవు.

1. జీవావరణ సమధర్మవాదము
2. జీవావరణ అరాజకత్వవాదం
3. జీవావరణ స్త్రీవాదము

1. జీవావరణ సమధర్మవాదము (Eco-Socialism)

"ఎరుపు నుంచి పచ్చదనానికి" (From Red to Green) అను తన గ్రంథంలో రుడాల్ఫ్‌బరో పర్యావరణ సోషలిజం గూర్చి వివరించారు. ఈ వైఖరి పెట్టుబడిదారీ విధానమును శత్రువుగా చూసినది. వినియోగ సంస్కృతి ద్వారా పెట్టుబడిదారీవిధానం ప్రకృతిని నాశనం చేసింది. నియంత్రణలేని ఆస్తి హక్కు భూమి యొక్క క్షేమాన్ని, సంపదను నాశనం చేసింది. రాజకీయంలో కొత్త వైఖరి రావాలి. సామ్యవాదం, పర్యావరణవాదం ఏకంకావాలి. సామ్యవాదం మాత్రమే పర్యావరణమును కాపాడును. ప్రభుత్వానికి సామ్యవాదం దిశానిర్దేశం చేసి ప్రకృతిని కాపాడవలయును.

11th Std Political Science Telugu Medium Chapter 9.indd 182 03-08-2022 15:21:51

2. జీవావరణ అరాజకత్వవాదం (Eco-anarchism)

మురే బుక్సిన్ ఈ వైఖరిని ఆదరించారు. అధికారము జీవావరణశాస్త్రపు శత్రువు అని చెప్పారు. ప్రభుత్వము, మతము, కుటుంబం వంటి ముసుగులో అధికారం మానవులను బాధిస్తుంది. మానవుని యొక్క పరస్పర సహకార గుణాన్ని (భావాన్ని) అధికారం నిషేధించింది. సహజంగా మానవుడు పరస్పర సహకారంతో జీవిస్తాడు. కనుక అధికారమును తీసివేసి పరస్పర సహకారంతో కొత్త సమాజాన్ని ఏర్పరచి మానవులను, ప్రకృతిని కాపాడవలయును.

3. జీవావరణ స్త్రీవాదం (Eco-feminism)

కరోలిన్ మర్చంట్ "ప్రకృతి యొక్క మరణము" (The Death of Nature) అను గ్రంథములో జీవావరణ స్త్రీవాదమును గూర్చి వివరించారు. పురుషాధిక్యము ప్రకృతి యొక్క శత్రువు. స్త్రీవాదం ప్రకృతి యొక్క చెలిమియగును. పురుషాధిక్యం స్త్రీలపైనేగాక ప్రకృతిపై కూడా అధికారాన్ని ఏర్పరుస్తుంది. అది స్త్రీలను, ప్రకృతిని వినియోగ వస్తువుగా భావిస్తుంది. స్త్రీలకు, ప్రకృతికి ఉన్న గుర్తింపు, విలువ, గౌరవం, మనుగడ మొదలగువాటిని పురుషాధిక్యము గౌరవించుట లేదు. కనుక లింగ సమానత్వం మరియు ప్రకృతికి సంబంధించిన కొత్త రాజకీయాన్ని మనము రూపొందించవలయును.

ఆ) ఆధునిక జీవావరణము (Modernist Ecology)

నిస్సార జీవావరణశాస్త్రము రాజకీయ శాస్త్రంలో ఆధునిక జీవావరణశాస్త్రముగా పిలువబడుచున్నది. ఉదారవాదమునకు, ప్రకృతికి మధ్య పర్యావరణమును కాపాడుటకు ఉదారవాదమును కొంచెము సవరించాలని ఆధునిక జీవావరణశాస్త్రము సూచిస్తుంది. "జ్ఞానోదయం మానవ కేంద్రీకరణ" అను అభిప్రాయము (భావన)ను ఆదరిస్తుంది. అనగా ఈ భూమి యొక్క భవిష్యత్తును, మానవ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మానవుడు కార్యాచరణ సాగించాలి. "భావితరాలకైన న్యాయము" అను భావనను ఆధునిక జీవావరణము ఆదరిస్తుంది (మద్దతిస్తుంది). అనగా ఈ భూమిని భావితరాల వద్ద నుండి రుణముగా పొందియున్నాము, కనుక భూమిని కాపాడి భవిష్యత్తులో వారి వద్ద అప్పగించాలి. త్వరగా ధనవంతులు అవ్వడం కన్నా మెల్లగా ధనవంతులు కావాలి. ఇందుకోసం ప్రకృతిని కొంచెంకొంచెంగా వాడుకోవాలి అని ఆధునిక జీవావరణశాస్త్రము అంటుంది.

ఇ) తీవ్ర జీవావరణం (Deep Ecology)

ప్రకృతికి అనుకూలమైన కొత్త రాజకీయ ప్రణాళిక మరియు రాజకీయ వైఖరిని తీవ్ర జీవావరణం బలపరుస్తుంది. రాజకీయానికి ప్రకృతికి మధ్య గల సంబంధంలో ప్రాథమిక మార్పులు చేయాలి. మానవులు, ఇతర జీవరాశులు మరియు జీవంలేని వస్తువుల మధ్య గల సంబంధమును గౌరవించి, అర్థం చేసుకొని ప్రజాసంక్షేమమును కాపాడు రాజకీయం కావాలి.

భారతదేశ పర్యావరణ ఉద్యమాలు

ఆధునిక అభివృద్ధి ప్రకృతిని నాశనం చేయుట వలన పలు వ్యతిరేక పోరాటాలు ప్రపంచమంతటా ఏర్పడినవి. మనదేశంలోనూ పర్యావరణాన్ని, జీవవైవిధ్యాన్ని కాపాడుటకొరకు పలు పర్యావరణ పరిరక్షణ ఉద్యమాలు ఏర్పడ్డాయి. వాటిలో ముఖ్యమైన నాలుగు ఉద్యమాలను ఇక్కడ మనము పరిశీలిద్దాం.

అ బిస్నోయ్ ఉద్యమము

ఆ చిప్కో ఉద్యమము

ఇ అప్పికో ఉద్యమము

ఈ నిశ్శబ్ద లోయ పరిరక్షణ ఉద్యమం

అ) బిస్నోయ్ ఉద్యమము (Bisnoi Movement)

18వ శతాబ్దంలో రాజస్థాన్‌లో ఏర్పడిన విజయవంతమైన పర్యావరణ ఉద్యమమే బిస్నోయ్ ఉద్యమం. థార్ ఎడారిలో గురుజంబేస్వర్ అను జ్ఞాని బిస్నోయ్ అను మత సమూహమును మధ్యయుగ కాలమునందు రూపొందించారు. బిస్నోయ్ అను హిందీ భాషాపదానికి "29" అను అర్థమగును. ప్రకృతిలో కలిసి జీవించవలసిన జీవితాన్ని 29

11th Std Political Science Telugu Medium Chapter 9.indd 183 03-08-2022 15:21:51

సిద్ధాంతాల ద్వారా వివరించుటవలన ఈ ఉద్యమము బిస్నోయ్ అని పిలువబడింది.

జోద్‌పూర్ మహారాజు 18వ శతాబ్దంలో కొత్త అంతఃపురమును నిర్మించదలచెను. కేజర్లి గ్రామములో లక్క చెట్లు నిండిన వనమునందు తన అంతఃపురము కొరకు చెట్లను నరికి తేవడానికి సైన్యాన్ని పంపారు. అమృతాదేవి అను స్త్రీ చెట్లను నరకరాదని పోరాటం చేశారు. చెట్లను నరుకుటకు బదులు తన తలను నరకండని చెప్పారు, సైన్యం ఆమె తలను నరికింది. గ్రామ ప్రజలందరూ అడవిని కాపాడుటకొరకు తమ ప్రాణాలను ఇచ్చారు. మొత్తం 363 మంది గ్రామ ప్రజలు ప్రాణ త్యాగం చేశారు. ఈ సంఘటనను విన్న మహారాజు వెంటనే తన సైన్యాన్ని తిరిగి రప్పించుకుని, ఆ ప్రాంతాన్ని అభయారణ్యంగా ప్రకటించారు. బిస్నోయ్ కేజర్లి ఉద్యమము ఆధునిక భారతదేశపు మొదటి విజయవంతమైన పర్యావరణ ఉద్యమమగును.

నిదర్శన వ్యాఖ్య

"నరకబడ్డ చెట్టు కంటే మానవ జీవితం ముఖ్యమైనది కాదు."

ఆ) చిప్కో ఉద్యమము (Chipko Movement)

ఉత్తరాఖండ్ రాష్ట్రంలో 1973వ సంవత్సరంలో జరిగిన ప్రశాంత పర్యావరణ పరిరక్షణ ఉద్యమమే "చిప్కో ఉద్యమము". హిందీలో "చిప్కో" అనగా 'కౌగిలింత' అని అర్థము. ఆట వస్తువులు తయారుచేసే సంస్థ అలక్‌నందా లోయలో చెట్లను నరుకుటకు ప్రభుత్వ అనుమతిని పొందింది. చెట్లను నరకరాదని ఆ ప్రాంత ప్రజలు ముఖ్యంగా స్త్రీలు శాంతియుతంగా పోరాడారు. దసోలి గ్రామ స్వరాజ్యమండల్ అను ప్రభుత్వేతర సంస్థ (DGSM) మరియు దాని అధ్యక్షుడు చండ్రప్రసాద్ బట్ పోరాడారు.

ప్రముఖ పర్యావరణవేత్త సుందర్‌లాల్ బహుగుణ ఉద్యమంలోకి దూకారు. పెద్ద సంఖ్యలో స్త్రీలు ఉద్యమంలో భాగస్వామ్యం వహించారు. ధూమ్‌సింగ్ నెగి, బచ్నీదేవి వంటి స్త్రీ నాయకురాళ్ళు ప్రజల అటవీ హక్కుల కోసం పోరాడారు. 1980వ సంవత్సరం నుండి హిమాలయ వనప్రాంతాలలో చెట్లను నరుకుటకు కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. **స్త్రీవాదము**, గాంధేయవాదం, పర్యావరణవాదము మొదలగు మూడు విధానములను చిప్కో ఉద్యమమునందు మనము చూడవచ్చును.




పర్యావరణమే శాశ్వత ఆర్థిక వ్యవస్థ.

– సుందర్‌లాల్ బహుగుణ

ఇ) అప్పికో ఉద్యమము (Appiko Movement)

పశ్చిమ పర్వత శ్రేణులలో కర్ణాటక యొక్క ఉత్తర కన్నడ జిల్లాలో జరిగిన ఉద్యమమే అప్పికో ఉద్యమము. అప్పికో అనగా కన్నడ భాషలో 'కౌగిలించుకో' అని అర్థము. ఈ జిల్లాలో పరిశ్రమలు ఎక్కువయినందువలన 1950వ సంవత్సరం 81%గా ఉండిన అటవీ విస్తీర్ణం 1980వ సంవత్సరానికి 24%గా తగ్గినది. పర్యావరణంపై శ్రద్ధ గల ప్రజలు చెట్లను కౌగలించుకుని ఉద్యమం చేశారు. మిగిలిన అడవులను కాపాడుట, నాశనం చేసిన అడవులను పెంచుట, మంచి పద్ధతులలో వనరులను ఉపయోగించు చైతన్యమును ఏర్పరచుట మొదలగు ఉద్దేశములను అప్పికో ఉద్యమం ఆదరించినది. చెట్లను కౌగిలించుకొని కాపాడినందన దీనికి అప్పికో ఉద్యమం అని పేరు వచ్చినది.

ఈ) నిశ్శబ్ద లోయ పరిరక్షణ ఉద్యమం (Save Silent Valley Movement)

నిశ్శబ్ద లోయ అనునది కేరళలోని పాలక్కాడ్ జిల్లాలో పశ్చిమ పర్వతశ్రేణులలో గలదు. సతతహరిత అరణ్యములు ఇక్కడ కలవు. ఆంగ్లములో నిశ్శబ్ద లోయ అని పిలవబడుతుంది. మహాభారతంలో పాండవుల భార్యయైన ద్రౌపదికి సైరంధ్రి అని ఇంకొక పేరు కలదు. ఈ అటవీప్రాంతం ఆమె జ్ఞాపకార్థముగా సైరంధ్రివనమని పిలువబడింది.

11th Std Political Science Telugu Medium Chapter 9.indd 184 03-08-2022 15:21:51

ఆంగ్లేయుల పాలనలో ఆ అటవీ ప్రాంతమునకు ఆంగ్లేయులు వెళ్ళునపుడు ప్రశాంతమైన అడవిగా యుండినది. అడవిలో శబ్దమును ఏర్పరచు సికాడస్ పురుగులు అక్కడ లేనందున చాలా ప్రశాంతంగా యుండినదని ఆంగ్లేయులు దానికి నిశ్శబ్ద లోయ అని పేరు పెట్టారు.

ఆ లోయలో అనేక జీవులు గలవు. సింహపుతోక లాంటి తోకలు కలిగిన కోతులు ఎక్కువగా కనబడుతున్నాయి. సింహపుతోక కోతుల శాస్త్రీయనామం "మకాకసైలేన్స్" దీని వలననే ఆ అడవి "సైలెంట్ వాలీ" అని పిలవబడుతుంది అనునది ఒక వాదమగును. కేరళ రాష్ట్ర విద్యుత్ శాఖ 1970లలో విద్యుత్తును తయారుచేయుటకు ఆ అడవిలోగల కుంతిపుయా నదిపై ఆనకట్ట కట్టుటకు ప్రారంభించింది.

"కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్తు" ఆనకట్ట నిర్మిస్తే నిశ్శబ్ద లోయ నాశనమవుతుందని గొప్ప పోరాటం చేసింది. ఇతర పౌరసంస్థలు మరియు వివిధ వర్గాల ప్రజలు పోరాటానికి మద్దతు తెలిపి పాల్గొన్నారు. కనుక 1980వ సంవత్సరం కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఆనకట్ట కట్టడాన్ని నిలిపివేసింది. 1985వ సంవత్సరం కేంద్రప్రభుత్వం ఈ ప్రాంతాన్ని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించింది. తదుపరి ఇది "నీలగిరి జీవగోళ ప్రాంతము"గా ప్రకటించబడినది. నిశ్శబ్ద లోయ పరిరక్షణ ఉద్యమము 20వ శతాబ్దపు గొప్ప భారత పర్యావరణ ఉద్యమంగా పరిగణించబడుతుంది.

పదకోశము

అరాజకత్వవాదం (Anarchism): ఎలాంటి అధికారము లేకుండా సభ్యులకు మధ్య పరస్పర సహకారంతో నడుచు వ్యవస్థ.

స్త్రీవాదము (Feminism): స్త్రీల అభివృద్ధిని, లింగ సమానత్వమును ఆదరించు విధానము.

పురుషాధిక్య పద్ధతి (Patriarchy): కుటుంబము, రాజకీయము, ఆర్థికవ్యవస్థ, సంస్కృతి, మతం మరియు ఇతర రంగాలలో స్త్రీలపై పురుషులు ఆధిపత్యం చెలాయించు పద్ధతి.

ఉత్తర వలస ఆధిపత్యము (Post-Colonialism): వలస ఆధిపత్య ప్రభుత్వం నుంచి స్వాతంత్ర్యము పొందిన దేశాలలోయున్న స్వాతంత్ర్యానంతర పరిస్థితి. (ఉదాహరణ 1947కు తర్వాత ఇండియా)

వలసాధిపత్యము(Colonialism): ఐరోపా దేశాలు ఆసియా, ఆఫ్రికా దేశాలను బానిసలుగా చేసుకుని దోపిడీ చేసిన పద్ధతి.

విశాకా మార్గదర్శకత్వాలు (Vishakha Guidelines): అత్యున్నత న్యాయస్థానము కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నుండి స్త్రీలను కాపాడుటకు తన తీర్పులో వెల్లడించిన మార్గదర్శకాలు

లింగ సమానత్వం (Gender Equality): స్త్రీ పురుషుల మధ్య సమానత్వం

సంక్షేమం (Common Good): ప్రజల సంక్షేమం లేదా కోరిక

ఒంటరి వ్యక్తి కాదు (Not Unencumbered Self): మానవులు ఒంటరి వ్యక్తులు కాదు. మిగిలిన వారితో కలసి జీవించుచున్నారు. కనుక సమాజంతో సంబంధములేక వారు జీవించుటలేదు.

తగ్గింపు వాదన (Reductionism): ఈ ప్రపంచంలోగల అన్నింటినీ ఒక నిర్దిష్ట కారకముగా తెలిపి వివరించు వాదము

స్థిరపడిన వ్యక్తి (Situated Self) : మానవులు సమాజంలో స్థిరపడియున్నారు.

విశ్వవాదన (Universalism): ఒక నిర్దిష్ట అంశము విశ్వం మొత్తానికి తగినదను విధానం.

నిర్ధిష్టవాదం (Particularism): ప్రతి మతము, భాష, జాతి ప్రత్యేకమైనది, ప్రధానమైనది అను వాదన.

వినిర్మాణం (Deconstruction): అంతర్గతముగా మరియు దాచిన వాస్తవాలను అర్థం చేసుకొనుట. ఒక నిర్దిష్ట రచనను చదువునప్పుడు పైపై భావాలను వదలి అంతర్గతంగా దాగియున్న అర్థాన్ని అర్థం చేసుకొనుట.

11th Std Political Science Telugu Medium Chapter 9.indd 185 03-08-2022 15:21:51

గుర్తింపు రాజకీయాలు (Identity Politics): నిర్దిష్ట, బలహీనపడిన సమూహాలు ఆధిపత్య పద్ధతికి విరుద్ధంగా తమ జాతి, కులము ఆధారంగా ఒక్కటై చేయు రాజకీయ కార్యకలాపాలు.

మానవ కేంద్రీకృతవాదం (Anthropocentrism): ఇతర జీవరాశుల కంటే మానవ జాతి ప్రాథమికమైనది మరియు ఉన్నతమైనదను వైఖరి. మానవ జీవనానికి, సంతోషమునకు మాత్రమే ఇతర జీవరాశులు ఈ ప్రపంచంలో గలవను సిద్ధాంతము.

జీవ ప్రాథమిక సమానత్వము (Biocentric Equality): ఈ ప్రపంచంలోగల అన్ని జీవరాశులు సమానము. మరియు ఇతర జీవరాశులకంటే మానవుడు ఏ విధంగానూ ఉన్నతమైనవాడు కాదు.

తరాల మధ్య న్యాయము (Inter Generational Justice): భూమిని మనము భావితరాల నుండి ఋణముగా తీసుకొనియున్నాము. ప్రకృతిని నాశనంచేయక మరల వారికి అప్పగించాలి.

స్థిరమైన అభివృద్ధి (Sustainable Development): ప్రకృతి వనరులను మనము ఉపయోగించుకొనునపుడు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొనవలయును. స్థిరమైన పురోగతిని సాధించాలి.

తీవ్ర జీవావరణం (Deep Ecology): అభివృద్ధి పేరుతో పర్యావరణమును నష్టపరచు మన చర్యలను గాఢంగా గ్రహించి ప్రశ్నించవలెను.

చిప్కో ఉద్యమము (Chipko Movement): హిందీ భాషలో చిప్కో అనగా కౌగిలింత అని అర్థం. ప్రజలు చెట్లను కౌగలించుకుని వాటిని నరకడం నుండి కాపాడిన ఉద్యమం.

అప్పికో ఉద్యమం (Appiko Movement): కన్నడ భాషలో అప్పికో అనగా కౌగిలింత అని అర్థము. కర్ణాటక రాష్ట్రంలో చెట్లను కౌగలించుకుని వాటిని కాపాడిన ఉద్యమమే అప్పికో ఉద్యమము.

మూల్యాంకనము

I. సరియైన సమాధానములను ఎన్నుకొనుము.

1. క్రింది వాటిలో అరాజకత్వవాదం గురించి సరికాని ప్రకటనలను కనుగొనండి.

   అ) అరాజకత్వవాదమును ఆదరించవలెను.

   ఆ) ఈ విధానము భద్రతను ఆదరిస్తుంది

   ఇ) ఇది మానవులలో సహకారం కోసం వాదిస్తుంది

   ఈ) ప్రభుత్వమును వ్యతిరేకిస్తుంది

2. అరాజకత్వవాదాన్ని విశ్వసించినది ఎవరు?

   అ) కార్ల్ మార్క్స్ ఆ) జోసఫ్ ప్రౌధాన్

   ఇ) ఆడమ్ స్మిత్ ఈ) జాన్ లాక్

3. అరాచకత్వవాద విధానము ఏ వ్యవస్థను ప్రకృతిలో దోపిడి అని వ్యతిరేకించెను?

   అ) ప్రభుత్వము ఆ) వ్యక్తిగత ఆస్తి

   ఇ) మతము ఈ) పైవన్నీ

11th Std Political Science Telugu Medium Chapter 9.indd 186 03-08-2022 15:21:51

4. స్త్రీవాదం ఎవరి సాధికారతను ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తుంది?

అ) మహిళలు ఆ) బాలలు

ఇ) అల్పసంఖ్యాకులు ఈ) ఆదిమవాసులు

5. "వ్యక్తిగత జీవితంలో కూడా రాజకీయము" అనే ప్రకటన యొక్క అర్థము

అ) నాయకుల వ్యక్తిగత జీవితాన్ని గురించి మనము చర్చించాలి.

ఆ) మనము రాజకీయాలలో నిజాయితీని ఎదురుచూడాలి.

ఇ) కుటుంబం మరియు రాజకీయాల్లో మహిళల రాజకీయ హక్కుల గురించి మనం మాట్లాడాలి.

ఈ) రాజకీయ నాయకుల వ్యక్తిగత జీవితాలను విస్మరించాలి.

6. "ఉత్తర ఆధునికతవాదపు పితామహుడు" అని ఎవరిని పిలుస్తారు?

అ) జాక్వస్ డెరిడా ఆ) మిచెల్ ఫూకాల్ట్

ఇ) ఫ్రెడరిక్ నీట్సే ఈ) కార్ల్‌మార్క్స్

7. "తీవ్ర జీవావరణ శాస్త్రము" అనే పదాన్ని ఎవరు సృష్టించారు?

అ) మిచెల్ ఫూకాల్ట్ ఆ) రాబర్ట్ డి పుట్నం

ఇ) ఆడ్రి లార్డ్ ఈ) ఆర్నే న్యాస్

8. ఉత్తర ఆధునికతావాదము గురించిన సరికాని ప్రకటనను కనుగొనండి.

అ) ఆధునికత్వాన్ని నిరాకరిస్తుంది

ఆ) నిజం ఏకవచనం కాదు, బహువచనం

ఇ) అంతర్జాతీయ వాదాన్ని వ్యతిరేకిస్తుంది

ఈ) వ్యక్తిగత వాదనను తిరస్కరిస్తుంది.

9. పోస్ట్ మాడర్నిజం దేనితో ముడిపడియుంది?

అ) గుర్తింపు రాజకీయాలు ఆ) జాతీయ రాజకీయాలు

ఇ) అంతర్జాతీయ రాజకీయాలు ఈ) వర్గ రాజకీయాలు

10. సామాజిక సమధర్మవాదం నమ్మునది?

అ) మతము ఆ) సమాజము ఇ) వర్గము ఈ) భాష

11. సామాజిక సమధర్మవాదము ప్రకారం మనిషి ----------

అ) అణువులాగా ఒంటరివాడు ఆ) స్వార్థపరుడు

ఇ) మతవాది ఈ) సంఘంలో కలిసియున్నవాడు

11th Std Political Science Telugu Medium Chapter 9.indd 187 03-08-2022 15:21:51

12. సామాజిక సమధర్మవాదము మద్దతిచ్చేది

అ) సహజ హక్కులు　　ఆ) నైతిక హక్కులు

ఇ) సానుకూల హక్కులు　　ఈ) ఆర్థిక హక్కులు

13. జతపరుచుము

1. ఆధునిక జీవావరణశాస్త్రము	అ) జీవ ప్రధాన సమానత్వము
2. తీవ్ర జీవావరణశాస్త్రము	ఆ) తగ్గించు, పునఃచక్రీయం, పునర్వినియోగం
3. నిస్సార జీవావరణశాస్త్రము	ఇ) చెట్లను కొగిలించు ఉద్యమం
4. చిప్కో ఉద్యమం	ఈ) సుస్థిర అభివృద్ధి

14. అప్పికో ఉద్యమం అనగా

అ) చెట్లను కాపాడటానికి కౌగిలించుకొనుట

ఆ) పేద ప్రజలకు ఆహారం ఇచ్చుట

ఇ) పేదలకు విద్య నేర్పించుట

ఈ) ప్రజల వ్యాధులను బాగు చేయుట

15. భారతదేశం, నమీబియా వంటి దేశాలకు సముచితమైన స్త్రీ వాదమేది?

అ) వలసానంతర స్త్రీవాదము　　ఆ) ఉదారవాద స్త్రీవాదము

ఇ) తీవ్ర స్త్రీవాదము　　ఈ) మార్క్సిజ స్త్రీవాదము

II. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా సమాధానములిమ్ము.

1. మానవ కేంద్రీకరణవాదం (Anthropocentrism) వివరించండి.
2. గుర్తింపు రాజకీయాలు అంటే ఏమిటి?
3. సిట్యుయేటెడ్ సెల్ఫ్ (Situated Self) అనే పదము యొక్క అర్థాన్ని తెలుసుకోండి.
4. విశాకా మార్గదర్శకత్వాలు అంటే ఏమిటి?
5. స్త్రీ వాదం యొక్క అర్థాన్ని తెలపండి.
6. "ప్రభుత్వం అనవసరమైన చెడు" అని అరాజకత్వవాదం ఎందుకు అంటుంది?
7. అరాజకత్వవాదం యొక్క మూలాన్ని తెలపండి.

11th Std Political Science Telugu Medium Chapter 9.indd 188　　03-08-2022 15:21:51

III. క్రింది ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులిమ్ము.

1. తీవ్ర స్త్రీవాదం యొక్క నినాదము, "వ్యక్తిగత జీవితంలోను రాజకీయం" అను దానిపై వ్యాఖ్య వ్రాయండి.
2. "తీవ్ర జీవావరణశాస్త్రము" భావనపై ఒక వ్యాఖ్య రాయండి.
3. సామాజిక సమధర్మవాదం యొక్క సానుకూల హక్కుల భావనను వివరించండి.
4. పర్యావరణాన్ని పరిరక్షించడానికి నిస్సార జీవావరణశాస్త్రము సూచించు పరిష్కారాలను వివరించండి.

IV. క్రింది ప్రశ్నలకు వివరముగా జవాబులిమ్ము.

1. అరాచకత్వవాదం యొక్క ముఖ్య లక్షణాలను విమర్శనాత్మకంగా అంచనా వేయండి.
2. స్త్రీ వాదం యొక్క వివిధ రకాలను చర్చించండి.
3. భారతదేశంలోని ప్రధాన పర్యావరణ ఉద్యమాలను వివరించండి.
4. మనిషి, సమాజం, హక్కులు మరియు న్యాయంపై సామాజిక సమధర్మవాదం యొక్క వైఖరిని పరిశీలించండి.

పరిశీలనా గ్రంథాలు

1. Gauba, O.P.(2009) An Introduction to Political Theory, New Delhi: Macmillan Publishers India Ltd.
2. Heywood, Andrew (2003) Political Ideologies: An Introduction, London: Macmillan
3. Naess, A. (1973) 'The shallow and the deep, long-range ecology movement: a summary'. Inquiry, vol. 16
4. Rajeev Bhargava & Ashok Acharya (Ed), (2016) Political theory: An Introduction, New Delhi: Thomson press.
5. Ramasamy, Sushila (2009) "Political Theory – Ideas and Concepts, Chennai: Macmillan India Ltd.
6. IGNOU Political Science Study Materials, B.A and M.A

11th Std Political Science Telugu Medium Chapter 9.indd 189 03-08-2022 15:21:51

అధ్యాయము 10

ప్రజాభిప్రాయం మరియు పార్టీ వ్యవస్థ
(Public Opinion and Party System)



అభ్యసన లక్ష్యాలు

- పార్టీ వ్యవస్థ యొక్క అర్థాన్ని నిర్వచించడం.
- ప్రజాస్వామ్యంలో పార్టీ వ్యవస్థ యొక్క పాత్ర మరియు దాని రకాలను గుర్తించడం.
- ఆధునిక కాలంలో పార్టీ వ్యవస్థ యొక్క చారిత్రక పరిణామాన్ని కనుగొనుట.
- భారతదేశంలో జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో పార్టీ వ్యవస్థ నిర్మాణాన్ని వివరించుట.
- ప్రజాస్వామ్యం సమర్థవంతంగా పని చేయడానికి ప్రజల అభిప్రాయ సేకరణ యొక్క ప్రాధాన్యతను అంచనా వేయుట.
- పార్టీ వ్యవస్థ యొక్క ప్రభావము మరియు పరిమితులను అంచనా వేయుట.

10.1 ప్రజాభిప్రాయాన్ని నిర్వచించుట (Defining Public Opinion):

ప్రజాభిప్రాయం అనేది సమాజంలోగల అందరి నమ్మకానికి, తగిన వ్యక్తి యొక్క ప్రవర్తనకు సంబంధించిన సామాజిక మరియు మనస్తత్వశాస్త్ర కార్యాచరణయగును. క్లుప్తముగా ఇది ప్రజల సమిష్టి దృష్టి, వారి వైఖరి మరియు అభిప్రాయములగును.

ఇది ప్రభుత్వము, రాజకీయ ప్రాధాన్యతలకు సంబంధించిన ప్రజల సమిష్టి కోరిక యగును. అనునది అందరి సమిష్టి (ఏకీకృత) వ్యక్తిగత అభిప్రాయాలు, ప్రజాభిప్రాయములు, వ్యక్తిగత అభిప్రాయముల కంటే ప్రధానమైనవన్న వ్యాఖ్యల ఆధారంగా ప్రజాస్వామ్యము ఏర్పడియున్నది. సమిష్టి సమూహాలు, ప్రభుత్వ నాయకులు, సమాచార ఉన్నత వర్గాలు మొదలగువారు ప్రజా అభిప్రాయముపై ప్రభావాన్ని ఏర్పరచుటకు, నియంత్రించడానికి వీలగునని కొద్ది మంది అంటారు.

ప్రజాభిప్రాయలపై మీడియా వర్గాల ప్రభావమున్నది. వాస్తవానికి ప్రజాస్వామ్యము దాని అధికారాన్ని ప్రజల వద్ద నుండి పొందుచున్నది. ప్రజాభిప్రాయమనునది ఒక వ్యక్తి యొక్క అభిప్రాయము కాదు. ఆ వ్యక్తి చాలా గౌరవించబడు వ్యక్తిగాను యుండవచ్చును. ఇది ఒకరి వ్యక్తిగత అభిప్రాయము కాదు. అతడు ఎంతటి నిపుణత్వమును పొందియుండిననూ, నిజమైన ప్రజాభిప్రాయమనునది ఒక వ్యవహారంలో ఒకటి లేదా అనేక విభాగాల ప్రజల ఏకీకృతమైన, ఆమోదయోగ్యమైన అభిప్రాయమగును.

N4RVK

ప్రజాభిప్రాయము యొక్క పాత్ర (Role of Public Opinion):

ప్రజాస్వామ్యము విజయవంతంగా పనిచేయడానికి ప్రజాభిప్రాయము అనునది ఒక ఆవశ్యకమైన మూలకమగును. అక్కడ పౌరుల అభిప్రాయములకు గౌరవం ఇవ్వబడుతుంది. ప్రజల అభిప్రాయములను విస్మరించిన ఏ ఒక్క ప్రభుత్వము మనుగడ సాగించదు.

10.2 ఒక నిజమైన ప్రజాభిప్రాయమును రూపొందించుటకు అడ్డుగా ఉండునవి (Hindrances to formation of a genuine public opinion)

ప్రజల అభిప్రాయములు మరియు ఆలోచనల నిజమైన ప్రతిబింబంగా ప్రజాభిప్రాయము ఉండవలయును, అయినప్పటికి నిజమైన ప్రజాభిప్రాయమునకు కొన్ని అడ్డంకులు ఉన్నాయి.

స్వార్థ ప్రాధాన్యతలు (స్వార్థ ప్రయోజనములు): ప్రజలు తమ స్వార్థాన్ని ముందుంచి తమ దేశము యొక్క వ్యవహారముల కంటే వ్యక్తిగత

11th Std Political Science Telugu Medium Chapter 10.indd 190 30-03-2023 19:28:41

వ్యవహారములలో అభివృద్ధి సాధించడానికి ప్రయత్నిస్తారు. ఐక్యత, అంకితము (నిబద్ధత), దేశ సమగ్రత మరియు పురోగతికి సంబంధించిన ప్రధాన సమస్యలను ప్రజలు గ్రహించునట్లు చేయవలయును.

నిరక్షరాస్యత: అక్షరాస్యత పొందిన ప్రజలు, ఎలాంటి భయము లేదా అనుకూలతత్వం లేకుండా తమ ఓటు హక్కులను ఉపయోగించుట ద్వారా మంచి పౌరులను రూపొందిస్తారని భావిస్తున్నారు. నిరక్షరాస్యులైన ప్రజలు చాలా వరకు పార్టీ కార్యకర్తలచే, తప్పుదారిలో నడిపించబడి, తమ భావాలు, లాభాలు మరియు తమ మాటలతో మోసగింపబడుదురు. జ్ఞానం మరియు భావప్రకటనా స్వేచ్ఛ ఉన్న వాతావరణంలో మాత్రమే నాణ్యమైన ప్రజాభిప్రాయం అభివృద్ధి చెందుతుంది.

అ) పేదరికం: ఏ దేశంలోనైనా పేదలు రాజకీయ నాయకుల తప్పుడు వాగ్దానాల వలన సులభంగా ఆకర్షించబడి, తమ ఓట్లను వారికి వేస్తారు. పేదరికమును నిర్మూలించడం ద్వారా మాత్రమే ఒక నాణ్యమైన లక్ష్యంగల ప్రజాభిప్రాయం అనునది సాధ్యమగును.

ఆ) జాతి మరియు కుల సంబంధ వివక్ష: జాతి, మతము మొదలగువాటి ఆధారముగా వివక్షతను రేకెత్తించే వివాదములు ప్రజల మధ్య విభజనను సృష్టిస్తాయి. అవి ఎక్కువగా రాజకీయ పార్టీలచే వారి ప్రయోజనాల కొరకు వాడుకోబడుచున్నాయి. దేశంలో సమర్థవంతంగా పనిచేస్తున్న ప్రజాస్వామ్యమును సామాజిక అసమానతలు దిగజారుస్తున్నాయి.

ఇ) వాక్ స్వాతంత్ర్యం మరియు ప్రసార మాధ్యమాల స్వాతంత్ర్యం: తటస్థమైన, లక్ష్యం గల మరియు స్వతంత్ర్యము గల ప్రచార సాధనములు, వ్యక్తిగత వాక్‌స్వాతంత్ర్యానికి గౌరవమిచ్చు శాసనసభ ఆరోగ్యమైన అభిప్రాయములను రూపొందించుటలో ప్రధానమైన పాత్రను వహిస్తుంది. ప్రజల స్వాతంత్ర్యాన్ని గౌరవించి వార్తలు, నివేదికలను బాధ్యతాయుతంగా ప్రచురించే ప్రచార సాధనములు (మాధ్యమాలు), ప్రసార సంస్థలు ప్రజాభిప్రాయాలను రూపొందించడానికి ఒక ముఖ్యమైన ఆధారం.



10.3 రాజకీయ పార్టీల నిర్వచనం (Definition of Political Parties)

రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్య పద్ధతికి ఆవశ్యకమైన సాధనమగును. అవి నిర్దిష్టమైన లక్ష్యములు మరియు కార్యాచరణతో రూపొందించబడుతాయి. అవి ప్రజలలో సమాజము మరియు ప్రభుత్వమునకు గల సమస్యలను గూర్చి అవగాహన కల్పించుటతోబాటు ప్రత్యామ్నాయ ప్రణాళికలను సూచిస్తుంది. ప్రచారం ద్వారా ప్రజలు రాజకీయ సమస్యలను తెలుసుకొనునట్లు చేయుటతో పాటు తమ విధానాలు మరియు కార్యాచరణలకు మద్దతును పొందుతాయి.

వివిధ రాజకీయ పార్టీలకు మధ్య నిరంతర పోటీ ఉంటుంది, ఈ పోటీ ప్రజాస్వామ్యపు అత్యుత్తమ కార్యాచరణను నిర్ధారిస్తుంది.

కృత్యము

ప్రజాస్వామ్యములో రాజకీయ పార్టీల వివిధ కార్యాచరణల పట్టిక క్రింది విధముగా వున్నవి.

- పార్టీలు ఎన్నికలలో పోటీ చేస్తాయి.
- పార్టీలు వివిధ విధానాలను, ప్రణాళికలను ముందుంచుతాయి.
- పార్టీలు దేశానికి చట్టాలను రూపొందిస్తాయి.
- పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పరచి నిర్వహిస్తాయి.
- ప్రతిపక్షపార్టీగా పార్టీలు భాగస్వామ్యం వహిస్తాయి.
- పార్టీలు ప్రజాభిప్రాయాన్ని రూపొందిస్తాయి.
- ప్రభుత్వ సంక్షేమ ప్రణాళికలు పొందడానికి పార్టీలు ప్రజలకు సహాయపడతాయి.

ఒక నెల వరకు వార్తాపత్రికలను చదివి రాజకీయ పార్టీల వివిధ కార్యాచరణలను, వాటికి సంబంధించిన వార్తలను సేకరించండి.

11th Std Political Science Telugu Medium Chapter 10.indd 191 30-03-2023 19:28:42

నిదర్శన వ్యాఖ్య

ప్రజాస్వామ్యములో రాజకీయ పార్టీల ద్వారానే ప్రజాభిప్రాయాలు వ్యక్తీకరిస్తారు.

10.4 రాజకీయ పార్టీల విధులు (Functions of Political Parties)

ఒక ప్రజాస్వామ్యములో రాజకీయ పార్టీలు ప్రభుత్వము మరియు ప్రజలు సంప్రదించడానికి ఒక అనుసంధానంగా పనిచేస్తుంది. రాజకీయ పార్టీలు ప్రజలను రాజకీయ ప్రయత్నములు మరియు సాధారణ అనుభవాల వైపు వెళ్ళడానికి పునాదిగా ప్రయత్నిస్తుంది. రాజకీయ పార్టీలు ఓట్లను సమీకరించాలనే ఉద్దేశ్యంతో ప్రజల రాజకీయ ఆలోచనలు మరియు అభిప్రాయాలపై ప్రభావమును చూపుతుంది.

రాజకీయ, ఆర్థిక మరియు సామాజిక కార్యాచరణలకైన ఒక వేదికను ఇవ్వడం ద్వారా భవిష్యత్తు రాష్ట్ర మరియు జాతీయ నాయకత్వమునకు శిక్షణావేదికగా వ్యవహరిస్తుంది. చాలా కాలంగా పార్టీలోనూ, ప్రతిపక్ష పార్టీలోనూ తీవ్రమైన చర్చ మరియు ప్రశ్నల ద్వారా తమ చర్యలతో పార్టీ నాయకులు బాధ్యులుగాయున్నారు. ఈ విధంగా ప్రజలకు పలువిధములైన అభ్యర్థులను, విధానములను, దేశంలోని పలురకాల సమస్యలకు పరిష్కార వైఖరులను పార్టీలు ఇచ్చియున్నాయి. ప్రజాస్వామ్యములో వారి నమ్మకము మార్పు మరియు పరివర్తనకు కావాల్సిన జ్ఞానమును ఇస్తుంది. దీని ద్వారా ప్రజలతో అధిక సంఖ్యాకులు వారి పాలన ద్వారా వారు కోరుకొను ఒక మార్పును ఏర్పరుస్తారు.

పార్టీ వ్యవస్థ

పార్టీ పద్ధతి అనునది ప్రభుత్వములను నడిపించుటకు, స్థిరపరచుటకు ఉపయోగపడుతుంది. పైగా అవి ప్రజాస్వామ్యపు సమర్థవంతమైన పని తీరుకు అవసరమైనదిగా ఉంది. పార్టీ పద్ధతి అనునది ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకమైన పరిమితులు మరియు అధికార సంతులనమును (సమానత్వము) ఇచ్చు పద్ధతియగును. సాధారణ ప్రజలలో మద్దతు పొందడం ద్వారా, పార్టీలో నాయకత్వానికి చర్చల కోసం ఒక వ్యవస్థను (అమరికను) ఆ పార్టీల విధానాలు మరియు కార్యాచరణ ప్రకారము ఇవ్వడం ద్వారా అది స్థిరమైన మరియు మంచి పాలనకు సహకరిస్తుంది.

మీకు తెలుసా?

ఒక రాజకీయ పార్టీ అనునది ప్రజల సమిష్టి బృందముగా ఎన్నికలలో పోటీ చేసి, ప్రభుత్వములోని అధికారమును చేజిక్కించుకుంటుంది. వారు సమాజానికి సమిష్టి సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి కొన్ని విధానాలను, ప్రణాళికలను ఒప్పుకొంటారు.

పార్టీ పద్ధతుల రకాలు

వేర్వేరు రకాల పార్టీ పద్ధతులు ప్రపంచమంతా యున్న వేర్వేరు ప్రాంతాలలో నిర్దిష్ట కారకాలను అనుసరించి పరిణామక్రమంలో ఏర్పడియున్నవి. ఒక ప్రజాస్వామ్యము యొక్క నాణ్యత ఎలా ప్రభుత్వము దాని ప్రజలకు ప్రతినిధిత్వమిస్తుంది, ఎలా బాధ్యత వహిస్తుంది, ఎలా మానవ హక్కులు పరిరక్షిస్తాయి మరియు పౌరులకు సమాజ స్థితిలోనూ అవకాశములలోనూ సమానత్వమును నిర్ధారించుటతోబాటు, రాజకీయ భాగస్వామ్యంలో ప్రజలకు సమానమైన అవకాశాలను ఏర్పరుస్తుంది అనే అంశాల ద్వారా స్పష్టమగును. పలు రకాలైన పార్టీ పద్ధతులు ఈ సమస్యలను వేర్వేరు రకాలుగా అనుసరించడం ద్వారా ప్రజాస్వామ్యం యొక్క నాణ్యత నిర్ధారించబడుతుంది.



11th Std Political Science Telugu Medium Chapter 10.indd 192 30-03-2023 19:28:42

అ) ఏక పార్టీ వ్యవస్థ

ఏక పార్టీ పద్ధతిలో ఒకే ఒక రాజకీయ పార్టీ ప్రభుత్వమును ఏర్పరచు హక్కును పొందును. ఇది వ్రాయబడిన లేదా వ్రాయబడని రాజ్యాంగము నుండి చాలా వరకు తీసుకోబడుతుంది. ఏక పార్టీ పద్ధతిలో చాలా సందర్భాలలో తక్కువ ప్రాతినిధ్యం మరియు బలహీనమైన జవాబుదారితనం కలదు. ఉదాహరణ: సింగపూర్ – పీపుల్స్ ఆక్షన్ పార్టీ (PAC), చైనాలో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా (CPC), ఉత్తరకొరియాలో కొరియన్ వర్కర్స్ పార్టీ (KWP), వియత్నాంలో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ వియత్నాం (CPV), క్యూబాలో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ క్యూబా (CPC). ఏక పార్టీ విధానము ప్రజాస్వామ్య అభిప్రాయములకు తగిన అవకాశములను ఇవ్వకపోవడంతోపాటు ప్రత్యామ్నాయం కోసం విస్తృత పరిమితులను అందించలేదు. ఉదాహరణకు 1920లలో జాతీయ సైన్య సహకారముతో ఫాసిస్ట్ ఉద్యమాలు ప్రారంభమై హిట్లర్ యొక్క నాయకత్వంలో జర్మనీలోనూ, ముస్సోలిని నాయకత్వంలో ఇటలీలోనూ, జనరల్ ఫ్రాంకో నాయకత్వములో స్పెయిన్‌లోనూ అధికారం చేజిక్కించుకొనుటతోపాటు, రాజకీయ పార్టీల ఏర్పాటును నిషేధించాయి.

ఆ) రెండు పార్టీల వ్యవస్థ

రెండు పార్టీల పద్ధతిలో, రెండు రాజకీయ పార్టీలు వేర్వేరు సంక్షేమాలతో మెజారిటీని సాధించి ప్రభుత్వాన్ని ఏర్పరచుటకు సమాన అవకాశాలను పొందియున్నవి. ఈ పద్ధతిలో మెజారిటీని (ఎక్కువ సభ్యులు) పొందు పార్టీ అధికార పార్టీగాను, మైనారిటీ (తక్కువ సభ్యులు) పొందు పార్టీ ప్రతిపక్ష పార్టీగాను ఏర్పడుతుంది. రెండు పార్టీల పద్ధతిలో రాజకీయ నాయకుల వద్ద చాలా ఎక్కువ బాధ్యత మరియు అత్యంత రాజకీయ భాగస్వామ్యం కలదు. ప్రతిపక్ష పార్టీలు అవిశ్వాస ఓటు ద్వారా తమను తొలగించు భయం (బెదిరింపు) ఉండడం వలన, ప్రభుత్వ పాలకులు చాలా ఎక్కువ బాధ్యతతో కూడిన ప్రవర్తన మరియు కార్యాచరణను కొనసాగిస్తున్నారు. రాజకీయ పరిస్థితులు చాలా కేంద్రీకృతమవడం



11th Std Political Science Telugu Medium Chapter 10.indd 193 30-03-2023 19:28:42

వలన ఒక పార్టీ అధికారాన్ని కోల్పోయిన తరువాత జాతీయ ప్రయోజనాలకు హానికలిగించే తీవ్రమైన మార్పులు ఏర్పడవచ్చును. ద్వి పార్టీ పద్ధతికి ఉదాహరణ: అమెరికా (డెమోక్రాట్స్ – రిపబ్లికన్స్) మరియు ఇంగ్లాండ్ (కన్సర్వేటివ్స్ – లిబెరల్స్). ఏదేమైననూ ఈ ఉభయదేశాలందు పార్టీల సంఖ్యలో ఎలాంటి రాజ్యాంగ పరిమితి లేదు. రాజ్యాంగ ప్రక్రియలు మరియు ప్రజల రాజకీయ పరిపక్వత రెండు పార్టీల పద్ధతి ఏర్పాటుకు దారితీసింది.

ii) బహుళ పార్టీ వ్యవస్థ

బహుళ పార్టీ పద్ధతిలో పలు రాజకీయ పార్టీలు ఉండుటతో పాటు అధిక సభ్యులను గెలుచుకున్న పార్టీ లేదా అధిక సభ్యులను గెలుచుకొనని ఒకే లక్ష్యం గల పలు పార్టీలు కలిసి ప్రజా ఆమోదాన్ని పొంది, ప్రభుత్వాన్ని రూపొందిస్తాయి. ఈ పద్ధతిలో రాజకీయనాయకులు తమ మద్దతు (కూటమి) పార్టీల నాయకులను గమనిస్తూ రాజకీయ సమానత్వాన్ని కొనసాగిస్తారు. వారు ప్రజలకు బాధ్యతలు కలిగిన వారగుదురు. బహుళ పార్టీ పద్ధతి ఓటర్లకు రాజకీయ భాగస్వామ్యంతో వివిధ మార్గాలను, పెద్ద మొత్తంతో జాతీయ రాజకీయ అభివృద్ధికి మార్పులను తెచ్చే ప్రతిభను ఇస్తుంది.

ఫ్రాన్స్ మరియు ఇటలీలో గల దామాషా ప్రాతినిధ్య వ్యవస్థ బహుళ పార్టీ వ్యవస్థలోనూ, కూటమి మంత్రివర్గముతోను ముగుస్తుంది. కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇండియా, స్వీడన్ మొదలగు దేశాలు బహుళ పార్టీ వ్యవస్థలకు ఉదాహరణలు.

కృత్యము

ఆలోచించండి – జతచేయండి – భాగస్వామ్యం కండి

జత చేయడానికి అంశం: ఏక పార్టీ వ్యవస్థ ఎందుకు మంచి ఎంపికగా పరిగణించబడదు?

10.5 ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల పాత్ర

ప్రజాస్వామ్యం యొక్క నాణ్యత మరియు సామర్థ్యమును నిర్ధారించే విధంగా రాజకీయ పార్టీలు ఉన్నాయి. అమెరికా మరియు ఇండియా వంటి సమాఖ్య ప్రభుత్వాలలో బహుళ సాంస్కృతిక మరియు బహుళ వర్గాలలో శాంతి, ఐక్యత మరియు సామాజిక సామరస్యం మొదలగువాటిని సామాజిక, ఆర్థిక అభివృద్ధి కొరకు నిర్వహణ అవసరం. ఒక పార్టీ వ్యవస్థలో త్వరగా నిర్ణయం తీసుకోవడానికి సమకాలీన కార్యకలాపాల కోసం మరింత సౌలభ్యం ఉన్నప్పుడు ఈ ఫలితాలు విస్తృత జనాభా అభిప్రాయాలను సూచించదు. ఇది ప్రభుత్వానికి వ్యతిరేకత మరియు ఎక్కువ వివక్షను ఏర్పరుస్తుంది.

ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల పాత్ర రాజకీయ పార్టీలు అనగానేమి?

- రాజకీయ పార్టీ సాధారణ పదవుల కోసం అభ్యర్థులను ఎంపిక చేసి ఎన్నికలలో నిలబెడతాయి.
- అవి పార్టీ పేరుతో ప్రభుత్వ అధికారుల చర్యలను సమన్వయం చేసి ప్రామాణికం చేయడానికి ప్రయత్నిస్తాయి.

ప్రజాస్వామ్యమునకు పార్టీలు అవసరం అని పలు రాజకీయ పండితులు నమ్ముతారు.

- రాజకీయ పార్టీ అనునది ప్రజల సార్వభౌమత్వం మరియు మెజారిటీ పాలన యొక్క ప్రధాన సాధనంగా కొద్దిమందిచే భావింపబడుతోంది.
- రాజకీయ పార్టీలు సరిగ్గా పనిచేసినప్పుడు ప్రజల సార్వభౌమత్వమునకు అవసరమైన సాధనాలుగా అవి ఉండవచ్చును.

పార్టీ నిర్మాణం మరియు నాయకత్వ స్వభావం కారణముగా రెండు పార్టీల పద్ధతిలో సాధారణంగా ప్రజా విధానాలలో, ఫలితాలలోనూ సహకారానికి భిన్నంగా రాజకీయం కేంద్రీకృతమై ఉంది. బహుళ పార్టీ వ్యవస్థలో కూటమి పార్టీల మధ్య జాగ్రత్తగా తీసుకొన్న చర్చల ఆధారముగా దాని కార్య సామర్థ్యం ఉంది. ఇంకా చర్చల వలన పరస్పరం ఏకాభిప్రాయాన్ని సాధించడం ద్వారా చాలా వరకు సమస్యలు తీర్చబడుతాయి. కావున, రాజకీయ

11th Std Political Science Telugu Medium Chapter 10.indd 194 30-03-2023 19:28:42

పార్టీలు ప్రజల హక్కులను, స్వాతంత్ర్యమును కాపాడవలసిన ముఖ్యమైన ప్రజాస్వామ్య చోదక శక్తులు అగును. సమర్థవంతమైన పౌరసత్వ శిక్షణ మరియు అధిక పౌరుల భాగస్వామ్యం ద్వారా ప్రజాస్వామ్య దేశాలలో గల యువకులు రాజకీయ పార్టీలలో పెద్ద పాత్ర పోషించవచ్చు. ఇందువలన ప్రపంచ దేశాలలో పరిపక్వ మరియు విస్తృత ప్రజాస్వామ్యాన్ని పెంపొందించవచ్చు.

నిదర్శన వ్యాఖ్య

రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్యపు చోదక శక్తులు.

ప్రజాభిప్రాయమును ఏర్పరచుటకు రాజకీయ నాయకులు తమ వాక్చాతుర్యము మరియు నాయకత్వ లక్షణాలను ఉపయోగిస్తారు.

10.6 ఆధునిక పార్టీ పద్ధతి (Modern Party system)

అ) ఇంగ్లాండులో పార్టీ పద్ధతి

ఇంగ్లాండులో రాచరిక స్థితి మరియు దాని పాత్ర యొక్క సమస్యలు, అభిప్రాయములను కేంద్రీకరించుట రెండు పార్టీలు ఏర్పడుటకు దారితీసినవి.

అవి: 1. టోరస్ లేదా కన్సర్వేటివ్స్ (సంప్రదాయవాదులు)

2. విగ్స్ లేదా లిబెరల్స్ (ఉదారవాదులు)

20వ శతాబ్దములో కార్మికుల పార్టీ ఉదారవాదుల కన్నా పెద్ద శక్తిగా మారింది.

ఆ) అమెరికా సంయుక్త రాష్ట్రముల పార్టీ పద్ధతి

అమెరికా సంయుక్త రాష్ట్రముల వ్యవస్థాపక అధ్యక్షుడు, రాజకీయ పార్టీలు మరియు వాటి మధ్య గల వేర్పాటువాద సంఘర్షణలను తుడిచి పెట్టాలనుకున్నారు. అయినప్పటికీ అమెరికా స్వాతంత్ర్యమునకు పిదప జార్జ్ వాషింగ్టన్ పదవీ కాలంలో కొత్తగా ఏర్పరచబడిన అమెరికా దేశంలో మొదట ఏర్పడ్డ పార్టీలలో బలమైన జాతీయ ప్రభుత్వమునకు మద్దతిచ్చు ఫెడరల్ పార్టీ (సమాఖ్య పార్టీలు), రాష్ట్ర స్వయం ప్రతిపత్తి హక్కునకు మద్దతిచ్చు రిపబ్లికన్ పార్టీ ఉండినవి.

1828లో ప్రజాస్వామ్య రిపబ్లికన్ పార్టీ అను పేరు ప్రజాస్వామ్య పార్టీగా మార్చబడినది. ఇది ప్రభుత్వ హక్కులను గెలుచుకుంది. 1854లో రిపబ్లికన్ పార్టీ బానిస వ్యవస్థకు వ్యతిరేకంగా తన పోరాట వేదికను ఏర్పాటు చేసుకొనుటతో పాటు అమెరికా అధ్యక్షుడిగా అబ్రహం లింకన్ పదవి వహించుట వలన ఎక్కువ ప్రాధాన్యతను పొందింది. అమెరికాలో రెండు పార్టీల పద్ధతి స్థిరపడినందున డెమోక్రాట్స్ మరియు రిపబ్లికన్స్ పార్టీలు అమెరికా రాజకీయ వేదికలో ఆధిపత్యము చెలాయించుచున్నవి. అయినప్పటికీ మూడవ పార్టీ అభ్యర్థులు అప్పుడప్పుడు కనిపించి వెళ్తారు.

రెండు పార్టీల వ్యవస్థ

- ప్రపంచం మొత్తంపై అరుదైనది.
- జాతీయ మరియు స్థానిక స్థాయిలో సమానంగా ఉన్నది.
- ఎన్నికల వ్యవస్థ
- విజేత అన్నింటిని తీసుకుంటాడు
- వృధా చేసిన ఓటు
- ప్రాధాన్యత ఆధారిత వ్యవస్థ
- ఎన్నికలకు ముందు విస్తృత కూటములు ఏర్పడతాయి.
- ఓటర్ల అభిప్రాయములు
- మూడవ పార్టీ వారు ఓటు చీటీలలో భాగము పొందుట కఠినముగా ఉన్నది.

ఇ) ఐరోపాలో పార్టీ పద్ధతి

ఫ్రెంచ్ విప్లవమునకు తర్వాత (1789) ఐరోపా దేశాలలో ప్రజాస్వామ్య శక్తులు బలం పుంజుకొని, రాజకీయ పార్టీలు ఏర్పడ్డాయి. ఐరోపా ఖండంలో రాజకీయ పార్టీలు సంప్రదాయవాదులు, ఉదారవాదులు మరియు క్రైస్తవ ప్రజాస్వామ్యవాదులుగా విభజింపబడియున్నారు.

11th Std Political Science Telugu Medium Chapter 10.indd 195 30-03-2023 19:28:42

19వ శతాబ్దములో సమధర్మ ఉద్యమములు ప్రజాదరణ పొంది సమాజ ప్రజాస్వామ్యము లేదా కార్మిక పార్టీలు ఏర్పడ్డాయి. అవి ప్రాచుర్యం పొంది కార్మిక సంఘాల మద్దతును పొందాయి.

సోవియట్ రష్యాలో, బోల్షెవిక్ పార్టీ నేతృత్వంలో 1917లో జరిగిన కమ్యూనిస్ట్ విప్లవము సోవియట్ యూనియన్ (USSR)ను ఏర్పరచినది. కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ (COMINTERN) అను సంస్థ ఇతర దేశాల కమ్యూనిస్టు పార్టీలకు మదతివ్వడం ద్వారా ప్రపంచ కమ్యూనిస్టు విప్లవాన్ని ప్రోత్సహించుటకు ఏర్పరచబడినది. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తర్వాత కమ్యూనిస్టు పార్టీ దాని ప్రాభవమును కోల్పోయింది. అయినప్పటికీ కొన్ని కమ్యూనిస్టు పార్టీలు ఇంకనూ ప్రజాస్వామ్య ప్రభుత్వాలలో, ప్రభుత్వ విధానాలలో పలుకుబడిని కలిగియున్నాయి. కమ్యూనిస్టు పార్టీలు ఇప్పటికీ చైనా మరియు ఉత్తర కొరియాలో నిరంకుశ ప్రభుత్వాలను నియంత్రిస్తున్నాయి.

ఈ) దక్షిణాఫ్రికాలో పార్టీ పద్ధతి

ఆఫ్రికా దేశాలలో రాజకీయ పార్టీలు మొదట వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడడానికి ఏర్పరచబడింది. వలస పాలన నుండి స్వాతంత్ర్యము పొందిన ఆఫ్రికా దేశాలలో రాజకీయ పార్టీలు సైన్యానికి వ్యతిరేకంగా తీవ్రంగా పోరాడినవి.

దక్షిణాఫ్రికా రాజ్యాంగము

- 18 వయస్సు నిండిన అందరికీ ఓటు హక్కు
- ఉమ్మడి ఓటరు జాబితా
- సాధారణ ఎన్నికలు
- బాధ్యతాయుత, జవాబుదారీతనం మరియు పారదర్శక ప్రభుత్వమును ఏర్పరచుటకు బహుళ పార్టీ ప్రజాస్వామ్యము అవసరము.

ఉ) భారతదేశములో పార్టీ పద్ధతి

ఆంగ్లేయ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటం మరియు జాతీయవాద వృద్ధి వలన భారతదేశంలో పార్టీ పద్ధతులు ఏర్పడ్డాయి. భారతదేశ రాజకీయాలు ఈరోజు బహుళ పార్టీ వ్యవస్థగా యుండిననూ, భారత చరిత్రలో చాలా కాలంగా ఒకే పార్టీ రాజకీయరంగంలో ఆధిక్యం కనబరిచింది. 1885లో ఆలన్ ఆక్టేవియన్ హ్యూమ్ అనునతనిచే భారత జాతీయ కాంగ్రెస్ (INC) స్థాపించబడింది. ఇది శాసనసభ మరియు రాజకీయ విభాగాలలో భారతీయుల రాజకీయ భాగస్వామ్యమునకు పునాదిగా ఉండినది. ఇది క్రమంగా వివిధ స్థితులలో రాజకీయ సంస్కరణలను కోరింది. సహాయనిరాకరణ ఉద్యమానికి (1921-23) తర్వాత భారత జాతీయ కాంగ్రెస్ సంపూర్ణ రాజకీయ స్వాతంత్ర్యమును కోరింది.

20వ శతాబ్దములో మతతత్వాన్ని కార్యాచరణగా కలిగిన పార్టీలు, అనగా 1906వ సంవత్సరము భారతదేశములో ముస్లిం లీగ్ మరియు 1916లో హిందూ మహాసభ వంటి పార్టీలు ఏర్పడ్డాయి. చెన్నై ప్రావిన్స్‌లో దక్షిణ భారత స్వాతంత్ర్య సమాఖ్య (జస్టిస్ పార్టీ) బ్రాహ్మణేతరుల (ద్రావిడులు) సంక్షేమాన్ని ప్రతిబింబించుటకు ఏర్పరచబడింది. అయినప్పటికీ భారత జాతీయ కాంగ్రెస్‌లో చాలావరకు పట్టణ, ఉన్నత వర్గాలు, పాశ్చాత్య విద్యను అభ్యసించిన వారిని ప్రతినిధులుగా చేసి, ఆంగ్లేయ ప్రభుత్వంతో చర్చలకు ఒక వేదికను ఇచ్చారు. క్రమంగా భారత జాతీయ కాంగ్రెసు భారతదేశ రాజకీయ పార్టీ పద్ధతి యొక్క అభివృద్ధిలో ఒక ముఖ్య పాత్ర నిర్వహించింది. 1905లో బెంగాల్ విభజనకు తర్వాత భారత జాతీయ కాంగ్రెసులో మితవాదులు మరియు అతివాదులు అను విభజన ఏర్పడింది.

1906వ సంవత్సరము ముస్లిం లీగ్ ఏర్పాటు విరుద్ధమైన రాజకీయ బేరసారాలు జరుపు బహిరంగ కాలముగా ఏర్పడుటతో పాటు, భారతదేశ పార్టీ పద్ధతి యొక్క నిజమైన ప్రారంభమును ప్రతిఫలించింది. రాజకీయరంగంలో మహాత్మాగాంధీ యొక్క ప్రవేశం తరువాత అతని అహింసపై నైతిక దృష్టితో; రాజకీయ లక్ష్యాలు మరియు మార్గదర్శకత్వాలలో భారత జాతీయ కాంగ్రెసు అనునది అన్ని విభాగాలకు చెందిన పేద రైతులు మరియు వెనుకబడ్డ విభాగాల వారికి ప్రాతినిధ్యమిచ్చింది. 1922లో చిత్తరంజన్‌దాస్ ప్రారంభించిన స్వరాజ్య పార్టీ, 1934లో ఆచార్య

11th Std Political Science Telugu Medium Chapter 10.indd 196 30-03-2023 19:28:42

నరేంద్ర దేవ్ ప్రారంభించిన కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ మరియు 1920లో రాయ్ ప్రయత్నంతో ఏర్పరచబడిన కమ్యూనిస్టు పార్టీ మొదలగునవి ఇతర ముఖ్యమైన రాజకీయ పార్టీలు అగును.



రాజకీయ ప్రచారాలలో పాల్గొన్న పలు రాజకీయ పార్టీలు ఎన్నికలలో పాల్గొనకుండా యుండినవి. ఇలాంటివి ఒత్తిడినిచ్చే సమూహాలుగా వ్యవహరించాయి. 1977వ సంవత్సరము వరకు కమ్యూనిస్టు పార్టీ, సోషలిస్టు పార్టీ మరియు రైట్‌వింగ్ జన సంఘము మొదలగు పార్టీలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రతిపక్ష పార్టీలుగా యుండినవి. 1977 వరకు జాతీయ స్థాయిలో భారత జాతీయ కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా వచ్చుటకు ఏ పార్టీకీ వీలు కాలేదు. కనుక, జయప్రకాష్ నారాయణ నాయకత్వము క్రింద పలు జాతీయ పార్టీలు జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ పార్టీని ఏర్పరచుటకు కలిసాయి. 1977వ సంవత్సరము జనతా పార్టీ కేంద్రములో పాలనాధికారాన్ని చేపట్టింది. 1980కు తర్వాత ఈ పార్టీలు కలిసి యుండే ఐక్యతను, నైపుణ్యాన్ని కోల్పోయాయి. భారతీయ జనతా పార్టీ అను కొత్త పేరుతో జన సంఘం పునరుద్ధరించబడింది. దీనికి మధ్యలో కన్షీరామ్ యొక్క బహుజన్ సమాజ్ పార్టీ సామాజిక న్యాయాన్ని ప్రాధాన్యంగా కలిగి, ఒక జాతీయ పార్టీగా ఏర్పడింది. కేరళ, వెస్ట్ బెంగాల్ మరియు త్రిపుర వంటి కొన్ని రాష్ట్రములలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) చాలా శక్తివంతముగా మారినది.

1990లలో రాజకీయాలు కూటమిప్రభుత్వాల కాలముగా ఉండినది. భారత రాజకీయ పద్ధతి అనునది సమకాలీన భారతదేశంలో యుండిన విభిన్న సాంస్కృతిక, సామాజిక సంబంధాలు, వైవిధ్యం, ఎక్కువ పోటీతత్వంతో పెద్దమొత్తంలో ప్రజాస్వామ్య ప్రతినిధిత్వము పొందినది. పాత పార్టీలు వేరే మార్గం లేక నిష్క్రియాత్మకంగా మారాయి. పైగా కొత్త పార్టీలు కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రయత్నిస్తున్నాయి.

1990ల నుండి సమాఖ్య రాజకీయాల పద్ధతిని మనము చూడటంతోపాటు, ప్రాంతీయ పార్టీలు గొప్ప పలుకుబడిని పొందియుండుటను, కేంద్ర ప్రభుత్వ ఆధిపత్యమునకు వ్యతిరేకముగా ప్రాంతీయ భావములను ప్రతినిధిత్వపరచుటను మనము చూస్తున్నాము. ప్రస్తుత కాలంలో ప్రాంతీయ పార్టీలు సమాఖ్య రాజకీయాలకు మద్దతుగా గొంతెత్తుటను చూచుచున్నాము. రాజకీయంలో ప్రాంతీయవాదము, నిర్దిష్ట ప్రాంతాలలో ఎక్కువ మద్దతు కలిగిన పార్టీలే దీనికి కారణం.



ప్రాంతీయ పార్టీలు

పంజాబ్‌లో శిరోమణి అకాళిదళ్, ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ, ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ, బీహార్‌లో రాష్ట్రీయ జనతా దళ్, పశ్చిమ బెంగాల్‌లో అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్, తెలంగాణలో తెలంగాణ రాష్ట్ర సమితి, అస్సాంలో అస్సాం గణపరిషత్, మహారాష్ట్రలో శివసేన, జమ్మూకాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫెరన్స్, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ, తమిళనాడులో ద్రావిడ మున్నేట్ర కళగం మరియు అఖిల భారత అన్నా ద్రావిడ మున్నేట్ర కళగం మొదలగు ముఖ్య ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి.

ఓటర్ల మధ్య రాజకీయ విచక్షణ (అవగాహన) ఎక్కువగుట వలన ప్రాంతీయ, సామాజిక మరియు మత గుర్తింపులతో ప్రజా సమీకరణ కలదు. రాజకీయ సమూహాల నిర్మాణంలో పరిశీలించగా ఒక ప్రాంతానికి మరోప్రాంతానికి మధ్య రాజకీయ మరియు సామాజిక సమూహాల లక్షణాలు వంటివాటిలో విస్తృత వ్యత్యాసం ఉంది.

11th Std Political Science Telugu Medium Chapter 10.indd 197 30-03-2023 19:28:44

తమిళనాడులో పార్టీ పద్ధతి

తమిళనాడులో చాలా భారతీయ రాష్ట్రాల వలే ప్రారంభంలో స్వాతంత్ర్య పోరాట కాలంలో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యాన్ని కనబరచింది. అయినప్పటికీ కుల వ్యవస్థలోని సమస్యలు మరియు పెరుగుతున్న ఉత్తర, దక్షిణ అనే విభజన మొదలగునవి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కీర్తిని నాశనం చేసింది. పెరియార్ ఇ.వి.రామస్వామి నాయకత్వంలో తమిళనాడు ద్రావిడ ఉద్యమం పునరుద్ధరించబడి, ద్రావిడ హక్కులు, ఆత్మ గౌరవం, గౌరవం మొదలగువాటిని ఉద్ఘాటించి, ఉత్తర వ్యతిరేకత, హిందీ వ్యతిరేకత, బ్రాహ్మణ ఆధిక్యతకు వ్యతిరేకమైన సామాజిక దాతృత్వము మొదలగు వాటిచే ప్రజాదరణ పొందినది.

తమిళనాడు – రాజకీయ పటం



తమిళనాడులో పార్టీ నిర్మాణ పద్ధతి స్వతంత్ర్య భారతదేశపు రాజకీయాల్లో ప్రాంతీయ పార్టీల సాటి లేని స్థాయికి ఆదర్శంగాయున్నది. ఈ అభివృద్ధికి చాలా స్పష్టమైన సామాజిక, ఆర్థిక సంస్కృతి మరియు చారిత్రక కారణాలు ఉన్నాయి. వలసపాలనా కాలము నుండి హేతుబద్ధత మరియు సామాజిక న్యాయవ్యవస్థల గొప్ప చరిత్ర మరియు 20వ శతాబ్దపు ప్రారంభం నుండి ద్రావిడ ఆలోచనలను సమీకరించుట మొదలగునవి తమిళనాడు రాజకీయాల స్వభావాన్ని, రాష్ట్ర రాజకీయాలలో రాజకీయ పార్టీ పద్ధతిని, దాని భవిష్యత్తును నిర్ణయించిందని చెప్పవచ్చును.



10.7 ప్రజాస్వామ్యములో రాజకీయ పార్టీల పాత్ర (Role of Political Parties in a Democracy)

ప్రజాస్వామ్యము యొక్క సమర్థవంతమైన పనితీరు కోసం విరుద్ధమైన కోరికలు ప్రతిబింబించు రాజకీయ పార్టీలు తప్పక ఉండాలి. వివిధ కోరికలను, విధానాలను ప్రతిపాదించునపుడు చాలా రాజకీయపార్టీలు సంప్రదాయవాదము, పారంపర్యము మరియు యాజమాన్యము లేదా సమానత్వము, ఉదారవాదము మరియు కార్మికుల సంక్షేమమును అనుసరిస్తాయి. ప్రజాస్వామ్యపు లక్ష్యాన్ని సాధించుటకు రాజకీయ పార్టీలు తప్పక ఉండాలన్నది నిజమే. కానీ, ప్రజాస్వామ్య సిద్ధాంతంలేని వ్యక్తిగత పార్టీల అభివృద్ధి మరియు నియంతృత్వ నాయకత్వము క్రింద వ్యక్తిగత పార్టీల అభివృద్ధి అనునది ప్రజాస్వామ్యమునకు ముఖ్యమైన సవాలు. భారతదేశము వంటి బహుళ సంస్కృతి, భాష, మత మరియు ఆర్థిక వ్యత్యాసాలు ఉన్న దేశాలలో దేశపు ప్రతి భాగము నుండి ప్రజల వివిధ సంక్షేమాలను రాజకీయ పార్టీలు మాత్రమే ప్రతిబింబిస్తాయి. ఇలాంటి పరిపక్వత నొందిన, లౌకిక వైఖరిని తీసుకోవడం భారతదేశంలాంటి ప్రజాస్వామ్య దేశాలకు తగినది. లేదంటే భారతదేశపు విలువైన ఐక్యత మరియు స్థిరత్వమును కాపాడుటకు వీలుకాదు. దేశ శ్రేయస్సు కోసం బాధ్యత కలిగిన సూత్రప్రాయమైన పార్టీలు, ప్రజాస్వామ్య సంస్థల

11th Std Political Science Telugu Medium Chapter 10.indd 198 30-03-2023 19:28:44

స్థిరత్వము కొరకు తమ బాధ్యతను, కార్యాచరణలను నిర్వహించడంలో పరిపక్వత మరియు బాధ్యతను ప్రదర్శిస్తాయి.

ప్రజాస్వామ్యములో ప్రతిపక్ష పార్టీల పాత్ర

పార్టీ పద్ధతి మరియు ప్రజాస్వామ్యము మొదలగు వాటికి మధ్య గల సంబంధం ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీల పాత్ర గురించిన చర్చ లేకుండా పూర్తి కాదు. దేశంలో శక్తివంతమైన ప్రతిపక్ష పార్టీ లేదా పార్టీలు లేకుండా ప్రజాస్వామ్యమునకు ఎలాంటి అర్థము లేదు. ప్రజాస్వామ్యపు లక్షణము పాలకపార్టీ బలంతో మాత్రమే నిర్ణయించబడుటకాదు. ప్రతిపక్ష పార్టీల పాత్ర మరియు దాని కార్యాచరణలో కలదు. వాస్తవంగా ప్రతిపక్ష పార్టీ నాయకుడు మంత్రి పదవికున్న అర్హతను, అధికారాలను పొందుతాడు. ఒక బలహీనమైన ప్రతిపక్షం బాధ్యత లేని ప్రభుత్వానికి లేదా నియంతృత్వానికి దారి చూపుతుంది.

ఒత్తిడి సమూహాలు లేదా స్వార్థ సమూహాలు మొదలగునవి ముఖ్య సమస్యలు మరియు ఎన్నికల సందర్భాలలో చాలా ముఖ్యపాత్ర వహిస్తాయి. ఇవి సాధారణ రాజకీయ మరియు సామాజిక సంక్షేమాన్ని కలిగిన సమూహాలుగా నిర్వహించబడతాయి. అవి వెలుపలి నుండి వచ్చు ఫలితాలపై పలుకుబడి చూపుతాయి. ఒత్తిడి సమూహాలు నిర్దిష్ట ప్రయోజనాలకోసం స్వచ్ఛంద సభ్యుల ద్వారా మద్దతును సంపాదిస్తాయి. రాజకీయపార్టీల వలెగాక ఒత్తిడి సమూహాలు ఎన్నికలలో పాల్గొనలేదు.

ఒత్తిడి సమూహాలు అనేక ప్రజావిధాన సమస్యలను, అనేక మార్గదర్శకత్వాలను అనుసరించి ప్రభుత్వముపై ప్రభావాన్ని చూపుతాయి. కనుక అవి ఒత్తిడి సమూహాలు అని పిలువబడుచున్నాయి. వృత్తిపరమైన ఒత్తిడి సమూహాలు అనునవి వ్యాపార క్షేమాన్ని, కార్మిక సంఘాలు, రైతులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, వైద్యులు సాంస్కృతిక సమూహాలు మరియు సంస్థాగత వ్యవస్థ మొదలగువాటిని పొందియున్నాయి. ప్రజలకు రాజకీయ పార్టీలకు మధ్యగల సంబంధం మరియు సంబంధాల ఆధారముగా పని చేయుట ద్వారా భారత రాజకీయ వ్యవస్థలో ఒత్తిడి సమూహాలు ముఖ్యపాత్ర వహిస్తున్నాయి. వారు ప్రజల సామాజిక, ఆర్థిక సమస్యలకు ముఖ్యత్వం ఇచ్చుటతో పాటు ప్రభుత్వపు పరిపాలనా విధానాలపై ప్రభావితం చూపుచున్నారు.



"నాయకత్వము మరియు అభ్యాసము ఒకదానికొకటి ఎంతో అవసరము"

– జాన్ ఎఫ్.కెన్నడీ

ఎన్నికల శాస్త్రము (Psephology)



ఎన్నికలను గూర్చిన అధ్యయనం మరియు గణాంక విశ్లేషణను ఎన్నికల శాస్త్రము అంటారు. ప్రజాభిప్రాయ సేకరణలు ఎన్నికల శాస్త్రములో ముఖ్యపాత్ర వహిస్తాయి. ఎన్నికలకుముందరిప్రజాభిప్రాయములు, ఎన్నికలకు తరువాతి ప్రజాభిప్రాయములు మరియు ఎన్నికల ఫలితాలు మొదలగునవి ఇందు విశ్లేషించబడుతాయి. ప్రజాభిప్రాయములు మరియు ఎన్నికల తరువాతి ప్రజాభిప్రాయములు మొదలగునవి ఎన్నికలలో ఓటర్ల అభిప్రాయాన్ని ముఖ్య సంజ్ఞగా పొందియుంది.



రెండింటికి మధ్య ప్రధాన వ్యత్యాసం, ఓటరు ఓటు వేయడానికి మునుపు తీయబడు ప్రజాభిప్రాయములు మరియు ఓట్లు వేయునపుడు, ఓటరు ఓటు వేసిన తర్వాత పోలింగ్‌బూత్ బయట తీయబడు ప్రజాభిప్రాయమగును. ఎన్నికలకు తర్వాత తెలుపబడు ప్రజాభిప్రాయములు ఎన్నికల ముందు

11th Std Political Science Telugu Medium Chapter 10.indd 199 30-03-2023 19:28:44

ప్రజాభిప్రాయముల కన్నా విశ్వసనీయమైనదిగా పరిగణించబడుతోంది.

ప్రజాభిప్రాయములు వాస్తవంగా ఎన్నికల ఫలితాలతో ఏకీభవించవచ్చు. లేదా తప్పుగా ఉండవచ్చు అవి నిశ్చయములేని, ఎవరికి ఓటు వేస్తామని అనుకోని ఓటర్లకు చాలా ప్రధానంగా ఉండుటతో పాటు, అన్ని పార్టీలకు ఓటింగ్ విధానాలలో సమతుల్యతను ఏర్పరచుటకు ముఖ్యమైనదిగా యున్నది.

పదకోశము

రాజకీయ పార్టీ (Political Party): తన సభ్యులను పదవులకు ఎన్నుకోవడం ద్వారా రాజకీయ అధికారాన్ని పొందు ఒక సంస్థ.

ఏక పార్టీ పద్ధతి (One-party system): రాజ్యాంగమును ఆధారముగా చేసుకొని ప్రభుత్వమును ఏర్పరచు హక్కును పొందిన ఒక రాజకీయ పార్టీ లేదా రాజకీయ అధికారంపై వ్యక్తిగత నియంత్రణ ఉన్న ఏకైక రాజకీయ పార్టీ.

ద్విపార్టీ పద్ధతి (Two-party system): ఈ పద్ధతిలో రెండు పార్టీలు మాత్రమే రాజకీయాలలో ఉంటాయి. వీటిలో ఒకటి పాలకపక్షంగాను మరొకటి ప్రతిపక్షంగాను యుండును. ఈ పద్ధతిలో మెజారిటీ సాధించుటకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. మిగతా పార్టీలు చాలా చిన్న పార్టీలుగానో లేదా దేశం యొక్క ఒక భాగంలో మాత్రమే పని చేయు పార్టీలుగానో యుండును.

బహుళ పార్టీ పద్ధతి (Multi-party system): పలు రాజకీయ పార్టీలు ప్రభుత్వ పదవులను వ్యక్తిగతంగానో లేదా కూటమిగానో నియంత్రించు సామర్థ్యం కలిగి ఉన్న వ్యవస్థ.

బ్యాలెట్ (Ballot) : నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థుల చిహ్నాలు పేర్లు కల్గియున్న ఓటువేయు పత్రం.

ఉపఎన్నిక (By-election): సార్వత్రిక ఎన్నికలకు ముందుగానే శాసనసభ సీటు ఖాళీ అయినపుడు (అభ్యర్థి చనిపోయినప్పుడు లేదా రాజీనామాచేసినప్పుడు) ఉప ఎన్నిక జరుగుతుంది.

ఎన్నికలు (Election) : అర్హత గల వ్యక్తులను పాలనాధికారమునకు ఎన్నికల (ఓటింగ్) ద్వారా ప్రజలు ఎన్నుకొను పద్ధతి.

ఓటరు (Elector): ఓటు కోసం ఓటరు జాబితాలో చేర్చబడిన వ్యక్తి.

ఎన్నికల కమిషన్ (Election Commission:): ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తి గల ఒక సంస్థ. రాష్ట్ర శాసనసభలు మరియు పార్లమెంటు ఎన్నికలను జరుపుటకు, పరిశీలించుటకు ఏర్పరచబడియున్న సంస్థ.

బ్యాలెట్ పెట్టె (Ballot box): ఓట్లు వేయు చోట గుర్తించబడిన (ఓటు వేసిన) కాగితమును వేసే పెట్టె.

సంకీర్ణము (Coalition): ఏ ఒక్క పార్టీకి సంపూర్ణ మెజారిటీ రానప్పుడు ఒకటి కంటే ఎక్కువ పార్టీల ద్వారా ప్రభుత్వం ఏర్పరచబడుతుంది.

ఓటరు జాబితా (Electoral roll): ఎన్నికల కొరకు నమోదు చేసుకున్న ఓటర్ల పట్టిక.

ఎన్నికల వ్యవస్థ (Electoral System): ఎన్నికలకు సంబంధించిన సకల విధుల అమరిక అనగా ఓటింగ్ పద్ధతి, పరిమితులు, ఓటరు నమోదు, అభ్యర్థి, ప్రచార ఖర్చు మొదలగువాటిని గూర్చి తెలియజేయు సంస్థ.

ఎన్నికల శాస్త్రము (Psephology) : ఎన్నికలు దాని ఫలితాలు, దానికి సంబంధించిన గణాంకాలకు సంబంధించిన విద్య,

మెజారిటీ ప్రభుత్వము (Majority Government): శాసనసభ లేదా పార్లమెంటులో 50 శాతం సీట్లకన్నా ఎక్కువ కలిగి ఏర్పడు ప్రభుత్వము.

ప్రజాస్వామ్యము (Democracy): ప్రజల కోసం, ప్రజల కొరకు, ప్రజల చేత జరపబడు పాలనను ప్రజాస్వామ్యము అంటారు.

11th Std Political Science Telugu Medium Chapter 10.indd 200 30-03-2023 19:28:44

మూల్యాంకనము

I సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. రాజకీయ అధికారాన్ని పొందుటే సాధారణ లక్ష్యంగా ఉన్న వ్యక్తుల సమూహం అనునది

అ) రాజకీయ పార్టీ
ఆ) స్వార్థ సమూహము
ఇ) వేర్పాటువాద సమూహము
ఈ) రాజకీయ నాయకత్వము

2. క్రింది వాటిలో రాజకీయ పార్టీ యొక్క ప్రధాన భాగమేది?

అ) నాయకులు
ఆ) అనుచరులు
ఇ) కార్యాచరణ సభ్యులు
ఈ) ఇవి అన్నియూ

3. క్రింది వాటిలో ఏది రాజకీయ పార్టీ యొక్క పని?

అ) ఎన్నికలలో పోటీ చేయుట
ఆ) ప్రభుత్వాన్ని ఏర్పరచి, నడుపుట
ఇ) ప్రజాభిప్రాయములను ఏర్పరచుట
ఈ) పైవన్నియూ

4. ప్రభుత్వాన్ని నడిపే రాజకీయ పార్టీ అనునది

అ) పాలక పార్టీ
ఆ) స్వార్థ సమూహము
ఇ) ప్రతిపక్ష పార్టీ
ఈ) వేర్పాటువాద సమూహము

5. రాజకీయ పార్టీల పెరుగుదల నేరుగా దేనితో ముడిపడి ఉంది?

అ) ప్రతినిధి ప్రజాస్వామ్యాల ఆవిర్భావం
ఆ) పెద్ద పరిమాణంలోని సమాజాలు
ఇ) ప్రభుత్వమును అడ్డగించుటకు, మద్ధతిచ్చుటకు తగిన పద్ధతి
ఈ) పైవన్నీ

6. ఒకే పార్టీ గల వ్యవస్థను -------- ఉంటారు.

అ) ఏక పార్టీ వ్యవస్థ
ఆ) బహుళ పార్టీ వ్యవస్థ
ఇ) ద్వి పార్టీ వ్యవస్థ
ఈ) ఇవి ఏవియూకావు

7. రెండు పార్టీలు గల వ్యవస్థను -------- అంటారు.

అ) ఏక పార్టీ వ్యవస్థ
ఆ) బహుళ పార్టీ వ్యవస్థ
ఇ) ద్విపార్టీ వ్యవస్థ
ఈ) ఇవి ఏవియూ కావు

8. ఈ దేశాలలో ఒకే పార్టీ వ్యవస్థ ఉంది.

అ) చైనా
ఆ) ఉత్తర కొరియా
ఇ) క్యూబా
ఈ) ఇవన్నీ

9. క్రింది దేశాలలో ద్వి పార్టీ వ్యవస్థ ఉన్న దేశం ఏది?

అ) భారతదేశము
ఆ) ఇంగ్లాండ్
ఇ) ఫ్రాన్స్
ఈ) పాకిస్తాన్

11th Std Political Science Telugu Medium Chapter 10.indd 201 30-03-2023 19:28:44

10. కాంగ్రెస్ పార్టీ యొక్క ఎన్నికల గుర్తు ఏది?

అ) తామర పువ్వు గుర్తు　　ఆ) చేయి గుర్తు

ఇ) ఏనుగు గుర్తు　　ఈ) గడియారం గుర్తు

11. తామర పువ్వు గుర్తు ఏ పార్టీకి చెందినది?

అ) భారత జాతీయ కాంగ్రెస్　　ఆ) బహుజన్ సమాజ్ పార్టీ

ఇ) భారతీయ జనతా పార్టీ　　ఈ) కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)

12. ప్రజల అభిప్రాయం ఇందులో కీలక పాత్ర పోషిస్తుంది.

అ) ప్రజాస్వామ్య వ్యవస్థలో

ఆ) నియంతృత్వ వ్యవస్థలో

ఇ) ప్రజాస్వామ్యం మరియు నియంత్రిత వ్యవస్థ మొదలగు రెండిటిలోనూ

ఈ) సజావుగా నడిచే అన్ని రకాల రాజకీయ వ్యవస్థలలో

13. అమెరికా యొక్క రెండు ప్రధాన రాజకీయ పార్టీలేవి?

అ) ఇండిపెండెంట్ మరియు డెమోక్రటిక్　　ఆ) రిపబ్లికన్ మరియు డెమోక్రటిక్

ఇ) డెమోక్రటిక్ మరియు సోషలిస్ట్　　ఈ) రిపబ్లికన్ మరియు కమ్యూనిస్ట్

14. ఎన్నికల శాస్త్రము దేనిని గూర్చి సూచిస్తుంది?

అ) ఎన్నికలు మరియు ఎన్నికల గణాంక విశ్లేషణ

ఆ) ఎన్నికల ముందరి మరియు ఎన్నికల తరువాత విశ్లేషణ

ఇ) ప్రజాభిప్రాయము

ఈ) పైవన్నీ

15. వాదన : రాజకీయ పార్టీలు ప్రజాభిప్రాయాన్ని సమీకరిస్తాయి.

కారణం : ప్రజల అభిప్రాయము ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేస్తుంది.

పై రెండు వాక్యాలలో ఒకటి వాదన మరొకటి కారణం ఉన్నది. ఈ స్థితిలో క్రింది వాటిలో ఏది సరైనదో తెలపండి.

అ) వాదన మరియు కారణం రెండూ సరి; కారణము వాదనకు సరియైన వివరణ.

ఆ) వాదన మరియు కారణం రెండూ సరి. అయితే కారణము వాదనకు సరియైన వివరణకాదు.

ఇ) వాదన సరి అయితే కారణం తప్పు.

ఈ) వాదన తప్పు అయితే కారణము సరి.

II. క్రింది ప్రశ్నలకు సూక్ష్మంగా జవాబులిమ్ము.

1. రాజకీయ పార్టీని నిర్వచించండి.

2. ఏక పార్టీ వ్యవస్థను గురించి వ్రాయండి.

11th Std Political Science Telugu Medium Chapter 10.indd 202　　30-03-2023 19:28:44

3. బహుళ పార్టీ వ్యవస్థపై ఒక చిన్న గమనిక వ్రాయండి.
4. ప్రాంతీయ రాజకీయ పార్టీపై సంక్షిప్త గమనిక వ్రాయండి.
5. భారతదేశంలోని ప్రధాన రాజకీయ పార్టీలను జాబితా చేయండి.
6. ప్రజాభిప్రాయాన్ని నిర్వచించండి.
7. భారతదేశములో ప్రతిపక్ష పార్టీ పాత్రను వివరించండి.

III క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా జవాబులిమ్ము.

1. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల పాత్రను వివరించండి.
2. రాజకీయ పార్టీల విధులను తెల్పండి.
3. పార్టీ వ్యవస్థల రకాలను తెల్పండి.
4. బహుళ పార్టీ వ్యవస్థ యొక్క లాభాలు మరియు లోపాలను చర్చించండి.

IV క్రింది ప్రశ్నలకు వివరముగా జవాబులిమ్ము.

1. ద్వి పార్టీ వ్యవస్థ యొక్క లాభాలు మరియు లోపాలను వివరించండి.
2. భారతదేశంలోని రాజకీయ పార్టీలపై ఒక వ్యాసము వ్రాయండి.
3. భారతదేశంలో ప్రజల అభిప్రాయంపై ఒక వ్యాసం రాయండి.

పరిశీలనా గ్రంథాలు

1. Boix, C. Emergence of Parties and Party systems.Oxford handbook of comparative politics. July 2009.
2. Kothari,R. Politics in India. New Delhi. Orient Longman.2003
3. Mehta, A.K. Political parties and party systems. New Delhi. Sage Publications. 2003
4. Palmobara, J.L & Weiner,M. Eds. Origin and development of political parties. Princeton, 1972
5. Pandian, M.S.S., Brahmin and Non-Brahmin: Genealogies of the Tamil Political Present. Manohar: New Delhi, 2007.

11th Std Political Science Telugu Medium Chapter 10.indd 203 30-03-2023 19:28:45



అంతర్జాల కృత్యము

అధ్యాయము 10 ప్రజాభిప్రాయము మరియు పార్టీ వ్యవస్థ

ఈ కార్యాచరణ ద్వారా మీరు రాష్ట్ర స్థాయిలో గల పార్టీ వ్యవస్థలను గూర్చి తెలుసుకుంటారు.



రాష్ట్ర స్థాయిలోని పార్టీ వ్యవస్థ

సోపానాలు

1. క్రింది URL or QR code ను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వము ఎలా పనిచేస్తుందను పేజీకి వెళ్ళుము.
2. కార్యచరణ విండోలో కుడి వైపు మార్గము చూపు “కీ” ను క్లిక్ చేయుము.
3. ఒక చిన్న పరిచయం తర్వాత రాష్ట్ర ప్రభుత్వమును గూర్చిన వివరణ ప్రారంభమగును.
4. రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ అంశాలను గూర్చి మార్గము చూపు “కీ” ద్వారా అన్వేషించండి.

Download Link

* చిత్రాలు సూచనకు మాత్రమే

* అవసరమైనచో ఫ్లాష్‌ప్లేయర్ లేదా జావా పుటపై క్లిక్ చేయుము.

URL: mocomi.com/how-does-state-government-work/

WNKC4

11th Std Political Science Telugu Medium Chapter 10.indd 204 30-03-2023 19:28:45

అధ్యాయము 11

ఎన్నికలు మరియు ప్రాతినిధ్యం
(Election and Representation)



అభ్యసన లక్ష్యాలు

- ఎన్నికలు మరియు ప్రాతినిధ్యం యొక్క అర్థాన్ని విద్యార్థులు అర్థం చేసుకోవడం
- సెఫాలజి అనే పదాన్ని వివరించడం
- ఎన్నికల వివిధ పద్ధతులను విద్యార్థులు అర్థం చేసుకోవడం
- భారత ఎన్నికల కమిషన్ గురించి అవగాహన పొందడం
- పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవడం
- స్వేచ్ఛాయుతమైన మరియు నాణ్యమైన ఎన్నికల అవసరం గురించి తెలుసుకోవడం
- రాజకీయాల్లో యువత పాత్రను బయటకు తీసుకురావడం.

11.1 ఓటు హక్కు మరియు ప్రాతినిధ్యం యొక్క అర్థం, స్వభావం

ఓటు హక్కు మరియు ఎన్నిక అంటే ఏమిటి?

ఇది బహిరంగ ఎన్నికలలో ఓటు వేయడానికి గల హక్కు. ఓటు హక్కు అనే పదం స్వాతంత్ర్యము అను అర్థమునిచ్చు ఆంగ్లో – ఫ్రెంచ్ పదమైన ఫ్రాంక్ నుండి వచ్చింది. ఎన్నికలు అంటే ఒకరిని తమ రాజకీయ నాయకుడిగా లేదా ప్రభుత్వంలో ప్రతినిధిగా ఎన్నుకోవడానికి ఓటు వేసే ప్రక్రియ.

మీకు తెలుసా? భారత రాజ్యాంగ భాగం XV, ప్రకరణలు 324-329 ఎన్నికలకు సంబంధించినవి.

ప్రాతినిధ్యం అంటే ఏమిటి?

ఇది మరొకరి తరుపున మాట్లాడటం లేదా పనిచేయడం లేదా ప్రాతినిధ్యం వహించే స్థితి తప్ప మరొకటి కాదు.

భారత రాజ్యాంగంలో XV వ భాగంలోని ఎన్నికలు అను శీర్షిక చాలా ప్రాముఖ్యత కలిగి ఉంది. రాజ్యాంగంలో అంతర్భాగంగా ఈ రాజకీయ హక్కును కాపాడటానికి రాజ్యాంగ రూపకర్తలు ఉన్నారు. ఈ ముఖ్యమైన కారణంతోనే మన దేశంలో ఎన్నికల అంశానికి రాజ్యాంగ గుర్తింపు లభించింది.

మీకు తెలుసా? భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 లోక్‌సభకు, ప్రతి రాష్ట్రానికి చెందిన విధాన సభకు వయోజన ఓటు హక్కు ఆధారంగా ఎన్నికలు జరుగుతాయని తెలుపుచున్నది.

ప్రాచీన ఏథెన్స్, రోమ్‌లోను, పోప్ మరియు రోమన్ చక్రవర్తుల ఎంపికలలో ఎన్నికలు ఉపయోగించిననూ, సమకాలీన ప్రపంచంలో ఎన్నికల మూలాలు 17వ శతాబ్దంలో ప్రారంభమై, ఐరోపా మరియు ఉత్తర అమెరికాలో ప్రాతినిధ్య ప్రభుత్వం క్రమంగా ఆవిర్భవించాయి. ప్రతినిధి ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా ముఖ్యమైనవి. ఎన్నికలలో ఓటు వేయడం ఉత్తమ మార్గం. రాజకీయ పార్టీలు ప్రజలను ఓటు వేయడానికి అనుమతించని చట్టాల వాడకంతో ఓటింగ్‌ను అణచి వేయడానికి ప్రయత్నించినప్పుడు ఎన్నికలను మరింత ముఖ్యమైనదిగా చేస్తుంది. ఎన్నికలు, ప్రాతినిధ్యం ప్రభుత్వ ఏర్పాటుకు ప్రధానమైనవి.

ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థ

ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థ యొక్క అత్యంత ముఖ్యమైన లక్షణాలను అధ్యయనం చేద్దాము.

11th Std Political Science Telugu Medium Chapter 11.indd 205 01-02-2023 10:01:16

ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థను ఈ విధంగా చెప్పవచ్చు.



ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థ యొక్క లక్షణాలు

మనకు ఎన్నికల అవసరం ఎందుకు?

ప్రజలు తమ ప్రతినిధులను నిర్ణీత కాలానికి ఎన్నుకోవచ్చు. వారు కోరుకుంటే ప్రతినిధులను మార్చవచ్చు. ఈ యంత్రాంగాన్ని ఎన్నికలు అంటారు. ప్రాతినిధ్య ప్రభుత్వానికి ఎన్నికలు ప్రస్తుత కాలంలో అవసరమని భావిస్తున్నారు. అందువల్ల చాలా ప్రజాస్వామ్య దేశాలలో, ప్రజలు తమ ప్రతినిధుల ద్వారా పాలన చేస్తారు.

ఎన్నికలలో ఓటర్లు అనేక ఐచ్ఛికాలను కలిగియుంటారు

- వారి కోసం ఎవరు చట్టాలు చేస్తారో వారిని ఎంచుకోవచ్చు.
- ప్రభుత్వాన్ని ఎవరు ఏర్పాటు చేస్తారో, ఎవరు మంచి నిర్ణయాలు తీసుకుంటారో వారిని ఎంచుకోవచ్చు.
- ఎవరి విధానాలైతే ప్రభుత్వానికి మరియు శాసన రూపకల్పనకు మార్గనిర్దేశం చేస్తాయో, ఆ పార్టీని ఎంచుకోవచ్చు.

మీకు తెలుసా?

'సెఫాలజి' అంటే ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు మరియు ఇతర గణాంకాల అధ్యయనం.

ఎన్నిక ప్రజాస్వామ్య బద్ధంగా ఏమి చేస్తుంది?

- ప్రతి ఒక్కరూ ఎన్నుకోగలగాలి. దీని అర్థం ప్రతి ఒక్కరికి ఒక ఓటు ఉండాలి. ప్రతి ఓటుకు సమాన విలువ ఉండాలి.
- ఇది పార్టీల నుండి ఎన్నుకోవలసినదిగా ఉండాలి. అభ్యర్థులు ఎన్నికలలో పోటీ చేయడానికి స్వేచ్ఛ ఉండాలి. ఓటర్లకు ఎంపికను అందించాలి.
- ఎంపికను క్రమమైన వ్యవధిలో అందించాలి. ప్రతి నిర్దేశిత సంవత్సరాల తర్వాత ఎన్నికలు క్రమం తప్పకుండా జరగాలి.
- ప్రజలు ఇష్టపడే అభ్యర్థిని ఎన్నుకోవాలి.
- ఎన్నికలు నిజాయితీ మరియు న్యాయమైన పద్ధతిలో నిర్వహించబడాలి. అక్కడ ప్రజలు వాస్తవంగా కోరుకునే విధంగా ఎంచుకోవచ్చు.

ఎన్నికలు అనేది అధికారిక నిర్ణయం తీసుకునే ప్రక్రియ. దీని ద్వారా జనాభా ప్రభుత్వ కార్యాలయాన్ని నిర్వహించడానికి ఒక వ్యక్తిని ఎంచుకుంటుంది. ఎన్నికలు శాసనసభ ప్రతినిధులను, కొన్నిసార్లు ప్రాంతీయ మరియు స్థానిక ప్రభుత్వానికి కార్యనిర్వాహక మరియు న్యాయ వ్యవస్థలో కార్యాలయాలకు కావలసిన ప్రతినిధిత్వాన్ని కూడా నింపుతాయి.

11.2 నియోజకవర్గాల రిజర్వేషన్ / ప్రాతినిధ్య రకాలు

ఎన్నిక వ్యవస్థలు - బహుళత్వం / మెజారిటీ వ్యవస్థలు

బహుళత్వం/మెజారిటీ వ్యవస్థలు అంటే ఏమిటి? బహుళత్వం మెజారిటీ వ్యవస్థ యొక్క సులభ సూత్రం ఓట్లు వేసిన తర్వాత మొత్తం ఓట్లు పొందిన అభ్యర్థులు లేదా పార్టీలు విజేతలుగా ప్రకటించబడుతారు. ఏదేమైనా, ఆచరణలో విస్తృతంగా సాధించిన ఈ విధానంలో ఐదు రకాల బహుళత్వం/మెజారిటీ వ్యవస్థలను గుర్తించవచ్చు.

11th Std Political Science Telugu Medium Chapter 11.indd 206 01-02-2023 10:01:16

కృత్యము



మీ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగాయో మీకు తెలుసా? గత ఐదు సంవత్సరాలలో మీ ప్రాంతంలో ఇతర ఎన్నికలు ఏమైనా జరిగాయా? ఎన్నికల స్థాయిని రాయండి. ఉదాహరణకు జాతీయ, అసెంబ్లీ, పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించారు? మీ ప్రాంతం నుండి ఎన్నికైన ఎమ్మెల్యే / ఎంపీ వివరాలు తెలుసుకోండి.

అ) ఫస్ట్ పాస్ట్ ది పోస్ట్ (ఎఫ్‌పిటిపి)

ఆ) బ్లాక్ ఓట్ (బివి)

ఇ) పార్టీ బ్లాక్ ఓట్ (పిబివి)

ఈ) ఆల్టర్నేటివ్ వోట్ (ఎవి)

ఈ) టూ–రౌండ్ సిస్టం (టిఆర్ఎస్)

అ) ఫస్ట్ పాస్ట్ ది పోస్ట్ (ఎఫ్‌పిటిపి)

సింగిల్ మెంబర్ జిల్లాలను మరియు అభ్యర్థి కేంద్రీకృత ఓటింగ్‌ను ఉపయోగించి పోస్ట్ సిస్టం అనేది బహుళత్వం/మెజారిటీ వ్యవస్థ యొక్క సరళమైన రూపం. ఎఫ్‌పిటిపి వ్యవస్థలు ప్రధానంగా యుకె లో కనిపిస్తాయి. ఆ దేశాలు చారిత్రాత్మకంగా బ్రిటన్ చేత ప్రభావితమయ్యాయి. యూకెతో పాటు కెనడా, భారతదేశం మరియు యు.ఎస్.ఎ ఉపయోగిస్తున్నాయి. ఎఫ్.పి.టి.పి.ను అనేక కరేబియన్ దేశాలు బంగ్లాదేశ్, బర్మా, మలేషియా, నేపాల్ మరియు దక్షిణ పసిఫిక్‌లోని చిన్న ద్వీప దేశాలు కూడా ఉపయోగిస్తున్నాయి.

మీకు తెలుసా? ఎఫ్‌పిటిపి అనేది బహుళత్వం/మెజారిటీ ఎన్నికల వ్యవస్థ యొక్క సరళమైన రూపం. ఇది చెల్లుబాటు అయ్యే ఓట్లు సంపూర్ణ మెజారిటీ కాకపోయినా, గెలిచిన అభ్యర్థి ఇతర అభ్యర్థుల కన్నా ఎక్కువ ఓట్లు ఇచ్చేవాడు. ఈ వ్యవస్థ ఒకే సభ్య జిల్లాలను ఉపయోగిస్తుంది. ఓటర్లు రాజకీయ పార్టీ కంటే అభ్యర్థులకు ఓటు వేస్తారు.

ఆ) బ్లాక్ ఓటు (బివి)

బలహీనమైన లేదా రాజకీయ పార్టీలులేని దేశాలలో బ్లాక్ ఓటు సాధారణం. కేమాన్ దీవులు, ఫాక్లాండ్ దీవులు, గెర్న్‌సి, కువైట్, లావోస్, లెబనాన్, మాల్దీవులు, పాలస్తీనా, సిరియన్ అరబ్ రిపబ్లిక్ మొదలైనవి బ్లాక్ ఎలక్టోరల్ వ్యవస్థలను పాటిస్తాయి.

మీకు తెలుసా? బ్లాక్ ఓటు అనేది బహుళ సభ్య జిల్లాల్లో ఉపయోగించే బహుళత్వం/మెజారిటీ వ్యవస్థ. ఎన్నుకోబడిన అభ్యర్థులు ఉన్నందున ఓటర్లకు ఎక్కువ ఓట్లు ఉన్నాయి. అత్యధిక ఓట్లతో అభ్యర్థులు సీట్లు గెలుచుకుంటారు. సాధారణంగా ఓటర్లు పార్టీల కంటే అభ్యర్థులకు ఓటు వేస్తారు. చాలా వ్యవస్థలలో వారు కోరుకున్నట్లుగా ఎక్కువ లేదా కొన్ని ఓట్లను ఉపయోగించవచ్చు.

వ్యక్తిగత అభ్యర్థులకు ఓటు వేసే ఓటర్ల సామర్థ్యాన్ని నిలుపుకోవటానికి, అదేసమయంలో ఒక గ్రాఫికల్ జిల్లాలను సహేతుకంగా నిర్వహించడానికి అనుమతించినందుకు బ్లాక్ ఓటు తరచుగా ప్రశంసించబడుతుంది. ఎఫ్‌పిటిపితో పోలిస్తే రాజకీయ పార్టీల పాత్రను పెంచడం చాలా పొందిక. సంస్థాగత నిర్మాణాన్ని ప్రదర్శించే పార్టీలను బలోపేతం చేయడం.

ఇ) పార్టీ బ్లాక్ ఓటు (పిబివి)

పిబివి ఉపయోగించడానికి సులభమైనది. ప్రోత్సాహకరమైన, బలమైన పార్టీలు మైనారిటీ ప్రాతినిధ్యాన్ని సులభతరం చేయడానికి, పార్టీలు అభ్యర్థుల మిశ్రమ స్లేట్లను ఉంచడానికి అనుమతిస్తుంది. సమతుల్య జాతి ప్రాతినిధ్యాన్ని నిర్ధారించడానికి ఇది సహాయపడుతుంది. డిజిబౌటి, సింగపూర్, సెనగల్, తునీషియా మొదలగు దేశాలు పిబివి పద్ధతిని ఉపయోగిస్తున్నాయి.

మీకు తెలుసా? పార్టీ బ్లాక్ ఓటు అనేది బహుళ సభ్య జిల్లాలను ఉపయోగించి బహుళత్వం కలిగిన మెజారిటీ వ్యవస్థ. దీనిలో ఓటర్లు ఒకే పార్టీని, ఓటు వేసే పార్టీకి కేంద్రీకృత ఓటు వేస్తారు. అభ్యర్థుల మధ్య ఎన్నుకోరు.

11th Std Political Science Telugu Medium Chapter 11.indd 207 01-02-2023 10:01:16

ఈ) ప్రత్యామ్నాయ ఓటు (ఎవి)

ఈ వ్యవస్థ ఓటర్లను వారి మొదటి ఎంపిక కాకుండా అభ్యర్థుల మధ్య వారి ప్రాధాన్యతలను వ్యక్తీకరించడానికి వీలు కల్పిస్తుంది. దీనిని రిఫరెన్షియల్ ఓటింగ్ అంటారు. ఎవి ఓటు పద్ధతిని ఆస్ట్రేలియా, ఫిజీ, పాపువా గినియాలలో ఉపయోగిస్తారు. బ్యాలెట్‌లను బదిలీ చేయడం ద్వారా ఇది అనేక మంది అభ్యర్థుల ఓట్లను కూడబెట్టుకోవడానికి వీలు కల్పిస్తుంది. విభిన్నత కల్గిననూ, సంబంధిత ఆసక్తులను సమీకరించుట ద్వారా ప్రాతినిధ్యాన్ని గెలుచుకోవచ్చు.

మీకు తెలుసా?

ప్రత్యామ్నాయ ఓటు అనేది ఒకే సభ్య జిల్లాల్లో ఓటర్లు ఉపయోగించే ప్రాధాన్యత బహుళ వ్యవస్థ. ఓటర్లు బ్యాలెట్ పేపర్‌పై తమ ప్రాధాన్యతను గుర్తించడానికి సంఖ్యలను ఉపయోగిస్తారు.

ఉ) రెండు రౌండ్ల వ్యవస్థ (టిఆర్ఎస్)

మీకు తెలుసా?

రెండు రౌండ్ల వ్యవస్థ అనేది బహుళత్వం/మెజారిటీ వ్యవస్థ, దీనిలో ఏ అభ్యర్థి లేదా పార్టీ సాధారణంగా సంపూర్ణ మెజారిటీ (50+1) ఓట్లను మొదటి ఎన్నికల రౌండ్లో సాధించకపోతే, రెండవ ఎన్నిక జరుగుతుంది. ఒక టిఆర్ఎస్ మెజారిటీ లేదా బహుళ రూపాన్ని తీసుకోవచ్చు. ఇక్కడ ఇద్దరు అభ్యర్థులు రెండవ రౌండ్లో పోటీ చేస్తారు. రెండవ రౌండ్లో అత్యధిక ఓట్లను గెలుచుకున్నవారు సంపూర్ణ మెజారిటీని సాధించారా లేదా అనే దానితో సంబంధం లేకుండా ఎన్నుకోబడతారు.

రెండు రౌండ్ల వ్యవస్థ యొక్క కేంద్ర లక్షణం పేరు సూచించడం: ఇది ఒక ఎన్నిక కాదు, రెండు రౌండ్లలో జరుగుతుంది. తరచుగా వారం లేదా ఒక పక్షం విరామం తర్వాత ఉంటుంది. ఈ వ్యవస్థ జాతీయ శాసనసభలను ఎన్నుకోవడానికి ఉపయోగించబడుతుంది. అధ్యక్షుల ప్రత్యక్ష ఎన్నికలకు ప్రపంచవ్యాప్తంగా ఉపయోగించే సాధారణ పద్ధతి ఇది. ఈ పద్ధతిని సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, కాంగో, గాబెన్, మాలి, మౌరిటానియ, హైతీ, ఇరాన్, వియత్నాం, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్ మొదలైన దేశాల్లో ఉపయోగిస్తున్నారు.

మైనారిటీ ప్రాతినిధ్యం యొక్క వివిధ పద్ధతులు



రాజకీయ పోటీ ఉంటే మంచిదా?

ఎన్నికలు రాజకీయ పోటీ గురించి తెలియజేయును. ఈ పోటీ వివిధ రూపాలను తీసుకుంటుంది. రాజకీయ పార్టీల మధ్య పోటీ చాలా స్పష్టమైన రూపం. నియోజకవర్గ స్థాయిలో ఇది చాలా మంది అభ్యర్థుల మధ్య పోటీ రూపాన్ని తీసుకుంటుంది. పోటీ లేకపోతే ఎన్నికలకు అర్థంలేదు. ఎన్నికల పోటీ ప్రతి ప్రాంతంలో అనైక్యత మరియు కక్ష సాధింపుకు దారి తీసినప్పటికీ, సాధారణ ఎన్నికల పోటీ రాజకీయ పార్టీలు నాయకులకు ప్రోత్సాహకాలను అందిస్తుంది. ప్రజలు లేవనెత్తాలనుకునే సమస్యలు ఉంటే, వచ్చే ఎన్నికలలో వారికి ఆదరణ మరియు విజయ అవకాశాలు పెరుగుతాయని వారికి తెలుసు. వారు తమ పనితో ఓటర్లను సంతృప్తి పరచడంలో విఫలమైతే వారు మళ్లీ గెలవలేరు.

మన ఎన్నికల వ్యవస్థ ఎలాంటిది?

ఐదు సంవత్సరాల తరువాత ఎన్నికైన ప్రతినిధులందరి పదవీకాలం ముగుస్తుంది. లోక్‌సభ లేదా విధానసభ రద్దు చేయబడుతుంది. అన్ని నియోజకవర్గాలలో ఒకే రోజో, కొన్ని రోజుల్లోనో ఎన్నికలు జరుగుతాయి. దీనిని సాధారణ ఎన్నికలు అంటారు. సభ్యుల అకాల మరణం లేదా సభ్యుడి రాజీనామా వల్ల ఏర్పడిన ఖాళీని భర్తీ చేయడానికి

11th Std Political Science Telugu Medium Chapter 11.indd 208 01-02-2023 10:01:17

కొన్నిసార్లు ఒక నియోజకవర్గానికి మాత్రమే ఎన్నికలు జరుగుతాయి. దీనిని ఉప ఎన్నిక అని పిలుస్తారు.

ఎన్నికల నియోజకవర్గాలు

తమిళనాడు ప్రజలు 39 లోక్‌సభ సభ్యులను (ఎంపీ) ఎన్నుకుంటారు. మనదేశంలో మనము ప్రాంత ఆధారిత ప్రాతినిధ్య వ్యవస్థను అనుసరిస్తాము. ఎన్నికల ప్రయోజనం కోసం దేశం వివిధ ప్రాంతాలుగా విభజించబడింది. ఈ ప్రాంతాలను ఎన్నికల నియోజకవర్గాలు అంటారు. ఒక ప్రాంతంలో నివసించే ఓటర్లు ఒక ప్రతినిధిని ఎన్నుకుంటారు.

లోక్‌సభ ఎన్నికలకు దేశం 543 పార్లమెంటరీ నియోజక వర్గాలుగా విభజించబడినది. ప్రతి నియోజక వర్గం నుండి ఎన్నుకోబడిన ప్రతినిధిని పార్లమెంటు సభ్యుడు లేదా ఎంపీ అంటారు. ప్రజాస్వామ్య ఎన్నికల లక్షణాలలో ఒకటి ప్రతి ఓటుకు సమాన విలువ ఉండాలి. మన రాజ్యాంగం ప్రకారం ప్రతి నియోజకవర్గం సుమారు సమాన జనాభాను కలిగి ఉండాలి. అదేవిధంగా ప్రతి రాష్ట్రం నిర్దిష్ట సంఖ్యలో అసెంబ్లీ నియోజక వర్గాలుగా విభజించబడింది. ఈ అసెంబ్లీకి ఎన్నుకోబడిన ప్రతినిధిని శాసనసభ్యుడు లేదా ఎమ్మెల్యే అంటారు. ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలో అనేక అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అదే సూత్రం పంచాయతీ మరియు మునిసిపల్ ఎన్నికలకు వర్తిస్తుంది. ప్రతి గ్రామం లేదా పట్టణం నియోజకవర్గాల మాదిరిగా వార్డులుగా విభజింపబడింది. ప్రతి వార్డు గ్రామంలోని ఒక సభ్యుడిని లేదా పట్టణ స్థానిక సంస్థను ఎన్నుకుంటుంది. కొన్నిసార్లు ఈ నియోజకవర్గాలు సీట్లుగా లెక్కించబడతాయి. ఎందుకంటే ప్రతి నియోజకవర్గం అసెంబ్లీలో ఒక సీటును సూచిస్తుంది.

రిజర్వు చేసిన నియోజకవర్గాలు

రాజ్యాంగం ప్రతి పౌరుడికి తాను ప్రతినిధిగా ఎన్నిక కావటానికి, తన ప్రతినిధిని ఎన్నుకోవడానికి హక్కు కల్పించింది. బహిరంగ ఎన్నికల పోటీలో లోక్‌సభ మరియు రాష్ట్ర శాసనసభలకు ఎన్నికయ్యేందుకు కొన్ని బలహీన వర్గాలు అవకాశాన్ని పొందలేవు. ఇతరులకు వ్యతిరేకంగా ఎన్నికలలో పోటీ చేయడానికి మరియు గెలవడానికి అవసరమైన వనరులు, విద్య వారికి ఉండకపోవచ్చు. అది జరిగితే పార్లమెంటు మరియు అసెంబ్లీ సభలు మన జనాభాలో గణనీయమైన భాగాన్ని కోల్పోతాయి. అది మన ప్రజాస్వామ్యాన్ని తక్కువ ప్రాతినిధ్యాన్ని, వెనుకబాటుతనాన్ని తెలియజేస్తుంది.

కృత్యము

భారత పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు యొక్క స్థితి ఏమిటి?

కాబట్టి, మన రాజ్యాంగాన్ని తయారు చేసేవారు బలహీనవర్గాలకు ప్రత్యేకమైన రిజర్వు చేసిన నియోజకవర్గాల గురించి ఆలోచించారు. కొన్ని నియోజక వర్గాలు షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలకు (ఎస్టీ) చెందిన వారికి కేటాయించబడ్డాయి. రిజర్వేషన్ల విధానం తర్వాత జిల్లా మరియు స్థానిక స్థాయిలో ఇతర బలహీనవర్గాలకు విస్తరించింది.

డీలిమిటేషన్

రాష్ట్ర మరియు రాష్ట్ర శాసనసభల నుండి లోక్‌సభలో ఉన్నట్లుగా ప్రతి రాష్ట్రాన్ని అనేక నియోజక వర్గాలుగా విభజించడం ప్రధానంగా జనాభా గణన ఆధారంగా జరుగుతుంది. భౌతిక లక్షణాలు, పరిపాలనా విభాగాల ప్రస్తుత సరిహద్దులు, కమ్యూనికేషన్ సౌకర్యాలు మరియు ప్రజా సౌలభ్యం పరిగణనలోకి తీసుకొని, నియోజకవర్గాల భౌగోళిక ప్రాంతాన్ని వేరు చేయాలి.

డీలిమిటేషన్ చట్టాలు

మొదటి డిలిమిటేషన్ కమిషన్ చట్టం, 1952
రెండవ డీలిమిటేషన్ కమిషన్ చట్టం, 1963
మూడవ డిలిమిటేషన్ చట్టం, 1973
నాల్గవ డీలిమిటేషన్ చట్టం, 2002

ఓటర్ల జాబితా

నియోజకవర్గాలు నిర్ణయించిన తరువాత, తదుపరి దశ ఎవరెవరికి ఓటు హక్కు ఉన్నదని

11th Std Political Science Telugu Medium Chapter 11.indd 209 01-02-2023 10:01:17

నిర్ణయించడం. ఈ నిర్ణయం చివరి రోజు వరకు ఎవరికీ వదిలివేయబడదు. ప్రజాస్వామ్య ఎన్నికలలో ఓటు వేయడానికి అర్హత ఉన్న వారి జాబితా ఎన్నికలకు ముందే తయారుచేయబడి అందరికీ ఇవ్వబడుతుంది. ఈ జాబితాను అధికారికంగా ఓటరు జాబితా లేదా ఓటర్ల జాబితా అంటారు.

మీకు తెలుసా? పంచాయతీలో మాదిరిగా పార్లమెంటు మరియు అసెంబ్లీలో కనీసం మూడోవంతు సీట్లు మహిళలకు కేటాయింపబడలేదు. ఎందుకు?

ఇది ఒక ముఖ్యమైన దశ. ఇది ప్రజాస్వామ్య ఎన్నికల మొదటి షరతుతో ముడిపడి ఉంటుంది. ప్రతి ఒక్కరూ తేడాలతో సంబంధం లేకుండా ప్రతినిధులను ఎన్నుకోవటానికి సమాన అవకాశాన్ని పొందాలి. మన దేశంలో 18 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయసు ఉన్న పౌరులందరూ ఎన్నికల్లో ఓటు వేయవచ్చు. ప్రతి పౌరుడు తన కులం, మతం, లింగంతో సంబంధం లేకుండా ఓటు హక్కును కలిగి ఉంటాడు.

అర్హతగల ఓటర్ల పేర్లను ఓటర్ల జాబితాలో పొందుపరచటం ప్రభుత్వ బాధ్యత. ఒక స్థలం నుండి ఇంకో స్థలానికి వెళ్ళిన వారి పేర్లు లేదా చనిపోయిన వారి పేర్లు తొలగించబడతాయి. జాబితా యొక్క పూర్తి దిద్దుబాటు (సవరణ) ప్రతి ఐదు సంవత్సరాలకు జరుగుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా ఎలక్టోరల్ ఫోటో గుర్తింపు కార్డు యొక్క కొత్త వ్యవస్థ ప్రవేశపెట్టబడింది. ఓటర్లు ఓటు వేయడానికి వెళ్ళినప్పుడు ఈ కార్డులను తీసుకెళ్లాలి. ఓటింగ్ కోసం ఓటర్లు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటి ఇతర గుర్తింపు కార్డులను చూపించవలెను.

కృత్యము

కార్యక్రమ జాబితా (Time Sequence)

దిగువ సూచించిన పట్టిక యొక్క ఎడమ వైపున పేర్కొన్న వేర్వేరు ఎన్నికల సంబంధిత కార్యకలాపాలను మొదటి కార్యాచరణతో ప్రారంభించి చివరి దానితో ముగిసేటట్లు వరుస క్రమంలో అమర్చండి.

క్రమ రాహిత్యం	వరుస క్రమం
ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేస్తుంది.	
ఓటర్ల జాబితాను సిద్ధం చేయడం.	
ఓట్ల లెక్కింపు	
ఓట్ల ప్రచారం	
ఎన్నికల ఫలితాల ప్రకటన	
నామినేషన్ సమర్పణ	
రీపోలింగ్ క్రమం	
ఓట్లు వేయడం	
ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడం	

భారతదేశంలో ఎన్నికల ప్రక్రియ

- నియోజకవర్గాల డీలిమిటేషన్
- ఎన్నికల నోటిఫికేషన్
- నామినేషన్ మరియు ఉపసంహరణకు సంబంధించి ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్
- ఉద్దేశించిన అభ్యర్థులచే నామినేషన్ పత్రాలను దాఖలు చేయడం
- ధ్రువీకరణ మరియు నామినేషన్ పత్రాల అంగీకారం లేదా తిరస్కరణ
- ఎన్నికల ప్రచారం

11th Std Political Science Telugu Medium Chapter 11.indd 210 01-02-2023 10:01:17

- పోలింగ్ ప్రక్రియ
- ఓట్లు లెక్కింపు మరియు ఎన్నికల ఫలితాల ప్రకటన

మీకు తెలుసా? భారత పౌరుల ఓటింగ్ వయస్సును 21 నుండి 18కి ఏ సవరణ చట్టం తగ్గించింది?

భారతదేశంలో ఎన్నికలకు సంబంధించిన నిబంధనలు



కృత్యము

క్రింది వాటి యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోండి:

- ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 మరియు 1951
- ప్రజాప్రాతినిధ్య చట్టం 1966
- డీలిమిటేషన్ కమిషన్ చట్టం 1962 మరియు 1972

అభ్యర్థుల నామినేషన్

ప్రజాస్వామ్య ఎన్నికలలో ప్రజలకు నిజమైన ఎంపిక ఉండాలి. ఎన్నికలలో పోటీ చేయడానికి ఎవరికీ ఎటువంటి పరిమితులు లేనప్పుడు మాత్రమే ఇది జరుగుతుంది. ఓటరుగా నమోదుచేయబడిన ఎవరైనా ఎన్నికలలో అభ్యర్థి కావచ్చు. ఒక తేడా ఏమిటంటే అభ్యర్థిగా ఉండటానికి కనీస వయస్సు 25 సంవత్సరాలు, ఓటర్ కావడానికి 18 సంవత్సరాలు మాత్రమే. రాజకీయ పార్టీలు పార్టీ చిహ్నం మరియు మద్దతు పొందిన తమ అభ్యర్థులను నామినేట్ చేస్తాయి. పార్టీ నామినేషన్‌ను 'పార్టీ టికెట్' అని పిలుస్తారు.

నామినేషన్ ఫారం నింపాలనుకొనే ప్రతి వ్యక్తి సెక్యూరిటీ డిపాజిట్‌గా కొంత డబ్బులు చెల్లించాలి. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ప్రతి అభ్యర్థి తన పూర్తి వివరాలను తెలియజేస్తూ చట్టపరమైన ప్రకటన చేయాలి.

- అభ్యర్థిపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉండకూడదు
- అభ్యర్థి మరియు అతని కుటుంబం యొక్క ఆస్తులు మరియు బాధ్యతల వివరాలు
- అభ్యర్థి యొక్క విద్యార్హతలు

ఈ సమాచారం బహిరంగపరచాలి. ఇది అభ్యర్థులు అందించిన సమాచారం ఆధారంగా ఓటర్లకు ఎంపిక నిర్ణయం తీసుకోవడానికి అవకాశం కల్పిస్తుంది.

ఎన్నికల ప్రచారం

ఎన్నికల యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే, ప్రతినిధులను, ప్రభుత్వాన్ని మరియు వారు ఇష్టపడే విధానాలను ఎన్నుకునే అవకాశం ప్రజలకు ఇవ్వడం. మంచి ప్రతినిధి ఎవరు, ఏ పార్టీ మంచి ప్రభుత్వాన్ని

11th Std Political Science Telugu Medium Chapter 11.indd 211 01-02-2023 10:01:17

అందించగలదు లేదా మంచి విధానం ఏమిటి అనేదాని గురించి ఉచిత మరియు బహిరంగ చర్చ జరగడం అవసరం. ఎన్నికల ప్రచార సమయంలో ఇది జరుగుతుంది.

మనదేశంలో పోలింగ్ తేదీ, అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించడం మధ్య రెండు వారాల పాటు ఇటువంటి ప్రచారాలు జరుగుతాయి. ఈ కాలంలో అభ్యర్థులు తమ ఓటర్లను సంప్రదిస్తారు. రాజకీయ నాయకులు ఎన్నికల సమావేశాలను ఉద్దేశించి రాజకీయ పార్టీలు తమ మద్దతుదారులను సమీకరిస్తారు. వార్తాపత్రిక, సోషల్ మీడియా, టెలివిజన్లు ఎన్నికల సంబంధిత కథలు మరియు చర్చలతో నిండిన కాలం ఇది. ఎన్నికల ప్రచారం ఈ రెండు వారాలకు మాత్రమే పరిమితం కాదు. రాజకీయ పార్టీలు ఎన్నికలు జరగడానికి నెల ముందే సిద్ధమవుతాయి.

ఎన్నికల ప్రచారంలో రాజకీయ పార్టీలు కొన్ని పెద్ద సమస్యలపై ప్రజల దృష్టిని కేంద్రీకరించడానికి ప్రయత్నిస్తాయి. వారు ఆ సమస్యకు ప్రజలను ఆకర్షించాలని, ఆ ప్రాతిపదికన తమ పార్టీకి ఓటు వేయాలని కోరుకుంటారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలను మరియు అభ్యర్థులను తమ ఎన్నికల ప్రచారంలో వారు కోరుకున్న విధంగా నిర్వహించడానికి స్వేచ్ఛగా వదిలివేయడం మంచిది. కానీ ప్రతి రాజకీయ పార్టీ, అభ్యర్థి పోటీ చేయడానికి న్యాయమైన, సమానమైన అవకాశాన్ని పొందేలా ప్రచారాలను నియంత్రించడం కొన్నిసార్లు అవసరం.

మన ఎన్నికల చట్టం ప్రకారం ఏ పార్టీ లేదా అభ్యర్థి క్రింది వాటిని చేయకూడదు

- లంచం లేదా ఓటర్లను బెదిరించడం
- కులం లేదా మతం పేరిట విజ్ఞప్తి చేయడం
- ఎన్నికల ప్రచారం కోసం ప్రభుత్వం వనరులను ఉప యోగించడం

వారు అలా చేస్తే వారు ఎన్నికైనట్లు ప్రకటించిన తర్వాత కూడా వారి ఎన్నికను కోర్టు తిరస్కరించవచ్చు. చట్టాలతో పాటు, మన దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు, పార్టీల ప్రచారానికి ఒక ప్రవర్తన నియమావళి అంగీకరించాలి. దీని ప్రకారం ఏ పార్టీ లేదా అభ్యర్థి కింది వాటిని చేయకూడదు

- ఎన్నికల ప్రచారానికి ప్రార్థనా స్థలాన్ని ఉపయోగించకూడదు
- ప్రభుత్వ వాహనాలు, విమానాలు మరియు అధికారులను ఎన్నికలకు ఉపయోగించకూడదు
- ఎన్నికలు ప్రకటించిన తర్వాత మంత్రులు ఏ ప్రాజెక్టులకు ఫౌండేషన్ వేయకూడదు. పెద్ద విధాన నిర్ణయాలు తీసుకోకూడదు లేదా ప్రజా సౌకర్యాలు అందించే వాగ్దానాలు చేయకూడదు.

11.3 స్వేచ్ఛాపూరిత వాతావరణంలో ఎన్నికలు

ఏదైనా ఎన్నికల వ్యవస్థ యొక్క నిజమైన పరీక్ష న్యాయంగా మరియు నిజాయితీగా ఎన్నికల ప్రక్రియను నిర్ధారించే సామర్థ్యం. ప్రజాస్వామ్యాన్ని వాస్తవికంగా ఆచరించాలని కోరుకుంటే ఎన్నికల వ్యవస్థ తటస్థంగా, పారదర్శకంగా ఉండటం ముఖ్యం. ఎన్నికల విధానం ఓటరు ఆకాంక్షలను, ఎన్నికల ఫలితాల ద్వారా చట్టబద్ధమైన వ్యక్తీకరణను కనుగొనటానికి అనుమతించాలి. భారతదేశంలో ఎన్నికలు ప్రాథమికంగా న్యాయంగా మరియు నిజాయితీగా ఉంటుంది. ఎన్నికల్లో గెలిచే పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ఎందుకంటే ప్రజలు తమ అభ్యర్థులలో వీరిని ఎంచుకుంటారు. ప్రతి నియోజకవర్గానికి ఇది నిజం కాకపోవచ్చు. కొంతమంది అభ్యర్థులు డబ్బు మరియు అక్రమ మార్గాల ద్వారా పూర్తిగా గెలవచ్చు. కానీ, సాధారణ ఎన్నికల మొత్తం తీర్పు, ఇప్పటికీ ప్రజాదరణ పొందిన సూచనను ప్రతిబింబిస్తుంది.

భారత ఎన్నికల సవాళ్ళు

- అభ్యర్థులు మరియు చాలా డబ్బు ఉన్న పార్టీలకు వారి విజయం గురించి ఖచ్చితంగా తెలియకపోవచ్చు. కానీ, వారు చిన్న పార్టీలు మరియు స్వతంత్రుల కంటే పెద్ద మరియు అన్యాయమైన ప్రయోజనాన్ని పొందుతారు.

11th Std Political Science Telugu Medium Chapter 11.indd 212 01-02-2023 10:01:17

- నేరారోపణ ఉన్న అభ్యర్థులు ఇతరులను ఎన్నికల పోటీ నుండి బయటకు నెట్టి, ప్రధాన పార్టీల నుండి టికెట్ పొందుతారు.
- కొన్ని కుటుంబాలు రాజకీయ పార్టీలపై ఆధిపత్యం చెలాయిస్తాయి. ఈ కుటుంబాల నుండి బంధువులకు టిక్కెట్లు పంపిణీ చేయబడతాయి.
- చాలా అరుదుగా ఎన్నికలు సాధారణ పౌరులకు తక్కువ అవకాశములను ఇస్తాయి. ఎందుకంటే ప్రధాన పార్టీల విధానాలు మరియు ఆచరణలో ఒకదానికొకటి సమానంగా ఉంటాయి.
- చిన్న పార్టీలు మరియు స్వతంత్ర అభ్యర్థులు పెద్ద పార్టీలతో పోలిస్తే భారీ ప్రతికూలతను ఎదుర్కొంటారు.

ఈ సవాళ్ళు భారతదేశంలోనే కాదు, అనేక సుస్థిర ప్రజాస్వామ్య దేశాలలో కూడా ఉన్నాయి. ఈ లోతైన సమస్యలు ప్రజాస్వామ్యాన్ని విశ్వసించేవారికి ఆందోళన కలిగించే విషయం. అందువల్ల పౌరులు, సామాజిక కార్యకర్తలు మరియు సంస్థలు మన ఎన్నికల వ్యవస్థలో సంస్కరణలను కోరుతున్నాయి. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియకు వ్యూహాత్మక పాత్ర ఉంది. ఈ దేశంలోని ప్రతి సాధారణ పౌరునికి పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించే అభ్యర్థి గురించి తెలుసుకోవడానికి ప్రాథమిక హక్కు ఉంటుంది. అక్కడ అతని స్వేచ్ఛ మరియు ఆస్తిని అందించే చట్టాలు అమలు చేయబడతాయి.

ప్రజాస్వామ్యంలో సమాచారాన్ని పొందే హక్కు అంతటా గుర్తించబడింది. ఇది ప్రజాస్వామ్య భావన నుండి సంక్రమించే సహజ హక్కు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఆ) వాక్ మరియు భావ ప్రకటన స్వేచ్ఛను అందిస్తుంది. ఎన్నికల విషయంలో ఓటర్ల ప్రసంగం లేదా వ్యక్తీకరణలో ఓట్లు వేయడం ఉంటుంది. అంటే ఓటరు ఓటు వేయడం ద్వారా మాట్లాడుతారు లేదా వ్యక్తపరుస్తారు. ఈ ప్రయోజనం కోసం ఎంపిక చేయబడిన అభ్యర్థి గురించి సమాచారం తప్పనిసరిగా ఉండాలి. లాబ్రేకర్‌లను చట్టసభ సభ్యులుగా ఎన్నుకునే ముందు సాధారణ మనిషి ఆలోచించవచ్చు.

మీకు తెలుసా?

భారతదేశంలో మొదటి సాధారణ ఎన్నికలు

భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత మొదటి సాధారణ ఎన్నికలు 1951-1952 జరిగి, మొదటి లోక్‌సభను ఎన్నుకున్నారు. 489 లోక్‌సభ సీట్లకుగాను కాంగ్రెస్ 364 స్థానాల్లో విజయం సాధించింది. దాని ఓట్ల స్థానం 45 శాతం. 16 సీట్లతో సిపియం రెండవ స్థానంలో నిలిచింది. స్వతంత్ర భారతదేశంలో జవహర్‌లాల్ నెహ్రూ మొదటి ప్రధాన మంత్రి అయ్యారు . భారతదేశంలో ఓటర్ల శాతం 67.6. ఇందులో 54 పార్టీలు పోటీ చేశాయి. ఎన్నికలకు దాదాపు నాలుగు నెలలు పట్టింది. అక్టోబర్ 25, 1951 నుండి ఫిబ్రవరి 26, 1952 వరకు ఎన్నికలు జరిగాయి. ఎన్నికలు 26 రాష్ట్రాల్లో, 401 నియోజకవర్గాల్లో జరిగింది.

11.4 భారత ఎన్నికల కమిషన్

భారత ఉపాధ్యక్షుడు స్వేచ్ఛాయుతమైన, సరసమైన మరియు క్రమమైన ఎన్నికలను నిర్వహించడానికి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ఒకే ఎన్నికల కమిషన్‌ను అందిస్తుంది. ఇది పార్లమెంటు, రాష్ట్ర శాసన సభలు మరియు అధ్యక్షుడు రాష్ట్రపతి కార్యాలయం అలా అన్ని ఎన్నికల పర్యవేక్షణ, దిశ మరియు నియంత్రణను అప్పగించింది.

ఎన్నికల కమిషన్ ఒక స్వతంత్ర సంస్థ

భారత ఎన్నికల కమిషన్ రాజ్యాంగం యొక్క ప్రధాన లక్ష్యం శాశ్వత మరియు స్వతంత్ర ఎన్నికల యంత్రాంగాన్ని కలిగి ఉండడం. ఇది అధికారంలో ఉన్న పార్టీ యొక్క రాజకీయ ఒత్తిడి మరియు ఆనాటి కార్యనిర్వాహకం నుండి విముక్తి పొందింది. పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు, భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి కార్యాలయాలకు న్యాయమైన ఎన్నికలు నిర్వహించే పనిని అప్పగించింది.

11th Std Political Science Telugu Medium Chapter 11.indd 213 01-02-2023 10:01:17

భారతదేశపు ఎన్నికల సంఘపు అమరిక



మీకు తెలుసా?

తమిళనాడులో నిర్వహించిన శాసనసభ ఎన్నికల వివరాలు

ఎన్నికల సంఖ్య	అసెంబ్లీ వ్యవధి	ఎన్నికల తేదీలు
1	1952-1957	1952 జనవరి 2,5,8,9,11,12,16,21 మరియు 25(9 రోజులు)
2	1957-1962	1957 మార్చ్ 1,4,6,8 మరియు 11(5 రోజులు)
3	1962-1967	1962 ఫిబ్రవరి 17,19,21 మరియు 24 (4 రోజులు)
4	1967-1971	1967 ఫిబ్రవరి 5,16 మరియు 21 (3 రోజులు)
5	1971-1976	1971 మార్చి 1,4 మరియు 7(3 రోజులు)
6	1977-1980	1977 జూన్ 12 మరియు 14 (2 రోజులు)
7	1980-1984	1980 మే 20 మరియు 31 (2 రోజులు)
8	1985-1986	1984 డిసెంబరు 24 (ఒక్కరోజు మాత్రమే)
9	1989-1991	19 89 జనవరి 21 (ఒక్కరోజు మాత్రమే)
10	1991-1996	1991 జూన్ 16 (ఒక్కరోజు మాత్రమే
11	1996-2001	1996 ఏప్రిల్ 27 మరియు మే 2 (2 రోజులు)
12	2001-2006	2001 మే 10 (ఒక్కరోజు మాత్రమే)
13	2006-2011	2006 మే 8 (ఒక్కరోజు మాత్రమే)
14	2011-2016	2011 ఏప్రిల్ 13 (ఒక్కరోజు మాత్రమే)
15	2016-2021	2016 మే 16 (ఒక్కరోజు మాత్రమే)
16	2021-మనుగడలో ఉంది	2021 ఏప్రిల్ 6 (1 ఒక్కరోజు మాత్రమే)

11th Std Political Science Telugu Medium Chapter 11.indd 214 01-02-2023 10:01:17

చర్చ



సామాజిక మాధ్యమంలో విమర్శనాత్మక చర్చ సామాజిక మాధ్యమాలు సమర్థవంతమైన ఎన్నికలకు సాధనాలా?

ఉపాధ్యాయుడు ఎన్నికల ప్రచారంలో సామాజిక మాధ్యమం యొక్క అనుకూల మరియు ప్రతికూల అంశాలపై చర్చలను నిర్వహించవచ్చు.

భారత ఎన్నికల కమిషన్ యొక్క అధికారాలు మరియు విధులు

- ఓటరు జాబితాల తయారీ
- ఓటరు జాబితాల యొక్క సవరణ
- సీట్ల కేటాయింపు
- ఎన్నికలు నిర్వహించడం
- ఎన్నికలకు సంబంధించిన అన్ని విషయాలపై పర్యవేక్షణ, మార్గనిర్దేశ్యం మరియు నియంత్రణ
- రాజకీయ పార్టీలకు గుర్తింపును ఇవ్వడం
- చిహ్నాల కేటాయింపు
- న్యాయమైన మరియు నిజాయితీ ఎన్నికలకు భరోసా
- ఎన్నికల వ్యవహారములకు సంబంధించిన సందేహాలు మరియు ఎన్నికల విషయాలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం భారత రాష్ట్రపతికి లేదా సంబంధిత రాష్ట్ర గవర్నర్‌కు సలహా ఇస్తుంది.
- భారత రాష్ట్రపతి లేదా ఒక రాష్ట్ర గవర్నర్ సూచించిన వివాదాలు మరియు పిటిషన్లను పరిష్కరిస్తారు
- రాజకీయ పార్టీలో విభజన జరిగినప్పుడు ఎన్నికల గుర్తుకు సంబంధించిన వివాదాలను పరిష్కరించును.
- పోటీదారుల ఎన్నికల ఖర్చులపై సీలింగ్ విధించే అధికారం ఉంది
- వారి ఆస్తులకు సంబంధించి ఎన్నికల వరకు పోటీదారుల నుండి ఆఫిడవిట్లను సేకరించే పనిని అప్పగించారు.
- నిర్ణీత వ్యవధిలో ఎన్నికల రిటర్నులను సమర్పించడంలో విఫలమైతే అభ్యర్థిని అనర్హులుగా ప్రకటించే అధికారం, విధి ఉంటుంది.
- ఎన్నికలు ముగిసిన తర్వాత సభ సరిగా ఏర్పాటు చేయబడినదని నోటిఫికేషన్ ఇస్తుంది.

మీకు తెలుసా?

రాజకీయాలను ప్రక్షాళన చేసే సుప్రీంకోర్టు యొక్క చారిత్రాత్మక తీర్పు

జూలై 11, 2013న జైలులో లేదా కస్టడీలో ఉన్న వ్యక్తి శాసనసభ ఎన్నికలలో పోటీ చేయకూడదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఇది సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో మైలురాయి వంటిది. ఒకరోజు ముందు, జూలై 10, 2013న అదే ధర్మాసనం పార్లమెంటు సభ్యులను చార్జ్‌షీట్ చేసింది. శాసనసభ సభ్యులు, శాసన మండలి సభ్యులు నేరాలకు పాల్పడినట్లు రుజువైతే, తర్వాత పదవిలో ఉండడానికి అనర్హులు. హైకోర్టుకు ఆప్పీల్ చేసుకోవడానికి మూడు నెలల వ్యవధిని దోషులుగా నిర్ధారించబడిన ఎంపీలు మరియు ఎమ్మెల్యేలకు అనుమతించినది. ప్రజా ప్రాతినిధ్య చట్టం 8(4) యొక్క సెక్షన్‌ను ధర్మాసనం కొట్టివేసింది.



ముఖ్య ఎన్నికల అధికారి : (సీఈఓ)

ఎన్నికల కమిషన్ యొక్క మొత్తం పర్యవేక్షణ, సూచన మరియు నియంత్రణకు లోబడి రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాల ఎన్నికల పనులను సాగించడానికి, ఒక రాష్ట్ర/యూనియన్ భూభాగం యొక్క ముఖ్య ఎన్నికల అధికారికి అధికారం ఉంది. భారత ఎన్నికల కమిషన్ రాష్ట్ర ప్రభుత్వం/కేంద్రపాలిత ప్రభుత్వానికి చెందిన అధికారిని రాష్ట్ర

11th Std Political Science Telugu Medium Chapter 11.indd 215 01-02-2023 10:01:18

ప్రభుత్వం/కేంద్రపాలిత ప్రభుత్వంతో సంప్రదించి ముఖ్య ఎన్నికల అధికారిగా నామినేట్ చేస్తుంది లేదా నియమిస్తుంది.

జిల్లా ఎన్నికల అధికారి (డిఈఓ)

ప్రధాన ఎన్నికల అధికారి యొక్క పర్యవేక్షణ, సూచన మరియు నియంత్రణకు జిల్లా ఎన్నికల అధికారి లోబడియుండును. ఇతను ఒక జిల్లా ఎన్నికల పనిని పర్యవేక్షిస్తారు. భారత ఎన్నికల కమిషన్ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి, రాష్ట్ర ప్రభుత్వ అధికారిని జిల్లా ఎన్నికల అధికారిగా నామినేట్ చేస్తుంది లేదా నియమిస్తుంది.

రిటర్నింగ్ అధికారి (ఆర్‌వో)

పార్లమెంటరీ లేదా నియోజకవర్గం యొక్క రిటర్నింగ్ అధికారి సంబంధిత పార్లమెంటరీ లేదా అసెంబ్లీ నియోజక వర్గంలో ఎన్నికలు నిర్వహించడానికి బాధ్యత వహిస్తారు. భారత ఎన్నికల కమిషన్ రాష్ట్ర ప్రభుత్వం / కేంద్రపాలిత ప్రభుత్వంతో సంప్రదించి ప్రతి అసెంబ్లీ లేదా పార్లమెంటరీ నియోజక వర్గాలకు ప్రభుత్వ అధికారిని లేదా స్థానిక అధికారిని రిటర్నింగ్ అధికారిగా నామినేట్ చేస్తుంది లేదా నియమిస్తుంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి రిటర్నింగ్ అధికారి విధులలో సహాయపడటానికి అదనంగా భారత ఎన్నికల కమిషన్ ప్రతి అసెంబ్లీ లేదా పార్లమెంటరీ నియోజక వర్గాలకు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమిస్తుంది.

ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ)

పార్లమెంటరీ/అసెంబ్లీ నియోజకవర్గం కోసం ఓటరు జాబితా తయారీకి ఓటరు నమోదు అధికారి బాధ్యత వహిస్తారు. భారత ఎన్నికల కమిషన్, రాష్ట్ర/కేంద్ర పాలత ప్రభుత్వంతో సంప్రదించి, ప్రభుత్వ అధికారిని లేదా స్థానిక అధికారులను ఎన్నికల నమోదు అధికారిగా నియమిస్తుంది. ఓటరు నమోదు అధికారికి సహాయం చేయడానికి ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సహాయ ఓటరు నమోదు అధికారులను భారత ఎన్నికల కమిషన్ నియమిస్తుంది.

ప్రిసైడింగ్ అధికారి (పి ఓ)

పోలింగ్ అధికారుల సహాయంతో ప్రిసైడింగ్ అధికారి ఒక పోలింగ్ కేంద్రంలో ఓటింగ్‌ను నిర్వహిస్తారు. జిల్లా ఎన్నికల అధికారి ప్రిసైడింగ్ అధికారులను, పోలింగ్ అధికారులను నియమిస్తాడు. కేంద్ర పాలిత ప్రాంతాల విషయంలో అటువంటి నియామకాలు రిటర్నింగ్ అధికారులచే చేయబడతాయి.

ఎన్నికల పరిశీలకులు (ఈ ఓ)

భారత ఎన్నికల కమిషన్ ప్రభుత్వ అధికారులను ఎన్నికల పరిశీలకులుగా (సాధారణ పరిశీలకులు, ఎన్నికల వ్యయ పరిశీలకులు) పార్లమెంటరీ మరియు అసెంబ్లీ నియోజకవర్గాలకు నామినేట్ చేస్తుంది. వారు కమిషన్ అప్పగించిన విధులను నిర్వహిస్తారు, కమీషన్‌కు నివేదిస్తారు.

11.5 ఎన్నికల సంస్కరణలు, ఫిరాయింపుల వ్యతిరేక చట్టం మరియు ఎన్నికల సంస్కరణలకు సంబంధించిన కమిటీలు



పై కమిటీలు మరియు కమిషన్లు చేసిన సిఫారసుల ఆధారంగా, మన ఎన్నికల వ్యవస్థలో ఎప్పటికప్పుడు వివిధ సంస్కరణలు ప్రవేశపెట్టబడ్డాయి. వాటిని గురించి తెలుసుకొందాం.

- 1988 నాటి 61వ సవరణ చట్టం ద్వారా ఓటింగ్ వయస్సును 21 నుండి 18కి తగ్గించడం.
- ఎన్నికల జాబితా తయారీ, సవరణ మరియు దిద్దుబాటులో నిమగ్నమైన అధికారులు మరియు

11th Std Political Science Telugu Medium Chapter 11.indd 216 01-02-2023 10:01:18

సిబ్బంది ఎన్నికల కమిషన్‌కు డిప్యూటేషన్‌లో ఉండటం.

- ప్రతిపాదకుల సంఖ్యను నియోజకవర్గం యొక్క ఓటర్లలో పది శాతం లేదా పది మంది ఓటర్లకు తక్కువ లేకుండా పెంచాలి
- 1989లో ఎన్నికలను సులభతరం చేయడానికి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ప్రవేశపెట్టాలని నిబంధన చేయబడింది
- గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులు, గుర్తించబడని రాజకీయ పార్టీల అభ్యర్థులు మరియు ఇతర అభ్యర్థులు (స్వతంత్రులు) జాబితాను తయారు చేస్తుంది.
- పోలింగ్‌కు ముందు 48గంటలు మరియు పోలింగ్ ముగిసిన తర్వాత 1 గంట వరకు పోలింగ్ ప్రదేశంలో మద్యం అమ్మకాలపై నిషేధం
- అభ్యర్థి మరణిస్తే సంబంధిత పార్టీ 7 రోజుల్లో మరో అభ్యర్థిని ప్రతిపాదించే అవకాశం ఇవ్వబడుతుంది
- రిజిస్టర్ ఓటర్లు పోలింగ్ రోజున వెచ్చించిన సెలవు దినం కోసం అర్హులు
- ఆయుధాల నిషేధం
- 1998లో స్థానిక అధికారులు జాతీయం చేసిన బ్యాంకులు, విశ్వవిద్యాలయాలు, ఎల్ఐసి, ప్రభుత్వ సంస్థలు మరియు ఇతర ప్రభుత్వ సహాయక సంస్థల ఉద్యోగులు ఎన్నికల విధులలో మోహరించడానికి అభ్యర్థించవచ్చు.
- 1999లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా కొన్ని వర్గాల వ్యక్తులు ఓటు వేయడానికి ఒక నిబంధన చేయబడింది
- 2003లో సాయుధ దళాలకు చెందిన ఓటర్లకు మరియు సైనిక నిబంధనలు వర్తించెడి బలగాలకు ప్రాక్సీ ద్వారా ఓటు వేయడానికి సౌకర్యం కల్పించబడింది
- 2003లో ఎన్నికల కమిషన్ నేరస్తులు ఓటు వేయడానికి అనుమతిస్తూ ఒక ఉత్తర్వు జారీ చేసింది
- 2003లో రాజ్యసభ ఎన్నికలు పోటీ చేసిన అభ్యర్థి నివాసానికి సంబంధించిన నిబంధనలు తొలగించడం ద్వారా సంస్కరించబడ్డాయి. బహిరంగ బ్యాలెట్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.
- 2003లో ఎన్నికల ఖర్చులలో చేర్చకుండా ప్రయాణ ఖర్చులకు మినహాయింపు ఇవ్వబడింది
- ప్రభుత్వం ఎన్నికల జాబితాను ఉచితంగా సరఫరా చేస్తుంది
- 2009లో ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడం, ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను ప్రచురించడంపై ఆంక్షలు విధించారు
- 2009లో అవినీతికి పాల్పడిన వ్యక్తిని అనర్హులుగా ప్రకటించడానికి ఒక నిబంధన ఇవ్వబడింది. ఇది మూడు నెలల కాలపరిమితిని అందించింది. దీనిలో దోషిగా తేలిన నిర్దేశిత వ్యక్తి కేసు వివరాలను సమర్పించాల్సి ఉంటుంది.
- అన్ని అధికారులను ఆచరణలో చేర్చాలి.
- భద్రతా డిపాజిట్ పెరుగుదల.
- జిల్లాలో అప్పిలేట్ అధికారుల నియామకం
- విదేశాలలో నివసిస్తున్న భారత పౌరులకు ఓటు హక్కు 2010లో అందించబడింది
- 2011లో ఎన్నికల వ్యయ పరిమితి పెంచబడింది

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం (Anti-Defection Law)

1985 సం॥ నాటి 52వ సవరణ చట్టం ఒక రాజకీయ పార్టీ నుండి మరొక రాజకీయ పార్టీకి ఫిరాయింపులు చేయు రాష్ట్ర శాసనసభ, పార్లమెంటు సభ్యులను అనర్హులుగా ప్రకటించింది. ఈ ప్రయోజనం కోసం ఇది రాజ్యాంగంలో పదవ షెడ్యూలును జోడించింది. ఈ చర్యను తరచుగా ఫిరాయింపుల నిరోధక చట్టం అని పిలుస్తారు. తర్వాత 2003 సం॥ నాటి 91వ సవరణ చట్టం ఈ నిబంధనలో ఒక మార్పు చేసింది. ఉదాహరణకు ఫిరాయింపుల మీద అనర్హత వీగిపోయిన సందర్భంలో ఇది వర్తించదు.

11th Std Political Science Telugu Medium Chapter 11.indd 217 01-02-2023 10:01:18

చట్టం యొక్క నిబంధనలు

అ) అనర్హత (Disqualification)

ఏదైనా రాజకీయ పార్టీకి చెందిన శాసన/పార్లమెంటు సభ్యుడు స్వచ్ఛందంగా తన సభ్యత్వాన్ని వదులుకుంటే లేదా పార్టీ యొక్క ముందస్తు అనుమతి పొందకుండా తన రాజకీయ పార్టీ జారీ చేసిన ఆదేశానికి విరుద్ధంగా ఓటు వేసినా లేదా ఓటు వేయడం మానేసినా అనర్హులవుతారు.

సభ స్వతంత్ర సభ్యుడు ఎన్నికల తర్వాత ఏదైనా రాజకీయ పార్టీలో చేరితే, సభ సభ్యుడిగా ఉండటానికి అనర్హుడు.

ఒక నియామక సభ్యుడు (nominated member) సభ్యత్వం పొందిన తేదీ నుండి ఆరు నెలల గడువు తర్వాత ఏదైనా రాజకీయ పార్టీలో చేరితే సభ నామినేటెడ్ సభ్యునిగా అనర్హులు.

ఆ) మినహాయింపు (Exceptions)

పార్టీని మరొక పార్టీతో విలీనం చేసిన ఫలితంగా సభ్యుడు తన పార్టీ నుండి బయటకి వెళ్ళినట్లయితే, ఫిరాయింపుల ఆధారంగా అనర్హతలు వర్తించవు. ఒక సభ్యుడు సభ ప్రిసైడింగ్ అధికారిగా ఎన్నికైన తర్వాత స్వచ్ఛందంగా తన పార్టీ సభ్యత్వాన్ని వదులు కుంటాడు లేదా ఆ పదవీ కాలం ముగిసిన తర్వాత తిరిగి చేరుతాడు.

ఇ) నిర్ణయాధికారం (Deciding Authority)

ఫిరాయింపుల నుండి తలెత్తే అనర్హతకు సంబంధించి ఏవైనా ప్రశ్నలు ఉంటే సభ ప్రిసైడింగ్ అధికారి నిర్ణయించాలి.

ఈ) నిబంధనలను రూపొందించు అధికారం (Rule making power)

పదవ షెడ్యూల్ యొక్క నిబంధనలను అమలు చేయడానికి, నియమాలను రూపొందించడానికి సభ ప్రిసైడింగ్ అధికారికి అధికారం ఉంటుంది. అలాంటి అన్ని నియమాలను సభయందు 30 రోజులు ముందు ఉంచాలి. సభ వాటిని ఆమోదించవచ్చు లేదా తిరస్కరించవచ్చు.

చట్టం యొక్క మూల్యాంకనం

అ) రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ పదవులు లేదా సంపాదనల ద్వారా ప్రేరేపించబడిన రాజకీయ ఫిరాయింపుల అల్లర్లు నివారించడానికి రూపొందించబడింది.

ఆ) ఇది అనాలోచిత మరియు అనైతిక రాజకీయ ఫిరాయింపులను అరికట్టడం ద్వారా భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఉద్దేశించబడినది.

ఇ) పార్టీలను మార్చడానికి శాసనసభ్యుల ప్రవృత్తిని తనిఖీ చేయడం ద్వారా రాజకీయ నిర్మాణమునకు ఎక్కువ స్థిరత్వాన్ని అందిస్తుంది.

ఈ) ఇది పార్టీల విలీనం ద్వారా శాసనసభలో పార్టీల ప్రజాస్వామ్య పునర్వ్యవస్థీకరణను సులభతరం చేస్తుంది.

ఉ) ఇది ప్రస్తుత రాజకీయ పార్టీల ఉనికికి స్పష్టమైన రాజ్యాంగ గుర్తింపును ఇస్తుంది.

రాజ్యసభ ఎన్నికల గురించి తెలుసుకుందాం (Let us learn about the Rajya Sabha Elections)

రాజ్యసభ ఎన్నికలకు బదిలీ చేయగల ఓటు విధానాన్ని అనుసరిస్తున్నారు. ప్రతి రాష్ట్రానికి రాజ్యసభలో ఒక నిర్దిష్ట కోటా సీట్లు ఉన్నాయి. సంబంధిత రాష్ట్ర శాసనసభల ద్వారా సభ్యులను ఎన్నుకుంటారు. ఓటర్లుగా ఆ రాష్ట్రంలో ఎమ్మెల్యే లు ఉంటారు. ప్రతి ఓటరు ఆమె/అతని ప్రాధాన్యత ప్రకారం అభ్యర్థులను ర్యాంకు చేయాలి. విజేతగా ప్రకటించాలంటే అభ్యర్థి కనీస ఓట్ల కోటాను పొందాలి. ఇది సూత్రం ద్వారా నిర్ణయించబడుతుంది:

$$\left\{\frac{\text{పోలైన మొత్తం ఓట్ల సంఖ్య}}{\text{ఎన్నికైన మొత్తం అభ్యర్థుల సంఖ్య + 1}}\right\}+1$$

ఉదాహరణకు తమిళనాడులోని 200 మంది ఎమ్మెల్యేలచే నలుగురు రాజ్యసభ సభ్యులను ఎన్నుకోవలసి వస్తే విజేతకు (200/4+1=40+1) 41 ఓట్లు అవసరం. ఓట్లు లెక్కింపు ప్రతి అభ్యర్థి

11th Std Political Science Telugu Medium Chapter 11.indd 218 01-02-2023 10:01:18

సాధించిన మొదటి ప్రాధాన్యత ఓట్ల ఆధారంగా జరుగుతుంది. అన్ని మొదటి ప్రాధాన్యత ఓట్లు లెక్కింపు తర్వాత అవసరమైన అభ్యర్థుల సంఖ్య కోటాను నెరవేర్చడంలో విఫలం అయితే, మొదటి ప్రాధాన్యత యొక్క అతి తక్కువ ఓట్లను పొందిన అభ్యర్థి తొలగించబడతారు. అతని ఓట్లు ఆ బ్యాలెట్ పత్రాలపై రెండవ ప్రాధాన్యతగా పేర్కొన్న వారికి బదిలీ చేయబడతాయి. అవసరమైన సంఖ్యలో అభ్యర్థులు ఎన్నుకొనబడే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది.

భారతదేశం ఎఫ్ పి టి పి వ్యవస్థను ఎందుకు స్వీకరించింది?

ఎఫ్ పి టి పి వ్యవస్థ యొక్క ప్రజాదరణ మరియు విజయానికి కారణం దాని సరళత. రాజకీయాలు, ఎన్నికల గురించి ప్రత్యేకమైన జ్ఞానంలేని సాధారణ ఓటర్లకు కూడా మొత్తం ఎన్నికల వ్యవస్థను అర్థం చేసుకోవడం చాలా సులభం. ఎన్నికల సమయంలో ఓటర్లకు స్పష్టమైన ఎంపిక కూడా ఉంది. ఓటర్లు ఓటు వేసేటప్పుడు అభ్యర్థిని లేదా పార్టీని ఆమోదించాలి. వాస్తవ రాజకీయాల స్వభావాన్ని బట్టి ఓటర్లు పార్టీకి లేదా అభ్యర్థికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వవచ్చు లేదా రెండింటిని సమతుల్యం చేయవచ్చు.

FPTP వ్యవస్థ ఓటర్లకు, పార్టీలకు మధ్య కాకుండా నిర్దిష్ట అభ్యర్థుల మధ్య ఎంపికను అందిస్తుంది. ఇతర ఎన్నికల వ్యవస్థలో ముఖ్యంగా దామాషా ప్రాతినిధ్య వ్యవస్థలలో ఓటర్లను తరచుగా పార్టీని ఎన్నుకో మని అడుగుతారు. పార్టీ జాబితా ఆధారంగా ప్రతినిధులు ఎన్నుకోబడతారు. ఫలితంగా ఒక ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించే బాధ్యత వహించే ప్రతినిధి ఎవరూ లేరు. FPTP వంటి నియోజకవర్గ ఆధారిత వ్యవస్థలో ఓటర్లు తమ సొంత ప్రతినిధి ఎవరో తెలుసుకొని, అతనిని/ఆమెను జవాబుదారిగా ఉంచగలరు. ఎఫ్ పి టి పి వ్యవస్థ సాధారణంగా అతిపెద్ద పార్టీ లేదా సంకీర్ణానికి వారి ఓట్ల వాటా కంటే ఎక్కువ అదనపు బోనస్ సీట్లను ఇస్తుంది.

అందువల్ల ఈ వ్యవస్థ పార్లమెంటరీ ప్రభుత్వం స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వారా సజావుగా, సమర్థవంతంగా పని చేయడానికి వీలు కల్పిస్తుంది. ఎఫ్ పి టి పి వ్యవస్థ వివిధ సామాజిక సమూహాల ఓటర్లను ఒక ప్రాంతంలో ఎన్నికలలో గెలవడానికి కలిసి రావాలని ప్రోత్సహిస్తుంది. ఎఫ్ పి టి పి వ్యవస్థ సాధారణ ఓటర్లకు సరళమైనది మరియు సుపరిచితం అని నిరూపించబడింది.

మీకు తెలుసా?

ఓపెన్ బ్యాలెట్ అనేది చేతులు ఎత్తడం ద్వారా ప్రతినిధిని ఎన్నుకునే వ్యవస్థ.

రహస్య బ్యాలెట్ అనేది ఓటర్లు ఎవరికీ తెలియకుండా తన ఓటును బ్యాలెట్ పెట్టె లేదా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంలో నమోదుచేసే వ్యవస్థ.

11.6 ఎన్నికలకు రాష్ట్ర నిధులు

రాష్ట్ర నిధులు అంటే ఏమిటి?

- ఎన్నికలకు రాష్ట్ర నిధులు అనేది వ్యక్తిగత ప్రచార సహకారాలకు విరుద్ధంగా ప్రభుత్వ ధనంతో ఎన్నికలకు నిధులు సమకూర్చడం ద్వారా అవినీతిని తగ్గించడానికి రూపొందించబడిన ఒక భావన.

ఎన్నికలకు రాష్ట్ర నిధులపై ఇంద్రజిత్ గుప్తా కమిటీ, 1998

ఎన్నికలకు రాష్ట్ర నిధులపై ఇంద్రజిత్ గుప్తా కమిటీ 1998, ఎన్నికలకు రాష్ట్ర నిధుల అందవేతపై సూత్రప్రాయంగా మద్దతునిచ్చింది. రాజకీయ పార్టీలకు ప్రభుత్వ నిధుల సాయంతో ఎన్నికలను నిర్వహించుటకైన రాజ్యాంగ అంశాలు, శాసన అంశాలు, ప్రజాభిప్రాయం మొదలగువాటిని విధానసూత్రాల ఆధారంగా పరిశీలించెడి అధికార పరిధిని కలిగియుండెను. తక్కువ నిధి ఆధారం కల్గిన పార్టీలు కూడా ఎక్కువ నిధి ఆధారాలు కల్గిన

11th Std Political Science Telugu Medium Chapter 11.indd 219 01-02-2023 10:01:18

పార్టీలతోపాటు ఎన్నికలలో పోటీచేయడానికి వీలు కల్గింది.

ఇది రెండు పరిమితులను జోడించింది

అ) ఇటువంటి నిధులు స్వతంత్ర అభ్యర్థులకు ఇవ్వబడవు. జాతీయ మరియు రాష్ట్ర పార్టీలకు మాత్రమే ఒక చిహ్నాన్ని మంజూరు చేసి, ఓటర్లలో ప్రజాదరణ గల పార్టీలకు మాత్రమే ఇవ్వగలవు.

ఆ) స్వల్ప కాలంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు వారి అభ్యర్థులకు కొన్ని సౌకర్యాలు రూపంలో మాత్రమే రాష్ట్ర నిధులు ఇవ్వవచ్చు.

కేంద్రం వార్షిక చందా 600 కోట్ల చొప్పున ప్రత్యేక ఎన్నికలు నిధిని ఏర్పాటు చేయాలని కమిటీ సిఫార్సు చేసింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి దానికి సరియగు భాగస్వామ్యం ఏర్పాటు చేయాలని సూచించింది. రాష్ట్ర నిధుల కోసం అర్హత పొందాలంటే రాజకీయ పార్టీలు, ఇతర అభ్యర్థులు మునుపటి సంవత్సరం వరకు తమ ఆదాయపు పన్ను రిటర్నులను సమర్పించాలని కమిటీ సూచించింది.

11.7 రాజకీయాల్లో యువత పాత్ర

నోటా అంటే ఏమిటి? (NOTA)

ఎన్నికల సంస్కరణల్లోని ఓటర్లు అభ్యర్థులను తిరస్కరించెడి ముందడుగు. రాజకీయ వ్యవస్థను శుభ్రపరిచే ప్రయత్నాలలో భారత సుప్రీంకోర్టు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులందరినీ తిరస్కరించే ఓటరు హక్కును సమర్థించింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై నోటా ఉండాలని సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది.



నిదర్శన వ్యాఖ్య

'నోటా' (NOTA) అనునది EVM యంత్రంనందలి అభ్యర్థుల జాబితాకు చివర ఉండెడి ఐచ్ఛికం.

మీకు తెలుసా?

నోటాకు ముందు ఇలాంటి నిబంధనలు ఉండేవని మీకు తెలుసా? దీనిని నెగటివ్ వోటింగ్ అంటారు.

నోటా ఎంపికను ప్రవేశపెట్టడానికి ముందు ప్రతికూల ఓట్లు వేయాలి అనుకునే ఓటర్లు వారి పేర్లను రిజిస్టర్లో నమోదు చేసి, ప్రత్యేక బ్యాలెట్ పేపర్ పై ఓటు వేయాలి. ఎన్నికల నియమాలు 1961 యొక్క సెక్షన్ 49(O) ప్రకారం ఓటరు తన ఎన్నికల క్రమ సంఖ్యను 17 ఎ ఫారంలో నమోదు చేసి ప్రతికూల ఓటు వేయవచ్చు.



కృత్యము

49(O) మరియు నోటా ఎలా భిన్నంగా ఉన్నాయో తెలుసుకోండి.

11th Std Political Science Telugu Medium Chapter 11.indd 220 01-02-2023 10:01:19

మీకు తెలుసా? నోటాను అనుసరించే దేశాలు

కొలంబియా, ఉక్రెయిన్, బ్రెజిల్, బంగ్లాదేశ్, ఫిన్లాండ్, స్వీడన్, చిలీ, ఫ్రాన్స్, బెల్జియం మరియు గ్రీస్ దేశాలు నోటాను అనుమతించాయి. యూఎస్ ఏ కూడా కొన్ని సందర్భాల్లో దీనిని అనుమతిస్తుంది. టెక్సాస్ రాష్ట్రం 1975 నుండి 'నోటా'ను అనుసరిస్తున్నది.

పదకోశము

ఎన్నికలు (Election) : రాజకీయ లేదా ఇతర హోదా కోసం ఓటు ద్వారా ఒక వ్యక్తి అధికారిక మరియు వ్యవస్థీకృత ఎంపిక చేయబడుట.

ప్రాతినిధ్యం (Representation) : ఒకరి తరఫున మాట్లాడటం లేదా పనిచేయటం

ఫ్రాంచైస్ (Franchise) : బహిరంగ ఎన్నికలలో ఓటు హక్కు

ఓటింగ్ (Voting): పోలింగ్‌కు వెళ్లి ఒకరిని ఎన్నుకొనుటకు బ్యాలెట్ పేపర్‌లో గుర్తించుట

ఎన్నికల విధానం (Electoral system): ఓట్లను ఎన్నుకోబడిన ప్రతినిధులుగా మార్చు విధానం

సెఫాలజి (Psephology) : ఎన్నికలు మరియు ఓటింగ్ పద్ధతులను గురించిన గణాంకాల అధ్యయనం

బహుళత్వం (Plurality): అన్నింటి కంటే ఎక్కువ ఓట్లు పొందిన అభ్యర్థికి పోలైన ఓట్ల సంఖ్య. కానీ పూర్తి మెజారిటీని అందుకోలేనిది.

పంచాయతీ (Panchayat) : భారతదేశంలోని ఒక గ్రామ మండలి

మైనారిటీ ప్రాతినిధ్యం (Minority representation): మైనారిటీ స్థానాలకు ఎన్నికైన అభ్యర్థులకు ప్రాతినిధ్యమిచ్చుట.

ఫ్యాక్షనిజం (Factionalism) : పెద్ద సమూహంలో, రెండు లేదా అంతకంటే ఎక్కువ చిన్న సమూహాల మధ్య వాదనలు లేదా వివాదాలు

ప్రజాస్వామ్యం (Democracy): దేశ మొత్తం జనాభాతో, ఎన్నుకోబడిన ప్రతినిధులతో కూడిన ప్రభుత్వ వ్యవస్థ

డీలిమిటేషన్ (Delimitation) : ఒక దేశం లేదా శాసనసభ ఉన్న ప్రావిన్స్‌లోని ప్రాదేశిక నియోజకవర్గాల పరిమితులు లేదా సరిహద్దులను నిర్ణయించే చర్య లేదా ప్రక్రియ.

ఎలక్టోరల్ రోల్/ఓటర్ల జాబితా (Electoral Roll/ voters`list): ఎన్నికలలో ఓటు వేయుటకు అర్హత గల వారి జాబితా

నామినేషన్ (Nomination): అధికారికంగా ఒక పదవి కోసం ఎవరైనా లేదా ఏదైనా సూచించే చర్య

ఎన్నికల ప్రచారం (Election campaign) : ఒక రాజకీయ నాయకుడు లేదా పార్టీ తమకు ఓట్లు వేయమని ప్రజలను ఒప్పించడానికి ప్రయత్నించే సమయం

ఎన్నికల సంస్కరణ (Electoral reform) : ఎన్నికల ఫలితాలలో వ్యక్తమయ్యెడి ప్రజల కోరికలు మెరుగుపరచడానికి ఎన్నికల వ్యవస్థలో మార్పు చేయడం.

ఫిరాయింపుల నిరోధక చట్టం (Anti-defection law) : 1985లో ఆమోదించబడిన చట్టం. ఎన్నికైన సభ్యులను మరో పార్టీలోకి ఫిరాయించినందుకు అనర్హులను చేస్తుంది.

నియోజకవర్గం (Constituency) : శాసనసభకు ప్రతినిధిని ఎన్నుకొనెడి నిర్దిష్ట ప్రాంతంలోని ఓటర్ల సమూహం.

రహస్య బ్యాలెట్ (Secret ballot) : ఓటరు ఎంపికలో గోప్యంగా ఉండే ఓటింగ్ పద్ధతి

ఓటర్ల సంఖ్య (Voters` turnout) : ఎన్నికలలో ఓటు వేసిన ఓటర్లు అర్హులైన ఓటర్ల సంఖ్య

11th Std Political Science Telugu Medium Chapter 11.indd 221 01-02-2023 10:01:19

మూల్యాంకనము

I సరియైన జవాబును ఎన్నుకొనుము:

1EVM2

1. ఫ్రాంచైస్ అనే పదం ఎక్కడ నుండి ఉద్భవించినది?
   అ) ఆంగ్లో - ఫ్రెంచ్ ఆ) ఆంగ్లో-ఇండియన్
   ఇ) ఆంగ్లో -జర్మన్ ఈ) ఆంగ్లో -ఇటాలియన్
2. భారత రాజ్యాంగంలోని 15 వ భాగం _____ గురించి వివరిస్తుంది.
   అ) ఎన్నికలు ఆ) పౌరసత్వం
   ఇ) ప్రాథమిక హక్కులు ఈ) డి పి ఎస్ పి
3. సెఫాలజి అనునది దేనిని అధ్యయనం చేస్తుంది?
   అ) ఎన్నికలు ఆ) రాజ్యాంగము
   ఇ) రాజ్యము ఈ) హక్కులు
4. _____ అనునది బహుళత్వం/మెజారిటీ ఎన్నికల వ్యవస్థ యొక్క సరళమైన రూపం.
   అ) ఎఫ్ పి టి పి ఆ) బ్లాక్ ఓటు
   ఇ) పార్టీ బ్లాక్ ఓటు ఈ) పరిమిత ఓటు విధానం
5. మొదటి డీలిమిటేషన్ కమిషన్ చట్టం ఆమోదించబడిన సంవత్సరం
   అ) 1952 ఆ) 1963
   ఇ) 1973 ఈ) 2002
6. అర్హులైన ఓటర్ల జాబితాను ఈ విధంగా పిలుస్తారు
   అ) ఎలక్టోరల్ రోల్ ఆ) కాంపెయిన్ రోల్
   ఇ) పోలింగ్ రోల్ ఈ) నామినేషన్ రోల్
7. ఏ సవరణ చట్టం భారత పౌరుల ఓటింగ్ వయస్సును 21 నుండి 18కి తగ్గించింది?
   అ) 61వ ఆ) 42 వ
   ఇ) 91వ ఈ) 73 వ
8. భారత రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ భారతదేశంలో ఒకే ఎన్నికల కమిషన్‌ను అందించింది?
   అ) ప్రకరణ 324 ఆ) ప్రకరణ 256
   ఇ) ప్రకరణ 370 ఈ) ప్రకరణ 360
9. 1985 నాటి 52వ సవరణ చట్టం దేనికి సంబంధించినది?
   అ) ఫిరాయింపుల నిరోధక చట్టం ఆ) ఎన్నికల పద్ధతులు
   ఇ) ఎన్నికల సంస్కరణలు ఈ) ఎన్నికల ప్రచారం
10. సభ్యుని మరణం లేదా రాజీనామా కారణంగా జరిగే ఎన్నికలు _____
    అ) ఉప ఎన్నికలు ఆ) మళ్లీ ఎన్నికలు
    ఇ) శూన్య ఎన్నికలు ఈ) వార్డు ఎన్నికలు

11th Std Political Science Telugu Medium Chapter 11.indd 222 01-02-2023 10:01:19

11. పంచాయతీ సంస్థలలో మహిళలకు రిజర్వ్ చేయబడ్డ సీట్లు _____

అ) 1/3 వంతు ఆ) 1/4 వంతు

ఇ) 2/3 వంతు ఈ) 3/4 వంతు

12. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను నియమించేది ఎవరు?

అ) భారత రాష్ట్రపతి ఆ) భారత ప్రధాన న్యాయమూర్తి

ఇ) భారత ప్రధానమంత్రి ఈ) భారత ప్రధాన కార్యదర్శి

13. ఇంద్రజిత్ గుప్తా కమిటీ 1998 దేనికి సంబంధించినది?

అ) ఎన్నికల సంస్కరణలు ఆ) ఫిరాయింపు వ్యతిరేక చట్టం

ఇ) ఎఫ్ పి టి పి వ్యవస్థ ఈ) సీక్రెట్ బ్యాలెట్

14. భారతదేశంలో మొదటి సాధారణ ఎన్నికలు జరిగిన సంవత్సరం

అ) 1950-51 ఆ) 1951-52

ఇ) 1952-53 ఈ) 1947-48

15. ఎన్నికలకు రాష్ట్ర నిధులను _____ మద్దతిచ్చింది?

అ) ఇంద్రజిత్ గుప్తా కమిటీ ఆ) ఓఝా కమిటీ

ఇ) టర్కుండే కమిటి ఈ) టంకా కమిటీ

16. వాదన: భారత పార్లమెంటులో ద్విసభ శాసన వ్యవస్థ ఉంది.

కారణము: లోక్‌సభ దిగువ సభ మరియు రాజ్యసభ ఎగువ సభ

అ) వాదన మరియు కారణం రెండూ సరియైనవి. మరియు కారణం అనేది వాదనకు సరైన వివరణ

ఆ) వాదన మరియు కారణం రెండూ సరైనవి మరియు కారణం అనునది వాదనకు సరైన వివరణ కాదు

ఇ) వాదన సరైనది కానీ కారణము సరైనది కాదు

ఈ) వాదన సరైనది కాదు కానీ కారణం సరైనది

II. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా జవాబులు రాయండి

1. ఫ్రాంచైస్ అనగానేమి?
2. సెఫాలజీని నిర్వచింపుము.
3. ఎఫ్ పి టి పి విస్తరణ రూపమేమి?
4. ఎన్నికల నియోజకవర్గాలు అంటే ఏమిటి?
5. ఓటరు జాబితాను వివరించండి.
6. ఎన్నికల ప్రచారం అంటే ఏమిటి?
7. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అంటే ఏమిటి?

11th Std Political Science Telugu Medium Chapter 11.indd 223 01-02-2023 10:01:19

III క్రింది ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులు రాయండి

1. ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థ యొక్క లక్షణాలు ఏమిటి?
2. మైనారిటీ ప్రాతినిధ్యం యొక్క వివిధ పద్ధతులను పేర్కొనండి.
3. నియోజకవర్గాల డీలిమిటేషన్ గురించి వివరించండి.
4. ఎన్నికల సంస్కరణలకు సంబంధించిన కమిటీలు ఏవి?
5. భారతదేశం ఎఫ్ పి టి పి వ్యవస్థను ఎందుకు స్వీకరించింది?
6. ఓపెన్ బ్యాలెట్ మరియు సీక్రెట్ బ్యాలెట్ గురించి వివరించండి.

IV క్రింది ప్రశ్నలకు జవాబులు వివరించండి.

1. వివిధ రకాల ప్రాతినిధ్యాలు గురించి వివరించండి.
2. స్వేచ్ఛ మరియు నిష్పక్షపాత ఎన్నికల ఆవశ్యకతను వివరించండి.
3. భారత ఎన్నికల సంఘం యొక్క అధికారాలు మరియు విధులను గురించి వ్రాయండి.
4. భారతదేశంలో వివిధ ఎన్నికల సంస్కరణలను వివరించండి.

పరిశీలనా గ్రంథాలు

1. J.C. Johari, Indian Polity, Lotus Press, New Delhi.
2. R.C. Agarwal, Political Theory, S. Chand and Company, New Delhi.
3. B.S. Raman, Indian Constitution, United Publishers, Mangalore.
4. Subash C Kashyap, Our Constitution, National Book Trust , India.
5. The New International IDEA Handbook
6. Democratic Politics-II, Class X Political Science Textbook.
7. Democratic Politics-I, class IX Political Science Textbook
8. Lakshmikant, Indian Polity, Tata Mcgraw and Hills.

11th Std Political Science Telugu Medium Chapter 11.indd 224 01-02-2023 10:01:20



అంతర్జాల కృత్యము

అధ్యాయము 11 ఎన్నికలు మరియు ప్రాతినిధ్యం

ఈ కార్యాచరణ ద్వారా వివిధ తత్వాలను మరియు తత్వవేత్తలను గూర్చి తెలుసుకొనవచ్చును.



మెట్టు

1. క్రింది URL లేదా QR ను ఉపయోగించి “indiavotes” పేజీకి వెళ్ళుము.
2. లోక్‌సభ ఎన్నికల కొరకు “year”, “states” మరియు “GO” క్లిక్ చేయండి. శాసనసభ ఎన్నికల కొరకు “State” మరియు “Year” క్లిక్ చేయండి.
3. search ను తట్టి “Advanced search” అని వ్రాయాలి.
4. “Election Maps” లింకులను తట్టి ప్రతియొక్క ఎన్నికలు మరియు ప్రాతినిధ్యం గూర్చి తెలుసుకొనవచ్చును.

Download Link

YSFKD

*చిత్రములు సూచనలకు మాత్రమే.

*బ్రౌజర్‌కు అవసరమైన సందర్భంలో పేజీ కొరకు ఫ్లాష్ ప్లేయర్ లేదా జావా స్క్రిప్టును అనుమతించుము.

URL : http://www.indiavotes.com/

11th Std Political Science Telugu Medium Chapter 11.indd 225 01-02-2023 10:01:21

అధ్యాయము 12

స్థానిక ప్రభుత్వములు (Local Governments)



అభ్యసన లక్ష్యాలు

- ఈ అధ్యాయం భారతదేశం మరియు తమిళనాడు రాష్ట్రంలోని స్థానిక ప్రభుత్వాలను గూర్చిన అంతర దృష్టిని అందిస్తుంది.
- నేటి స్థానిక స్వపరిపాలన యొక్క ప్రాముఖ్యతను కూడా ఈ అధ్యాయం అందిస్తుంది.
- ఈ అధ్యాయం నేటి ప్రజల జీవితాలలో స్థానిక స్వపరిపాలన యొక్క పరిధిని వివరిస్తుంది.
- ఈ అధ్యాయం స్థానిక ప్రభుత్వముల చారిత్రక అభివృద్ధి మరియు దాని విధులు, స్వాతంత్ర్యం అనంతరం అధికారాలలో ఏర్పడిన ప్రధాన మార్పులను వివరిస్తుంది.
- భారతదేశంలో గ్రామీణ మరియు పట్టణ స్థానిక ప్రభుత్వాల నిర్మాణం, విధులు, ఎన్నికలు, ఆదాయ వనరులు మరియు ఎదుర్కొనెడి సమస్యలను గురించి విద్యార్థులు ఈ అధ్యాయంలో తెలుసుకొనవచ్చు.

12.1 స్థానిక ప్రభుత్వ అర్థం, స్వభావం మరియు ప్రాముఖ్యత (Meaning, Nature and Importance of Local Government)

స్థానిక ప్రభుత్వం అనునది స్థానిక సమస్యలపై దృష్టి సారించి మన గ్రామాలు, పట్టణాలు మరియు నగరాల్లో ప్రజలకైన సేవలు, సౌకర్యాలను నిర్వహించే ఒక వ్యవస్థ. స్థానిక ప్రభుత్వాలు సాధారణంగా ఒక గ్రామం, ఒక పట్టణం, ఒక నగరం మరియు పెద్ద మెట్రోపాలిటిన్ నగరంలో పేర్కొన్న పరిమిత భూభాగంలో పనిచేస్తాయి. స్థానిక ప్రభుత్వాలు గ్రామం లేదా పట్టణంలోని ప్రజలు మరియు ప్రభుత్వాలకు ప్రాథమిక అనుసంధానంగా పనిచేస్తాయి. రహదారి మరమ్మత్తులు, వీధిలో నీటి నిల్వ, వీధి దీపాలు పనిచేయకపోవడం వంటి స్వల్ప సమస్యల పరిష్కారం, నీటి వనరులు మరియు ఉద్యానవన నిర్మాణం వంటి మౌలిక వసతుల ఏర్పాటులోను, గ్రామం లేదా పట్టణంలో ఏదైనా అత్యవసర పరిస్థితులకు, జననం లేదా మరణాల సమయంలో వాటిని నిర్వహించవలసిన బాధ్యత స్థానిక ప్రభుత్వానికి ఉంది. స్థానిక ప్రభుత్వాలు ఆ ప్రాంతంలోని నివాసితులకు నివాసం, జననం, మరణం మరియు ఆదాయాలు మొదలైన వాటికి ధ్రువీకరణ పత్రాలను జారీ చేసే సంస్థలు. స్థానిక ప్రభుత్వాలు ప్రజల స్థానిక అవసరాలకు బాధ్యత వహించే సంస్థలు. అవి ప్రభుత్వ పరిపాలనా నిర్మాణంలోని తుది విభాగము. స్థానిక ప్రభుత్వానికి ఒక మండలి ఉంది. ఇది సాధారణంగా సంబంధిత గ్రామం లేదా పట్టణ ప్రజలచే ఎన్నుకోబడుతుంది. ఈ మండలి పౌరుల సమస్యలను ప్రభుత్వానికి ప్రతిపాదించే బాధ్యతను మరియు సమస్యలకు పరిష్కారాలను కనుగొంటుంది. ఈ మండలి ప్రతినిధులు దేశంలో అమలులో ఉన్న చట్టాన్ని బట్టి ఐదేళ్ళకు ఒకసారి లేదా నాలుగు సంవత్సరాలకు ఒకసారి ఎన్నుకోబడుతారు.

1PVSN

స్థానిక ప్రభుత్వాలు ప్రతినిధి సంస్థలు, ఇవి మండలిలో ప్రజలను ప్రతిపాదించును. ఆ ప్రాంత ప్రజల సమస్యలను చర్చించడానికి మరియు పరిష్కారాలను ఇవ్వడానికి ఈ మండలికి అధికారం కలదు. ఇవి రాష్ట్రం వంటి ప్రభుత్వ ఉన్నత స్థాయి దృష్టికి కూడా ఈ సమస్యను సూచించును. ప్రజాస్వామ్య ప్రక్రియ ఆధారంగా స్థానిక ప్రభుత్వాలు స్థాపించబడినందున, ఈ మండలిలో చర్చించిన సమస్యలన్నింటికి వివాదాల ద్వారా ఏకగ్రీవ పరిష్కారాన్ని కనుగొనాలి. ఈ మండలిలోని సభ్యులకు రాజ్యాంగ పరంగా చర్చించడానికి మరియు నిర్ణయం తీసుకోవడానికి స్వేచ్ఛ ఇవ్వబడుతుంది.

అందువల్ల స్థానిక ప్రభుత్వాలు అనునవి స్థానిక సమస్యలను పరిష్కరించుట కొరకు మరియు స్థానిక స్థాయి సమస్యలను పరిష్కరించడం కోసం సృష్టించబడిన సంస్థలు. స్థానిక ప్రభుత్వాలు సాధారణంగా స్థానిక జనాభా నుండి ఎన్నుకోబడిన

11th Std Political Science Telugu Medium Chapter 12.indd 226 03-08-2022 15:30:51

ప్రతినిధులను కలిగి ఉంటాయి. వారు మండలికి స్థానిక సమస్యలను తెలియపరచి సమస్యలకు పరిష్కారాలను కనుగొనడానికి ప్రయత్నిస్తారు. స్థానిక ప్రభుత్వాలు అట్టడుగు స్థాయి ప్రజలకు ప్రభుత్వ వనరులు మరియు కార్యక్రమాలు అందించడానికి గల ముఖ్యమైన మార్గము. ప్రస్తుతం స్థానిక సమస్యలు ప్రపంచ సమస్యలుగా మారినందున స్థానిక ప్రభుత్వాలను ఏ దేశము విస్మరించుట లేదు. సమాచార సాంకేతిక రంగ అభివృద్ధితో ప్రపంచం మొత్తం ప్రపంచ గ్రామంగా మారింది.

పంచాయతీ రాజ్: గాంధీ Vs అంబేద్కర్ (Panchayati Raj: Gandhi Vs Ambedkar:)

కేంద్ర ప్రభుత్వానికి కనీస అధికారం ఉండాలని గాంధీగారు కోరుకున్నారు. గ్రామాలు సంప్రదాయకంగా గ్రామ పెద్దలు మరియు కౌన్సిలర్‌లతో స్వపరిపాలన సాగించాలని ఆయన కోరుకున్నారు. అంబేద్కర్ ప్రకారం గ్రామం, మతతత్వం మరియు కుల వ్యవస్థ యొక్క క్రూరమైన వాస్తవికతను కలిగి ఉంది. తద్వారా అల్ప సంఖ్యాకులు వివక్షతకు ఇది దారితీయును.



గాంధీ తన సామాజిక, రాజకీయ కార్యక్రమాల ద్వారా సమర్థవంతమైన స్థానిక స్వపరిపాలన ద్వారా మాత్రమే దేశ ప్రజల శక్తిని సులభతరం చేయవచ్చునని దేశానికి తెలియజేసెను. పేదలు తమ దేశం అని భావించే భారతదేశం కోసం పనిచేస్తారు. దీని నిర్మాణంలో వారు సమర్థవంతమైన పాత్రను కలిగి ఉంటారు. పంచాయతీరాజ్ నమూనా ద్వారా భారతదేశంలోని ప్రజల చేతుల్లో అధికారం అవసరమని గాంధీ పదేపదే నొక్కి చెప్పారు. "ప్రజల చేతిలో అధికారం ఎంత ఎక్కువగా ఉంటుందో, ప్రజలకు అంత మంచిది" అని గాంధీ చెప్పారు.

అంబేద్కర్ ప్రకారం, ఆ గ్రామాలు స్థానికతతో నిండుకొనినవి, అజ్ఞానం మరియు మతవాదపు నివాసాలు. ఆధిపత్య మరియు ప్రభావవంతమైన సంఘాలు గ్రామాలను వారి గుత్తాధిపత్యంగా మారుస్తాయి. మరియు అది ఇతర సమాజాల స్వరములను అణచివేస్తుంది. ఫలితం ఏమిటంటే ఆయన అధ్యక్షతన రూపొందించిన రాజ్యాంగంలో పంచాయతీరాజ్ గురించి ఒక్క మాట కూడా ప్రస్తావించలేదు.


అంబేద్కర్

భారత రాజ్యాంగంలోని నాలుగవ భాగంలో ఆదేశ సూత్రాలు అను శీర్షిక పేరిట గ్రామ పంచాయతీలకు ఒక నిబంధనను కల్పించాలని చాలామంది గాంధీయులు కమిటీని ఒప్పించారు. రాష్ట్ర శాసనసభలో బాధ్యతలు అప్పగించే స్టేట్ పాలసీ ఆర్టికల్ 40, గ్రామ పంచాయతీలను నిర్వహించడానికి రాష్ట్రాలు చర్యలు తీసుకొనునని, వారికి స్వయం ప్రభుత్వ యూనిట్లుగా పనిచేయడానికి అవసరమైన అధికారాలు ఇవ్వబడవలెనని తెలియజేయుచున్నది.

12.2 స్థానిక ప్రభుత్వ సంస్థల వర్గీకరణ (Classification of local government institutions)

స్థానిక ప్రభుత్వాలను గ్రామీణ మరియు పట్టణ ఆధారిత స్థానిక ప్రభుత్వాలుగా వర్గీకరించారు. గ్రామీణ మరియు పట్టణ విభజన నివాసితుల వృత్తి స్వభావం ఆధారంగా తయారుచేయబడింది. ఉదా॥ వ్యవసాయ ఆధారిత లేదా వ్యవసాయేతర వృత్తులు. వ్యవసాయ ఆధారిత వృత్తి అంటే దాదాపుగా లేదా ఎక్కువ మంది స్థానిక నివాసితులు వ్యవసాయానికి లేదా దానికి సంబంధించిన పనులలో నిమగ్నమై ఉండటం. ఈ వృత్తులు సాధారణంగా పాడి, కోళ్ళ పెంపకం మరియు ఇతర సారూప్య కార్యకలాపాలను తెలియజేయును. అయితే పట్టణ ప్రాంతాల్లో పౌరులు పారిశ్రామిక, వాణిజ్యం మరియు వ్యాపారం ఇతర కార్యకలాపాలలో పాల్గొంటారు.

పట్టణ ప్రాంతాల ప్రజల జీవనోపాధి పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు మరియు ప్రైవేట్ కంపెనీ కార్యాలయాలు వంటి పరిపాలనపై ఆధారపడి ఉంటుంది. పట్టణ ప్రాంతాలు బాహ్య ప్రపంచానికి మరియు స్థానిక గ్రామాలకు అనుసంధానంగా ఉండును. గ్రామీణ మరియు

11th Std Political Science Telugu Medium Chapter 12.indd 227 03-08-2022 15:30:52

పట్టణ ప్రాంతాల్లో ఏర్పడిన స్థానిక ప్రభుత్వాలను వరసగా గ్రామీణ స్థానిక ప్రభుత్వాలు మరియు పట్టణ స్థానిక ప్రభుత్వాలు అంటారు.



భారతదేశంలో గ్రామీణ స్థానిక ప్రభుత్వాలు "పంచాయతీరాజ్" అనే సాధారణ పేరున పిలువబడుచున్నవి. పంచాయితీ సంస్థల వ్యవస్థ అంటే పంచాయతీ చేసే సంస్థలు (ఉద్దేశపూర్వకంగా చర్చించి, నిశిత పరిశీలన) మునిసిపల్ కార్పొరేషన్, టౌన్‌షిప్పులు, ఏరియా ప్లానింగ్ కమిటీ మరియు కంటోన్మెంట్ బోర్డులు వంటి పట్టణ స్థానిక ప్రభుత్వం ఏర్పడటానికి రాజకీయ మరియు ఆర్థిక ప్రాతిపదికపై ఆధారపడి, భారతదేశంలోని పట్టణ స్థానిక ప్రభుత్వాలు వివిధ రకాలుగా వర్గీకరించబడ్డాయి. ఉదాహరణకు భారతదేశంలో పట్టణ స్థానిక ప్రభుత్వాలు మెట్రోపాలిటన్ నగరాల్లో మునిసిపల్ కార్పొరేషన్లు, చిన్న పట్టణాల్లో మునిసిపాలిటీలు, పారిశ్రామిక పట్టణాలు, టౌన్‌షిప్పులు, సైనిక స్థావరాలు గల ప్రదేశాలు కంటోన్మెంట్ బోర్డులు అను వివిధ రకాలుగా వర్గీకరించబడ్డాయి.

ఒక మిలియన్ కంటే అధిక జనాభా వున్న మెట్రోపాలిటన్ నగరాల్లో మునిసిపల్ కార్పొరేషన్లు స్థాపించబడ్డాయి. గ్రామీణ, మధ్యస్థ పట్టణాలు మరియు మెట్రోపాలిటన్ ప్రాంతాల నుండి ప్రజలు వలస వచ్చిన కారణంగా మెట్రోపాలిటన్ నగరాల్లో జనాభా సంఖ్య పెరుగుదల ఈ నగరాలను మెగా పొలిస్ నగరాలుగా చేస్తుంది.

ఒక మిలియన్ కంటే తక్కువ జనాభా ఉన్న చిన్న మరియు మధ్య తరహా నగరాలు మరియు పట్టణాల్లో మునిసిపాలిటీలు స్థాపించబడ్డాయి. మునిసిపాలిటీలు కూడా తరగతి 1, తరగతి 2గా జనాభా సంఖ్య మరియు ఆదాయ సేకరణ పరిధినిబట్టి వర్గీకరించబడ్డాయి. మునిసిపాలిటీల వర్గీకరణను సులభతరం చేయడానికి ప్రభుత్వాల ఉన్నత స్థాయిలో క్రమానుగతంగా మునిసిపాలిటీల తరగతులు సమీక్షింపబడి, దాని ఆధారంగా వర్గీకరణ నిర్ణయం చేయబడును.

టౌన్‌షిప్‌లు మరియు నోటిఫైడ్ ఏరియా కమిటీలు అభివృద్ధి చెందుతున్న పట్టణ ప్రాంతాలు. ఇచ్చట నూతన పరిశ్రమలు స్థాపించబడి, ఆ ప్రాంత ప్రజల వృత్తులు వ్యవసాయ ఉపాధి నుండి వ్యవసాయేతర ఉపాధిగా మారుచున్నవి.

సైనిక శిక్షణా శిబిరాలు గల ప్రదేశాలలో మరియు సైనిక సంబంధిత ఆయుధ తయారీ ప్రాంతములలో కంటోన్మెంట్ బోర్డులు స్థాపించబడును. స్థానిక ప్రభుత్వముల లక్ష్యం అన్ని దేశాలలో ఒకటే. ఇవి స్థానిక ప్రజల కొరకు, స్థానిక ఆదాయాన్ని ఆధారం చేసుకొని నిర్మితమైనవి.

ప్రపంచంలోని వివిధ దేశాలలో గ్రామీణ మరియు పట్టణ స్థానిక ప్రభుత్వాలు భిన్నంగా నిర్వహించబడతాయి. ఏదేమైనా స్థానిక ప్రభుత్వాల. ఆధారం మరియు సూత్రాలు దాదాపు ఒకే విధంగా ఉన్నాయి. స్థానిక ప్రజల కోసం స్థాపించబడిన స్థానిక ప్రభుత్వాలు ప్రధానంగా స్థానిక వనరుల నుండి ఆదాయం పొందుతాయి. సాధారణంగా పైస్థాయి స్థానిక సంస్థల పర్యవేక్షణ మరియు సక్రమ నిర్వహణను చూస్తుంది.

కృత్యము

ప్రజలు ప్రభుత్వానికి చెల్లించే వివిధ రకాల పన్నులను (ఆస్తి పన్ను, నీటిపన్ను, వృత్తి పన్ను) గురించి. జీతం తీసుకునే వ్యక్తి, సొంత ఫ్యాక్టరీ లేదా వ్యాపారం నడుపుతున్న వ్యక్తితో సంభాషించడం ద్వారా తెలుసుకోండి. తరగతి గదిలో మీ ఫలితాలను పంచుకోండి.

11th Std Political Science Telugu Medium Chapter 12.indd 228 03-08-2022 15:30:52

కృత్యము

సమగ్ర ప్రభుత్వాల కృషి ద్వారా బహిరంగ ప్రదేశాల్లో పరిశుభ్రత దృఢపరచబడునపుడు మాత్రమే శుభ్రతను నిర్ధారించవచ్చు.

అక్టోబర్ 2న, మన జాతిపితకు నివాళులర్పించే వేళలో పేదలకు పారిశుద్ధ్య సదుపాయాలను కల్పించాలనే అతని కలను సాకారం చేయుటకు కృషి చేస్తాము.



సంపూర్ణ పారిశుద్ధ్యం దిశగా (Towards Total Sanitation)

- 2010 నాటికి మానవ వ్యర్థాలను మానవులే తొలగించు అమానుష చర్యను నివారించెడి లక్ష్యంతో పారిశుధ్య పథకం యొక్క మార్గదర్శకాల ద్వారా తక్కువ ఖర్చుతో కూడిన ఏకీకృత మరియు పొడి మరుగుదొడ్లు ఏర్పరచుటకు రాయితీలను పెంచింది.
- జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పట్టణ పునరుద్ధరణ మిషన్ (పట్టణ పేదలకు ప్రాథమిక సేవలు మరియు ఇంటిగ్రేటెడ్ హౌసింగ్ మరియు మురికివాడల అభివృద్ధి కార్యక్రమం) పథకం ప్రకారం అన్ని మురికివాడల్లో మౌలిక వసతులు (నీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, ఆరోగ్యం, సామాజిక భద్రత, గృహవసతి) మరియు ప్రతిపాదిత రాజీవ్ ఆవాస్ యోజన ద్వారా ప్రతి ఇంటిలో నీళ్ళతో కూడిన మరుగుదొడ్లు అందుబాటు.
- మురుగు నీరు, పారిశుధ్యం మరియు పొడి వ్యర్థ పదార్థాల నిర్వహణను జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పట్టణ పునరుద్ధరణ మిషన్ క్రింద అభివృద్ధి చేయడానికి ప్రాధాన్యత ఇస్తుంది. (చిన్న మరియు మధ్య తరహా పట్టణాలకు మౌలిక సదుపాయాల కల్పన మరియు పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి పథకం)
- సంపూర్ణ పారిశుద్ధ్య విధాన పథకం ప్రభుత్వంచే ప్రకటించబడినది.

12.3 ప్రపంచవ్యాప్తంగా స్థానిక ప్రభుత్వం (Local Government around the world)

స్థానిక ప్రభుత్వాలు మానవ నాగరికత ఆవిర్భవించిన కాలం నుండి ఉనికిలో గల ప్రాచీన వ్యవస్థ. ప్రపంచంలోని అనేక దేశాల నవీన ప్రభుత్వములు స్థానిక ప్రభుత్వ నమూనాలో స్థాపించబడినవి. ప్రపంచములోని వివిధ దేశాల్లోని స్థానిక ప్రభుత్వాల గురించి ఒక ప్రాథమిక అధ్యయనం చేసినచో, స్థానిక స్థాయిలో సౌకర్యాలు మరియు సేవలను అందించడానికి పెద్ద లేదా చిన్న అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందని, స్థానిక ప్రభుత్వంలోని కొన్ని రూపాలు ఉన్నాయని ఆ అధ్యయనం మనకు తెలియజేయును.

అయితే, అవి వాటి నిర్మాణం, అధికారాలు, అధికార పరిధి మరియు ఆర్థిక వనరులు మొదలైన వాటిలో విస్తృతంగా విభేధిస్తాయి. అనేక యూరోపియన్ దేశాలలో అధికారాలు మరియు విధులను వికేంద్రీకరించడానికి ప్రభుత్వం వైపు ప్రయత్నాలు కేంద్రీకృతమై ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలలో ఆర్థిక పంపిణీ, పోలీసు వ్యవస్థ రవాణా మరియు అంతరాష్ట్ర వాణిజ్యం వ్యత్యాసాలు మున్నగు అనేక ప్రశ్నలు ఇబ్బందిని, చికాకును కల్పిస్తుంది. అయితే అభివృద్ధి చెందుతున్న దేశాలలో అధికారాలు మరియు ఆర్థిక వనరులను కేంద్రీకృతం చేయడానికి కేంద్రం లేదా సమాఖ్య ప్రభుత్వాల వైపు ఎక్కువ ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారతదేశంలో పరిపాలన మరియు ఆర్థిక అధికారాలను రాష్ట్ర మరియు స్థానిక ప్రభుత్వాలకు మరింత పంపిణీ చేయడానికి కేంద్ర ప్రభుత్వంపై నిరంతర ఒత్తిడి కలుగుతున్నది.

12.4 భారతదేశంలో స్థానిక ప్రభుత్వాల పుట్టుక మరియు అభివృద్ధి (Origin and development of Local Governments in India)

భారతదేశంలో స్థానిక ప్రభుత్వాల యొక్క మూలం మరియు అభివృద్ధి సాక్ష్యాలను క్రీస్తు

11th Std Political Science Telugu Medium Chapter 12.indd 229 03-08-2022 15:30:52

పూర్వమే కనుగొన్నారు. క్రీ.పూ. 600 నుండి క్రీ.శ. 600 మధ్యకాలం రిపబ్లిక్‌ల పెరుగుదల మరియు పతనానికి సాక్ష్యంగా నిలిచింది. ఈ కాలంలో జైన మత స్థాపకుడు మహావీరుడు, బౌద్ధమత స్థాపకుడు బుద్ధుడు ఉదయించారు. జైన మరియు బౌద్ధ సాహిత్యంలోని పరిమాణం మరియు నివాస విధానం ప్రకారం గ్రామాలు వర్గీకరించబడ్డాయి.

బుద్ధుడు మరియు మహావీరుడు స్థాపించిన మతాలకు చెందిన బోధనలు, ఆదేశాలు నిర్ణయాలు తీసుకోవడంలో అత్యంత ప్రజాస్వామ్య విధానాలను అందించాయి. కౌటిల్యుని అర్థశాస్త్ర గ్రంథం నాటి కాలంలోని గ్రామ పరిపాలన వ్యవస్థ గురించి సమగ్రమైన వివరాలను తెలియజేస్తుంది. మౌర్యుల కాలంలో గ్రామం మరియు జిల్లాలు పరిపాలనా విభాగాలుగా ఉండేవి.

దక్షిణ భారత ద్వీపకల్పంలో, స్థానిక స్వపరిపాలన సంస్థల ఉనికిని క్రీస్తుశకమునకు ముందే గుర్తించవచ్చు. చారిత్రక కాలాన్ని ప్రారంభ చోళుల కాలం, కలభ్రర్ల కాలం, తర్వాత చోళుల కాలం, విజయనగర సామ్రాజ్య ఆవిర్భావం, ముస్లిములు, మొఘలులు మరియు బ్రిటిష్ వారి కాలంగా విభజింపవచ్చు. క్రీస్తు పూర్వం నాటి ప్రారంభ చోళులు మరియు కలభ్రర్ల కాలంనాటి స్థానిక పాలన వ్యవస్థ గురించి చాలా తక్కువ ఆధారాలు అందుబాటులో ఉన్నాయి.

కానీ, పాండ్యులు (దక్షిణ భారతదేశ పాలకులు) మరియు పల్లవుల (మధ్య దక్షిణ దేశ పాలకులు) కాలంలో స్థానిక ప్రభుత్వాల ఉనికి గురించి కొంత సమాచారం ఉంది. కానీ, చోళులు (మధ్య తమిళదేశాన్ని పాలించిన పాలకులు) కాలం బాగా అభివృద్ధి చెందిన స్థానిక స్వపరిపాలనను చూసింది. తమిళనాడు రాష్ట్రం కాంచీపురం జిల్లాలోని ఉత్తిరామేరూర్ నుండి వచ్చిన ఒకటవ పరాంతక చోళునికి చెందిన (క్రీస్తుశకం 919 – క్రీస్తుశకం 922) శాసనాలు స్థానిక స్వపరిపాలన గురించి వివరముగా తెలియజేస్తున్నాయి. ప్రతి గ్రామంలో అందరు మగవారితో కూడిన సమావేశం, సాధారణ విషయాలలో స్త్రీల ప్రమేయం ఉండెను. ఈ సమావేశాలు ఊర్ మరియు మహాసభ అనే రెండు రకాలు. మూడవ రకం నగరం(పట్టణం). వాణిజ్య పట్టణాలకు (వ్యాపార కేంద్రాలు) మాత్రమే పరిమితం చేయబడింది. నాల్గవది నాడు. రెండు రకాల సంస్థలలో ఒక నాడు (గ్రామం మరియు ఇతర ప్రాంతాలు) మరియు నగరం (పట్టణ కేంద్రాలు) ప్రస్తావించబడ్డాయి.

సాధారణంగా 9వ శతాబ్దానికి ముందు కాలానికి చెందిన గ్రామ సమావేశాల పనితీరుపై తక్కువ సమాచారం ఉంది. నాడు మరియు నగరం రెండూ భూమిని నియంత్రించడం, నీటిపారుదల పనుల నిర్వహణ, దేవాలయాలు, పన్నుల వసూలు మరియు ఉపశమనం, మూలధన పనుల కోసం రుణాల సేకరణ, స్వచ్ఛంద సంస్థల నిర్వహణ గురించి ఆందోళన చెందారు. రాజు ఆదేశాలను అమలు చేయడంలో అధికారులకు సహకరించిన రెండు సంస్థలు ఊర్ మరియు మహాసభ.

మొదటి రాజరాజ చోళుడు వీరనారాయణ చతుర్వేది మంగళం మహాసభకు దేశద్రోహుల ఆస్తిని జప్తు చేయాలని ఆదేశించినట్లు కనుగొనబడినది. సర్ చార్లెస్ మెట్‌కాల్ఫ్, సర్ జార్జ్ బర్డ్ వుడ్ మరియు ఎలిఫిన్ స్టోన్ వంటి చాలా మంది చరిత్రకారులు పురాతన మరియు మధ్యయుగ దక్షిణ భారతదేశంలో స్థానిక ప్రభుత్వానికి బలమైన వ్యవస్థ ఉందని అభిప్రాయపడ్డారు. మహాసభ మరియు కుడవోలై బ్రాహ్మణ స్థావరాలకే పరిమితమయ్యాయి.

1500 నుండి 1777 వరకైన మొఘలుల కాలంలో కేంద్ర, ప్రాంతీయ సంబంధాల ప్రాథమిక సూత్రాలు రాచరిక వంశాల మార్పువలన పలు మార్పులకు గురయ్యెను. మొఘలు సామ్రాజ్య కీర్తి అత్యున్నత దశలో ఉన్నప్పుడు అది ప్రావిన్సులుగా (సుభా), ప్రావిన్సులు ఉప విభాగాలుగా (సర్కారు), సర్కార్లు యూనియన్ గ్రామాలు (పరగణాలు)గా విభజించబడింది. ప్రతి స్థాయిలో ప్రభుత్వ సంస్థ ఏర్పరచబడి, వాటి అధికారులను చక్రవర్తి నియమిస్తారు. మొఘల్ సామ్రాజ్య పరిపాలనలో గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం పాలక సంస్థలు కీలకమైన ప్రాంతాల్లో తీవ్రంగా దెబ్బతిన్నాయి. కానీ, అవి అద్భుతమైన వ్యూహాలతో దాడులను తట్టుకొని నిలబడ్డాయి.

1757లో ప్లాసీ యుద్ధం జరిగిన తరువాత, బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ బెంగాల్ పాలకుడైన నవాబ్ నుండి భూమిపై పన్ను హక్కు (దివానీ

11th Std Political Science Telugu Medium Chapter 12.indd 230 03-08-2022 15:30:52

హక్కు)లను పొందింది. ఇది భారతదేశంలో బ్రిటిష్ పాలనకు మొదటి అడుగు. బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ పాలనలో కలకత్తా, బొంబాయి మరియు మద్రాస్ మొదలగు మూడు ప్రెసిడెన్సీ పట్టణాలను మినహాయించి, ఇతర పట్టణ వాణిజ్య కేంద్రాలు పాలకుల నియంత్రణ లేదా పర్యవేక్షణలో లేవు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా పరిపాలన చాలా ముఖ్యమైన నిర్వహణ సంస్థగా, జిల్లాలోని గ్రామీణ ప్రాంతములన్నీ దాని నియంత్రణలో ఉండెను.

కలకత్తా, బొంబాయి మరియు మద్రాసులో మునిసిపల్ కార్పొరేషన్ స్థాపన కంపెనీ పాలనలో ముఖ్యమైన మైలురాళ్ళు. 1882లో వైస్రాయి లార్డ్ రిప్పన్ ఒక తీర్మానాన్ని తీసుకువచ్చాడు. తద్వారా గ్రామీణ స్థానిక బోర్డులను పర్యవేక్షించడానికి ఒక ఉప విభాగం, తహసిల్ (తాలూకా) మరియు జిల్లా బోర్డులను ఏర్పాటు చేయడానికి ఒక చిన్న యూనిట్‌ను ప్రతిపాదించారు.

లార్డ్ రిప్పన్ తీర్మానము ప్రతిపాదించిన సంస్థలు మెజారిటీ ప్రభుత్వేతర అధికారులను కలిగి ఉండాలని నొక్కి చెప్పారు. వీరందరూ శాంతియుతంగా ఓటు ద్వారా ఎన్నుకోబడాలి. నామినేషన్‌కు అనుకూలంగా జిల్లా మేజిస్ట్రేట్ (జిల్లా కలెక్టర్) పై ఆధారపడిన రెండో వంతు మెజారిటీ అధికారులతో దాదాపు 500 పాలక బోర్డులను రూపొందించారు. 1909 వరకు జిల్లా బోర్డు యొక్క ప్రధాన కార్యకలాపాలు పోలీసు, ప్రజా పనులు, విద్య మరియు గ్రామ పారిశుద్ధ్యంగా ఉండినది.

లార్డ్ రిప్పన్ ప్రవేశపెట్టిన గ్రామీణ స్థానిక ప్రభుత్వం అనేక విమర్శలను ఎదుర్కొంది. క్రీ.శ. 1907లో బ్రిటీష్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి మధ్య పరిపాలన మరియు ఆర్థిక సంబంధాలను విచారించడానికి ఒక కమిషన్‌ను నియమించింది. ప్రాదేశిక ప్రభుత్వాలు, వాటి క్రింద ఉన్న సబార్డినేట్ అధికారులు, ప్రబలంగా ఉన్న వ్యవస్థను అధికారం ద్వారా లేదా ఇతరత్రా సరళీకృతం చేయడానికి, మెరుగుపరచడానికి దీనిని అమలు చేసింది. భారత ప్రభుత్వ చట్టం, 1919న ఆమోదించడంతో, స్థానిక ప్రభుత్వాలు ప్రాంతీయ ప్రభుత్వంలో ఎన్నుకోబడిన అంశాలను ద్వంద్వ ప్రభుత్వ విధానం కింద అప్పగించాయి.

తమిళనాడులోని గ్రామీణ స్థానిక సంస్థల సంఖ్య 1926లో 1417 నుండి 1937న 6250 వరకు పెరిగింది. గ్రామీణ స్థానిక సంస్థలలో మూడంచెల వ్యవస్థ ఉన్నది. అవి: జిల్లా బోర్డు, తాలూకా బోర్డు, గ్రామ బోర్డులు. 1923 నాటికి జిల్లా మరియు తాలూకా బోర్డులలో మార్పులు వచ్చాయి. అన్ని ప్రావిన్స్‌లలో నాన్ అఫిషియల్ చైర్మన్ అధికార చైర్మన్ స్థానంలో ఉన్నారు. తమిళనాడులో, 1927వ సం॥ 545 జిల్లా బోర్డులలో జస్టిస్ పార్టీ సభ్యులు ఆధిపత్యం చెలాయించారు. 1937 నుండి 1947 వరకు గ్రామీణ స్థానిక అధికారులు జాతీయ స్వాతంత్ర్య ఉద్యమంతో సహా అనేక సవాళ్ళను ఎదుర్కొన్నారు.

1947లో స్వాతంత్ర్యం పొందిన తరువాత, భారతదేశంలో స్థానిక ప్రభుత్వాలను పునరుద్ధరించడానికి ప్రయత్నం జరిగింది. భారతదేశంలో వికేంద్రీకృత పరిపాలనా వ్యవస్థ కోసం మహాత్మాగాంధీ నినదించారు. పాలనా బాధ్యతలను గ్రామ పంచాయితీ (స్వయం సమృద్ధి గ్రామ స్వరాజ్)లకు అప్పగించారు. గాంధీజీ ఆశీర్వాదంతో శ్రీమాన్ నారాయణ స్వతంత్ర భారతదేశ గాంధేయ రాజ్యాంగం యొక్క బ్లూ ప్రింట్‌ను ప్రచురించారు. ఇక్కడ పౌరుల సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ కార్యకలాపాలను నిర్వహించడానికి పంచాయతీలే ప్రాథమిక సంస్థలు. పౌర రాజకీయ మరియు పరిపాలన పాత్రలతో పాటు, ఉత్పత్తిని నిర్వహించడం మరియు వనరులను పంపిణీ చేయడం వంటి ఆర్థిక పాత్రను పోషించడం ద్వారా గ్రామ పంచాయతీలు ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడానికి స్వయం సమృద్ధిగా మారాయి.

1949, నవంబర్ 26న స్వీకరించబడిన భారత రాజ్యాంగము (భాగము 4) లోని రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలలో భాగంగా ఆర్టికల్ 40 రాజ్యాంగంలో పొందుపరచబడింది. ఆర్టికల్ 40 ప్రకారం గ్రామ పంచాయతీలను నిర్వహించడానికి రాష్ట్రం చర్యలు తీసుకుంటుంది. వారికి స్వయం ప్రభుత్వ యూనిట్లుగా పనిచేయడానికి అవసరమైన అధికారాలు, సామర్థ్యాలు ఇవ్వాలి.

రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాల నిబంధనలకు అనుగుణంగా 1952లో ప్రతిష్ఠాత్మక "సామాజిక

11th Std Political Science Telugu Medium Chapter 12.indd 231 03-08-2022 15:30:53

అభివృద్ధి పథకం" ప్రవేశపెట్టబడినది. ప్రజాస్వామ్య మరియు సహకార సంస్థల ద్వారా గ్రామం యొక్క సామాజిక, ఆర్థిక పరివర్తనను భద్రపరచడం, సాంకేతిక సేవలు, సరఫరా మరియు క్రెడిట్ అందించటానికి ఈ కార్యక్రమం ప్రారంభించబడింది. వ్యవసాయ, పశు సంవర్ధక మరియు గ్రామీణ చేతిపనుల రంగాలకు శాస్త్రీయ మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చాలా మంది నల్లజాతీయులకు జాతీయ విస్తరణ సేవగా అందింపబడింది. 1956లో రెండవ పంచవర్ష ప్రణాళిక (1956-1961) ప్రకారం గ్రామ పంచాయితీ ఉన్నతస్థాయిలోని ప్రముఖ సంస్థలతో అనుసంధానం కావాలని, ప్రజాదరణ పొందిన సంస్థ మొత్తం పరిపాలనను చేపట్టాలని సిఫార్సు చేయబడింది. 1957లో భారత ప్రభుత్వం బల్వంత్‌రాయ్ మెహతా అధ్యక్షతన ప్రణాళిక ప్రాజెక్టులపై ఒక కమిటీని నియమించింది. మెహతా కమిటీ రెండు అంశాలను సిఫారసు చేసింది. అవి: పరిపాలన వికేంద్రీకరించబడాలి, పరిపాలనను స్థానిక సంస్థల నియంత్రణలో ఉంచాలి.

రెండవది, అభివృద్ధి కార్యకలాపాలు పూర్తి స్థాయిలో పని చేయడానికి ఎన్నుకోబడిన పంచాయితీ యూనియన్‌తో కమ్యూనిటీ అభివృద్ధి మండలి పరిపాలనా ప్రజాస్వామ్య విభాగాలుగా రూపొందించాలి. పంచాయతీ యూనియన్ అధ్యక్షులు, శాసనసభల సభ్యులు మరియు పార్లమెంటు సభ్యులతో కూడిన జిల్లా అభివృద్ధి మండలి ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది. ఈ జిల్లా అభివృద్ధి మండలికి కలెక్టర్ చైర్మన్‌గా మరియు ప్రజారోగ్యం, వ్యవసాయం, పశు వైద్యం, విద్యాశాఖ సంబంధిత అధికారులు సభ్యులుగా వ్యవహరిస్తారు. జిల్లా అభివృద్ధి మండలి ఒక సలహా సంఘం మాత్రమే. మెహతా కమిటీ యొక్క సిఫార్సులు స్వాగతించబడి పంచాయతీరాజ్ చట్టాలు అమలు చేయబడ్డాయి. 1960ల నాటికి 90 శాతం జనాభా పంచాయతీరాజ్ సంస్థల పరిధిలోనికి తీసుకురాబడింది.

1977లో భారత ప్రభుత్వం అశోక్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసి, పంచాయతీరాజ్ కార్యాచరణను బలోపేతం చేయడానికి చర్యలు సూచించింది. మునిసిపల్ అభివృద్ధి మరియు అంతిమ నియంత్రణ విధులను నిర్వర్తించే స్థానిక ప్రజాస్వామ్య ప్రభుత్వ వ్యవస్థగా పంచాయతీరాజ్ ఉద్భవించాలని ఇది సిఫార్సు చేసింది. మొదటి సిఫారసు జిల్లా పంచాయతీని నేరుగా ఎన్నుకోబడిన సంస్థగా ఏర్పాటు చేయడం. ఈ కమిటీ తాత్కాలిక ఏర్పాటుగా పంచాయితీ యూనియన్‌ను మండలి స్థాయిలో కొనసాగించాలని సిఫారసు చేసింది. స్థానిక స్వపరిపాలనకు మాత్రమే కాకుండా జిల్లా అభివృద్ధి మండలికి మధ్యవర్తిత్వ స్థాయి మద్దతుదారుగా ఇవి ఉండాలని అశోక్ మెహతా కమిటీ 1978లో తన నివేదికను సమర్పించింది. దీనికి మంచి ఆదరణ లభించింది. కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ మరియు గుజరాత్ వంటి అనేక రాష్ట్రాలు తమ పంచాయితీ చర్యలలో తగిన సవరణలను ప్రవేశపెట్టడానికి దారితీసింది.

స్థానిక స్వపరిపాలనా సంస్థలను బలోపేతం చేసే వివిధ అంశాలను పరిశీలించడానికి 1978 మరియు 1986 మధ్య సి.హెచ్. హనుమంతరావు కమిటీ, జి.వి.కె. రావు కమిటీ మరియు ఎల్.ఎమ్. సింగ్వి కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలు అశోక్ మెహతా కమిటీ నివేదికలో చిన్న మార్పులు మాత్రమే సూచించాయి. తరువాతి మైలురాయిగా 64వ, 65వ రాజ్యాంగ సవరణ బిల్లులను 1989, జూలైలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే, వీటిని రాజ్యసభలో ఆమోదించలేదు.

అనేక ప్రయత్నాల తరువాత, ఈ అంశంపై మునుపటి కసరత్తుల యొక్క ముఖ్యమైన లక్షణాలను కలుపుకొని, ప్రభుత్వం 1992లో 73వ మరియు 74వ రాజ్యాంగ సవరణ బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టింది. దీనిని 1993లో భారత పార్లమెంటు ఆమోదించింది. 73వ, 74వ రాజ్యాంగ సవరణ ద్వారా భారత రాజ్యాంగంలో చేర్చబడిన IX మరియు IX A కొత్త భాగాలు 243 నుండి 243 ZG ప్రకరణలను కలిగి ఉన్నాయి.

12.5 73వ రాజ్యాంగ సవరణ-అమలు మరియు పరిణామాలు. (పంచాయితీ రాజ్-చట్టం)

73వ రాజ్యాంగ సవరణ ప్రకారం రాజ్యాంగంలో చేర్చబడిన ప్రకరణ 243 ప్రకారం జనాభా 20 లక్షలకు మించని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు మినహా తక్కిన రాష్ట్రాలు మరియు

11th Std Political Science Telugu Medium Chapter 12.indd 232 03-08-2022 15:30:53

కేంద్రపాలిత ప్రాంతాలు మూడు అంచెల పంచాయతీ వ్యవస్థను కలిగి ఉండాలి. అంటే గ్రామం, మధ్యంతర మరియు జిల్లాస్థాయిలు. జిల్లాను రాష్ట్రంలో సాధారణ జిల్లాగా నిర్వచించినప్పటికీ, గ్రామం, మధ్యంతర స్థాయిల అధికార పరిధి చట్టంలో ప్రత్యేకంగా నిర్వచించబడలేదు.

గ్రామ పంచాయతీ యొక్క ప్రాదేశిక ప్రాంతాన్ని రాష్ట్ర గవర్నర్ బహిరంగ నోటిఫికేషన్ ద్వారా పేర్కొనవచ్చు. ఒక పంచాయతీ ఒకటి కంటే ఎక్కువ గ్రామాలను కలిగి ఉండవచ్చు. అదేవిధంగా తాలూకా లేదా మండలి అయిన ఇంటర్మీడియట్ స్థాయిని కూడా పబ్లిక్ నోటిఫికేషన్ ద్వారా గవర్నర్ పేర్కొనాలి. ఇది దిగువ మరియు మధ్యస్థాయిలో పంచాయితీని ఏర్పాటు చేయడంలో రాష్ట్రాలకు కొంత సౌలభ్యతను అందిస్తుంది.

క్రొత్తగా 11వ షెడ్యూల్ భారత రాజ్యాంగంలో చేర్చబడింది. ఇది మూడు స్థాయిలలో పంచాయతీల యొక్క తప్పనిసరి విధులు మరియు విచక్షణా విధులను అందించింది.

అ) గ్రామస్థాయిలో గ్రామ పంచాయతీ
ఆ) జిల్లా స్థాయిలో జిల్లా పంచాయితీ
ఇ) జనాభా 20 లక్షలకు మించి ఉన్న రాష్ట్రాల్లో గ్రామం మరియు జిల్లా పంచాయతీల మధ్య ఉన్న మధ్యంతర పంచాయితీ.

పంచాయతీల ప్రాదేశిక నియోజక వర్గాల నుండి ప్రత్యక్ష ఎన్నికల ద్వారా పంచాయతీలోని అన్ని సీట్లు నింపాలి. పంచాయతీ పరిధిలో ఓటరు జాబితాలో నమోదు చేసుకున్న వ్యక్తులతో కూడిన సంస్థ గ్రామసభ అని పిలువబడుతుంది. గ్రామ పంచాయతీ ఓటరు జాబితాలో పేర్లు కలిగిన వారందరూ గ్రామసభ సభ్యులు అగుదురు.

పదకొండవ షెడ్యూల్ (ప్రకరణ 243 జి.)

- వ్యవసాయ విస్తరణతో సహా వ్యవసాయం.
- భూ అభివృద్ధి, భూసంస్కరణల అమలు, భూ ఏకీకరణ మరియు నేల పరిరక్షణ.
- చిన్న నీటి పారుదల నిర్వహణ మరియు జలాశయాల అభివృద్ధి.
- పశుసంవర్ధకం, పాడి మరియు కోళ్ళ పరిశ్రమ
- మత్స్య సంపద
- సామాజిక అడవులు మరియు వ్యవసాయ వనాలు.
- చిన్న అటవీ ఉత్పత్తులు
- ఆహార తయారీ పరిశ్రమలతో సహా చిన్న తరహా పరిశ్రమలు.
- ఖాదీ, గ్రామ మరియు కుటీర పరిశ్రమలు.
- గ్రామీణ గృహ సౌకర్యం
- త్రాగునీరు
- ఇంధనం మరియు పశుగ్రాసం
- రహదారులు, కాలువలు, వంతెనలు, జలమార్గాలు మరియు ఇతర సమాచార మార్గాలు.
- విద్యుత్ పంపిణీతో సహా గ్రామీణ విద్యుదీకరణ
- సంప్రదాయేతర శక్తి వనరులు
- పేదరిక నిర్మూలన కార్యక్రమం
- ప్రాథమిక మరియు ఉన్నత విద్య పాఠశాలలు
- సాంకేతిక శిక్షణ మరియు వృత్తి విద్య
- వయోజన విద్య మరియు అనియత విద్య
- గ్రంథాలయాలు
- సాంస్కృతిక కార్యక్రమాలు
- మార్కెట్ మరియు ఉత్సవాలు
- ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు డిస్పెన్సరీలతో సహా ఆరోగ్యం మరియు పారిశుద్ధ్యం.
- కుటుంబ సంక్షేమం
- మహిళలు మరియు శిశు అభివృద్ధి
- వికలాంగులు మరియు మానసిక వికలాంగుల సంక్షేమంతో సహా సామాజిక సంక్షేమం
- బలహీన వర్గాల సంక్షేమం ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలు.
- ప్రజా పంపిణీ వ్యవస్థ
- సామాజిక ఆస్తుల నిర్వహణ

11th Std Political Science Telugu Medium Chapter 12.indd 233 03-08-2022 15:30:53

ప్రతి పంచాయతీ ఛైర్‌పర్సన్ ఒక రాష్ట్రం ఆమోదించిన చట్టం ప్రకారం ఎన్నుకోబడతారు. అటువంటి రాష్ట్ర చట్టం జిల్లా పంచాయతీలోని గ్రామం మరియు ఇంటర్మీడియట్ పంచాయతీ ఛైర్‌పర్సన్‌ల ప్రాతినిధ్యానికి, అలాగే గ్రామ స్థాయి పంచాయతీలలో కేంద్ర మరియు రాష్ట్ర శాసనసభ సభ్యులకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

అందువల్ల, కొత్త సవరణ చట్టం పార్లమెంటు సభ్యులు మరియు శాసనసభ సభ్యుల పంచాయతీ యూనియన్ కౌన్సిల్స్ మరియు జిల్లా పంచాయతీలలో పాల్గొనడానికి అందించబడింది. సవరణ చట్టం షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల కోసం మూడు శ్రేణులలో సీట్ల రిజర్వేషన్‌ను కల్పించింది. మహిళలకు మొత్తం సీట్లలో మూడింట ఒక వంతు కంటే తక్కువ కాకుండా రిజర్వేషన్ కల్పించింది. పంచాయతీల పదవీకాలం ఐదు సంవత్సరములు.

రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యే అర్హత ఉన్న ఏ వ్యక్తికైనా పంచాయితీ సభ్యునిగా ఎన్నుకోబడడానికి అర్హత ఉంటుందని చట్టం సూచిస్తున్నది. 11వ షెడ్యూల్‌లో పంచాయితీల బాధ్యతలు స్పష్టంగా నిర్దేశించబడ్డాయి. జాతీయ ఆర్థిక కమిషన్ మాదిరిగానే, రాష్ట్రాల నుండి స్థానిక ప్రభుత్వాలకు ఆర్థిక సహాయాన్ని బదిలీ చేయడానికి విధివిధానాలను సిఫార్సు చేయడానికి రాష్ట్ర ఆర్థిక కమిషన్‌ను కూడా రాజ్యాంగ సవరణ చట్టం అందించింది.

మీకు తెలుసా?

2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో సుమారు 2,50,000 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

73వ రాజ్యాంగ సవరణ ప్రకారం స్థానిక ప్రభుత్వ అధికారులను కూడా ప్రభుత్వ లేదా రాష్ట్ర అధికారులుగా పరిగణించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఫలితంగా, గణనీయమైన చట్టబద్ధతను పొందిన పంచాయతీలు ప్రభుత్వ సాధనంగా గుర్తించబడ్డాయి. గ్రామీణ ప్రజలకు అట్టడుగు ప్రజాస్వామ్యంలో పాల్గొనే నిర్మాణాన్ని సృష్టించాయి. రాష్ట్ర ఎన్నికల కమీషన్‌లు మరియు రాష్ట్ర ఆర్థిక కమిషన్ల వంటి రాజ్యాంగ సంస్థల ఏర్పాటు కూడా ఈ సంస్థలకు శాశ్వతత్వం మరియు స్థిరత్వాన్ని ఇచ్చింది. ఏది ఏమైనప్పటికీ తాగునీరు, గ్రామీణ పారిశుద్ధ్యం, నివారణ, ఆరోగ్యం మరియు ప్రాథమిక విద్య వంటి ముఖ్యమైన సేవలు వారి చట్టబద్ధమైన ముఖ్య విధులుగా అంగీకరించబడినప్పటికీ, చాలా పంచాయితీలు నిర్దేశిత పథకాల అమలు కోసం రాష్ట్ర ఏజెన్సీలుగా పరిగణించబడుతున్నాయి. కలెక్టర్ నియంత్రణలో ఉన్న జిల్లా పరిపాలన యొక్క నిర్మాణం, లక్షణం ప్రకారం ఆదేశాలను నెరవేర్చు సంస్థగా యున్నది. ఇందులో అట్టడుగు స్థాయిలో క్షితిజ సమాంతర సమన్వయం లేకపోవడం, ఆధునిక ప్రజాస్వామ్య చట్రంలో ఉంది. స్థానిక పరిపాలనను మరింత ప్రతిస్పందించే పారదర్శకంగా, పౌరులకు జవాబుదారీగా మార్చడానికి యూనియన్ మరియు రాష్ట్రాలలోనే కాకుండా జిల్లా మరియు గ్రామ స్థాయిలలో కూడా ఒక సమానమైన విభజనతో ప్రతినిధి ప్రభుత్వాన్ని కలిగి ఉండాలి.

మీకు తెలుసా?

పంచాయతీ రాజ్ (1959-2009)

స్వర్ణోత్సవ సంవత్సరం 1959 అక్టోబర్ 2న, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రాజస్థాన్‌లోని నాగౌర్‌లో పంచాయతీరాజ్ ఏర్పాటుకు పునాది వేశారు. ఇది గ్రామీణ భారత పాలన సందర్భంలో అత్యంత విప్లవాత్మక అడుగు. గ్రామీణ సమగ్ర అభివృద్ధి మరియు ప్రజల చేతుల్లో అధికారాన్ని ఉంచే నిబద్ధతతో ఆనాడు ప్రారంభమైన ప్రయాణం.

73వ రాజ్యాంగ సవరణ ప్రకారం మూడు అంచెల పంచాయితీరాజ్ వ్యవస్థ (1993)

- జిల్లా పంచాయతీ (ఎన్నుకోబడినవారు మరియు నామినేట్ అయినవారు)
- పంచాయతీ యూనియన్ కౌన్సిల్స్ (ఎన్నుకోబడ్డారు)
- గ్రామ పంచాయతీలు (ఎన్నుకోబడినవారు)
- గ్రామ సభ (గ్రామంలోని ఓటర్లు) (సలహా సంఘం)

11th Std Political Science Telugu Medium Chapter 12.indd 234 03-08-2022 15:30:53

మీకు తెలుసా?

గ్రామ సభ సమావేశాలు సంవత్సరంలో నాలుగుసార్లు జరుగుతాయి. అవి: జనవరి 26 (గణతంత్ర దినోత్సవం), మే 01 (మే దినోత్సవం), ఆగస్టు 15 (స్వతంత్ర దినోత్సవం) మరియు అక్టోబర్ 02 (గాంధీ జయంతి).

12.6. 74వ రాజ్యాంగ సవరణ అమలు మరియు ఫలితాలు (నగర పాలక బిల్లు)

74వ రాజ్యాంగ సవరణ ప్రకారం, పట్టణ ప్రాంతాలు వివిధ పట్టణాలు మరియు నగరాల పాత్ర, పరిమాణం మరియు ప్రాముఖ్యతను సూచిస్తూ వివిధ రకాల మునిసిపల్ సంస్థలను కలిగి ఉన్నాయి. మునిసిపల్ కార్పొరేషన్‌లు, మునిసిపల్ కమిటీలు, నోటిఫైడ్ ఏరియా కమిటీలు, టౌన్ ఏరియా కమిటీలు మరియు కంటోన్మెంట్ బోర్డులు మునిసిపల్ సంస్థల యొక్క సాధారణ రకాలు. మొదటి నాలుగు రకాలు రాష్ట్ర మునిసిపల్ చట్టాల ప్రకారం సృష్టించబడినప్పటికీ, కంటోన్మెంట్ బోర్డులు వాటి మూలానికి కంటోన్మెంట్స్ అని పిలువబడే 1924 కేంద్ర చట్టానికి రుణపడి ఉన్నాయి.

టౌన్ ఏరియా కమిటీ మినహా రాష్ట్రంలో చాలా రకాల పట్టణ స్థానిక సంస్థలు ఉనికిలో ఉండెను. వీటిని రద్దుచేసి మూడవ తరగతి మునిసిపల్ కమిటీలుగా మార్చారు. టౌన్ ఏరియా కమిటీలు రాష్ట్ర శాసనసభ యొక్క ప్రత్యేక చట్టం ద్వారా చిన్న పట్టణాలకు ఏర్పాటు చేసిన సెమి మునిసపల్ కమిటీలు.

74వ రాజ్యాంగ సవరణ చట్టం 1992ను ఆమోదించిన తరువాత 1993, జూన్‌లో భారత ప్రభుత్వం ఈ సవరణను తెలియజేసింది. 1992 యొక్క చట్టం ప్రారంభమైన తేదీ నుండి ఒక సంవత్సరం వరకు సమయం అందించబడింది. కేంద్ర సవరణను చేర్చడానికి రాష్ట్రాలు చట్టాలను సవరించడం, సవరణలను మార్చడం అవసరం. వివిధ రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు తమ అధికార పరిధిలోని పట్టణ స్థానిక సంస్థల పరిపాలన కోసం చట్టాలను రూపొందించాయి. ఉదాహరణకు పంజాబ్ మునిసిపల్ చట్టం, 1911 ను భర్తీ చేయడానికి పంజాబ్ మునిసిపల్ బిల్లు 1998ను పంజాబ్ ప్రభుత్వం అమలు చేసింది.

74వ రాజ్యాంగ సవరణ చట్టంలో పట్టణ పంచాయతీ లేదా నగర పంచాయతీ, మునిసిపాలిటీలు మరియు మునిసిపల్ కార్పొరేషన్లలో స్థానిక సంస్థల యొక్క మూడు అంచెల నిర్మాణం ప్రతిపాదించబడింది. 74వ రాజ్యాంగ సవరణ చట్టం క్రింద స్థాపించబడిన పై మూడు పట్టణ స్థానిక సంస్థల వివరాలను క్లుప్తంగా చర్చిద్దాము.

నగర పంచాయతీ లేదా పట్టణ పంచాయతీ

పరివర్తన ప్రాంతానికి ఒక నగర పంచాయతీ లేదా పట్టణ పంచాయతీ ఏర్పాటు చేయబడింది. అనగా గ్రామీణ ప్రాంతం నుండి పట్టణ ప్రాంతానికి పరివర్తన చెందుతున్న ప్రాంతం. అటువంటి ప్రాంతం యొక్క జనాభా 5000 లేదా అంతకంటే ఎక్కువ, 15000 కన్నా తక్కువ. పన్ను వనరుల ద్వారా వచ్చే ఆదాయం సంవత్సరానికి తలసరి మొత్తాన్ని మించిపోతుంది. దీనిని ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్దేశిస్తుంది. ప్రతి నగర పంచాయతీ శాశ్వత వారసత్వం, ఆస్తులను సంపాదించడానికి మరియు కలిగియుండటానికి లేదా పంచడానికి లేదా ఆస్తుల కోసం దావా వేయడానికి ఒక సాధారణ ముద్రను కలిగి ఉంటుంది.

ఒక పట్టణ పంచాయతీలో ఎన్నికైన సభ్యులు 9 కంటే తక్కువ లేదా 15 కంటే ఎక్కువ ఉండకూడదు. ఈ సంఖ్య రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయింపబడును. నివాస ప్రాంతం లేదా దానిలోని ఏదైనా భాగాన్ని కలిగి ఉన్న నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ సభ్యులు, మునిసిపల్ పరిపాలనలో ప్రత్యేక జ్ఞానం లేదా అనుభవం కలిగిన ఇద్దరు సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. పట్టణ పంచాయతీ సమావేశాలలో నామినేటెడ్ సభ్యులకు ఓటు హక్కు ఉండదు. పట్టణ పంచాయతీ కాలం ఐదు సంవత్సరాలు.

ప్రభుత్వం పరివర్తన ప్రాంతాన్ని (పట్టణ పంచాయతీ ప్రాంతం) వార్డులుగా పిలువబడే అనేక ప్రాదేశిక నియోజకవర్గాలుగా విభజించును. ప్రతి వార్డు ఒక సభ్యుడిని మాత్రమే ఎన్నుకుంటుంది. ప్రత్యక్ష ఎన్నికల ద్వారా నింపాల్సిన పట్టణ పంచాయతీలోని మొత్తం సీట్లలో షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలకు ఎస్సీ, ఎస్టీల జనాభాతో అదే నిష్పత్తిలో ఆ

11th Std Political Science Telugu Medium Chapter 12.indd 235 03-08-2022 15:30:53

పట్టణ పంచాయతీ ప్రాంతంలోని మొత్తం జనాభాకు తగినట్లుగా సీట్లు కేటాయించబడ్డాయి. అదనంగా ఈ ప్రాంతం యొక్క మొత్తం సీట్లలో ఎస్సీలు, ఎస్టీలకు కేటాయించిన సీట్లతోపాటు మూడింట ఒక వంతు సీట్లు మహిళలకు కేటాయించబడింది. డిప్యూటీ కమిషనర్ నిర్వహించెడి సమావేశంలో పట్టణ పంచాయతీ సభ్యులను, దాని సభ్యుల నుండి ఒక అధ్యక్షుడు మరియు ఒక ఉపాధ్యక్షుడిని సభ్యులు ఎన్నుకోవాలి. ప్రతి పట్టణ పంచాయతీ నీటి సరఫరా, పారుదల, వీధులను శుభ్రపరచడం వంటి విధులను నిర్వహిస్తుంది. ప్రతి పట్టణ పంచాయతీకి రాష్ట్ర ప్రభుత్వం ఒక కార్యనిర్వాహక అధికారిని నియమిస్తుంది.

మునిసిపల్ కౌన్సిల్ (Municipal Council)

మునిసిపల్ కౌన్సిల్ లేదా మునిసిపాలిటీ 15000 లేదా అంతకంటే ఎక్కువ, 3 లక్షల కన్నా తక్కువ జనాభా కలిగిన ఒక చిన్న పట్టణ ప్రాంతానికి ఏర్పాటు చేయబడింది. మునిసిపాలిటీ పరిధిలో ఎప్పటికప్పుడు ప్రభుత్వం నిర్ణయించిన విధివిధానాలతో సంవత్సరానికి ఎంత అనే లెక్కన పన్నులు వసూలు చేయబడును.

మునిసిపాలిటీ గ్రేడ్	జనాభా
తరగతి అ	ఒక లక్ష లేదా అంతకంటే ఎక్కువ
తరగతి ఆ	50000 నుండి ఒక లక్ష కన్నా తక్కువ
తరగతి ఇ	50 వేలు కన్నా తక్కువ

ఒక మునిసిపల్ కౌన్సిల్ లేదా మునిసిపాలిటీలో ఉదాహరణకు తరగతి-ఎ లో ఎన్నుకోబడు సభ్యుల సంఖ్య 20 మందికి తక్కువకారాదు, 50 మందికి మించకూడదు. ఇది తరగతి బిలో 15-30, తరగతి-సిలో 10-15గా ఉండును. మునిసిపల్ పరిధిలో ఉన్న నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర శాసనసభ సభ్యులు మునిసిపల్ కౌన్సిల్ యొక్క ఎక్స్-అఫీషియో సభ్యులు. ముగ్గురు కంటే ఎక్కువ మంది సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం నియమించదు. నామినేటెడ్ సభ్యులకు ఛైర్‌పర్సన్ మరియు వైస్ ఛైర్‌పర్సన్‌ల ఎన్నికలలో ఓటు హక్కు లేదు. సభ్యులు రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నుకోబడతారు.

ఎన్నికైన కౌన్సిలర్‌ల సంఖ్య ప్రకారం మొత్తం మునిసిపల్ ప్రాంతం యొక్క వార్డుల సంఖ్య 15 లేదా 30 లేదా 10గా విభజింపబడింది. మునిసిపల్ ప్రాంతానికి సంబంధించి శాసనసభ ఓటరు జాబితా సాధారణంగా ఓటర్ల జాబితాగా తీసుకోబడతాయి. ఎన్నికలలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల చిహ్నాలు, వారు గుర్తించిన లేదా స్వీకరించిన అభ్యర్థులకు మాత్రమే కేటాయించబడుతాయి.

డిప్యూటీ కమిషనర్ ఎన్నికల ఫలితాల ప్రకటన వెలువడిన 14 రోజుల లోపు ప్రమాణ స్వీకారం నిర్వహించడానికి, సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ ఎన్నికలను నిర్వహించడానికి ఎన్నికైన సభ్యుల సమావేశాన్ని జరపాలి. పట్టణ పంచాయితీల మాదిరిగా ఎస్సీ,ఎస్టీలకు మునిసిపల్ ప్రాంతంలోని మొత్తం జనాభా మరియు జనాభా నిష్పత్తి ప్రకారం సీట్లు కేటాయించబడ్డాయి. మొత్తం సీట్లలో ఎస్సీ,ఎస్టీ సీట్లతో సహా 30 శాతం సీట్లు మహిళలకు కేటాయించబడింది.

74వ సవరణ ప్రకారం ఒక మునిసిపాలిటీ యొక్క ప్రాదేశిక పరిధిలో 3 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తున్న సభ్యుడు మునిసిపాలిటీ వార్డు కమిటీ సభ్యుడిగా ఉండాలి. ప్రతి మునిసిపాలిటీకి ప్రెసిడెంట్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు వైస్ ప్రెసిడెంట్ ఉంటారు. క్లాస్-ఎ విషయంలో మరో నలుగురు సభ్యులతో కూడిన స్టాండింగ్ కమిటీలు ఏర్పడతాయి. తరగతి బి విషయంలో ఎన్నుకోబడిన సభ్యుల కాలపరిమితి రెండున్నర సంవత్సరాలు. పురపాలక సంఘ సభ్యుల పదవీకాలం 5 సంవత్సరాలు. ఎన్నికైన మునిసిపాలిటీ చట్ట నిబంధనల ప్రకారం పని చేయకపోతే రద్దు చేయబడుతుంది.

మునిసిపల్ అధ్యక్షుడు, ఆయన లేనప్పుడు ఉపాధ్యక్షుని అధ్యక్షతలో మునిసిపల్ కౌన్సిల్ కనీసం నెలకు ఒక్కసారి సమావేశమవుతుంది. పెరుగుతున్న పని భారం వలన మునిసిపల్ కౌన్సిల్ ఒక సమస్యను క్షుణ్ణంగా అధ్యయనం చేయడానికి, దాని పరిష్కారానికి సిఫార్సు చేయడానికి, దానినుండి సలహాదారులతో

11th Std Political Science Telugu Medium Chapter 12.indd 236 03-08-2022 15:30:53

కూడిన ఉప కమిటీలను ఎన్నుకుంటుంది. ఉప కమిటీలు రెండు రకాలు. అవి: చట్టబద్ధమైన కమిటీలు, చట్టబద్ధంకాని కమిటీలు. మునిసిపల్ సంస్థలు కొన్ని నిర్దిష్ట ప్రయోజనాల కోసం ప్రత్యేక ఉపకమిటీలను కూడా నియమిస్తాయి. స్టాండింగ్ కమిటీల ఎంపిక విధానమును ఈ ఎన్నికలకు కూడా అనుసరిస్తారు.

మునిసిపల్ కౌన్సిల్ రాజ్యాంగ చట్టం ప్రకారం ఒక నెలలోపు మునిసిపల్ కౌన్సిల్ తన అధ్యక్షుడిని సభ్యుల నుండి ఎన్నుకుంటుంది. ఎన్నికలు జరిగిన తరువాత మునిసిపల్ కౌన్సిల్ ఏర్పడుతుంది. అధ్యక్షుని పదవీకాలం 5 సంవత్సరాలు. మునిసిపల్ కౌన్సిల్ ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యక్షులను ఎన్నుకుంటుంది. వివిధ రాష్ట్రంలోని మునిసిపాలిటీల అధ్యక్షులు ప్రయాణభత్యంతో పాటు నెలవారీ జీతం తీసుకుంటారు. మునిసిపల్ కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షుడు నిర్వహణ బాధ్యత వహిస్తారు. అపరాధ కౌన్సిలర్‌లపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే అధికారం అతనికి ఉంది. అధ్యక్షుడు మునిసిపల్ కౌన్సిల్ యొక్క ప్రధాన ప్రతినిధి, అధికారిక కార్యక్రమాలలో ప్రభుత్వంతో సమాచారాలకు సంబంధించి ప్రాతినిధ్యం వహిస్తారు.

ప్రతి మునిసిపాలిటీలో రాష్ట్ర ప్రభుత్వం ఒక కార్యనిర్వహణ అధికారిని నియమిస్తుంది. మునిసిపాలిటీల కార్యకలాపాలను అమలు చేయడానికి, పర్యవేక్షించడానికి, మండలికి నివేదించడానికి అతను ముఖ్యమైన అధికారి. మునిసిపల్ కౌన్సిల్ మునిసిపాలిటీ పరిపాలనకు బాధ్యత వహిస్తుంది. ఇది కౌన్సిల్ సమావేశాలు, సమావేశ స్థలం మరియు సమయం, నోటీసుల అందజేత మరియు సమావేశాల నిర్వహణ బాధ్యతలను చట్ట నిబంధనల ప్రకారం నిర్వహిస్తుంది.

రాజ్యాంగం యొక్క 12వ షెడ్యూల్: మునిసిపాలిటీ యొక్క అధికారాలు మరియు బాధ్యతలు

- నగర ప్రణాళికతో కూడిన పట్టణ ప్రణాళిక
- భూ వినియోగం మరియు భవనాల నిర్మాణ నియంత్రణ.
- ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధి కోసం ప్రణాళిక
- రోడ్లు మరియు వంతెనల నిర్మాణం
- దేశీయ అవసరాలకు నీటి సరఫరా
- ప్రజారోగ్యం, పారిశుద్ధ్య సంరక్షణ మరియు ఘన వ్యర్థపదార్థాల యాజమాన్యం.
- అగ్నిమాపక సేవలు
- పట్టణ అటవీకరణ, పర్యావరణ పరిరక్షణ మరియు పర్యావరణ ఆకాంక్షలను ప్రోత్సహించడం.
- వికలాంగులు మరియు మానసిక వికలాంగులతో పాటు సమాజంలోని బలహీన వర్గాల ప్రయోజనాలను రక్షించడం.
- మురికివాడల అభివృద్ధి మరియు ఉన్నతీకరణ.
- పట్టణ పేదరిక నిర్మూలన.
- ఉద్యానవనాలు, పార్కులు, ఆట స్థలాలు వంటి పట్టణ సదుపాయాల కల్పన.
- విద్య మరియు సాంస్కృతిక అంశాల అభివృద్ధిని ప్రోత్సహించుట.
- ఖననం మరియు శ్మశాన వాటికలు, దహన సంస్కారాలు, దహన మైదానాలు మరియు విద్యుత్ శ్మశాన వాటికలను నిర్వహించుట.
- పశువులకు త్రాగునీటి గుంటలు, చెరువులు ఏర్పరచుట, జంతువధను నిషేధించుట.
- జననాలు మరియు మరణాలు నమోదుతో సహా ముఖ్యమైన గణాంకాలను సేకరించుట.
- వీధి దీపాలు, పార్కింగ్, బస్ స్టాప్‌లు మరియు ప్రజా సౌకర్యాలతో సహా ప్రజా జీవన సదుపాయాల కల్పన.
- కబేలాలు మరియు చర్మ పరిశ్రమలను క్రమబద్ధీకరించుట.

11th Std Political Science Telugu Medium Chapter 12.indd 237 03-08-2022 15:30:53

కౌన్సిలర్లు తమను పౌరులతో సన్నిహితంగా మెలగాలని, మునిసిపల్ సిబ్బందిపై ప్రజల ఫిర్యాదులను విచారించాలని, పరిపాలన అధికారి దృష్టికి తీసుకువెళ్ళాలని లేదా కౌన్సిల్ సమావేశాలలో ఈ విషయాన్ని లేవనెత్తాలని భావిస్తున్నారు. మునిసిపాలిటీల అధికారాలు మరియు బాధ్యతలు రాజ్యాంగంలోని 12వ షెడ్యూల్‌లో పొందుపరచబడ్డాయి.

74వ రాజ్యాంగ సవరణ జిల్లా మొత్తానికి ముసాయిదా అభివృద్ధి ప్రణాళికను రూపొందించడానికి జిల్లా ప్రణాళిక కమిటీ ఏర్పాటును సూచించెను. జిల్లాలోని పంచాయతీలు మరియు మునిసిపాలిటీలు తయారుచేసిన ప్రణాళికలను ఈ కమిటీ ఏకీకృతం చేస్తుంది. 1992 చట్టం ప్రకారం జిల్లా ప్రణాళిక కమిటీ కూర్పు, కమిటీ మొత్తం సభ్యులలో 4/5 వంతు కన్నా తక్కువ కాకూడదు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల జనాభా మరియు పట్టణ ప్రాంతాల జనాభా మధ్య నిష్పత్తికి అనులోమానుపాతంలో జిల్లా మునిసిపాలిటీ, పంచాయతీ సభ్యుల నుండి జిల్లా కమిటీ సభ్యులు ఎన్నుకోబడతారు.

మునిసిపాలిటీ విధులను నిర్వర్తించడానికి పన్నులు, సుంకాలు, మరియు మునిసిపాలిటీలు వసూలు చేయగల ఫీజులు వంటి విధులను నిర్వర్తించే అధికారాన్ని మునిసిపాలిటీలకు అందించారు. (ఉదాహరణకు: భూములు, భవనాలపై పన్ను; పరిశుభ్రతపై విధించే పన్ను, ప్రకటనలపై పన్ను, అగ్నిమాపక పన్ను, రోడ్లు మరియు వంతెనలపై టోల్ మొదలగునవి.) 74వ సవరణ చట్టం రాష్ట్ర ప్రభుత్వాల చట్టం ప్రారంభించిన నాటి నుండి ఒక సంవత్సరం లోపు రాష్ట్ర ఆర్థిక కమిషన్‌ను ఏర్పాటు చేయడాన్ని విధిగా చేసింది.

దీనికి సంబంధించి రాష్ట్ర ఆర్థిక కమిషన్ చేయు సిఫార్సులు:

i) పన్నులు, సుంకాలు, రుసుముల నికర ఆదాయం రాష్ట్ర ప్రభుత్వం మరియు మునిసిపాలిటీల మధ్య పంపిణీ.

ii) రాష్ట్రాలలో అన్ని స్థాయిలలోని మునిసిపాలిటీల మధ్య ఆదాయంలో వాటాను కేటాయించడం.

iii) పన్నుల నిర్ణయం, సుంకాల టోల్ మరియు కేటాయించాల్సిన ఫీజులు మునిసిపాలిటీలచే కేటాయించబడతాయి.

iv) రాష్ట్రానికి నిధులు సమకూర్చడానికి సహాయంగా నిధులు మంజూరు చేస్తుంది.

v) మునిసిపాలిటీల ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు.

అయితే, ఆచరణలో మనదేశంలోని మునిసిపాలిటీలు తమ రాష్ట్ర శాసనసభ చట్టాల ద్వారా వారికి ప్రత్యేకంగా కేటాయించినటువంటి విధులను మాత్రమే చేపడుతాయి. మునిసిపల్ విధులకు ఈ నిర్బంధ విధానం ఇకపై ఉండదు. ఇది మారిన రాజకీయ విధానం మరియు దేశ అవసరాలకు చాలా మంచిది. ప్రత్యక్షంగా లేదా ప్రత్యేక ప్రయోజన సంస్థలను సృష్టించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మరింత ఎక్కువ స్థానిక విధులను చేపట్టే ధోరణి పెరుగుతోంది.

మునిసిపల్ కార్పొరేషన్‌లు (Municipal Corporations)

మునిసిపల్ కార్పొరేషన్లు భారతదేశంలో పట్టణ స్థానిక ప్రభుత్వంలో అత్యధిక లేదా అత్యున్నత స్థానంలో ఉన్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాల్లో రాష్ట్ర శాసనసభ లేదా పార్లమెంటు చట్టాల ద్వారా పెద్ద నగరాలలో మునిసిపల్ కార్పొరేషన్లు సృష్టించబడతాయి. నగరాల యొక్క వివిధ వార్డులు జనాభా, ప్రాంతం లేదా ఆదాయాలు ఆధారంగా నిర్ణయించబడతాయి. ప్రారంభ కాలంలో మూడు మునిసిపల్ కార్పొరేషన్‌లు బొంబాయి, మద్రాసు మరియు కలకత్తా ప్రెసిడెన్సీలలో స్థాపించబడ్డాయి. మునిసిపల్ కార్పొరేషన్ పరిపాలన స్థానిక వ్యవహారాల ప్రజాస్వామ్య సూత్రంపై ఆధారపడింది. సార్వత్రిక ఎన్నికల ద్వారా జనాభా నిష్పత్తి ప్రాతిపదికన సంబంధిత నగర ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ మరియు మహిళలు కూడా సభ్యులుగా ఎన్నుకోబడతారు. సలహాశాఖ మరియు కార్యనిర్వాహక శాఖ అనెడి చట్టబద్ధమైన విభజన ద్వారా మునిసిపల్ కార్పొరేషన్ చాలా గుర్తింపు పొందింది.

11th Std Political Science Telugu Medium Chapter 12.indd 238 03-08-2022 15:30:53

కార్పొరేషన్ మండలి మరియు స్టాండింగ్ కమిటీలు సలహా విభాగం, కార్యనిర్వాహక విభాగాన్ని ఏర్పాటు చేశాయి. ఎన్నికైన ప్రతినిధులు మరియు కొద్దిమంది నామినేటెడ్ సభ్యులతో కూడిన కౌన్సిల్ శాసన అధికారాల వినియోగానికి బాధ్యత వహిస్తుంది. స్టాండింగ్ కమిటీలు కార్పొరేషన్లకు సహాయంగా పనిచేస్తాయి. మునిసిపల్ కమిషనర్ చేసిన ప్రతిపాదనలు మరియు సిఫారసులను పరిగణనలోకి తీసుకున్న తర్వాత కౌన్సిల్ ఆమోదించాల్సిన అన్ని విషయాలు స్టాండింగ్ కమిటీల ద్వారా ఆమోదించబడ్డాయి. చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాలను మునిసిపల్ కమిషనర్ అమలు చేస్తారు.

భారతదేశంలోని మునిసిపల్ కార్పొరేషన్లు సాధారణంగా బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ యొక్క నమూనాపై నిర్మించబడ్డాయి. మునిసిపల్ కార్పొరేషన్ పదవీకాలం 5 సంవత్సరములు. 74వ రాజ్యాంగ సవరణ వార్డు కమిటీలను ఏర్పరచింది. ఇది కార్పొరేషన్ యొక్క ప్రాదేశిక ప్రాంతాలలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ వార్డులను పరిగణించబడుతుంది. ఛైర్‌పర్సన్ ఒక సంవత్సరం కాలానికి మాత్రమే ఎన్నుకోబడతారు. తిరిగి ఎన్నికకు అతను అర్హుడు. నీటి సరఫరా, పైపులు మరియు మురికి నీటిని తొలగించడం, వర్షం లేదా ఇతర కారణాల వల్ల వీధుల్లో లేదా బహిరంగ ప్రదేశాల్లో పేరుకుపోయిన నీటిని తొలగించడం, ఆరోగ్య సేవలు, రోగనిరోధకత కల్పించడం, సివిల్ సేవలు, వీధి దీపాలు, మురికివాడ పరిశుభ్రత, రోడ్ల మరమ్మతు, నిర్వహణ, పార్కులు, కాలువలు మొదలైనవాటిని వార్డ్ కమిటీ పర్యవేక్షిస్తుంది.

మునిసిపల్ కార్పొరేషన్‌చే ఏర్పాటు చేయబడిన స్టాండింగ్ కమిటీలో మేయర్, సీనియర్ డిప్యూటీ మేయర్, కార్పొరేషన్ కౌన్సిలర్‌లు, ఎన్నుకొన్న ఇతర కౌన్సిలర్‌లు సభ్యులుగా ఉంటారు. స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా మేయర్ ఉండాలి. మునిసిపల్ కార్పొరేషన్ నీటి సరఫరా, మురుగునీటి సమస్యలను పరిష్కరించడానికి కమిటీలను ఏర్పాటు చేస్తుంది. ప్రతి సబ్జెక్ట్ కమిటీలో ముగ్గురు సభ్యులకు తక్కువ ఉండరాదు, అయిదుగురు సభ్యులకు మించకూడదు.

సబ్జెక్ట్ కమిటీల పదవీకాలం ఒక సంవత్సరం. మునిసిపల్ కార్పొరేషన్లకు 74వ సవరణ ద్వారా కేటాయించిన విధులను నిర్వర్తించడానికి ఆర్థిక వనరులను కేటాయించారు. మునిసిపల్ కార్పొరేషన్‌లు నిర్వహించాల్సిన 18 విధులు రాజ్యాంగంలోని పన్నెండవ షెడ్యూల్‌లో ఇవ్వబడింది. 73వ సవరణ చట్టం వలే 74వ సవరణ చట్టం ద్వారా మెట్రోపాలిటన్ ప్రణాళిక కమిటీ ఏర్పరచబడింది.

మెట్రోపాలిటన్ ప్రాంతంలోని మునిసిపాలిటీలు మరియు పంచాయతీల ఛైర్‌పర్సన్ల నుండి ఎన్నుకోబడిన 2/3 వంతు సభ్యులతో ఈ కమిటీ ఏర్పడుతుంది. ఈ సంఖ్య మునిసిపాలిటీల జనాభా మరియు పంచాయితీల జనాభా మధ్య నిష్పత్తికి అనులోమానుపాతంలో ఉంటుంది.

అన్ని మునిసిపల్ కార్పొరేషన్లకు ఒక మేయరు, డిప్యూటీ మేయరు ఉంటారు. కొన్ని రాష్ట్రాల్లో వీరు ప్రజలచే ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోబడతారు. కొన్ని రాష్ట్రాల్లో కౌన్సిలర్ల నుండి ఎంపిక చేయబడతారు. కౌన్సిల్ సమావేశాల నిర్వహణ, అధ్యక్షత, తీర్మానం, సలహాలు మరియు అభ్యంతరకర అంశాలను రికార్డుల నుండి తొలగించే బాధ్యత, అధికారం మేయర్‌కు కలదు. కార్పొరేషన్ సభ్యులను వారి దుష్ప్రవర్తనకు సమావేశం నుండి బహిష్కరించే అధికారం మేయర్‌కు ఉంది. కొన్ని అనివార్య పరిస్థితుల్లో మేయరు తన ఓటు హక్కును వినియోగించుకోవచ్చును.

మునిసిపల్ కార్పొరేషన్ యొక్క ముఖ్య కార్యనిర్వాహక అధికారి మునిసిపల్ కమిషనర్. సాధారణంగా ఐ.ఏ.ఎస్. (ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్) కేడర్‌లోని అధికారుల నుండి కమిషనర్‌ను నియమిస్తునారు. కమిషనర్ నియామకం రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించడం చాలా వివాదాస్పదమైంది. కమిషనర్ పదవీ కాలం 3 సంవత్సరాలు. దీనిని రాష్ట్ర ప్రభుత్వం పొడిగించవచ్చు. కార్పొరేషన్ చట్ట నిబంధనలను అమలు చేయు చట్టబద్ధమైన మున్సిపల్ అధికారులలో ఆయన ఒకరు.

11th Std Political Science Telugu Medium Chapter 12.indd 239 03-08-2022 15:30:53

కృత్యము

నగరాలు ఐదు క్రమమైన సవాళ్ళను ఎదుర్కొంటున్నాయి (Cities Face Five Systemic Challenges)

అ) నగరాల ప్రాదేశిక ప్రణాళిక యొక్క ఆధునిక సమకాలీన ప్రపంచమునకు తగినట్లు లేకపోవడం, ప్రజావినియోగార్థం ఏర్పాటు చేయబడు రోడ్లు, బస్‌స్టాప్‌లు మరియు ఇతర భూగర్భ వినియోగాలు వంటి పథకాల అమలులో తగిన ప్రమాణాలు లేకపోవడం.

ఆ) ఆర్థిక స్థిరత్వం, ఆర్థిక జవాబుదారీతనం పరంగా నగరాలు బలహీనమైనవి.

ఇ) సిబ్బంది సంఖ్య, నైపుణ్యాలు మరియు సిబ్బంది సామర్థ్యాలు, సంస్థ రూపకల్పన వంటివాటిలో పేలవమైన మానవ వనరుల నిర్వహణ.

ఈ) అధికారంలేని మేయర్లు మరియు నగర మండళ్ళు, మునిసిపాలిటీలు, పారాస్టాటల్ ఏజెన్సీలు మరియు రాష్ట్ర విభాగాలలో తీవ్రమైన పరిపాలన విచ్ఛిన్నం.

ఉ) పౌరుల భాగస్వామ్యం కోసం క్రమబద్ధమైన వేదికలు లేకపోవడం, నగర ఆర్థిక మరియు నిర్వాహక కార్యకలాపాలలో పారదర్శకత లేకపోవడం.

ఆధారాలు: అన్యువల్ సర్వే ఆఫ్ ఇండియాస్ సిటీ సిస్టమ్స్ (*ASICS*)

సౌజన్యం: ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్, 15.03.2018.

12.7 తమిళనాడు విషయం (The case of Tamilnadu)

తమిళనాడు రాష్ట్ర ఎన్నికల సంఘం 73వ మరియు 74వ రాజ్యాంగ సవరణల క్రింద ఏర్పాటు చేసిన స్థానిక ప్రభుత్వ స్థితిగతుల గురించి క్లుప్తముగా వివరిస్తుంది.

తమిళనాడు రాష్ట్ర ఎన్నికల సంఘం పేర్కొన్నట్లు, 73వ రాజ్యాంగ సవరణ చట్టం (గ్రామీణ స్థానిక సంస్థలు) ప్రకారం రాజ్యాంగబద్ధమైన బాధ్యతగా తమిళనాడు ప్రభుత్వం పలు ముఖ్యమైన అంశాలను పరిగణనలోనికి తీసుకుంది. (i) ఎన్నుకోబడిన గ్రామపంచాయతీపై సాధారణ పర్యవేక్షణ మరియు గ్రామ పంచాయతీల వార్షిక ప్రణాళికలకు అనుమతి ఇచ్చే అధికారం కొరకు ప్రతి పంచాయతీలో గ్రామ సభ ఏర్పాటు. (ii) మూడు అంచెల పంచాయతీల ఏర్పాటు, అనగా జిల్లా పంచాయతీలు, పంచాయితీ యూనియన్లు మరియు గ్రామ పంచాయతీలు విధిగా ఏర్పాటు చేయబడ్డాయి. (iii) ఎస్సీలు, ఎస్టీలు మరియు మహిళలు వంటి సమాజంలోని బలహీన వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు రిజర్వేషన్. (iv) రాష్ట్ర నిధుల కమిషన్ యొక్క చట్టనిబంధనలను అనుసరించి ప్రభుత్వం అందించెడి నిధులకు పన్నులు మరియు గ్రాంట్లు అసైన్‌మెంట్లు విధించే అధికారం.

74వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం, మరిన్ని విధుల భారాన్ని తగ్గించడం, పన్ను విధింపు అధికారం, ప్రభుత్వాలతో ఆదాయ భాగస్వామ్యం; ఎన్నికలను క్రమం తప్పకుండా నిర్వహించడం; ఎస్సీ ఎస్టీలకు మరియు మహిళలకు సీట్లు రిజర్వేషన్; దేశవ్యాప్తంగా ఏకరీతి పట్టణ సంస్థల కూర్పు అందించబడింది.

73వ రాజ్యాంగ సవరణకు తరువాత మునుపటి తమిళనాడు పంచాయతీల చట్టం 1958 స్థానంలో తమిళనాడు పంచాయతీ చట్టం, 1994ను భర్తీ చేసింది. తమిళనాడు పంచాయతీల చట్టం 1994ను 1996లో సవరించారు. 1996 యొక్క చట్టం పంచాయతీలకు సంబంధించినంతవరకు అభివృద్ధి అవసరాలు, జిల్లా ప్రణాళిక కమిటీ రాజ్యాంగం; రాష్ట్ర ఎన్నికల కమిషన్ యొక్క రాజ్యాంగం; రాష్ట్ర ఆర్థిక కమిషన్ యొక్క రాజ్యాంగాలకు అనుగుణంగా ఆమోదించబడింది. 1994 చట్టం ప్రకారం మొదటి ఎన్నికలలో తమిళనాడు అంతటా మూడంచెల స్థానిక ప్రభుత్వం కొరకు 1,17,000 మంది ప్రతినిధులు ఎన్నికయ్యారు.

11th Std Political Science Telugu Medium Chapter 12.indd 240 03-08-2022 15:30:53

మీకు తెలుసా?

తమిళనాడు రాష్ట్రంలో 12,620 గ్రామపంచాయతీలు, 385 పంచాయితీ యూనియన్లు, 30 జిల్లా పంచాయతీలు ఉన్నాయి.

పట్టణ స్థానిక ప్రభుత్వాలు (Urban Local Governments)

పట్టణ స్థానిక సంస్థల విషయానికొస్తే 74వ రాజ్యాంగ సవరణ చట్టం వివిధ రాష్ట్రాల్లో పట్టణ స్థానిక సంస్థలను ఏర్పాటు చేయడానికి మార్గం సుగమం చేసింది. 1996, 2001, 2006 మరియు 2011 లో తమిళనాడులోని గ్రామీణ మరియు పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగాయి.

12.8 సమకాలీన సమస్యలు (Contemporary Issues)

స్థానిక పరిపాలన రంగంలోని నిపుణులు ఎప్పటికప్పుడు లేవనెత్తిక సమస్యలు అనేకం ఉన్నాయి. నిపుణులు తీసుకువచ్చిన ప్రధాన సమస్యలు క్రింది విభాగంలో అందించబడ్డాయి. మొదట స్థానిక ప్రభుత్వాల బాధ్యతలలో గణనీయమైన విస్తరణ ఉండాలి. ఇవి గతంలో రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతలుగా ఉండినవి.

మీకు తెలుసా?

పంచాయతీ రాజ్ (1959-2009)

తమిళనాడు మునిసిపల్ చట్టాలు (నాల్గవ సవరణ) బిల్లు, 2018, తమిళనాడు పంచాయతీల (రెండవ సవరణ) బిల్లు 2018 ప్రకారం పట్టణ మరియు గ్రామీణ స్థానిక సంస్థల ప్రత్యేక పాలనాధికారుల పదవీకాలం మరో ఆరు నెలల కాలానికి పొడిగింపబడింది.

ప్రభుత్వ కొలమానాల ద్వారా వివిధ స్థానిక ప్రభుత్వాల సామర్థ్యాలను, పనితీరును మరియు పరిపాలనా విధానాల తీరును లెక్కించి, నూతన జాబితా రూపొందించుట అవసరం. రెండవది గ్రామ న్యాయస్థానాల నిర్వహణ కూడా ఒక ముఖ్యమైన విషయం. ఇక్కడ పోలీసు వ్యవస్థ రాష్ట్ర స్థాయిలో కేంద్రీకరించబడి ఉండాలి. ఇది ఆచరణాత్మకంగా ప్రభుత్వాలకు అప్పగించబడదు.

మూడవది, పట్టణ స్థానిక సంస్థలకు అనేక విధులు అప్పగించబడ్డాయి. వాటిలో చాలా వరకు రాష్ట్ర ప్రభుత్వ విభాగాలతో సంబంధం కలిగి ఉన్నాయి.

మొత్తానికి 73వ, 74వ రాజ్యాంగ సవరణ చట్టాలు స్థానిక ప్రభుత్వాల సంస్కరణలను తీసుకువచ్చాయి. సంస్కరణలకు మునుపు గ్రామీణ మరియు పట్టణ స్థానిక సంస్థలు బ్రిటీషువారు సృష్టించిన విధంగా యుండినది. సంస్కరణల ద్వారా వినూత్న మార్పులు తీసుకురాబడ్డాయి. ఇప్పటి వరకు భారతదేశంలో 18 రాష్ట్రాలు మాత్రమే తమ శాసనసభలలో ఈ సవరణలను ఆమోదించాయి. ఇది చట్ట ప్రకారం అవసరం. అదనంగా అనేక రాష్ట్ర ప్రభుత్వాలు సవరణను ఆమోదించి, అమలు చేసిన తరువాత కూడా పైన పేర్కొన్న సమస్యల కారణంగా అనేక నిబంధనలను ఆచరణ చేయలేదు. ఈ సమస్యలు పరిష్కరించలేకపోతే 73, 74 సవరణలు సూచించిన లక్ష్యాలు సాకారం కావు.

మీకు తెలుసా?

తమిళనాడులో 21 మునిసిపల్ కార్పొరేషన్‌లు, 152 మునిసిపాలిటీలు మరియు 561 పట్టణ పంచాయతీలు పట్టణ స్థానిక సంస్థలుగా ఉన్నాయి.

పదకోశము

మునిసిపల్ కార్పొరేషన్ (Municipal Corporation): మునిసిపల్ కార్పొరేషన్ అనునది స్థానిక పాలక మండలికి చట్టబద్ధమైన పదం. మునిసిపల్ కార్పొరేషన్ (లేదా) నగర కార్పొరేషన్ అనునది భారతదేశంలో ఒక స్థానిక ప్రభుత్వం. ఇది ఒక మిలియన్ కంటే ఎక్కువ జనాభా ఉన్న పట్టణ ప్రాంతాలను నిర్వహిస్తుంది.

మునిసిపాలిటీ (Municipality): మునిసిపాలిటి అనేది సాధారణంగా ఒకే పట్టణ లేదా పరిపాలనా విభాగం. ఇది కార్పొరేట్ హోదా మరియు స్వయం ప్రభుత్వం లేదా జాతీయ మరియు రాష్ట్ర చట్టాలచే ఇవ్వబడిన అధికారాలను కలిగి ఉంటుంది.

కంటోన్మెంట్ బోర్డు (Cantonment Board): కంటోన్మెంట్ బోర్డు భారతదేశంలో రక్షణ మంత్రిత్వ

11th Std Political Science Telugu Medium Chapter 12.indd 241 03-08-2022 15:30:53

శాఖ నియంత్రణలో ఉన్న సివిల్ అడ్మినిస్ట్రేషన్ విభాగము. కంటోన్మెంట్ చట్టం 2006 ప్రకారం ఈ బోర్డు అధికారిక మరియు నియామక సభ్యులతోపాటు ఎన్నుకోబడిన సభ్యులను కలిగి ఉంటుంది.

నగర పంచాయతీ (Town Panchayat): నగర పంచాయతీ అనునది సుమారు 20,000 నుండి 25,000 వరకు జనాభా నివసించే చిన్న పట్టణం. ఇది పంచాయతీరాజ్ పరిపాలనా వ్యవస్థ కింద ఏర్పడింది.

పంచాయతీరాజ్ (Panchayati Raj): 1992లో రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన భారతదేశంలోని సాధారణ స్థానిక పరిపాలన వ్యవస్థను పంచాయతీరాజ్ సూచిస్తుంది.

గ్రామ సభ (Gram Sabha): గ్రామ సభ అనేది గ్రామ స్థాయిలో పంచాయతీ పరిధిలోని ఓటరు జాబితాలో పేర్లు చేర్చబడిన వ్యక్తులతో కూడిన వ్యవస్థ.

మేయర్ (Mayor): ఒక పట్టణం లేదా నగరాన్ని పరిపాలించే సమూహానికి నాయకత్వం వహించడానికి ఎన్నుకోబడిన వ్యక్తి మేయర్.

వార్డు (Ward): వార్డు అనునది సాధారణంగా స్థానిక అధికార ప్రాంతం. ఎన్నిక ప్రాతిపదిక కోసం దీనిని ఉపయోగిస్తారు.

నగరపాలిక (Nagar Palika): భారతదేశంలో నగరపాలిక ఒక పట్టణ స్థానిక సంస్థ. ఇది లక్ష లేదా అంతకంటే ఎక్కువ జనాభా గల నగరాన్ని పరిపాలించును.

కౌన్సిలర్ (Councillor): కౌన్సిల్‌లో ఒక సభ్యుడు.

ద్వంద్వ ప్రభుత్వం (Dyarchy): రెండు స్వతంత్ర అధికార వ్యవస్థలు కలిగిన ప్రభుత్వం (ప్రత్యేకించి భారతదేశంలో 1919–35).

మూల్యాంకనము

87504

I. సరియైన జవాబును గుర్తించండి.

1. మద్రాసు (చెన్నై) మునిసిపల్ కార్పొరేషన్ ఎప్పుడు స్థాపించబడింది?

   అ) 1870 ఆ) 1882 ఇ) 1687 ఈ) 1992

2. లార్డ్ రిప్పన్ తీర్మానం ఎప్పుడు స్వీకరించబడింది?

   అ) 1992 ఆ) 1858 ఇ) 1882 ఈ) 1870

3. ద్వంద్వ ప్రభుత్వ వ్యవస్థ మొదటిసారిగా ఏ చట్టం క్రింద స్థాపించబడింది?

   అ) భారత ప్రభుత్వ చట్టం 1909 ఆ) భారత ప్రభుత్వ చట్టం 1919

   ఇ) భారత ప్రభుత్వ చట్టం 1935 ఈ) భారత ప్రభుత్వ చట్టం 1958

4. నగరపాలిక బిల్లు ఆమోదించబడిన సంవత్సరం.

   అ) 1989 ఆ) 1990 ఇ) 1991 ఈ) 1992

5. 73వ మరియు 74వ రాజ్యాంగ సవరణ చట్టాల ప్రకారం స్థానిక సంస్థలలో మహిళా సీట్ల రిజర్వేషన్ శాతం ఎంత?

   అ) 45 ఆ) 50

   ఇ) నియోజకవర్గాలలోని మహిళల జనాభా శాతానికి అనులోమానుపాతంలో ఉంటుంది ఈ) 20

11th Std Political Science Telugu Medium Chapter 12.indd 242 03-08-2022 15:30:53

6. రాష్ట్ర ఆర్థిక సంఘం యొక్క ప్రధాన బాధ్యత _____

అ) రాష్ట్ర మరియు స్థానిక సంస్థల మధ్య పన్నుల భాగస్వామ్యం గురించి రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయడం.

ఆ) ఎన్నికల సమస్యపై రాష్ట్ర గవర్నరుకు సిఫార్సు చేయడం.

ఇ) ఆర్థిక అత్యవసర పరిస్థితులకు సంబంధం ఉన్న సమస్యలపై భారత రాష్ట్రపతికి సిఫార్సు చేయడం.

ఈ) రాష్ట్రంలోని చట్టం మరియు ఆర్థిక పరిస్థితుల గురించి ముఖ్యమంత్రికి సిఫార్సు చేయడం.

7. జిల్లా ప్రణాళికా కమిటీ రూపొందింపబడిన చట్టం _____

అ) 93వ రాజ్యాంగ సవరణ చట్టం ఆ) 73వ రాజ్యాంగ సవరణ చట్టం

ఇ) 89వ రాజ్యాంగ సవరణ చట్టం ఈ) 94వ రాజ్యాంగ సవరణ చట్టం

8. జవహర్ రోజ్‌గార్ యోజన అనే కార్యక్రమం _____ కొరకు ప్రారంభింపబడింది.

అ) ఉపాధి హామీని అందించడానికి ఆ) ప్రభుత్వ రంగ బ్యాంకుల నుండి రుణం పొందడానికి

ఇ) గృహ సముదాయాలను నిర్మించడానికి ఈ) విదేశాలలో ఉపాధి పొందడానికి.

9. రాజకీయ పార్టీలకు సంబంధం లేని ఎన్నిక ఏది?

అ) మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక

ఆ) మునిసిపల్ కౌన్సిల్ ఎన్నిక

ఇ) పంచాయతీ అధ్యక్షుడు, పంచాయతీ వార్డు సభ్యుల ఎన్నిక

ఈ) జిల్లా కౌన్సిలర్ ఎన్నిక

10. భారతదేశంలో స్థానిక ప్రభుత్వ పితామహుడిగా ఎవరిని భావిస్తారు?

అ) లార్డ్ మయో ఆ) రాబర్ట్ క్లైవ్ ఇ) వారన్ హేస్టింగ్స్ ఈ) లార్డ్ రిప్పన్

11. రాష్ట్రాలలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎవరు నిర్వహిస్తారు?

అ) రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆ) భారత ఎన్నికల కమిషన్

ఇ) ప్రధాన ఎన్నికల కమిషనర్ ఈ) రాష్ట్ర ప్రభుత్వం

12. స్థానిక ప్రభుత్వానికి సంబంధించిన భారత రాజ్యాంగంలోని ప్రకరణలు ఏవి?

అ) ప్రకరణ 40, ప్రకరణ 243 నుంచి 243 O వరకు ; ప్రకరణ243P నుంచి 243 ZG వరకు

ఆ) ప్రకరణ 300, ప్రకరణ 300A

ఇ) ప్రకరణ 3A , ప్రకరణ 43A

ఈ) ప్రకరణ 31, ప్రకరణ 117 (1)

13. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయబడిన మూడు అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ _____

అ. గ్రామ పంచాయతీ – ఇంటర్మీడియట్ పంచాయతీ – జిల్లా పంచాయతీ

ఆ) పంచాయతీ యూనియన్ – జిల్లా పంచాయతీ – గ్రామ పంచాయతీ

ఇ) జిల్లా పంచాయతీ – గ్రామపంచాయతీ – ఇంటర్మీడియట్ పంచాయితీ

ఈ) గ్రామ పంచాయతీ – నగర పంచాయతీ – జిల్లా పంచాయతీ – ఇంటర్మీడియట్ పంచాయతీ

11th Std Political Science Telugu Medium Chapter 12.indd 243 03-08-2022 15:30:53

14. వాదన: 73వ సవరణ చట్టం గ్రామీణ స్థానిక సంస్థలను తీసుకువచ్చింది.

కారణం: స్థానిక ప్రభుత్వాల ద్వారా ప్రజాస్వామ్యం బలంగా వేళ్ళూనుకొన్నది.

సూచన: క్రింద ఇవ్వబడిన రెండు ప్రవచనాల్లో వాదన (వా) కారణం (కా) సరియైన దానిని గుర్తించండి.

అ) వాదన మరియు కారణం రెండూ సరైనవి మరియు వాదనకు కారణం సరైన వివరణ.

ఆ) వాదన మరియు కారణం రెండూ సరైనవి; కానీ వాదనకు కారణం సరియైన వివరణ కాదు.

ఇ) వాదన సరియైనది; కారణం సరికాదు.

ఈ) వాదన సరికాదు; కానీ కారణం సరియైనది

II. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా జవాబులు రాయండి.

1. తమిళనాడు పంచాయతీరాజ్ వ్యవస్థలో అత్యంత క్రింది స్థాయి అంగం ఏది?
2. గ్రామ సభ ఒక సంవత్సరంలో ఏయే రోజులలో సమావేశమవుతుంది?
3. మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పదవి కాలం ఎంత?
4. రాష్ట్ర ఆర్థిక సంఘం యొక్క అధికారాలను మరియు విధులను వివరించుము.
5. పంచాయతీరాజ్ సంస్థలను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసిన కమిటీ ఏమిటి?
6. గ్రామ పంచాయతీల ఆదాయ వనరులు ఏమిటి?
7. భారతదేశంలో పంచాయతీరాజ్ సంస్థల అవసరం గురించి కనీసం రెండు కారణాలు తెల్పుము.
8. తమిళనాడులో ఎన్ని మునిసిపల్ కార్పొరేషన్లు ఉన్నాయి?
9. వినోదపు పన్నును విధించి, వసూలు చేసేదెవరు?

III. క్రింది ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులు రాయండి.

1. పంచాయతీరాజ్ సంస్థల యొక్క ఏవేని మూడు ముఖ్యమైన లక్షణాలను వ్రాయండి.
2. పట్టణ ప్రాంతాన్ని నిర్వచించండి.
3. స్థానిక స్వీయ ప్రభుత్వం భావనను వివరించండి.
4. భారతదేశంలోని పెద్ద నగరాల ప్రధాన సమస్యలు ఏమిటి?
5. మహాసభ వ్యవస్థ గురించి వివరించండి.
6. స్థానిక పరిపాలనలో బ్రిటిష్‌వారు తీసుకువచ్చిన మార్పులు ఏమిటి?

IV క్రింది ప్రశ్నలకు వివరంగా జవాబులు రాయండి.

1. భారతదేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను వివరించండి.
2. మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ యొక్క విధులు మరియు అధికారాలను వివరించండి.
3. 73వ మరియు 74వ రాజ్యాంగ సవరణలను ఆమోదించిన తర్వాత భారతదేశంలో స్థానిక ప్రభుత్వ అభివృద్ధి గురించి వివరించండి.
4. భారతదేశంలో స్థానిక స్వపరిపాలన యొక్క మూలాన్ని కనుగొనండి.

11th Std Political Science Telugu Medium Chapter 12.indd 244 03-08-2022 15:30:53

పరిశీలనా గ్రంథాలు

1. Basu, Durga Das., 2013. Introduction to the constitution of India.
2. Pardeep Sachdeva. 2011. Local Government in India. Delhi: Pearson.
3. Burton Stein. 1994. Peasant State and society in medieval south India. Oxford and New York : Oxford University Press.
4. Nirvikar Singh . 1997. Issues in local government in India. Department of Economics, University of California.
5. TamilNadu social development Report 2000.



అంతర్జాల కృత్యము

స్థానిక ప్రభుత్వము

తమిళనాడులోని గ్రామ పంచాయతీలను గురించి తెలుసుకుందాం.



సోపానాలు:

1) URL లేదా QR సంకేతం ద్వారా 'విలేజ్ మ్యాప్స్' పేజీని అంతర్జాలంలో దర్శించి, అందులోని జిల్లాల పేర్లు, ఆయా జిల్లాల్లో ఉన్న గ్రామాల సంఖ్యను తెలుసుకోవచ్చు.

2) ఏదేని ఒక "district" పేరుపై క్లిక్ చేసి (ఉదా॥ కడలూరు), ఆ జిల్లాలోని ఉప జిల్లాలు, గ్రామాలను గురించి తెలుసుకోవచ్చు. కుడివైపు "Map" పై క్లిక్ చేసి, సంబంధిత ఉపగ్రహ చిత్రాలను చూడవచ్చును.

3) ఏదేని ఒక 'సబ్–డిస్ట్రిక్ట్'పై (ఉదా॥ విరుదాచలం) క్లిక్ చేసి, ఆ ఉప జిల్లాలోని గ్రామాల వివరాలను, "Sub-District" క్లిక్ చేయడం ద్వారా వాటి ఉపగ్రహ చిత్రాలను చూడవచ్చును.

4) ఏదేని ఒక 'విలేజ్'పై (ఉదా॥ నల్లూరు) క్లిక్ చేసి, ఆ గ్రామం యొక్క (ఉపగ్రహ) చిత్రాలను చూడవచ్చును.

డౌన్‌లోడ్ లింక్

* చిత్రాలు సూచనకు మాత్రమే.
* బ్రౌజర్‌కు అవసరమైన సందర్భంలో పేజీ కొరకు ఫ్లాష్ ప్లేయర్ లేదా జావా స్క్రిప్టును అనుమతించుము.

URL: http://villagemap.in/tamil-nadu.html

VJRP2

11th Std Political Science Telugu Medium Chapter 12.indd 245 03-08-2022 15:30:54

అధ్యాయము 13

సామాజిక న్యాయం (Social Justice)



అభ్యసన లక్ష్యాలు

సామాజిక న్యాయ అధ్యాయం క్రింది విషయాలపై అంతర్‌దృష్టిని అందిస్తుంది.

- సామాజిక న్యాయపు భావన యొక్క వివిధ కోణములు
- సామాజిక న్యాయం యొక్క ప్రాముఖ్యత.
- విభాగన్యాయం యొక్క అర్థం, ప్రాముఖ్యత మరియు సామాజిక సోపాన క్రమం యొక్క ప్రభావం
- నిజాయితీయైన, న్యాయమైన సమాజంపై జాన్ రావల్ దృక్పథం.
- తమిళనాడులోని సామాజిక న్యాయ ఉద్యమాలు.
- సానుకూల వివక్ష యొక్క భావన/రాజకీయ సూత్రం.
- కుల వివక్ష మరియు దాని పరిణామాలు.
- సమతుల్య సమాజం.
- రిజర్వేషన్ విధానం మరియు దాని అవసరం.
- సామాజిక అభివృద్ధిలో ప్రభుత్వ పాత్ర.
- అభ్యున్నతి హక్కులు మరియు ప్రభావం.

13. 1 సామాజిక న్యాయం అంటే ఏమిటి?

సమాజం వలన ఏర్పరచబడిన ప్రతికూల విలువలు ప్రజలలో అసమానతకు మరియు చీలికకు కారణమవుతాయి. సాంఘిక శక్తి అనేది ఆధిపత్య దృగ్విషయం. ఇది వ్యక్తిత్వ పోటీని తగ్గించడానికి మరియు విషయాల యొక్క సంపూర్ణ నియంత్రణకు దారితీస్తుంది. ఇది సామాజిక గుర్తింపును కాపాడటానికి, ఆధిపత్య సమాజాలు అధికారమును చేజిక్కించుకొనుటకు ప్రయత్నిస్తాయి. బహుముఖ సమాజంలోని వివిధ వర్గాలలో ఒక నిర్ధిష్ట సమూహం యొక్క ఆధిపత్యం అన్యాయంగా పరిగణించబడుతుంది. ఆధిపత్య సమూహాలు జాతి, కుల, మత, భాష మరియు సాంస్కృతిక భావాలను సక్రియం చేస్తాయి.



ఈ ఆధిపత్యం వివిధ సమూహాల మధ్య శాశ్వత శత్రుత్వంతో మతమును, సమాన సమాజాన్ని స్థాపించడానికి, ప్రతిస్పందించడానికిగాను బలహీన వర్గాలు చేపట్టిన పోరాటాన్ని సామాజిక న్యాయం అంటారు.

సామాజిక సోపానక్రమం యొక్క నేపథ్యం



పురాతన భారతీయ సంస్కృతి వర్ణాశ్రమ సామాజిక ధర్మంతో ఉద్భవించింది. ఇది సోపానక్రమం యొక్క వేగాన్ని పెంచినది. ఇది ఎగువ మరియు దిగువ వ్యవస్థలను ఏర్పరచినది. ఈ వర్ణ వ్యవస్థను చతుర వర్ణవ్యవస్థ అని కూడా పిలుస్తారు. దీని ద్వారా ప్రజలు **బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య మరియు శూద్రులుగా** విభజించబడ్డారు.

ఈ వర్ణ వర్గీకరణకు మించిన విభాగాలు షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలు. వలసరాజ్యాల కాలంలో ఈ అణగారిన వర్గాలు అంటరానితనానికి గురైన పంచమాలుగా వర్గీకరించబడ్డాయి. పుట్టుక ప్రాతిపదికన జరిగిన ఈ విభజన నాగరికత యొక్క వివిధ దశలలో బోధించబడి, సాంఘీకరించబడింది. దీని నుండి సమాజంలో అసమానతలు తలెత్తాయి.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4)

ఆర్టికల్ 29 (2) సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలు లేదా ఎస్సీ/ఎస్టీ ప్రజలకు ప్రత్యేక విధాన నిర్ణయాలు తీసుకోవడంలో అడ్డంకిగా ఉండకపోవచ్చు.

11th Std Political Science Telugu Medium Chapter 13.indd 246 01-02-2023 10:02:01

భారత రాజ్యాంగ చట్టం 1949 ఆర్టికల్ 16 (4)

తగినంత ప్రాతినిధ్యం పొందని వెనుకబడిన వర్గాల రిజర్వేషన్లు మరియు నియామకాన్ని ఇది నిరోధించదు. భారతదేశం వైవిధ్యభరితమైన భౌగోళిక వాతావరణంతో కూడిన ఉష్ణమండల ఉపఖండం. ప్రజలు వేర్వేరు భాషలు మాట్లాడుతారు. ప్రత్యేకమైన వంశపారంపర్య విలువలను అనుసరిస్తారు. ఈ కారకాలు ఉన్నప్పటికీ వర్ణ వ్యవస్థ కారణంగా అసమానత్వం ఉంది. అణగారిన వర్గాల సామాజిక, ఆర్థిక పరిస్థితులను అభివృద్ధి చేయుటకు, భారత రాజ్యాంగంలో ఆదర్శవంతమైన మార్గనిర్దేశకాలు ఉన్నవి.

భారత రాజ్యాంగం ప్రకారం, తక్కువ సాంకేతిక అభివృద్ధి లేదా తగినంత సహజ వనరులను కలిగి యుండని రాష్ట్రాలు సంపూర్ణ అభివృద్ధికి వారి స్వతంత్ర ప్రత్యేక విధానాలను తయారు చేయవచ్చు. ప్రస్తుతం వున్న రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా, అణగారిన మరియు నిరుపేద వర్గాలకు అన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక చట్టాలు మరియు అధికారాలు అందించబడ్డాయి.

సమగ్ర అభివృద్ధి మరియు స్వయంసమృద్ధి గల సామాజిక అభివృద్ధి వంటి ఆలోచనలు సామాజిక న్యాయం మరియు అణగారిన వర్గాలకుగాను ఏర్పాటుచేయబడిన ప్రత్యేక విధానాలపై గొప్ప ప్రభావం చూపినవి. తద్వారా, బహుముఖ సామాజిక అమరిక బలోపేతం అవుతుంది. అటువంటి సమాజంలో మతం, జాతి మరియు ఇతర వివిధ సమూహాలు వారి సామాజిక గుర్తింపుతో సహనంతో మరియు భాగస్వామ్యశక్తితో జీవించగలవు.

యూరోపియన్ సమాజంలో ఏర్పడిన చీలికకు ఆర్థిక పరిస్థితి మరియు హోదా ఒక కారణం. భారతదేశంలో ఈ విభాగం ఋగ్వేదంలో పురుష స్వక్త మరియు ముఖ్యంగా నాలుగు వర్ణ వ్యవస్థల ఆధారంగా ఉంది. ఈ వర్ణ వ్యవస్థ ప్రజలను తమ హక్కులు మరియు విలువలను ఉపయోగించకుండా నిరోధిస్తుంది. ఈ విషయంలో భారత రాజ్యాంగం తన పర్యవేక్షక యంత్రాంగాన్ని అమలు చేస్తుంది మరియు అతి పెద్ద ప్రజాస్వామ్యం యొక్క నినాదం అయిన విస్తరిత న్యాయమును అమలు చేస్తుంది. ఈ న్యాయం వర్ణ వ్యవస్థను తొలగించుటకు మరియు భారతదేశంలో సమాన సమాజాన్ని స్థాపించడానికి ఉద్దేశించబడింది. భారతీయ రాజ్యాంగంలోని ప్రజాస్వామ్య విలువలు సామాజిక, ఆర్థిక రంగాలలో తమను తాము అభివృద్ధి చేసుకోవడానికి ప్రజలందరికీ సమానంగా ఇవ్వబడినవి. ఈ రాజ్యాంగ నిబంధనలకు కట్టుబడి ఉండటం సామాజిక అభివృద్ధికి దారితీసినది. సామాజిక స్వేచ్ఛకు, న్యాయానికి చోటు ఇస్తుంది. తద్వారా భారతదేశంలోని శక్తివంతమైన సామాజిక న్యాయం జాతీయ సమైక్యతను రక్షిస్తుంది. దీని నుండి విస్తరిత న్యాయము మరియు ప్రజాస్వామ్య విలువలు ఏకీకృతం చేయబడతాయి.

కుల, మతం మరియు భాషా మైనారిటీలకైన UN ప్రకటన-డిసెంబరు 18, 1992

ప్రకటనలోని ముఖ్యాంశాలు:

1. మైనారిటీలందరికీ ఎటువంటి వివక్ష మరియు జోక్యంలేని సమాన హక్కులు కలవు. వీరికి తమ సాంస్కృతిక ఆచారాలను అనుసరించుటకు, మతమును అనుసరించుటకు, తమ మతాన్ని ప్రచారం చేయుటకు మరియు వారి భాషను ఉపయోగించుకోడానికి సమాన హక్కు ఉంది.
2. అన్ని మైనారిటీలకు తన సొంత మత సంస్థను ఏర్పరచుకోవడానికి, దానిని నిర్వహించడానికి హక్కులు కలవు.
3. మైనారిటీలకు వారి చరిత్ర, వారసత్వం, భాష మరియు ఇతర సాంస్కృతిక విలువలకు సంబంధించిన జ్ఞానాన్ని ఉన్నతీకరణ చేసే హక్కు ఉండాలి. తమ మొత్తం సమాజం గురించి తెలుసుకోవడానికి వారికి అవకాశం కల్పించాలి.
4. ఈ ప్రకటన ప్రస్తుత హక్కుల ప్రకటనలో నిర్దేశించిన ప్రాథమిక స్వేచ్ఛను ప్రభావితం చేయదు.

11th Std Political Science Telugu Medium Chapter 13.indd 247 01-02-2023 10:02:01

13.2 సామాజిక న్యాయం కోసం సమానత్వం అవసరం

ప్రజలు సమానత్వాన్ని ఒక ముఖ్యమైన దృగ్విషయంగా అంగీకరిస్తారు. కానీ ఇప్పటికి అసమానత మరియు వివక్షత పంపిణీ కారకాలుగా ఉన్నాయి. అవకాశాలు, సౌకర్యం మరియు పని వాతావరణం దాదాపు అన్ని రంగాలలో అసమానత ఉంటుంది. ఈ రకమైన అసమానతలు మరియు వివక్షలు మన జీవితంలో శాశ్వతమైనవి మరియు అనివార్యమైనివి. అవునా? మన దేశ అభివృద్ధికి కృషి చేయడానికి అవకాశాలు లభించని ప్రజల కోసం మనం ఏమి చేయబోతున్నాం? ఈ రకమైన అసమానతలకు సాంస్కృతిక విలువలు ఎంతవరకు కారణమవుతాయి?

ఇది భారతదేశంలోనే కాదు ప్రపంచ స్థాయిలో కూడా జరుగుతోంది. ఇది ప్రజల మనస్సులలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కారణంగా సామాజిక సమానత్వం సాంఘీక–రాజకీయ సూత్రాలలో ప్రాథమిక స్థానం పొందినది. సమానత్వం ఒక సూత్రంగా ఏమి సూచిస్తుంది? సమాన సమాజం అంటే ఏమిటి? సమానత్వానికి మనము ఎలా భరోసా ఇస్తాము? ఆ హామీతో మనం ఏమి సాధించబోతున్నాం? మన ఆదాయంతో మాత్రమే అసమానతను పరిష్కరించడానికి ప్రయత్నిస్తామా? ఏ విధమైన సమానత్వాన్ని మనం ఏర్పరచాలి? ఎవరికి మనం సమానత్వాన్ని అందించాలి?

ప్రత్యేక అధికారాల అవసరం

మనము న్యాయం కోసం పోరాడుతాం. మనము కారణాలను అర్థం చేసుకోవాలి. ఒక సమాజంలో సంపూర్ణ అన్యాయమైన సామాజిక గుర్తింపుతో పాటు అవకాశం నిరాకరించబడితే, ఇది ప్రజలలో అసమానతను సృష్టిస్తుంది. కుల, లింగ, మత, ఇతర తేడాలతో సంబంధంలేకుండా, వ్యక్తిగత జీవితంలో వారి ప్రతిభను మరియు సామర్థ్యాలను నిరూపించుకోవడానికి ప్రజలకు తగిన అవకాశాలను కల్పించాలి. సామాజిక, రాజకీయ సిద్ధాంతాలలో మరియు సామాజిక, సాంస్కృతిక అంశాల మధ్య ఉన్న వ్యక్తిగత వ్యత్యాసం ఒక ముఖ్యమైన అంశంగా పరిగణించబడుతుంది. వ్యక్తులు వారి విజయాలు మరియు ప్రతిభ ఆధారంగా గౌరవం మరియు ఖ్యాతిని పొందాలి. ఇది సామాజిక గుర్తింపుల ఆధారంగా ఉండకూడదు. సమాజంలో ప్రబలంగా ఉన్న అసమానతలు మరియు వివక్షతలేని పద్ధతులు కృత్రిమమైనవి, వాటిని పక్షపాతాలు అంటారు.

13.3 విస్తరిత న్యాయము

సమాజంలోని వ్యక్తులకు వనరుల పంపిణీని సులభతరం చేయడానికి ప్రభుత్వాలు చట్టాలను చేయును. చట్టాలు, వనరుల సమాన పంపిణీకి మార్గం సుగమం చేస్తాయి. చట్టాన్ని అమలు చేసే వ్యవస్థలు పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాల్సి ఉంటుంది.



సాంఘిక, సాంస్కృతిక అసమానతలు ఎక్కువగా ఉన్న మనలాంటి దేశంలో, న్యాయమైన పంపిణీ కోసం ఏర్పాటు చేయబడిన ఒక చట్టం, స్వయం చాలకంగా వనరుల పంపిణీని నిర్ధారించలేదు. న్యాయం స్థాపించడానికి ప్రభుత్వం ఒక స్థాయి సంఘాన్ని నిర్ధారించాలి. మరోమాటలో చెప్పాలంటే చట్టం మనలను ఒకచోట చేర్చే ముందు, ప్రజల జీవన పరిస్థితులు మరియు ఉద్దేశాలను కొనసాగించడానికి తగిన పరిస్థితులు కల్పించాలి. ఈ లక్ష్యాలతో ఏర్పాటు చేయబడు ప్రయత్నమును ప్రతి వ్యక్తి తన లక్ష్యాల జీవితాన్ని కొనసాగించడానికి అవసరమైన షరతుగా చూడాలి. మన రాజ్యాంగం అంటరానితనం మరియు ఇతర కుల ఆధారిత వివక్షత పద్ధతులను రద్దు చేసినందున, రాష్ట్రం మరియు శాసనసభ రెండూ అటువంటి వివిక్ష రహిత పరిస్థితిని సృష్టించేలా చూడాలి. అందువల్ల మన రాజ్యాంగాన్ని రక్షించడం పేరిట ప్రమాణం చేసే ప్రభుత్వానికి మన రాజ్యాంగం యొక్క అత్యుత్తమ వాగ్దానాల్లో ఒకదాన్ని

11th Std Political Science Telugu Medium Chapter 13.indd 248 01-02-2023 10:02:02

భరోసా ఇవ్వవలసిన బాధ్యత ఉంది. అందువల్ల దాని పౌరులకు ప్రత్యేకించి చారిత్రాత్మకంగా ప్రాథమిక హక్కులు తిరస్కరించబడిన వారికి ఒక స్థాయిని సృష్టించడం, ప్రభుత్వపు చట్టపరమైన, రాజ్యాంగబద్ధమైన మరియు నైతికమైన బాధ్యత.

ఈ స్థాయి లేదా మనచే 'సమాన అవకాశంగా' ప్రాచుర్యం పొందిన వాటిని స్వచ్ఛంద సంస్థగా లేదా ప్రభుత్వ దాతృత్వ సంజ్ఞగా పరిగణించకూడదు. న్యాయం జరిగేలా ప్రజలపట్ల భిన్నంగా వ్యవహరించడం ప్రభుత్వపు ధర్మం. మరీ ముఖ్యంగా ఇది వెనుకబడిన ప్రజలకు చట్టపరమైన మరియు రాజ్యాంగ పరిష్కారాన్ని కోరడానికిగాను రాజ్యాంగంలో పొందుపరచబడిన ప్రాథమిక హక్కు. అదేవిధంగా వెనుకబడిన వర్గాలకు విద్య మరియు ఉపాధి అవకాశాలలో మాత్రమే సమాన అవకాశాన్ని సృష్టించడాన్ని ముఖ్య ఉద్దేశంగా ఉన్నది. మన దైనందిన జీవితంలోని అనేక రంగాలలో ఒక స్థాయిని ఆనందించడానికి అణగారిన విభాగాల నుండి వాస్తవంగా డిమాండ్ లేదు.

సమాన అవకాశాన్ని అందించే లక్ష్యం ఏమిటో ఇది స్పష్టంగా తెలియజేస్తుంది. ఆధునిక విద్య అత్యంత ముఖ్యమైనదిగా మారినప్పుడు వనరులు మరియు ప్రభుత్వరంగ ఉపాధి జీవనోపాధికి ప్రధాన వనరులుగా మిగిలిపోయినవి. స్థాయి లేదా సమాన అవకాశం అనే భావన సమర్థించబడినది. తరువాత ఈ ఆలోచన మన రాజ్యంగంలో అంతర్భాగమైంది.

ఈ విషయంలో అనేక అభిప్రాయాలు ఉన్నాయి. మనము వనరుల పంపిణీ మరియు సమాన అవకాశాలను ఎలా ధృవీకరించాలి? విద్య మరియు ఉద్యోగాలలో సమానమైన అవకాశం/న్యాయమైన ప్రాప్తతను అందరికీ ముఖ్యంగా వెనుకబడిన సమూహాలకు ఎలా నిర్ధారించాలి? సమాజంలో, ఉన్నత స్థాయి అని పిలువబడే చాలా మంది ప్రజలు వివక్షతకు వ్యతిరేకంగా సమర్థవంతంగా న్యాయ విస్తరణను చేయడాన్ని నిర్ధారించడానికిగాను ప్రజలపట్ల భిన్నంగా వ్యవహరించడం గురించి ఆలోచిస్తారు. ఈ అభిప్రాయం నెమ్మదిగా స్థిరమైన ఆలోచనను ప్రేరేపిస్తుంది. ఈ ఆలోచన కొన్ని సమయాల్లో హింసకు కూడా దారి తీస్తుంది. సమాన అవకాశాల ప్రణాళికలో భాగంగా అణగారిన మరియు నిరుపేద వర్గాల ప్రజలకు సీట్లు కేటాయించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నందున ఉన్నత వర్గాలలో విద్య, ఉపాధి అవకాశాలను కోల్పోయే భయం క్రమంగా పెరుగుతోంది.

'యోగ్యత' అనే ఆలోచన మన దేశంలోని ఉన్నత వర్గాల ఆదరణ పొందినది. నిరుపేదలకు సీట్లు కేటాయించే ప్రయత్నం, మన విద్యా వ్యవస్థ యొక్క యోగ్యతా ఆధారిత వ్యవస్థను తీవ్రంగా దెబ్బ తీస్తుందని వీరు వాదించారు. ఇది అభ్యర్థుల వృత్తిపరమైన సామర్థ్యాలను ప్రభావితం చేస్తుంది. రాజకీయ సిద్ధాంతపు విద్యార్థులుగా, న్యాయాన్ని అర్థం చేసుకోవడానికి అన్వేషణలో ఉన్న సమస్యలను మనం ఉద్రేకపూర్వకంగా పరిశీలించగలగాలి. అణగారిన, నిరుపేద ప్రజలకు సహాయం చేయడానికి కొంత జోక్యం అవసరమని మీరు మొదట అంగీకరిస్తున్నారా? మనము స్వతంత్ర మరియు గణతంత్రము దేశం అయిన తరువాత కూడా ఉన్నత విభాగం, విద్య మరియు ఉపాధి అవకాశాలతో సహా అన్ని వనరులను తమ వద్దే ఉంచుకుంటే ఫలితం ఏమిటి? మనము అంతా కలిసియున్న దేశాన్ని ఎంచుకొనవలెనా? లేదా ప్రత్యేకమైన జన సమూహాన్ని ఎంచుకోవాలా? మనము చివరకు ఎలాంటి సామాజిక న్యాయం అనుసరించవలెను?

చర్చ



- ప్రైవేటు రంగం మరియు క్రీడా రంగంలో స్థాయి ఏర్పాటుకు ప్రజలు ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తారా?
- సాయుధ దళాలలో మరియు ప్రైవేటు రంగంలోఎవరైనా ప్రభుత్వం నుండి ఇలాంటి జోక్యాన్ని కోరుకుంటారా?
- మన నేర దండనల విధానంలో ప్రజలపట్ల భిన్నవైఖరి కనబరచాలని ఎవరైనా కోరుతున్నారా?

11th Std Political Science Telugu Medium Chapter 13.indd 249 01-02-2023 10:02:02

13.4 విస్తరిత న్యాయం మరియు ప్రతీకార న్యాయం

న్యాయం అనే భావనను అధ్యయనం చేసేటప్పుడు సమాజంలోని అన్ని వర్గాలకు వనరులు ఎలా పంపిణీ చేయవలెనను విషయం అర్థమగును. ఈ విషయాన్ని మరింత స్పష్టంగా అర్థం చేసుకోవడానికి దీనిలోని సమస్యలను మరియు కొన్ని ముఖ్యమైన దృక్పథాలను తెలుసుకోవాలి. వనరుల సమానత్వం, సాధారణ యాజమాన్య సిద్ధాంతాలు మరియు అర్హత మొదలగునవి న్యాయం గురించి చర్చించేటప్పుడు తరచుగా సూచించబడతాయి.

అ) వనరుల సమానత్వం

ఈ దృక్పథం వనరుల పంపిణీని న్యాయంగా నిర్వహించాలంటుంది. అంటే ప్రతి వ్యక్తికి సమానమైన మరియు సమర్థవంతమైన వనరులు ఉంటే అది న్యాయం. అప్పగించిన పనికి ప్రతి ఒక్కరు ఒకే మొత్తంలో వేతనం లేదా బహుమతిని పొందితే, అది న్యాయంగా పరిగణించబడును.

ఆ) సాధారణ యాజమాన్య సిద్ధాంతాలు

ఈ సిద్ధాంతాలు ద్వారా ప్రారంభదశలో ప్రతి వ్యక్తికి ఒకే మొత్తంలో భూమి లేదా ఇతర విలువైన వనరులను పొంది ఉండాలని తెలుపును. వ్యక్తిగత ప్రాధాన్యతలు మరియు సామర్థ్యాల పరంగా పెద్ద తేడాలులేవని దీని అర్థం. వ్యక్తులు సమాన స్థాయిలో సామర్థ్యాలను కలిగి ఉంటారు.

ఇ) అర్హత సిద్ధాంతం

భూమి లేదా పంపిణీ చేయబడిన ఇతర వనరులు చారిత్రాత్మకంగా సమర్థించబడవలెనని విస్తరిత న్యాయము నిర్వచిస్తుంది. భూమి లేదా ఇతర వనరుల యాజమాన్యాన్ని కలిగియుండని వ్యక్తులు తమ మధ్య స్వచ్ఛంద బదిలీ ద్వారా దీనిని సముచితం చేయవచ్చును. వారి బదిలీ ఖచ్చితంగా మరియు స్వచ్ఛందంగా ఉండాలి.

సంక్షిప్త వివరణ నుండి స్పష్టంగా కనిపించే ఈ దృక్పథాలన్నీ వనరులు మరియు మానవ సామర్థ్యంపై దృష్టి పెడతాయి. వనరుల ఉదాహరణకు భూ విజ్ఞానం మరియు మానవ సామర్థ్యం కూడా కొన్ని సిద్ధాంతకర్తల సిద్ధాంతాలలో కీలక పాత్ర పోషించును. సమాజంలో న్యాయం వర్ధిల్లవలెననినచో, ప్రతీకారం కంటే విస్తరిత న్యాయము ద్వారా మాత్రమే సాధ్యమవుతుందనే గొప్ప ఏకాభిప్రాయం ఉంది. ప్రతీకార న్యాయాన్ని ఎలా నిర్వచించెదము?

ఈ) ప్రతీకారం న్యాయం

ప్రతీకార న్యాయం అనే భావనను కొన్ని సూత్రాలను అనుసరించడం ద్వారా అర్థం చేసుకోవచ్చు.

i) తప్పిదమైన కార్యకలాపాలను చేసినవారు మరియు తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారు, వారి నేరానికి తగినవిధంగా కఠినమైన శిక్షలకు అర్హులు.

ii) చట్టప్రకారం దండించు అధికారం గలిగిన ఒకరిచే దోషికి అతని నేరమునకు తగిన శిక్షను ఇచ్చుటయే నైతికంగా సరియైనది.

iii) ఇది అమాయకులను ఉద్దేశపూర్వకంగా శిక్షించడాన్ని ప్రోత్సహించదు. తప్పు చేసిన వారికి పెద్దఎత్తున శిక్షలు విధించడాన్ని కూడా ఇది ఖండించును.

కొంతకాలం ఈ సిద్ధాంతము న్యాయం మరియు దండన సిద్ధాంతాన్ని ఏర్పరచడంలో కీలక పాత్ర పోషించినప్పటికీ, దామాషా బాధ యొక్క ప్రామాణిక స్థితి మరియు ప్రతీకారం యొక్క అంతిమ సమర్థన వంటి దాని కీలకమైన లక్షణాలు చాలా వివాదాస్పదంగా మారాయి.

న్యాయ స్థాపన చర్యగా భావించబడు ప్రతీకార న్యాయాన్ని మన రాజ్యాంగం గట్టిగా తిరస్కరించినది. హింసాత్మక పద్ధతులు మన సమస్యలకు శాంతియుత మరియు శాశ్వత పరిష్కారాలను తీసుకురావు అని మన రాజ్యాంగ శిల్పులు గట్టిగా విశ్వసించారు.

13.5 జాన్ రాల్స్ యొక్క న్యాయ సిద్ధాంతం

జాన్ రాల్స్ 20వ శతాబ్దపు అత్యుత్తమ రాజకీయ తత్వవేత్తలో ఒకరుగా పరిగణించబడుచున్నారు. అతను నిజాయితియైన న్యాయమనే సిద్ధాంతం ఆధారంగా ఒక న్యాయ సిద్ధాంతాన్ని అభివృద్ధి

11th Std Political Science Telugu Medium Chapter 13.indd 250 01-02-2023 10:02:02

చేశాడు. అతని ముసాయిదా అన్ని వ్యక్తిగత లక్షణాలను నైతికంగా ఏకపక్షంగా పరిగణిస్తుంది. అతని న్యాయం సమానత్వాన్ని కోరుతుంది. స్వేచ్ఛ, అవకాశం, ఆదాయం, సంపద, ఆత్మగౌరవం మొదలగునవి సమానంగా పంపిణీ చేయబడాలి. మరోమాటలో చెప్పాలంటే అసమానత్వమే అన్యాయం. ఒక వైయుక్త వ్యక్తి యొక్క ఏదైనా ఒక చర్య/లక్షణం సమాజానికి ఉపయోగపడకపోతే అది అసమానత మరియు అన్యాయమైన లక్షణాన్ని సూచిస్తుంది. ఈ దృక్పథం మనకు న్యాయం గురించి మరింత సమగ్రమైన అవగాహనను కలుగ చేస్తుంది.

జాన్ రాల్స్ యొక్క ముఖ్యమైన రచనలు:

- న్యాయ సిద్ధాంతం-1971
- డై-ఐడీ డేస్ పాలిటెక్నిక్ ఉదారవాదం-1993
- నిజాయితిపరమైన న్యాయం-1985.
- ప్రజల చట్టం-1993



నైతిక ఆధారిత హేతుబద్ధత ఒక కొత్త రాజకీయ నిర్మాణాన్ని సృష్టిస్తుంది. దీనిలో ప్రజలు తమ స్వలాభాలకు అనుకూలంగా కాకుండా సమాజ ప్రయోజనాలకు తగిన విధానాలను ఆలోచిస్తారని రాల్స్ అభిప్రాయపడెను. ఈ సమగ్ర మరియు సంపూర్ణ దృక్పథం జాన్ రాల్స్ వైఖరిలో కనిపించును. అంటే ఇది సమాజంలోని అన్ని వర్గాల ప్రయోజనాలకు లోబడి ఉంటుంది. సమాజంలోని ప్రత్యేక విభాగానికి కాకుండా విధానాలు మరియు నియమాల నుండి ప్రయోజనం పొందాలి. అటువంటి న్యాయము దయ లేదా దాక్షిణ్యం ద్వారా ఉండరాదు. ఇతని సిద్ధాంతం మన సమాజంలో న్యాయ స్ఫూర్తిని గ్రహించడం కోసం ఆధునిక హేతుబద్ధమైన సిద్ధాంతమును గ్రహించాలని తెలుపుచున్నది. మన సమాజంలో హేతుబద్ధమైన గుర్తింపులు మరియు మనోభావాలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. వీటిని త్యజించి జాన్ రాల్స్ సిద్ధాంతమును అనుసరించినపుడు న్యాయం యొక్క సంపూర్ణశక్తిని తెలుసుకొనవచ్చును.

మీకు తెలుసా?

ఇతర దేశాల నుండి వలస వచ్చిన వారికి కూడా కొన్ని ప్రాథమిక హక్కులను కొన్ని దేశాలు దృఢపరుస్తాయి. వలస వచ్చినవారు, దేశ బహిష్కరణకు గురియైనవారు మరియు శరణార్థులు కూడా కీలక హక్కులను వినియోగిస్తున్నారు. ఐ.రా.స. సభ్య దేశములు ఈ హక్కులను అంగీకరించుచున్నవి.

13.6 సామాజిక, సాంస్కృతిక సమానత్వం

విభిన్న సమాజంలో, వివిధ సమూహాల ప్రజలు వారి సాంస్కృతిక విలువలను అనుసరించవచ్చు మరియు వ్యక్తిగత ప్రతిభను మెరుగుపరుచుకోవచ్చు. సమాజంలో సమానత్వం ఒక ముఖ్యమైన ప్రమాణం. ప్రతి వ్యక్తికి సమాజంలో న్యాయమైన అవకాశం లభ్యమయ్యేలా చూడాలి. ఉదార సమాజాన్ని సాధించడానికిగాను చాలావరకు, అసమాన వాతావరణం తుడిచి వేయబడాలి.

ఒక్క మాటలో చెప్పాలంటే, అసమాన పరిస్థితులను తగ్గించడానికి కనీస చర్యలు తీసుకోవాలి. ఉదాహరణకు, మంచి ఆరోగ్య సంరక్షణ, విద్య, పోషకమైన ఆహార పదార్థాలు, కనీస జీతభత్యాలు మొదలగునవి వివక్ష లేకుండా అందరికీ అందించాల్సిన ప్రాథమిక అవసరాలు. ఈ ప్రాథమిక సౌకర్యాలు లేని సమాజాన్ని సమతావాద సమాజం అని పిలువలేము.

మన దేశం యొక్క ప్రధాన సమస్యలు ఏమిటి?

కుల మరియు మత సంబంధమైన నమ్మకములు మరియు అలవాట్లు మన దేశ అభివృద్ధికి ప్రమాదకరమైన అవరోధాలు. భారతదేశంలోని అనేక ప్రాంతములలో మహిళల స్థితి చాలా దయనీయంగా వున్నది. మహిళలకు విద్య, ఉపాధి మరియు ఆస్తి హక్కులు నిరాకరించబడినవి. ఈ పరిస్థితి కొనసాగి అది మన సంస్కృతిగా మారితే, భారతదేశములో ఒక పెద్ద విపత్తు సంభవించును. అసమానత మరియు వివక్ష మన సాంస్కృతిక విలువగా ముద్రించబడితే మనము సమానత్వాన్ని సాధించలేము.

11th Std Political Science Telugu Medium Chapter 13.indd 251 01-02-2023 10:02:02

ఆర్థిక సమానత్వం

ఆర్థిక సమానత్వాన్ని వైయుక్త వ్యక్తుల ఆదాయం మరియు సమాజంలో అతను కలిగి ఉన్న ఆస్తి విలువ ద్వారా గుర్తించవచ్చు లేకపోతే ధనిక ప్రజలకు మరియు పేదల మధ్య గల అంతరం ఆ సమాజపు ఆర్థిక సమానత్వం యొక్క స్థితిని సూచిస్తుంది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వ్యక్తుల సంఖ్యను లెక్కించడం ద్వారా, మనము దృఢమైన తీర్మానాలను చేయవచ్చు. ఈ రకమైన గుర్తింపు అన్ని దేశాలలో విస్తృతంగా ఉంది. కానీ సంస్కృతి మరియు చారిత్రక అలవాట్లు సంబంధిత సమాజంలో ప్రమాదకర సమస్యలను సృష్టించవచ్చు. చరిత్ర యొక్క వివిధ దశలలో, ఈ అవాంఛనీయ మరియు అనైతిక సంఘటనల గురించి సంఘసంస్కర్తలు విస్తృత అవగాహన కల్పించారు.

మానవులు కులం ఆధారంగా గౌరవం పొందడం ఒక అనాగరిక మరియు మానవ వ్యతిరేఖ ఆలోచన అని తమిళనాడులో పెరియార్‌గా పిలువబడే ఇ.వి.రామస్వామి తెలిపెను. ఇతను సాంస్కృతిక పద్ధతులు, నాగరికత, అలవాట్లు వంటి అన్ని అంశాలలో గల అసమానత్వాన్ని ఖండించాడు. పెరియార్ కూడా పితృస్వామ్య మతతత్వానికి వ్యతిరేకంగా ఉన్నాడు. ఇవి చరిత్రలో మహిళల స్థితిని దిగజార్చినవి.

కులం, మతం, లింగం మరియు అణచి వేసే అలవాటు పద్ధతులను వదిలించుకున్న సమాజం ఉత్తమమైనదని పెరియార్ పేర్కొనెను. సమాజంలో భాష మరియు వివక్షతతో కూడిన సాంస్కృతిక పద్ధతులను అంటిపెట్టుకునే ప్రజలు నవ సమాజాన్ని ఏర్పాటు చేయలేరు. పెరియార్ కాకుండా, ఇతర సంస్కర్తలు, మత ప్రచారకులు మరియు తత్వవేత్తలు సమతావాద సమాజాన్ని ఏర్పరచుటకు గట్టి ప్రయత్నాలు చేసారు. ఇప్పటివరకు వంశం, పుట్టుక మరియు సంతతి ప్రాతిపదికన అన్ని రకాల అధికారాలను అనుభవించిన వ్యక్తుల యొక్క ప్రత్యేక అంతస్తు అంతం కావాలి. పుట్టుక ఆధారంగా ఒక వ్యక్తి సామర్థ్యాన్ని నిర్ణయించడం అసమాన సమాజం యొక్క ప్రాథమిక మరియు ప్రమాదకరమైన లక్షణం.

యోగ్యతా ఆధారంగా ఎన్నుకోబడు వ్యక్తుల సామర్థ్యం సమానంగా ఉండును. ఇది సమాన సమాజం వైపు వేయబడే మొదటి అడుగు. ఇప్పటివరకు కొన్ని ఆధునిక దేశాలు పేద ప్రజలకు ఓటుహక్కును ఇవ్వడానికి నిరాకరించుచున్నవి. 21వ శతాబ్దంలో కూడా మహిళలకు విద్యను మరియు ప్రభుత్వ కార్యాలయాలలో ఉపాధిని బహిష్కరించే దేశాలు ఉన్నాయి.

భారతదేశంలో దిగువ వర్గాల ప్రజలు గుమాస్తాలుగా మరియు తక్కువ జీతభత్యాలు గల పనులకు పరిమితం చేయబడిరి. వారి కుల గుర్తింపు కారణంగా వారికి ఉన్నత పదవులను అలంకరించుటకు అనుమతి లేదు. వైయుక్త వ్యక్తులు మరియు సంస్థలు గత శతాబ్దాలుగా సమాజం నుండి సమాన బెదిరింపులను అరికట్టడానికి తీవ్రమైన ప్రయత్నాలు చేసినవి.

కొన్ని మానవ సమాజాలకు ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఎందుకంటే అవి కొన్ని వర్గాలచే పూర్తిగా మోసగించబడి దోపిడీకి గురయ్యాయి. న్యాయమైన సమానత్వాన్ని అరుదైన సందర్భాలలో మాత్రమే గుర్తించవచ్చు. న్యాయమైన సమానత్వం అంటే ఏమిటో తెలుసుకోవడానికి గతంలో ఆ వర్గాల వారికి జరిగిన అన్యాయాన్ని పరిగణించవలెను.

సమాన న్యాయం అందించడంలో రిజర్వేషన్ విధానం ప్రభుత్వం చేసిన ఒక మంచి చొరవ. ఇప్పటి వరకు విద్య మరియు ఉపాధి అవకాశాలు నిరాకరించబడిన ప్రజల యొక్క పరిస్థితి మరియు హోదాను మెరుగుపరచడానికి రిజర్వేషన్లు అందించబడ్డాయి.

చారిత్రక దశలో చాలాకాలం అనుసరించబడిన వివక్షతను తక్కువ వ్యవధిలో నిరోధించలేము. ఒకటి లేదా రెండు తరాలలో మార్పును ఆశించడం

11th Std Political Science Telugu Medium Chapter 13.indd 252 01-02-2023 10:02:02

ఒక ఆదర్శధామ విశ్వాసం అని పరిశోధకులు పేర్కొన్నారు. తక్కువ సమయంలో సంస్కరణలు జరిగితే ఇది మొత్తం దేశం యొక్క అభివృద్ధికి మంచి సంకేతం.

సామాజిక న్యాయం మరియు సమానత్వం

అన్ని నాగరికతలు వాటి ఆచారములపై అవగాహన కలిగి ఉన్నాయి. 'ధర్మం' అంగీకరించబడిన ఆచారముగాను అధర్మం అంగీకరించబడని ఆచారముగాను ఉండినది. ఈ పద్ధతులను ఉల్లంఘించిన వారు రాజుచే శిక్షింపబడుతారు. తప్పులకు సంబంధిత శిక్షలు అన్ని దేశాలలో చాలా ఉనికిలో ఉన్నవి.





గ్రీకు తత్వవేత్త ప్లాటో మరియు అతని శిష్యులు తరచూ న్యాయం మరియు దాని పద్ధతుల గురించి చర్చించిరి. సోక్రటీస్ యొక్క ఉపన్యాసాలు మరియు బోధనలు న్యాయ వ్యతిరేక వ్యక్తులను మరియు సమాజంలో వారి ప్రభావాన్ని ప్రస్తావించినవి. న్యాయం సమాజంలో మంచి పనులను మాత్రమే ప్రోత్సహించును.

ఒక్క వ్యక్తికి మాత్రమే మేలు చేయు కార్యమును న్యాయము అని తలచరాదు అనుటయే సోక్రటీస్ ఉద్దేశం. మొత్తం సమాజాభివృద్ధిని గుర్తించకుండా న్యాయం గురించి మాట్లాడలేము. న్యాయము అనునది సమాజమంతటికినీ వర్తించవలెననునది సోక్రటీస్ యొక్క ముఖ్యమైన అభిప్రాయమగును. రిజర్వేషన్ విధానం అనేది ఇప్పటి వరకు వివక్షకు గురైన ప్రజలకు అందించబడిన సముచితమైన న్యాయం అని పైన చెప్పిన వాదనల నుండి మనం గ్రహించవచ్చు.

దామాషా న్యాయం

అణగారిన వర్గాల అభివృద్ధికి మన భారత రాజ్యాంగం అందించిన సామాజిక న్యాయం సహాయకారి. కానీ, ఇది ఎంత పరిమాణం? ఎవరికి? అన్నవి ప్రధాన ప్రశ్నలు.

మన దేశంలో అసమానతకు కుల సోపానక్రమం ప్రధాన కారణం. అందువల్ల కుల సోపానక్రమం ఆధారంగా సామాజిక న్యాయం నిర్వహించబడాలి. మన దేశంలో వెనుకబడిన వర్గం, చాలా వెనుకబడిన వర్గం, షెడ్యూల్డ్ కులం మరియు షెడ్యూల్డ్ తెగలు ఉన్నాయి. వీరికోసం ప్రభుత్వ విధానాలు ఏర్పరచబడియున్నాయి.

మీకు తెలుసా?

వెనుకబడిన సమాజాభివృద్ధికైన మొదటి కమిషన్ 1953లో స్థాపించబడింది. స్వతంత్ర భారతదేశంలో ఈ కమిషన్ యొక్క మొదటి అధిపతి కాకా కాలేల్‌కర్.

13.7 వివక్ష సామాజిక ఆధార సిద్ధాంతం

సామాజిక మనస్తత్వవేత్తల సిద్ధాంతాల ప్రకారం, మానవులు తమను తమ సమూహంలో భాగంగా గుర్తుంచుకుంటారు. వారు తమ సొంత సమూహంలో భాగంగా గుర్తించునప్పుడే వారు ప్రతిష్టాత్మకంగా మరియు శక్తివంతంగా భావించెదరు. వివక్ష అంటే ఏమిటంటే, వారి స్వంత సభ్యులను వారి గుంపు సభ్యత్వం నుండి వేరుపరచడం లేదా వారి సభ్యులను సహజవనరులను చేరకుండా నిషేధించడం. నిజానికి సంపద ఒక ముఖ్యమైన విషయం. సమూహ అర్హత మరియు ఆత్మ గౌరవాన్ని పొందుటలో సంపద ముఖ్యపాత్ర పోషించును.

సాంఘిక గుర్తింపు తక్కువగా ఉన్న వ్యక్తులు మానవ అసమానత యొక్క భావజాలం ఆధారంగా సమూహ విలువ తగ్గింపు మరియు సమూహ దృష్టి శతృత్వాన్ని ఎక్కువగా ప్రదర్శిస్తారని అనుభావిక అధ్యయనాలు నిర్ధారించాయి. విభిన్న సమూహాలు మరియు మతపరమైన మైనారిటీల పట్ల ప్రతికూల

11th Std Political Science Telugu Medium Chapter 13.indd 253 01-02-2023 10:02:02

వైఖరులు మహిళలు మరియు వికలాంగులు లేదా నిరాశ్రయులైన వ్యక్తులపై చూపబడు ప్రతికూల వైఖరులు ఒకదానితో ఒకటి పరస్పర సంబంధం కలిగియున్నవి.

13.8 నిశ్చయాత్మక చర్య

సామాజిక మరియు ఆర్థికంగా వెనుకబడిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించడం ధ్రువీకరించే చర్య యొక్క ప్రాథమిక సూత్రం. అణచివేత లేదా బానిసత్వం వంటి చారిత్రక కారణాల వల్ల తరచుగా ఈ ప్రజలు వెనుకబడి ఉంటారు. నిశ్చయాత్మక చర్యకు ఇవ్వబడిన మద్దతు అనేక లక్ష్యాలను సాధించడానికి దారి చూపినది. సమాజం అంతటా ఉపాధి మరియు వేతనాలలో అసమానతలను తగ్గించడం, విద్యకు ప్రాముఖ్యతను పెంచడం, రాష్ట్ర సంస్థాగత మరియు వృత్తిపరమైన నాయకత్వాన్ని సుసంపన్నం చేయడం ద్వారా గత తప్పులను, అవరోధాలను, ప్రత్యేకించి బానిసత్వం మరియు బానిస చట్టాల నేపథ్యంతో మిగిలిపోయిన స్పష్టమైన సామాజిక అసమతుల్యతను పరిష్కరించడం మొదలగునవి నిశ్చయాత్మక చర్యలుగా భావించబడుచున్నవి.

ఉదాహరణకు 2017వ అధ్యయనం ప్రకారం, అమెరికా సంయుక్త రాష్ట్రాలలో 5 ఏళ్ళలో కాలక్రమేణా నల్లజాతి ఉద్యోగుల సంఖ్య పెరిగినది.

అమెరికా సంయుక్త రాష్ట్రాలు

అమెరికా సంయుక్త రాష్ట్రాలలో స్వేచ్ఛ, ఆర్థిక వ్యవస్థ మరియు సాంకేతిక రంగంలో అభివృద్ధి ఉన్నప్పటికీ 20వ శతాబ్దం చివరి వరకు వర్ణ వివక్ష ఉండినది. ఇది అక్కడ పౌరహక్కుల ఆందోళనను పెంచింది. వీటికి పర్యావసనంగా ధృవీకరణ చర్యను జాన్ కెనడీ 1960లో అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ప్రవేశపెట్టారు. దీనిని ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ 10925 అని పిలుస్తారు. ఈ ఉత్తరువు ప్రభుత్వం ఉద్యోగులను కుల, వర్ణ జాతీయ మూలం ఆధారంగా వివక్షించవద్దని సంస్థలను అభ్యర్థించింది.

ఈ ఆజ్ఞ 1965 సంవత్సరంలో మరొక ఆజ్ఞ ద్వారా (11246) భర్తీ చేయబడింది. దీని ద్వారా సమాఖ్య ప్రభుత్వం ప్రతి కార్యనిర్వాహక అధికార విభాగం ద్వారా సానుకూల మరియు నిరంతర కార్యక్రమాల ద్వారా సమాన ఉపాధి అవకాశాన్ని పూర్తిగా ఏర్పరచుటకు బాధ్యతలను స్వీకరించినది. అమెరికాలో పౌరహక్కుల చట్టం 1964 యొక్క వివక్షతలేని ఆదేశానికి అనుగుణంగా సంస్థలపై ఒత్తిడి చేయడం ప్రభుత్వ క్రియాత్మక చర్యల యొక్క ప్రాథమిక ఉద్దేశ్యం. ఇది 1967లో మహిళలకు కూడా విస్తరించబడినది.

ఐక్యరాజ్యసమితి

అన్ని రకాల జాతి వివక్షత తొలగింపు అను శీర్షికపై జరిగిన అంతర్జాతీయ సమావేశంలో పాల్గొనిన అన్ని దేశాలకు క్రమబద్ధమైన వివక్షను సరిచేయుటకు ధృవీకరించే కార్యాచరణ కార్యక్రమాలు అవసరమని నిర్దేశించబడినది. ఏదేమైనా ఇటువంటి కార్యక్రమం అమలుకు పిదప ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ వివక్షలు ఉండవని పేర్కొంది.

ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిటీ ప్రకారం అసమాన పరిస్థితులను తగ్గించడానికి రాష్ట్ర పార్టీలు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఇది ఒడంబడిక ద్వారా నిషేధించబడిన వివక్షను తొలగించుటకు సహాయపడుతుందని పేర్కొనినది.

దక్షిణాఫ్రికాలో సామాజిక న్యాయ చట్టాలు

1994లో దక్షిణాఫ్రికా, ప్రజాస్వామ్య ప్రభుత్వ పద్ధతికి మారిన తరువాత, మునుపటి అసమతుల్యతను సరిచేయడానికి చట్టాల ద్వారా ధృవీకరణ చర్యలను అమలు చేయవలెనని ఎంచుకుంది. అందువల్ల అన్ని యాజమాన్య వర్గాలు గతంలో నిషేధించబడిన సమూహాలను (నల్ల జాతివారు, భారతీయులు మరియు గోధుమ రంగు ప్రజలు) నియమించడానికి చట్టం ద్వారా బలవంతం చేయబడ్డారు. ఈ చట్టాలు ద్వారా 50 మందికి పైగా ఉద్యోగులను కలిగిన సంస్థలు శ్రామిక జనాభాను

11th Std Political Science Telugu Medium Chapter 13.indd 254 01-02-2023 10:02:02

మెరుగుపరచే ప్రణాళికను రూపొందించి అమలు చేయాలి మరియు వాటిని కార్మికశాఖకు నివేదించాలి. ఈ ప్రణాళికలు నల్లజాతీయులకు ఆర్థిక స్థిరత్వమును అందించినవి. ఈ చర్యలకు సంబంధించి లేవనెత్తిన కేసులో నల్లజాతీయులకు ప్రాధాన్యత ఇవ్వవచ్చునని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది.

చైనా

చైనాలో నివసించు అల్పసంఖ్యాకుల జాతులకు విద్యలో ప్రాధాన్యత ఇచ్చుటకుగాను చైనా ఒక విధమైన ధ్రువీకృత చర్యను అనుసరించింది.

రష్యా

మాజీ సోవియట్ యూనియన్‌లోని విశ్వవిద్యాలయాలు, కార్యాలయాలు, జాతి అల్పసంఖ్యాకులు, మహిళలు మరియు ఫ్యాక్టరీ కార్మికులతో సహా వివిధ సామాజిక సమూహాలకు కోటా వ్యవస్థలు ఆచరణలో ఉండినవి.

ఆధునిక విద్య-కొత్త అవసరాలు

ప్రాచీన భారతదేశంలో ఆచరణలో ఉన్న విద్యా విధానం వివిధ వివక్షతలను కలిగియుండినది. ప్రజలు తమ కులం ఆధారంగా విద్యను అభ్యసించడానికి అనుమతించబడ్డారు. కొంత కాలం తరువాత ఆధునిక భారతదేశంలో కొత్త విద్యా వ్యవస్థ ప్రవేశపెట్టబడిన తరువాత కూడా అట్టడుగు వర్గాలకు ఈ పథకం అనుమతించబడలేదు.

దక్షిణ భారతదేశంలో, కొత్త లేదా ఆధునిక విద్యను ఐరోపా దేశాలకు చెందిన క్రిస్టియన్ మిషనరీలు ప్రవేశపెట్టినవి. 19వ శతాబ్దం ప్రారంభంలో బ్రిటీష్‌వారు భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో ఎక్కువ క్రైస్తవ మిషనరీలను స్థాపించారు. విద్యావకాశాలు నిరాకరించబడిన అనేక సంఘాలు వారి అభివృద్ధికి ఈ ఎంపికను తమ అభివృద్ధికి ఉపయోగించుకున్నాయి.

13.9 మద్రాసు మాగాణంలో సామాజిక న్యాయం

ఇదే కాలంలో చెన్నై మాగాణం బ్రిటిష్ సామ్రాజ్యం యొక్క ప్రత్యక్ష పాలనలోకి వచ్చింది. రైత్వారీ వంటి చట్టాలు అమలు చేయబడ్డాయి. అంతేకాకుండా పన్ను వసూలు చేసే విధానం ప్రవేశపెట్టబడింది. సైనిక దళాలు కూడా ప్రవేశపెట్టబడినవి. 1835లో ఆంగ్లమును భారతదేశంలో పరిపాలనా భాషగా ప్రకటించారు. బ్రిటిష్ ఇండియన్ మిలిటరీ ఫోర్స్‌లో భారతీయులను నియమించారు. సైనిక దళంలో చేరిన వారిలో ఎక్కువ మంది బ్రాహ్మణేతరులు మరియు అణగారిన వర్గాలకు చెందినవారు.

వలసవాద బ్రిటిష్ పాలన భారతీయులను సైనికదళాలలో నియమించినప్పటికి, విద్యా సంస్థలలో భారతీయ భాషలను అనుమతించడానికి సంకోచించింది. ఈ అవాంఛనీయ పరిస్థితులు 19వ శతాబ్దం చివరి వరకు కొనసాగినవి. ఆంగ్లంలో నిష్ణాతులైన వారిని ఈ సేవల్లో నియమించారు. అన్ని ప్రభుత్వ సేవలలో ఐరోపీయులతో పాటు కాకుండా, ఆంగ్లో-ఇండియన్లను మరియు బ్రాహ్మణులను నియమించారు.

19వ శతాబ్దం ప్రారంభంలో జమిందారీ మరియు రైత్వారి వ్యవస్థను స్థాపించడం వలన భూస్వాములు, జమీందార్లు మరియు మిరాశిదార్లు ఏర్పడ్డారు. వీరందరూ పై కులాలకు చెందినవారు. ఇది గ్రామాల్లోని పరిస్థితులను తీవ్రంగా ప్రభావితం చేసింది. భారత గ్రామాలలోని అట్టడుగు వర్ణ ప్రజలు వారి భూముల నుండి దూరం చేయబడిరి.





ఈ విషయంలో 'రైత్వారీ వ్యవస్థ'కు సంబంధించిన స్థితి నివేదికను సమర్పించడానికి బ్రిటిష్ అధికారి ఫ్రాన్సిస్ ఎల్లీస్‌ను నియమించారు. థామస్ మన్రో కూడా రైత్వారి వ్యవస్థకు సంబంధించిన నివేదికను సమర్పించారు. నివేదికల ప్రకారం దిగువ వర్గ ప్రజల భూములను చట్టవిరుద్ధంగా జమిందార్లు, భూస్వాములు స్వాధీనం చేసుకున్నారు. తద్వారా నాణ్యతలేని వ్యవసాయం మరియు తక్కువ స్థాయి దిగుబడి వచ్చింది. ఇది భూ ఆదాయపు

11th Std Political Science Telugu Medium Chapter 13.indd 255 01-02-2023 10:02:03

పన్నుపై ప్రభావం చూపినదని నివేదించబడింది. అంతేకాకుండా, అణగారిన వర్గాలను భూముల నుండి దూరం చేసి వారి పిల్లలకు పాఠశాలలు మరియు ఇతర విద్యా సంస్థలలో ప్రవేశాలను నిరాకరించారు.

అణగారిన వర్గాలకు ప్రాధాన్యతను కలిగించే హక్కులు:

1885లో, మద్రాసు మాగాణ ప్రభుత్వం అణగారిన వర్గాలకు ఆర్థిక సహాయ విధానాలను ప్రకటించింది అంతేగాక దిగువ కుల ప్రజల కోసం ప్రభుత్వం కొత్త పాఠశాలలను ఏర్పరచింది.

అదేసమయంలో చెంగల్‌పట్టు జిల్లా కలెక్టరయిన ట్రెమాన్‌క్రే, చెంగల్‌పట్టు లోని అణగారిన వర్గాలపై ఒక నివేదికను సమర్పించారు. ఆ నివేదిక సారాంశాలు: అన్ని ప్రాంతాలలో, సామాజిక, ఆర్థిక, విద్యా రంగాలలో దిగువ సమాజ ప్రజలు తక్కువ స్థాయిలో ఉన్నారు. వారికి భూములు నిరాకరించబడ్డాయి, వారికి సొంతంగా ఇళ్ళు నిర్మించడానికి అనుమతి లేదు విద్యా అవకాశాలు తిరస్కరించబడ్డాయి. వారు బానిసలుగా కూడా అమ్మబడిరి చాలా భూములు బంజరుగా ఉంచబడ్డాయి. ఈ కారణంగా ప్రభుత్వానికి ఆదాయం క్షీణించింది. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడానికిగాను ప్రజలకు ఈ భూములను పంపిణీ చేయవచ్చు.

ఈ అధికారుల నివేదికలో చాలా సిఫార్సులు ఉండినవి. 1892లో ఈ నివేదికను ప్రభుత్వం పరిగణనలోనికి తీసుకొనినది. తదనుగుణంగా 12 లక్షల ఎకరాల భూములను దిగువ కుల వర్గాలకు పంపిణీ చేశారు. ఈ భూములను 'పంచమి భూములు' అంటారు. దిగువ కుల సమూహాల పాఠశాల 'పంచమర్ పాఠశాల' అవి పిలువబడినవి.

'పంచమర్' అంటే వర్ణ వ్యవస్థలో లేని సంఘాలు. 'అయోధిదాస' పండితులు మరియు 'సింగారవేళర్' వంటి వారు పంచమర్ పాఠశాలలను 'ఆదిద్రావిడ పాఠశాలలు'గా పిలువవచ్చని అభిప్రాయపడ్డారు.

1854లో దిగువ కుల వర్గాలకు చెందిన పిల్లలకు, విద్యా సంస్థలలో ప్రవేశానికి ఎటువంటి పరిమితి ఉండకూడదని కోర్టు ఆదేశించింది. అయితే కుల హిందువులు మరియు ఇతర ఆధిపత్య వర్గాలు కోర్టు తీర్పును పాటించలేదు. 1865లో బ్రిటిష్ పార్లమెంటులోని భారతదేశానికి గల కార్యదర్శి దిగువ కుల వర్గాలకు చెందిన పిల్లలకు పాఠశాలలో ప్రవేశం కల్పించాలని ఆదేశించారు. కానీ పరిస్థితి మారలేదు.

19వ శతాబ్దం చివరిలో బ్రిటిష్ ఇండియా అన్ని రంగాలలో బ్రాహ్మణ అభివృద్ధికి మద్దతు ఇచ్చింది. కానీ అల్పసంఖ్యాకులకు విద్య, సమాజం, అధికారం మరియు ఉపాధి రంగాలలో అవకాశాలు నిరాకరించబడ్డాయి. ఆధునిక విద్యా సంస్థలలో చదివిన బ్రాహ్మణేతరులు మరియు అల్పసంఖ్యాకులు (తక్కువ కులాలు) ప్రభుత్వపు పక్షపాత వైఖరిపై అసంతృప్తి చెందారు. ప్రభుత్వ సేవలలో తక్కువ కుల వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.



1891లో ట్రావెన్‌కోర్ సంస్థానపు స్థానికులు ఉపాధిలో స్థానికులకు తగిన అవకాశాలను కోరుతూ మలయాళీ మెమోరియల్ను సమర్పించారు. 1896లో 'ఎయవా మెమోరియల్ ఆవర్నాకు' (వెనుకబడిన వర్గాలకు) ఉపాధి మరియు విద్యలో తగిన అవకాశాన్ని కోరింది. నారాయణ గురు కులవ్యవస్థ బాధితులకొరకు తీవ్ర ప్రయత్నాలు చేసి వారికి విద్యా సంస్థను ఏర్పాటు చేశారు. ఇటువంటి కదలికలు తలెత్తక ముందే, 1902లో కోల్లాపూర్ రాజైన ఛత్రపతి షాహు, మొదటిసారి బ్రాహ్మణేతరులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టారు. అదేసమయంలో మైసూరు రాజ్యంలో మిల్లర్ కమిటీ కుల ఆధారిత ఉద్యోగాల పంపిణీని సిఫారసు చేసింది.

11th Std Political Science Telugu Medium Chapter 13.indd 256 01-02-2023 10:02:04

అయోధి దాసర్, సింగార వేలర్, రెట్టమలై శ్రీనివాసన్, పిట్టి త్యాగరాయర్, పనగల్ రాజా మొదలగువారు ఈ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కోరిన వ్యక్తులు. వీరు ప్రతిపాదించిన డిమాండ్లు 1922న అంగీకరించబడ్డాయి. మద్రాసు మాగాణంలోని అన్ని విభాగాలలో కమ్యూనిటీ ఆధారిత ప్రాతినిధ్య ఉత్తర్వులు చేయబడ్డాయి. ఈ ఉత్తర్వులను 128 (2) అంటారు. చెన్నై మాగాణంలోని అన్ని ప్రాంతాల్లో ఈ ఉత్తర్వులను అమలు చేయాల్సి ఉందని ప్రభుత్వం ప్రకటించింది.

తమిళనాడులో "అందరికీ విద్య" కోసం తీసుకున్న ప్రయత్నాలు భారతదేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరించాయి. జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే వంటి నాయకులు అణగారిన మరియు దిగువ వర్గాల విద్య కొరకు మహారాష్ట్రలో చాలా ప్రయత్నాలు తీసుకున్నారు.



జస్టిస్ పార్టీ



అలెగ్జాండర్ కార్డ్ నేతృత్వంలోని రాయల్ కమిషన్‌కు 1913లో అధిక దరఖాస్తులు పంపబడ్డాయి. మద్రాసు మాగాణంతో పాటు రంగూన్ త్రావి అసోసియేషన్ మరియు ఇతరులు తమ దరఖాస్తును కమీషనుకు సమర్పించారు. వీటిలో వెనుకబడిన, అణగారిన మరియు మతపరమైన అల్పసంఖ్యాకులకు ఉపాధిలో ప్రాతినిధ్యాన్ని తప్పనిసరి చేయాలని కోరారు. డా॥నటేషన్, పిట్టి త్యాగరాయర్, టి.యం. నాయర్ అల్పసంఖ్యాకులు మరియు తక్కువ కుల సమూహాల సమస్యలపై ఒక నివేదిక సమర్పించడానికి ప్రయత్నించారు. పిట్టి.త్యాగరాయర్‌చే డిసెంబర్ 1916లో రచించబడిన నివేదిక 'బ్రాహ్మణేతర మేనిఫెస్టో'గా ప్రసిద్ధి చెందినది.





1916లో పిట్టి త్యాగరాయర్, టి.యం.నాయర్ మరియు ఇతరులు, బ్రాహ్మణేతర వర్గాల సంక్షేమం కోసం దక్షిణ భారత స్వతంత్ర సమాఖ్యను ప్రారంభించారు. తమ భావాలను వ్యక్తీకరించడానికి ఈ సమాఖ్య 'జస్టిస్' అను పత్రికను కూడా ప్రచురించింది. తరువాత ఈ సమాఖ్య 'జస్టిస్ పార్టీ' గా ప్రసిద్ధి చెందింది.

ఇది బ్రాహ్మణేతర ప్రజల మధ్య విద్య మరియు ఉపాధి రంగాలలో కుల ప్రాతినిధ్యం గూర్చిన ఆలోచనను (అవగాహన) విస్తరించింది. జస్టిస్ పార్టీ ఒక విన్నపమును సమర్పించింది. ఇది ఉన్నత విద్యలో ఆంగ్లం మరియు సంస్కృత ఆధిపత్యాన్ని ఖండించింది. అంతేగాక వీరు తమిళం మరియు ఇతర భాషలను ఉన్నత విద్యలో చేర్చాలని కోరిరి.

1917లో 54 సంఘాలు బ్రిటిష్ సామ్రాజ్యం యొక్క ప్రతినిధి సభ్యులను కలుసుకొని బ్రాహ్మణేతర వర్గాలకు మరియు ఇతర మైనారిటీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలని కోరిరి. అంతేగాక అనేక సమావేశాలలో కుల ప్రాతినిధ్యం డిమాండ్ చేయబడింది.

మొదటి కుల లేదా జాతుల ప్రాతినిధ్య క్రమం

చెన్నై మాగాణంలో జస్టిస్ పార్టీ పాలనలో కుల ప్రాతినిధ్య కోరిక తీవ్రంగా ప్రతిబింబించింది. వర్గ ప్రాతినిధ్యం కోసం జస్టిస్ పార్టీ చేసిన సుదీర్ఘ పోరాటం

11th Std Political Science Telugu Medium Chapter 13.indd 257 01-02-2023 10:02:05

మరియు ఈ విషయంలో తీర్మానం చేయడానికిగాను ప్రజలు నుండి వచ్చిన విస్తృత మద్దతు వలన కేంద్ర ప్రభుత్వం 1921లో ఈ తీర్మానాన్ని నెరవేర్చినది. తరువాత ఇది మత ప్రాతినిధ్య ప్రభుత్వ ఆజ్ఞగా పిలువబడినది.

ఇది భారతీయ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖింపబడిన రోజు. అనేక శతాబ్దాలుగా అణచివేయబడి సామాజిక, ఆర్థిక స్థితిని కోల్పోయిన దిగువ కుల వర్గాలు, ఈ ఉత్తర్వుల ద్వారా ఆత్మగౌరవంతో తమ జీవితాన్ని గడపడానికి పూర్తి విశ్వాసం గడించినవి.

చెన్నైకి చెందిన శాసనసభ సభ్యుడైన మునుస్వామి ఒక తీర్మానాన్ని సమర్పించారు. ఈ తీర్మానం ప్రకారం కనీస విద్యార్హత కలిగిన బ్రాహ్మణేతరులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. బ్రాహ్మణేతరులు, ప్రత్యేకించి క్రైస్తవులు, ముస్లిములు మరియు దిగువ కుల సమూహాలను అన్ని ప్రభుత్వ సేవలలో నియమించాలి. దీని కోసం ఒక శాశ్వత ఉత్తర్వు చట్టబద్ధం చేయాలి. జీతం వంద రూపాయలకు మించి ఉంటే ఇది జనాభాలో 75% చేరే వరకు ఏడు సంవత్సరాలు ఈ ఉత్తర్వులు అమలు చేయాలి. ఈ తీర్మానానికి సంబంధించి ఆర్.కె.షణ్ముగం క్రింది విధంగా ప్రకటించెను. "ఈ చారిత్రక మైలురాయి తీర్మానం అమలు చేయబడితే భవిష్యత్ తరం నిజంగా మనలను అభినందిస్తుంది". ఈ అభిప్రాయానికి మద్దతు ఇవ్వడంలో డాక్టర్ సి.నటేషన్ "మా ప్రజలకు సరియైన ప్రాతినిధ్యం ఇవ్వకపోతే, మేము పన్నులు చెల్లించము" అని అన్నారు.

పెరియార్, కాంగ్రెస్ పార్టీకి బలమైన మద్దతుదారుడు. ఇ.వి.రామస్వామి కూడా జస్టిస్ పార్టీ ఆలోచనలను ప్రశంసించారు. కాంగ్రెస్ పార్టీలో ఇదే విన్నపములను వ్యక్తం చేశారు. తదుపరి 1925లో కాంచీపురం కాంగ్రెస్ పార్టీ సమావేశంలో విద్య మరియు ఉపాధిలో కుల ప్రాతినిధ్యం గురించి తీర్మానాన్ని ప్రతిపాదించారు. తన తీర్మానాన్ని హైకమాండ్ తిరస్కరించినందున పెరియార్ కాంగ్రెస్ పార్టీ నుండి బయటకు వచ్చారు. 1928లో ఆర్.ముత్తయ్య న్యాయకత్వంలో (జస్టిస్ పార్టీ) అన్ని ప్రభుత్వ విభాగాలలో కుల ప్రాతినిధ్య చట్టం అమలు చేయబడింది.

మొదటి శాసన సవరణ

భారత రాజ్యాంగపు అమలు తరువాత, 1951లో సెన్బగరాజన్ అనునతడు వైద్య సీట్ల నిరాకరణకు సంబంధించి హైకోర్టులో ఒక దావా వేశారు. తన సీటును తిరస్కరించడానికి కుల ప్రాతినిధ్యం కారణం అని ఆయన పేర్కొన్నారు. కుల ప్రాతినిధ్య ఆజ్ఞ రాజ్యాంగానికి విరుద్ధమని దానిని వదిలి వేయాలని హైకోర్టు తన తీర్పు ఇచ్చింది. దానికితోడు సుప్రీంకోర్టు కూడా ఆ తీర్పును బలపరిచింది. ఈ తీర్పు కారణంగా కుల ప్రాతిపదిక రిజర్వేషన్ విధానం రద్దు చేయబడింది.






ఈ తీర్పుకు వ్యతిరేకంగా తమిళనాడులో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చెలరేగాయి. రాజ్యాంగంలో సవరణ చేయాలని ఇ.వి.రామస్వామి డిమాండ్ చేశారు. పెరియార్, తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడైన కామరాజ్, ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మరియు అంబేద్కర్ మొదలగువారి ప్రయత్నాల వల్ల రిజర్వేషన్ల విధానం పొడిగింపునకు సంబంధించి సవరణ జరిగింది. భారత రాజ్యాంగంలో ఇది మొదటి సవరణ. ఈ విధంగా వెనుకబడిన మరియు ఇతర వర్గాలు రిజర్వేషన్ల అవకాశాన్ని నిలుపుకున్నాయి.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, ఆర్టికల్ 16 ప్రకారం సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారికి ప్రత్యేక అధికారాలను మరియు రాయితీలు అందించవచ్చు. ఈ నిబంధన ఆధారంగా నెహ్రూ భారత రాజ్యాంగంలో మొదటి సవరణ తీసుకువచ్చారు.

తదనుగుణంగా ఉపవిభాగాలు 15(4) మరియు 16(4) రాజ్యాంగంలో చేర్చబడ్డాయి. 1951 సవరణ నుండి రిజర్వేషన్ విధానం కారణంగా వెనుకబడిన వర్గాలు 25% మరియు షెడ్యూల్డ్ కులాలు 16% రిజర్వేషన్ పొందుతాయి.

11th Std Political Science Telugu Medium Chapter 13.indd 258 01-02-2023 10:02:05

రిజర్వేషన్‌ల విస్తరణ



వెనుకబడిన సమాజ సంక్షేమానికిగాను ముఖ్యమంత్రి ఎం.కరుణానిధి గారి పాలనా కాలంలో సట్టనాధన్ అధ్యక్షతన ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయబడింది. ఈ సట్టనాథన్ కమిషన్ సిఫారసుల ఆధారంగా 1971లో వెనుకబడిన వర్గానికి 31%, SC/ST లకు 18% రిజర్వేషన్లు నిర్ణయించబడినవి.

1979లో తమిళనాడు ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ (MS No. 1156, తేది 02. 02. 1979). ఒక ఉత్తర్వు జారీ చేసింది. ఈ ఉత్తర్వు ప్రకారం వెనుకబడిన సమాజం యొక్క వార్షిక కుటుంబ ఆదాయం 9000/-రూ॥గా నిర్ణయించబడింది. తరువాత ఆ ఉత్తర్వు ఉపహరించుకొనబడి, కొత్త ఉత్తర్వు జారీ చేయబడింది. దీనిలో వెనుకబడిన సమాజానికి 31% నుండి 50% కి మరియు ఎస్సీ/ఎస్టి లకు 18% గా రిజర్వేషన్లు పెంచబడినవి. మొత్తానికి 68% రిజర్వేషన్లు తమిళనాడులో అమలులోకి వచ్చాయి.

దీనితోపాటు 1989 సంవత్సరం షెడ్యూల్డ్ తెగల సమాజానికి ప్రత్యేక రిజర్వేషన్‌ల కేటాయింపుకు సంబంధించి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన మరో దావా సందర్భంలో భారత సుప్రీంకోర్టు ఒక తీర్పును ఇచ్చింది. దీనిద్వారా వెనుకబడిన వర్గాలు, ఎక్కువ వెనుకబడిన వర్గాలు, షెడ్యూల్డ్ కులం మరియు షెడ్యూల్డ్ తెగలు వరుసగా 30%, 20%, 18% మరియు 1% రిజర్వేషన్లు పొందాయి. మొత్తం రిజర్వేషన్లు మార్చబడి, తమిళనాడులో 69% రిజర్వేషన్లు అమల్లోకి వచ్చినవి.

కేంద్ర ప్రభుత్వంలో రిజర్వేషన్లు : మండల్ కమిషన్

ప్రధానమంత్రి వి.పి.సింగ్ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మండల్ కమిషన్ సిఫారసులను అంగీకరించింది. దీనికి సంబంధించి ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీచేసింది. ఇది కేంద్ర ప్రభుత్వ సేవలలో వెనుకబడిన వర్గాలకు 27% రిజర్వేషన్లను నిర్ధారించింది.



ఈ ఉత్తర్వును వ్యతిరేకిస్తూ ఈ ఉత్తర్వు రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తోందని సుప్రీం కోర్టులో ఇందిరా సాహ్నీ దావా వేసింది. ఈ రిజర్వేషన్ విధానం "చట్టం ముందు అందరూ సమానులే" అను సూత్రాన్ని అధిగమిస్తుందని ఆమె చెప్పారు. కానీ కేంద్ర ప్రభుత్వ సేవల్లో వెనుకబడిన వర్గాలకు 27% రిజర్వేషన్లు చట్టబద్ధం చేయవచ్చని సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది.

భారత సుప్రీంకోర్టు రిజర్వేషన్ విధానమునకు 50% నిర్ణయించింది. రాజ్యాంగంలో రిజర్వేషన్లకి సంబంధించి అత్యధిక పరిమితి పేర్కొనబడలేదు. అయినప్పటికీ సుప్రీం కోర్టు తన తీర్పులో అధిక పరిధికి మినహాయింపు ఉందని సూచించింది.

ఈ తీర్పు క్రింది అంశాలను కలిగియున్నది

50% అనేది కేంద్ర ప్రభుత్వ సేవల్లో రిజర్వేషన్ కోసం నిర్ణయించబడిన శాతము. కానీ, దీనిని దేశం యొక్కవిభిన్న వర్గాలు మరియు అసాధారణ పద్ధతులను పరిగణలోకి తీసుకొని మార్చవచ్చు. సుదూర ప్రజలు, ప్రధాన సమాజంతో కలిసిపోలేనివారు లేదా అవకాశం లేకుండా సంస్కృతిలో ప్రత్యేకమైనవారికి సుప్రీంకోర్టు నిర్ణయించిన అధిక పరిమితి నుండి మినహాయింపు అందించవచ్చు. వీరికి 50% రిజర్వేషన్ పరిమితికి మినహాయింపు ఇవ్వవచ్చునని ఈ కేసుకు తీర్పు ఇచ్చిన అదే న్యాయమూర్తులు చెప్పారు.

సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా తమిళనాడు ప్రభుత్వం 69% రిజర్వేషన్‌లు ఇస్తున్నట్లు పేర్కొంటూ తమిళనాడుకు చెందిన వినియోగదారు ట్రస్ట్ సభ్యులు కె.ఎన్. విజయన్ ఒక దావా వేశారు. అయితే సుప్రీంకోర్టు తన తీర్పులో ఇంజనీరింగ్ మరియు మెడికల్ కాలేజీలకు 50% కంటే ఎక్కువ రిజర్వేషన్లు ఇవ్వరాదని మరియు రిజర్వేషన్ల మధ్యంతర నిషేధాన్ని కూడా జారీ చేసింది.

11th Std Political Science Telugu Medium Chapter 13.indd 259 01-02-2023 10:02:06

ఈ సంఘటన 1951లో జరిగిన క్లిష్ట శాసన సంఘటనలతో సమానంగా ఉంది. జె.జయలలిత



ఆధ్వర్యంలోని ప్రభుత్వము రాష్ట్ర నిర్దేశక సూత్రాల నుండి సూచనగా పేర్కొంటూ రాష్ట్ర అసెంబ్లీలో ఒక బిల్లును ఆమోదించింది.

30.12.1993న ప్రవేశపెట్టబడిన ఈ బిల్లుకు భారత రాష్ట్రపతి 19.07.1994న ఆమోదం తెలిపారు. దీని ద్వారా 69% రిజర్వేషన్లు పూర్తి చట్టపరమైన రక్షణ పొందాయి. తమిళనాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా అప్పీలు చేయకుండా ఉండటానికి, భారత రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్డ్‌లో రిజర్వేషన్ విధానాన్ని చేర్చడానికి తమిళనాడు ప్రభుత్వం ప్రయత్నించింది.

తమిళనాడు ప్రభుత్వం ప్రతిపాదించిన 76వ సవరణను పార్లమెంటు ఆమోదించింది. భారత రాజ్యాంగంలోని 9వ షెడ్యూలులో తమిళనాడు ప్రభుత్వ రిజర్వేషన్ విధానం చేర్చబడింది. నవంబర్ 16, 1992 నుండి ఇది ఆచరణలోనికి వచ్చింది.

వివిధ వర్గాలకు అధికార వర్గం చోటు సంపాదించడానికి రిజర్వేషన్లు ఒక తాత్కాలిక ప్రయత్నం. సామాజిక మార్పు పొందుటకు సామాజిక ఆదర్శ కుల శ్రేణిని పడగొట్టాలి. శాశ్వతమైన సమానత్వం ఏర్పడాలి. కులాంతర వివాహాలు శాశ్వత సమానత్వం సాధించే మార్గాలలో ఒకటి. ఒకే కులంతో జరిగే వివాహాలు కుల వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయి. ఇవి సమాన సమాజానికి అడ్డంకిగా ఉన్నాయి. కులాంతర వివాహాలు మరియు ఆదర్శ ఆలోచనలు తీవ్రమైన సామాజిక మార్పు చేయడానికి ఉత్తమమైన వ్యూహాలు.

వెనుకబడిన వర్గాల కమిషన్

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 340 ప్రకారం భారత అధ్యక్షుడు సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన సమూహాలను గుర్తించడానికి వెనుకబడిన తరగతుల కమిషన్‌ను నియమించవచ్చు. వారి ప్రమాణాలు పరిశీలించి వారికి సంబంధించిన సిఫారసులను కూడా ప్రభుత్వానికి సమర్పించవచ్చు.





ఇప్పటివరకు భారత ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకుగాను రెండు కమిషన్లను ఏర్పాటు చేసింది.

1. కాకా కాలేల్‌కర్ కమిషన్

కాకా కాలేల్‌కర్ కమిషన్‌గా పిలువబడిన మొదటి కమిషన్ 29-01-1953లో ఏర్పడినది. ఈ కమిషన్‌లో నివేదికను పార్లమెంటులో ప్రవేశపెట్టిన అధ్యక్షుడైన జవహర్‌లాల్ నెహ్రూతో సహా 11 మంది సభ్యులు ఉన్నారు. కానీ ఈ నివేదిక ఆమోదించబడలేదు.

2. మండల్ కమిషన్

ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం సుబిందేశ్వరి ప్రసాద్ మండల్ కమిషన్‌ను 20.12.1978లో ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ కార్యదర్శిగా ఎస్.ఎస్.గిల్‌ను నియమించారు.

ఇది వెనుకబడిన వర్గాల యొక్క పరిస్థితిని గుర్తించడానికిగాను 1978లో బి.బి.మండల్ నాయకత్వంలో ఒక బృందం ఏర్పడింది. ఈ బృందం దేశమంతటా పర్యటించింది. 11 ప్రాథమిక కారణాల ఆధారంగా కమిషన్, వెనుకబడిన వర్గాలకు చెందిన 3743 కులాలను గుర్తించింది. విద్య మరియు సమాజంలో ప్రజల హోదా ఆధారంగా ఈ కమిషన్ కులాలను గుర్తించింది.

"మద్రాస్, కుల ప్రాతినిధ్యంలో ఒక మార్గదర్శక రాష్ట్రం. ఇది వెనుకబడిన తరగతులకు ప్రాతినిధ్యం ఇచ్చింది" అని మండల్ కమిషన్ తన నివేదిక యొక్క పీఠికలో తెలియజేసింది. తమిళనాడు సామాజిక న్యాయానికి పుట్టినిల్లు. ఇది మిగతా అన్ని రాష్ట్రాలకు గొప్ప మార్గదర్శకంగా నిలిచింది.

భారతదేశంలో 52% వెనుకబడిన వర్గాలకు 27% రిజర్వేషన్లు అందించాల్సి ఉంది. ఈ

11th Std Political Science Telugu Medium Chapter 13.indd 260 01-02-2023 10:02:07

రిజర్వేషన్లను అన్ని ప్రభుత్వ కేంద్ర సేవల్లో వి.పి.సింగ్ ప్రభుత్వం 13-8-1990న అమలు చేసింది. ఈ ఉత్తర్వు కారణంగా సామాజిక, విద్యా రంగాలలో వెనుకబడిన వర్గాలు కేంద్ర సేవల్లోకి ప్రవేశించాయి.

సామాజిక న్యాయ ప్రోత్సహింపు:

సామాజిక న్యాయం సాధించడానికి, రిజర్వేషన్ విధానం ఒక ముఖ్యమైన సాధనం అని తరచుగా సూచించబడుతుంది. విద్యలో మరియు ఉద్యోగాలలో రిజర్వేషన్లు సామాజిక న్యాయం సాధించే పద్ధతుల్లో ఒకటి అని మనం గ్రహించాలి. ఒకరు పుట్టుకతో హీనంగా లేదా ఉన్నతంగా లేరని సమానత్వ తత్వశాస్త్రం యొక్క ఆలోచనపై సామాజిక న్యాయానికి వర్తించాలి.

పుట్టుక ఆధారంగా విస్తృతంగా ప్రయోజనం పొందినవారు, అటువంటి స్థితి ఆధునిక ప్రపంచంలో భాగం కాదని గ్రహించాలి. ఒక ఆధునిక వ్యక్తిగా ఉండటమే చాలా ముఖ్యమైనది. మన చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరికి సమానంగా ఉండాలి అనే స్పృహ కలిగి ఉండటం చాలా ముఖ్యం.

మీకు తెలుసా?

భారత ప్రభుత్వం 1979లో రెండవ వెనుకబడిన తరగతుల కమీషన్‌ను నియమించింది. దీనికి బి.పి.మండల్ నాయకత్వం వహించారు. అందువల్ల దీనిని 'మండల్ కమిషన్' అని పిలుస్తారు. ఈ కమిషన్‌లో మన దేశంలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులను గుర్తించడానికి ప్రమాణాలను నిర్ణయించాలని, వారి అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను సిఫారసు చేయాలని కోరింది. ప్రభుత్వ ఉద్యోగాలలో, సామాజికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు 27% కేటాయింపు ఈ సిఫారసులలో ఒకటి.

1980 డిసెంబరులో మండల్ కమిషన్ సభ్యులు తమ నివేదికను అప్పటి హోం మంత్రియైన జైల్‌సింగ్‌కు సమర్పించారు. ఈ నివేదిక సమర్పించిన పిదప బి.పి.మండల్ ఈ నివేదిక రాయడానికి చాలా శ్రమ పడ్డారని, సరిగ్గా చెప్పాలంటే మనము ఉన్నత ప్రయత్నము చేసియున్నామని చెప్పారు.

తదుపరి పది సంవత్సరాలకు ఈ నివేదిక హోంమంత్రిత్వశాఖ కార్యాలయంలో ఉండినది. 1990లో ఈ నివేదికఅమలు కోసం అప్పటి జాతీయ ఫ్రంట్ ప్రధాన మంత్రి విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ (1931-2008)కు నివేదికను అమలు చేశారు. అదేసమయంలో మండల్ కమిషన్ నివేదిక దేశంలో వివాదములను మరియు తీవ్ర చర్చలను ఏర్పరచింది. జాతీయ రాజకీయ రంగం మొత్తం గందరగోళంగా ఉండినది. వి.పి.సింగ్ అవకాశవాద రాజకీయం అమలు చేసినందుకు ఆరోపణలు ఎదుర్కొన్నారు. మండల్ కమిషన్ సిఫార్సులు అమలుకు ఏ పెద్ద రాజకీయ పార్టీ మద్దతు ఇవ్వలేదు.

ఈ ఉత్తర్వును కొంతమంది ప్రజలు సుప్రీంకోర్టులో వ్యతిరేకించి అనేక కేసులను దాఖలు చేశారు. సుప్రీంకోర్టులోని 11 మంది న్యాయమూర్తులను కలిగిన ఒక ధర్మాసనం ఇరుపక్షాల వాదనలు విన్నారు. మెజారిటీతో 1992లో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఇది చెల్లుబాటు అవుతుందని ప్రకటించారు. అదేసమయంలో సుప్రీంకోర్టు ఈ కమిషన్ సిఫార్సులను సవరించాలని ప్రభుత్వాన్ని కోరింది. ఇందులో భాగంగా సమాజంలో ఆర్థికంగా మరియు సాంఘికంగా స్థిరపడిన వెనుకబడిన తరగతులకు చెందినవారికి ఈ రిజర్వేషన్లు వర్తించరాదని సుప్రీంకోర్టు కోరినది. దీని ప్రకారం సిబ్బంది మరియు శిక్షణ విభాగం సెప్టెంబర్ 8, 1993న మరో కార్యాలయ మెమోరాండం జారీ చేసింది. ఆ విధంగా వివాదం ముగిసింది. అప్పటినుండి ఈ విధానం అనుసరించబడింది.

11th Std Political Science Telugu Medium Chapter 13.indd 261 01-02-2023 10:02:07

ఇందిరా సాహ్నీ V. యూనియన్ ఆఫ్ ఇండియా AIR 1993 SC 477

- దీనిని మండల్ కమిషన్ కేసు అని కూడా పిలుస్తారు.
- జనవరి 1979న బి.పి. మండల్ అధ్యక్షతన ఆర్టికల్ 340 కింద వెనుకబడిన వర్గపు రెండవ కమిషన్‌ను ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నియమించింది.
- జనాభాలో 52% గా ఉన్న వెనుకబడిన తరగతులకు, ఎస్సీ/ఎస్.టితో పాటు 27% ప్రభుత్వ ఉద్యోగాలు రిజర్వు చేయబడ్డాయి. కమిషన్ చేసిన ప్రధాన సిఫారసులలో ఇది ఒకటి ఎస్సీ/ఎస్.టి., ఒ.బి.సి వర్గాలకు మొత్తంగా 50% వరకు రిజర్వేషన్లు చేయబడ్డాయి.
- పార్లమెంట్‌లో ఈ నివేదిక 1982, 1983లలో రెండుసార్లు చర్చించబడినది తప్ప, మండల నివేదిక సమర్పించిన చాలా కాలం వరకు ఎటువంటి చర్య తీసుకొనబడలేదు.
- ఆగస్టు 13, 1990న కేంద్రంలోని వి.పి.సింగ్ ప్రభుత్వం మండల్ కమిషన్ సిఫారసును అంగీకరించి, భారత ప్రభుత్వం క్రింద పౌరశాఖల సేవల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలలో సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు 27% రిజర్వేషన్లను ప్రకటించింది.

పదకోశము

సోదరభావం (Fraternity): భారత రాజ్యాంగంలో నిర్దేశింపబడిన సార్వత్రిక సోదరభావం.

దోపిడీ (Exploitation): వనరుల దుర్వినియోగం

సమతుల్య సంఘం (Egalitarian society): కుల మత వర్గీకరణలులేని సమాజం

ప్రత్యేక అధికారాలు (Privileges): ప్రత్యేక మానవ సంఘాల హక్కుల ప్రత్యేక పథకాలు

అన్యాయం (Injustice): ప్రజల ఇష్టానికి విరుద్ధమైన కార్యకలాపాలు

సామాజిక గుర్తింపు (Social identity): సమాజంలోని ప్రజలను గుర్తించే సూచిక

వర్ణవివక్ష (Apartheid): ఒక జాతిని మరొకటి అణచివేయడం

వర్ణ వ్యవస్థ (Varna system): సమాజంలో విభజన దృగ్విషయం

అల్పసంఖ్యాకులు (Minorities): జనాభాలో తక్కువ సంఖ్యలో గల ఒక సమూహానికి చెందిన వ్యక్తులు

రిజర్వేషన్ (Reservation): ప్రజల అభ్యున్నతికి సహాయపడే విధానం

బహుళ సమాజం (Plural society): సంస్కృతి ఆధారంగా రూపొందిన వివిధ సమాజాలు

సామాజిక మార్పు (Social change): ప్రవర్తన వైవిధ్యాన్ని సృష్టించే మార్పు.

పౌర హక్కులు (Civil rights): సమాజంలో జీవించడానికిగాను ప్రభుత్వం పౌరులకు అందించిన హక్కులు

రాజకీయ హక్కులు (Political rights): రాజకీయరంగంలో ప్రజలకు గల హక్కులు

ఆర్థిక సమానత్వం (Economic equality): ఆర్థిక పరిస్థితి పరంగా ప్రజల మధ్య సమానత్వం.

ధర్మం (Dharma): చేయవలసినవి, చేయకూడనివి

భూస్వామ్య పద్ధతి (Landlordism): భూ యజమానుల భూ దోపిడి

అణగారిన వర్గాలు (Deprived): ఆర్థికంగా, సామాజికంగా దోపిడీకి గురియైన ప్రజలు

పంచములు (Panchamer): వర్ణ వ్యవస్థలో చెప్పబడని వర్గ ప్రజలు

న్యాయం (Justice): అధికారిక విలువలను సమానంగా అందజేయడం.

11th Std Political Science Telugu Medium Chapter 13.indd 262 01-02-2023 10:02:07

మూల్యాంకనము

I. సరియైన సమాధానమును ఎంచుకొనుము

1. 'అర్హత గలిగినవి జీవించును' అను సిద్ధాంతమును రూపొందించినవారు.

అ) డెనిమ్ ఆ) రూల్స్ వెల్ట్

ఇ) డార్విన్ ఈ) పై అందరూ

2. బానిస వాణిజ్యం అనగా _____

అ) మహిళల అక్రమ రవాణా ఆ) పిల్లల అక్రమ రవాణా

ఇ) పురుషుల అక్రమ రవాణా ఈ) పైవన్నీ

3. వర్ణ వివక్ష పాలనా అంటే _____

అ) ఒక జాతి మరొక జాతిని అణగదొక్కడం ఆ) శ్వేతజాతీయులను అణచివేసే నల్లజాతీయులు

ఇ) హింస ఈ) సంపన్న సమాజం

4. నారాయణ గురు ఏ రాష్ట్రానికి చెందినవారు?

అ) ఆంధ్రప్రదేశ్ ఆ) పశ్చిమ బెంగాల్

ఇ) మహారాష్ట్ర ఈ) కేరళ

5. వైకోమ్ ఉద్యమానికి నాయకత్వం వహించినవారు _____

అ) పెరియార్ ఆ) రాజాజీ

ఇ) నెహ్రూ ఈ) గాంధీ

6. "ఆన్ ఎంక్వైరీ ఇంటూ వెల్త్ ఆఫ్ నేషన్స్" అను గ్రంథమును రాసినవారు

అ) కీన్స్ ఆ) ఆడమ్ స్మిత్

ఇ) రూసో ఈ) బోడిన్

7. రిజర్వేషన్ విధానం ఎందులకు ఏర్పరచబడినది?

అ) ఉద్ధరించడం ఆ) పురోగతి

ఇ) న్యాయము ఈ) పైవన్నియు

8. కుల వ్యవస్థ అధిక స్థాయిలో ఎక్కడ ఉంది?

అ) హిందుమతం ఆ) ఇస్లాంమతం

ఇ) క్రైస్తవమతం ఈ) జొరాస్ట్రియన్‌మతం

11th Std Political Science Telugu Medium Chapter 13.indd 263 01-02-2023 10:02:07

9. అంబేద్కర్ తన చివరి రోజులలో ఈ మతమునకు మారాడు

అ) క్రైస్తవ మతము　　ఆ) హిందూ మతం

ఇ) బౌద్ధ మతము　　ఈ) జైన మతము

10. సమాజం అంటే _____

అ) వివక్ష లేకపోవడం　　ఆ) కుల రహితం

ఇ) మత రహితం　　ఈ) పైవన్నీ

11. మండల్ కమిషన్ _____ వర్గములను అభివృద్ధి చేసినది

అ) ఎస్సీ　　ఆ) ఎస్.టి

ఇ) ఒ.బీ.సీ　　ఈ) ఒ,సి

12 కథనం : బ్రిటిష్ ఇండియాలో ప్రభుత్వ సేవలకు బ్రాహ్మణేతరులు నియమించబడ్డారు.

కారణం : కుల ప్రాతినిధ్య ఆదేశం 1921వ సంవత్సరంలో ఆమోదించబడింది.

(అ) కథనం మరియు కారణం రెండూ సరైనవి.కారణం కథనం యొక్క సరైన వివరణ.

(ఆ) కథనం మరియు కారణం రెండూ సరైనవి. కానీ, కారణం కథనం యొక్క సరైన వివరణ కాదు.

(ఇ) కథనం సరైనది. కానీ, కారణం సరైనది కాదు

(ఈ) కథనం సరైనది కాదు. కానీ, కారణం సరైనది.

II. క్రింది ప్రశ్నలకు సంక్షిప్తముగా సమాధానములు వ్రాయుము

1. సమాజము, ప్రభుత్వము మరియు కులం నిర్వచించండి.
2. కుల రహిత సమాజం – నిర్వచించండి.
3. కుల వివక్ష గురించి నీకేమి తెలియును?
4. సమానత్వం అంటే ఏమిటి?
5. దోపిడీ అంటే ఏమిటి?
6. కుల హింసను నిర్వచించండి.

III. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా సమాధానములు వ్రాయుము

1. రిజర్వేషన్ విధానముపై ఒక గమనిక రాయండి.
2. భారత రాజ్యాంగంలో ప్రస్తావించబడిన సమానత్వం గురించి వ్రాయండి.
3. కుల వ్యవస్థలపై సంక్షిప్త వివరణ ఇవ్వండి.

11th Std Political Science Telugu Medium Chapter 13.indd 264　　01-02-2023 10:02:07

4. భారతదేశంలోని కుల వివక్షత పద్ధతులను గురించి ఒక గమనిక రాయండి.

5. మండల్ కమిషన్ సిఫారసులను వివరించండి.

IV. క్రింది ప్రశ్నలకు వివరముగా సమాధానములు వ్రాయుము

1. సమాన సమాజం యొక్క ప్రాథమిక సిద్ధాంతాలను చర్చించండి.

2. పెరియార్ రాజకీయ ఆలోచనలపై సంక్షిప్త వివరణ ఇవ్వండి.

3. సమతావాదమునకు వివిధ నాయకుల పాత్ర గురించి చర్చించండి.

4. ఆధునిక ఉద్యమాల నాయకత్వంపై ఒక గమనిక రాయండి.

5. సామాజిక ఉద్యమం గురించి వివరించండి.

పరిశీలనా గ్రంథములు

1. Gauba. O.P, 'Dimension of Social Justice', National Publishing Co, New Delhi, 1983.
2. Rawls, John, 'A Theory of Justice', Universal Law Publishing Co. Pvt, Ltd, Delhi.
3. Rao, Priya, 'Development & Social Justice - A Legal Perspective'; Kalpaz Publications, Delhi, 2012.
4. Purohit . B.R; 'Social Justice in India', Rawat Publications, New Delhi, 2003.

11th Std Political Science Telugu Medium Chapter 13.indd 265 01-02-2023 10:02:07

అధ్యాయము 14

తమిళనాడులో రాజకీయ పరిణామాలు (Political Developments in Tamilnadu)



CNKG8

సంఘటనల డైరీ (Diary of Events)		
1914	-	ద్రావిడ అసోసియేషన్ ఆవిర్భావం
1916	-	దక్షిణ భారత స్వాతంత్ర్య సమాఖ్య ఏర్పడింది
1917	-	జస్టిస్ పార్టీ
1919	-	మాంటేగు–ఛేమ్స్‌ఫర్డు సంస్కరణలు.
1925	-	పెరియార్ ఆత్మగౌరవ ఉద్యమమును స్థాపించారు.
1937	-	రాజాజీ నాయకత్వంలో కాంగ్రెస్ మంత్రి సభ ఏర్పాటు.
1937	-	హిందీ వ్యతిరేక ఆందోళన
1944	-	సేలం సమావేశంలో జస్టిస్ పార్టీని ద్రావిడ కళగంగా పేరు మార్చారు
1946	-	కాంగ్రెస్, మద్రాసు మాగాణంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది
1947	-	ఓ.పి. రామస్వామి ముఖ్యమంత్రి అయ్యారు
1949	-	పి. కుమారస్వామి రాజా తన మంత్రిత్వశాఖను ఏర్పాటు చేశారు.
1949	-	ద్రావిడ మున్నేట్ర కళగం స్థాపన.
1952	-	మొదటి సాధారణ ఎన్నికలు జరిగాయి
1956	-	రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం
1965	-	హిందీ వ్యతిరేక ఆందోళన
1967	-	సి.ఎన్. అన్నాదురై నాయకత్వంలో ద్రావిడ మున్నేట్ర కళగం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.
1969	-	మద్రాసు రాష్ట్రం తమిళనాడుగా పేరు మార్చబడింది.
1969		సి.ఎన్. అన్నాదురై కన్నుమూత.
1969	-	యం. కరుణానిధి రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు.
1972	-	ఎ.ఐ.ఎ.డి.యం.కెను ఎం.జీ.రామచంద్రన్ స్థాపించారు.
1974	-	రాష్ట్ర స్వయం ప్రతిపత్తి తీర్మానాన్ని అసెంబ్లీలో ఆమోదించారు.

11th Std Political Science Telugu Medium Chapter 14.indd 266 27-02-2023 14:51:45

అభ్యసన లక్ష్యాలు

- 1900లలో మద్రాసు మాగాణంలో జరిగిన రాజకీయ చర్చల స్వభావాన్ని అర్థం చేసుకోవడం.
- బ్రాహ్మణేతర ఉద్యమం యొక్క ఆవిర్భావం మరియు తమిళనాడు రాష్ట్రంలో ద్రావిడ పార్టీల పాలనకు ఇది మార్గం సుగమం చేసిన రీతిని తెలియజేయుట.
- రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీల పాలనలో కేంద్ర రాష్ట్ర సంబంధాల స్వభావాన్ని అన్వేషించడం.
- ద్రావిడ పార్టీల సంక్షేమ పథకాలు, వాటి ప్రాముఖ్యత మరియు ప్రభావాలను తెలుసుకోవడం.
- ఏదైనా రాష్ట్రస్థాయి రాజకీయ సంకల్పం జాతీయ రాజకీయాలపై ఏమైనా ప్రభావం చూపుతుందో లేదో పరిశీలించడం.
- రాష్ట్రంలో తరువాతి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ విధానాల యొక్క వివిధ కోణాలను అర్థం చేసుకోవడం.
- రాష్ట్రంలో ద్రావిడ రాజకీయాల్లో ఏర్పడిన విచ్ఛిన్నాన్ని, వాటి ప్రభావాలను అన్వేషించడం.

14.1 తమిళనాడు రాజకీయ చరిత్ర

మిగతా భారతదేశ రాష్ట్రాలతో పోలిస్తే, తమిళనాడు ఆరోగ్యకరమైన పరిపాలన మరియు రాజకీయ సంస్కృతిని కలిగి ఉంది. స్థిరమైన ఆర్థిక జీవితం, సాంప్రదాయం యొక్క కొనసాగింపు, గతం నుండి ఇప్పటివరకు, దక్షిణ భారతదేశానికి చెందిన మద్రాసు మాగాణం బ్రిటిష్ వారి పరిపాలన మరియు రాజకీయ అవసరాల వల్ల 1801లో ఉనికిలోకి వచ్చింది. ఇది 19వ మరియు 20వ శతాబ్దములలో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్, కేరళలోని మలబార్ ప్రాంతం, దక్షిణ కర్ణాటక, ఒడిస్సా యొక్క ఉత్తర భాగం మరియు లక్షద్వీప్ మొదలగు ప్రాంతములను కలిగియుండినది.

20వ శతాబ్దం ప్రారంభంలో మద్రాసు మాగాణ రాజకీయాలు బ్రాహ్మణ, బ్రాహ్మణేతర సంఘర్షణతో ఆధిపత్యం వహించాయి. పండితులు మరియు రాజకీయ ఆలోచనాపరులు ఈ రెండు సమూహాల మధ్య విభేదాలను అర్థం చేసుకోవడానికి దక్షిణ భారత రాజకీయాలు మరియు సమాజాన్ని అర్థం చేసుకోవడం అవసరమని భావించారు.

మద్రాసు మాగాణము

అదే సమయంలో బ్రాహ్మణేతర కుల సమూహాలలో కొంతమంది సభ్యులు పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు మొదలైన వాటిలో ఉపాధి కోరారు. గ్రామీణ ప్రాంతాల నుండి నగర ప్రాంతానికి వలస వచ్చిన వారు తమ గుర్తింపును దృఢపరచకోరిరి. కాలక్రమేణా రాజకీయాలు, సంస్థలు మరియు సమాజంలో బ్రాహ్మణులు అనుభవిస్తున్న అధికారాలు, అధికారాల గుత్తాధిపత్యాన్ని సవాలు చేసిరి.

"ద్రావిడన్" అనే పదాన్ని పండితులు మరియు తమిళేతరులు ఆర్యేతర తమిళం మాట్లాడే ప్రజలను గుర్తించడానికి ఉపయోగించారు. అదే సమయంలో బ్రాహ్మణులు ఆర్య సంస్కృతి నాగరికత యొక్క సంరక్షకులుగా గుర్తించబడ్డారు. ఇక్కడ బ్రాహ్మణేతరులు ద్రావిడియన్‌లుగా మరియు తమిళ భాష, సంస్కృతి మరియు నాగరికత యొక్క సంరక్షకులుగా పరిగణించబడ్డారు.

14.2 ద్రావిడ ఉద్యమం యొక్క ఆవిర్భావం

బ్రాహ్మణేతరుల తమిళ గుర్తింపు, సంస్కృతి, సామాజిక, రాజకీయ మరియు ఆర్థిక ఆసక్తిని కాపాడటానికి, ప్రోత్సహించడానికి 'ద్రావిడ ఉద్యమం' అని పిలువబడే ఉద్యమం మాగాణంలో బ్రాహ్మణేతరుల బృందం ప్రారంభించింది.

ద్రావిడులు మరియు బ్రాహ్మణేతరుల గుర్తింపు

కాలనీల పాలన 1801లో మద్రాసు మాగాణంను బహు భాషా మాగాణంగా (తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ మరియు తుళు) ఏర్పాటు చేసింది. మద్రాసు మాగాణం యొక్క రాజకీయ అభివృద్ధిలో భారతదేశం యొక్క వైవిధ్యాన్ని గమనించవచ్చు. ఉత్తర భారతదేశపు

11th Std Political Science Telugu Medium Chapter 14.indd 267 27-02-2023 14:51:45

ఇతర ప్రాంతములలో ఒక సంస్కృత, వేద కేంద్రీకృత భారతీయ సంస్కృతి పరిచయం చేయబడినది. వీటితోపాటు 1837వ సంవత్సరం బ్రాహ్మి లిపిని జేమ్స్ ప్రిన్స్‌సేప్ అర్థంచేసుకొనగలిగెను మరియు ఇతర పరిశోధకులచే దక్షిణ భారతదేశ భాషలపైన జరుపబడిన పరిశోధనలు (ఎల్లిస్ 1816 మరియు కాల్డ్‌వెల్ 1856) భారతదేశము ఇండో-ఆర్యన్ లేదా ఇండో-జర్మన్ భాషల సమూహం గుర్తించబడింది. వేదరహిత సంస్కృతముకాని సంస్కృతులు గుర్తింపు పొందలేదు.



ఫ్రాన్సిస్ వైట్ ఎల్లీస్

ఫ్రాన్సిస్ వైట్ ఎల్లీస్ (1777-1819) మద్రాసునందలి ఈస్ట్ ఇండియా కంపెనీకు చెందిన ప్రసిద్ధిగాంచిన ఉద్యోగిగా ఉండెను. 1810వ సంవత్సరములో ఇతను మద్రాసు గవర్నర్ అయ్యెను. 1812వ సంవత్సరములో ఇతను కంపెనీ ఉద్యోగులకు దక్షిణ భారతదేశ భాషలలో తర్ఫీదు ఇచ్చుటకు గాను ఫోర్ట్ సెయింట్ జార్జ్ కళాశాలను స్థాపించెను. ఎల్లీస్ తమిళము మరియు సంస్కృత భాషలలో ప్రావీణ్యుడయ్యెను. ఇతను తిరుక్కురల్‌ను అమితంగా ఇష్టపడి 'అరత్తుపాల్' లోని 18 అధ్యాయములను తర్జుమా చేసెను. అలెగ్జాండర్ కాంప్‌బెల్ గ్రంథమయిన "తెలుగు వ్యాకరణం"లో (Telugu Grammar) ఇతను వ్రాసిన ముందుమాటలో దక్షిణ భారతదేశ భాషల "**ద్రావిడ ఆధారం**" అను విషయమును వివరించెను. తమిళము, తెలుగు, కన్నడ, మలయాళం, తుళు మొదలగు దక్షిణ భారతదేశ భాషలు సంస్కృత కుటుంబమునకు చెందినవి కావని వీటిని "ద్రావిడ భాషా కుటుంబం" అని వర్గీకరించవచ్చునని వివరించెను. ప్రాచీన భాషయైన తమిళమును ప్రధానంగా కలిగిన ద్రావిడ భాషా కుటుంబమను భావనను మొట్టమొదటిగా తెలియజేసిన వ్యక్తి ఎల్లీస్. ఈ కారణము చేత ఇతనిని "తమిళ పునరుజ్జీవనము యొక్క ప్రధముడి"గా అయోతిధాసర్ పొగిడెను.

రాబర్ట్ కాల్డ్‌వెల్ (1814 - 1891) క్రైస్తవ మతబోధకుడైన ఇతను 1838వ సంవత్సరములో మత ప్రచారమునకు గాను తిరునెల్వేలిలోని ఇడైయన్‌కుడి ప్రాంతమునకు వచ్చెను. ఇతను మత ప్రచారముతో బాటు విద్య మరియు భాషా పరిశోధనలను కొనసాగించెను. ఇతని ప్రసిద్ధి గాంచిన పరిశోధనా గ్రంథమైన "**ద్రావిడ లేదా దక్షిణ భారతదేశ భాషల సాహిత్యం**" 1856వ సంవత్సరములో ప్రచురించబడినది. ఈ గ్రంథము ద్వారా అతను తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, తుళు మొదలగు భాషలు సంస్కృత భాషా కుటుంబమునకు చెందననెవని, వీటిని "**ద్రావిడ భాషా కుటుంబము**"నకు చెందినవిగా వర్గీకరించవచ్చునని తగిన ఆధారములతో తెలియజేసెను. అందులో తమిళ భాష ప్రాచీనమైనదని, క్రైస్తవ మత గ్రంథములలో కూడా తమిళ పదములు చోటుచేసుకొనినవని వివరించెను. 1816లో ఎల్లీస్ ప్రతిపాదించిన 'ద్రావిడ భాషా కుటుంబం' అను భావనను 1856లో తన గ్రంథము ద్వారా నిరూపించిన వ్యక్తి కాల్డ్‌వెల్. ఇతను 'తిరునెల్వేలి చరిత్ర' అను గ్రంథమును రచించెను. ఇతని భార్యయైన ఎల్లీస్ మాల్ట్ కూడా ఈ ప్రాంతంలో మహిళా విద్యకు ఎనలేని సేవ చేసిరి. కాల్డ్‌వెల్ రచనలు ద్రావిడ భాషల గుర్తింపును, ప్రాచీనతను తెలిపినవి.



రాబర్ట్ కాల్డ్‌వెల్

జేమ్స్ మరియు దక్షిణ భారత భాషలపై పరిశోధనలు జరిపిన పరిశోధకులు ఇది ఒకే విధమైన లక్షణాలను కలిగిన సంస్కృతిని కలిగినవి కాదు అని, బౌద్ధ మరియు ద్రావిడ వారసత్వములు కూడా ఇందులో ఉన్నవని నిరూపించిరి. దక్షిణ భారతదేశములో ప్రత్యేకించి బహుభాషా సంస్కృతి కలిగిన మద్రాసు మాగాణములో, బ్రాహ్మణేతరుల మధ్య, ద్రావిడ భాషా సమూహములు మరియు ద్రావిడ వారసత్వం మొదలగునవి ద్రావిడ సంస్కృతి అభివృద్ధికి దారి చూపినవి.

11th Std Political Science Telugu Medium Chapter 14.indd 268 27-02-2023 14:51:46

1) బ్రాహ్మణులు, బ్రాహ్మణేతరులపై తమ ఆధిపత్యాన్ని కోరడం మరియు 2) బ్రాహ్మణులకు విద్య మరియు ఉద్యోగవకాశాలలో గల ప్రాతినిధ్యం మొదలగు రెండు గుర్తింపులను బ్రాహ్మణేతరుల గుర్తింపుగా మార్చిరి. మహారాష్ట్రలో కూడా జ్యోతిభాపూలే ఇటువంటి ఒక బ్రాహ్మణేతర ఉద్యమమును చేపట్టెను. ఈ విధముగా ద్రావిడం అను పదం దక్షిణ భారతదేశంలో బ్రాహ్మణేతరుల గుర్తింపుగా మారినది.



జ్యోతిభాపూలే

మద్రాసు మాగాణపు బ్రాహ్మణేతరుల సమస్యలను జాతీయ నాయకులు పట్టించుకొనలేదనెడి కొరత బ్రాహ్మణేతరులకు ఉండినది. 1852వ సంవత్సరం గాజుల లక్ష్మీ నరసు చెట్టి దీనిని తెలియజేసి ఆంగ్లేయ భారతీయ సమాఖ్య నుండి వైదొలగి, మద్రాసు బ్రాహ్మణ సంఘం అను పేరిట ఒక సంస్థను స్థాపించెను. సిపాయిల తిరుగుబాటుకు తదుపరి కాలములో ఉండిన బ్రాహ్మణేతర నాయకులు రాజకీయ సంస్కరణల కంటే సామాజిక సంస్కరణలకు అధిక ప్రాముఖ్యతను ఇచ్చిరి. 1909లో మింటో మార్లే సంస్కరణలు ప్రవేశపెట్టిన తరువాత, మద్రాసు మాగాణమునకు చెందిన బ్రాహ్మణేతర నాయకులు విద్య మరియు ఉపాధిలో వారికి తగిన ప్రాతినిధ్యాలను కోరుతూ నిరసనలు ప్రారంభించారు.



గవర్నర్స్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడైన సర్ అలెగ్జాండర్ గోర్డాన్ కార్డి అనునతడు, జనాభాలో 3% మాత్రమే ఉన్న బ్రాహ్మణులు అధిక అవకాశాలు పొందుచున్నారని నిరూపించడానికి గాను 1913లో గణాంక వివరాలను సమర్పించారు.

14.3 జస్టిస్ పార్టీ

అప్పటి భారత జాతీయ కాంగ్రెస్ రాజకీయ సంస్థ బ్రాహ్మణులచే ఆధిపత్యం చెలాయించబడి, బ్రాహ్మణేతర సభ్యుల డిమాండ్లను పరిగణనలోనికి తీసుకోవడానికి నిరాకరించింది. అందువల్ల మద్రాసు మాగాణంకి చెందిన బ్రాహ్మణేతర నాయకులు తమకైన రాజకీయ సంస్థను గూర్చి ఆలోచించడం ప్రారంభించారు. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పడిన రాజకీయ సంస్కరణలు, అవకాశాలు మరియు సంస్థలలో ప్రాతినిధ్య అవకాశాలు వారి ఆలోచనలను ఉత్తేజపరిచాయి.







1916లో డా॥ టి.యం. నాయర్, పిట్టిత్యాగరాయర్ మరియు డా॥ సి.నటేశన్ మొదలగువారు బ్రాహ్మణేతరుల సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలను రక్షించడానికి మరియు ప్రోత్సహించడానికి దక్షిణ భారత స్వాతంత్ర్య సమాఖ్యను స్థాపించారు. ఈ దక్షిణ భారత లిబరల్ ఫెడరేషన్ జస్టిస్ పార్టీగా ప్రసిద్ధి చెందింది. 'జస్టిస్ పార్టీ' అను పేరు ఆంగ్లపత్రిక అయిన 'జస్టిస్' పేరు మీదుగా గ్రహించబడినది. 1919 చట్టం వారి నిరంతర ప్రయత్నాల ద్వారా శాసనమండలి ఎన్నికలలో బ్రాహ్మణేతరులకు సీట్ల రిజర్వేషన్లు లభించినవి.

జస్టిస్ పార్టీ యొక్క ప్రధాన లక్ష్యాలు

i) దక్షిణ భారతదేశ బ్రాహ్మణేతరుల విద్య, సామాజిక, ఆర్థిక, రాజకీయ మరియు భౌతిక పురోగతిని సృష్టించడం మరియు ప్రోత్సహించడం.

ii) రాజ్యాంగ ప్రభుత్వం ద్వారా బ్రాహ్మణేతరుల అభ్యున్నతి కోసం పని చేయడం.

iii) రాజ్యంగబద్ధమైన ప్రాతినిధ్య ప్రభుత్వాన్ని ఏర్పరచడం.

11th Std Political Science Telugu Medium Chapter 14.indd 269 27-02-2023 14:51:48

iv) బ్రాహ్మణేతరుల కోరికలకు అనుకూలంగా ప్రజాభిప్రాయాన్ని సృష్టించడం.










1919 మాంటేగు ఛేమ్స్‌ఫర్డ్ సంస్కరణలు మాగాణములలో ద్వంద పరిపాలనను ప్రవేశపెట్టాయి. దీని ద్వారా ఎన్నికైన భారత సభ్యుల కోసం కొన్ని విభాగాలు కేటాయించబడాయి. 1920లో ద్వంద పరిపాలనలో జరిగిన మొదటి ఎన్నికలలో సహాయనిరాకరణ ఉద్యమములో భాగంగా భారత జాతీయ కాంగ్రెస్ ఎన్నికలను బహిష్కరించింది. కానీ చాలా మంది కాంగ్రెస్ సభ్యులు వేర్వేరు గుర్తింపులలో ఎన్నికలలో పోటీ చేసిరి. ఈ ఎన్నికలలో జస్టిస్ పార్టీ మెజారిటీ సీట్లను గెలుచుకుంది. ఎ.సుబ్బారాయలు మద్రాసు ముఖ్యమంత్రి అయ్యారు. అతను మరణించిన తరువాత పనగల్ రాజా 1921లో మద్రాసు ముఖ్యమంత్రి అయ్యారు.




14.4 జస్టిస్ పార్టీ భాగస్వామ్యము

తరువాతి ఎన్నికలలో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ జస్టిస్ పార్టీ 1921 నుండి 1937 వరకు వరుసగా అధికారాన్ని కొనసాగించింది. వారు అనేక సంస్కరణలను ప్రవేశపెట్టారు. కుల ప్రాతిపదిక ఉత్తర్వులు ద్వారా వారు బ్రాహ్మణేతర వర్గాలకు తగిన సంఖ్యలో అవకాశాలు నిర్ధారింపబడినవి. వారు ప్రజా రహదారులు, రవాణా, బావులు, భోజనశాలలలో సూద్రులు మరియు పంచమాలపై ఉండిన వివక్షను తొలగించారు. వారు క్రొత్తగా ఏర్పాటు చేసిన హిందూమత ఎండోమెంట్ ద్వారా ఆలయ వ్యవహారాలను నియంత్రించారు. పంచమాలలో (పంచమి భూమి) క్రొత్త పట్టణాలను మరియు పారిశ్రామిక ఎస్టేట్‌లను పరిచయం చేశారు. అణగారిన తరగతుల పిల్లలకు విద్యను అందించడానికి ప్రత్యేక ప్రయత్నాలు జరిగాయి. మొదటిసారిగా వారు కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేశారు. వైద్యవిద్యకు ప్రాథమిక అర్హతగా ఉండిన సంస్కృతం జ్ఞానం, తొలగించబడింది. ఇది బ్రాహ్మణేతర విద్యార్థులు వైద్య విద్యలో ప్రవేశించడానికి వీలు కల్పించింది.



డా॥ముత్తులక్ష్మీ మరియు ఇతరుల చొరవతో తమిళనాడులో దేవదాసీ వ్యవస్థను రద్దు చేశారు. మహిళలు ఓటు హక్కును పొందారు. సహకార సంఘాలను ప్రోత్సహించారు. మిరాస్‌దారి వ్యవస్థ రద్దు

11th Std Political Science Telugu Medium Chapter 14.indd 270 27-02-2023 14:51:49

చేయబడింది. 1923లో అనేక నీటి పారుదల పథకాలు ప్రవేశ పెట్టబడ్డాయి. అన్నామలై విశ్వవిద్యాలయం మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయం వీరి పాలనలో స్థాపించబడ్డాయి. కొన్ని రంగాలు వీరి పాలనలో అశ్రద్ధ చేయబడినప్పటికీ, జస్టిస్ పార్టీ అత్యంత విజయవంతమైన ప్రభుత్వాన్ని అందించినది.

14.5 పెరియార్ ఇ.వి.రామసామి



పెరియార్ ఇ.వి రామసామి హిందీని తప్పనిసరి పాఠ్యాంశంగా పరిచయం చేయాలనే రాజాజీ నిర్ణయాన్ని ఉత్తర సామ్రాజ్యవాదాన్ని స్థాపించడానికిగాను తమిళ భాషా సంస్కృతిని నాశనం చేసే చర్యగా భావించారు. ఆర్యన్ బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని నిర్ధారించడానికి, హిందీని కొనసాగించడం ద్రావిడులను లోబరుచుకునే ప్రయత్నంగా లెక్కించబడినదని పెరియార్ పేర్కొన్నారు.

మద్రాసు మాగాణంలో భారీ హిందీ వ్యతిరేక ఆందోళన ఏర్పడిన ఫలితంగా పెరియార్‌ను ప్రాంతీయ ప్రభుత్వం ఖైదు చేసింది. 15 సంవత్సరాలలో అతను 23 సార్లు జైలుకు వెళ్ళి 'సిరైపరవై' అను మారు పేరు పొందాడు. హిందీ వ్యతిరేక ఆందోళనకుగాను 1938లో పెరియార్ జైలుపాలయిన తరువాత అతను జస్టిస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. అదే సంవత్సరములో జస్టిస్ పార్టీ తమిళనాడును బ్రిటిష్ ప్రభుత్వంలో ప్రత్యేక రాష్ట్రంగా మార్చాలని, అది భారత రాష్ట్ర కార్యదర్శి యొక్క ప్రత్యక్ష నియంత్రణలో ఉండాలని ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

మద్రాసు మాగాణపు కాంగ్రెస్‌లో మార్గదర్శక పాత్ర పోషించిన పెరియార్ ఇ.వి రామస్వామి, తమిళనాడు కాంగ్రెస్ కమిటీ రాజకీయరంగంలో బ్రాహ్మణేతరులకు కార్యాచరణ ప్రాతినిధ్యానికి అనుకూలంగా తీర్మానాలను స్వీకరించడానికి తనవంతు ప్రయత్నం చేసెను. అతను వైకోమ్ సత్యాగ్రహానికి సమర్థవంతమైన నాయకత్వాన్ని వహించెను. కాంగ్రెస్ పార్టీ స్థాపించిన చేరన్‌మాదేవి గురుకులాలలో జరిగిన కుల వివక్షకు వ్యతిరేకంగా తీవ్ర ప్రచారం చేశాడు.

కాంగ్రెస్ తన ప్రయత్నములను స్వీకరించడానికిగాను పెరియార్ చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనప్పుడు, అతను కాంగ్రెస్‌ను విడిచిపెట్టి 1925లో ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించాడు. అతను సామాజిక సంస్కరణల కోసం ప్రచారం చేశాడు. ముఖ్యంగా కుల వ్యవస్థ నిర్మూలన మరియు మహిళలపై లింగ ఆధారిత ఆంక్షలు, వంశపారంపర్య అర్చకత్వాన్ని తిరస్కరించడం కోసం ప్రచారం చేశాడు. ప్రతి రంగానికి చెందిన పాత మూఢనమ్మకాలు మరియు ఆచారాలకు వ్యతిరేకంగా ఆత్మగౌరవ ఉద్యమం తీవ్రంగా ప్రచారం చేసింది. అటువంటి అహేతుక సంప్రదాయాలు మరియు అసమానతలను సమర్థించడం మరియు కొనసాగింపులో మతం పాత్రను ఈ ఉద్యమం ప్రశ్నించింది. మతం మరియు ఆచారాల పేరిట కొనసాగుతున్న హేతువాదం మరియు ఇతర అసమానత్వ నడవడికలను ఖండించినది.

ఆత్మగౌరవ ఉద్యమం దాని సభ్యులను, ఇంటిపేరు మరియు కుల, మతపరమైన గుర్తింపులను వదులుకోవాలని ఆజ్ఞాపించింది. ఇది ఆత్మగౌరవ వివాహాలను పరిచయం చేసింది. ఇది అంటరానితనానికి వ్యతిరేకంగా కాకుండా కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, కుల ఆధారిత వైకల్యాలు, వ్యక్తులపై విధించిన అఘాయిత్యాలకు వ్యతిరేకంగా కూడా పోరాడింది.

ఆత్మగౌరవ ఉద్యమం కేవలం మహిళల హక్కులను గురించి మాట్లాడడమే కాక, సమాన హక్కులు, సమాన హోదా మరియు మహిళలకు సమాన అవకాశాల కోసం ప్రచారం చేసింది. మహిళా స్వాతంత్ర్యమునకు ఆత్మగౌరవ ఉద్యమము చేసిన సేవ అసమానమైనది. దీనికిగాను ఒక మహిళా సమావేశములో ఇ.వి.రామసామికి 'పెరియార్' అనే బిరుదు ఇవ్వబడింది. పెరియార్ పత్రికలైన 'కుడియరసు', 'తిరుగుబాటు' మరియు 'రివోల్ట్' వంటివి ఆత్మగౌరవ ఉద్యమ ఆదర్శాలపై సమర్థవంతమైన ప్రచారాన్ని కొనసాగించాయి.

11th Std Political Science Telugu Medium Chapter 14.indd 271 27-02-2023 14:51:49



14.6 ఆత్మగౌరవ ఉద్యమము

1929లో మొదటి ఆత్మగౌరవ సమావేశం చెంగల్పట్టులో జరిగింది. 1937లో జరిగిన కీలకమైన ఎన్నికలలో సి.రాజగోపాలాచారి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను గెలుచుకుంది. ఈ విజయం జస్టిస్ పార్టీ క్షీణించడం వల్ల జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. రాజాజీ మద్రాసు మాగాణమునకు ప్రధానమంత్రి (Premier) అయ్యారు.

అధికారం చేపట్టిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల్లో హిందీని తప్పనిసరి పాఠ్యాంశంగా ప్రవేశపెట్టింది. ఇందుకుగాను పెరియార్ హిందీ వ్యతిరేక ఆందోళనను ప్రారంభించారు. పెరియార్ నిర్వహించిన ఆందోళనలలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అప్పుడే కమ్యూనిస్ట్ పార్టీ (అధికారంగా 1925లో ప్రారంభించబడింది) వ్యవస్థీకృత సాంఘీక కార్యక్రమాలలో మరియు కార్మిక ఉద్యమాలలో చురుకుగా పాల్గొనినది. యం.సింగారవేలు మరియు అతని సహాయకులు ఆత్మగౌరవ ఉద్యమం యొక్క సామాజిక సంస్కరణ కార్యక్రమాల ద్వారా ప్రజలను ఆకట్టుకున్నారు. ఇది కమ్యూనిస్టు యొక్క ఆర్థిక కార్యక్రమానికి మద్ధతునిచ్చింది. ఈ రెండు ఉద్యమాలు ఒక సాధారణ కార్యక్రమంలో (ఈరోడ్ పథకం) పనిచేయడానికి అంగీకరించాయి.



ఆత్మగౌరవం ఉద్యమం యొక్క లక్ష్యాలు

i) ద్రావిడ సమాజాన్ని నిజంగా హేతుబద్ధంగా మార్చడానికిగాను సంస్కరించడం.

ii) ప్రాచీన తమిళ నాగరికత యొక్క సత్యాన్ని ద్రావిడులకు బోధించడం.

iii) ఆర్యన్ సంస్కృతి ఆధిపత్యం నుండి ద్రావిడ సమాజాన్ని రక్షించడం.

iv) బ్రాహ్మణ ప్రభావం మరియు మూఢనమ్మకాలను తొలగించడం ద్వారా హిందూమతాన్ని సంస్కరించడం.

సాధారణంగా బ్రాహ్మణేతరులు మరియు యువతలో సామాజిక అవగాహన కల్పించడం ద్వారా ద్రావిడ సంస్కృతిని మెరుగుపరచాలని పెరియార్ కోరుకున్నారు. బ్రాహ్మణ అర్చకత్వం లేకుండా నిర్వహించిన ఆత్మగౌరవ వివాహాలను ఆయన సమర్థించారు. ప్రజలు, మతపరమైన వేడుకలు చేయరాదని సామాజిక సంఘటనలలో బ్రాహ్మణుల సేవలను ఉపయోగించరాదని ప్రజలను కోరెను.

జస్టిస్ పార్టీ క్షీణత

1929 వరకు ఆత్మగౌరవ ఉద్యమం మద్రాసు మాగాణంలో బలీయమైన ఉద్యమంగా ఉండినది. 1930లో జస్టిస్ పార్టీ మాగాణంలోని రాజకీయరంగంలో క్షీణతను ఎదుర్కొంది. ఈ క్షీణతకు మూడు ప్రధాన కారకాలు కారణమయ్యాయి. మొదటగా పార్టీ సమాజంలోని అణగారిన వర్గాలు మరియు మైనారిటీల మధ్య మద్దతు కోల్పోయింది. రెండవదిగా పెరియార్ ఆధ్వర్యంలోని ఆత్మగౌరవ ఉద్యమం మరింత తీవ్రంగా మారింది. చివరకు జస్టిస్ పార్టీ యొక్క ఉన్నత మరియు బ్రిటిష్ అనుకూల ధృక్పథం కూడా దాని క్షీణతకు గణనీయంగా దోహదపడింది.

14.7 హిందీ వ్యతిరేక ఆందోళన

మహాత్మా గాంధీకి పెరుగుతున్న ప్రజాదరణ, జస్టిస్ పార్టీ క్షీణత మరియు పెరియార్ ఎన్నికల రాజకీయాల్లోకి రావడానికి నిరాకరించడం మొదలగు కారణాల వలన భారత జాతీయ కాంగ్రెస్ 1937లో మద్రాసు మాగాణపు ఎన్నికలలో విజయం సాధించింది. రాజగోపాలాచారి ప్రధానమంత్రి అయ్యారు.

11th Std Political Science Telugu Medium Chapter 14.indd 272 27-02-2023 14:51:49

అతను పూర్తి మద్యపాన నిషేధాన్ని ప్రవేశపెట్టాడు. జమిందారీ వ్యవస్థను రద్దు చేశాడు. అణగారిన వర్గాలకు ఆలయ ప్రవేశానికి ఆంక్షలను తొలగించే చట్టాలను ప్రవేశపెట్టాడు. అయినప్పటికీ అనేక పాఠశాలలను మూసివేయడానికి, పాఠశాలల్లో హిందీని తప్పనిసరి భాషగా ప్రవేశపెట్టడానికి దారితీసిన అతని చర్యలు 1937లో హిందీ వ్యతిరేక ఉద్యమ ఏర్పాటుకుగాను ఆత్మగౌరవవాదులు మరియు మరియమలై అడిగల్ వంటి తమిళ జాతీయవాదుల కోపాలను రేకెత్తించాయి. పెరియార్ వంటి వేలాది మంది ఖైదు చేయబడ్డారు. అంతేగాక పలువురు చెరసాలలోనే మరణించారు.



సేలం సమావేశం, 1944

1944లో పెరియార్ నాయకత్వంలో సేలం సమావేశంలో జస్టిస్ పార్టీ పేరును ద్రావిడ కళగంగా మార్చడానికిగాను ఒక చారిత్రక తీర్మానం చేయబడింది. పెరియార్ 'ద్రావిడ నాడు' సమావేశాన్ని నిర్వహించి స్వయం ప్రతిపత్తిని కలిగిన ద్రావిడుల దేశాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ద్రావిడుల కోసం తన ప్రసిద్ధ నినాదమైన "ద్రావిడ నాడు ద్రావిడులకే" అని ఉచ్చరించారు.

ప్రత్యేక ద్రావిడ నాడు డిమాండ్ కాకుండా ద్రావిడ కళగం మతపరమైన ఆచారాలు, సంప్రదాయాలను ఖండించే, కించపరిచే కుల రహిత సమాజాన్ని స్థాపించాలని కోరుకున్నారు.

ద్రావిడ కళగం, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల ప్రజలలో ముఖ్యంగా విద్యార్థులలో బాగా ప్రాచుర్యం పొందింది. చాలా మంది బ్రాహ్మణేతర నాయకులు, విద్యార్థులు తమిళ గుర్తింపును ప్రతిబింబిస్తూ తమ పేరును మార్చుకున్నారు.

హిందీ వ్యతిరేక ఉద్యమం 1965:

భారత రాజ్యాంగములోని ఆర్టికల్ 313లోని నిబంధనలకు అనుగుణంగా హిందీని జనవరి 26, 1965న ఇండియన్ యూనియన్ యొక్క అధికారిక భాషగా చేర్చారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ, ద్రావిడ మున్నేట్ర కళగం 1965, జనవరి 26ను సంతాప దినంగా ప్రకటించాలని నిర్ణయించింది. పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేశారు. తమిళనాడు పెద్ద ఎత్తున హిందీ వ్యతిరేక ఆందోళనను చేసింది. ఈ ఆందోళన కారణంగా విద్యార్థి సమాజంలో డి.ఎం.కె.కు గణనీయమైన మద్దతు లభించింది. మరోవైపు కాంగ్రెస్ పార్టీ తమిళనాడు రాష్ట్రంలో తన స్థావరాన్ని, మద్దతును కోల్పోయింది. ఇంతలో ద్రావిడ మున్నేట్ర కళగం న్యాయ స్వయంప్రతిపత్తికి అనుకూలంగా ద్రావిడనాడు డిమాండును ఉపసంహరించుకుంది. ఈ పార్టీ తమిళనాడు ఎన్నికల రాజకీయాల్లో చురుకుగా పాల్గొని రాష్ట్రంలో పాలక పార్టీగా మారింది.

14.8 రెండవ ప్రపంచ యుద్ధకాలంలో మరియు యుద్ధానికి తరువాత ద్రావిడ ఉద్యమం



1939లో రెండవ ప్రపంచ యుద్ధంలో భారతదేశ ప్రవేశాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ మంత్రి సభ రాజీనామా చేసింది. మద్రాసు మాగాణంలో రాజాజీ మంత్రి వర్గం రాజీనామా చేసింది. కానీ పెరియార్ ద్రావిడ నాడు డిమాండును లేవనెత్తారు. సాంఘిక సాంస్కృతిక సమానత్వానికి ముందుగా పొందు స్వాతంత్ర్యం తమిళ ప్రయోజనాలకు హానికరం అన్నారు. 1949లో ద్రావిడ కళగం పేరు 'ద్రావిడ మున్నేట్ర కళగం'గా అన్నాదురైచే మార్చబడినది.

1951వ సంవత్సరం సుప్రీంకోర్టు ఉన్నత విద్యలో కుల ఆధారిత రిజర్వేషన్లను రద్దుపరచింది. కావున పెరియార్ ద్రావిడ పార్టీ ఈ రిజర్వేషన్లను పొందడం కొరకు మరలా పోరాటం ప్రారంభించింది.



కాంగ్రెసు అధ్యక్షుడు 'కామరాజర్' ఈ రిజర్వేషన్ల గురించి తన పైస్థాయి పార్టీ అధ్యక్షులకు

11th Std Political Science Telugu Medium Chapter 14.indd 273 27-02-2023 14:51:50

మీకు తెలుసా?

వరుస సంఖ్య	మద్రాసు మాగాణం ముఖ్యమంత్రులు	సంవత్సరం
1	ఎ. సుబ్బరాయలు రెడ్డి	1920 – 1921
2	పనగల్ రాజా	1921 – 1926
3	పి. సుబ్బరాయన్	1926 – 1930
4	పి. మునుసామి నాయుడు	1930 – 1932
5	బొబ్బిలి రాజా	1932 – 1937
6	పి.టి. రాజన్	1936
7	కే.వి. రెడ్డి నాయుడు	1937
8	సి. రాజాజి	1937 – 1939
(గమనిక: తమిళనాడు ప్రభుత్వ గవర్నరు నియంత్రణలో ఉండిన సంవత్సరం (1939 అక్టోబర్ 29 నుండి 1946 ఏప్రిల్ 30 వరకు)		
9	టి. ప్రకాశం	1946 – 1947
10	ఓ.పి. రామస్వామి రెడ్డి	1947 – 1949
	ముఖ్యమంత్రులు (ఎన్నికలు అమలుకు వచ్చిన పిదప)	
11	పి.యస్. కుమారస్వామిరాజా	1949 – 1952
12	సి. రాజాజి	1952 – 1954
13	కె. కామరాజ్	1954 – 1957
14	కె. కామరాజ్	1957 – 1962
15	కె. కామరాజ్	1962 – 1963
16	ఎం. భక్తవత్సలం	1963 – 1967
17	సి.ఎన్. అన్నాదురై	1967 – 1969
18	ము. కరుణానిధి	1969 – 1971
19	ము. కరుణానిధి	1971 – 1976
20	ఎం.జి. రామచంద్రన్	1977 – 1980
21	ఎం.జి. రామచంద్రన్	1980 – 1984
22	ఎం.జి. రామచంద్రన్	1985 – 1987
23	జానకి రామచంద్రన్	1988
24	ము. కరుణానిధి	1989 – 1991
25	జే. జయలలిత	1991 – 1996
26	ము. కరుణానిధి	1996 – 2001
27	జే. జయలలిత	2001
28	ఓ. పన్నీర్‌సెల్వం	2001 – 2002
29	జే. జయలలిత	2002 – 2006
30	ము. కరుణానిధి	2006 – 2011
31	జే. జయలలిత	2011
32	ఓ. పన్నీర్‌సెల్వం	2012 (మధ్యంతర)
33	జే. జయలలిత	మే 16, 2016 – డిసం 5, 2016
34	ఓ. పన్నీర్‌సెల్వం	డిసం 2016 – ఫిబ్ర 2017
35	ఇ. పళనిసామి	16 ఫిబ్ర 2017 – మే 2021
36	ఎం.కె.స్టాలిన్	మే 07, 2021 నుండి నేటి వరకు

11th Std Political Science Telugu Medium Chapter 14.indd 274 27-02-2023 14:51:50

తెలియజేశారు. దానితో సాంఘిక, విద్యా విధానంలో వెనుకబడిన తరగతులవారికి అవకాశం కల్పించాలని రాజ్యాంగ ఆమోదం కల్పించారు.

14.9 రాజాజీ పాలన (1952-54)



భారతదేశంలో మద్రాసు రాష్ట్ర రాజకీయాలు, సంస్కరణవాదుల మధ్య పోరాటానికి సాక్షిగా నిలిచాయి. గణతంత్ర రాజ్యాంగం ప్రకారం మద్రాసులో మొదటి ఎన్నికైన మంత్రిత్వ శాఖకు నాయకత్వం వహించిన రాజాజీ, మళ్ళీ పాఠశాలల సంఖ్యను తగ్గించారు. పాఠశాలల్లో హిందీని మెరుగుపరచడానికి ప్రయత్నించారు. సవరించిన పథకపు ప్రాథమిక విద్య మరియు, వృత్తి విద్యగా ప్రసిద్ధిచెందిన వంశ పారంపర్య వృత్తుల యొక్క (కులకల్వి) అభ్యసనాన్ని ప్రవేశపెట్టారు.

ద్రావిడ నాయకులు రాజాజి చర్యలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త నిరసనను ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకులలో ఒక విభాగం కూడా రాజాజీ ప్రతిపాదనలపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది రాజాజి పదవి తొలగింపుకు దారి తీసింది. తదుపరి కామరాజు ముఖ్యమంత్రి అయ్యెను.

14.10 కామరాజ్ శకం (1954-1963)

కామరాజ్ ప్రాథమిక విద్యలో మార్పులు తేవడంతోపాటు కుల విద్య పథకమును రద్దు చేసెను. నీటిపారుదల మెరుగుదల కోసం అనేక ఆనకట్టలను నిర్మించెను, పాఠశాలల పెంచెను, అనేక పారిశ్రామిక ఎస్టేట్లను ఏర్పరచెను. తద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధి ఆశ్యర్యపరిచింది. అతను పేద మరియు గ్రామీణ పిల్లలకు విద్యను మరింత అందుబాటులోకి తెచ్చాడు. కామరాజ్ పాఠశాల పిల్లలకు మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా ప్రవేశపెట్టారు.





1963, కామరాజ్ భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడగుటకుగాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. యం.భక్తవత్సలం ప్రభుత్వ పగ్గాలు చేపట్టారు. ఆహార కొరత మరియు హిందీ వ్యతిరేక ఆందోళన అతని మంత్రిత్వశాఖకు ప్రజాదరణను చేకూర్చినవి.

ద్రావిడ పార్టీల పాలన

1967 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలయ్యింది. ద్రావిడ మున్నేట్ర కళగం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అన్నాదురై ముఖ్యమంత్రి అయ్యెను.



GOVERNMENT OF TAMILNADU
TRUTH ALONE TRIUMPHS

మీకు తెలుసా?

1956లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం ద్వారా మాగాణంలోని మలయాళ ప్రాంతాలను కేరళకు, తెలుగు ప్రాంతాలను ఆంధ్రప్రదేశ్‌కు, కన్నడ ప్రాంతాలను మైసూర్‌కు ఇవ్వబడింది. అందువలన మద్రాసు రాష్ట్రం తమిళుల రాష్ట్రంగా మారింది. కామరాజర్ స్థిరమైన ప్రభుత్వాన్ని అందించారు.

పేదలకు చౌకగా గృహ వసతి, ఆహారభద్రతకు తొలి ప్రాధాన్యత, మురికివాడల తొలగింపు బోర్డు

11th Std Political Science Telugu Medium Chapter 14.indd 275 27-02-2023 14:51:51

స్థాపన ద్వారా నగర ప్రాంత పేద ప్రజలలో అన్నాదురైకు మద్ధతు గణనీయంగా పెరిగింది. ఇతను 1969లో మద్రాసు రాష్ట్ర పేరును తమిళనాడుగా మార్చారు.

పార్టీ యొక్క ఇతర ప్రధాన సాధనలు:

అ) 75 మైళ్ళ కంటే పొడవైన బస్సు మార్గాల జాతీయం.

ఆ) ఉచిత విశ్వవిద్యాలయ మరియు ఉచిత టెక్నికల్ కోర్సులలోని అన్ని కులాల పేద విద్యార్థులకు ట్యూషన్‌ఫీజు మాఫీ.

ఇ) రెండవ 'ప్రపంచ తమిళ సమావేశం' నిర్వహించారు.

ఈ) తమిళనాడు ప్రజలకు సబ్సిడితో బియ్యం సరఫరా చేశారు.

14.11 స్వాతంత్ర్యానంతర తమిళనాడులో ద్రావిడ పాలన






గత 62 సంవత్సరాలుగా ద్రావిడ పార్టీలు తమిళనాడును శాసిస్తున్నాయి. ద్రావిడ మున్నేట్ర కళగం 1957 లో ఎన్నికల రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకుంది. భారత భూభాగాలపై చైనా దురాక్రమణ ఫలితంగా, క్రొత్తగా సవరించిన ఎన్నికల చట్టాలను అధిగమించడానికి ద్రావిడ నాడు దాని డిమాండును వదులుకుంది. ఇది 1967 ఎన్నికలలో మెజారిటీని గెలుచుకుంది. అన్నాదురై కొంతకాలమే (1967-69) పాలించారు. అయినప్పటికీ అతను మద్రాసు రాష్ట్రాన్ని తమిళనాడుగా పేరు మార్చారు. పౌర వివాహాల చట్టాన్ని ఆమోదించారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన 3 భాషా విధానాలను తిరస్కరించాడు. తమిళనాడులో రెండు భాషల (ఆంగ్లం-తమిళం) విధానాన్ని అమలు చేశాడు.

అన్నాదురై మొదటిసారిగా సబ్సిడీ బియ్యం (కిలో ఒక రూపాయి) పథకాన్ని ప్రవేశపెట్టాడు. అతని రాజకీయ వారసుడు యం.కరుణానిధి అతని వారసత్వాన్ని కొనసాగించాడు. 1972లో యం.జి.రామచంద్రన్ తన సొంత ద్రావిడ పార్టీ అయిన ఆల్ ఇండియా అన్నా ద్రావిడ మున్నేట్ర కళగం స్థాపించారు (AIADMK)). అతను 1977లో అధికారాన్ని చేజిక్కించుకున్నాడు. 1987లో మరణించేవరకు అదేవిధంగా పార్టీని ఉంచాడు. ఆ తరువాత కరుణానిధిచే ద్రావిడ మున్నేట్ర కళగం మరియు ఆల్ ఇండియా అన్నా ద్రావిడ మున్నేట్ర కళగం జె. జయలలిత యొక్క ప్రత్యామ్నాయ ఎన్నికలలో మంత్రిత్వశాఖలకు నాయకత్వం వహించారు. ఈ రెండింటితో పాటు మరుమలర్చి ద్రావిడ మున్నేట్ర కళగం వంటి మరికొన్ని ద్రావిడ పార్టీలు ఉన్నాయి.

ఆరు దశాబ్దాలకు పైగా ద్రావిడ పాలన తమిళ దేశ అభివృద్ధికి విశేషంగా దోహదపడింది. వారు తమిళ భాష శ్రేయస్సు, తమిళ ప్రజలు మరియు తమిళనాడుల ప్రయోజనాలను రక్షించారు. సామాన్య ప్రజల బాధలను తొలగించడానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. వారు సబ్సిడీ బియ్యం పథకానికి తరువాత ఉచిత బియ్యం పథకాలు, పోషకాహార పథకం, పట్టబద్ర విద్య స్థాయి వరకు ఉచిత విద్య, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, 'సైకిల్ రిక్షా రద్దు' మరియు మానవ వ్యర్థాలను మానవులే తొలగించు పద్ధతి నిర్మూలన, దిక్కులేని అనాథ పిల్లలకు "ఉయ్యాల" పథకం, వివిధ అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డులు మరియు లింగ మార్పిడి ప్రజల శ్రేయస్సుకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. వినాశకరమైన కుల

11th Std Political Science Telugu Medium Chapter 14.indd 276 27-02-2023 14:51:52

సంఘర్షణలకు పరిష్కారంగా 'సమత్తువపురం, రైతు బజార్' మొదలగునవి సృష్టించబడినవి.





మురికివాడలకు ఉచిత విద్యుత్ అందించబడింది. మురికివాడల క్లియరెన్స్ బోర్డు మురికివాడల గృహ అవసరాలను తీర్చింది. పారిశ్రామిక కార్యకలాపాల అసాధారణ పెరుగుదల యువతకు ఉద్యోగ అవకాశాలను పెంచింది. ఈ పరిణామాల ఫలితంగా తమిళనాడు మానవ పురోగతి సూచిక (HDI) లో ఉన్నత ర్యాంకును నమోదు చేసింది. ఆటోమొబైల్ పరిశ్రమ, ఎలక్ట్రానిక్స్, ఔషధ పరిశ్రమలలో తమిళనాడు ప్రముఖ స్థానంలో ఉంది. దాని కొత్త ఆర్థిక మండలాలు భారీ పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయి. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో తమిళనాడు సాధించిన విజయాలు అందరి ప్రశంసలు అందుకున్నాయి. రోడ్లు, నౌకాశ్రయాలు, విద్యుద్దీకరణ మరియు నైపుణ్యం కలిగిన కార్మికుల లభ్యత పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడతాయి.

వివిధ వర్గాల పాఠశాలల సంఖ్య అనేక రెట్లుగా పెరిగింది. విశ్వవిద్యాలయ సంఖ్యలో అనేక రెట్లు పెరుగుదల జరిగినది. తమిళనాడులో మహిళలకు ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ, చట్ట విద్య, అభివృద్ధి, వైద్య విద్య, సిద్ధ వైద్యము, క్రీడలు మొదలగు పాఠ్యాంశములకు ప్రత్యేక విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. తమిళ భాష ఉన్నతి తమిళ విశ్వవిద్యాలయం ద్వారా ప్రపంచ తమిళ పరిశోధన కేంద్రం, ప్రపంచ తమిళ సమావేశం, ప్రపంచ తమిళ సెమ్మొళి సమావేశం మరియు స్క్రిప్ట్ సంస్కరణలు, తమిళ భాష యొక్క పురోగతికి దారితీశాయి.

అన్నాదురై కాలం నుండి ద్రావిడ పార్టీలు లౌకికవాదం మరియు రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి కారణమయ్యాయి. ద్రావిడ పార్టీలు కూడా జాతీయ రాజకీయాలకు గణనీయంగా సహకరిస్తున్నాయి. తమిళనాడులో ద్రావిడ రాజకీయ ఉనికి బలీయంగా కొనసాగుతుంది.

పదకోశము

సంకీర్ణం (Coalition) : రాజకీయ పార్టీలచే ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఏర్పాటు చేయబడు తాత్కాలిక కూటమి.

ద్రావిడ (Dravidian) : భారతదేశంలోని దక్షిణ ప్రాంతాలలో మాట్లాడే భాషల కుటుంబాన్ని సూచిస్తుంది. ముఖ్యంగా తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ మరియు శ్రీలంక.

ఇ-పాలన (E-Governance) : ఎలక్ట్రానిక్ గవర్నెన్స్ అనేది ప్రజలకు ప్రజా సేవలను అందించడానికిగాను ఏర్పాటైన ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యునికేషన్ టెక్నాలజీ యొక్క అనువర్తనం.

జనాదరణ (Populism) : రాజకీయ కార్యకలాపాలు, సంక్షేమ చర్యలతో సాధారణ ప్రజల మద్దతును పొందటానికిగాను ఉద్దేశపూర్వకంగా చేయు కార్యకలాపములు.

తీవ్రవాదం (Radicalism) : దూకుడు మార్గాల ద్వారా తమ విధానాలు మరియు కార్యక్రమాలను సమర్థించే వ్యక్తులు.

ప్రాంతీయత (Regionalism) : ఇది ఒక రాజకీయ భావజాలం. ఇది ప్రధానంగా దేశం కంటే ప్రాంతం లేదా ఒక నిర్దిష్ట రాష్ట్ర ప్రయోజనాలపై దృష్టి పెడుతుంది.

11th Std Political Science Telugu Medium Chapter 14.indd 277 27-02-2023 14:51:52

రిజర్వేషన్ (Reservation) : దీనిని సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అట్టడుగు వర్గాలకు ఇవ్వబడు అధికార ధృవీకరణ విధానం అని కూడా పిలుస్తారు.

సామాజిక న్యాయం (Social Justice) : ఇది ఇది ప్రజలందరు సంపద, ఆరోగ్యం, శ్రేయస్సు, న్యాయం మరియు అవకాశాలకు సమానత్వాన్ని కలిగి ఉండాలి అని సూచించే రాజకీయ భావన.

సామాజిక సంక్షేమం (Social Welfare) : పేద ప్రజలకు, అట్టడుగు ప్రజలకు సహాయం చేయడానికి ప్రభుత్వం అందించే సేవలు.

రాష్ట్ర స్వయం ప్రతిపత్తి (State Autonomy) : ఇది రాజకీయ, ఆర్థిక రంగాలలో రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి స్వయం ప్రతిపత్తిని సూచించే సిద్ధాంతం.

మూల్యాంకనం

64A7E

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. ఏ సంవత్సరంలో మద్రాసు రాష్ట్రం తమిళనాడుగా పేరు మార్చబడింది?

అ) 1969 ఆ) 1975
ఇ) 1950 ఈ) 1965

2. మద్రాసు స్థానిక సంఘం ఏ సంవత్సరంలో స్థాపించబడింది?

అ) 1947 ఆ) 1849
ఇ) 1862 ఈ) 1860

3. తమిళనాడులో 'కుల కల్వి' పథకాన్ని ఎవరు ప్రవేశపెట్టారు?

అ) రాజాజీ ఆ) రామసామి
ఇ) కామరాజ్ ఈ) కరుణానిధి

4. మద్రాసు విశ్వవిద్యాలయం ఏ సంవత్సరంలో స్థాపించబడింది?

అ) 1885 ఆ) 1947
ఇ) 1857 ఈ) 1965

5. జనాభా పరంగా తమిళనాడు భారతదేశంలో _____ వ అతి పెద్ద రాష్ట్రం.

అ) 5 ఆ) 7
ఇ) 3 ఈ) 4

6. జస్టిస్ పార్టీ యొక్క మొదటి ప్రధానమంత్రి

అ) సుబ్బరాయలు రెడ్డి ఆ) సర్ త్యాగరాయ
ఇ) పి.టి. రాజన్ ఈ) బొబ్బిలి రాజా

11th Std Political Science Telugu Medium Chapter 14.indd 278 27-02-2023 14:51:52

7. 'వైక్కం వీరుడు' అని పిలువబడే నాయకుడు.

అ) కామరాజ్ ఆ) రాజాజీ
ఇ) వరదరాజుల నాయుడు ఈ) పెరియార్ ఇ.వి.ఆర్

8. తమిళనాడులో ఆత్మగౌరవ ఉద్యమ స్థాపకుడు

అ) రాజాజీ ఆ) తిరు-వి-క
ఇ) కామరాజ్ ఈ) పెరియార్ ఇ.వి.ఆర్

9. జతపరుచుము

అ		ఆ
అ) హిందీ వ్యతిరేక ఉద్యమం	-	1. 1949
ఆ) డి.ఎం.కె ఆవిర్భావం	-	2. 1937
ఇ) రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం	-	3. 1919
ఈ) ద్వంద పాలన	-	4. 1956

అ) 2,1,3,4 ఆ) 3,1,2,4
ఇ) 4,3,2,1 ఈ) 1,2,3,4

10. క్రిందివారిలో బ్రాహ్మణేతర మానిఫెస్టోను జారీ చేసినవారు

అ) సి.నటేశన్ ఆ) పిట్టి త్యాగరాయర్
ఇ) ఇ) టి.యం. నాయర్ ఈ) పనగల్ రాజా

11. దక్షిణ భారత స్వాతంత్ర సమాఖ్య తరువాత ఈ విధంగా పిలువబడింది

అ) జస్టిస్ పార్టీ ఆ) ద్రావిడ కళగం
ఇ) తమిళ కళగం ఈ) ద్రవిడియన్ పార్టీ

12. కథనం: 1957 ఎన్నికల్లో కులితలై సీటును గెలుచుకొని కరుణానిధి తమిళనాడు అసెంబ్లీలోకి ప్రవేశించారు.

కారణం: కరుణానిధి రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు.

సూచనలు: ఈ క్రింది వాటిలో ఏది సరైనది అనే రెండు ప్రవచనాల్లో రెండు ప్రకటనలు కథనం మరియు కారణం అనే శీర్షిక క్రింద ఇవ్వబడ్డాయి.

(అ) కథనం మరియు కారణం రెండు సరి. కారణం కథనానికి సరైన వివరణ.
(ఆ) కథనం మరియు కారణం రెండు సరి. కానీ కథనం కారణం యొక్క సరైన వివరణ కాదు.
(ఇ) కథనం సరి కానీ కారణం తప్పు.
(ఈ) కథనం తప్పు, కానీ కారణం సరి

13. కథనం: ఇ.వి రామస్వామి ఆత్మగౌరవ ఉద్యమమును ప్రారంభించెను.
కారణం: ఆత్మగౌరవ ఉద్యమం బ్రాహ్మణేతర కులానికి సమానమైన మానవహక్కులు ఉన్న సమాజాన్ని సాధించాలనె లక్ష్యంతో ప్రారంభించబడిన ఒక ఉద్యమం.

11th Std Political Science Telugu Medium Chapter 14.indd 279 27-02-2023 14:51:52

సూచనలు: ఈ క్రింది వాటిలో ఏది సరైనదో రెండు ప్రవచనాల సందర్భంలో కథనం మరియు కారణం అనే శీర్షికలో చేయబడిన రెండు ప్రవచనాలు కింద ఇవ్వబడ్డాయి.

(అ) కథనం మరియు కారణం రెండు సరి. కారణం కథనానికి సరైన వివరణ.
(ఆ) కథనం మరియు కారణం రెండు సరి. కానీ కారణం కథనానికి సరైన వివరణ కాదు.
(ఇ) కథనం సరి, కానీ కారణం తప్పు.
(ఈ) కథనం తప్పు, కానీ కారణం సరి.

II. క్రింది ప్రశ్నలకు సంక్షిప్తముగా జవాబులు రాయండి.

1. 'ద్రావిడ' అనే పదాన్ని నిర్వచించండి.
2. దక్షిణ భారత స్వాతంత్ర్య సమాఖ్య యొక్క లక్ష్యాలు ఏమిటి?
3. ఆత్మగౌరవ ఉద్యమంపై ఒక చిన్న గమనిక రాయండి.
4. ద్రావిడ నాడు డిమాండ్ యొక్క ప్రాముఖ్యతను వ్రాయుము.
5. రాష్ట్ర స్వయం ప్రతిపత్తి భావనను నిర్వచించండి.
6. లింగ మార్పిడి ప్రజల కోసం తమిళనాడు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ చర్యలపై ఒక చిన్న గమనిక రాయండి.

III. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా జవాబులు రాయండి.

1. జస్టిస్ పార్టీ పుట్టుకపై ఒక గమనిక వ్రాయుము.
2. బ్రాహ్మణేతర మేనిఫెస్టో యొక్క ప్రాముఖ్యతను పరిశీలించండి.
3. సేలం సమావేశం (1944) ఫలితాలను చర్చించండి.
4. త్రిభుజాకార ఆందోళనలను గూర్చిన మీ ఉద్దేశ్యం ఏమిటి?
5. ఎం.జి.ఆర్ ఆధ్వర్యంలోని 'అఖిల భారత అన్నా ద్రావిడ మున్నేట్ర కళగం' యొక్క సాంఘిక సంక్షేమ విధానాలను వివరించండి.
6. రాజామన్నార్ కమిటీపై ఒక గమనిక రాయండి.
7. 1991 నుండి 1996 వరకు అఖిలభారత అన్నా ద్రావిడ మున్నేట్ర కళగం యొక్క ప్రజాదరణ పొందిన విధానాలను వివరించండి.

IV. క్రింది ప్రశ్నలకు విపులముగా సమాధానములిమ్ము.

1. మద్రాసు మాగాణంలో బ్రాహ్మణేతర ఉద్యమం ఉద్భవించడానికి గల కారణాలను తెలపండి.
2. హిందీ వ్యతిరేక ఆందోళనపై ఒక వ్యాసం రాయండి.
3. అఖిలభారత అన్నా ద్రావిడ మున్నేట్ర కళగం ఏర్పడటానికి దారితీసిన పరిస్థితులను వివరించండి.
4. 2006 నుండి 2011 వరకు ద్రావిడ మున్నేట్ర కళగం చేపట్టిన సాంఘిక సంక్షేమ విధానాలను తెలపండి.

11th Std Political Science Telugu Medium Chapter 14.indd 280 27-02-2023 14:51:52

పరిశీలనా గ్రంథాలు

1. Baker, C.J. (1976). The Politics of South India 1820-1937, Cambridge: Cambridge University Press.
4. M.S.S.Pandian, Brahmin and Non-Brahmin: Genealogies of the Tamil Political Present, 2007.
9. V.Geetha, and S.V. Rajadurai, Towards a Non Brahmin Millenium - From Iyothee Thass to Periyar, Calcutta, Samya, 1998.
11. Hardgrave, R.L. Jr. The Dravidian Movement, Bombay: Popular Prakashan, 1965.



అంతర్జాల కృత్యం

అధ్యాయము -14 తమిళనాడు రాజకీయాభివృద్ధి

తమిళనాడు ఎన్నికల ఫలితములను తెలుసుకొందాం రండి!



సోపానాలు:

తమిళనాడు ప్రభుత్వము మరియు రాజకీయము

సోపానము 1 : క్రింది URL / QR కోడ్‌ను ఉపయోగించి (Tamilnadu maps elections) పేజీనకు వెళ్ళుము.

సోపానము 2 : చిత్రములో మౌస్‌ను ఉపయోగించి ప్రతి నియోజకవర్గ సభ్యులను గూర్చి తెలుసుకొనుము.

సోపానము 3 : ఎడమవైపు గల “Assembly Constituencies of Tamil Nadu” పై క్లిక్ చేసి ప్రతి శాసనసభ నియోజకవర్గ హద్దులను (ఎల్లలను) తెలుసుకొనుము.

సోపానము 4 : ప్రధాన పుటలో గల ఎడమవైపు “Chief Ministers of Tamilnadu” పై క్లిక్ చేసి ముఖ్యమంత్రుల కాలములను తెలుసుకొనుము.

Download Link

*చిత్రములు సూచన కొరకు మాత్రమే

*ఈ పుటకు అవసరమనైనచో ఫ్లాష్ ప్లేయర్ లేదా జావా స్క్రిప్ట్‌ను అనుమతించుము.

https://www.mapsofindia.com/assemblypolls/tamil-nadu/election-results.html

2T8KR

11th Std Political Science Telugu Medium Chapter 14.indd 281 27-02-2023 14:51:53

అధ్యాయము 15

తమిళనాడు రాజకీయ ఆలోచనలు
(Tamil Nadu Political Thought)



15.1 చారిత్రక నేపథ్యం (Historical Background)



సాంప్రదాయ తమిళ మాతృభూమిని (తమిళగం) కేరళ, ఆంధ్ర మరియు కర్ణాటకలో కొన్ని భాగాలతోపాటు తమిళనాడు అని పిలుస్తారు. ప్రసిద్ధ గ్రీకు భూగోళ తత్వవేత్త మరియు చరిత్రకారుడు స్ట్రాబో క్రీ.పూ. 63 నుండి క్రీ.శ.24 వరకు పురాతన తమిళ రాజ్యం పాండ్యుల యొక్క ప్రారంభ దౌత్య చరిత్రను గమనించారు. చేరులు, చోళులు, పాండ్యులు మరియు పల్లవుల నావికా యాత్రలు, సముద్రతీర ప్రజలలో తమిళ ప్రభావాన్ని ఏర్పరచినవి. ఈ కాలంలో తమిళనాడు తీరంలో ఉన్న ఓడరేవులు భారతదేశం మరియు ఆగ్నేయాసియా మధ్యనున్న ముఖ్యమైన వాణిజ్య కేంద్రాలుగా ఉండెను. క్రీ.పూ. 200 నుండి క్రీ.శ. 300 వరకు ఆగ్నేయాసియా దేశాలు, శ్రీలంక, చైనా, ఈజిప్టు, గ్రీస్ మరియు రోమ్‌లతో జరిపిన క్రియాశీల వాణిజ్యం మరియు సాంస్కృతిక మార్పిడిని గురించి కొర్కై, పూంపుహార్, అరికమేడు, ఆలగుళం, మామల్లపురం పురాతన ఓడరేవులు వెల్లడిస్తున్నాయి. సముద్ర వాణిజ్యంతో కలగలిసిన, ప్రాచీన తమిళుల నౌకానిర్మాణ సాంప్రదాయం ప్రభావవంతమైన రాజకీయాలు, సమాజం, సంస్కృతి, వాణిజ్యం మరియు వెలుపల ప్రపంచముతో వాణిజ్య సంబంధాల యొక్క ఖచ్చితమైన సూచికలు.

సుమారు క్రీ.పూ.300 నుండి క్రీ.శ. 300 నాటి సంగకాల సాహిత్యం సమాజం, ఆర్థిక వ్యవస్థ, సంస్కృతి మరియు రాజకీయాలను ప్రతిబింబించే మరో విలువైన సాహిత్య మూలం. సంగం సాహిత్యం అగం కుటుంబం (ప్రేమపై) మరియు పురం (యుద్ధం, మంచిచెడులు, సంఘం, న్యాయము మరియు రాజ్యం) అని రెండు రకాలుగా విభజింపబడెను. సంగం సాహిత్య రచనలు సంకలనాలు. సంగం

అభ్యసన లక్ష్యాలు

- తమిళనాడులో ప్రాచీన రాజకీయ ఆలోచనలను గురించి తెలుసుకొనెదురు.
- తిరువళ్ళువర్ రాజకీయ ఆలోచనను స్పష్టంగా పేర్కొనగలగడం.
- భారతియార్ ద్వారా జాతీయతను అర్థం చేసుకొనడం.
- కమ్యూనిజంపై సింగారవేలర్ రచనల ద్వారా తమిళనాడులో ఉన్న కమ్యూనిస్ట్ ఆలోచనల గురించి తెలుసుకోవడం.
- సామాజిక న్యాయం, సమానత్వం మరియు ఉన్నత కులాల అణచివేత నుండి విముక్తిపై ఇ.వి.ఆర్.పెరియార్ రచనల ద్వారా తమిళనాడులో సమాజం, రాజకీయాలు మరియు ఆర్థిక వ్యవస్థపై ఏర్పడిన ద్రావిడ భావజాలాన్ని మరియు దాని ప్రభావాన్ని అర్థం చేసుకోవడం.
- తమిళ ఉద్యమం మరియు ద్రావిడ ఉద్యమం, దాని రాజకీయ ఉపన్యాసం యొక్క ప్రధాన అర్థాన్ని స్పష్టంగా తెలుసుకోవడం.

11th Std Political Science Telugu Medium Chapter 15.indd 282 01-08-2022 15:33:58

సాహిత్య రచనలను 'ఎట్టుతొగై' (8 సంకలనాలు) అని వర్గీకరించారు. అవి: 1. నట్రినై 2. కురుంతొగై 3. ఐంగురునూరు 4. పడిత్రుపట్టు 5. పరిపాడల్ 6. కలిత్తొగై 7. అగనానూరు 8. పురనానూరు పత్తుప్పాట్టు (టెన్ ఇడిల్స్) అని పిలువబడే తొమ్మిదవ సాహిత్య సంకలనం కూడా కలదు. తొలి తమిళ వ్యాకరణ రచనయగు తొల్కాపియం అదే కాలానికి చెందినది. మొదటి రెండు పుస్తకాల యొక్క ప్రారంభ భాగం అదే కాలానికి చెందినవి.

సంగ అనంతర సాహిత్యాన్ని పదినెన్‌కీల్కనక్కు అని పిలుస్తారు. ఈ సేకరణలో 18 రచనలు ఉన్నాయి. అత్యంత ప్రసిద్ధిమైన సిలప్పధికారం, మణిమేగలై మరియు (పద్దెనిమిది మైనర్ వర్క్స్) పదినెన్ కీల్కనక్కు (ఇందులోనే తిరుక్కురళ్ ఉన్నది) ఈ కాలంలో వ్రాయబడ్డాయి. ప్రబంధ సాహిత్యం వివిధ రూపాల కవితలను కలిగి ఉంటుంది. కోవై, దీనిలో పద్యాలు ఒక నిర్ధిష్ట ఇతివృత్తం (సాధారణంగా ప్రేమ గురించి) ప్రకారం అమర్చబడి యుంటుంది. దీనిలో ఒక చరణం/పంక్తి ముగింపు తరువాత ప్రారంభంలో ఏర్పడుతుంది. ఈ సాంప్రదాయం యొక్క దృష్టాంతాలు పాంటిక్కోవై, నందిక్కలంబకం మరియు కళింగత్తుపరణి.

సంగ యుగం నాటి తిరుక్కురల్, సిలప్పధికారం, మణిమేగలై మొదలైన పురాతన తమిళ సాహిత్యం రాజకీయాలు, సమాజం మరియు సంస్కృతి యొక్క స్వభావం గురించి లోతైన అవగాహనను అందిస్తుంది. తమిళ భాష తమిళ గుర్తింపు, సంస్కృతి, ఆచారాలు మరియు సాంప్రదాయాల యొక్క ప్రధాన సారాంశాన్ని రూపొందించింది. భూవైవిధ్యత ఉన్నప్పటికీ భౌగోళికం, పాలకులు మరియు అధిపతులు తమిళం మాట్లాడే ప్రాంతాలలో వ్యాపించారు. తమిళ దేశం యొక్క ఆలోచన, తమిళము మాట్లాడే ప్రాంతాల సమాఖ్య ఉనికిలో ఉన్నాయి. ఈ సాహిత్య అన్వేషణలు కళింగ రాజు ఖారవేలుని (క్రీ.పూ. 165) శిలాశాసనం ద్వారా బుజువు చేయబడింది. 113 సంవత్సరాలుగా ఉన్న తమిళ సమాఖ్యను నాశనం ఇతడు చేసినట్లు పేర్కొంది. అదేవిధంగా విదేశీ దండయాత్రపై పోరాడటానికి రాజుల తమిళ సమాఖ్య ఉండెనని అగనానూరు – సంగం సాహిత్యంలో కూడా ప్రస్తావించబడింది. తమిళ జాతీయవాదం యొక్క ఆలోచన, ప్రాబల్యం కేవలం వలసవాదం యొక్క పరిణామంకాదు. సంగం యుగంలో కూడా గుర్తించగలిగే రాజకీయాలను నిర్వచించడంలో తమిళ జాతీయవాదం యొక్క మూలాలు తమిళ భాష, సంస్కృతి యొక్క చారిత్రక పాత్ర మరియు ప్రాముఖ్యతతో ముడిపడియున్నాయి.

రాజ్యం యొక్క భావన మరియు ఆలోచన రాజు అనెడి ప్రాదేశిక ప్రాధాన్యతతో సమానంగా ఉన్నాయి. తమిళగం అని పిలువబడే సాంప్రదాయ తమిళదేశం తిరుపతి కొండలకు దక్షిణాన కన్యాకుమారి చివరి వరకు ఉంది. భూభాగము సాంప్రదాయకంగా దాని స్వభావానికి అనుగుణంగా ఐదు భౌగోళిక ప్రాంతాలుగా వర్గీకరించబడింది. పర్వత ప్రాంతం (కురుంజి), అటవీ ప్రాంతాలు (ముల్లై), సారవంతమైన మైదానాలు (మరుదమ్), తీరప్రాంతం (నెయిదల్) మరియు శుష్క ప్రాంతం (పాలై). తమిళము మాట్లాడే ప్రాంతాలు చోళుల రాజ్యాలు (ఉరయూర్ వద్ద దాని రాజధాని), పాండ్యులు (మధురై), ప్రస్తుత కొండునాడు (కేరళ)లోని చేరులు మరియు పల్లవులు కాంచీపురంగా విభజించబడ్డాయి. తమిళదేశంలో రాజులు (వేందర్) పెద్ద, చిన్న అధిపతులు (వెల్/వెలార్) పాలించిన అనేక రాజ్యాలు ఉన్నాయి. వీరు కిరీటం పొందిన రాజుల కంటే తక్కువ శక్తిమంతులు. కవులపట్ల ఔదార్యంగా ఉన్నందుకు సంగం కవులు ముఖ్యముగా అవ్వయార్, ఆయ్, పారి, ఒరి, మలయన్, ఎలిని, పేగన్ మరియు నల్లి వంటి అధిపతులను పేర్కొన్నారు.

ప్రజలపట్ల దయగల లక్షణాలతో న్యాయమైన పాలకుడు యుద్ధభూమిలో సద్గుణాలలో ఆదర్శాలు కలిగియుంటాడు. సభ లేదా మండ్రం అనునది రాజు అధ్యక్షత వహించిన అత్యున్నత న్యాయస్థానం ప్రతి గ్రామానికి దాని స్వంత మండ్రం ఉంది. ఇది ఒక సాధారణ బహిరంగ ప్రదేశంలో కలుసుకొని గ్రామ మరియు సమాజ కార్యకలాపాలను నిర్వహించడంలో పాత్ర వహిస్తుంది. యోధుడు గౌరవించబడుతాడు. యుద్ధంలో మరణించిన వ్యక్తి గౌరవార్థం స్మారక చిహ్నాన్ని నిర్మించి పూజిస్తారు. ఒక యోధుడు

11th Std Political Science Telugu Medium Chapter 15.indd 283 01-08-2022 15:33:58

తన వెనుక భాగం గాయంతో యుద్ధ క్షేత్రంలో మరణించినా అది సంగం సంప్రదాయాలలో అవమానకరమైనదిగా పరిగణించబడుతుంది.

సంగం సాహిత్యంలో మంచి యుద్ధ పద్ధతులు ప్రస్తావన చేయబడెను. పురనానూరు సంగ సాహిత్యం పాండ్యరాజును ప్రశంసించింది. అతను యుద్ధ సమయంలో మహిళలందరిని, అనారోగ్యంతో ఉన్న వారిని, వృద్ధులను, పశువులను ఒక దేశంపై దాడి చేయడానికి ముందు భద్రతా ప్రాంతానికి తరలించాలని ప్రకటిస్తాడు. న్యాయం యొక్క ఆలోచన రాజ్యం మరియు రాజు యొక్క మనస్సాక్షిని వివరిస్తుంది. రాజుల పాలనలో న్యాయం ఒక ముఖ్యమైన అంశం. మంచి రాజు ఎప్పుడూ న్యాయాన్ని త్యాగం చేయకూడదు. నీతి పాలన మంచి పనులు ఎల్లప్పుడూ రాజుకు కీర్తిని తెస్తాయి. ప్రబలంగా ఉన్న ఒక ముఖ్యమైన రాజకీయ సూత్రం ఇది.

రాజకీయ వ్యవస్థ రాచరికం అయినప్పటికీ, ప్రజల మద్దతును పొందినంత వరకు రాజు యొక్క చట్టబద్ధత ప్రజల సమ్మతితో ఉంటుంది. అతను వారి మద్దతును కోల్పోతే, చట్టబద్ధతను కోల్పోతాడు. సంగం సాహిత్యం (పట్టినపాలై) ప్రకారం పన్నులు ఆదాయ పన్ను, టోల్ పన్ను వంటి వివిధ రకాల పన్నులు రాష్ట్రానికి నిర్దిష్ట ఆదాయ వనరుగా ఉండేది. మంత్రిమండలి, సహాయ మంత్రులు మరియు పాలనాధికారుల సాయంతో రాజులు మరియు సామంతులు రాజ్యపాలన చేశారు. బడ్జెట్‌లో ఒక ముఖ్యమైన భాగమైన విదేశీ వాణిజ్యం సుంకపు ఆదాయంతో వ్యవహరించడానికి అధికారులు ఉండేవారు. ముత్యాలవేట (కాళతీక), ముఖ్యగణకుడు (కనతికాన్) గురించి పాండ్య శాసనంలో ప్రస్తావించారు. జెండాలు మరియు నాణేలలో చోళులు పులి, చేరులు విల్లు మరియు బాణం, పాండ్యులు చేప మరియు పల్లవులు సింహం గుర్తులను కలిగియుండిరి.

గూఢచారి సంస్థ ముఖ్యమైన వ్యవస్థగా పరిగణించబడింది. రాజ్యంలో శాంతిభద్రతలు మరియు స్థిరత్వం ఈ సంస్థ యొక్క ప్రభావంపై ఆధారపడియుంటుంది. ఒక విధమైన సంస్థగా బానిసత్వం లేనప్పటికీ, దండయాత్ర తర్వాత బానిసలను బంధించడం, బానిస వ్యాపారం లేదా బహుమతుల మార్పిడి, భవన నిర్మాణ పనులను చేపట్టడానికి పాలకులలో ఆచరణలో ఉండేది.

పురాతన తమిళులకు కులవ్యవస్థ లేదా జాతి అభ్యాసం తెలియదు. వృత్తి ఆధారంగా హోదా వ్యత్యాసం ఉన్న తరగతి ఆలోచన మరియు భావన ప్రబలంగా ఉండేది. కులవ్యవస్థ సంగం సమాజానికి తెలియదు. తరగతి ఆధారంగా సాంఘిక వర్గాల గురించి సంగం కవులు వెల్లడించారు. (కుడి): తుడియాన్, పనన్ మరియు కడంబన్ లేదా అరసర్ (పరిపాలకులు), వైశ్యులు (వ్యాపారులు) మరియు వేలాలర్ (వ్యవసాయదారులు) హోదాలో తేడాలు అనివార్యమైనవిగా అంగీకరించబడ్డాయి. అయితే వర్ణ ఆధారిత కులాలు, జాతులను గురించి వర్ణాలు సంగం సమాజానికి పెద్దగా తెలియదు.

సాంఘిక స్థిరీకరణ మనుస్మృతిని లేదా ఆర్యన్ బ్రాహ్మణ వివరణను దైవిక ఏర్పాట్లుగా చట్టబద్ధం చేయడం వలన సాంస్కృతిక విశ్వానికి లేదా ప్రాచీన తమిళుల ప్రపంచ దృష్టి కోణానికి సమగ్రమైనదికాదు. కులానికి సంబంధించిన ఆర్యన్ బ్రాహ్మణ వివరణల యొక్క ప్రారంభ, నిష్క్రమణలు సంఘం యుగం యొక్క తరువాతి కాలానికి చెందినవి. తమిళుల పురాతన మతాలు జానపద సంప్రదాయాలపై ఆధారపడియున్నాయి. ప్రకృతి మరియు సహజ అంశాల ఆరాధన సర్వసాధారణం. తమిళనాడులో మురుగన్ ఆరాధన, మురుగన్ యోధునిగా మత ఆరాధన జానపద సంస్కృతిపై ఆధారపడింది. దేవుని భూసంబంధమైన కూర్పు తమిళ ద్రావిడ సంప్రదాయాలలో పాతుకుపోయింది. ఆరవ శతాబ్దం తరువాత (క్రీ.పూ.) శాసనాలు తమిళంతోపాటు సంస్కృతంలో కూడా వ్రాయబడ్డాయి. బ్రాహ్మణులకు దయాదాక్షిణ్యాల సిద్ధాంతాలను, రాజుకు వారి దైవిక ఆశీర్వాదాలను ప్రేరేపించడంతో సంస్కృతీకరణ క్రమంగా బాహ్య ప్రాంతాలకు వ్యాపించింది.

ఈ కాలానికి తరువాత బ్రాహ్మణుల నుండి తమిళరాజులు ఆశీర్వాదం పొందడం చట్టబద్ధతకు

11th Std Political Science Telugu Medium Chapter 15.indd 284 01-08-2022 15:33:58

మూలంగా మారింది. సంస్కృతీకరణతోపాటు, మనుస్మృతిలో పేర్కొనిన వేద ఆచారాలు, ఆరాధన మరియు సాంఘిక (కుల) ధోరణి రూపొందెను. ద్రవిడ యొక్క వృత్తిపరంగా స్థిరీకరించిన సామాజిక నిర్మాణాన్ని వేద దైవిక ఆంక్షలతో క్రమానుగతంగా కులాధారిత వర్ణవ్యవస్థగా మారడానికి బీజం పడింది.

వంశపారంపర్య సూత్రం మరియు భూసంబంధమైన చిహ్నాలతో దైవిక హక్కులను ప్రేరేపించడం తమిళరాజులలో ప్రబలంగా ఉంది. ప్రాదేశిక రాజ్యం యొక్క ఆలోచన మారుతున్న రాజవంశాలకు మరియు భౌగోళిక మార్పులకు స్వాభావిక సయోధ్యను అందించింది. పాలక సూత్రాలు మరియు రాచరికం హోదాలు కూడా అధికారం ఆధారంగా సంస్కృతి నుండి శక్తి కేంద్రీకృతానికి మారాయి. తరువాతి కాలంలో, సంగం యుగం తరువాత, రాజు క్రమంగా అధికారం యొక్క ఏకైక వనరు అయ్యాడు.

పల్లవులు బ్రాహ్మణ వారసులు కావడంతో, రాజ్యం దైవిక మూలం మరియు వంశపారంపర్యంగా ఉండినది. పల్లవుల కాలంలో ఉత్తర భారతదేశం యొక్క ఆర్యన్ సంస్కృతి దక్షిణాన ప్రవేశించడంతోపాటు, కొన్ని నమూనాలు, ఆలోచనలు, సంస్థలను సమీకరించడం, కొన్ని ఇతర అంశాలను తిరస్కరించడం లేదా సవరించడం జరిగింది. దేవాలయాల వద్ద అంకితభావం ద్వారా రూపొందించిన దేవత యొక్క ఇతివృత్తాలు ఈ పరస్పర చర్య యొక్క ఫలితాలకు తమిళభక్తి సంస్కృతి ఒక తార్కాణం.

మహిళలు ఎంతో గౌరవించబడ్డారు. పురుషులతో సమానంగా భావింపబడి, రాజు యొక్క అంగరక్షకులతో సహా పలురకాల ఉద్యోగాలు మరియు విధులను నిర్వర్తించారు. బహిరంగ సభలలో మహిళలు పాల్గొన్నారు. కానీ, పాలకులు, నిర్వాహకులు ఎక్కువగా పురుషులు. మహిళలు సామాజిక ఆచారాలలో గణనీయమైన భాగస్వామ్యం ఏర్పరచుకున్నారు. వారసత్వ హక్కులు మరియు పురుషులతో సమాన అధికారాలు ఉన్నప్పటికి కుటుంబం యొక్క ఇరుసుగా పనిచేశారు.

తమిళ సమాజంలో మహిళల పాత్ర, స్థితిని గురించి చర్చించునపుడు అవ్వయార్‌ను (గౌరవనీయ మహిళ అని అర్థము) తప్పక మనం ప్రస్తావించాలి. ఇది ఒక పేరు మాత్రమే కాదు, తమిళ సాహిత్యానికి కృషి చేసిన విశిష్ట మహిళలు అందరూ అవ్వైయార్ బిరుదుతో గౌరవించబడ్డారు. వేర్వేరు కాలాలకు చెందిన వేర్వేరు ఆధారాల మూలంగా నలుగురు మొదలు ఆరుగురు మహిళలు ఈ సాహిత్య బిరుదును కలిగియున్నారు.

సాహిత్యం, సంస్కృతి, నైతిక విశ్వాసం, రాజకీయ స్వభావం, యుద్ధం, శాంతి మరియు దౌత్య కళలపై అసాధారణ ప్రభావం చూపినందుకు సంగ యుగం మరియు చోళుల యుగం నాటి అవ్వయార్లు ప్రసిద్ధిచెందారు. సంగయుగం నాటి అవ్వైయార్ క్రీ.శ. మొదటి, రెండవ శతాబ్దంలో నివసించారు. వెలిర్ రాజు వంశం యొక్క రాజైన అదియమాన్ నెడుమాన్ ఆంచి యొక్క ప్రధాన పోషకురాలు అవ్వైయార్. నాటి ప్రఖ్యాత తమిళ సాహిత్యవేత్తయగు 'తిరువళ్ళువర్' మరియు నట్రిణై, కురుంతొగై, ఆగనానూరు, పురనానూరు పద్యాలలో విశేష కృషి చేసిన కబిలర్‌కు వీరు సమకాలికులు. రాజు అదియమాన్ నెడుమాన్ అంబి కొరకు దౌత్య కార్యకలాపాలను చేపట్టిన గొప్ప, పండిత దౌత్యవేత్తగా కూడా ఆమె గుర్తింపు పొందింది.

ఒకసారి కాంచీపురం పాలకుడు తొండైమాన్ రాజు అదియమాన్ పాలించిన తగడూర్‌పై దాడిచేయాలనే ఉద్దేశ్యంతో ఉండెను. దీనిని తెలుసుకొన్న అవ్వైయార్ కాంచీపురం వెళ్ళి తొండైమాన్‌తో "మీ శుభ్రమైన మరియు మెరిసే ఆయుధాలు ఎల్లప్పుడూ రక్తం మరియు మరమ్మత్తులో అదియమాన్ ఆయుధాల నుండి ఎంత భిన్నంగా ఉంటాయి" అన్నది. యుద్ధంలో చాలా తక్కువ అనుభవం తొండైమాన్‌కు ఉంది. అతను అదియమాన్‌ను గెలవడానికి అవకాశం లేదనుటను ప్రశంసల ముసుగులో ఆమె స్పష్టం చేసింది. 10వ శతాబ్దంలో చోళుల యుగానికి చెందిన మరొక ప్రసిద్ధ మహిళ అవ్వయార్ పిల్లల కొరకు నీతి సూక్తులను వ్రాసింది. అందరికీ నైతిక సిద్ధాంతాలను బోధించినది. ఆమె రచనలు ఆత్తిచ్చూడి, కొండ్రైవేందన్ చిన్న

11th Std Political Science Telugu Medium Chapter 15.indd 285 01-08-2022 15:33:58

పిల్లల కోసం వ్రాయబడ్డాయి. మూదురై మరియు నళ్‌వళి గ్రంథాలు కౌమారదశలోని పిల్లల కోసం వ్రాయబడ్డాయి.

తత్వవేత్తల నిర్దిష్ట భాగస్వామ్యం క్రింది విధంగా ఉంటుంది.

- ప్రజల మనస్సులలో మార్పుతో సహా సామాజిక మార్పులు, తదుపరి సంఘటనలకు ఆధారం.
- సామాజిక మలుపులపై ప్రభావం చూపే రాజకీయ నిర్ణయాలు తీసుకున్నారు.
- విభిన్న వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చెడి ప్రధాన రాజకీయ నిర్ణయాలకు వెనుక నుండి తమ మేధస్సును అందించడం.
- సామాజిక ఆలోచనలను ఉమ్మడిగా మార్చడం, ఇది వివిధ వర్గాలకు చెందిన ప్రజల పురోగతికి సహాయపడింది.

క్రొత్త రాజకీయ ఆలోచనలకు రాజకీయ ఆలోచనాపరుల కార్యకలాపాలు మద్ధతు ఇస్తాయి. ఇవి సాధారణ ప్రజల ఆసక్తి మరియు హేతుబద్ధమైన ఆలోచనను కలిగియుంటాయి. సమకాలీన సమాజంతో ఆ ఆలోచనాపరుల పరస్పర చర్య మొత్తం వ్యవస్థకు క్రొత్త రూపాన్ని అందిస్తుంది. అభివృద్ధి చెందుతున్న తరాలకు గొప్ప మార్పులను సృష్టించాలని భావించే క్రొత్త రాజకీయ నిర్ణయాలు చేపట్టారు. సాధారణ ప్రజల రోజువారీ జీవితం ఆలోచనాపరుల రాజకీయ నిర్ణయం ద్వారా అనేక మార్పులతో మునిగిపోవచ్చు. ప్రపంచస్థాయిలో ఈ రకమైన ఆలోచనాపరులు సామాజిక, రాజకీయ వ్యవస్థలలో మార్పులు చేశారు. అటువంటి గొప్ప ఆలోచనాపరులు గత శతాబ్దాలుగా భారతదేశంలో సాధారణంగా, ముఖ్యంగా తమిళనాడులో తమ అసాధారణ ఉనికిని చాటుకొన్నారు.

జాతీయ రాజకీయ ఆలోచనాపరులు, తమిళ రాజకీయ ఆలోచనాపరులు, సోషలిస్టు ఆలోచనాపరులు, సామాజిక న్యాయం యొక్క ఆలోచనాపరులు ఆధునిక వర్గీకరణ యొక్క విభిన్న భాగాలు. ఈ భాగంలో మనం సామాజిక మార్పులకు విశేష కృషి చేసిన తమిళనాడులోని వివిధ రాజకీయ ఆలోచనాపరుల గురించి చర్చించవచ్చు.

తమిళనాడులో రాజకీయ భావజాలం సమాజం, రాజకీయాలు మరియు ఆర్థిక వ్యవస్థ పట్ల ఆలోచనలు, నమ్మకాలు, అభిప్రాయాలు మరియు వైఖరులతో నిండి ఉంటుంది. తిరువళ్ళువర్ యొక్క రాజకీయ ఆలోచనల నుండి ఇది స్పష్టంగా తెలుస్తుంది. అదేవిధంగా భారతీయార్ ఒక జాతీయవాది. సింగారవేలర్ ఒక కమ్యూనిస్ట్. పెరియార్ యొక్క ద్రవిడ భావజాలం సామాజిక సమానత్వంపై దృష్టిపెడుతుంది. తమిళనాడులోని రాజకీయ భావజాలం ముందు ఎడమ, కుడి మరియు మధ్య భావజాలాల కలయిక.

15.2 పురాతన రాజకీయ ఆలోచనలు (Ancient Political Ideas)

తిరువళ్ళువర్



తిరుక్కురల్ యొక్క అరత్తుప్పాల్‌లో వళ్ళువర్ నైతికత యొక్క గొప్ప బోధకుడు. ఇన్బత్తుపాల్‌లో అతను ఒక కవి. పొరుట్‌పాల్‌లో అతను రాజకీయ తత్వవేత్తగా పేరుపొందాడు. తిరువళ్ళువర్ రాజకీయ తత్వశాస్త్రం ఈ నాటికీ వర్తిస్తుంది.

పొరుట్‌పాల్‌లో 7 విభాగాలు (Seven Parts in Porutpal):

పొరుట్‌పాల్ 7 విభాగాలను కలిగి ఉంటుంది. ఇందులో 70 ద్విపద గేయ సూక్తులున్నాయి. అవి : రాజకీయాలు-25, మంత్రిత్వశాఖ-10, రక్షణ-2, సంపద-1, ఆర్మీ-2, స్నేహం-17 మరియు పౌరులు-13.

11th Std Political Science Telugu Medium Chapter 15.indd 286 01-08-2022 15:33:58

"కలిమి, బలిమి, చెలిమి, కాపు, దుర్గము, మంత్రి చక్రవర్తి కంగషట్కమగును." (కురళ్: 381)

"An army, people, wealth, a minister, friends, fort; six things
Who owns them all, a lion lives amid the kings" (381)

అందువల్ల పొరుట్పాల్‌లో మొదటి పద్యంలోనే వళ్ళువర్ ఒక రాజ్యానికి అవసరమైన 6 శాఖలను వేరుచేశాడు. ప్రభుత్వంలోని వివిధ భాగాలు మంత్రిత్వశాఖ, సైన్యం, సంపద, ప్రజలు, స్నేహం మరియు పౌరులు. ఇవి రాజు పాలనను నిర్ణయిస్తాయి. అంతేకాకుండా, ఈ భాగాలు రాజు కోసం ప్రత్యేక మార్గంలో వర్గీకరించబడతాయి. ఒక రాజ్య పరిపాలన మరియు రాజుకు ఆస్తుల గురించి చాలా ఆలోచనలు అందిస్తాయి.

రాజు యొక్క స్వభావం – 25 అధ్యాయాలు (Nature of a king – 25 Chapters)

పొరుట్పాల్‌లో వళ్ళువర్ ఒక రాజు యొక్క స్వభావం గూర్చి 25 అధ్యాయాలలో వర్ణించి రాశాడు. పరిపాలకుని యొక్క లక్షణాలను (ఇరైమట్చి–అధ్యాయము 39) 25వ అధ్యాయం వరకు అరసర్, వేందర్, నిలన్, ఆండవర్, మన్నవర్ అనే పేర్లతో రాజు పేరును 46 సార్లు సూచించారు.

ప్రజాస్వామ్యంపై ఆలోచనలు (Ideas on Democracy):

వళ్ళువర్ రాచరికం కాలంలో జీవించారు. అయినప్పటికీ అతని ఆలోచనలు మరియు ఆదర్శాలు ప్రస్తుత ప్రజాస్వామ్య నాయకులకు కూడా వర్తిస్తాయి. రాజ్యం మరియు ప్రభుత్వానికి రాజ్యానికి సంబంధించి వళ్ళువర్ మాటలు అన్ని కాలాలకు ప్రపంచంలోని ప్రతి సంస్థకు వర్తిస్తాయి.

సంక్షేమ రాజ్యం మరియు రాజు (Welfare state and King):

సాధారణంగా చెప్పాలంటే వళ్ళువర్ రాజకీయ వ్యవస్థ సంక్షేమ రాజ్యం మీద ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు ఇరైమచ్చి (పాలకుడి లక్షణాలు)లో ఆయన వ్యాఖ్యానం.

క్రమము తోడ బ్రజల గాపాడు నృపవర్యు
దైవము గనె ప్రజలు దలతు రెల్ల (కురళ్: 388)

Who guards the realm and justice strict maintains,
That king as god over subject people reigns. (388)

ఒక రాజు తన విధులను నిజాయితీగా నిర్వహించి న్యాయం చేస్తే అతన్ని దేవునిగా పరిగణించవచ్చు. సన్మార్గ సంచారం మరియు సంక్షేమ రాజ్యం అతడిని దైవంతో సమానంగా ఉంచవచ్చు. నాటి రాచరిక కాలానికి మాత్రమే కాదు, ప్రస్తుత ప్రజాస్వామ్య కాలానికి కూడా ఇది వర్తిస్తుంది.

రాజ్య లక్షణాలు (Features of State)

ఒక రాజ్యం యొక్క లక్షణాలు నీతిని పాటించడం, తప్పు చేసే కార్యకలాపాల నిర్మూలన, న్యాయం యొక్క నిష్పాక్షికతను మరియు గౌరవ పరిరక్షణ తప్పనిసరి చేయడం వంటి నైతికతను కొనసాగించడం.

ధర్మయుక్తమైన దండన, శౌర్యమ్ము మాన
మున్పు నెంచు మహిత విభుండు (కురళ్: 384)

Kingship, in virtue failing not, all vice restrains,
In courage failing not, it honour's grace maintains.
(Kural :384)

రాజు మార్గం ప్రజల మార్గం, రాజు తన ప్రజలకు మార్గదర్శిగా వ్యవహరించాలి. అతను హాని లేదా చెడు కార్యకలాపాలు చేస్తే అది అందరినీ ప్రభావితం చేస్తుంది. నాయకుడిగా అతని స్థానం కారణంగా, అతని క్రమశిక్షణ, వ్యక్తిగత జీవితం రాజ్యంలో అందరికీ వ్యాపిస్తుంది. పాలక రాజులకు నైతిక జీవితం చాలా అవసరం. దేశంతో సంబంధం ఉన్న గౌరవాన్ని సూచిస్తూ, దేశానికి రాజు గొప్ప విధేయుడుగా ఉండాలి. అతడే దేశ గౌరవం అని వళ్ళువర్ నొక్కి చెప్పారు.

ఆదర్శ రాజ్యం మరియు ప్రజల సంక్షేమం (Ideal State and Welfare of people):

రాచరిక పాలనలో అన్ని కాలాలకు చెందిన సమగ్రత మరియు ఆదర్శపాలన వళ్ళువర్‌చేత సూచించబడ్డాయి. అన్ని ప్రాంతాల ప్రజలు తమ అభివృద్ధి కొరకు వర్షమును ఆశిస్తారు. అదేవిధంగా ఒక దేశం యొక్క పౌరులు రాజు యొక్క సమగ్రత మరియు ఆదర్శ పాలనను ఆశిస్తారు.

11th Std Political Science Telugu Medium Chapter 15.indd 287 01-08-2022 15:33:58

మబ్బు జూచు బ్రతుకు మహిజీవరాశులు ప్రజలు
నృపుని జూచి బ్రతుకు చుండ్రు (కురళ్: 542)

All earth looks up to heaven where raindrops fall;
All subjects look to king that ruleth all. (542)

ఈ ద్విపదలో వళ్ళువర్ కోల్ (రాజదండాన్ని)ను ఆదర్శ పాలనగా సూచించాడు. ఇది రాచరికానికి మాత్రమే కాకుండా ప్రజాస్వామ్యానికి కూడా వర్తిస్తుంది.

భుజము దట్టి ప్రజలు బుజ్జగించెడు రాజు
పదము లందె భక్తి ప్రజల కుండ (కురళ్: 544)

Whose heart embraces subjects all, lord over mighty land
Who rules, the world his feet embracing stands. (544)

దీని అర్థం తన పౌరులను ప్రేమతో మరియు ఆప్యాయతతో రక్షించే ఒక రాజు కొరకు, అతని పాదాలు తన ప్రజలను ప్రేమతో స్వీకరిస్తాయి. ఇది సుపరిపాలనకు సంబంధించిన వళ్ళువర్ ప్రతిపాదించిన నిత్యపదబంధం.

దౌర్జన్యానికి వ్యతిరేకంగా (Against Tyranny):

"కొడుంగొన్మై" (క్రూరమైన రాజదండం) అధ్యాయంలో వళ్ళువర్ దౌర్జన్యమును ప్రతికూల పదాలలో వివరించాడు. దుష్టరాజు యొక్క అణచివేత మరియు దోపిడీ పాలన ప్రజలలో తెలియని నిరవధిక వేదనలను రేకెత్తిస్తుంది. ఆ కన్నీళ్ళు అత్యంత శక్తివంతమైనవి మరియు మొత్తం రాజ్యాన్ని నాశనం చేస్తాయి.

కష్టపడుచు ప్రజలు కార్చిడి కన్నీరె
కరగదీయు నృపుని కలిమి జలిమి (కురళ్: 555)

His people's tears of sorrow past endurance, are not they
Sharp instrument to wear the marches wealth away.
(Kural: 555)

బాధపడుతున్న పౌరుల విచారకరమైన కన్నీళ్ళు మొత్తం ప్రభుత్వాన్ని నిర్మూలించి నాశనం చేయవచ్చని తిరువళ్ళువర్ చెప్పారు. కన్నీళ్ళను సైన్యంతో సమానం చేశారు. అందువల్ల వళ్ళువర్ యొక్క సాదృశ్యీకరణ ఇతరులతో ప్రత్యేకంగా ఉంటుంది.

హిట్లర్, ముస్సోలినీ మరియు జార్ వంటి నిరంకుశవాదులు, నియంతల, ప్రతికూల చర్యలకు తిరుక్కురళ్ అంత్యక్రియల ధ్వనిగా పనిచేసింది.

ప్రభుత్వ బడ్జెట్ (Government's Budget)

ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడంలో రాజు సమర్థుడైన నిర్వాహకుడిగా వుండాలి. ఇంకా ఇతను బడ్జెట్ నిర్వహణలో నిపుణుడిగా వుండాలని ఇరైమచ్చిలో అతను క్రింది విధంగా చెప్పబడింది.

దాడి సలిసి వలయు ధనము సంపాదించి
దాచి, కాచు నృపుని దక్షడంద్రు (కురళ్: 385)

A king is be who treasure gains, stores up, defends,
And duly for his kingdom's weal expends. (385)

ప్రాథమికంగా ఒక రాజు వివిధ ఆదాయ వనరులను వెతకాలి. దానిని "ఇయట్రల్" అని పిలుస్తారు. రెండవదిగా అటువంటి వనరులన్నింటినీ ఒక చోట సేకరించి ఉంచాలి. దీనిని "ఈట్టల్" అని పిలుస్తారు. మూడవదిగా సేకరించిన ముందు జాగ్రత్త చర్యలతో "కాత్తల్" రక్షించాలి.

నాల్గవది చాలా ముఖ్యమైనది, ప్రజల సంక్షేమం కోసం వివిధ రంగాలకు వనరులను కేటాయించడం. దీనిని 'వగుత్తల్' అన్నాడు. అందువలన ఇయట్రల్ ఈట్టల్, కాత్తల్ మరియు వగుత్తల్ దేశ రాజు చేత ఆదాయాన్ని ఉపయోగించుకొనే నాలుగు మార్గాలు. ఇది రాజు యొక్క ప్రాథమిక కర్తవ్యం.

ఈ వినూత్న ఆచరణాత్మక ఆలోచనలను రాజకీయ మరియు ఆర్థిక నిపుణులు సామ్యవాద సమాజం యొక్క ప్రాథమిక ఆలోచనగా అంగీకరించారు.

తిరువళ్ళువర్ యొక్క ఔచిత్యం (Relevance of Thiruvalluvar):

ఒక రాజుకు వళ్ళువర్ సూచించిన విద్యా లక్షణాలు పౌరులకు కూడా వర్తిస్తాయి. అందువలన అతను ఇడుక్కన్ అరియామై, వాయుం ఉయిరుక్కుం కల్వి, మాందర్కు అనే పదాలను ప్రజలందరికి ఉపయోగించాడు.

పొరుట్పాల్‌లో వళ్ళువర్ సూచించిన రాజకీయ ఆలోచనలు గొప్ప నైతిక సూత్రాల చుట్టూ ఎక్కువగా

11th Std Political Science Telugu Medium Chapter 15.indd 288 01-08-2022 15:33:58

తిరుక్కురళ్ – ఒక నిజమైన లౌకిక నైతిక రచన
(Thirukkural – A truly secular ethical work)

కురళ్ గురించి మొట్టమొదటి పరిశీలన: ఇది లౌకిక పుస్తకం. వళ్ళువర్ కాలంలో భారతదేశంలో అనేక మతాలు ఉన్నాయి. బౌద్ధులు, జైనులు, సిక్కులు, హిందువులు అలాగే ఆస్తికవాదులు మరియు నాస్తికులు ఉన్నారు. కానీ, లౌకికవాదం ఒక భావనగా తెలియదు వళ్ళువర్ స్వయంగా తాను నమ్మిన. భగవంతుని స్తుతించటానికి ఒక అధ్యాయాన్ని అంకితం చేశాడు. అతను ఒక నిర్దిష్ట మతాన్ని పాటించియుండాలి. కానీ తన పుస్తకంలో అతను ఏ మతాన్ని సూచించలేదు.

పురాతన భారతీయ న్యాయవాది మను, ప్రాచీన గ్రీకు తత్వవేత్తలు ప్లాటో మరియు అరిస్టాటిల్ మొదలగువారు తొలుత మానవులందరూ సమానంగా పుట్టలేదని సంపూర్ణ నిశ్చయతతో వాదించారు. ఈ ప్రసిద్ధ అభిప్రాయం అన్ని నాగకరికతలలో శతాబ్దాలుగా అంగీకరించబడింది. అయితే, వళ్ళువర్ కవి దీనికి భిన్నమైన అభిప్రాయాన్ని కలిగియున్నాడు. అతను ఈ విధంగా చెప్పాడు.

"మానవులందరూ పుట్టుకతో సమానంగా ఉంటారు. కానీ, వారి చర్యల యొక్క విభిన్న లక్షణాల కారణంగా భిన్నంగా ఉంటారు." *(కురళ్: 972)*

ఉన్నాయి. ఆయన సహకారం యొక్క ప్రాథమిక పునాది ప్రజల సంక్షేమం.

వేరేవిధంగా చెప్పాలంటే రాజకీయాలకు వళ్ళువర్ సహకారం ప్రజలందరి సంక్షేమం కొరకు. ఇది ప్రస్తుత ప్రజాస్వామ్య పాలనకు వర్తిస్తుంది.

15.3 జాతీయవాదం (Nationalism)

సుబ్రమణ్యభారతి 1882-1921

సి.సుబ్రమణ్యభారతి తమిళనాడుకు చెందిన కవి, స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త. అతన్ని మహాకవి భారతియార్ అని పిలుస్తారు. మహాకవి అంటే గొప్ప కవి అని అర్థం. భారతదేశపు గొప్ప కవులలో భారతీయార్ ఒకరు. జాతీయత, భారత స్వేచ్ఛపై ఆయన రాసిన పాటలు తమిళనాడులో భారత స్వాతంత్ర్య ఉద్యమానికి మద్దతుగా అధిక జనాభాను సమీకరించడానికి సహాయపడ్డాయి.

భారతి: ఒక కవి, ఒక జాతీయవాది

మనకు వేల విభేదాలు ఉండవచ్చు; అయితే ఇది విదేశీ దండయాత్రను సమర్థించదు.

గణనీయంగా, తమిళ సాహిత్యంలో క్రొత్త యుగం సుబ్రమణ్యభారతితో ప్రారంభమైంది. అతని సాహిత్య కూర్పులో చాలా భాగం దేశభక్తి, దైవభక్తి మరియు మిస్టిక్ ఇతివృత్తాలపై చిన్న గేయ సంపుటాలుగా వర్గీకరించబడతాయి. ముఖ్యంగా భారతి ఒక గేయకవి. కన్నన్‌పాట్టు, నిలవుమ్ విన్‌మీణుం కాట్రుమ్, పాంచాలి శపథం, కుయిల్‌పాట్టు అనునవి అతని గొప్ప కవితా ఉత్పాదనకు ఉదాహరణలు.



ஜாதி மதங்களைப் பாரோம் –
உயர் ஜன்மம்இத் தேசத்தில் எய்தின ராயின்
வேதிய ராயினும் ஒன்றே –
அன்றி வேறு குலத்தின ராயினும் ஒன்றே

ఈ భూమిలోని మనుషులందరూ వారు వేదాలను బోధించేవారైనా లేదా ఇతర కులాలకు చెందిన వారైనా అందరూ ఒకటే జాతి, కులాలని చూడుము.

-సుబ్రమణ్యభారతి

11th Std Political Science Telugu Medium Chapter 15.indd 289 01-08-2022 15:33:59

అనేక దేశభక్తి కవితల కారణంగా భారతిని జాతీయకవిగా పరిగణిస్తారు. వీటి ద్వారా స్వాతంత్ర్య పోరాటంలో చేరాలని మరియు దేశవిముక్తి కొరకు తీవ్రంగా పనిచేయాలని ఆయన ప్రజలను ప్రోత్సహించారు. తన దేశం గురించి గర్వపడడానికి బదులుగా అతను 1908లో సంచలనాత్మక సుదేశీ గీతంగళ్‌ను ప్రచురించాడు.

మీకు తెలుసా?

భారతి రచించిన పాంచాలి శపథం (ద్రౌపతి ప్రతిజ్ఞ) భారత దేశాన్ని ద్రౌపదిగా, బ్రిటీషువారిని కౌరవులుగా మరియు స్వాతంత్ర సమరయోధులను పాండవులుగా చిత్రీకరించే ఒక విలక్షణమైన రచన. ద్రౌపది పోరాటం ద్వారా అతను బ్రిటీషు పాలనలో భారత పోరాటాన్ని సభోక్తిగా పేర్కొన్నాడు.

భారతి ఒక జర్నలిస్ట్
(Bharathi as a Journalist)

భారతి తన జీవితంలో చాలా సంవత్సరాలు జర్నలిజం రంగంలో గడిపారు. భారతి ఒక జర్నలిస్ట్‌గా తన వృత్తిని ప్రారంభించి, నవంబర్ 1904లో "స్వదేశీ మిత్రన్"లో ఉప సంపాదకుడిగా ఎదిగాడు. 1909 మేలో 'ఇండియా' అనే పత్రిక వెలుగు చూసింది. ఇది ఫ్రెంచి విప్లవం యొక్క స్వేచ్ఛ, సమానత్వం మరియు సోదరభావం అనే మూడు నినాదాలను తన నినాదంగా ప్రకటించింది. దాని విప్లవాత్మక ఉత్సాహాన్ని ప్రకటించడానికి, భారతి వారపత్రికను ఎరుపు కాగితంలో ముద్రించాడు. భారతదేశంలో రాజకీయ కార్టూన్లను ప్రచురించిన మొదటి తమిళ పత్రిక 'ఇండియా' అతను విజయ, తమిళ దినపత్రికకు, 'బాలభారత' అను ఆంగ్ల మాస పత్రికను మరియు పాండిచ్చేరి నుండి స్థానిక వారపత్రిక 'సూర్యోదయం'ను ప్రచురించాడు.

అందువలన పత్రిక సంపాదకుడిని అరెస్ట్ చేయడానికి పోలీసులు 'ఇండియా' కార్యాలయం తలుపు వద్ద వారెంటుతో వేచియుండుటలో ఆశ్చర్యంలేదు. 1908లో ఈ పరిస్థితి కారణంగా భారతి ఫ్రెంచ్ భూభాగమైన పాండిచ్చేరికి వెళ్ళి ఇండియా పత్రికను ప్రచురించాలని నిర్ణయించుకొన్నాడు. బ్రిటీషు సామ్రాజ్యవాదుల నుండి తప్పించుకోవడానికి భారతి కొంతకాలం పాండిచ్చేరిలో నివసించారు.

తన బహిష్కరణ సమయంలో, భారతీయ స్వాతంత్ర్య ఉద్యమాల అతివాద విభాగానికి చెందిన అరబిందో, లాలాలజపతిరాయ్, వి.వి.సుబ్రమణ్యం వంటి అనేక నాయకులను కలుసుకొనే అవకాశం లభించింది. వీరు ఫ్రెంచ్ పాలించిన పాండిచ్చేరిలో ఆశ్రయం పొందారు. భారతి పాండిచ్చేరిలో గడిపిన 10 సంవత్సరాలు అతని జీవితంతో అత్యంత లాభదాయకమైన సంవత్సరాలు. పాండిచ్చేరి నుండి మద్రాసులోని తమిళ యువతకు జాతీయవాద మార్గంలో నడవడానికి మార్గనిర్దేశం చేశాడు. తమిళ యువతలో దేశభక్తి స్ఫూర్తిని ప్రేరేపించడం మరియు ప్రభావితం చేయడం అతని రచనలే అని వారు భావించినందున, ఇది భారతి పట్ల బ్రిటీషువారి కోపాన్ని పెంచింది. భారతి మహాత్మగాంధీని 1919లో మద్రాసులోని రాజాజి గృహమునందు కలిశారు. భారతి 1918లో కడలూరు సమీపంలో బ్రిటీషు ఇండియాలో ప్రవేశించి అరెస్టు చేయబడ్డారు. జైలులో కూడా అతను స్వేచ్ఛ, జాతీయవాదం మరియు దేశ సంక్షేమం గురించి కవితలు రాస్తూ గడిపాడు.

యవ్వనం తొలిరోజుల్లో వి.ఓ.చిదంబరం, సుబ్రమణ్యంశివ, మండయం తిరుమలాచారియార్ మరియు శ్రీనివాసాచారి వంటి జాతీయవాద తమిళనాయకులతో మంచి సంబంధాలు పెట్టుకొన్నారు. ఈ నాయకులతో బ్రిటీషు పాలన కారణంగా దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేవారు. భారతీయ నేషనల్ కాంగ్రెస్ వార్షిక సమావేశాలకు భారతి హాజరయ్యారు. బిపిన్ చంద్రపాల్, బి.జి.తిలక్ మరియు వి.వి.సుబ్రమణ్యం వంటి అతివాద భారతీయ నాయకులతో జాతీయ సమస్యలను చర్చించేవాడు. భారత జాతీయ కాంగ్రెస్ యొక్క బెనారస్ సమావేశం 1905 మరియు సూరత్ సమావేశం 1907లలో ఆయన పాల్గొనడం, అతని కార్యకలాపాలు, అతని దేశభక్తి ఉత్సాహం చాలా మంది జాతీయనాయకులను ఆకట్టుకొన్నాయి. భారతి కొంతమంది జాతీయ నాయకులతో మంచి

11th Std Political Science Telugu Medium Chapter 15.indd 290 01-08-2022 15:33:59

మీకు తెలుసా?

1908లో మద్రాసులో స్వరాజ్ దినోత్సవాన్ని జరుపుకోవడానికి ఆయన ఒక భారీ బహిరంగ సభను నిర్వహించారు. అతని కవితలు 'వందేమాతరం' "ఎంతాయుం తాయుం" 'జయభారతి'లను ముద్రించి, తమిళ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు.



మీకు తెలుసా?

సుబ్రమణ్య భారతియార్ 1882, డిసెంబర్ 11న తమిళనాడులోని తిరునల్వేలి జిల్లాలోని ఎట్టయాపురం అనే గ్రామంలో జన్మించారు. అతని చిన్ననాటి పేరు సుబ్బయ్య. అతని తండ్రి చిన్నస్వామి, తల్లి లక్ష్మీఅమ్మాళ్..

7 సంవత్సరాల వయసులో అతను తమిళంలో కవితలు రాయడం ప్రారంభించాడు. 11 సంవత్సరాల వయస్సులోనే అతన్ని జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని పలువురు విద్వాంసులు ప్రశంసించారు. 11వ సంవత్సరంలో, సుబ్బయ్య తన పునాదులను ఏర్పరచుకోవాలని భావించాడు. ముందుగా నోటీసు లేదా సన్నాహాలు లేకుండా ఏదైనా విషయంపై చర్చలో పోటీపడాలని ఆయన అసెంబ్లీ ఆఫ్ స్కాలర్స్‌లోని ప్రముఖులకు సవాలు విసిరారు. ఇందులో 'ఎట్టయాపురం' రాజే స్వయంగా ప్రధాన ప్రత్యర్థిగా నిలువగా, ఎట్టయాపురం దర్బార్ ప్రత్యేక సమావేశంలో ఈ పోటీ జరిగింది. ఎంచుకొన్న విషయం విద్య. ఈ చర్చలో సమర్థవంతంగా సుబ్బయ్య గెలిచారు. సుబ్బయ్య జీవితంలో ఒక చిరస్మరణీయ సంఘటన. అప్పటివరకు ఎట్టయపురం సుబ్బయ్య అని పిలువబడే అతను తరువాత భారతి అని పిలువబడ్డారు. తరువాత గౌరవప్రదంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మిలియన్ల మంది తమిళ ప్రేమికులు మరియు జాతీయవాదులందరూ భారతియార్ అని పిలిచారు.

జూన్ 1897లో భారతి వివాహం జరిగినపుడు అతని వయస్సు 15 సంవత్సరాలు. అతని భార్య చెల్లమ్మాళ్. భారతి కాశీ మరియు వారణాసి అని పిలువబడే బెనారస్‌కు బయలుదేరాడు. అక్కడ రెండు సంవత్సరాలు తన అత్త కుప్పమ్మాళ్ మరియు ఆమె భర్త కృష్ణ శివన్‌తో గడిపాడు. సంస్కృతం, హిందీ, ఇంగ్లీషు భాషలలో మంచి ప్రావీణ్యాన్ని , జ్ఞానాన్ని సంపాదించాడు. అలహాబాద్ విశ్వవిద్యాలయం ప్రవేశ పరీక్షలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. బెనారస్ బస భారతి వ్యక్తిత్వంలో విపరీతమైన మార్పు తెచ్చింది. బాహ్యంగా అతను మీసం, సిక్కు తలపాగా ధరించారు. తన నడవడికలో బోల్డ్ స్వింగ్ సాధించాడు.

సంబంధాలు కొనసాగించాడు. దేశంపై తన ఆలోచనలను, అభిప్రాయాలను పంచుకొన్నాడు. జాతీయవాద ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి తన సలహాలను ఇచ్చాడు. నిస్సందేహంగా, ఆయన తెలివైన సూచనలు జాతీయవాదానికి స్థిరమైన మద్దతు చాలా మంది జాతీయనాయకులకు చైతన్యం నింపింది. ఆవిధంగా భారత స్వేచ్ఛలో భారతి కీలక పాత్ర పోషించాడు.

ఒక సంఘసంస్కర్తగా భారతియార్ (Bharathiyar as a social reformer):

భారతి కుల వ్యవస్థకు కూడా వ్యతిరేకంగా ఉండెను. స్త్రీలు, పురుషులు కేవలం రెండు కులాలు మాత్రమే ఉన్నారని అంతకన్నా ఎక్కువ ఏమిలేదని ఆయన ప్రకటించారు. అన్నింటికంటే అతను తన పవిత్రజంధ్యాన్ని తొలగించాడు. అతను ముస్లిములు

11th Std Political Science Telugu Medium Chapter 15.indd 291 01-08-2022 15:33:59

నడుపుతున్న దుకాణాలలో విక్రయించే తేనీరు సేవించేవాడు. తన కుటుంబ సభ్యులతో కలిసి అన్ని పండుగ సందర్భాలలో చర్చికి హాజరయ్యేవాడు. అతను షెడ్యూల్డ్‌కుల ప్రజల ఆలయ ప్రవేశాన్ని సమర్థించాడు. తన సంస్కరణలన్నింటికీ, అతను తన పొరుగువారి నుండి వ్యతిరేకతను ఎదుర్కోవలసి వచ్చింది. భారతీయులు 'భారతమాత బిడ్డలందరూ' ఏకంకాకపోతే వారు స్వేచ్ఛను సాధించలేరని స్పష్టంగా చెప్పారు. అతను మహిళల హక్కులు లింగ, సమానత్వం మరియు మహిళల విముక్తిపై నమ్మకం ఉంచాడు. అతను బాల్య వివాహం, వరకట్న వ్యవస్థను వ్యతిరేకించాడు. వితంతు పునర్వివాహానికి మద్ధతు ఇచ్చాడు. భారతికి అకాల మరణం పొందారు. కాబట్టి, తన ఆలోచనలను కార్యరూప ఉద్యమంగా మార్చలేకపోయారు.

మీకు తెలుసా?

స్వామి వివేకానందుని శిష్యురాలగు సోదరి నివేదాతో ఆయన సమావేశం కులాల నుండి స్వాతంత్ర్యం వరకు, ఆధ్యాత్మికత, సామాజిక సమస్యల నుండి మహిళా హక్కుల వరకు సాగింది. అతను శక్తి స్వరూపిణిని ఆధునిక మహిళలకు ప్రతిబింబంగా వర్ణించాడు. శక్తివంతమైన, బలమైన, స్వతంత్ర భావాలు కలిగిన స్త్రీలు పురుషులకు సమాన భాగస్వాములు అని పేర్కొనెను.

"పురుషులు, మహిళలు ఇద్దరూ సమానంగా భావిస్తే ప్రపంచ జ్ఞానం, తెలివితేటలతో అభివృద్ధి చెందుతుంది."

సుబ్రమణ్య భారతి

భారతియార్ ఒక దార్శనికుడు (Bharathiyar – A Visionary)

భారతి ఒక కవి, జర్నలిస్ట్, స్వాతంత్ర సమరయోధుడు మరియు సాంఘిక సంస్కర్తగా తమిళ సమాజంపై మాత్రమే కాకుండా మొత్తం మానవ సమాజంపై కూడా గొప్ప ప్రభావాన్ని చూపెను. అతను దేనిని బోధించాడో, దానినే అనుసరించి జీవించాడు. ఇందులోనే అతని గొప్పతనం వ్యక్తమవుతుంది. భారత స్వాతంత్ర్యం గురించి వలస రాజ్యాల కాలంలో ఆయన ప్రవచనం అతను మరణించిన రెండున్నర దశాబ్దాల తరువాత నిజమైంది. అద్భుతమైన భారతదేశం గురించి అతని దీర్ఘదృష్టి స్వాతంత్ర్యానంతర యుగంలో ఒక రూపాన్ని సంతరించుకొంది. భారతి తనకోసం కాకుండా, ప్రజల కొరకు జీవించాడు. అందుకే అతన్ని గౌరవప్రదంగా భారతియార్ అని పిలుస్తారు. దశాబ్దాల తరువాత, కూడా నేటికీ సుబ్రమణ్యభారతి భారత స్వేచ్ఛ, శక్తివంతమైన తమిళ జాతీయవాదానికి చిరస్మరణీయ చిహ్నంగా నిలిచియున్నాడు.

మీకు తెలుసా?

భారతియార్ సెప్టెంబరు 11, 1921న కన్నుమూశారు. బ్రిటీషువారికి మరియు కుల బహిష్కరణకు భయపడి, అతని అంత్యక్రియలకు కేవలం 14మంది మాత్రమే హాజరయ్యారు.

15.4 కమ్యూనిజం (Communism)

సింగారవేలర్ (1860-1946)



20వ శతాబ్దం ప్రారంభములో భారతదేశంలో స్వదేశీ మరియు హోంరూల్ ఉద్యమం యొక్క ఆవిర్భావం స్వేచ్ఛ కొరకు దాహాన్ని రేకెత్తించింది. అప్పటి సమాజానికి అనుగుణంగా హిందూ మతంలో సంస్కరణలు చెలరేగాయి. రాజకీయ దృశ్యంలో భారతీయత మరియు జాతీయవాద భావనను సృష్టించడంలో ఈ ఉద్యమాలు కీలక పాత్ర పోషించాయి.

అయితే, ఈ ఉద్యమాల స్వభావం మతపరమైనవి. అంతేకాకుండా ఈ ఉద్యమాలలో పాల్గొన్నవారు

11th Std Political Science Telugu Medium Chapter 15.indd 292 01-08-2022 15:34:00

ఉన్నత సామాజిక తరగతికి చెందినవారు. ఈ ప్రజలు రాజకీయ స్వేచ్ఛను కోరుకొన్నారు. రైతులు మరియు కార్మికుల ప్రయోజనాలను మరియు ఆర్థిక అభ్యున్నతిని విస్మరించారు. ఇది పేదలు మరియు రైతు సమాజానికి చెందిన మెజారిటీ భారతీయులను ప్రభావితం చేసింది. కాంగ్రెస్ పార్టీలో కూడా కుల వివక్ష ఉండెను. ముఖ్యంగా తమిళనాడులో బ్రాహ్మణులు మరియు బ్రాహ్మణేతరుల మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉండెను.

ఆ సందర్భంలో హేతుబద్ధమైన ఆలోచనలు మరియు శాస్త్రీయ అవగాహనను రాజకీయాల్లోకి వ్యాప్తిచేయడంలో సింగారవేలర్ కీలక పాత్ర పోషించారు. రైతులు మరియు కార్మికుల సంక్షేమాన్ని స్వాతంత్ర్య పోరాటంలోకి అనుసంధానించడంలో, సోషలిస్ట్ ఆలోచనను రాజకీయాల్లోకి విస్తరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.

కాంగ్రెస్ పార్టీపై సింగారవేలర్ ఆలోచనల ప్రభావం (Impact of Singaravelar's Ideas on Congress Party)

ప్రారంభదశలో ముడిపదార్థాలను ఎగుమతి చేసిన బ్రిటీష్ సామ్రాజ్యం డిమాండ్ పెరగడంతో తరువాత భారతదేశంలో పరిశ్రమలను ప్రారంభించింది. ఇది సామాన్య ప్రజల జీవన ప్రమాణాలను మరింత దిగజార్చింది.వారు తక్కువ వేతనాలకు కూడా పనిచేయడానికి సిద్ధంగా ఉండిరి. శ్రామికులను బానిసలుగా చూసేవారు. కార్మికుల చిన్న నిరసనలు కూడా ఇనుప సంకెళ్ళతో అణచివేయబడ్డాయి. కార్మిక వర్గ హక్కులను పరిరక్షించడానికి మరిన్ని కార్మిక సంస్థలు పుట్టుకొచ్చాయి. ఈ సంస్థలకు మద్రాస్ ప్రెసిడెన్సీలో వి.కళ్యాణసుందరనార్ మరియు డి.వరదరాజులు నేతృత్వం వహించారు. మద్రాస్ ప్రెసిడెన్సీలో కార్మిక సంస్థల ఆవిర్భావానికి ప్రధాన ప్రయత్నాలు చేసినది సింగారవేలర్.

సింగారవేలర్ రాజకీయాల్లో కార్మికులను సున్నితం చేయాలనుకొన్నాడు. వారిని స్వతంత్ర పోరాటంలో భాగస్వామ్యం చేయాలని అనుకొన్నాడు. సింగారవేలర్ యొక్క ఈ ఆలోచనను కాంగ్రెస్ పార్టీ అంగీకరించలేదు. సింగారవేలర్ దీనిని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ హైకమాండ్‌కు టెలిగ్రాఫ్ పంపారు. దీనిని అనుసరించి ఆయన మహాత్మగాంధీకి ఒక లేఖ వ్రాశారు. అంతేకాకుండా, స్వదేశీ మిత్రన్, హిందూ మరియు నవశక్తి వంటి పత్రికలలో కూడా ఆయన ఈ విషయం గురించి రాశారు. కాంగ్రెస్ కార్యకర్తలలో కూడా ఆయన దీనిని ప్రచారం చేశారు. ఈ సమయంలో అతను తమిళనాడు ప్రతినిధిగా 1922 కాంగ్రెస్ కమిటీ సమావేశంలో పాల్గొన్నాడు. అతను ఈ క్రింది డిమాండ్లను వివరించాడు. వాటికి కాంగ్రెస్ సభ్యుల మద్దతు కోరాడు.

- భారతీయ స్వేచ్ఛలో కార్మికులు మరియు రైతుల ఆర్థిక స్వేచ్ఛ ఉంది.
- రైతులు మరియు కార్మికుల సంక్షేమం కూడా కాంగ్రెస్ పార్టీ యొక్క నినాదం
- రైతులు మరియు కార్మికులను భారత జాతీయ ఉద్యమంలో చేర్చాలి.
- వివిధ సంస్థల నుండి ప్రజలను పెంచడానికి కాంగ్రెస్ నాయకులు సహాయం చేయాలి.

దీని పర్యవసానంగా, 1922లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, వివిధ సంస్థల నుండి ప్రజలను చేర్చే తీర్మానాన్ని ఆమోదించింది. 6 మంది సభ్యుల కమిటీని ఏర్పాటు చేశారు. దీనిలో ఎం.సింగారవేలర్ సభ్యునిగా నియమించబడ్డారు. దీనికి తోడు కార్మిక హక్కుల పరిరక్షణ కొరకు కూడా పోరాడారు. అతను అన్ని ప్రముఖ దిన పత్రికలలో వ్రాయడం ద్వారా ఈ కోరికలను నొక్కి చెప్పాడు. ఫలితంగా, భారతదేశంలో కార్మిక రక్షణ చట్టం 1926లో ఆమోదించబడింది. అంతేకాక అతను ఆయా ప్రాంతీయ భాషలలో మాట్లాడటానికి సలహా ఇచ్చాడు. అప్పుడే ఆయన ఆలోచనలు ప్రజలందరికీ చేరుతాయని నమ్మాడు. తద్వారా ప్రజల సమస్యల గురించి మాట్లాడేప్పుడు అతను తమిళంలో మాట్లాడాలని నిశ్చయించుకొన్నాడు. 1918లో చెన్నై ప్రెసిడెన్సీ అసోషియన్ సమావేశంలో దీనికి సంబంధించిన తీర్మానం ఆమోదించబడింది. ఈ సమావేశంలో సింగారవేలర్ మరియు పెరియార్ ప్రముఖులు.

11th Std Political Science Telugu Medium Chapter 15.indd 293 01-08-2022 15:34:00

స్వీయ గౌరవం మరియు కమ్యూనిస్ట్ ఉద్యమాలపై సింగారవేలర్ ప్రభావం (Singaravelar's Impact on Self-Respect and Communist Movements)

పార్టీలో బ్రాహ్మణ మరియు బ్రాహ్మణేతర విభజన, వివక్ష ఉనికిని పేర్కొంటూ పెరియార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. దీనిని సింగారవేలర్ సమర్థించాడు. పెరియార్ యు.ఎస్.ఎస్.ఆర్‌ను సందర్శించిన తరువాత కమ్యూనిస్ట్ సిద్ధాంతాలతో ప్రభావితమయ్యారు. అతను స్వీయ గౌరవం ఉద్యమం పేరును స్వీయ గౌరవ సామాజిక న్యాయం పార్టీగా (జస్టిస్ పార్టీ) పేరు మార్చాడు. ఉద్యమ విధానాలు మరియు సూత్రాలను రూపొందించడంలో సింగారవేలర్ తన సహకారం అందించారు. మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పెరియార్ రిపబ్లిక్ పత్రికలో కూడా విస్తృతంగా రాశారు. ఈ రచనలు సరళమైనవి, సులభముగా అర్థం చేసుకోవచ్చు.

సింగారవేలర్‌కు కమ్యూనిజం తత్వశాస్త్రంపై లోతైన నమ్మకం ఉంది. కార్మిక సంస్థలకు మద్దతు ఇవ్వాలని ఆయన కాంగ్రెస్ పార్టీని కోరారు. మద్రాసు సోషలిస్ట్ పేరిట అతను కాంగ్రెస్ హైకమాండ్‌కు టెలిగ్రాఫ్ చేశాడు. అన్ని కాంగ్రెస్ కమిటీ సమావేశాలలో ఆయన కమ్యూనిస్ట్ ప్రతినిధిగా వాదించారు.

1923లో చెన్నైలో మొదటి 'మే'డే వేడుకలను నిర్వహించారు. అదేరోజు అతను కార్మిక రైతు రాజకీయ పార్టీ ఏర్పాటును ప్రకటించాడు. అతని క్రొత్త రాజకీయ పార్టీ సిద్ధాంతాలు:

- 8 గంటల పని వేళలు
- యూనియన్ ఏర్పాటు హక్కు
- కార్మికుల కోరికలను ఒత్తిడి చేయడానికి చివరి ప్రయత్నంగా సమ్మెచేసే హక్కు
- కోరికలను సమీక్షించడానికి మూడు స్థాయి కమిటీలు
- కనీస వేతనాలు
- ప్రాథమిక సౌకర్యాలతో ఆశ్రయం
- వైద్య మరియు జీవిత భీమా
- భవిష్య నిధి
- జీతముతో కూడిన సెలవు
- ఉచిత వైద్య సహాయం
- ప్రసూతి సెలవు
- ఒప్పంద ప్రాతిపదికను అంతం చేయడం

రైతుల కొరకు (For Farmers)

- వ్యవసాయానికి ఉచిత సాగునీరు
- జమీందారు వ్యవస్థను రద్దుచేయడం

ప్రజల కొరకు (For People)

- అందరికీ ఓటు హక్కు
- పేద, కార్మిక మరియు రైతు వర్గాలకు ఎన్నికలలో పోటీ చేసే హక్కు

కాన్పూర్‌లో మొదటి సోషలిస్ట్ సమావేశానికి 1925లో సింగారవేలర్ నేతృత్వం వహించారు. అతను హింసకు తావులేని సోషలిజం గురించి మాట్లాడారు. భారతీయ పరిస్థితుల ప్రకారం కమ్యూనిజాన్ని స్వీకరించడానికి కూడా అతను సంకల్పించాడు. కాంగ్రెస్ పార్టీ సభ్యునిగా ఉండటం ద్వారా సోషలిస్ట్ పాత్ర పోషించాలని ఆయన సలహా ఇచ్చాడు. చివరికి కాంగ్రెస్ పార్టీలో సామాజిక విభాగం ఏర్పడింది.

జీవితం మరియు సేవలు (Life and Services)

తన బాల్యం నుండి సింగారవేలర్ వర్ణవ్యవస్థను, మూఢనమ్మకాలను నమ్మలేదు. దీని ఫలితంగా, అతను బౌద్ధ అనుబంధాన్ని స్థాపించాడు. 1880లోనే వర్ణవ్యవస్థ, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ప్రచారం చేశాడు.

ఒక ధనిక కుటుంబంలో జన్మించిన అతనికి చట్టం గురించి బాగా తెలుసు. అతను చెన్నై పురపాలక సంస్థలో సభ్యునిగా పనిచేశారు. అణగారిన వర్గాల నివాస ప్రాంతాల్లోని అంటు వ్యాధుల కారణంగా, అతను ఆరోగ్యం మరియు విద్యకు ప్రాధాన్యత ఇచ్చాడు. కార్మికుల హక్కుల కోసం కూడా పోరాడారు. దీని ఆధారంగా ఆయన కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించారు. తరువాత అతను పెరియార్ స్వీయ గౌరవ ఉద్యమంలో చేరాడు.

11th Std Political Science Telugu Medium Chapter 15.indd 294 01-08-2022 15:34:00

అతను 50 ఏళ్ళు దాటిన తరువాత రాజకీయాల్లోకి ప్రవేశించినప్పటికీ, అతను 30 సంవత్సరాకు పైగా కమ్యూనిస్ట్ ఆలోచనలను గురించి చురుకుగా ప్రచారం చేశాడు. కావున, దక్షిణ భారతదేశపు మొదటి కమ్యూనిస్ట్‌గా పిలువబడ్డాడు.

15.5 ద్రావిడ భావజాలం (Dravidian Ideology)

పెరియార్ (1879-1973)



పరిచయం

పెరియార్ ఇ.వి.రామసామి తమిళనాడులో అత్యుత్తమ రాజకీయ ఆలోచనాపరుడు. ఎందుకంటే అతను మన రాజ్యంలో అగ్రగామి సంస్కరణవాది. ఈ పాఠంలో అతని గురించి వివరంగా చూద్దాం.

మీకు తెలుసా?

పెరియార్ అసలు పేరు ఇ.వి.రామస్వామి. అతను 1879 సంవత్సరములో ఈరోడ్‌లోని ఒక సంపన్న వ్యాపార కుటుంబంలో జన్మించాడు. తన యవ్వనంలో కూడా పెరియార్ తన కుటుంబం మరియు పరిసరాలలో ఉండిన మూఢనమ్మకాలను విమర్శించాడు. అతను తన కెరీర్ ప్రారంభ దశలో రాజకీయాల్లోకి రానప్పటికీ, అతను ఈరోడ్ పురపాలక ఛైర్మన్ వంటి పదవులను నిర్వహించాడు.

పెరియార్ తన జీవితాంతం తన జ్ఞానం మరియు స్వీయగౌరవం ఆధారంగా తమిళనాడులో మూఢనమ్మకాలు, మహిళల బానిసత్వం మరియు సామాజిక వెనుకబాటుతనానికి వ్యతిరేకంగా పోరాడాడు. అందుకే అతనిని 'తందై పెరియార్' అని పిలుస్తారు. సాంఘిక న్యాయంపై పెరియార్ సాంస్కృతిక పద్ధతిలో చెప్పిన ద్రావిడ భావజాలం మన దేశమంతటా ప్రకాశిస్తుందని వివిధ పండితులు చెప్పారు.

పెరియార్ గాంధీ రాజకీయ ప్రవేశం వైపు ఆకర్షితుడయ్యాడు. అందుకే కాంగ్రెస్‌లో చేరాడు. స్వాతంత్ర్య ఉద్యమం మరియు సామాజిక సంస్కరణల్లో చురుకుగా పాల్గొన్నాడు. 1920లో కాంగ్రెస్‌లో ఉన్నత వర్గాల ప్రజలు ఆధిపత్యం చెలాయించారు. కానీ, పెరియార్ కాంగ్రెస్‌ను అణగారిన వర్గాల వద్దకు తీసుకెళ్ళారు. నిజమైన కాంగ్రెస్‌వాది వలే ఆలయ ప్రవేశ ఉద్యమాలను విజయవంతంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీలోని వర్ణాశ్రమ సాధనతో పెరియార్ చాలా అసంతృప్తి చెందాడు. కావున, కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టాడు. అతను జస్టిస్ పార్టీలో చేరాడు. తరువాత ఆత్మ గౌరవ ఉద్యమాన్ని ఏర్పాటు చేశాడు. దీని తరువాత పెరియార్ యొక్క రచనలు మరియు కార్యకలాపాలు భారతదేశం మరియు తమిళనాడు రాజకీయాల నుండి విభిన్నంగా ఉండెను.

దేశం పేరిట ఒక సమూహం ఇతర సమూహాలను దోపిడీ చేస్తే, అది ఒక దేశం యొక్క నిజమైన స్వేచ్ఛకాదని పెరియార్ అలియాస్ ఇ.వి.రామస్వామి అన్నారు. పెరియార్ వివిధ స్థాయిలలో దేశం, జాతి మరియు జాతీయతకు వ్యతిరేకంగా తీవ్రంగా విమర్శించారు. అన్ని దేశాల జాతీయత మరియు జాతీయవాదం ఒకే విధమైన సంబంధిత భావనలు. ఈ వ్యత్యాసాలన్నీ ఒక దేశంలోని మొత్తం జనాభా యొక్క ఆత్మగౌరవాన్ని సూచిస్తాయి. తమిళనాడులో ఎవరైనా జాతీయవాదం గురించి మాట్లాడితే, "వారు వ్యక్తుల సంక్షేమం లేదా బాధ గురించి ఆలోచిస్తారా" అని ఆశ్చర్యంతో పెరియార్ ప్రశ్నించాడు.

దోపిడి వంటి జాతీయవాదము

భారతీయులు, తమిళులు, మరియు ఆత్మగౌరవం కల్గిన ప్రజలను గురించి బాధపడని వ్యక్తులు ఉన్నారు. వారు తమ సంక్షేమం, శ్రేయస్సు కొరకు దేశం మరియు జాతీయతను విశ్వసించేలా ప్రజలను నిర్భందిస్తారు. దేశం మరియు జాతీయవాదం పేరుతో ఆత్మగౌరవం మునిగిపోతే

11th Std Political Science Telugu Medium Chapter 15.indd 295 01-08-2022 15:34:00

అది భారతదేశానికి వ్యతిరేకంగా నేరం అవుతుందని పెరియార్ పేర్కొన్నాడు.

జాతీయత అనేది అవాస్తవ భావన. జాతీయ భావన ధనవంతులు, శక్తి కేంద్రీకృత వ్యక్తులచే రూపొందించబడిన కుట్ర తప్ప మరొకటి కాదు. వీరు ప్రతికూల భావోద్వేగాలను నియంత్రించడం ద్వారా ఇతర వ్యక్తులను మోసంచేసే వ్యక్తులు. ఇది పేద సమాజం యొక్క హక్కులను హరించడానికి ఈ ఉన్నత సంపన్న వర్గాలచే ప్రచారం చేయబడిన తప్పుడు ఊహ.

జాతీయవాదం అనేది ప్రజలకు వ్యసనపరుడైన మరియు భావోద్వేగవాది యొక్క ఊత పదంగా మారింది, అని ఆయన వివరించాడు.

ప్రపంచ జాతీయత: ఒక ఖండన

పెరియార్ శ్రీలంకలో చేసిన తన ప్రసంగంలో దేశం మరియు జాతీయతకు వ్యతిరేకంగా వ్యాఖ్యానించాడు. ఇతరులు భారతీయ జాతీయతను ఆయుధంగా ఉపయోగించడాన్ని తీవ్రంగా ఖండించారు. అతను భారత జాతీయత భావన కాకుండా ఇతర దేశాల జాతీయ భావన గురించి నిదర్శనం చూపించాడు.

ఇతర సారూప్య వ్యక్తులతో పాటు ప్రజలను బలిపశువులు, పెట్టుబడిదారి వర్గంగా పరిగణించడం, ద్వారా దేశభక్తి భావన దుర్వినియోగం చేయబడుతుందని పెరియార్ అన్నారు.

ఉదాహరణకు U.K లోని సంపన్న వర్గాలకు USA తో ఏదైనా వైరుధ్యం కలిగి ఉంటే వారు "ఓహ్!! బ్రిటన్‌లు దేశభక్తులు, మన దేశం ప్రమాదంలో ఉంది" అంటారు. ఇటువంటి తప్పుడు పదాలు వారి ఆర్థికపురోగతి కోసం మాత్రమే తప్ప పేద వర్గాల కోసం కాదు.

గతంలో రష్యాలో అనేక జాతులు మరియు సాంస్కృతిక సమూహాలు ఉండేవి. కానీ, ఆ దేశంలో వివక్ష లేదు. అతడు కమ్యూనిస్టు ఉద్యమానికి కూడా మద్ధతు ఇచ్చాడు. జాతీయత, మతం మరియు దేవుడువంటి అంశాల్లో స్వేచ్ఛ కలిగిన ఈ దేశాలు విలాసవంతమైన జీవన శైలి, పేదరికం మరియు ధనిక వర్గాల దోపిడీతో బాధింపబడలేదు. ఆ వ్యక్తులు జాతీయ మరియు దైవిక అనుబంధాలతో కట్టుబడి

మీకు తెలుసా?

ఆదర్శవాద మరియు హేతువాద సంఘసంస్కర్త
అతని రచన మరియు అతని వారసత్వం

సగటు తమిళులకు పెరియార్ నేడు ఒక భావజాలం. అతను సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం మరియు భాషా అహంకారాన్ని ముందుంచిన రాజకీయాలు కోసం నిలబడతాడు. ఒక సంఘసంస్కర్తగా అతను సాంస్కృతిక, లింగ అసమానతలపై దృష్టి పెట్టాడు. అతని సంస్కరణ ఎజెండా విశ్వాసం, లింగ మరియు సంప్రదాయ విషయాలను ప్రశ్నించింది. ప్రజలను వారి జీవిత ఎంపికలలో హేతుబద్ధంగా ఉండాలని ఆయన కోరారు. అతను మహిళలు స్వతంత్రంగా ఉండాల్సిన అవసరం ఉందని వాదించాడు. కేవలం పిల్లలను పెంచడం కాదు, వారికి ఉపాధిలో సమాన వాటాను అనుమతించాలని పట్టుబట్టారు. అతను నడిపించిన ఆత్మగౌరవ ఉద్యమం ఆచారాలు లేకుండా వివాహాలను ప్రోత్సహించింది. మహిళలకు ఆస్తి హక్కు మరియు విడాకుల హక్కులను మంజూరు చేసింది. అతను వారి పేర్లలోని కుల ప్రత్యయాన్ని వదిలివేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశాడు. కులాన్ని ప్రస్తావించవద్దని చెప్పాడు. అతను 1930లలో బహిరంగ సమావేశాలలో షెడ్యూల్డ్ కులాల ప్రజలు వండిన ఆహారంతో సహపంక్తి భోజనం (ఇంటర్-డైనింగ్) ఏర్పాటు చేశాడు.

పెరియార్ రాజకీయ విభజనతోపాటు పలు సంవత్సరాలుగా పాతుకుపోయిన మతం, కులం యొక్క లోపాలను అధిగమించి "తందై పెరియార్"గా కీర్తించబడ్డాడు.తద్వారా ఆధునిక తమిళనాడు యొక్క పితామహుడుగా గుర్తింపబడ్డాడు.

సౌజన్యం : అరుణ్ జనార్థనం, ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్, 13.3.2018.

11th Std Political Science Telugu Medium Chapter 15.indd 296 01-08-2022 15:34:00

ఉండకపోవచ్చు. సమానత్వం మరియు సమానత్వ సమాజం మాత్రమే ఆ దేశం యొక్క ప్రాధాన్యత. ఆ ప్రాంతంలో ధనిక–పేదల, యజమాని – కార్మికులు, బలవంతులు – బలహీనులు వంటి వివక్ష ఉండదు. అధిక విలువ మరియు సమానత్వ వాంఛ కలిగిన ప్రజలు దేవునికి మరియు జాతీయతకు ప్రాధాన్యత ఇచ్చే దేశంతో సమానంకాదు.

ఇతర దేశాలను సాక్ష్యాలుగా చూపించడం ద్వారా పెరియార్ భారతీయ జాతీయ భావాలను మరియు దేశభక్తినికూడా విమర్శించారు. ఎందుకంటే ఈ భావాలను కొన్ని ఆధిపత్య సమూహాలు ఆయుధాలుగా ఉపయోగించుకొంటాయి.

భారతదేశం – వైవిధ్యాల భూమి

భారతదేశానికి **'దేశం'** (Nation) అనే భావన సరిపోతుందా? సంబంధిత ప్రశ్న మరియు సమాధానాన్ని కూడా లేవనెత్తారు.

"మద్రాసు ప్రత్యేక దేశం కాదు. కావున, అది విడిగా పనిచేయలేదు." అని స్నేహితులు కొందరు చెప్పారు. ఒకప్పుడు మద్రాసు ఒక దేశం. ఇప్పుడు అది ద్రావిడం. బెంగాల్ మరియు ముంబయిలో నుండి సంస్కృతి, ఇతర పద్ధతులు భిన్నంగా ఉంటాయి. భారతదేశంలోని ఈ విభిన్న దేశాలలో ఆంగ్ల భాష ప్రాధాన్యంగా ఉంది. ఒకవేళ బ్రిటీషు సామ్రాజ్యం మరియు దాని భాష భారతదేశం నుండి ఉపశమనం పొందినట్లయితే, హిందీ జాతీయ భాషగా మారవచ్చు. భారతదేశాన్ని ఒక దేశంగా పిలవడానికి బదులుగా, ద్రావిడనాడు, ఆంధ్ర, బెంగాల్‌లను 'దేశం' అని చెప్పవచ్చును ఉదాహరణకు: ద్రావిడ జాతి చారిత్రక వాస్తవాలకు అనుగుణంగా వేలాది సంవత్సరాలు దాని సంస్కృతి, భాష, నాగరికత పాలనను కలిగియుంది. నిస్సందేహంగా ప్రజలందరికీ ఇది తెలుసు.

పెరియార్ ప్రతిపాదించిన ద్రావిడ జాతీయవాదం చాలావరకు మతపరమైన ఆధిపత్యాలకు వ్యతిరేకంగా ఉంది.

భాష

ప్రతి ఒక్కరూ, తమ భాషను కాపాడుకోవడానికి హక్కును కలిగి యుంటారు. ఈ హక్కులను ద్రవిడ, సోషలిస్ట్ రిపబ్లిక్ పాలనలో రక్షించవచ్చు. ఏ భాష అమలు చేయబడదు.

వేర్పాటువాదానికి భాషను ఆయుధంగా దుర్వినియోగం చేయకూడదు. ప్రజలు అన్ని రకాల సౌకర్యాల కొరకు కేంద్ర పాలనపై ఆధారపడియుంటే, దానిలో ఫలితంలేదు. భాషలు కేంద్రస్థాయిలో ఉంటే, పేద ప్రజలు ఆకలి నుండి ఉపశమనం పొందుతారా?

స్పష్టంగా చెప్పాలంటే, తమిళ కార్మికులు కేవలం తమిళం మాట్లాడే యజమాని వర్గాల ద్వారా మాత్రమే దోపిడీకి గురయ్యారా?

కుల రహిత సమాజం

"తమిళనాడు తమిళుల కోసం మరియు ద్రావిడుల కోసం ద్రావిడ దేశం" అనే నినాదం పెరియార్ నిరసనలు మరియు ప్రసంగాలలో ఎల్లప్పుడూ కేంద్రంగా ఉంటాయి. అతని సిద్ధాంతాలలో ఉమ్మడి ప్రణాళిక, ఉమ్మడి పని ప్రణాళిక, ఇస్లామిక్ మార్పిడి, ప్రత్యేక ద్రావిడ దేశం ఉన్నాయి. దీని కోసం అతను ఆధిపత్య వర్గాలకు వ్యతిరేకంగా పోరాడాడు.

అతని వాదన ఏమిటంటే, ఆధిపత్య వర్గాలు తమిళనాడులో అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసం తమిళం, తమిళ జాతీయవాదం, తమిళజాతిని దుర్వినియోగం చేశాయి. అది తమిళ నాయకుల సహాయంతో సుదీర్ఘ కాలం అధికారాన్ని కలిగియున్నందుకు ప్రజల మనస్సులలో తమిళ జాతీయతను ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు.

పర్యవసానంగా, ప్రత్యేక తమిళనాడు డిమాండ్‌కు ముగింపు పలికి, ఆదర్శనీయ కుల రహిత సమాజం నినాదాన్ని ఎలుగెత్తి చాటాడు.

అందువలన కుల రహిత సమాజం పెరియార్‌కు అత్యంత ప్రాధాన్యత నిచ్చింది. ప్రత్యేక ద్రావిడ దేశం, ఆధిపత్య సంఘాలు వక్రీకరణ పెట్టుబడిదారి వర్గం నిర్మూలన వంటి ఇతర ఆదర్శాలు పెరియార్‌కు ద్వితీయ ప్రాధాన్యతగా మారింది.

"ఇది ద్రావిడ కళగం యొక్క ఏకైక ఆశయం మరియు లక్ష్యాలు కావచ్చు" అని పెరియార్ పేర్కొన్నారు. "కుల భావన ఆ విధంగా ద్రావిడ

11th Std Political Science Telugu Medium Chapter 15.indd 297 01-08-2022 15:34:00

జాతిని విభజించింది. ద్రావిడులు ఆర్యులకు బానిసలుగా మారారు". అని1950లో తమిళనాడులో ప్రచురించబడిన తన రచనలలో పెరియార్ పేర్కొన్నారు.

పదకోశము

రాజకీయ ఉద్యమం (Political Movement) : ఇది రాజకీయ లక్ష్యాన్ని పొందడానికి కలిసి పనిచేసే సామాజిక సమూహం.

సామాజిక ఉద్యమం (Social Movement) : ఇది ఒక రకమైన సామూహిక చర్య. సామాజిక ఉద్యమాన్ని సంస్థాగత నిర్మాణం మరియు వ్యూహాలుగా నిర్వచించవచ్చు. ఇవి అణగారిన ప్రజలను శక్తివంతం చేయగలవు. ఇవి సమర్థవంతమైన సవాళ్ళను ఎదుర్కొంటాయి. ఇవి మరింత శక్తివంతమైన, ప్రయోజనకరమైన ఉన్నత వర్గాలను నిరోధించగలవు.

ద్రవిడ ఉద్యమం (Dravidian Movement) : దక్షిణ భారతదేశంలోని నాలుగు ప్రధాన జాతి–భాషా సమూహాలను కలిగియున్న మద్రాసు ప్రెసిడెన్సిలో ద్రవిడ ఉద్యమం అభివృద్ధి చెందింది.

ఆత్మగౌరవ ఉద్యమం (Self-Respect Movement): వెనుకబడిన కులాలకు, సమాన మానవ హక్కులు ఉన్న సమాజాన్ని సాధించాలనే లక్ష్యాలతో రూపొందిన ఒక ఉద్యమం.

కార్మిక ఉద్యమం (Labour Movement) : శ్రామికుల శ్రేయస్సు కోసం రూపొందిన ఉద్యమం.

జస్టిస్ పార్టీ (Justice Party) : ప్రధానంగా కుల పక్షపాతం మరియు ప్రభుత్వ ఉద్యోగాలలో అసమానమైన బ్రాహ్మణ ప్రాతినిధ్యం కారణంగా 19వ శతాబ్దం చివరలో మరియు 20వ శతాబ్దం ప్రారంభంలో బ్రాహ్మణులు మరియు బ్రాహ్మణేతరుల మధ్య మతవిభజన ప్రారంభమైన కులవిభజనకు ఖండించి ప్రారంభింపబడిన పార్టీ.

కులరహిత సమాజం (Casteless Society) : కుల నిర్మాణంలేని సమతౌల్య సమాజం.

స్వచ్ఛమైన తమిళ ఉద్యమం (Pure Tamil Movement) : తమిళ భాషను ఇతర భాషా పదాల నుండి, ముఖ్యంగా సంస్కృతం నుండి విముక్తి కలిగించే ఉద్యమం.

హోంరూల్ ఉద్యమం (Home Rule Movement): 1916 మరియు 1918 సంవత్సరాల మధ్య భారత స్వాతంత్ర్య ఉద్యమానికి డాక్టర్ అనీబిసెంట్ హోంరూల్ లీగ్ నాయకత్వం వహించింది.

రాజకీయాలు (Politics) : ఒక దేశం లేదా ప్రాంతం యొక్క పాలనతో సంబంధం ఉన్న కార్యకలాపాలు ముఖ్యంగా అధికార పార్టీల మధ్య జరిగెడి చర్చ.

వివక్ష (Discrimination) : వివిధ వర్గాల ప్రజలపట్ల అన్యాయమైన వైఖరిని ముఖ్యంగా జాతి, వయస్సు లేదా లింగ ప్రాతిపదిక పక్షపాత వైఖరిని కలిగియుండటం.

శాంతి (Peace) : సామరస్యం, శత్రుత్వం లేకపోవడం. ఒక ప్రవర్తనా కోణంలో శాంతి అనేది వ్యక్తులు మరియు భిన్న సామాజిక వర్గముల మధ్య హింస మరియు వివాదం లేకపోవడం.

జాతీయోద్యమం (National Movement) : ఒక సమూహంలో జాతీయ గుర్తింపు మరియు స్వయంప్రతిపత్తిని పొందడం మరియు నిర్వహించడం కోసం ఒక సామాజిక, రాజకీయ ఉద్యమం.

సంక్షేమ రాజ్యం (Welfare state) : పౌరుల ఆరోగ్యం మరియు శ్రేయస్సును కాపాడటానికి రాజ్యం చేపట్టే వ్యవస్థ.

11th Std Political Science Telugu Medium Chapter 15.indd 298 01-08-2022 15:34:00

మూల్యాంకనము

I సరియైన సమాధానాన్ని గుర్తించండి.

1. తిరుక్కురళ్ యొక్క అరత్తుప్పాల్‌లో, వళ్ళువర్ ఈ విషయాన్ని చెప్పారు.

(అ) ఆదర్శాలు మరియు నీతులు (ఆ) కవి
(ఇ) రాజకీయ తత్వవేత్త (ఈ) సంక్షేమ రాజ్యం

2. పొరుట్‌పాల్‌లో ఎన్ని భాగాలున్నాయి?

(అ) 5 (ఆ) 4 (ఇ) 7 (ఈ) 6

3. భారతియార్ దేని సంపాదకుడు?

(అ) ఇండియా (ఆ) యంగ్ ఇండియా
(ఇ) కేసరి (ఈ) ద్రావిడన్

4. 'పాంచాలి శపథం' ఎవరు వ్రాశారు?

(అ) భారతియార్ (ఆ) తిరు.వి.క.
(ఇ) కంబర్ (ఈ) భారతిదాసన్.

5. ఎవరిని తమిళనాడులో ఉత్తమ రాజకీయ ఆలోచనాపరుడిగా భావిస్తారు?

(అ) జె.సి.కుమరప్ప (ఆ) పెరియార్
(ఇ) తిరువళ్ళువర్ (ఈ) మరైమలై అడిగళ్

6. ఈ.వి.రామస్వామి ఏ సంవత్సరంలో జన్మించారు?

(అ) 1879 (ఆ) 1877 (ఇ) 1878 (ఈ) 1876

7. "కుల భావన, ద్రావిడ జాతిని విభజించింది, ద్రావిడులను ఆర్యులకు బానిసలుగా మార్చింది" అని చమత్కరించినవారు

(అ) సి.ఎన్.అన్నాదురై (ఆ) ఈ.వి. పెరియార్
(ఇ) సింగారవేలర్ (ఈ) మలైమలై అడిగళ్

8. 1923లో మొదటి భారతీయ 'మేడే' మీటింగ్ చెన్నైలో ఎవరిచే ఏర్పాటు చేయబడింది?

(అ) ఇలంగో అడిగళ్ (ఆ) ఈ.వి.ఆర్. పెరియార్
(ఇ) సింగారవేలర్ (ఈ) మరైమలై అడిగళ్

9. పెరియార్ ఏ సంవత్సరములో మరణించారు?

(అ) 1971 (ఆ) 1972 (ఇ) 1973 (ఈ) 1974

10. భారతియార్ ఎక్కడ జన్మించారు?

(అ) ఎట్టయపురం (ఆ) తిరుచ్చి (ఇ) తిరునల్వేలి (ఈ) చెన్నై

11th Std Political Science Telugu Medium Chapter 15.indd 299 01-08-2022 15:34:00

11. తమిళనాడులో ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?

(అ) అన్నాదురై (ఆ) ఈ.వి.ఆర్.పెరియార్
(ఇ) మరైమలై అడిగళ్ (ఈ) సింగారవేలర్

12. "తమిళులకు తమిళనాడు మరియు ద్రవిడుల కోసం ద్రావిడ దేశం" అని అన్నది ఎవరు?

(అ) ఇళంగో అడిగళ్ (ఆ) ఈ.వి.ఆర్.పెరియార్
(ఇ) సింగారవేలర్ (ఈ) మరైమలై అడిగళ్

13. ఏ సంవత్సరంలో బ్రిటీష్ ఇండియాలో కార్మిక రక్షణ చట్టం ఆమోదించబడింది?

(అ)1914(ఆ) 1924 (ఇ) 1926 (ఈ) 1928

14. పెరియార్ భారత జాతీయ కాంగ్రెస్‌ను ఎందుకు విడిచిపెట్టారు?

(అ) అహింస (ఆ) వర్ణాశ్రమ ధర్మ
(ఇ) వ్యక్తిగత విభేదాలు (ఈ) ఇవేవికావు

15. వాదన: పెరియార్ పాండిచ్చేరికి వెళ్ళి తలదాచుకున్నాడు.
కారణం: భారతియార్ భారతదేశం యొక్క జాతీయతను వ్యాప్తి చేసే 'ఇండియా' అనెడి తమిళ దినపత్రిక సంపాదకుడు

సూచనలు: క్రింద ఇవ్వబడిన రెండు ప్రకటనలు ఒకటి వాదన మరియు రెండవది కారణముగా వర్గీకరించబడింది. క్రింది వాటిలో ఏది సరియైనది?

(అ) వాదన మరియు కారణం రెండూ సరియైనవి; కారణము వాదనకు సరియైన వివరణ.
(ఆ) వాదన మరియు కారణం రెండూ సరియైనవి; కానీ కారణము వాదనకు సరియైన వివరణకాదు.
(ఇ) వాదన సరియైనది; కారణము తప్పు.
(ఈ) వాదన తప్పు; కారణము సరియైనది.

II క్రింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానములిమ్ము.

1. తిరుక్కురళ్ అంటే ఏమిటి?
2. పొరుట్‌పాల్‌లో ఎన్ని భాగాలున్నాయి?
3. కుయిల్‌పాట్టు రచయిత ఎవరు?
4. మహిళా సాధికారతపై భారతియార్ ఆలోచనలను వివరించండి.
5. భారతియార్‌ను పాత్రికేయునిగా చర్చించుము.
6. దేవునిపై పెరియార్ అభిప్రాయములను వివరించుము.
7. కార్మిక ఉద్యమంలో సింగారవేలర్ పాత్రపై ఒక చిన్న గమనికను వ్రాయండి.
8. రాజకీయాలపై సింగారవేలర్ ఆలోచనలు ఏమిటి?
9. తమిళ సమాజానికి సింగారవేలర్ చేసిన సేవలను వివరించండి.

11th Std Political Science Telugu Medium Chapter 15.indd 300 01-08-2022 15:34:00

III క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా సమాధానములిమ్ము.

1. సంక్షేమ రాజ్యం మరియు రాజుపై తిరువళ్ళువర్ ఆలోచనలు ఏమిటి?
2. నిరంకుశత్వంపై వళ్ళువర్ అభిప్రాయాలను వివరించండి.
3. బ్రిటీష్ పాలనపై భారతియార్ అభిప్రాయాలను వివరించండి.
4. జాతీయతపై భారతియార్ అభిప్రాయాలను వివరించండి.
5. కాంగ్రెస్ పార్టీపై సింగారవేలర్ ఆలోచనలను వివరించండి.
6. 1922లో సింగారవేలర్ సమర్పించిన డిమాండ్లను జాబితా చేయండి.
7. ద్రవిడ నాడుపై పెరియార్ ఆలోచనలను జాబితా చేయండి.

IV క్రింది ప్రశ్నలకు వివరంగా సమాధానం ఇవ్వండి.

1. సమాజం గురించిన తిరువళ్ళువర్ ఆలోచనలపై ఒక చిన్న జ్ఞాపిక వ్రాయండి.
2. తమిళనాడులో సింగారవేలర్‌ను కార్మికనాయకునిగా చర్చించండి.
3. తమిళనాడుకు భారతియార్ చేసిన సామాజిక – రాజకీయ సేవలను విశదీకరించండి.
4. పెరియార్ జీవిత చరిత్ర మరియు సహకారాన్ని వివరించండి.
5. తమిళనాడులో రాజకీయ ఆలోచనల నేపథ్యాన్ని కనుగొనండి.

పరిశీలనా గ్రంథములు

1. Padmaja, R, Purushothaman, V.P (2000). *Sanga Kaala Mannargalin Kaala Nilai*. Volume 1. International institute of Tamil Studies: Chennai.
2. Pope .G.U , “Thirukkural: English translation and commentary”, Kazhagam 2017 edition.
3. Rajaram.M, “ I sing the glory of this Land: Translated verses of Bharathiyar”, Rupa Publications, Chennai, 2018.
4. Vasanthakumaran .P , ” The godfather of Indian labour : M. Singaravelar” , Chennai : Poornima Publishers, 2003.
5. Veeramani. K , “ Thoughts of Periyar”, DRAVIDAR KAZHAGAM PUBLICATIONS , chennai ,(2012),
6. Palanithurai. G, “ Caste Politics and Society in Tamilnadu”, South Asia Books (1 July 1994)
7. Puranannoru….. See ‘Purananooru, moolamum thelivum', Manimegalai prasuram, pg 82

అంతర్జాల వనరులు

- http://15hsactn15.blogspot.com/2017/07/the-sangam-age-society.html
- https://allmyearthlythoughts.wordpress.com/2017/06/02/avvaiyar-the-story-of-the-many-women-who-carried-that-name/
- http://vijeejournalist.com/2016/10/avvaiyar-the-diplomat/

11th Std Political Science Telugu Medium Chapter 15.indd 301 01-08-2022 15:34:00

కీలక పదకోశం



Absolute Monarchy	–	రాచరిక ప్రభుత్వం
Activist	–	ఆచరణవాది/కార్యశీలి
Adherence	–	అనుసరించుట
Ad-Hoc	–	నిర్ధిష్ట కారణం కొరకు
Administrative Law	–	పరిపాలనా చట్టం
Administrative Machinery	–	పాలనా యంత్రాంగం
Administrative Policy	–	పాలనా విధానం
Administrative units	–	పాలనా విభాగాలు
Affirmative Action	–	సహేతుక చర్య
Age of Enlightenment	–	మేధోవికాస యుగం
Alternative vote	–	ప్రత్యామ్నాయ ఓటు
Amendment	–	రాజ్యాంగ సవరణ
Amendment	–	చట్ట సవరణ
Amnesty International	–	ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్
Anachronism	–	కాలగణన దోషం / కాల వ్యత్యయం
Anarchism	–	అరాజకత్వవాదం
Anarchists	–	అరాజకవాదులు
Antecedents	–	తార్కాణాలు
Anthropology	–	మానవశాస్త్రం
Anti-Defection Law	–	పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం
Apartheid	–	జాత్యహంకారం
Appeal	–	ఉన్నత న్యాయస్థానానికి నివేదన (అప్పీలు)
Appetite	–	ఆకలి (క్షుద్బాధ)
Aristocracy	–	ప్రభువుల పాలన (కులీనుల పాలన)
Astronomy	–	ఖగోళ విజ్ఞానము
Asylum	–	ఆశ్రయం
Authority	–	అధికారం
Behavioral Approach	–	ప్రవర్తనా దృక్పథం
Behaviouralism	–	ప్రవర్తనావాదం
Bill of Rights	–	హక్కుల చట్టం
Bourgeoise	–	బూర్జువాలు/దొరతనం
Bureaucracy	–	పాలకవర్గం
Cabinet	–	మంత్రిమండలి
Capitalism	–	పెట్టుబడివాదం
Centralisation	–	కేంద్రీకృత అధికారం
Charismatic Leadership	–	ప్రజాకర్షక నాయకత్వం
Charter of Human Rights	–	మానవ హక్కుల ప్రకటనాపత్రం
Checks and balances	–	నియంత్రణలు, సమస్థాయిలు
Child Labour	–	బాలకార్మికులు
Citizenship	–	పౌరసత్వం
City-State	–	నగరరాజ్యం
Civic Participation	–	పౌర భాగస్వామ్యం
Civil Equality	–	పౌర సమానత్వం
Civil Rights	–	పౌర హక్కులు
Civil Society	–	పౌర సమాజం
Civil War	–	అంతర్యుద్ధం
Class Antagonisms	–	జాతి / వర్గ విభేదాలు
Class Struggle	–	వర్గ పోరాటం
Classless Society	–	వర్గరహిత సమాజం
Coalition Ministry	–	సంకీర్ణ మంత్రిమండలి
Code of conduct	–	ప్రవర్తనా నియమావళి
Cold War	–	ప్రచ్ఛన్న యుద్ధం
Collective Responsibility	–	సమిష్టి బాధ్యత
Collegiability	–	సమిష్టి ఆచరణ
Colonialism	–	వలస స్థాపన
Committee System	–	బృంద విధానం

11th Std Political Science Telugu Medium Glossary.indd 302 01-02-2023 10:03:18

Commonwealth Nations	–	కామన్వెల్త్ దేశాలు
Communal Harmony	–	మత సామరస్యం
Communist Manifesto	–	సామ్యవాద (కమ్యూనిస్ట్) నివేదిక
Communitarianism	–	సమధర్మ సామాజికవాదం
Comparative Analysis	–	తులనాత్మక విశ్లేషణ
Comparative Approach	–	తులనాత్మక దృక్పథం
Comparative Study	–	తులనాత్మక అధ్యయనం
Compartmentalism	–	విభాగీకరణ
Confederation	–	సమాఖ్య
Consenses	–	ఏకాభిప్రాయం
Conservatives	–	సంప్రదాయవాదులు
Constituent Assembly	–	రాజ్యాంగ సభ
Constitutional Amendment	–	రాజ్యాంగ సవరణ
Constitutional Law	–	రాజ్యాంగ చట్టం
Constitutional Monarchy	–	రాజ్యాంగ రాచరికం
Constitutional remedies	–	రాజ్యాంగ పరిష్కార హక్కులు
Contest	–	పోటీ
Contractual Rights	–	ఒప్పంద హక్కులు
Cultural and Educational Rights	–	సాంస్కృతిక మరియు విద్యాహక్కులు
Cultural Revolution	–	సాంస్కృతిక విప్లవం
Customs	–	ఆచార వ్యవహారాలు
Das Capital	–	మూలధనం
Decentralization of Powers	–	అధికార వికేంద్రీకరణ
Decision Making Policy	–	నిర్ణయాధికార విధానం
Declaration of Rights of Man	–	మానవ హక్కుల ప్రకటన
Decolonization	–	వలసల నిర్మూలన
Decree	–	ఆజ్ఞ (హుకుం)
Deductive Reasoning	–	కార్యకారణ హేతువాదం
Deep Ecology	–	తీవ్ర పర్యావరణశాస్త్రం
De-facto sovereignty	–	నామమాత్రపు సార్వభౌమాధికారం
De-jure sovereignty	–	అధికారిక సార్వభౌమత్వం
Deliberative Democracy	–	స్వీయ వాంఛిత ప్రజాస్వామ్యం
Deligation of Authority	–	అధికారాల అప్పగింత
Delimitation Commission	–	నిర్ణయ సంఘం
Democratic Elitism	–	ప్రజాస్వామ్య ఉన్నతత్వం
Despotic Government	–	నిరంకుశ ప్రభుత్వం
Despotism	–	నిరంకుశ పాలన
Developed Countries	–	అభివృద్ధి చెందిన దేశాలు
Dialectical Materialism	–	గతితార్కిక భౌతికవాదం
Dialectical Method	–	గతితార్కిక పద్ధతి
Dictatorship	–	నియంతృత్వం
Dictatorship Of The Proletariat	–	శ్రామిక వర్గ నియంతృత్వం
Diplomacy	–	దౌత్య ప్రక్రియ /దౌత్యం
Distributive Justice	–	విభాగ న్యాయము
Divine Origin Theory of State	–	దైవిక హక్కు ప్రభుత్వ ఏర్పాటు సిద్ధాంతం
Divine Rights Theory	–	దైవిక హక్కుల సిద్ధాంతం
Domestic Liberty	–	జాతీయ స్వేచ్ఛ
Early Vedic Period	–	వేదపూర్వకాలం
Eco-Feminism	–	పర్యావరణ స్త్రీవాదం
Ecologist	–	పర్యావరణ శాస్త్రవేత్త
Economic Democracy	–	ఆర్థిక ప్రజాస్వామ్యం
Economic Security	–	ఆర్థిక భద్రత
Enforciable	–	ఆచరింపతగిన
Environmental Sustainability	–	పర్యావరణ సుస్థిరత్వం

11th Std Political Science Telugu Medium Glossary.indd 303 01-02-2023 10:03:18

Equality of Opportunity	–	సమాన అవకాశాలు
Equity	–	సమధర్మం
Era	–	శతాబ్దం
Eradication	–	నిర్మూలన
Eradication of Poverty	–	పేదరిక నిర్మూలన
Eternal Law	–	శాశ్వత చట్టం
Evolutionary Theory	–	పరిణామాభివృద్ధి సిద్ధాంతం
Evolutionary Theory of Origin of State	–	పరిణామప్రభుత్వ ఏర్పాటు సిద్ధాంతం
Executive Authority	–	కార్యనిర్వాహక అధికారం
External Sovereignty	–	బాహ్య సార్వభౌమత్వం
Fabian Socialism	–	భీతావహ సమాజవాదం
Factionalism	–	ముఠాతత్వం/విభజనవాదం
Feminism	–	స్త్రీవాదం
Feminists	–	స్త్రీవాదులు
Feudalism	–	భూస్వామ్య వ్యవస్థ
Flexible constitution	–	సరళ రాజ్యాంగము
Franchise	–	ఓటు హక్కు
Fraternity	–	సహోదరత్వం
Fundamental Rights	–	ప్రాథమిక హక్కులు
Gender Equality	–	లింగ సమానత్వం
General Will	–	ప్రజాభీష్టం (సామాన్య కోరిక)
Global Warming	–	భూతాపం
Globalization	–	ప్రపంచీకరణ
Glorious Revolution	–	మహోన్నత విప్లవం
House of Representatives	–	ప్రతినిధుల సభ
Human Rights	–	మానవ హక్కులు
Human Trafficking	–	మానవ అక్రమ రవాణా
Ideal State	–	ఆదర్శ రాజ్యము
Idealistic Theory of Rights	–	ఆదర్శవాద హక్కుల సిద్ధాంతం
Identity Politics	–	గుర్తింపు రాజకీయాలు
Inductive Method	–	హేతుబద్ధ సూత్రీకరణ పద్ధతి / ఆగమన పద్ధతి
Initiative	–	అభిప్రాయ నివేదిక, చొరవ
Institutional Approach	–	సంస్థాగత దృక్పథం
Instrumental Marxism	–	సాధక మార్క్సిజం
Interest Groups	–	స్వచ్ఛంధ సమూహాలు
Internal Sovereignty	–	అంతర్గత సార్వభౌమత్వం
International Law	–	అంతర్జాతీయ చట్టం
International Organizations	–	అంతర్జాతీయ సంస్థలు
International Peace	–	అంతర్జాతీయ శాంతి / ప్రపంచ శాంతి
International Relations	–	అంతర్జాతీయ సంబంధాలు
League of Nations	–	నానాజాతి సమితి
Legal Approach	–	చట్టపూర్వక ఉపాగమం
Legal Sovereignty	–	చట్టపూర్వక సార్వభౌమత్వం
Liberalism	–	ఉదారవాదం /సరళీకరణవాదం
Local-self Government	–	స్థానిక స్వయం ప్రభుత్వం
Magna Carta	–	మహాశాసనం
Materialistic Individualism	–	భౌతిక వైయక్తీకరణము
Minority Rule	–	అల్పసంఖ్యాక ప్రభుత్వము
Mobocracy	–	సామూహిక పరిపాలన
Moderates	–	మితవాదులు
Monarchy	–	రాచరిక ప్రభుత్వం
Monistic Theory of Sovereignty	–	ఏకస్వామ్య సార్వభౌమత్వ సిద్ధాంతం
Natural Rights	–	సహజ హక్కులు

11th Std Political Science Telugu Medium Glossary.indd 304 01-02-2023 10:03:18

Naturalised Citizen	–	సహజ పౌరుడు
Negative Liberalism	–	ప్రతికూల సరళీకరణవాదం
Negative Liberty	–	ప్రతికూల స్వేచ్ఛ
Nominal Sovereignty	–	నామమాత్ర సార్వభౌమత్వం
Non-Alignment	–	అలీనం
Normative	–	విషయజ్ఞానం
Nutritious MealScheme	–	పోషకాహార పథకం
Observation	–	పరిశీలన
Observation Method	–	పరిశీలనా పద్ధతి
Office of Profit	–	ఆదాయం లభించెడి పదవి
Oligarchy	–	అల్పజన పాలన
Organisation	–	వ్యవస్థాపనం
Over Developed State	–	అత్యంత అభివృద్ధి చెందిన దేశం
Parliamentary Form of Government	–	పార్వమెంటరీ తరహా ప్రభుత్వం
Paternalism	–	నాన్నగారి అనువంశికత
Patriarchal Theory of State	–	పితృస్వామ్య ప్రభుత్వ సిద్ధాంతం
Patriarchy	–	పురుషాధిక్యత
Patricians	–	ఉన్నత కులస్తులు
Patriotism	–	దేశభక్తి
Per-Capita Income	–	తలసరి ఆదాయం
Personal Liberty	–	వ్యక్తిగత స్వేచ్ఛ
Personality	–	వ్యక్తిత్వం
Personality Cult	–	వైయక్తిక ఆరాధన / వ్యక్తి పూజ
Petitions	–	విజ్ఞాపనలు
Philosophical Anarchism	–	తాత్విక అరాజకత్వం
Physical Law	–	భౌతిక చట్టం
Planning	–	ప్రణాళికా రచన
Plebeians	–	సామాన్య పౌరులు
Plebiscitary Democracy	–	సామాన్య ప్రజల ప్రజాస్వామ్యం
Plural Executive	–	బహునాయకత్వం
Pluralism	–	బహుళవాదం
Pluralistic Theory of Sovereignty	–	బహుముఖ సార్వభౌమత్వ సిద్ధాంతం
Plurality	–	బహుళత్వం
Policy	–	విధానం
Policy makers	–	విధాన నిర్ణేతలు
Political Asylum	–	రాజకీయ ఆశ్రయం
Political Authority	–	రాజకీయ అధికారం
Political Democracy	–	రాజకీయ ప్రజాస్వామ్యం
Political Economy	–	రాజకీయ ఆర్థికశాస్త్రం
Political Equality	–	రాజకీయ సమానత్వం
Political Ideology	–	రాజకీయ ఆదర్శవాదం
Political influence	–	రాజకీయ పలుకుబడి
Political Obligation	–	రాజకీయ విన్నపం
Political Parties	–	రాజకీయ పార్టీలు
Political Polarization	–	రాజకీయ కేంద్రాభిముఖం
Political Power	–	రాజకీయ బలం
Political Rights	–	రాజకీయ హక్కులు
Political Science	–	రాజనీతి శాస్త్రం
Political Self-Determination	–	రాజకీయ స్వచ్ఛంద నిర్ణయం
Political Sovereignty	–	రాజకీయ సార్వభౌమత్వం
Political System	–	రాజకీయ వ్యవస్థ
Political Theory	–	రాజకీయ సిద్ధాంతం
Politician	–	రాజకీయవేత్త

11th Std Political Science Telugu Medium Glossary.indd 305 01-02-2023 10:03:19

Politics	–	రాజకీయాలు
Polling process	–	ఓటువేయు (ఎన్నిక) పద్ధతి
Polyarchy	–	బహు శాసనికత
Popular Initiative	–	ప్రజాకర్షక పథకం
Popular Referendum	–	ప్రజాభిప్రాయ సేకరణ
Popular Sovereignty	–	ప్రజాకర్షక సార్వభౌమత్వం
Popular will	–	ప్రజాభీష్టం
Popularity	–	ప్రజాదరణ
Positive Liberalism	–	అనుకూల సరళీకరణం
Positive Liberty	–	అనుకూల స్వేచ్ఛ
Positive Rights	–	అనుకూల హక్కులు
Post-Behavioralism	–	ఉత్తర ప్రవర్తనావాదం
Post-Colonial Feminism	–	వలసానంతర స్త్రీవాదం
Post-Colonial States	–	వలసానంతర దేశాలు
Post-Modern Feminism	–	ఆధునికోత్తర స్త్రీవాదం
Post-Modernism	–	ఆధునికోత్తరవాదం
Post-Revolutionary Stage	–	విప్లవనాంతర దశ
Poverty	–	పేదరికం
Pre- Revolutionary Stage	–	విప్లవానికి ముందు దశ
Preamble	–	పీఠిక
President of India	–	భారతదేశ అధ్యక్షుడు
Presidential Form of Government	–	అధ్యక్ష తరహా ప్రభుత్వం
Presidential System	–	అధ్యక్ష పాలన
Pressure Groups	–	ఒత్తిడి సమూహాలు
Preventive Detention	–	నివారక నిరోధం (ముందస్తు నిర్బంధం)
Primitive Communism	–	ప్రాచీన కమ్యూనిజం
Primordial	–	ఆది నుండి
Privileges	–	రాయితీలు ప్రత్యేక హక్కులు
Progress	–	ప్రగతి
Progressivism	–	ప్రగతివాదం
Proletariat	–	కార్మిక వర్గం
Prominent	–	ప్రాధాన్యమైన
Promulgation	–	అమలుచేయుట
Propaganda	–	ప్రచారం
Proportional	–	అనుపాతం (నిష్పత్తి)
Protective Democracy	–	రక్షణ రాజ్యాంగము
Proxy	–	బదిలీదారు (ప్రతినిధి)
Psephology	–	ఎన్నికల శాస్త్రము
Psychology	–	మనోవిజ్ఞానం
Public interest	–	ప్రజా సంక్షేమం
Public office	–	ప్రభుత్వ ఉద్యోగం
Public Opinion	–	ప్రజాభీష్టం
Public Sector	–	ప్రభుత్వ రంగం
Purchasing Power Parity	–	కొనుగోలు శక్తి సమానత
Qualitative Methods	–	గుణాత్మక పద్ధతులు
Quantitative Methods	–	పరిమాణాత్మక పద్ధతులు
Quasi-Federal State	–	పాక్షిక సమాఖ్య ప్రభుత్వం
Quasi-Judicial	–	పాక్షిక న్యాయం
Quota	–	కేటాయింపు
Racial Discrimination	–	జాతి వివక్ష
Radical Democracy	–	తీవ్ర ప్రజాస్వామ్యం
Radical Feminism	–	తీవ్ర స్త్రీవాదం
Rajya Sabha	–	రాజ్యసభ
Real Sovereignty	–	వాస్తవిక ప్రజాస్వామ్యం
Real Will	–	వాస్తవిక అభిలాష
Realism	–	వాస్తవికవాదం
Reason	–	హేతుకీకరణ (తర్కం)
Recognition	–	వెనుకకు రప్పించెడి పద్ధతి
Recall System	–	అంగీకారం

11th Std Political Science Telugu Medium Glossary.indd 306 01-02-2023 10:03:19

Referundum	–	ప్రజామోదం
Reforms	–	సంస్కరణలు
Regional	–	ప్రాంతీయ / స్థానిక
Regional Alliances	–	ప్రాంతీయ కూటమి
Regulate	–	క్రమబద్ధీకరణ
Religion	–	మతం
Religious Fundamentalist	–	మతసనాతనవాది
Religious Minorities	–	మత అల్పసంఖ్యాకులు
Renaissance	–	పునరుజ్జీవము
Representation	–	ప్రతినిధిత్వము
Representative	–	ప్రతినిధి
Representative Democracy	–	ప్రతినిధిత్వ ప్రజాస్వామ్యం
Representative Government	–	ప్రతినిధిత్వ ప్రభుత్వం
Republic	–	గణతంత్రం
Reservation	–	స్థానకేటాయింపు
Resignation	–	రాజీనామా
Resignation	–	రాజీనామా
Resources	–	వనరులు
Responsibility	–	జవాబుదారీతనం
Returning officer	–	ఎన్నికల నిర్వహణాధికారి
Reverse discrimination	–	విలోమ పక్షపాతం
Revolution	–	విప్లవము
Rhetoric	–	వాక్పటిమ
Right	–	హక్కు
Right against Exploitation	–	దోపిడీ నిరోధక హక్కు
Right to Equality	–	సమానత్వ హక్కు
Right to Freedom	–	స్వాతంత్ర్య హక్కు
Right to Freedom Of Religion	–	మతస్వేచ్ఛా హక్కు
Right to Life	–	జీవన హక్కు
Right to Privacy	–	గోప్యతా హక్కు
Right to Privacy	–	గోప్యతా హక్కు
Rightist Ideology	–	వామపక్ష సిద్ధాంతం
Rightist Ideology	–	వామపక్ష సిద్ధాంతం
Rigid Constitution	–	కఠిన / దృఢ రాజ్యాంగం
Rule of Law	–	చట్ట /శాసన పరిపాలన
Ruling Class	–	పాలకవర్గం
Satyagraha	–	సత్యాగ్రహం
Schedule	–	షెడ్యూలు
Scheduled castes	–	షెడ్యూలు కులాలు
Scheduled Castes And Scheduled Tribes	–	షెడ్యూలు కులాలు మరియు షెడ్యూలు తెగలు (గిరిజనులు)
Scheduled tribes	–	గిరిజనులు
Scope	–	పరిధి
Seats	–	స్థానాలు
Secessionism	–	విభజనవాదం
Secular State	–	లౌకిక ప్రభుత్వం
Secularism	–	లౌకికత్వం
Security deposit	–	రక్షణ ధరావతు
Self-Rule	–	స్వయం పాలన
Seminary	–	విద్యాకేంద్రం / కళాశాల
Senior Citizens	–	వయోధిక పౌరులు
Separation of Powers	–	అధికార విభజన
Service Sector	–	సేవారంగం
Sessions	–	సమావేశాలు
Shallow Ecology	–	నిస్సార పర్యావరణశాస్త్రం
Simple Majority	–	సాధారణ ఆధిక్యత
Single Citizenship	–	ఏక పౌరసత్వం
Sinification	–	చైనీకరణ
Slavery	–	బానిసత్వం
Social Activism	–	సాంఘిక క్రియాశీలత
Social activist	–	సాంఘిక క్రియాశీలి

11th Std Political Science Telugu Medium Glossary.indd 307 01-02-2023 10:03:19

Social Autonomy	–	సాంఘిక స్వచ్ఛంద పాలన
Social Coercion	–	సాంఘిక పెనుమార్పు
Social Coercion	–	సాంఘిక పెనుమార్పు
Social Contract Theory	–	సామాజిక ఒప్పంద సిద్ధాంతం
Social Contractualists	–	సామాజిక ఒప్పందదారులు
Social Democracy	–	సాంఘిక ప్రజాస్వామ్యం
Social Democratic State	–	సాంఘిక సంక్షేమ ప్రభుత్వం
Social Equality	–	సామాజిక సమానత్వం
Social Justice	–	సామాజిక న్యాయం
Social Media	–	సామాజిక మాధ్యమాలు
Social Movements	–	సాంఘిక ఉద్యమాలు
Social Status	–	సామాజిక స్థితి
Social System	–	సామాజిక వ్యవస్థ
Social System	–	సామాజిక అమరిక
Socialism	–	సామ్యవాదం (సమధర్మవాదం)
Socialistic Democracy	–	సామ్యవాద ప్రజాస్వామ్యం
Society	–	సమాజం / సంఘం
Soft State	–	అసమర్థ ప్రభుత్వం
Sovereignty	–	సార్వభౌమత్వం
Speaker	–	సభాపతి/సభాధ్యక్షుడు
Spirit	–	స్ఫూర్తి
Spoils System	–	రాజకీయ పదవి (లూటీ వ్యవస్థ)
Standing Committee	–	నిర్ణయ సంఘం (స్థాయీ సంఘం)
State	–	రాజ్యం / ప్రభుత్వం /రాష్ట్రం
State Legislative Assembly	–	రాష్ట్ర శాసనసభ
State legislature	–	రాష్ట్ర శాసనశాఖ
State of Nature	–	సహజ స్థితి
Statelessness	–	ప్రభుత్వరహిత స్థితి
Structural Functional Approach	–	నిర్మాణాత్మక క్రియాశీల ఉపాగమం
Structural Marxism	–	నిర్మాణాత్మక మార్క్సిజం
Structure	–	నిర్మాణం / అమరిక
Sub-continent	–	ఉపఖండం
Suffrage	–	ఎన్నిక హక్కు / ఓటు హక్కు
Summit	–	ప్రపంచదేశాల సమావేశం
Super Powers	–	అగ్రరాజ్యములు
Superintendence	–	పర్యవేక్షణ / పరిశీలన
Superiority	–	గొప్పదనం / ఆధిక్యగుణం
Supervision	–	పర్యవేక్షణ
Supervisor	–	పర్యవేక్షకుడు
Sustainable Development	–	సుస్థిర అభివృద్ధి
Syllogisms	–	సిల్లోజిజం (ఒక తార్కిక విధానం)
Syndicalists	–	ఉద్యమ విశ్వాసులు
System Approach	–	నిర్మాణాత్మక ఉపాగమం
System of Logic	–	తార్కిక పద్ధతి
Tenure	–	పదవీకాలం
Territory	–	ప్రదేశం / భూభాగం
The Reformation Movement	–	సంస్కరణ ఉద్యమం
Theocracy	–	మతాధిక్య ప్రభుత్వం
Theology	–	మతవాదం
Theory of Surplus Value	–	మిగులు విలువ సిద్ధాంతం
Three-Fold Citizenship	–	మూడంచెల పౌరసత్వం
Timocracy	–	సంపన్న ప్రభుత్వం
Totalitarian Democracy	–	నిరంకుశ ప్రజాస్వామ్యం
Traditional Morality	–	సాంప్రదాయ నైతిక వ్యవస్థ

11th Std Political Science Telugu Medium Glossary.indd 308 01-02-2023 10:03:19

Traditionalism	–	సాంప్రదాయవాదం
Transform	–	మార్పు / పరివర్తన
Transgenders	–	నపుంసక లింగ వ్యక్తులు
Transparency	–	పారదర్శకత
Tribunals	–	పరిష్కార న్యాయస్థానాలు (ట్రిబ్యునల్స్)
Tri-Coloured Flag	–	మువన్నెల పతాకం
Two Party System	–	ద్వంద్వ పార్టీ విధానం
Tyranny	–	నియంతృత్వం
Under Developed Countries	–	పేద దేశాలు /అభివృద్ధి చెందని దేశాలు
Unethical	–	అనైతికత
Unfair	–	అసహజ/న్యాయబద్ధంకాని
Unitary State	–	ఏకస్వామ్య ప్రభుత్వం
United Nations	–	ఐక్యరాజ్యసమితి
Universal Adult Franchise	–	సార్వత్రిక వయోజన ఓటు హక్కు
Universalism	–	ప్రపంచీకరణం
Untouchability	–	అంటరానితనం
Unwritten Constitution	–	అలిఖిత రాజ్యాంగం
Upper Chamber	–	శాసనమండలి /ఎగువ సభ
Urban local body	–	పట్టణ స్థానిక ప్రభుత్వం
Utilitarianism	–	వినియోగవాదం / ప్రయోజనవాదం
Utopian Socialism	–	కాల్పనిక సామ్యవాదం
Utopian Theory	–	కాల్పనిక సిద్ధాంతం
Utopianism	–	కాల్పనికవాదం
Vice President of India	–	భారతదేశ ఉపాధ్యక్షుడు
Vidhan Sabha	–	విధాన సభ (దిగువ శాసనసభ)
Vote	–	ఓటు (వాక్కు)
Voters` list	–	ఓటర్ల జాబితా
Votes	–	ఓట్లు
Voting Machine	–	ఓటు నమోదు యంత్రం
Voting Right	–	ఓటు హక్కు
Ward	–	వార్డు (పట్టణ ఉప విభాగం)
Weaker sections	–	అణగారిన వర్గాలు
Welfare State	–	సంక్షేమ ప్రభుత్వం
White Man Burden	–	తెల్లవారి బరువుబాధ్యతలు
Withdrawal	–	వెనుకకు తీసుకొనుట
Withering away of the State	–	ప్రభుత్వం పతనమగుట (రాజ్య విచ్ఛిన్నం)
Women Empowerment	–	మహిళాసాధికారత
Working Class	–	శ్రామిక వర్గం
World Bank	–	ప్రపంచ బ్యాంకు
Writ of Certiorari	–	ఉత్ప్రేషణాధిలేఖ (క్రింది కోర్టులోని వ్యాజ్యాన్ని పైకోర్టుకు పంపాలనెడి ఉత్తర్వు)
Writ of Habeas Corpus	–	నిందితుని హాజరుపరచాలనే ఆదేశం
Writ of Mandamus	–	ప్రవర్తకాధిలేఖ
Writ of Quo-Warranto	–	అధికారానికి నిదర్శనం చూపుమనెడి ఆదేశం
Write of Prohibition	–	ప్రతిషేధాదిలేఖ (నిషేదాజ్ఞ)
Written Constitution	–	లిఖిత రాజ్యాంగం

TBHK0

11th Std Political Science Telugu Medium Glossary.indd 309 01-02-2023 10:03:19

Higher Secondary - Class XI - Political Science

TELUGU MEDIUM

List of Reviewers & Translators

Academic Coordinator

Dr. M.Ethirajulu,
Senior Lecturer,
SCERT,
Chennai-6.

Reviewers

V. Iyappa,
S.G.T.
PUP School, Medumuthukota,
Thally Block,
Krishnagiri District.

M. Sukanya,
B.T. Asst.
GBHSS. Perambakkam,
Thiruvallur District.

M. Dhanamjayudu
Head Master
GHS, Nediyam,
Thiruvallur District

Translators

Dr. A. Venkatesulu P.G.T.
G.B.H.S.S,
Uthukottai, Tiruvallur District

P. Murali P.G.T.
G.B.H.S A.J.Pet,
Thiruvallur District

M. Latha P.G.T.
G.B.H.S. School,
Paradarami,
Vellore District

Proof Work

P. Thulasiram,
B.T. Asst (Telugu)
P.G.G.H.S.S, Egmore,
Chennai-08

ICT

D. Vasuraj
P.GT. & H.O.D., (Maths),
KRM Public School, Chennai.

EMIS Technology Team

R.M. Satheesh
State Coordinator Technical,
TN EMIS, Samagra Shiksha.

K.P. Sathya Narayana
IT Consultant,
TN EMIS, Samagra Shikaha

R. Arun Maruthi Selvan
Technical Project Consultant,
TN EMIS, Samagra Shiksha

Wrapper Design

Kathir Arumugam

In-House QC

Ashok kumar S
Daniel A
Bala Subramanium
Madhan
Yuvaraj
Yesurathinam
Yogesh
Pechimuthu

Co-ordinator

Ramesh Munisamy

This book has been printed on 80 G.S.M.
Elegant Maplitho paper.

Printed by offset at:

11th Std Political Science Telugu Medium Glossary.indd 310 01-02-2023 10:03:19